అనీకస్థుఁడు. స. విణ. యుద్ధమునందు నిల్చినవాఁడు, విసుఁగులను శిక్షించుటయందు నేర్పరియైనవాఁడు, రాజరక్షకుఁడు, మావటివాఁడు [పదవభాగము
అనీకిని. స. వి. సేనాభేదము, అక్షౌహిణిలో
అనీహ. స. వి. ఉపేక్ష, అజాగ్రత్త, ఇచ్ఛలేమి, ప్రయత్నములేమి, ఉత్సాహములేమి [ఉపేక్షించువాఁడు
అనీహుఁడు. స. విణ. ఇచ్ఛలేనివాఁడు,
అను. దే. స. క్రి. చెప్పు, అని యడుగు, నిందించు, అని తలఁచు, ప్రసిద్ధమగు, ఉచ్చరించు, పాడు
అనుఁగు. దే. విణ. ముఖ్యుఁడు, ప్రియుఁడు, మొదటిది, ఇంపు, శ్రావ్యము, రమ్యము. వి. చెలికాఁడు
అనుఁగుఁగత్తియ. దే. వి. చెలికత్తె
అనుఁగుఁడు. దే వి. సేవకుఁడు [మైత్రి
అనుఁగుఁదనము. దే. వి. స్నేహభావము,
అనుకంప. స. వి. కనికరము, ప్రేమ, కొంచెము కంపించుట
అనుకంపనము. స. వి. దయ, జాలి. విణ. దయాళువు, జాలిపడునది
అనుకథనము. స. వి. అధికారులకుఁ దెలియఁజేయుట, చెప్పుట, అనువాదము
అనుకమ. స. వి. మోహము, కామము
అనుకరణము. స. వి. అనుకరించుట, ఒకరు చెప్పినమాటనట్లే చెప్పుట,ఒకదానిధ్వనిని సూచించుశబ్దము, పోలిక [పోలు
అనుకరించు. స.క్రి. అనుకరణముచేయు,
అనుకరుఁడు. స. విణ. సహాయుఁడు

అనుకర్త. స. విణ. అనుకరించువాఁడు
అనుకర్షము. స. వి. నొగచివర భూమిమీఁద
ఆనకుండునట్లు పెట్టఁబడిన కొయ్య.
కోడిపీట, ఆకర్షణము, అనుపృత్తి
అనుకల్పము. స. వి. ముఖ్యకల్పమునకంటె
నధమమైన వేదవిధానము, ప్రతినిధి
అనుకాంక్ష. స. వి. కోరిక
అనుకామము. స. వి. కోరిక, ఇచ్ఛ [వాఁడు
అనుకామీనుఁడు. స.విణ. విచ్ఛలవిడినడచే
అనుకారము. స. వి. పోలిక, అనుకరణము
అనుకారి. స. విణ. పోలునది, అనుకరించు
వాఁడు
అనుకాలము. స. అవ్య. సరియైనకాలమందు
అనుకీర్తనము. స. వి. కీర్తనము, ప్రకటన
చేయుట, అనుసరించిచెప్పుట
అనుకు. దే. విణ. ముద్దగాక పలుచగా
నుండునది, మెత్తనిది [కుఁడు
అనుకూఁడు. స.విణ. ఇచ్ఛగలవాఁడు,కాము
అనుకూలత. స. వి. అనుకూల్యము, అను
కూలుఁడుగా నుండుట
అనుకూలపడు. ద్వ. అ. క్రి. పొందుపడు
అనుకూలము. స. వి. సుఖదునది, ప్రతి
కూలముకానిది, తగినది, ఇష్టము. విణ.
అనుకూల్యముగలది [ఓదవు
అనుకూలించు. స. అ. క్రి. అనుకూలమగు,
అనుకూలుఁడు. స. విణ. అనుకూల్యముగల
వాఁడు, తనపట్టమునందువాఁడు. వి.
ఒకేస్త్రీయందు అనురాగముగలవాయ
కుఁడు, స్నేహితుఁడు
అనుకృతి. స. వి. పోలిక, అనుకారము
అనుకొను. దే. అ. క్రి. తలఁచు, భావించు
అనుక్తము. స. విణ. చెప్పఁబడనిది
అనుక్రందనము. స. వి. బదులుగ ఏఁచుట
అనుక్రమణిక. స. వి. విషయసూచిక.
రూ. అనుక్రమణి [విషయసూచిక
అనుక్రమము. స. వి. ఒకటివెంబడి ఒకటి,
అనుక్రోశము. స. వి. దయ, కనికరము
అనుఖణము. స. విణ. ప్రతిక్షణము,సర్వదా
అనుఖ్యాత. స. వి. కనిపెట్టువాఁడు
అనుఖ్యాతి. స. వి. చూచుట, కనిపెట్టుట
అనుగంత. స. విణ. వెంబడించువాఁడు
అనుగతము. స. విణ. పొందఁబడినది, అను
సరింపఁబడినది, వెనుకనున్నది, సమాన
ధర్మానుసారముగా గ్రహింపఁబడినది
అనుగతి. స. వి. వెంబడించుట
అనుగమనము. స. వి. అనుగమము
అనుగమము. స. వి. ఒకే లక్షణము వెక్కిం
టికి సరిదాఁకుట, సహాయమగుట, సహా
గమనము, అనుసరించుట, వెంబడించుట
అనుగమించు. స. స. క్రి. వెంబడించు,
అనుకరించు, పోలు
అనుగము. స. విణ. వెంబడించునది
అనుగలము. త. విణ. అనుకూలము, సమా
నము, సహాయము [కాఁపరి
అనుగవీనుఁడు. స. వి. గొల్లవాఁడు, పసుల
అనుగామి. స. విణ. వెంటవచ్చువాఁడు
అనుగీతి. స. వి. ఒక పాట ననుసరించి పా
డుట, అనుసరించిపాడిన పాట, ఆర్యా
వృత్తభేదము [కుడు, అనుగామి
అనుగుఁడు. స. వి. సహచరుఁడు, సేవ
అనుగుణ. స. వి. తంత్రులతోఁగూడినవీణ
అనుగుణత్వము. స. వి. తగినది, ఔర్వము
అనుగుణము. స. విణ. తగినది, సమానగుణ
ముగలది, గుణములనుసరించియున్నది
అనుగ్రహము. స. వి. కరుణ, వీలుకొనుట,
దరిద్రాదులను పోషించుట. రూ. అను
గ్రహణము

అనుగ్రహించు. స. స. క్రి. దయచూపు, వీలుకొను, కనికరించు, పోషించు [వది
అనుగ్రాహ్యము. స. విణ. అనుగ్రహింపదగి
అనుచరించు. స. స. క్రి. అనుసరించు
అనుచరుఁడు. స. విణ. సహాయుఁడు, దాసుఁడు. రూ. అనుచరి
అనుచారకుఁడు. స. విణ. వెంబడించువాఁడు. వి. భృత్యుఁడు [రూ. అనుచారిక
అనుచారిణి. స. వి. పరిచారిక, పేవకురాలు.
అనుచింత. స. వి. ఎడతెగనిచింత
అనుచింతనము. స. వి. జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట, ఆలోచించుట, ఎడతెగని చింత [తగనిది
అనుచితము. స. విణ. ఉచితముకానిది,
అనుచు. దే. స. క్రి. పుచ్చు, పంపు, ఆజ్ఞాపించు. రూ. అన్పు
అనుచ్ఛిత్తి. స. వి. నాశముకాము
అనుచ్ఛిష్టము. స. విణ. ఉపయోగింపఁబడనిది, క్రొత్తది
అనుజన్ముఁడు. స. వి. తమ్ముఁడు
అనుజాత. స. వి. చెల్లెలు. రూ. అనుజ
అనుజీవి. స. వి. పేవకుఁడు. విణ. ఆశ్రితుఁడు
అనుజుఁడు. స. వి. తమ్ముఁడు
అనుజ్ఞ. స. వి. ఆజ్ఞ, మందల, అనుమతి
అనుజ్ఞాతుఁడు. స. విణ. ఆజ్ఞాపింపఁబడినవాఁడు, అనుమతింపఁబడినవాఁడు
అనుజ్ఞానము. స. వి. అనుజ్ఞ
అనుజ్ఞాపకుఁడు. స. విణ. ఆజ్ఞాపించువాఁడు
అనుజ్యేష్ఠుఁడు. స. విణ. జ్యేష్ఠునికి తరువాతివాఁడు
అనుతరము. స. వి. ఓడచేవు, ఆతరము
అనుతర్షణము. స. వి. కల్లుత్రాగెడుపాత్ర, కల్లుత్రాగుట
అనుతర్షము. స. వి. ఆశ, కల్లు, కల్లుమోదిఆశ, కల్లుత్రాగుట, కల్లుత్రాగెడుగిన్నె, దప్పిక
అనుతాపము. స. వి. పశ్చాత్తాపము, వగపు, ఒకానొకశ్వరము
అనుతాపనము. స. వి. అనుతాపము. విణ. పశ్చాత్తాపము కలిగించునది
అనుతాపించు. స. అ. క్రి. పశ్చాత్తాపపడు, ఈ క్రలపాటునొందు
అనుత్తమము. స. విణ. ముఖ్యము, మిక్కిలిశ్రేష్ఠము. సాటిలేనిది, అధమము
అనుత్తరము. స. విణ. మాటుమాటలేనిది, శ్రేష్ఠముకానిది, శ్రేష్ఠము, అధమము, దక్షిణదిశ, స్థిరము
అనుత్పత్తి. స. వి. ఉత్పత్తిలేమి
అనుత్పన్నము. స. విణ. పుట్టనిది
అనుత్సుకము. స. విణ. శాంతమైనది, తవాతవాలేనిది
అనుత్సేకము. స. వి. గర్వములేకుండుట, నమ్రత, వినయము [మైత్తనిది
అనుదగ్రము. స. విణ. ఉన్నతముకానిది,
అనుదర్శనము. స. వి. పరీక్షించుట
అనుదాత్తము. స. వి. వేదమునందలి స్వరవిశేషము, క్రిందుగా ముచ్చరింపఁబడు స్వరము
అనుదారుఁడు. స. విణ. భార్యకులోఁబడియుండువాఁడు, దాతగానివాఁడు, నీచుఁడు
అనుదినము. స. అవ్య. ప్రతిదినము. దినదినము
అనుదృష్టి. స. వి. అనుకూలదృష్టి
అనుదేశము. స. వి. ఆజ్ఞ. మరలఁ గనుఁబొచుట, క్రమముగాచెప్పుట. ఉపదేశము
అనుద్యోగము. స. వి. పనిలేమి. ఒకపని యందు భ్రాంతిలేమి

అనుద్విగ్నము.స.విణ. చింతలేనిమనసుగలది
అనుద్వేగము. స. వి. బాధలేమి
అనుధావనము. స. వి. కూడపరుగెత్తుట, విచారించుట, పరిశోధనము, శుద్ధి చేయుట [వాఁడు
అనుధ్యాయుఁడు. స. వి. మంచినిఁజూడు
అనునయము. స. వి. ఓలిమి, దుఃఖోపశమనము, వేడుకొనుట, మర్యాద చేయుట [బుజ్జగించు
అనునయించు. స. స. క్రి. ఓరడించు,
అనునాదము. స. వి. మాఱుమ్రోఁత, ప్రతిధ్వని, ధ్వని
అనునాసికము. స. విణ. ముక్కుతోఁ బలుకఁబడునది. వి. నాసిక ననుసరించి యుచ్చరింపఁబడు వర్ణము, గాయకుని దోషములలో నొకటి [వాఁడు
అనునీతుఁడు. స. విణ. ఓలిడింపఁబడిన
అనుపక్వితము. స. విణ. వానిచేయఁబడనిది, వెడఁగొట్టఁబడనిది
అనుపగీతము. స. విణ. పాడఁబడనిది
అనుపజీవనీయము. స. విణ. జీవనాధారము లేనిది
అనుపతనము. స. వి. వెంబడించుట, వరుసగా పడుట, వ్రాలుట, త్రైరాశికము
అనుపథము. స. విణ. మంచిదారి
అనుపదము. స. విణ. వెంబడించునది. అవ్య. ఎడపడపడప. వి. పల్లవి
అనుపదీన. స. వి. కాలికి కొద్దియైనచెప్పులు
అనుపధి. స. విణ. కపటములేనిది
అనుపనీతుఁడు. స. విణ. ఉపనయనసంస్కారము కానివాఁడు, వడుగు కానివాఁడు
అనుపన్యాసము. స. వి. చెప్పకపోవుట, ఉపేక్ష చేయలేమి
అనుపపత్తి. స. వి. ఉపపత్తిలేమి, అననుకూలము, సహేతుకముకానిది, దారిద్ర్యము; ఇబ్బంది [పొసఁగనిది
అనుపపన్నము. స. విణ. యుక్తముకానిది,
అనుపమ. స. వి. నైరృతిమూలయంబలి యూఁడేయుఁగు. విణ. మేలైనది, చక్కనిది, సాటిలేనిది
అనుపమము. స. విణ. ఉపమానరహితము
అనుపయుక్తము. స. విణ. ఉపయుక్తము కానిది, పనికిమాలినది [సుంకరి
అనుపరి. దే. వి. సుంకమునీయంవాఁడు,
అనుపలంభము. స. వి. ప్రత్యక్షాదిజ్ఞానము లేమి, లాభములేమి. విణ. ప్రత్యక్షాది జ్ఞానములేనిది, లాభములేనిది
అనుపలబ్ధి. స. విణ. చూడఁబడనిది. వి. అనుపలంభము
అనుపల్లవము. స. వి. పల్లవివెంబడి పాడెడి చరణము, (వా.) అనుపల్లవి
అనుపసూది. ద్వ. వి. గుండుసూది
అనుపస్కృతము. స. విణ. మెఱుఁగు పెట్టఁబడనిది, పండఁబడనిది
అనుపస్థితము. స. విణ. లేనిది
అనుపస్థితి. స. వి. దగ్గఱలేకయుండుట
అనుపహతము. స. విణ. చెడనిది, క్రొత్తది
అనుపాతకము. స. వి. గొప్పపాతకము
అనుపాతము = అనుపశనము
అనుపానము. స. వి. మందుతోఁగూడ చేర్చి పుచ్చుకొనెడి వస్తువు, అన్నముతోఁగూడ తినఁదగిన కూర మొదలగు పదార్థము [ము
అనుపాలనము. స. వి. పోషణము, రక్షణ
అనుపాలి. స. విణ. పాలించువాఁడు
అనుపు. దే. స. క్రి. ఆజ్ఞాపించు, సుంకము పంపు, ప్రయాణమందు తోడుపంపు,

వి. శావలి, సుంకము, పొంచియుండుట, వేటకాని దాగుడుమల్లము

అనుపురుషుడు. స. విణ. కూడవచ్చువాడు

అనుపూర్వము. స. విణ. క్రమముకలది

అనుపేతుడు. స. వి. పదుగురికానివాడు, గురువునొద్దచేదువనారంభింపనివాడు, కూడుకొననివాడు [జీవింపఁజేయుట

అనుప్రాణనము. స. వి. ఊపిరివిడుచుట,

అనుప్రాణితము. స. విణ. జీవింపఁజేయఁబడినది; స్థాపింపఁబడినది

అనుప్రాసము. స. వి. శబ్దసామ్యము కలిగియుండునట్లు చెప్పిన యొక శబ్దాలంకారము, పోలునది

అనుప్లవుఁడు. స. వి. అనుచరుఁడు, తోడు

అనుబంధము. స. వి. అనువర్తించుట, కప్పబయలుపఱచుట, కట్టు, చుట్టఱికము, ఎడతెగనిసంబంధము, ఒకదానికిచేర్పఁబడిన భాగము, ఒక ప్రధానగ్రంథమునకు చివర చేర్చినభాగము, దోషము, (గణితమున) భిన్నముతోఁగూడిన పూర్ణాంకము

అనుబంధి. స. వి. ఎక్కిళ్లరోగము, తృష్ణ. విణ. అనుబంధముగలది, అనుసరించునది, వ్యాపించినది

అనుబంధించు. స. స. క్రి. అనువర్తించు

అనుబంధుఁడు. స విణ. చెప్పినట్లు విని నడచువాఁడు. వి. చుట్టము

అనుబలము. స. వి పెనుక నున్న సేన

అనుబింబించు. స. అ. క్రి. ప్రతిఫలించు

అనుబోధనము. స. వి. జ్ఞప్తి

అనుబోధము. స. వి. ఆత్తరుప్రబోధనము, సమయము దాటినతర్వాత జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట

అనుభవము. స. వి. ప్రత్యక్షజ్ఞానము, కర్మఫలాదులను అనుభవించుట, కడుపు

అనుభవి. స. విణ. అనుభవముగలవాఁడు

అనుభవించు. స. స. క్రి. అనుభవము పొందు, భోగించు, కడుచు

అనుభావము. స. వి. నిశ్చయము, ప్రభావము, మావాత్స్యము, మనస్సులోని భావమును సూచించు ముఖవికాసాది, శక్తి

అనుభావ్యము. స. విణ. అనుభవింపఁదగినది

అనుభాషణము. స. వి సల్లాపము, కలసి మాటలాడుట

అనుభుక్తము. దే. విణ. అనుభవింపఁబడినది

అనుభుక్తి. స. వి. అనుభవము, కడుపు

అనుభూతము. స. విణ. అనుభవింపఁబడినది, తర్వాత పుట్టినది [చుట, కడుపు

అనుభూతి. స. వి. అనుభవము, అనుభవించు

అనుభోగము = అనుభవము

అనుభోగి. స. విణ. మంచిభోగ మనుభవించువాఁడు

అనుభ్రాత. స. వి. చిన్నకమ్మఁడు

అనుమంత. స. విణ. అనుమతించువాఁడు, అనుమతియిచ్చువాఁడు

అనుమఁడు. త. వి. మానుమంతుఁడు

అనుమతము. స. విణ. సమ్మతింపఁబడినది

అనుమతి. స. వి. అనుజ్ఞ, సమ్మతి, ఒకకళతక్కువైన చంద్రుఁడు గలపున్నమ

అనుమతించు. స. స క్రి. సమ్మతించు

అనుమరణము. స వి. ఒకరిచేపు నడుసరించి చేచ్చెడిచేపు, సహగమనము

అనుమానపడు ద్వ. స., అ క్రి. సందేహపడు

అనుమానము దే. వి. సందేహము

అనుమానము. స. వి. ఊహించుట, సందేహము, ఎఱుఁగుటకై పనికిపచ్చు సాధారము, ఊహ, సంబంధము, ఒకానొక యర్థాలంకారము

అనుమానించు. స. స. క్రి. సందేహించు, ఊహించు [ప్రతిమాసము

అనుమాసము. స. వి. పిమ్మటినెల. అవ్య.

అనుమితి. వి. ఊహించుట, అనుమానప్రమాణముచే కలిగిన జ్ఞానము

అనుము. దే. వి. ఒప్పు, సస్యవిశేషము

అనుములు. దే. వి. బ. ధాన్యవిశేషము

అనుమేయము. స. విణ. ఊహింపఁదగినది

అనుమోదము. స. వి. సంతోషము, సమ్మతి

అనుమోదించు. స. అ. క్రి. సంతోషించు, సమ్మతించు

అనుయాత. స. విణ. వెంబడించువాఁడు

అనుయాత్రికుఁడు. స. విణ. వెంబడించువాఁడు

అనుయానము. స. వి. వెంబడించుట

అనుయాయి. స. విణ. వెంబడించువాఁడు

అనుయుక్తము. స. విణ. అడుగఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది, దూషింపఁబడినది

అనుయోక్త. స. వి. పరీక్షించువాఁడు, భృతకోపాధ్యాయుఁడు. విణ. ప్రశ్న చేయువాఁడు

అనుయోగము. స. వి. అడుగుట, ప్రశ్నము

అనుయోజనము. స. వి. ప్రశ్నము, విచారణము [భృత్యుఁడు

అనుయోజ్యుఁడు. స. వి. విధేయుఁడగు

అనురంజనము. స. వి. సంతోషపెట్టుట, రంగులు వేయుట [ఎఱ్ఱరంగు కలది

అనురక్తము. స. విణ. అనురాగముకలది,

అనురక్తి. స. వి. ప్రేమ, కూర్మి

అనురక్తుఁడు. విణ. ప్రీతిగలవాఁడు

అనురణనము. స. వి. ప్రతిధ్వని, ధ్వని, వ్యంజన మను శబ్దశక్తి (అలం.)

అనురతి. స. వి. అనురక్తి

అనురాగము. స. వి. అత్యంతప్రేమము, స్నేహము.విణ.ఎఱుపురంగు పొందినది

అనురాగించు. స. అ. క్రి. అనురాగము గలవాఁడగు, అనురాగము గలదియగు. రూ. అనురాగిల్లు.

అనురాధ. స. వి. పదియేడవ నక్షత్రము

అనురూపము. స. విణ. అనుగుణము, తగినది వి. రూపసామ్యము, యోగ్యత

అనురోదనము. స. వి. కూడ నేడ్చుట

అనురోధనము = అనురోధము

అనురోధము. స. వి. పెద్దలయిష్టమును అనుసరించినడచుట, అనువర్తించుట, ప్రతిబంధము [మాట, నెమలి

అనులాపము. స. వి. మాటిమాటికిఁ జెప్పెడు

అనులేపనము. స. వి. చందనాదుల పూత, పూసికొనెడు చందనాదిద్రవ్యము

అనులేపము = అనులేపనము

అనులోమము. స. విణ. ఆరోహణక్రమముగలది, రోమములకు ఎదురుకానిది. అవ్య. క్రమమునసూసించి

అనువంశము. స. వి. వంశపృష్ఠము [కలది

అనువక్రము. స. విణ. మిక్కిలివక్రము

అనువక్రత. స. విణ. వక్రము పొందుగ్రహము. [న్యాసము

అనువచనము. స. వి. అప్పగించుట, ఉప

అనువదించు. ద. స. క్రి. ఒకరు చెప్పినదానిని మరలఁజెప్పు, ఒకభాషలోని దానిని మఱియొకభాషలోనికిమార్చు, తర్జుమాచేయు

అనువయించు. స. స. క్రి. గుడ్డలుకుట్టుట
అనువరి. దే. విణ. ఉపాయశాలి
అనువర్ణించు. స. స. క్రి. వచించు, క్రమముగాఁజెప్పు. [రించినడచుకొనుట
అనువర్తనము. స. వి. అనుసరించుట, అనుస
అనువర్తించు. స. స. క్రి. అనుసరించినడచు
అనువాకము. స. వి. అజేము. కొన్నిపనసలుగల వేదభాగము
అనువాదము. స. వి. ఒకరుచెప్పినదానిని మరలచెప్పుట, భాషాంతరీకరణము
అనువాది. స. విణ. అనువదించువాఁడు.
అనువాసనము. స. వి. పరిమళమును గలిగించుట, చిమ్మనస్నేహి, ఒకవిధమగువస్తి క్రియ
అనువాసము. స. వి.=అనువాసనము [చాఁడు
అనువాసి. స. విణ. సమీపమందు నివసించు
అనువిద్ధము. స. విణ. సంబంధించినది, కూడినది, తొలవేయఁబడినది [యము
అనువిధానము. స. వి. విధేయత, వినయము. దే. వి. ఉపాయము, విధము, అనుకూల్యము, అవకాశము. విణ. యుక్తము, అనుకూలము, సిద్ధము
అనువుచేయు. ద్వ. స. క్రి. సిద్ధపఱచు
అనువుపడు. దే. అ. క్రి. యుక్తమగు, సరిపడు, వీలుపడు
అనువుపఱచు. ద్వ. స. క్రి. కలిగించు పొందుపఱచు, ఏర్పఱచు
అనువృత్తి. స. వి. అంగీకారము, విధేయత ఒకసూత్రమునుండి తర్వాతిసూత్రములోనికి అన్వయమునకై పదమును గ్రహించుట
అనువేశనము. స. వి. ప్రవేశము, అన్నయుండఁగా జరిగిన తమ్మునిపెండ్లి. రూ. అనువేశము

అనువ్రజనము. స. వి. అతిథిని సాగనంపుట
అనువ్రతుఁడు. స. విణ. ఒకరివ్రతము ననుసరించిచేయు వ్రతములవాఁడు, అనుకూలుఁడు
అనుశయము. స. వి. అనుబంధము, దీర్ఘద్వేషము, పశ్చాత్తాపము
అనుశాయి. స. వి. పుణ్యపాపరూపకర్మములకు ఫలభూతములైన స్వర్గనరకాదులను అనుభవించినపిమ్మట శేషించిన పుణ్యపాపములవాసన గలవాఁడు
అనుశాసకుఁడు. స. వి. దండించువాఁడు, ఆజ్ఞాపించువాఁడు [నిరూపించుట
అనుశాసనము. స. వి. ఆజ్ఞ, ఆనతి, పలవా, అనుశాసించు. స. స. క్రి. ఆజ్ఞాపించు, శిక్షించు
అనుశీలనము. స. వి. విశేషమైనవాటుక, ఎడతెగని అధ్యయనము, పరిశోధనము
అనుశ్రుతము. స. విణ. నిరంతరము, సంప్రదాయమునుసరించివచ్చినది, అనుశ్రుతికలది
అనుశ్రుతి. స. వి ఇతరజన సంభాషణముల వినికి, సంప్రదాయము, వినికిడి
అనుషంగము. స. వి. చేరిక, దయ, ఒక కార్యమునడుమ కలుగు నింకొకకార్యము, తగులు [సంబంధించినది
అనుషక్తము. స. విణ. అనురాగముగలది, అనుష్టుప్పు. స. వి. ఒకఛందస్సు సరస్వతి
అనుష్ఠానము. స. వి. ఆచారము, నడవడి, ఆచరణము, వాడుక
అనుష్ఠాపనము. స. వి. ఆచరింపఁజేయుట
అనుష్ఠించు. స. స. క్రి. ఆచరించు, నడపు, చదువు
అనుష్ఠేయము. స. విణ. అనుష్ఠింపఁదగినది

Sundaraiah Collection 94930 Acc No.

అనుష్ణము. స. వి. చల్లకలువ. విణ. ఉష్ణము కానిది, చల్లనిది, చుఱుకు లేనిది, అలసము

అనుష్ణుడు. స. విణ. వేడిమి లేనివాడు, చుఱుకుదనము లేనివాడు, సోమరి

అనుసంధానము. స. వి. కూర్పు, మోక్ష గ్రంథములను చేదువుట, స్మరణము, బోధపఱచుకొనుట, వెదకుట

అనుసంధించు. స. స. క్రి. కూర్చు. భక్తి గ్రంథములఁ బఠించు, మనస్సునకు పట్టించుకొను, నియమించు

అనుసమాధానము. స వి. క్రమముగా పరిపూర్తిచేయుట [పోలుట

అనుసరణము. స. వి. చేరుట, అనుసరించుట,

అనుసరించు. స. స. క్రి. అనువర్తించు, అనుకరించు [జాతువు

అనుసర్పము. స. వి. సర్పమువలె నున్న

అనుసాయము. స. అవ్య. ప్రతి సాయంకాలమందు

అనుసారణి. స. వి. రెండవసారణి; అనఁగా పీఠికకుఁ గల రెండవతంతి

అనుసారము. స. వి. అనుసరణము

అనుసారి. స. విణ. అనుసరించువాఁడు, పోలువాఁడు

అనుసు. దే. వి. ఇనుపకడియము, పొన్ను

అనుసృతి. స.వి. అనుసరించుట, అంకుటాలు

అనుసృష్టి. స. వి. ఒకదానిననుసరించి సృజించుట, యుక్తిపురాలు

అనుస్తరణి. స. వి. తోలు మొదలగునాచ్ఛాదనము, ప్రేత వైతరిణీనదినిదాటుటకై చేయుగోదానము

అనుస్మరణము. స. వి. తలఁపు, తలఁచుట

అనుస్యూతము. స. విణ. ఎడతెగనిది, ఒకటిగా కూర్చఁబడినది, గ్రుచ్చఁబడినది

అనుస్వారము. స. వి. బిందువు, సున్న. విణ. స్వరము ననుసరించి వచ్చునది

అనుహారము. స. వి. అనుకారము, పోలిక

అనూకము. స. వి. కులము, పూర్వజన్మము, స్వభావము

అనూచానము. స. వి. వినయము

అనూచానుడు. స. వి. సాంగముగ వేదాధ్యయనముచేసిన బ్రాహ్మణుడు, వేదార్థము చెప్పఁగలవాఁడు. విణ. వినయముగలవాఁడు

అనూఢ. స. వి. పెండ్లికానిపడుచు, కన్నె

అనూనము. స. విణ. అంతయు, వెలితిలేనిది, హీనముకానిది, నిశ్చయముకానిది

అనూనకము = అనూనము

అనూపము. స. వి. ఎనుఁబోతు, జలసమృద్ధిగల నేల, ఒకానొకదేశము

అనూరాధ. స. వి. = అనురాధ

అనూరుడు. స. వి. గరుత్మంతునియన్న, అరుణుఁడు, సూర్యునిసారథి. విణ. తొడలులేనివాఁడు

అనూర్జితము. స. విణ. అస్థిరము [కాఁడు

అనృజుడు. స. విణ. శఠుఁడు, మోసఅనృజువు = అనృజుఁడు

అనృణత్వము. స. వి. ఋణము లేమి

అనృణము. స. వి. అప్పులేమి

అనృణి. స విణ. అప్పులేనివాఁడు

అనృతకుఁడు. స. విణ. అసత్యమాడువాఁడు

అనృతి = అనృతకుఁడు

అనృతము. స. వి. అసత్యము, కృషి

అనృతవాది. స. విణ. అసత్యమాడువాఁడు

అనేకపము. స. వి. ఏనుఁగు

అనేకము. స. విణ. రెక్క, ఒకటికానిది

అనేడమూకుఁడు. స. విణ. చెవిటిమూఁగ, మోసకాఁడు

అనేహస్సు. స. వి. సమయము, తఱి, కాలము. రూ. అనేహము

అనోకహము. స. వి. చెట్టు, తరువు

అనౌచిత్యము. స. వి. అనర్హత, అసభ్యత

అనౌజస్యము. స. వి. బలము లేమి [యము

అనౌద్ధత్యము. స. వి. గర్వము లేమి, వి న

అన్న. దే. వి. అగ్రజుఁడు, తండ్రి. అవ్య. ఆశ్చర్యమును విషాదాదులఁ దెలుపు

అన్నకిట్టము. స. వి. అన్నమలము, పురీషము

అన్నకోశము. స. వి. అన్నము జీర్ణమగు తిత్తి; ఆమాశయము

అన్నగంధి. స. వి. అజీర్ణముపలనఁ గలిగిన విరేచనములు, గ్రహణి

అన్నగళ. దే. వి. నపుంసకుఁడు

అన్నగళి = అన్నగళ [వాఁడు

అన్నదాత. స. వి. అన్నదానముఁ జేయు

అన్నన్న. దే. అవ్య. ఆశ్చర్యమును దెలుపునది రూ. అన్నఁ న్నా. వి. భార్యకు సోదరుఁడు

అన్నప్రాశనము. స. వి. బిడ్డలకు మొట్ట మొదట అన్నము దినిపించెడి యొక శుభకర్మము. రూ. అన్నప్రాశము

అన్నభేది. స. వి. ఒకదినునుమందు

అన్నము. స. వి. కూడు. విణ. దినఁబడినది

అన్నరసము. స. వి. అన్నముయొక్కసారము, గంజి

అన్నసూక్తము. స. వి. అన్నశుద్ధికై పఠించు మంత్రభాగము [అన్న

అన్నా. దే. అవ్య. ఆశ్చర్యార్థకము. రూ. అన్నాదుఁడు. స. విణ. జఠరదీప్తిగలవాఁడు

అన్ని. దే. సర్వ. ఏ. సమస్తము. విణ. అంత సంఖ్యగలది

అన్ను. దే. వి. ఒల్లెఱుఁగమి, స్త్రీ, భార్య

అన్నుకొను. దే. క్రి. పరవశమగు

అన్నువ. త. విణ. అల్పము, సన్నము. దే. వి. చిన్నవాఁడు, ఆఁడుది

అన్నువు. దే. వి పారవశ్యము, అన్ను

అన్యాకాఁడు. త. విణ. అన్యాయకారి

అన్యాకారి. త. విణ. అన్యాయకారిణి

అన్యము. స. సర్వ. ఇతరము, అన్యము. వి. అన్యాయము

అన్య. స. వి. నాయికలలోనొకతె, పరకీయ

అన్యతమము. స. విణ. అనేకములలోనొకటి

అన్యతరము. స. సర్వ. విణ. రెంటిలో నొకటి [ఇతరవిషయమున

అన్యత్ర. స. అవ్య. మఱియొకచోట,

అన్యథా. స. అవ్య. వేఱువిధముగా

అన్యథాకరించు. స. స. క్రి. వేఱుసేయు, వ్యతిరేకముచేయు

అన్యథాశ్వము. స. వి. వేఱొకవిధముగా అనుట, వ్యతిరేకము

అన్యదా. స. అవ్య. మఱియొకప్పుడు

అన్యపుష్టము. స. వి. కోయిల. విణ. ఇతరులచే పోషింపఁబడినది

అన్యము. స. సర్వ. వేఱొక్కటి, వేఱొ యది. విణ. సరిలేనిది, అసాధారణము

అన్యాదృశము. స. విణ. మఱియొకదాని తో సరియైనది

అన్యాపదేశము. స. వి. వేఱొకదానిని నెపముపెట్టుకొని చెప్పుట

అన్యాయము. స. విణ. న్యాయములేనిది, నీతిలేనిది. వి. అధర్మము

అన్యుఁడు స. సర్వ. ఇతరుఁడు

అన్యోన్యము. స. వి. పరస్పరము, ఒక యర్థాలంకారము

అన్వకు. స. విణ. పెంపడించువాఁడు

అన్వయుఁడు = అన్వయుక్కు
అన్వయము. స. వి. తులము,పదములపొందిక
అన్వయించు. స. స. క్రి. పొందికపఱచు, అర్థముచెప్పు.అ.క్రి.సరిపడు, బోధపడు
అన్వర్థము. స. విణ. పొసఁగినయర్థము కలది, సార్థకమైనది
అన్వర్థకము = అన్వర్థము
అన్వవాయము. స. వి. వంశము
అన్వారోహణము. స. వి. సహగమనము నకై స్త్రీ చితినెక్కుట
అన్వాపనము. స. వి. సేవ, చింత, వడ్ల వాండ్రు మొ. పనివాండ్రు పనిచేయం పాక, పరిశ్రమశాల, వస్తికర్త
అన్వాహార్యము. స. వి. ప్రతినెలకుఁ జేయఁ దగినపిండపితృయజ్ఞాదికము,శుభకార్య మునకు ముందుచేయు నాందీశ్రాద్ధము
అన్వితము. స. విణ. కూడుకొనినది
అన్వితుఁడు. స. విణ. కూడుకొన్న వాఁడు
అన్విష్టము. స. విణ. వెదకఁబడినది
ఆన్వీక్షికి. స. వి. తర్కవిద్య
అన్వీక్షణము. స. వి. వెదకుట, చూచుట
అన్వీతము. స. విణ. కూడుకొనినది
అన్వేషణ (మ్ము). స. వి. వెదకుట. రూ. అన్వేషము
అన్వేషించు. స. స. క్రి. వెదకు
అన్వేషితము. స. విణ. వెదకఁబడినది
అన్వేష్ట. స. విణ. వెదకెడివాఁడు
అప. త. వి. తండ్రి, తల్లి, అక్క, నామాతములందు చేర్చఁబడు పదములలో నొకటి
అప. స.ఉప. విరుద్ధార్థమునిచ్చు ఉపసర్గము
అపక. దే. వి. అలక, అగప
అపకరణము. స. వి. అపకారముచేయుట, తప్పుగాఁ జేయుట
అపకరించు. స. స. క్రి. గెంటుటవలన నవమానపఱచు, హానిచేయు
అపకర్త. స. విణ. అపకారముచేయు వాఁడు, వి. శత్రువు
అపకారకుఁడు = అపకర్త
అపకర్తనము. స. వి. ముక్కులుగాఁకోయుట
అపకర్షము. స. వి. ఆకర్షణము, తక్కువపాటు, వెనుకకు తీసికొనిపోవుట, శ్రాద్ధాదులను ఉచితకాలముకంటె ముందు చేయుట, ఒకపదమును ఒకసూత్రము నుండి పూర్వసూత్రాన్వయమునకై గ్రహించుట [కళంకములేనిది
అపకళంకము. స. విణ. గొప్పకళంకము,
అపకారము. స. వి. కీడు, ద్రోహము
అపకారి. స. విణ. అపకారముచేయువాఁడు
అపకీర్తి. స. వి. చెడుపేరు
అపకృతి. స. వి. కీడు, అపకారము
అపకృతుఁడు. స. విణ. అపకారము చేయఁబడినవాఁడు [బడినది
అపకృష్టము. స. విణ. అధమము, ఆకర్షిం
అపకృష్టి. స. వి. అపకర్షణము, ఆకర్షణము
అపక్రమము. స. వి. క్రమభంగము, యుద్ధమునుండి పాఱుట
అపక్రమించు. స. అ. క్రి. యుద్ధమునుండి పాఱిపోవు, తొలఁగిపోవు
అపక్రోశము. స. వి. తిట్టు
అపక్వము. స. విణ. పండనిది, పచ్చిది
అపక్షయము. స. వి. తగ్గుట, నాశము
అపక్షీణము. స. విణ. తగ్గినది
అపఖ్యాతి. స. వి. అపకీర్తి, చెడ్డపేరు
అపగతము. స. విణ. పోయినది, గతించినది
అపగమము. దే. వి. గమనము, పోక
అపచ్ఛదము. స. వి. శరీరము, అవయవము

అపఘాతము. స. వి. కొట్టుట, చెంపుట, బలవన్మరణము

అపచయము. స. విణ. తక్కువ. వి. పువ్వులను గోయుట, వాని, నష్టము

అపచయించు. స. స. క్రి. పువ్వులఁగోయు

అపచరించు. స. స. క్రి. పెద్దలయెడ తప్పుచేయు, అవమానించు [వాఁడు

అపచాయితుఁడు. స. విణ. పూజింపఁబడిన

అపచారము. స. వి. పెద్దలయెడఁ జేసిన తప్పు, లోపము, వాని, చేవు, అపథ్యము, విశాశము

అపచితము. స. విణ. పూజింపఁబడినది, చిక్కినది, క్షీణించునది. వి. తరుగుట, పూజించుట

అపచితి. స. వి. వాని, పూజ, వ్యయము, ప్రాయశ్చిత్తము [డు

అపచితుఁడు. స. విణ. పూజింపఁబడినవాఁ

అపచుఁడు. స. విణ. చేతకానివంటవాఁడు

అపజయము. స. వి. పరాజయము, ఓటమి

అపజాతుఁడు. స. వి. దుష్టపుత్రుఁడు

అపజ్ఞానము. స. వి. లేదనుట, మఱుగు పఱచుట

అపటి. స. వి. తెర

అపటువు. స. వి. బాలుఁడు, తెవులు గొంటు. విణ. అసమర్థుఁడు, సోమరి

అపణ్యము. స. విణ. అమ్మఁగూడనిది

అపతల్పకము. స. వి. అర్ధచంద్రాకారమైన తలుగడ

అపతోక. స. వి. ఈఁదుకపోయినయీవు

అపత్నీకుఁడు. స. వి. భార్యపోయినవాఁడు

అపత్యము. స. వి. సంతానము, బిడ్డ

అపత్రపు. స. వి. పరులవలనఁ గలిగినసిగ్గు, సిగ్గుమాలినతనము

అపత్రపిష్ణువు. స. విణ. సిగ్గుగలవాఁడు, సిగ్గుపడువాఁడు

అపథము. స. వి. తప్పుత్రోవ, దుష్టమార్గము

అపథ్యము. స. విణ. పథ్యముకానిది, హితముకానిది

అపదము. స. వి. ప్రత్యయాదికము, నీచస్థానము. విణ. కాలులేనిది [లేనిది

అపదాంతరము. స. విణ. కడసినది, ఎడము

అపదానము. స. వి. కడచినపని, సద్వృత్తి

అపదార్థము. స. వి. శూన్యత

అపదిశము. స. వి. రెండుదిక్కుల మధ్యభాగము, దిక్కు, దిమూల

అపదూఁతు. మి. గ్రా. వి. ఊరకమోపిన దూఁతు, లేనిపోనినింద

అపదేవత. స. వి. పిశాచము, పయ్యము

అపదేశము. స. వి. నెపము, నిమిత్తము, కపటము, నీచస్థానము, లక్ష్యము

అపధ్వంసము. స. వి. నాశము, భ్రంశము

అపధ్వస్తము. స. విణ. తిట్టఁబడినది, తిరస్కరింపఁబడినది, విడువఁబడినది

అపధ్వస్థుఁడు. స. విణ తిరస్కరింపఁబడినవాఁడు, వెలివేయఁబడినవాఁడు

అపనమ్మిక. మి. గ్రా. వి. అవిశ్వాసము, అనుమానము [విణ. కన్నులులేనిది

అపనయనము. స. వి. తొలఁగించుట, కీడు.

అపనయము. స. వి. తొలఁగించుట, దుష్టనీతి

అపనయించు. స. స. క్రి. తొలఁగించు, పోఁగొట్టు [దూఁతు

అపనింద. స. వి. మృషాదూషణము. అప

అపనీతము. స. విణ. తొలఁగింపఁబడినది

అపనుదము. స. విణ. తొలఁగించునది, ఖండించునది

అపనెపము. మి. గ్రా. వి. అపవాదము

అపనేయము. స. విణ. తొలఁగింపఁదగినది
అపనోదము. స. వి. తొలఁగించుట, దూరము చేయుట, వాదమును ఖండించుట
అపనోది. స. విణ. తొలఁగించునది
అపపాతము. స. వి. చేదువుటఁగోని తప్పు, తప్పిపాతము
అపపాడి. వా. మి. వి. అన్యాయము
అపపాత్రుఁడు. స. విణ. కులముచెడినఁబట్టి తన బంధువుల పాత్రలతో నీట్లు త్రాగ నీయఁబడనివాఁడు
అపపాత్రితుఁడు = అపపాత్రుఁడు
అపపాదత్రము. స. వి. లాడముకొట్టని గుఱ్ఱము మొదలగునది
అపపీడ. స. వి. హఠాత్తుగాఁ గలుగుచ్యాధి
అపప్రజాత. స వి. గర్భవిచ్ఛిత్తి గలిగిన స్త్రీ
అపప్రథ. స. వి. చెడ్డపేరు, అకీర్తి
అపప్రదానము. స. వి. లంచము
అపభ్రంశము. స. వి. అపశబ్దము, జోఁటు, ప్రాకృతభాషావిశేషము, స్వభావభ్రష్టుఁడగుట
అపభాషణము. స. వి. నింద, తిట్టు
అపభూతి, స. వి. అపజయము, నష్టము
అపమర్దము. స. వి. బాధ, దుస్తు [రము
అపమానము. స. వి. అవమానము, అనాద
అపమార్గము. స. వి. ప్రక్కత్రోవ, చెడు త్రోవ [చేయుట
అపమార్జనము. స. వి. తుడుచుట, శుద్ధము
అపమిత్యకము. స. విణ. తుదువయుంచి యెరువు తెచ్చుకొన్నది
అపమృత్యువు. స వి. అకస్మాత్తుగాఁ గలిగిన చావు, అకాలమరణము, గండము
అపమృషితము స. విణ. తెలియఁబడనిది, సహింపఁ గూడనిది
అపయశము. స. వి. అపఖ్యాతి
అపయానము. స. వి. అపక్రమము, వెనుకకుఁ బోవుట [విద్య
అపర. స. స. మావి, పడమటిదిక్కు, ఒక
అపరంజి. దే. వి. కుందనము, మేలిమిబంగారు
అపరక్తము. స. విణ. రంగులేనిది, రక్తములేనిది, తృప్తిలేనిది
అపరక్రియ. స. వి. చేచ్చినవానినిగుఱించి వెనుకచేయు కర్మము, ఉత్తరక్రియ
అపరగిరి. స. వి. అస్తాద్రి, పడమటికొండ
అపరజలధి. స. వి. పశ్చిమసముద్రము
అపరతి. స. వి. అతృప్తి
అపరనామము. స. వి. రెండవపేరు
అపరపక్షము. స. వి. కృష్ణపక్షము
అపరభాగము. స. వి. వెనుకటిభాగము
అపరము. స. వి. వీఁగు వెనుకభాగము విణ. ఇతరము, క్రిందిది, మీఁదిది, వెనుకటిది, తరువాతిది.
అపరవము. స. వి. కలహము, అపకీర్తి
అపరస్పరము. స. విణ. ఎడతెగనిది
అపరాంగము. స. వి. దేహముయొక్క వెనుకటిభాగము
అపరాగము. స. వి. విరోధము, అతృప్తి
అపరాజిత. స. వి. పార్వతి, విష్ణుక్రాంతము, తాయెత్తు, మంత్రవిద్య
అపరాజితము. స. వి. ఇంద్రధనుస్సు. విణ. జయింపఁబడనిది
అపరాజితుఁడు. స. వి. విష్ణువు, శివుఁడు. విణ. గెలువఁబడనివాఁడు [లేయి
అపరాత్రి. మి. వి. అర్ధరాత్రము, నడు
అపరాధము. స. వి. తప్పు, దండన
అపరాధి. స. విణ. తప్పుచేసినవాఁడు

అపరాద్ధము. స. విణ. గుఱితప్పినది, అపరాధముచేసినది, అపరాధముచేయఁబడినది [అపరకర్మలు

అపరాలు. దే. వి. బ. కాయధాన్యము.

అపరాహ్ణము. స. వి. దినమును మూఁడు సమభాగములు చేయఁగా కడపటి భాగము, పగటిచివరిభాగము

అపరిగ్రహము. స. వి. ఒకరిపలన నెద్దియుఁ గొన నిష్టములేమి, దానము ప్రతిగ్రహింపకుండుట

అపరిచ్ఛిన్నము. స. విణ. కనుఁగొనఁబడనిది, సంబంధము గలది [బడనిది

అపరినిష్ఠితము. స.విణ. యుక్తముగా నుంచఁ

అపరిమితము. స. సణ. పరిమితికానిది, పరిమితములేనిది

అపరిశేషము. స. విణ. మిగతలేనిది

అపరిష్కృతము. స. విణ. నునుపుచేయఁబడనిది, ముతక అయినది, సంస్కరింపఁబడనది [నిది

అపరివార్యము. స. విణ. పోఁగొట్టఁగూడఁ

అపరీక్షితుఁడు. స. విణ. ఆలోచన లేక చేయువాఁడు

అపరూపము. స. వి. వికృతాకారము, ఆశ్చర్యముపుట్టించురూపము. విణ. ఆశ్చర్యకరమైనది, విశేషమైనది

అపరోక్షము స. విణ. గోచరము, సమక్షము, ప్రత్యక్షము

అపరోధము. స. వి. నిషేధము, వర్జనము

అపర్ణ. స. వి. పార్వతి

అపర్యాప్తము. స. విణ. చాలనిది, అమితము, అసమర్థము, కొలఁదిలేనిది

అపర్యాప్తి. స. వి. చాలమి, అసమాప్తి, కొలఁదిలేమి

అపలపించు. స. స. క్రి. మఱుఁగుపుచ్చు, కప్పిపుచ్చు

అపలభ. స. వి బుద్ధివిశేషము

అపలాపము. స. వి. మఱుఁగుమాట, ఎఱఁగియుండఁగా నెఱుఁగ ననుట

అపలాపి. స. విణ. మాటను మఱుగుపఱచువాఁడు, ఎఱఁగియుండి యెఱుఁగ ననువాఁడు [దించు, కప్పిపుచ్చిచెప్పు

అపలాపించు. స. స. క్రి. నిరసించు, నిం

అపవచనము. స. వి. దుర్భాషలాడుట, ఆక్షేపములు పలుకుట

అపవనము. స. వి. తోఁట

అపవరకము. స. వి. లోఁగలిగది

అపవరణము. స. వి. కప్పుట, వస్త్రము

అపవర్గము. స. వి. మోక్షము, ముక్తి, సమాప్తి, ఫలప్రాప్తి [క్తి

అపవర్జనము. స. వి. విడుపు, మోక్షము,

అపవర్తనము. స. వి. మిక్కిలి తక్కువ పనులనుండి మరలుట, మాఱుట, అపహరించుట, (గణిత) భాజ్యభాజకములకు రెంటికిని సమాన మగు సంకెతోవానిని భాగించుట

అపవాదము. స. వి. దూఱు, ఆజ్ఞ, అసత్యవాదము, తప్పువాదము, నస్మృకము, బాధించువస్తువు, అపస్వరము

అపవారణము. స. వి. మఱుఁగు, వ్యవధానము. విణ. కప్పిపుచ్చునది, నివారణములేనిది

అపవారితము. స. వి. కప్పిపుచ్చుట, తోలఁగించుట. విణ. కప్పిపుచ్చఁబడినది, (నాటక) ప్రకటనము గా కుండఁగ ప్రక్కకు తిరిగి ఒకనికి మాత్రమే వినఁబడునట్లు చెప్పఁబడినది

అపవాహనము = అపవాహము [గించుట
అపవాహము. స. వి. తీసికొనిపోవుట, తొల
అపవిత్రము. స. విణ. పవిత్రముకానిది, అపరిశుద్ధమైనది
అపవిద్య. స. వి. అజ్ఞానము, మాయ
అపవిష. స. వి. అతిపస
అపవృత్తము. స. విణ. మరలినది. వి. సూర్యగమనమార్గము
అపవృత్తి. స. వి. తుద
అపశే. స. వి అసమయము
అపసోఢ. స. విణ. మోసికొనిపోవువాడు
అపవ్యయము. స. వి. పాడువ్యయము
అపశకుడు. స. విణ. నీచుడు
అపశబ్దము. స. వి. అపభ్రంశము, వ్యాకరణ విరుద్ధమైన పదము
అపశ్రయము. స. వి. తలగడ
అపష్వష్వ. స. విణ. ప్రతికూలము, విపరీతము. వి. కాలము
అపసత్యము. స. విణ. అప్రమాణము
అపసధ్యము. స. వి. ఔపాసనాగ్ని
అపసరణము. స వి. తీసివేయుట, తప్పుకొనిపోవుట
అపసరము. స. వి. తొలగుట
అపసర్పిల్లు. స. అ. క్రి. తొలగు, తప్పుకొనిపోవు
అపసర్జనము. స. వి. విడుపు, ఈవి, వధము
అపసర్పుడు. స. వి. వేగులవాడు
అపసవ్యము. స. వి. కుడిభాగము. విణ. ప్రతికూలము, దక్షిణము
అపసారము. స. వి. అపసరము, తొలగుట
అపసిద్ధాంతము. స. వి. తప్పుసిద్ధాంతము
అపస్కరము. స. వి. రథముయొక్కయే దేని అవయవము
అపస్నాతుడు. స. విణ. చేపునిమిత్తము స్నానము చేసినవాడు [ము
అపస్నానము. స. వి. చేపునిమిత్తపుస్నాన
అపస్తారము. స. వి. దుఃఖాదులచే గలిగెడి యావేశము, రోగవిశేషము, మణుపు, పిచ్చి
అపస్తారి. స. విణ. అపస్తారముకలవాడు
అపస్మృతి. స. వి. అపస్తారము, మూర్ఛ
అపస్వరము. స. వి. తప్పుస్వరము
అపహతము. స. విణ. నాశనముచేయబడినది, చేంపబడినది
అపహతి. స. వి. నాశనము
అపహము. స. విణ. చెఱుచేనది, పోగొట్టునది
అపహరణము. స. వి. మోసపుచ్చి తీసికొనిపోవుట, పోగొట్టుట, దొంగిలించుట
అపహరించు. స. స. క్రి. మోసపుచ్చి తీసికొనిపోవు, దొంగిలించు, తగ్గించు
అపహర్త. స. విణ. అపహరించువాడు
అపహసించు. స. అ. క్రి. వికటముగనవ్వు. స. క్రి. గేలిచేయు, పరిహసించు
అపహసితము. స. వి. అపహాసము, ఎగతాళి, అకారణమైన నవ్వు
అపహారము. స. వి. అపహరించుట, హరణ
అపహాసము. స. వి. ఎగతాళి
అపహాస్యము = అపహాసము
అపహృతము. స. విణ. అపహరింపబడినది
అపహృతి. స. వి. అపహరణము
అపహ్నవము. స. వి. మఱుగుమాట, స్నేహము, ఒకానొక యర్థాలంకారము
అపహ్నవించు. స. స. క్రి. మర్మపెట్టు, కప్పిపుచ్చి చెప్పు
అపహ్నుతి = అపహ్నవము

అపాంక్తేయుఁడు.స.విణ. పంక్తిలోనుండుట కర్హుఁడు కానివాఁడు

అపాంగము. స. వి. కడకన్ను, అంగహీనము, తిలకము. విణ. అంగహీనమైనది

అపాంపతి. స. వి. సముద్రము

అపాకరణము. స. వి. తొలఁగించుట, తోలివేయుంట, తుడిచివేయుంట, (అప్ప) తీర్చుట [తీర్చు

అపాకరించు. స. స. క్రి. తొలగించు,

అపాకర్త. స. వి. అప్పుతీర్చుట, తీర్చివేయుంట, నిరసించుట

అపాటవము. స. వి. అశక్తి, దౌర్బల్యము, రోగము, నేర్పులేమి

అపాత్రము. స. విణ. పనికిమాలిన పాత్రము, అయోగ్యమయినది

అపాత్రుఁడు. స. విణ. అయోగ్యుఁడు, దానమునకు తగనివాఁడు

అపాదానము. స. విణ. ఎందుండి పాయునో ఆది, వెలువడుట

అపాననము. స. వి. ఊపిరి లోనికిఁదీయుట, నిశ్వాసము

అపానము. స. వి. ముడ్డి లేక మూడి, మూడిగాలి; ఊపిరివిడుచుట, క్రిందికిపోవు వాయువు

అపానృతము. స. విణ. అసత్యముకానిది, నిజమైనది

అపామార్గము. స. వి. ఉత్తరేణుమొక్క

అపాయము. స. వి. హాని, చెఱుపు, విడఁదీయుట

అపారపారము. స. వి. సముద్రము

అపారము. స. వి. ఈవలిదరి. విణ. దరిలేనిది [ర్థకము

అపార్థము. స. వి. తప్పర్థము. రూ. అపా

అపావృతము. స. విణ. కప్పఁబడనిది, విచ్చేలవిడియైనది, తెఱవఁబడినది. స్వతంత్రము. రూ. అపావృతి

అపావృతుఁడు స. విణ. స్వతంత్రుఁడు

అపావృత్తము. స. విణ. మరలినది, క్రిప్పఁబడినది

అపాశ్రయము. స. వి. ఒఱగుదిండు విణ. ప్రాపుపోయినది [తొలఁగించుట

అపాసనము. స. వి వధము, చిమ్ముట,

అపాసనము. స. వి. తోసివేయుట, విడుచుట, చేంపుట [నది

అపాసువు. స. విణ. ప్రాణములేనిది, చేచ్చి

అపాస్తము. స. విణ. నివర్తింపఁబడినది. చిమ్మఁబడినది [తండ్రిలేనిది

అపితృకము. స. విణ. తండ్రిదిక్కానిది,

అపిధానము. స. వి. తిరోధానము, మఱుఁగు

అపినద్ధము. స. విణ. కట్టఁబడినది (వస్త్రము)

అపీతము. స. విణ. త్రాగనిది

అపుంసుఁడు. స. విణ. పురుషుఁడుకానివాఁడు, భోష్టావాఁడు

అపుంస్క. స. వి. మగఁడులేని స్త్రీ

అపుడు. దే. వి. అవ్య. అప్పుడు. రూ. ఆప్డు

అపుణ్యము. స. విణ. దుష్టమైనది

అపునర్భవము. స. వి. మోక్షము, తిరిగి పుట్టకపోవుట. విణ. పునర్భవము లేనిది

అపురూపము. త. విణ. అపూర్వము, పూర్వములేనిది, అరుదు, వింతయైనది

అపుష్పము. స. వి. మేడిచెట్టు [షము

అపూపము. స. వి. పిండివంట, భక్ష్యవిశే

అపూరణి. స. వి. బూరుగుచెట్టు

అపూర్వము. స. విణ. అపురూపము, తెలియనిది, క్రొత్తది, కారణములేనిది. వి. పరబ్రహ్మము

అపూర్వవాది. స. వి. మీమాంసకుఁడు
అపృష్టము. స. విణ. అడుగఁబడనిది
అపేక్ష. స. వి. కోరిక, కాంక్ష, ఆసక్తి, ప్రేమ [క్షించు
అపేక్షించు. స. స. క్రి. కోరు, కాం
అపేక్షితము. స. విణ. కోరఁబడినది
అపేక్ష్యము. స. విణ. కోరఁదగినది [నది
అపేతము. స. విణ. లొలఁగినది, పరువెత్తి
అపేయము. స. విణ. త్రాగఁదగనిది
అపోగండుఁడు. స. వి. శిశువు. విణ. చొట్ట పోయిన శరీరము గలవాఁడు, పళులు గలవాఁడు
అపోసానము. త. వి. భోజనమున కారంభ మందును అంతమందును మంత్రముతో తీసికొనెడు జలము, ఆపోశనము
అపోహకుఁడు. ద్వ. ఆ. క్రి. భ్రాంతిపడు
అపోహము. స. వి. లేనిది ఊహించుట, తప్పైనయూహ, భ్రాంతి
అపోహముపుచ్చు. మి. స. క్రి. పాడు చేయు, భ్రంశముచేయు [పితికినము
అపౌరుషేయము. స. వి. అమానుషశక్తి,
అప్డు. దే. వి. అవ్య. అప్పుడు
అప్ప. త. వి. తండ్రి, తల్లి, అక్క, అన్న. అవ్య. ఆశ్చర్యమును వాత్సల్యమును దెలుపునది. రూ. అప్పా, అప్పప్ప
అప్పగించు. త. స. క్రి. ఒప్పగించు, అధీనముచేయు
అప్పగింత. త. వి. ఒప్పగింత, అర్పణము
అప్పచి. దే. వి. అపూపము
అప్పచ్చి = అప్పచి [ఒకఆట
అప్పచ్చులు. దే. వి. అపూపములు. బ.
అప్పటము. దే. విణ. కలపడములేనిది, అచ్ఛము
అప్పటి. దే. అవ్య. మరలమరల [టము
అప్పడము. త. వి. భక్ష్యవిశేషము, అర్ప
అప్పతి. స. వి. వరుణుఁడు, సముద్రుఁడు, నీటిజోడు
అప్పన. త. వి. అనుమతి, ఆజ్ఞ, అప్పనము
అప్పనము. త. వి. అప్పణము, కప్పము, కానుక, కరము
అప్పనపేయము. త. స. క్రి. ఒప్పగించు
అప్పము. త. వి. భక్ష్యవిశేషము, గుడా పూపము
అప్పళము. త. వి. అప్పడము, అస్థాల నము. అవ్య. ఖేము. బ. బాలక్రీడా విశేషము
అప్పళించు. త. అ. క్రి. యల్పించు. స. క్రి. చేఱుచు, కప్పు, గ్రహించు, తుడుచు, మెత్తు, ఆక్రమించు, పూను, కానుక
అప్పళింత, త. వి. చేఱుపు [నీటికాలువ
అప్పనము. దే. అవ్య. సతతము. వి. చిన్న
అప్పాట. దే. అవ్య. అసమయమందే
అప్పిత్తము. స. వి. నిప్ప
అప్పీలు. ఆం. వి. వ్యవహారములలో క్రింది యధికారుల తీర్పును విమర్శించుటకై పై యధికారులకు చేసికొను విన్నపము
అప్పు. దే. వి. ఋణము. స. వి. జలము
అప్పుడు. దే. వి. అవ్య. ఆకాలము. రూ. అపుడు [పడు
అప్పుపడు. దే. అ. క్రి. ఋణపడు, బాకి
అప్పులకాఁపు. దే. వి. అప్పుపుచ్చుకొన్న వాఁడు
అప్పులపోతు = అప్పులకాఁపు
అప్పులవాఁడు. దే. వి. అప్పిచ్చినవాఁడు
అప్పుసప్పులు దే. వి. బ. అప్పులు

అప్యము. స. విణ. నీటిసంబంధమైనది
అప్రకాశక. స. వి. తెలియరాని
అప్రకాశము. స. విణ. కాంతిలేనిది, రహస్యమైనది
అప్రకృతము. స. విణ. ప్రకృతముకానిది
అప్రగుణము. స. విణ. చెడరినది, ఆకుఁడు
అప్రతర్క్యము. స.విణ. విచారింపఁబడనిది
అప్రతికారము. స. వి. కృతఘ్నత, ప్రతిక్రియలేమి. విణ. ప్రతికారములేనిది
అప్రతిగ్రాహకుఁడు. స. విణ. ఒకరివలన నౌద్దియుఁ గొననివాఁడు
అప్రతిద్వంద్వుఁడు. స. విణ. అసమానుఁడైనవాఁడు, ఎదిరిలేనివాఁడు
అప్రతిపత్తి. స. వి. అంగీకారము, తెలివిలేమి, అజాగరూకత, కలవరము
అప్రతిభటుఁడు. స.విణ.సాటిలేనిశూరుఁడు
అప్రతిమము. స. విణ. సాటిలేనిది
అప్రతిరథుఁడు = అప్రతిభటుఁడు, శత్రువులేనివాఁడు
అప్రతిరథము. స విణ. నిరుపమానము
అప్రతిష్ఠ. స. వి. అగౌరవము, అపకీర్తి
అప్రతివాతము. స.విణ. అనివార్యము, అడ్డమాడఁగూడనిది, తిరస్కరింపఁబడనిది
అప్రదక్షిణము. స. వి. ఎడమప్రక్కగా చుట్టివచ్చుట, అవసవ్యముగా తిరుగుట
అప్రమాణము. స. వి. తప్పుప్రమాణము, ప్రమాణములేమి
అప్రమాదము. స. వి. జాగ్రత్త
అప్రమేయము. స. విణ. మితిచెప్పఁదగనిది, ఊహింపరాకయ్యముకానిది [ఁడనిది
అప్రయుక్తము. స. విణ. ఉపయోగింపఁ
అప్రయోజకుఁడు. స. విణ. ప్రయోజకుఁడుకానివాఁడు, పనికిమాలినవాఁడు
అప్రయోజనము. స.వి. ప్రయోజనములేమి
అప్రవృత్తి. స. వి పనిచేయకుండుట, మాంద్యము, విరేచనబద్ధము [హీనము
అప్రశస్తము. స. విణ. ప్రశస్తముకానిది,
అప్రసక్తము. స. విణ. అడుగఁబడనిది, సంబంధములేనిది, పట్టుదలలేనిది
అప్రసాదము. స. వి. అనుగ్రహములేమి
అప్రసిద్ధము. స. విణ. ప్రసిద్ధముకానిది
అప్రసిద్ధి. స. విణ. ప్రసిద్ధిలేనిది. వి. అపకీర్తి, ప్రసిద్ధిలేమి
అప్రస్తుతము. స. విణ. అర్థముకానిది, అప్పటికి సంబంధములేనిది, కార్యమునకు భూనుకొనఁబడనిది
అప్రహతము. స. వి. దున్ననినేల. విణ. దున్ననిది, చలువచేయఁబడనిది
అప్రాకరణికము. స. విణ. అంశమునకు సంబంధింపనిది [విశేషమైనది
అప్రాకృతము.స. విణ. సామాన్యముకానిది,
అప్రాప్తవ్యవహారుఁడు. స. విణ. వ్యవహారదశకు రానివాఁడు
అప్రాప్యము. స విణ. పొందశక్యముకానిది
అప్రామాణికము స. వి.ణ నమ్మఁదగనిది
అప్రామాణికుఁడు. స. విణ. ప్రామాణికుఁడుకానివాఁడు విశ్వసింపఁదగనివాఁడు
అప్రాప్యుఁడు. స. విణ. భుక్తియుఁడు భుజింపఁదగనివాఁడు, నిద్యుఁడు
అప్రియము. స. విణ. ప్రియముకానిది
అప్సగ = అప్సరస
అప్సరస. స. వి. అప్సరస్త్రీ, అచ్చెర
అఫేనము. స. విణ. నురుగులేనిది (పాలు). వి నల్లమంసు [చెడినది
అబందర. త. విణ. క్రమభంగము, చెక్కు
అబక. దే. వి. కొయ్యతెడ్డు, అగప

అబద్ధము. స. విణ. అనర్థకము, పొసఁగని మాట, అసత్యవచనము

అబల. స. వి. స్త్రీ. విణ. బలములేనిది

అబాధము. స. విణ. అడ్డుపాటులేనిది, బాధింపనిది

అబాధితము. స. విణ. నిరాక్షేపమైనది

అబిసిలం. దే. వి. సిగారు, చావ్యాళి

అబోధము. స. వి. తెలివిలేమి, చైతన్యము లేమి [యన సమయము

అబోధవేళ. స. వి. అపరాత్రి, అనధ్య

అబ్జజుఁడు. స. వి. బ్రహ్మ, తమ్మిచూలి

అబ్జబాంధవుఁడు. స. వి. సూర్యుఁడు

అబ్జము. స. వి. శామర, ఉప్పు, శంఖము

అబ్జయోని. స. వి. బ్రహ్మ

అబ్జారి. స. వి. చంద్రుఁడు

అబ్జిని. స. వి. సరస్సు, పద్మసమూహము

అబ్జుఁడు. స. వి. చంద్రుఁడు, ధన్వంతరి

అబ్దము స. వి. వీడు,అద్దము, మబ్బు, ఒకానొక కొండ [అనుసంఖ్యకు గుర్తు

అబ్ధి. స. వి. సముద్రము, సరస్సు, శాల్మగు

అబ్ధికఫము. స. వి. కుసుగ

అబ్ధిజ. స. వి. లక్ష్మీదేవి

అబ్ధిజము. స. వి. శంఖము

అబ్ధిజీవి. స. వి. చేపలనుబట్టి జీవించేవాఁడు

అబ్ధిపల్లవము. స. వి. పగడము

అబ్ధిమేఖల. స. వి. భూమి

అబ్బ. క. వి. తండ్రి. అవ్య. బాధకు ఆశ్చర్యమును దెల్పునది. రూ. అబ్బా

అబ్బకాఁడు. దే. విణ. మూఢుఁడు

అబ్బరము. క. విణ. ఆహారము. వి. వింత. రూ. అబ్బురము

అబ్బాటు. దే. వి. జనసమ్మర్దమువలనఁ గలిగెడు కాక, ఆకస్మికము

అబ్బాఁడు. దే. అ. క్రి. కడఁబడు

అబ్బు. క. అ. క్రి. దొరకు, సిద్ధించు, ఈడేఱు [వెలుఁగుపడు

అబ్బురపడు. క. అ క్రి. ఆశ్చర్యపడు, అబ్బురపాటు. క. వి. అబ్బురపడుట, అద్భుతము [అపూర్వము

అబ్బురము. క. వి. వింత, ఆశ్చర్యము. విణ.

అబ్బె. దే. అవ్య. అనిష్టము అనాదరము మొదలగు భావములను దెలుపును

అబ్బెందఁ. దే. వి. ఒకానొకచెట్టు†

అబ్బెసము. క. వి. అలవాటు, అభ్యాసము

అబ్భక్షణము. స. వి. నీళ్లు త్రాగియుండు నొక ఉపవాసము

అబ్రపడు. క. అ. క్రి. ఆశ్చర్యపడు [ము

అబ్రము. క.వి.విణ. ఆశ్చర్యము, అపురూప

అబ్రహ్మచర్యము. స. వి. సంభోగము

అబ్రహ్మణ్యము. స. విణ. చంపఁదగనను మాట,చంపవలదని చెట్టుమొఱ, మొట్టి, బ్రాహ్మణునికిఁ దగనిది

అబ్రాశి. స. వి. సముద్రము, నీటికుప్ప

అబ్రాహ్మణుఁడు. స. వి. బ్రాహ్మణుఁడు కాని వాఁడు [లను మాటుట

అబ్రాహ్మణ్యము. న. వి. బ్రాహ్మణాచారము

అబ్లింగము. స. వి. జలకణములు, జలములో వాయురూపమగు జలభాగము [లేనిది

అభంగము. స. విణ. భంగము లేనిది, అలలు

అభంగురము. స. విణ. నశింపనిది, చెడనిది, నిరంతరమైనది, దృఢమైనది

అభక్ష్యము. స. విణ. తినఁగూడనిది

అభమంశుభము. స. వి. శుభాశుభములు, మంచిచెడ్డలు

అభయం. స. వి. కరకచెట్టు† [లేనిది

అభయము. స. వి. పట్టివేరు. విణ. భయము

అభర్తృక. స. వి. విధవ, పెండ్లికానిస్త్రీ
అభవము. స. వి. జన్మరాహిత్యము, మోక్షము, నాశము
అభవుఁడు. స. వి. ఈశ్వరుఁడు. విణ. పుట్టుకలేనివాఁడు
అభాండము. వా. వి. అపవాదము
అభాగ్యము. స. వి. భాగ్యములేమి, దారిద్ర్యము. విణ. భాగ్యము లేనిది
అభావము. స. వి లేమి. చోవు
అభాషణము. స. వి. మాటలేమి, మౌనము
అభాసము. స. వి. భ్రంశము, చెడుట, భిన్నాభిప్రాయము కలిగియుండునది. రూ. అభాసు, అభాసు
అభికము. స. వి. కామము
అభికామము. స. వి. కోరిక, ప్రేమ
అభికుఁడు. స. విణ. ఇచ్ఛకలవాఁడు, పలపుకలవాఁడు
అభిక్రందము. స. వి. ఆఱుపు, కూఁత
అభిక్రమము. స. వి. దండెత్తిపోవుట, ఆరంభము
అభిక్రోశకుఁడు. స. విణ. తిట్టువాఁడు
అభిక్రోశము. స. వి. నింద, ఏడ్పు
అభిఖ్య స. వి. పేరు, కీర్తి
అభిఖ్యానము. స. వి. కీర్తి
అభిగంకి.స. విణ. స్త్రీసంబంధముగలవాఁడు
అభిగతము. స. విణ. పొందఁబడినది
అభిగమనము. స. వి. ప్రాప్తము, ఎదురుగాఁ బోవుట, సమీపించుట, కలియుట
అభిగమము = అభిగమనము [మ్యమైనది
అభిగమ్యము. స. విణ. పొందఁదగినది, సౌ
అభిగామి. స. విణ. పొందువాఁడు, పొందువాఁడు, సేవించువాఁడు, భోగించువాఁడు
అభిగుప్తి. స. వి. రక్షణము
అభిగోప్త. స. వి. కాపాడువాఁడు
అభిగ్రహము. స. వి. శత్రువు నెదిరించుట, దొంగలు దారికొట్టుట, గౌరవము
అభిఘరించు. స. స. క్రి. అన్నాదులపై శుద్ధికై నెయ్యిచుక్కవేయు, అభిఘారముచేయు
అభిఘాతము. స. వి. కొట్టు, దెబ్బ. హాని
అభిఘాతి. స. వి. శత్రువు, అభిఘాతకుఁడు
అభిఘారము. స. వి. అభిఘరించుట, సంస్కారార్థము నేయి అన్నాదులపై చిలుకుట [తిరుగు
అభిచరించు. స. అ. క్రి. తిరుగు, చుట్టును
అభిచరుఁడు. స. వి. సహాయుఁడు, తోడు వచ్చినవాఁడు [కర్మము, పంపు
అభిచారము. స. వి. హింసార్థమైన హోమ
అభిచారికుఁడు. స. వి. గారడివిద్యవాఁడు
అభిజనము. స. వి. పుట్టుచోటు, కులము, పాగడ్త, కులక్రమాగతమయినవిద్య, గోత్రము, గొప్పకులమువారు
అభిజనుఁడు. స. విణ. కులశ్రేష్ఠుఁడు, మూలపురుషుఁడు
అభిజాతుఁడు. స. విణ. మంచికులమునఁ బుట్టినవాఁడు, చేవగలవారి, తగవరి
అభిజిత్తు. స. వి. పగటిబదునాల్గుగడియల మీఁద రెండుగడియలకాలము, ఒక నక్షత్రము. విణ. అంతటను జయించువాఁడు
అభిజ్ఞానము. స. వి. గుఱుతు, తెలివి
అభిజ్ఞుఁడు.స. విణ. తెలివిగలవాఁడు, నేర్పరి
అభికశ్చరులు. స. వి. పరివారము
అభిదర్శనము. స. వి. చూచుట
అభిదర్శించు. స. స. క్రి. చూచు

అభిద్యమానము. స. విణ. వేఱుకానిది, కూడియుండనిది

అభిద్రవణము. స. వి. మొట్టడి, పరుగెత్తుట

అభిధ. స. వి. సంకేతములగు పదపదార్థముల సంబంధమును దెలియఁ జేయు నొక శబ్దవృత్తి, చెప్పుట, పేరు

అభిధానము. స. వి. పేరు [ర్థము

అభిధేయము. స. వి. అభిధానము, శబ్దా

అభిధ్య. స. వి. పరద్రవ్యమునం దపేక్ష

అభినందనము. స. వి. సంతోషించుట, స్తుతించుట

అభినందించు. స. అ. క్రి. సంతోషించు. స. క్రి. పొగడు, సంతోషముతోఁ జూచు [బడినది

అభినంద్యము. స. విణ. సంతోషపెట్టఁ

అభినయము. స. వి. అంగన్యాసాదులచే అర్థమును సూచించుట,దృశ్యకావ్యము

అభినయించు. స. స. క్రి. అర్థమును సూచించు, అభినయముచేయు

అభినవము. స. విణ. క్రొత్త. వి అనుగ్రహము సంపాదించుకొనుటకై చేయు స్తోత్రము

అభిని. త. వి. పల్లమందు, అహిఫేనము

అభినియుక్తము. స. విణ. పనిగలది

అభినిరతి. స. వి. రుచి. పోరవ

అభినిర్వృత్తము స. విణ. విడిచిపెట్టఁబడినది

అభినిర్వృక్తుడు. స. వి. సూర్యుఁడస్తమించు వేళ నిద్రించువాఁడు, నిద్రాశూఁడై సంధ్యాదికర్మలు చేయనివాఁడు

అభినిర్యాణము. స. వి. బయలుదేఱుట, ప్రయాణము, దండెత్తిపోవుట

అభినివిష్టము. స. విణ. శ్రద్ధగలది. వి. పట్టుదల.

అభినివేశము. స. వి. పోరవ, పట్టు, శ్రద్ధ, పేమ, కాంక్ష,నిశ్చితబుద్ధి [ఉత్పత్తి

అభినిష్పత్తి. స. వి. పూర్తియగుట, కూడిక,

అభినీతము. స. విణ. న్యాయముతోఁ గూడినది, పూజింపఁబడినది, అభినయింపఁబడినది

అభిస్తుతము. స. విణ. స్తుతింపఁబడినది

అభిస్తుతి. స. వి. స్తుతి [రూడు

అభిస్తుతించు. స. స. క్రి. పొగడు, కొని

అభినేత. స. వి. నటుఁడు, వేషధారి

అభినేతవ్యము = అభినేయము

అభినేత్రి. స. వి. నటి, వేషమువేయు స్త్రీ

అభినేయము. స. విణ. నాటకమునందు ప్రదర్శింపఁదగినది, దగ్గఱగాఁదీసికొనఁదగినది

అభిన్నము. విణ. భేదములేనిది, చీల్చఁబడనిది, కలసియున్నది, పంచుకొననిది

అభిన్యాసము. స. వి. సన్నిపాతరోగవిశేషము, అంతటను ఉంచుట

అభిపన్నుఁడు. స. విణ. అంగీకరింపఁబడినవాఁడు, శరణుఁజొచ్చినవాఁడు, ఆపద పొందినవాఁడు, తప్పుచేసినవాఁడు, మోసపోవువాఁడు

అభిపాతము. స. వి. పడుట

అభిపుష్పము. స. విణ. పుష్పములతో నిండియున్నది, ఉత్తమపుష్పము

అభిపూజనము. స. వి. గౌరవించుట

అభిపూరణము. స. వి. నింపుట, నిండించుట

అభిప్రణయము. స. వి. పేమ

అభిప్రాయము. స. వి. తాత్పర్యము, తలఁపు

అభిప్రేతము. స. విణ. తలఁపఁబడినది, సమ్మతము, ప్రియమైనది

అభిప్లవము. స. వి. ఆపద, పఱద

అభిభవనము. స. వి. తిరస్కారము, పరాభవము, ఓటమి

అభిభవము. స. వి. తిరస్కారము, అభిమానము, పరాజయము, రోగాదులచే దేహము మొద్దుపాఱుట

అభిభవించు. స. స. క్రి. తిరస్కరించు, అవమానించు

అభిభాషణము. స. వి. ఎదురుగానుండి మాటలాడుట, నవ్వుముఖముతో మాటలాడుట

అభిభూతము. స. విణ. తిరస్కరింపబడినది, జయింపబడినది

అభిభూతి. స. విణ. శ్రైష్ఠ్యము, అభిభవము

అభిమంత్రణము. స. వి. పిలుపు, మంత్రావాహనము, నిమంత్రించుట

అభిమంత్రించు. స. స. క్రి. పిలుచు, మంత్రముచే సంస్కరించు [బడినది

అభిమంత్రితము. స. విణ. అభిమంత్రింప

అభిమతము. స. వి. సమ్మతి, కోరిక, ఆదరణము. విణ. సమ్మతము, ఇష్టమైనది, ఆదరింపబడినది.

అభిమతి. స. వి. గర్వము, మర్యాద, కోరిక

అభిమరము. స. వి. చేంపుట, యుద్ధము, కట్టుట, భయము, ధనాశచే ప్రాణాశ విడిచి అడవిమృగములతో యుద్ధము చేయుట

అభిమర్దనము. స. వి. మర్దించుట, చూర్ణముగా చేయుట, రాయిడి

అభిమర్దము. స. వి. యుద్ధము, రాయిడి, చూర్ణముచేయుట, నూఱుట

అభిమర్శనము. స. వి. నిమురుట, ప్రేమచేత శరీరమును దువ్వుట, రాయుట, ధర్షణము

అభిమర్శము = అభిమర్శనము

అభిమర్శించు. స. స. క్రి. ప్రేమచే శరీరమును తడవు, నిమురు, అనుభవించు

అభిమాదము. స. వి. మత్తు

అభిమానపుత్రుడు. స. వి. కుమారునివలె రక్షింపబడువాడు

అభిమానము. స. వి. గర్వము, అజ్ఞానము, సంరక్షణ, ప్రేమము, ఆత్మగౌరవము, కోరిక, హింస

అభిమాని. స. విణ. అభిమానముగలవాడు

అభిమానించు. స. స. క్రి. గొప్పచేయు, గారవించు, పూనుకొను [అనుకూలత

అభిముఖత. స. వి. ఎదురు, సమీపము,

అభిముఖము. స. విణ. సమీపించినది, ఎదురుమొగమైనది. క్రి. విణ. అవ్యయము. నేరుగా, సిద్ధముగా

అభిమృష్టము. స. విణ. రాయబడినది, కూడినది, తుడువబడినది [వాడు

అభియాతి. స. వి. శత్రువు, దండెత్తిపోవు

అభియానము. స. వి. ఎదురుకొనిపోవుట, దండెత్తిపోవుట

అభియుక్తుడు. స. విణ. శత్రువు నెదిరించినవాడు, అస్త్రశస్త్రకలవాడు, ఆప్తుడు, పండితుడు, ప్రతివాది

అభియోక్త. స. వి. వాది, శత్రువు నెదిరించువాడు [బడఁదగినది

అభియోక్తవ్యము. స. విణ. వ్యాజ్యముచే

అభియోగము. స. వి. వ్యాజ్యము, పరాకాష్ఠ చేయుట, పూనిక, శపథము, పట్టుదల, ఆసక్తి [గలవాడు

అభియోగి. స. వి. అభియోక్త, పట్టుదల

అభియోగించు. స. స. క్రి. పరాకాష్ఠ చేయు, ఎదురొక్కను

అభిరక్షణము. స. వి. అంతటను రక్షించుట, రక్షించుట. రూ. అభిరక్ష

అభిరతి. స. వి. అపేక్ష, ప్రీతి

అభిరామము. స. విణ. ఒప్పిదమైనది, సంతోషకరము, సుందరము

అభిరుచి. స. వి అత్యాసక్తి. కాంతి, రుచి

అభిరుచిరము. స విణ. మిగుల ముచ్చటై నది, మనోహరమైనది

అభిరూక్షము. స. విణ. కఠినము, కటికి

అభిరూపము. స. విణ. ఒప్పిదమైనది, ప్రియము, మనోహరము

అభిరూపుడు. స. విణ. ఒప్పిదముగలవాడు, తెలివిగలవాడు, తగినవాడు. వి. పండితుడు, మన్మథుడు, విష్ణువు, శివుడు, చంద్రుడు

అభిలషణము. స. వి. అభిలాషము

అభిలషించు. స. స. క్రి. కోరు, వాంఛించు

అభిలషితము. స. వి. అభిలాష. విణ. అభిలషింపదగినది

అభిలాపము. స. వి. శబ్దము, కథనము, తాను చేయదలంచినపనిని. ప్రతిజ్ఞా రూపమున చెప్పుట

అభిలావము. స. వి. కోత, ఖండించుట

అభిలాష. స. వి. కోరిక

అభిలాషము. స. వి. = అభిలాష

అభిలాషి. స. విణ. అభిలాషకలవాడు

అభిలాషికుడు. స. విణ. కోరికగలవాడు. రూ. అభిలాషుకుడు

అభిలేఖితము. స. వి. పత్రము, కమ్మ

అభివందనము. స. వి. నమస్కారము, ఎదురుగ నుండి నమస్కరించుట

అభివంద్యుడు. స. విణ. బ. పూజ్యులు

అభివర్ణనము. స. వి. పొగడుట, వర్ణించుట

అభివర్ణించు. స. స. క్రి. వివరించు, స్తుతించు, తెలుపు

అభివర్ధనము. స. వి. అభివృద్ధి

అభివర్ణము. స. వి. కురియుట, తడుపుట

అభివాదకుడు. స. విణ. మ్రొక్కువాడు

అభివాదనము. స. వి. గోత్రనామములు చెప్పి పాదములు సోక మ్రొక్కుట. రూ. అభివాదము

అభివిఖ్యాతము. స. విణ. అందఱకు చెలి యబడినది, ప్రసిద్ధికెక్కినది

అభివినీతము. స. విణ. చేక్కనిబద్ధతులుగలది, చేక్కనిప్రవర్తన గలది, స్వచ్ఛమైనది

అభివీక్షించు. స. స. క్రి. చూచు

అభివృద్ధి. స. వి. పెంపు, అధికమగుట

అభివ్యంజకము. స. విణ. కనబఱచునది

అభివ్యక్తము. స. విణ. ప్రకటము, స్ఫుట మైనది [శము, ఆవిర్భవించుట

అభివ్యక్తి. స. వి. ప్రతిబింబము, ప్రకా

అభివ్యాప్తి. స. వి. అంతటనువ్యాపించుట

అభివ్యాహరణము. స. వి. ఉచ్చరించుట, పలుకుట [అనుమానపడుట, భ్రాంతి

అభిశంక. స. వి. అన్నివిధముల శంకించుట,

అభిశంసనము. స. వి. నిందించుట, అపవాదము, చెప్పుట [వాడు

అభిశస్త. స. విణ. విరోధి, వానిచేయం

అభిశస్తము. స. విణ. నింద మోపబడినది. వి. లెట్టుట, దోషారోపణచేయుట, హింసించుట, తప్పు [పించుట

అభిశస్తి. స. వి. దూఱుట, వేడ్డుట, హిం

అభిశస్తుడు. స. విణ. నిందింపబడిన వాడు, హింసింపబడినవాడు

అభిశాపనము. స. వి. శపించుట, లేనిదో షము నారోపించుట

అభిశాపము. స. వి. అభిశాపనము

అభిశోచనము. స. వి. అమితదుఃఖము

అభిశ్రవణము. స. వి. శ్రాద్ధకాలమందు భోక్తలు భుజించుచుండఁగా నితర బ్రాహ్మణులు వేదమంత్రములఁ జదువుట

అభిశ్రావము. స. వి. చెవియిచ్చి వినుట

అభిషంగము. స. వి. అవసానము, తిట్టు, చేరిక, ఆపద, ఒట్టు, కాఁగిలి, దయ్యము పట్టుట. రూ. అభీషంగము

అభిషవణము. స. వి. స్నానము, యజ్ఞాంగ స్నానము, సోమరసము తీయుసాధనము

అభిషవము. స. వి. యజ్ఞాంగస్నానము, కల్లుచేయుట, యజ్ఞముఁజేయు సోమపానము, కల్లులేట, స్నానము, యజ్ఞము

అభిషిక్తుఁడు. స. విణ. అభిషేకింపఁబడిన వాఁడు, స్నానముచేసినవాఁడు

అభిషుతము. స. వి. పులియఁబెట్టిన కడుసు నీరు. విణ. పిండఁబడినది

అభిషువు. స. వి. కిరణము

అభిషేకము. స. వి. స్నానము, మంత్ర ములు పఠించుచు జలము పోయుట, రాజ్యాభిషేకము, జలము ముకుళ

అభిషేకించు. స. స. క్రి. మునిఁగించు, పట్టాభిషేకముచేయు [కట్టుట

అభిషేచనము. స. వి నీట్లు చిలుకరించుట,

అభిష్ణణము. స. వి. దండెత్తిపోవుట

అభిష్టుతము. స. విణ. పొగడఁబడినది

అభిష్యందము. స. వి. నేత్రరోగము, మిక్కిలి కాఱుట, మిక్కిలిపృష్ఠి

అభిష్వంగము. స. వి. అభిరుచి, అత్యాసక్తి, అధికానురాగము

అభిసంగము = అభిషంగము [రించుట

అభిసంచారము. స. వి. విశేషముగ సంచ

అభిసంధము. స. వి. కంటిరెప్పలు

అభిసంధానము. స. వి. మాట, మోసపుచ్చుట, లక్ష్యము, సంధిచేయుట రూ. అభిసంధాయము

అభిసంధి. స. వి. మాట, దేశము, అభిప్రాయము, మోసము, ఉద్దేశము, సంధి

అభిసంపాతము. స. వి. యుద్ధము. పోరు

అభిసంబంధము. స. వి. కూడిక, కలయిక

అభిసంయోగము. స. వి. చేరిక

అభిసమవాయము. స. వి. చేరిక, కలయిక

అభిసరణము. స. వి. అభిసరించుట

అభిసరించు. స. స. క్రి. ప్రియులు ఒకరి నొకరు ఉద్దేశించు, ప్రియుల నుద్దేశించి పోవు

అభిసరుఁడు. స. విణ. స్నేహితుఁడు, తోడు

అభిసర్గము. స. వి. సృష్టి

అభిసర్జనము. స. వి. దానము, వధ

అభిసర్పణము. స. వి. సమీపించుట

అభిసారణము. స. వి. ప్రియుని కలసికొనుటకు సంకేతస్థలమునకుఁ బోవుట

అభిసారము. స. వి. యుద్ధము, సాయము, సాధనము ప్రియు లొకరినొకరు కలిసికొనుటకై సంకేతస్థానమునకేగుట

అభిసారి. స. విణ. ఒక స్త్రీ నుద్దేశించిపోవు వాఁడు అపచరుఁడు

అభిసారిక. స. విణ. ప్రియునిఁగూర్చి సంకేతస్థలమునకుఁ బోయెడు స్త్రీ

అభిసారిణి = అభిసారిక [గుణింపఁబడినది

అభిహతము. స విణ. కొట్టబడినది,(గణిత.)

అభిహరణము. స. వి. ఎదురుగాతీసికొని వచ్చుట, తీసికొనివచ్చుట, అరణము

అభిహారము. స. వి. భగకెదిరించుట, దొంగిలించుట, వ్యాజ్యెము, సన్నాహము

అభిహితము. స. విణ. చెప్పబడినది, కొట్టబడినది

అభీకుడు. స. విణ. నిర్భయుడు, ఇచ్ఛగలవాడు, కామకుడు, క్రూరుడు. వి. కవి, ప్రభువు, భర్త [బడినది

అభీప్సితము. స. వి. అభీష్టము. విణ. కోర

అభీరుడు. స. వి. గొల్లవాడు, ఆలకాపరి

అభీరుపల్లి. స. వి. పిల్లపీచేరమొక్క

అభీరువు. స. వి. పిల్లపీచేరతీగ. విణ. భీరువుకానిది [విణ. భయంకరము

అభీలము. స. వి. కష్టము, భయానకరసము.

అభీశువు. స విణ. ప్రకాశముగలది. వి. కిరణము, పగ్గము [అభిషంగము

అభీషంగము. స. వి. లెట్టు, ఆక్రోశము. రూ.

అభీషువు. స. వి. కిరణము, పగ్గము

అభీష్టము. స. విణ. కోరబడినది, ప్రియము, మనోహరము. వి. కోరిక

అభుక్తము. స. విణ. అనుభవింపబడనిది

అభూతము. స. విణ. జీరగనిది, లేనిది, కడపనిది [దారిద్ర్యము

అభూతి. స. వి. ప్రపంచములో లేనిది, అభేదము. స. వి. భేదములేమి, భేదాభావము [భేదింప శక్యముగానిది

అభేద్యము. స. విణ. భేదింపరాదగనిది,

అభోజనము. స. వి. పస్తుపడియుండుట, నిరాహారము

అభ్యంగము. స వి. కలంటు, దేహమునకు చేమురు రాచుకొనుట, తైలము

అభ్యంజనము = అభ్యంగము

అభ్యంతరము. స. వి. దిక్కులన్నిటికి నడిమిచోటు, ఆలస్యము, సాకు. నడిమిచోటు, ఆటంకము. విణ. లోపలిది, చక్కనిచెడినది

అభ్యంతరీకరణము. స. వి. పరిచయము చేయుట, చేర్చుకొనుట [పోయినది

అభ్యక్తము. స. విణ. చేరినది, స్పష్టమైనది,

అభ్యగ్రము. స. వి. దాపు, సమీపము. విణ. దాపైనది [నది

అభ్యతీతము. స. విణ. చచ్చినది, గతించి

అభ్యనుజ్ఞ. స. వి. సెలవు, ఆజ్ఞ

అభ్యమిత్రుడు. స. విణ. అతురుడు, చెలులుగొంటు, పీడితుడు

అభ్యమిత్రీణుడు. స. విణ. శత్రువు చెదురొక్కని పోవువాడు

అభ్యమిత్రీయుడు = అభ్యమిత్రీణుడు

అభ్యమిత్ర్యుడు = అభ్యమిత్రీణుడు

అభ్యర్చన. స. వి. అర్చన, పూజ

అభ్యర్చించు. స. స. క్రి. పూజించు, అర్చించు

అభ్యర్చితుడు. స. విణ. పూజింపబడినవాడు, ఆదరింపబడినవాడు

అభ్యర్ణము. స. వి. సమీపము. విణ. సమీపమైనది [అభ్యర్థన

అభ్యర్థనము. స. వి. కోరిక, వేడుట. రూ.

అభ్యర్థనీయము. స. విణ. కోరదగినది, వేడదగినది [వాడు

అభ్యర్థి స. విణ. కోరువాడు, యాచించు

అభ్యర్థించు. స. స. క్రి. కోరు, వేడు

అభ్యర్థితుడు. స. విణ. కోరబడినవాడు

అభ్యర్దనము. స. వి. బాధించుట

అభ్యర్హితము. స. విణ. గౌరవింపబడినది, తగినది [వాడు, తగినవాడు

అభ్యర్హితుడు. స. విణ. గౌరవింపబడిన

అభ్యవకర్షణము. స. వి. ముల్లును ఊడదీయుట, కలుపుతీయుట

అభ్యవకాశము. స. వి. బహిరంగమైనశాల

అభ్యవస్కందనము. స. వి. దోఁపుడు, ముట్టడి [భక్షణము
అభ్యవహారణము. స. వి. ఆహారము, తిండి,
అభ్యవహారము=అభ్యవహారణము [తిను
అభ్యవహారించు. స. స. క్రి. ఆహరించు,
అభ్యవహృతము. స. విణ. తినఁబడినది
అభ్యసనము. స. వి. అభ్యాసము, అలవాటు
అభ్యసనీయము. స. విణ. అభ్యసింపఁదగినది
అభ్యసించు. స. స. క్రి. అలవాటుచేయు, నేర్చుకొను, మరల మరలఁ జదువు
అభ్యస్తము. స. ఓణ. అభ్యసింపఁబడినది
అభ్యాంతుఁడు. స. విణ. తెవ్వలుగొంటు
అభ్యాఖ్యానము. స. వి. కల్లజగడము, లేనిది ఆపాదించుట
అభ్యాగతి = అభ్యాగతుఁడు
అభ్యాగతుఁడు. స. వి. భోజనమప్పుడు వచ్చిన యతిథి. విణ. ఎదురుగావచ్చిన వాఁడు. [పించుట
అభ్యాగమనము. స. వి. వచ్చుట. సమీ
అభ్యాగమము. స. వి. ఎదురుకొని లేచుట, కొట్టు, పోరు, దెబ్బ, దాపు, పగ, చేవు
అభ్యాగారికుఁడు. స. విణ. కుటుంబము నందు మిక్కిలి ఆసక్తిగలవాఁడు
అభ్యాదానము. స. వి. ప్రారంభము
అభ్యాపాతము. స. వి. ఆపద, ఇడుమ
అభ్యామర్దము. స వి. యుద్ధము
అభ్యాశము. స. వి. సమీపము. విణ. సమీపమున నున్నది
అభ్యాసము. స. వి. సమీపము, అలవాటు, పునరుక్తి, చదివినది మరల చదువుట, (గణితమున) గుణించుట
అభ్యాసి. స. విణ. అభ్యసించువాఁడు, అభ్యాసము గలవాఁడు

అభ్యాసాదనము. స. వి. దోఁపుడు, ముట్టడి, దుర్బలముగాఁ జేయఁట
అభ్యుచ్చయము. సం. వి. పెంపు, వృద్ధి
అభ్యుత్థానము. స. వి. ఎదురుకొని లేచుట, లేచుట, పెద్దలు వచ్చినప్పుడు గౌరవ సూచకముగా లేచి యెదురుగాపోవుట, బయలుదేఱుట, పూనిక
అభ్యుదయము. స. వి. శుభోదయము, మేలు, కాన్పు, సంపద్వృద్ధి
అభ్యుదితుఁడు. స. వి. సూర్యుఁడుదయించి చెడువేళ నిద్రించేవాఁడు
అభ్యుద్గమము. స. వి. లేచి ఎదురుగా పోవుట, బయలుదేఱుట
అభ్యుద్ధరించు. స. స. క్రి. పెల్లగించు, మీఁదికెత్తు, వృద్ధిలోనికిఁ దెచ్చు
అభ్యున్నతము స. విణ ఎత్తైనది, గొప్పది
అభ్యున్నతి. స. వి. మిక్కిలిపాడును, అభివృద్ధి, ఉన్నతస్థితి
అభ్యుపగమము. స. వి. అంగీకారము, స్వీకరించుట, సమీపించుట, తెలిసికొనుట [తెలిసికొను
అభ్యుపగమించు. స. స. క్రి. అంగీకరించు,
అభ్యుపపత్తి. స. వి. అనుగ్రహము, సాహాయ్యముచేయుటకై సమీపించుట, బుజ్జగింపు, పొందుట [రక్షించుట
అభ్యుపపాదనము. స. వి. కాపాడుట,
అభ్యుపాయనము. స. వి. కానుక, లంచము
అభ్యుపాయము. స. వి. వాగ్దానము, ఆధారము, గొప్ప యుపాయము
అభ్యుషము. స. వి. గుగ్గిళ్లు, శాళి
అభ్యుషితుఁడు. స. వి. యజమానుని కాచే కొనియుండు సేవకుఁడు
అభ్యూషము. స. వి. గుగ్గిళ్లు, తిళకించినట్లు

అభ్రంకషము. స. వి. ఆకాశమును తాఁకుచున్నది, మిక్కిలి యెత్తైనది

అభ్రంలిహము. స. విణ. ఆకాశమునంటునది. వి. వాయువు

అభ్రకము. స. వి. గనులలోఁబుట్టు ఒకవిధమగు తెల్లనిరేకులు, గిరిజము, కాకిబంగారము, బేగడయను ధాతువిశేషము

అభ్రగము. స. వి. పక్షి, పులుఁగు

అభ్రపథము. స. వి. ఆకాశము, ఆకాశమార్గము

అభ్రపికాచము. స. వి. రాహువు

అభ్రపుష్పము. స. వి. ప్రల్బచెట్టు, నీరు, ఆకాశపుష్పము

అభ్రమణి. స. వి. సూర్యుఁడు

అభ్రమాతంగము. స. వి. తెల్లయేనుఁగు, ఐరావతము

అభ్రము. స. వి. ఆకాశము, మబ్బు, బంగారు, అభ్రకము, తుంగముస్తె

అభ్రమువు. స. వి. తూర్పుదిక్కునందుండెడి ఆఁడేనుఁగు [యువాఁడు

అభ్రావకాశికుఁడు. స విణ. వానకు తడి

అభ్రి. స. వి. కొయ్యగుద్దలి [బ్బుగలది

అభ్రితము. స. విణ. మబ్బుక్రమ్మినది, మ

అభ్రియము. స. విణ. మబ్బునఁ బుట్టినది

అభ్రేషణము. స. వి. కోరుట

అభ్రేషము. స. వి. న్యాయము, పాడి

అమ. త. వి. అమ్మ; పూజ్యస్త్రీ. స. వి. అమావాస్య

అమంగళము. స. వి. అశుభము, కీడు, అముదపుఁజెట్టు. విణ. అశుభమైనది, క్షేమములేనిది

అమందము. స. వి. అముదపుచెట్టు, విణ. గంజిలేనిది, మోఁగడలేనిది

అమంత్రకము. స. విణ. మంత్రములేనిది

అమందము. స. విణ. గొప్పది, క్రూరమైనది, చుఱుకైనది, శ్రేష్ఠము

అమడలు. త. వి. బ. కవవిడ్డలు, కవలు. (వృత్తియందు ఏకవచనము)

అమతి. స. విణ. దుష్టుఁడు, జ్ఞానహీనుఁడు. వి. కాలము, చంద్రుఁడు, తెలియమి

అమత్రము. స. వి. కంచుపాత్రము, కుండ

అమనస్కము. స. విణ. మనస్సులేనిది, తెలివిలేనిది, శ్రద్ధలేనిది

అమన్యమానము. స. విణ. తలఁపఁబడనిది

అమయము. దే. అ. క్రి. ఉపయుక్తమగు

అమర. స. వి. అమరావతి, కంబము, గరిక, మావి, తిప్పతీఁగ

అమరంమన్యుఁడు. స. విణ. తాను దేవుఁడనని తలఁచేవాఁడు

అమరకము. దే. వి. శిస్తిత యని యేర్పఱచుకొనిభూమిని వ్యవసాయముచేయువానికిచ్చుట, కొలుకిచ్చుట, అమరుట

అమరము. స. వి. పాదరసము, పాగడచెట్టు, నామలింగానుశాసనమను నిఘంటువు, ముప్పదిమూఁడు అను సంఖ్యకు గుర్తు. విణ. చేపులేనిది, చేపనిది

అమరము. దే.వి. తానాముభూమి,మాన్యము

అమరావతి. స. వి. స్వర్గము, ఇంద్రుని పట్టణము [విర్పఱుచు

అమరించు. దే. స. క్రి. అ. క్రి. నియమించు

అమరిక. దే. వి. అనుదము, అనుకూల్యము

అమరు. దే. అ. క్రి. ఒప్పు, కుదురు, సిద్ధపడు, సిద్ధించు, పొందికపడు.

అమరుఁడు. స. వి. వేల్పు. నామలింగానుశాసన కర్తయగు అమరసింహుఁడు. విణ. చేపనివాఁడు

అమరుచేఁ. దే. స. క్రి. అమరఁజేయు, చేయు, ఏర్పఱచు, పెట్టు, సిద్ధము చేయుఁ. రూ. అమర్చు

అమర్త్యుఁడు. స. వి. దేవు. విణ. చావు లేనివాఁడు, మనుష్యుఁడు కానివాఁడు

అమర్యాద. స. వి, మర్యాదలేమి. విణ. మర్యాదలేనిది

అమర్యాదము. స. విణ. మేరలేనిది

అమర్షణుఁడు. స. విణ. కోపముగలవాఁడు, అసహనుఁడు [అసహనము

అమర్షము. స. వి. కోపము, ఓర్వలేనితనము,

అమల. స. వి. లక్ష్మి, బొడ్డుకాఁడ, నేల యంసిరికచెట్టు

అమలము. స. విణ. నిర్మలము, దోషము లేనిది, తెల్లనిది. వి. అభ్రకము

అమలినము. స. విణ. స్వచ్ఛమైనది

అమలు. హిం. వి. అధికారము, ఆచరణము, చర్య, విచారణ

అమవస. శ. వి. అమాస, అమావాస్య

అమవాత్తు. స. వి. (వ్యాక.) స్త్రీలఁను జంతువులను, జడములను, వానివిశేషణములను తెలుపు శబ్దము

అమాంతగాఁడు. దే. వి. చిల్లరదేరము చేయువాఁడు [అకస్మాత్తు

అమాంతము. దే. వి. చిల్లరదేరము. అవ్య. అమాందస్తా = అమాసుదస్తా

అమాంబాపతు. వా. వి. అన్నిబాపతులు, అన్నిరకములు [ములేనివాఁడు

అమాంసుఁడు. స. విణ. బక్కవాఁడు, బల

అమాత్యుఁడు. స. వి. మంత్రి

అమానతము. స. వి. అమర్యాద, అవమానము, అవిధేయత

అమానష్యము. స. వి. దుఃఖము, నొగులు

అమాని. దే. విణ. దొరతనమువారి స్వతంత్రవిచారణ గలది. స. విణ. మాన ములేనివాఁడు

అమానిత్వము. స. వి. వినయము

అమాసుదస్తా. హిం. వి. ఔషధవస్తువులు తాంబూలము మొదలైనవి నలఁగఁ గొట్టుకొను ఇనుపతోలు రోఁకలి

అమానుషము. స. విణ. మనుష్యకృతము కానిది, మానవశక్తికిమించినది, క్రూరము, నిర్దయము, పౌరుషములేనిది, అవమానకరమైనది, అవమానము

అమాయికము. స. విణ. మాయలేనిది, నిష్కపటమైనది

అమాయికుఁడు. స. విణ. మాయలేనివాఁడు

అమారు. దే. వి. ఓడలఁగరుమోకు. విణ. సిద్ధమయినది

అమావస్య = అమావాస్య

అమావాసి = అమావాస్య

అమావాస్య. స. వి. దర్శతిథి, సూర్యచంద్రులుకలిసియుండుతిథి

అమాస. శ. వి. అమావాస్య

అమిజి. దే. వి. పెట్టి, కూలిలేమి

అమితము. స. విణ. విస్తారము

అమిత్రుఁడు. స. వి. పగతుఁడు. విణ. దిట్టతనములేనివాఁడు, మిత్రముకాని వాఁడు [పలుకువాఁడు

అమిత్యావచనుఁడు. స. విణ. సత్యము

అమిషము. స. వి. మాంసము, లౌకిక సుఖము. విణ. మిషలేనిది

అమీను. హిం. వి. చిన్నప్రదేశముల మీఁది న్యాయాధిపతి, న్యాయాధికారి తీర్పుల నమలుఁపఱచువాఁడు, జమీందారీగ్రామములో శిస్తువసూలు

చేయు నధికారులపై చిన్నయధికారి, ఆధికారి. రూ. అమీర్, అమీనా

అమీరు. దే. వి. ప్రభువు, రాజు

అముద్రితము. స. విణ. ముద్రవేయఁబడనిది, అచ్చొత్తఁబడనిది [వాఁడు

అముహ్యరుఁడు. స. విణ. మూర్ఖతలేని

అముహ్యాయణుఁడు. స. విణ. మంచికుల మునఁ బుట్టినవాఁడు

అమూర్తము. స. విణ. రూపములేనిది

అమూలము. స. విణ. వేరులేనిది, ఆధారములేనిది, మూలముఁలేనిది, మొదటి ప్రమాణములేనిది

అమూల్యము. స. ఎణ. వెలలేనిది, ఎక్కువ విలువగలది

అమృణాశము. స. వి. పట్టివేరు

అమృత. స. ని. ఈసిగికొట్టు, కరక్కాయ, తిప్పతీఁగ, పిప్పలితీఁగ, సుర

అమృతకరుఁడు. స. వి. చంద్రుఁడు

అమృతకలశము. స. ని. అమృతపుకుండ, భక్ష్యవిశేషము

అమృతత్వము. స. వి. చావులేమి

అమృతపుఁడు. స. వి. దేవత. విణ. అమృతము త్రాగువాఁడు

అమృతఫల. స. వి. ద్రాక్ష†

అమృతఫలము. స వి. పొట్ల†

అమృతము. స. వి. సుధ, నీళ్లు, నెయ్యి, మోహము, మధురము, పాలు, మజ్జిగ, రసము, విషమునకు విరుగుడు, యజ్ఞశేషము, ఆహారము, అన్నము, మనోహర పదార్థము, మిఠాయి, బంగారు, పాదరసము, విషము, వసనాభి, గరళము, పరబ్రహ్మము, ప్రకాశము, యాచింపకబ్రతుకుట. విణ. చావనిది, నాశములేనిది, శాశ్వతమైనది, అందమైనది

అమృతరస. స. వి. నల్లద్రాక్ష†

అమృతలత. స. వి. తిప్పతీఁగ†

అమృతసూతి. స. వి. చంద్రుఁడు

అమృతాంధసుఁడు. స. వి. వేలుపు

అమృతాంశువు. స. వి. చంద్రుఁడు

అమృతాశనుఁడు, స. వి. దేవత, వేలుపు

అమృతుఁడు. స. వి. వేలుపు, ధన్వంతరి. విణ. చావనివాఁడు

అమేధ్యము. స. విణ. పవిత్రములేనిది. వి. మలము, పురీషము

అమేయము. స. విణ. మితిపెట్టఁదగనిది, అపరిమితము, తెలిసికొనశక్యముగానిది

అమేషా. హిం. క్రి. విణ. ఎల్లప్పుడు, సర్వదా. రూ. హమేషా [తీఁగ†

అమోఘ. స. వి. వాయువిడంగము, పొట్ల

అమోఘము. స. విణ. తప్పనిది, వ్యర్థముకానిది, సఫలమైనది

అమ్మ. శ. వి. తల్లి, పూజ్యస్త్రీ, పూజ్యార్థకము. అవ్య. ఔరా, ఆశ్చర్యార్థకము

అమ్మకచెల్లఁ. ద్వ. అవ్య. ఔరా

అమ్మకము. దే. వి. విక్రయము, అమ్ముట

అమ్మక్క. శ. అవ్య. ఔరా

అమ్మక్కలు. దే. వి. అమ్మలక్కలు, స్త్రీలు

అమ్మచెల్ల. దే. అవ్య. ఔరా [హారము

అమ్మడుగులు. దే. వి. ఒకవిధమగుకంఠ

అమ్మతల్లి. దే. వి. అమ్మవారు, గ్రామదేవత

అమ్మనబోల్లు. గ్రా. వి. బ. ద్రొంగలొత్తులు, బాలక్రీడావిశేషము

అమ్మనలు. దే. వి. బ. ఆఁడుపిల్లలు ఆడుకొను ఆట, అమ్మనలాడు పరికరములు

అమ్మనములు = అమ్మనలు

అమ్మమ్మ. దే. వి. తల్లితల్లి. అవ్య. ప్రశంసను ఆశ్చర్యమును తెలుపును

అమ్మయము. స. వి. జలమయము

అమ్మరొ. దే. అవ్య. ఔరా. రూ. అమ్మరో

అమ్మలక్కలు. దే. వి. స్త్రీలు

అమ్మవారు. దే. వి. స్త్రీదేవత, బ్రాహ్మణస్త్రీ, స్ఫోటకము, స్ఫోటకరోగాధిష్ఠానదేవత

అమ్మాయి. త. వి. బాలిక, పిల్ల, కూఁతురు

అమ్మి. దే. వి. అమ్మాయి, హీనజాతిస్త్రీ

అమ్బిక. త. వి. పార్వతి, అంబిక

అమ్ము. దే. స. క్రి. విక్రయించు, పెలకిచ్చు

అమ్ము. త. వి. బాణము

అమ్ముడగు. దే. అ. క్రి. అమ్మఁబడు

అమ్ముడు. దే. వి. విక్రయము, అమ్మకము

అమ్ముడుపడు = అమ్ముడుపోవు

అమ్ముడుపోవు. దే. అ. క్రి. పెలపోవు

అమ్ముపేటునేల. ద్వ. వి. బాణము పోయి పడునఁత దూరముగలభూమి

అమ్మెత్త. ద్వ. వి. పీడనము, అదుముడు

అమ్రము. స. వి. మామిడిచెట్టు

అమ్ల. స. వి. చింత

అమ్లకము. స. వి. నిమ్మ

అమ్లజని. స. వి. ప్రాణవాయువు [పుల్లనిది

అమ్లము. స. వి. పులుసు, మజ్జిగ. విణ.

అమ్లానము. స. విణ. వాడనిది, మాయనిది. వి. పెద్దతెకులచేమంతి, వనపద్మము

అమ్లిక. స. వి. పులుసు, చింతపండు, పులిచింత, పులిత్రేఁపు [అయ్య

అయ. త. వి. తండ్రి, పూజ్యుఁడు. రూ.

అయగారు = అయ్యగారు [బడనిది

అయంత్రితము. స. విణ. అడ్డులేనిది, కట్టఁ

అయత్నము. స వి. యత్నము లేమి [రుఁడు

అయథార్థవర్తుఁడు. స. వి. వేగులవాఁడు, చా

అయవము స. వి. మార్గము, సూర్యునిదక్షిణోత్తరదిశలపోక, పోక, సంక్రాంతిభేదము ఆఱుమాసములకాలము, చోటు, ఇల్లు, ఆశ్రయము, అయనమును సాధించుశాస్త్రము

అయము. స. వి. మేలుగలుగఁజేసెడికర్మము

అయయొ. ద్వ. అవ్య. అహ్యో. రూ. అయయో [ద్యర్థకము

అయరె. ద్వ. అవ్య. అయ్యరె, ఆశ్చర్యా

అయశము. స. వి. అపకీర్తి, చెడ్డపేరు. రూ. అయశస్సు

అయస్కాంతము. స. వి. సూదంటురాయి

అయస్కారము. స. వి. ఏనుఁగు పిక్కమీఁదటిచోటు, (జంతువుల) పిక్కతొమీఁదటిచోటు

అయస్కారుఁడు. సం వి. కస్తూరి

అయస్కారము. స. వి. ఇనుము

అయస్సు. స. వి. ఇనుము

అయాచితము. స. విణ. అడుగఁబడనిది. వి. యాచింపక దొరకినదానితో తృప్తిపడియుండెడి వృత్తి

అయాచె. దే. అవ్య. ఔర. రూ. అయాచే

అయిదు. దే. సర్వ. = ఐదు

అయిదుపదిచేయుఁ. దే. అ. క్రి. నమస్కరించు, భండించు, యుద్ధముచుండి పాఱిపోవు, రెండుచేతులవ్రేళ్లను గలిపి పదిచేయుఁ

అయిదువ. దే. వి. సువాసిని. విణ. మాంగల్యముగల స్త్రీ. రూ. ఐదువ

అయిమూల. దే. వి. = ఐమూల

అయిర. దే. వి. కంటితెవులు [కుండలు

అయిరేని. దే. వి. బచ్చెన పనిచేసిన పెండ్లి

అయివజే. హిం. వి. రాఁబడి, బదులు, పొలమునఁబండినధాన్యము మొదలైనవి

అయుక్తము. స. విణ. యుక్తముకానిది, కట్టుబడనిది, చేర్చబడనిది, కగనిది, చెడినది [లేనిది

అయుగ్మము. స. విణ. బేసిది, సరిసంఖ్య

అయుతము. స. వి. పదివేలు, అనేకము. విణ. కూడుకొనినది

అయో. ద్వ. అవ్య. అయ్యో

అయోగము. స. వి ఎడబాటు, కూడికలేమి, విడువని ప్రయత్నము దుష్టయోగము

అయోగ్యత. స. వి. అయోగ్యత్వము, యోగ్యుడు కా కుండుట

అయోగ్యుడు. స. విణ. యోగ్యుడుకాని వాడు, అపాత్రుడు, అనర్హుడు

అయోగ్రము. స. వి. రోకలి, ముసలము

అయోఘనము. స. వి. ఇనుపగుత్తె, సమ్మెట

అయోధ్య. స. విణ. ముట్టడింప సాధ్యము కానిది, జయింప శక్యముకానిది. వి. ఒకానొక పట్టణము, (కోసలరాజధాని)

అయోని. స. విణ. ఆధారము లేనిది, యోనినుండి పుట్టనిది, యోనికానిది

అయోనిజ. స. వి. సీత. [బుట్టినవాడు

అయోనిజుడు. స. విణ. గర్భమునందు

అయోనిసంభవుడు. స.విణ.=అయోనిజుడు

అయోమయము. స. విణ. ఇనుమయము, కఠినము, తెలియశక్యముకానిది

అయోముఖము. స. వి. రోకలి, బాణము

అయోహృదయుడు. స. విణ. ఇనుము వంటి కఠినమైన హృదయముకలవాడు

అయ్య. క. వి. తండ్రి, పూజ్యుడు, వాత్సల్యమును గౌరవమును తెల్పును. అవ్యయాన్నిచోట్ల వ్యతిరేకమును ప్రశ్నమును తెలుపును. కలుగురయ్య; పాడియయ్య మొదలగునవి

అయ్యంగారు. ద్వ. వి. పూజ్యుడు, వైష్ణవ బ్రాహ్మణనామముల కనుప్రయుక్తము

అయ్యగారు. ద్వ.వి. ఆచార్యుడు, పూజ్యుడగు బ్రాహ్మణుడు, ఉపాధ్యాయుడు

అయ్యది. దే. సర్వ. అది

అయ్యయో. ద్వ. అవ్య. అయ్యయ్యో

అయ్యకొ. ద్వ. అవ్య. ఔర. రూ.అయ్యకో

అయ్యవారు. ద్వ. వి. పూజ్యుడు, బ్రాహ్మణుడు, ఉపాధ్యాయుడు, ఆచార్యుడు [అయ్యాకో

అయ్యాకొ. ద్వ. అవ్య. ఔర. రూ.

అయ్యి. దే. అవ్య. అయినను

అయ్యొ. ద్వ. అవ్య. అయో. రూ. అయ్యో

అర. క. వి. సగము, అర్ధము

అరంధతి. క. వి. అరుంధతి

అరఁగు. దే. వి. తిన్నె. రూ. అరుఁగు

అరటి. దే. వి. అనటి, కదళి

అరక. దే. వి. ఎద్దులఁగట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాగలి, వీరు, స్కంధము

అరకము. స. వి. నాఁచు

అరకాఁడు. దే. వి. పయిరుపెట్టువాఁడు. రైతు, వైద్యగాఁడు

అరకూఁక. దే. వి. కూఁక వినిపించుదూరములో సగము [మైన సారము

అరఖు హిం. వి. ద్రావకము, ద్రవరూప

అరగడము. దే. విణ. వయసుచెల్లినవడి, వృద్ధ

అరగడి. దే. వి. ఱుఱుచగోడ [కన్ను

అరగన్ను. ద్వ. వి. సగముమూయఁబడిన

అరగలి. దే. వి. సందేహము, పెడమోము

అరగలిగొను. ద్వ. అ. క్రి. సందేహించు, వెనుదీయు [చిన గూఁడు

అరగూఁడు. ద్వ. వి. గోడయం దేర్పఱ

అరగొను. ద్వ. అ. క్రి. = అరగలిగొను

ఆరచేట్టు. దే. వి. చొక్కాయ, పావడ
ఆరడి. దే. వి. ఒకవిధమయిన తెప్ప, పూస
ఆరడా. దే. వి. కత్తియొఱకు మొదట కట్టెడు కట్టు
ఆరణము. దే. వి. అల్లునకును కూఁతునకును ఈయఁబడు ధనము, హారణము
ఆరణి. స. వి. మథించి నిప్పఁబుట్టించెడి కొయ్య, నెల్లి
ఆరణ్యము. స. వి. అడవి, వనము
ఆరణ్యరోదనము. స. వి. వృథాపని, అడవిలో నేడ్చుట
ఆరణ్యశునకము. స. వి. తోఁడేలు
ఆరణ్యాని. స. వి. పెద్దయడవి
ఆరత. త. అవ్య. సమీపమందు
ఆరతము. స. విణ. మందము, తృప్తిలేనిది
ఆరతి. స. వి. విరామము, రతిలేమి, క్రోధము, రోఁత, సంతోషములేమి, మనోవ్యాకులము. విణ. సంతోషము లేనివాఁడు [మూర, మోచేయి
ఆరత్ని. స. వి. చిటికెనవ్రేలుచాఁచిన పిడి
ఆరదండ. దే. వి. రెండుచేతులకుఁ దగిలించెడు సంకెల, ఆరదండాలు అని బ. లో. వాడుక
ఆరదము. త. వి. తేరు, రథము
ఆరదేసి. దే. వి. పరదేశి, యాత్రికుఁడు. రూ. ఆరదేశి
ఆరప. దే. వి. మంచె
ఆరపది. త. సర్వ. ఆయిదు, ఐదు
ఆరపమీసలు. ద్వ. వి. బ. నరసినమీసములు
ఆరబి. దే. వి. అరేబియాదేశీయభాష
ఆరబ్బీ. దే. వి. అరేబియాదేశమునఁబుట్టిన గుఱ్ఱము
ఆరమర. దే. వి సందేహము, భేదము
ఆరమరము = ఆరమర
ఆరమరిక = ఆరమర
ఆరమొటుమొన. దే. వి. మల్లబంధవిశేషము
ఆరము. స. వి. బండికంటిచూకు, కోణము, ఆంచు. క్రి. విణ. త్వరితము, వడిగలది
ఆరమఁడి. దే. క్రి. విణ. మాటిమాటికి
ఆరమోడుచేయు. దే. స. క్రి. (కన్ను)సగము ముడుచు [రూ. ఆరమోడ్పు
ఆరమోడుపు. దే.వి. సగమామూసికొన్నది.
ఆరమోమువేయు. దే. క్రి. ముఖము త్రిప్పుకొను, అలక్ష్యముచేయు [దెబకట
ఆరుఖ. దే. వి. ఆరయుట విచారణ,
ఆరయు. దే స. క్రి. విచారించు, దెబకు, రక్షించు, తెలిసికొను [కట్టు సూది
ఆరరము. స. వి. తలుపు, విస్తరి, చెప్పులు
ఆరరి = ఆరరము [దెల్లును
ఆరశే. దే. అవ్య. ఆశ్చర్యప్రశంసాదులఁ
ఆరవ. దే. వి. పర్వతమార్గము
ఆరవడి. దే. వి. ఋణము, అచ్చుదల
ఆరవరలు. దే. విణ. బ. ఎండినవి, తునుకలు
ఆరవరి. దే వి. ఆప్యులకాఁపు. రూ. ఆరువరి
ఆరవాయి. త. వి. ఆధైర్యము, సంకోచము, న్యూనత [వెనుదీయు, సంకోచించు
ఆరవాయిగొను. ద్వ. అ. క్రి. అధైర్యపడు,
ఆరవిందము. స. వి. పద్మము, తామర, ఎఱ్ఱగలువ, సారసపక్షి
ఆరవిందాతుఁడు. స. వి. విష్ణువు
ఆరవిందాలయ. స. వి. లక్ష్మి
ఆరవిరి. ద్వ. వి. సగము విరిసిన మొగ్గ
ఆరవుడు. దే. వి. తునుక [కాలము
ఆరసంజె. త. వి. అర్ధాస్తమయము, ప్రదోష
ఆరసము. త. వి. ప్రీతి, హర్షము
ఆరసాపు. ద్వ. వి. మూర్ఖ

ఆరసికుఁడు. స. విణ. రసము గ్రహింపలేని వాఁడు, రసికుఁడు కానివాఁడు

ఆరసు. త. వి. రాజు, ప్రభువు

ఆరళము. స. వి. తలుపు

ఆరభువు. స. వి. దుఃఖపు చెట్టు †

ఆరాజకము. స విణ. రాజు లేనిది, కట్టు పాటులేనిది

ఆరాతి. స. వి. శత్రువు, ఆఱుసంఖ్యకు గుర్తు, లగ్నమునకు ఆఱవరాశి

ఆరాయి. దే. వి. ఫిరంగి యుంచుటకు కోట ముందు కట్టిన యొత్తైన మేడ

ఆరారళము. స. విణ. వంకరయినది. వి. సజ్జ రసము, మదపుటేఁగు, అభినయవాస్తవిశేషము. రూ. ఆరాలము

ఆరి. దే. వి. కప్పము, పన్ను, వింటినారి యొక్క మధ్యము, నిర్బంధము, నిరోధము

ఆరి. స. వి. చక్రము, శత్రువు, కామాద్యంతశత్రువు, ఆఱుసంఖ్యకు సంకేతము, లగ్నమునుండి యాఱవరాశి

ఆరిందముఁడు. స. విణ. శత్రువును గొట్టువాఁడు, శూర్యుఁడు, గరుత్మంతుఁడు, వీరుఁడు. విణ. శత్రువులనణఁచువాఁడు

ఆరికట్టు. దే స. క్రి. అడ్డగించు, పరివేష్టించు

ఆరికట్టుకొను. దే. స. క్రి. ఆరికట్టు

ఆరికట్లు. దే. వి. బ. దుప్పటి మెలిపెట్టి రెండు భుజములయందును జందెపు వాటుగా వైచి కట్టినకట్లు

ఆరిగ. దే. వి. కేడెము, డాలు, ఒకవిరుదు, ఛత్రమువంటి యొకానొకరాజచిహ్నము. రూ. ఆరిగె

ఆరిగాపు. దే. వి. సామంతరాజు, కప్పము కట్టువాఁడు, పన్నుకట్టు రైతు

ఆరిగాపు. దే. వి. కనిపెట్టఁబడియుండుట, కట్టుకావలి

ఆరిగాళ్లు. దే. వి. బ. ద్వారపు గుమ్మపు పీటలకు వెనుకటి భాగమున డాఁకగానుంచెడు కమ్ములు, నిలువులు

ఆరిగించు. దే. స. క్రి. అరుగఁజేయు

ఆరిగొను. దే. ఆ. క్రి. అడ్డపడు [నము

ఆరిగోలు. దే. వి. ఏఱు దాటించు సాధ

ఆరిణ. దే. వి. నీళ్లపోవు తాటిదోనె. రూ. ఆరిణె

ఆరితి. దే. వి. ప్రేమము, సంతోషము, భక్తి, ఆసక్తి. రూ. ఆర్తి [చేక్కాని

ఆరిత్రము. స. వి. ఓడనడిపెడు తెడ్డు,

ఆరిదళము. త. వి. హరిదళము, హరితాళము

ఆరిది. దే. విణ. ఆశక్యము, దుర్లభము, ఆశ్చర్యకరము, అపురూపము

ఆరిపడు. ద్వ. ఆ. క్రి. అడ్డుపడు

ఆరిపెట్టు. ద్వ. ఆ. క్రి. కప్పము చెల్లించు

ఆరిపోయం = ఆరివోయం

ఆరిమర్దము. స. వి. శత్రువులను పీడించుట

ఆరిమి. దే. వి. బిడ్డలకు గొంతులోఁ గలిగెడి వ్యాధి

ఆరిమిలి. దే. వి. ప్రేమ. రూ. ఆర్మిలి

ఆరిమెనకుండలు = ఆఱిమెనకుండలు

ఆరిమేదము. స. వి. తుమ్మచెట్టు

ఆరివర్గము. స. వి. కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము అనువాని సమూహము

ఆరివాణము. త. వి. గిన్నె, హరివాణము

ఆరివి. దే వి. భగ్నము, తూలినది

ఆరివోయం. ద్వ. స. క్రి. బాణమును సంధించు, ఎక్కఁబెట్టు

ఆరిష్టశాంతి. స. వి. మేలుచేయువాఁడు

అరిష్టనేమిం. స. వి. విష్ణువు

అరిష్టము. స. వి. కీడు, పురిటిల్లు, మట్టిగ, దేశోపద్రవము, కల్లు, శుభము, కాకి, తుంటుడుచెట్టు, వెల్లుల్లి, చేపుగుఱుతు, మేలు, రాపులుఁగు, వేపచెట్టు

అరిసూదనుఁడు. స. విణ. శత్రునాశకుఁడు, అశుభమును నశింపఁజేయువాఁడు. వి. విష్ణువు [సియ

అరిసె. దే. వి. భక్ష్యవిశేషము. రూ. అరి

అరుంతుదము. స. విణ. నొప్పించునది, మర్మమును దాఁకునది

అరుంధతి. స. వి. వసిష్ఠునిభార్య. అరుంజోతి

అరుఁగు. దే. వి. తిన్నె

అరుగు. దే. అ. క్రి. పోవు, గమించు

అరుగుదెంచు. దే. అ. క్రి. వచ్చు, పోవు

అరుచి. స. వి. రుచిలేమి, ఇష్టములేమి

అరుచి. దే. వి. మాంసము

అరుజ్ఞ. దే. వి. మత్స్యవిశేషము

అరుణ. స. వి. తెల్లతెగడ, అతివస

అరుణక్షేత్రము. స. వి. కోయిల, పావురము

అరుణము. స. వి. కొంచెము ఎఱుపు, సంధ్యారాగము, కపిలవర్ణము, రక్తము. విణ. కొంచె మెఱుపు గలది

అరుణసారము. స. వి. ఇంగిలీకము

అరుణాక్షి. స. వి. సూర్యుఁడు, వేఁడి వెలుఁగు

అరుణిమ. స. వి. ఎఱుపు

అరుణుఁడు. స. వి. అనూరుఁడు, సూర్యసారథి, సూర్యుఁడు

అరుణోదయము. స. వి. వేకువజాము

అరుదందు. ద్వ. అ. క్రి. ఆశ్చర్యపడు

అరుదారు. ద్వ. అ. క్రి. అరుదగు, అపురూపమగు

అరుదు. దే. విణ. ఆశ్చర్యము, అపూర్వము

అరుదుపడు. ద్వ. అ. క్రి. ఆశ్చర్యపడు

అరుదెంచు. దే. అ. క్రి. వచ్చు, పోవు

అరులు. దే. వి. వాత్సల్యము

అరులుమరులు. దే. వి. ముడిమిచే దెలివిలేక యుండుట. రూ. అర్లుమర్లు

అరువము. దే. వి. ఆశ, వాంఛ [అరవరి

అరువరి. దే. విణ. అశ్వపడ్డవాఁడు. రూ.

అరువు. దే. వి. ధాన్యాదుల యప్పు, తెలివి

అరువుద్రిక్క. దే. వి. పశురోగవిశేషము

అరువుబూఁట. దే. వి. రొక్కపుపూఁట

అరువుడు. దే. వి. అరవుడు

అరుషము. స. విణ. కోపములేనిది, ఎల్లనిది, వ్రణపడనిది. వి. అగ్నిదేవుని ఆశ్వము, వ్రణము

అరుష్కరము. స. వి. భల్లాతకి, జీడిచెట్టు †

అరుష్కరము. స. వి. జీడిచెట్టు. † విణ. వ్రణమును కలుగఁజేయునది

అరుసము. క. వి. హర్షము. రూ. అరసము. అరిసము

అరుసు. త. వి. రాజు, ప్రభువు. రూ. అరసు [గాయము

అరుస్సు. స. వి. పుండు, వ్రణము,

అరుహుఁడు. శ. విణ. అర్హుఁడు [ఆశే

అఱ. దే. అవ్య. ప్రశంసను దెలుపును. రూ.

అరోకము. స. విణ. కాంతిలేనిది

అరోచకము. స. విణ. రుచింపనిది, ప్రకాశింపనిది. వి. అఱకలేమి, అసహ్యము, రోత

అరౌద్రము. గ. విణ. భయంకరముకానిది

అర్కకాంక. స. వి. సంజ్ఞాదేవి [చెట్టు

అర్కకాంతము. స. వి. ప్రొద్దుతిరుగుడు

అర్కక్షౌరము. స. వి. నుఱేకారము

అర్క-జుఁడు. స. వి. శని, యమునిఁడు
అర్క-తనయ. స. వి. యమున, తపతి
అర్క-తనయుఁడు. స. వి. సుగ్రీవుఁడు, కర్ణుఁడు, శని, యమునిఁడు
అర్క-పర్ణము. స. వి. జిల్లేడు
అర్క-బంధువు. స. వి. బుద్ధుఁడు, పద్మము
అర్క-భము. స. వి. సింహరాశి, ఉత్తర ఫల్గుని నక్షత్రము
అర్కము. స. వి. జిల్లేడు, రాగి, స్ఫటిక కము, పండ్రెండను సంఖ్య
అర్కలి. దే. వి. రొండి
అర్క-వివాహము. స. వి. పురుషుఁడు మూఁడవసారి పెండ్లియాడుటకు పూర్వము జిల్లేడు చెట్టును కన్యకగా చేసికొని వివాహమాడు క్రియ. (దీని వలన మూఁడవభార్య శాల్గవదగును)
అర్క-వ్రతము. స. వి. సూర్యునిగూర్చి చేయు వ్రతవిశేషము, సూర్యుఁడు వేసవిలో భూమిమీఁది జలమును మెల్ల మెల్లఁగా పీల్చుకొని వర్షోదక రూపమున మఱల ప్రజల కిచ్చునట్లే రాజు ప్రజల యంపయోగమునకై వెచ్చింపఁ బన్ను పుచ్చుకొను నియమము.
అర్కారా. దే. వి. దూత, వార్తాహరుఁడు. రూ. హర్కారా
అర్కాశ్మము. స. వి. సూర్యకాంతమణి
అర్కుఁడు. స. వి. సూర్యుఁడు, ఇంద్రుఁడు, అన్న, పండితుఁడు
అర్కేందుసంగమము. స. వి. సూర్యచంద్రులు కలిసియుండు తిథి, అమావాస్య
అర్గళము. స. వి. గడియ మ్రాను, ప్రతి బంధము, పెద్దయల [అగుగు, అఱుగు
అర్గు. దే. అ. క్రి. పోవు, తఱుగు. రూ.
అర్ఘ్యము. స. వి. పెల, పూజ, చొక. రూ. అర్ఘ్యపు
అర్ఘ్యము. స. విణ. పూజకుఁ దగినది, పెలగలది, మర్యాదగలది [కాంతి
అర్చ. స. వి. పూజ, ప్రతిమ, కిరణము,
అర్చకత్వము. స. వి. దేవాలయములలో పూజచేయు వృత్తి, అర్చక ధర్మము
అర్చకుఁడు. స. వి. పూజచేయువాఁడు, పూజేరి
అర్చన. స. వి. పూజ, గౌరవించుట
అర్చనము = అర్చన [వాఁడు
అర్చనీయుఁడు. స. విణ. పూజకుఁ దగిన
అర్చి. స. వి. మంట, వెలుఁగు, కిరణము
అర్చించు. స. స. క్రి. పూజించు
అర్చితుఁడు. స. విణ. పూజింపఁబడినవాఁడు
అర్చిష్మంతుఁడు. స. వి. సూర్యుఁడు, అగ్ని, విష్ణువు. విణ. కాంతిగలవాఁడు
అర్చిస్సు. స. వి. అర్చి
అర్జకుఁడు. స. విణ. సంపాదించువాఁడు
అర్జనము. స. వి. సంపాదించుట, సంపాదనము
అర్జీ. హిం. వి. వ్రాతపూర్వకమైన మనవి
అర్జుక. స. వి. (నాట్యపరిభాష) వేశ్య
అర్జుకుఁడు. స. వి. బోయవాఁడు, తెల్ల దనము గలవాఁడు
అర్జునము. స. వి. బంగారు, తెలుపు, నెమలి, ఏఱుమద్దిచెట్టు, కసవు, నేత్ర రోగము, తెల్లగన్నేరు. విణ. తెల్లనిది
అర్జుని. స. వి. ఆవు, బాహుదయను నది, బాణాసురుని కూఁతురు, ఱుంటెనకత్తె
అర్జునుఁడు. స. వి. కృతవీర్యుని కొడుకు, పాండురాజు కొడుకు, ఒక తల్లి కొక్కఁడే కొడుకు [అహరము
అర్ణము. స. వి. ఉదకము, ప్రవాహము,

అర్ణవము. స. వి. సముద్రము, కడలి

అర్ణోరాశి స. వి. అర్ణవము, నీటికుప్ప

అర్తనము. స. వి. రోయుట, రోఁత, నింద

అర్తి. స. వి. దుఃఖము, పీడ, విఁటికొప్ప. త. వి. అరితి

అర్థగౌరవము. స. వి. చిన్నమాటకు అధిక మైన యర్థము కలిగియుండుట

అర్థజ్ఞుఁడు. స. విణ. తెలివిగలవాఁడు, తెలివరి, చదువరి

అర్థదూషణము. స. వి. అమిగవ్యయము, మితిమించినఖర్చు. శబ్దార్థమున దోషము పట్టుట

అర్థదోషము. స. వి. అపార్థము, కావ్య దోషములలో నొకటి [రిక

అర్థన. స. వి. యాచన, వేఁడుకొనుట, కో

అర్థనీయము. స. విణ. వేఁడఁదగినది

అర్థపతి. స. వి. రాజు, కుబేరుఁడు [గొ

అర్థపరుఁడు. స. విణ. ధనాశగలవాఁడు,

అర్థపుఁడు. స. వి. కుబేరుఁడు

అర్థప్రయోగము. స. వి. వడ్డీవఁటి వ్యవహారము, రాజకార్యము నడపుట

అర్థము. స. వి. శబ్దార్థము ఇంద్రియార్థము, కారణము, ధనము, పురుషార్థములలో రెండవది, ప్రయోజనము, న్యాయము, వస్తువు, నివృత్తి, విధము

అర్థవంతము. స. విణ. అర్థముగలది (శబ్దము), ధనముగలది, సార్థకమైనది

అర్థవంతుఁడు. స. విణ. అర్థము కలవాఁడు

అర్థవతి. స. విణ. అర్థము కలది

అర్థవాదము. స. వి. స్తుతి, ఒకవిధివాక్యమును రూఢిచేయుటకు చెప్పువిషయము, అసత్యవాక్యము

అర్థశాస్త్రము. స. వి. నీతిశాస్త్రము, ద్రవ్యమునుగుఱించిన శాస్త్రము

అర్థసంగ్రహము. స. వి. ధనముకూడఁబెట్టుట [చుట

అర్థసాధనము. స. వి. కార్యమును సాధిం

అర్థసిద్ధి. స. వి. కార్యసాఫల్యము

అర్థహీనుఁడు. స. విణ. ధనములేనివాఁడు

అర్థాంతరన్యాసము. స. వి. ఒకానొక అర్థాలంకారము [కారణాంతరము

అర్థాంతరము. స. వి. వేఱొకవిషయము,

అర్థాపత్తి. స. వి. కార్యమునుబట్టి కారణము నూహించుట, ఒకానొకయర్థాలంకారము

అర్థి. స. విణ. యాచకుఁడు, వేఁడువాఁడు, ధనవంతుఁడు, ప్రియము. వి. భక్తి, ఆసక్తి, కోరిక, ప్రీతి, సంతోషము, వాది

అర్థించు. స. స. క్రి. కోరు, వేఁడు [నది

అర్థితము. స. విణ. కోరఁబడినది, వేఁడఁబడి

అర్థ్యము. స. విణ. వేఁడదగినది, న్యాయముతోఁ గూడినది, అర్థమువలన లాభగనిది. వి. పిలాజిత్తు

అర్దన. స. వి. అర్థన, వేఁడుకొనుట, బాధ, బాధపెట్టుట, గమనము. రూ. అర్దనము

అర్దితము. స. విణ. అడుగబడినది, బాధింపఁబడినది. వి. ఒక వాతరోగము

అర్ధగంగ. స. వి. కావేరినది

అర్ధచంద్రము. స. వి. ఒకవిధమగుబాణము, మెడపట్టి గ్రోయుటకు ఏర్పఱిచేఁబడిన అర్ధచంద్రాకృతిగల చేయి, నఖక్షతము, అభినయహస్తవిశేషము, స్త్రీలుపెట్టు కొనెడి యొకవిధమైన బొట్టు, చంద్రునిలో సగభాగము

అర్ధచంద్రిక. స. వి. నాసాభరణవిశేషము

అర్ధతూరము. సం. వి. యుద్ధారంభమున మ్రోగు వాద్యధ్వని

అర్ధనారీశ్వరుఁడు. సం. వి. శివుఁడు

అర్థపలము. సం. వి. కర్ష మెత్తు

అర్ధమాణవకము. సం. వి. పండ్రెండు పేటల ముత్యాలహారము [అసంపూర్ణము

అర్ధము. సం. వి. తునుక, సగము, ఆర. విణ.

అర్ధరథుఁడు. సం. వి. ఒక్కవిలుకానితో సమముగా నిలిచి పోరలేనివాఁడు

అర్ధరాత్రము. సం. వి. నడిరేయి, సగము రాత్రి. రూ. అర్ధరాత్రి

అర్ధవ్యాసము. సం. వి. (గణితము) వ్యాసములో సగము, వ్యాసార్ధము

అర్ధహారము. సం. వి. ఆఱువదిసాలుగు పేటలు గల హారము [భార్య

అర్ధాంగి. సం. వి. అగ్నిసాక్షిగా పెండ్లాడిన

అర్ధాసనము. సం. వి. కూర్చుండియున్న పీఠమున సగముభాగము

అర్ధేందువు. సం. వి. అరచేందురుఁడు, మెడపట్టి త్రోయుట కమర్చిన చేయి, గోటి నొక్కు, అర్ధచంద్రాకారబాణము

అర్థోక్తము. సం. విణ. సగము చెప్పఁబడినది. వి. సగము చెప్పఁబడినమాట. రూ. అర్ధోక్తి

అర్ధోరుకము. సం. వి. చేల్లడము, వేశ్యలు సగముగొడవఱుపుకొడిగొనుగుడిగి, లాఁగు

అర్పటము. సం. వి. అప్పడము

అర్పణము. సం. వి. అర్పించుట, త్యాగము చేయుట, అప్పనము

అర్పించు. సం. స. క్రి. అప్పగించు

అర్పితము. సం. విణ. అర్పింపఁబడినది, ఉంచఁబడినది, స్థాపింపఁబడినది

అర్బుదము. సం. వి. కంటిజబ్బు, ఒకానొక కొండ, మూసపుకండ, పదికోట్లు

అర్భకము. సం. వి. గర్భములోనిపిండము, మృగశిశువు, గాలి

అర్భకుఁడు. సం. వి. బాలుఁడు. విణ. మూర్ఖుఁడు, కృశుఁడు, అల్పుఁడు

అర్శము. దే. వి. నేత్రరోగము [అరిమిలి

అర్శి. దే. వి. ఆపేక్ష, ప్రేమము. రూ.

అర్య. సం. వి. కోమటిది, వైశ్యజాతిస్త్రీ

అర్యమము. సం. వి. ఉత్తరఫల్గునీనక్షత్రము

అర్యముఁడు. సం. వి. సూర్యుఁడు, పితృదేవతలలో నొకఁడు

అర్యాణి. సం. వి. కోమటిస్త్రీ, ఆర్య

అర్యి. సం. వి. కోమటియొక్క పెండ్లామ

అర్యుఁడు. సం. వి. కోమటి, స్వామి. విణ. పూజ్యుఁడు, అంతఃపురపు కావలివాఁడు

అర్లు. దే. వి. అరులు, వాత్సల్యము

అర్లుమర్లు = అరులుమరులు

అర్వము. సం. వి. గుఱ్ఱము, తులువగుఱ్ఱము. విణ. అధమము.

అర్వాక్కాలము. సం. వి. తరువాతికాలము

అర్వాచీనము. సం. విణ. తర్వాతికాలమున నున్నది, క్రిందనుండది, ఇప్పటిది

అర్శము. సం. వి. మూలరోగము, జలగం. రూ. అర్శస్సు [వాఁడు

అర్శసుఁడు. సం. విణ. మూలరోగము కల

అర్శోఘ్నము. సం.వి. మోఁగడపెరుఁగు,కంద

అర్శోఘ్ని. సం. వి. నేలతాటివెట్టు, లేగ

అర్షము. సం. వి. సంతోషము, హర్షము

అర్హ. సం. వి పూజ, సేవ

అర్హంతుఁడు. సం. వి. బుద్ధుఁడు

అర్హణ. సం. వి. పూజ, అర్చ

అర్హణము. సం. వి. పూజ, గౌరవించుట

అర్హణీయుఁడు. స. విణ. పూజింపఁదగిన వాఁడు

అర్హత. స. వి. యోగ్యత, పాత్రత

అర్హము. స. విణ. తగినది, అనురూపము. వి. విలంబ

అర్హితుఁడు. స. విణ. అర్చితుఁడు

అర్హ్యము. స. విణ. పూజింపఁదగినది

అఱ. దే. వి. గడి, పెట్టెలోనగువాని లోపల పలకలతో నమర్చినభాగము, వాస్తాది తలము, వాసగృహము, గడి, చెఱువు కట్ట మొదలగువాని లోపలివైపు, ఆటంకము, మఱుఁగు. త. వి. సగము, కొఱత భేదము, మోసము, కీడు, చింపి, అరవరిక

అఱక. దే. వి. మూఁపు,స్కంధము,సాఁగలి

అఱకడ. దే. వి. మూఁపుప్రదేశము. రూ. అఱకడము

అఱకము. దే. వి. అఱుకువ, అజీర్తి

అఱకలి. దే. వి. అఱకడ

అఱకాలు. దే. వి. పాదముక్రిందిభాగము

అఱకువ. దే. వి. తక్కువ, హీయము, అజీర్తి

అఱగొండెతనము. ద్వ వి. గుండెధైర్యము, దుండగము [దుండగము

అఱగొండెము. ద్వం. వి. సాహసకృత్యము, అఱగొట్టెము = అఱగొడ్డెము [గము

అఱగొడ్డియము. దే. వి. ఆకార్యము, దుండ

అఱగొడ్డెము = అఱగొడ్డియము

అఱగొఱ. ద్వ. వి. న్యూనత, కపటము. విణ. న్యూనము

అఱచేయి. దే. వి. కరతలము

అఱచేు. దే. అ. క్రి. కూయు, విలపించు, రోదనచేయు, ప్రేలు, బిగ్గరగా మాటలాడు

అఱజాతి. మి. విణ. దుష్టుఁడు, హీనుఁడు

అఱడా. దే. వి. జేడకుచ్చుమోది పూస, స్త్రీలు మెడను కట్టుకొనుపూస, పల్లకీ బొంగునకు వేసెడు సింహతలాటపు తగడు, ఇంటిదూలముక్రిందుగా స్తంభముచివర పెట్టెడు గుండ్రని కట్టపూస. రూ. అఱడు

అఱప. దే. వి. బొన్నచేలు మొదలగువానికి కావలియుండునప్పుడు కూర్చుండుటకై కట్టిన మంచె

అఱపు. దే. వి. కూత, అఱచుట

అఱపొఱఁడు. దే. వి. పొట్టివాఁడు, అతిగిన గూను [భేదము

అఱమర. ద్వ వి.దాఁపటికము, సందేహము,

అఱమరిక = అఱమర

అఱమాట. దే. వి. వంకరమాట

అఱప. దే. వి. సాధువుకాని ఆవు. విణ. దుష్టము, దుష్టుఁడు, ద్రవిడదేశస్థుఁడు

అఱవడు. దే. వి. సస్యవిశేషము

అఱవత. ద్వ. వి. ద్రావిడ స్త్రీ

అఱవము. ద్వ. వి. ద్రావిడభాష, తమిళము

అఱవఱులు. దే. వి. బ. చిన్నతుపుకలు

అఱవఱిసేయు. ద్వ. స. క్రి. ఖండించు, ధ్వంసముచేయు [అఱవారు

అఱవలు. త. వి. బ. కఠినులు, ద్రావిడులు,

అఱిముఱి. దే. వి. సంభ్రమము, త్వర, కలఁత [కలఁతపడు

అఱిముఱిపడు. దే. అ. క్రి. సంభ్రమించు,

అఱిమెనకుండలు ద్వ వి. బ. పెండ్లికుండలు

అఱిసియ. దే. వి. ఒక దినుసుపిండివంట, అరిసము. రూ. అఱిసె

అఱు. దే. అ. క్రి. నశించు, హీయించు, వి. కంతము, సమీపము. రూ. అఱ్ఱు

అఱుఁదెవ్వల్లు. దే. వి. ఱయరోగము

అఱుఱువ. దే. వి. అడేర్ణము, ఆఱ్యము. :విణ. జీర్ణముకానిది, ఱ్యముకానిది

అఱుక్రమ్ము. దే. స. క్రి. కవియు, చుట్టుకొను

అఱుగఁడీయం. దే. స. క్రి. అఱుగునట్లు చేయు, లోము

అఱుగు. దే. అ. క్రి. జీర్ణించు, ఱయించు

అఱుగుఁదెవ్వలు. దే. వి. ఱయరోగము

అఱుగుడు. దే. విణ. ఆతినినది, శిథిలము. వి. ఖండము, తునియ. రూ. అఱువుడు

అఱుగుర్లు. దే. విణ. బ. శిథిలము

అఱుగువడు. ద్వ. అ. క్రి. ఱయించు, నశించు,హీనమగు. రూ. అఱుగుడువడు

అఱుత. త. అవ్య. సమీపమునందు, కంతమందు

అఱుపు. దే. స. క్రి. దక్కించు

అఱుపుకొను. దే. స. క్రి. జీర్ణముచేసికొను, దక్కించుకొను

అఱుము. దే. స. క్రి. ఆక్రమించు, ప్రతీఘించు, బాధించు. వి. ఆక్రమణము

అఱువండ్రు. ద్వ. సర్వ. అఱువదిమంది

అఱువది. ద్వ. సర్వ. అఱుపదులు

అఱువు. దే. అ. క్రి. అఱుగు

అఱువుఁదెవ్వలు. దే. వి. ఱయరోగము

అఱువుర్లు. దే వి. బ. శిథిలము, అఱుగుర్లు

ఆఱ్ఱ. దే. వి. గది, ప్రయాసమున పాలు పిదుకనిచ్చే ఆవు, పెట్టెలోనగువాని లోపలియఱ, సగము

ఆఱ్ఱము. దే. వి. ముండ్లమోపు

ఆఱ్ఱాఁక. దే. వి మిక్కిలి నిర్బంధము, మఱుగు, దాఁపటికము, బాధ

ఆఱ్ఱాఁకలి. దే. వి. మిక్కిలి యాఁకలి

ఆఱ్ఱాఁడు. దే. క్రి. చుట్టిచుట్టితిరుగు,విహరించు, తహతహపడు

ఆఱ్ఱావు. దే. వి. అడవియావు

ఆఱ్ఱియము. దే. వి. ఆజ్ఞ. రూ. ఆజ్ఞెము

ఆఱ్ఱు. దే. వి. కంఠము, సమీపము, పశువుల మెడవంపు

ఆఱ్ఱెము. దే. వి. ఆజ్ఞ. రూ. ఆఱ్ఱియము

అల. దే. వి. శరంగము. విణ. ప్రసిద్ధిని తెలుపునది, ఎదుట నున్నదానిని గాని, మనమున నిర్దేశింపఁబడిన దానిని గాని, ఇంతకుముందు చెప్పఁబడినదానినిగాని తెలుపును, కొన్నియెడల సంబోధనమును చెలుప నన్నప్రయుక్తమగును

అలంకరణము. స. వి. అలంకరించుట, సగ

అలంకరించు. స. స. క్రి. సింగారించు, శ్రేపేయము [ఇష్టము గలవాఁడు

అలంకరిష్ణువు. స. విణ. అలంకారమందు

అలంకర్త. స. విణ. అలంకరించువాఁడు

అలంకర్మఁడు. స. విణ.పనియందు నేర్పరియయినవాఁడు

అలంకారము. స. వి. అలంకరించుట, ఆధరణము, ఉపమాదికావ్యాలంకారములు

అలంకారించు. స. స. క్రి. అలంకరించు

అలంకృతము. స. విణ. శృంగారింపఁబడినది

అలంకృతి. స. వి అలంకారము [వాఁడు

అలంకృతుఁడు. స. విణ. అలంకరింపఁబడిన

అలంక్రియ. స. వి. అలంకారము

అలంగము. దే వి. కోటగోడకు ఆధారముగా వేసినకొఱడు, వప్రము

అలఁఘనము. స. వి. మేరతప్పకుండుట, దాఁటకుండుట

అలంఘనీయము. స. విణ దాఁట శక్యము కానిది, దాఁటఁగూడనిది

అలంభ్యము = అలంభనీయము
అలంబరము. వి. వి. నీళ్లకాఁగు, బాన, మణికము [వాఁడు
అలంబుఁడు. స. విణ. నిరర్థకజన్మము గల
అలంబుషం. స. వి. ఒకానొకయప్సరస, అత్త పత్తిపెట్టు† [పెట్టు†
అలంబుషము. స. వి. వాంతి, ములుజెముడు
అలఁగు. దే. ఆ. క్రి. వెసుదీయు, శ్రమపడు, దుఃఖించు, సంకోచించు [జేయు
అలఁచు దే. స. క్రి. శ్రమపఱచు, అలయఁ
అలఁత. దే. వి. బాధ, శోకము, శ్రమము
అలఁతి. దే. విణ. అల్పము, లేలిక, సూక్ష్మము, చిన్నది. వి. క్షుద్రుఁడు, లేలిక, చిలిపి
అలఁది. త. వి. పచ్చఁదనము
అలఁదు. దే. స. క్రి. పూయు [దుఃఖము
అలఁదురు. దే. అ. క్రి. దుఃఖించు. వి.
అలక. దే. విణ. సూక్ష్మము, పలుచనిది
అలక. స. వి. కుబేరునిపట్టణము. బ. నెఱి కురులు, ముంగురులు, ఎనిమిది పదేండ్ల నడిమివయసుగల కన్య
అలకన. దే. వి. సూక్ష్మత. విణ. సూక్ష్మము
అలకనంద. స. వి. గంగానది, గంగానదికొక యుపనది, ఎనిమిది పదేండ్ల మధ్య వయసు గలిగిన పెండ్లికానిపడుచు
అలకని. స. విణ. సూక్ష్మము
అలకము. స. వి. ముంగురులు, నుదురు
అలకాధిపుఁడు. స. వి. కుబేరుఁడు
అలకి. త. వి. కుండ, చిన్నపాత్ర
అలకువ. దే. వి. ఆయాసము, వైముఖ్యము
అలక్తకము = అలక్తము
అలక్తము. స. వి. లత్తుక, లక్క
అలక్షణము. స. విణ గుఱుతులేనిది, నిర్వచనములేనిది
అలఖితము. స. విణ. చూడఁబడనిది, గుఱుతులేనిది
అలక్ష్మి. స. వి. దౌర్భాగ్యదేవత, పెద్దమ్మ
అలక్ష్యము. స. విణ. లక్ష్యముకానిది, లక్ష్యములేనిది, చూడఁబడనిది, గుఱుతు వేయఁబడనిది, ముఖ్యముకానిది
అలక్ష్యముచేయు. దే. స. క్రి. అనాదరించు, నిరసించు [రూ. అవిగర్దము
అలగర్దము. స. వి. నీరుపాము, నల్లత్రాచు.
అలగర్ధము = అలగర్దము.
అలఘుఁడు. స. విణ. గొప్పవాఁడు
అలఘువు. స. విణ. చేలకనకానిది, బరువైనది, లఘువుకానిది. వి. గుర్వక్షరము (ఛందస్సు)
అలచేందలు. త. వి. బ. అలసాద్రములు, రాజమాషములు. రూ. అలసందెలు
అలజడి. దే. వి. ఆపద, చింత, క్లేశము, వేదనవలనఁగల్గు తొందరపాటు
అలపు. దే వి. శ్రమము, బడలిక. స. క్రి. బాధించు, అలయఁటట్లుచేయు
అఁబలము. దే. వి. కలకలము, సుడి
అలభ్యము. స. విణ. పొందశక్యముకానిది, లభ్యముకానిది [పోత
అలమట. దే. వి. చింత, దుఃఖము, తల
అలమటపడు. దే. అ. క్రి. చింతపడు, చింతించు, వగచు
అలమటించు = అలమటపడు [మొందు
అలమరు. దే. అ. క్రి. చింతించు, విచార
అలమారు. వా. వి. గోడబీరువ, ఈడ్పులు గల పెద్దపెట్టె. రూ. అల్మారు [కట్టు
అలమారుచేయు. దే. స. క్రి. బండికి ఎడ్లకుమార్చి
అలముఁ. దే. స. క్రి. ఆక్రమించు, కొఁగిలించు, పట్టించు, పూయు. అ. క్రి.

కవియు, వ్యాపించు. వి. శీఘ్రము, ఆక్రమణము, శాకవిశేషము, కలుపుగడ్డి

అలము. స. వి. లేలుకొండి, లేలుకొండి ముల్లు, అరిదిళము

అలముకొను. దే. అ. క్రి. కవియు, వ్యాపించు, పైకొను, కలసిపోవు. స. క్రి. ఆక్రమించు, కొగిలించుకొను, పొందు, కప్పు

అలయించు. దే. స. క్రి. శ్రమపెట్టు

అలయిక. దే. వి. అలసట, ఆయాసము

అలయు. దే. అ. క్రి. శ్రమపడు, వినుగు, ఆలస్యముచేయు. రూ. అలియు

అలరారు. దే. అ. క్రి. ప్రకాశించు, ఒప్పు, పుష్పించు, వికసించు

అలరించు. దే. స. క్రి. సంతోషపెట్టు

అలరింత. దే. వి. అలరించుట, హాస్యము

అలరు. దే. అ. క్రి. పుష్పించు, వికసించు, సంతోషించు, ఒప్పు. వి. పుష్పము, సంతోషము, ప్రకాశము, వికాసము

అలరుబోడి. దే. వి. పుష్పమువలె మనోజ్ఞాకారాలయిన స్త్రీ, ఇంతి. రూ. అలరుబోణి

అలరుచు. దే. స. క్రి. అలరఁజేయు, వికసింపఁజేయు, పుష్పింపఁజేయు, చేయు, సంతసింపఁజేయు

అలరుపాయము. దే. వి. బాల్యము

అలరువిలుకాఁడు. దే. వి. మన్మథుఁడు

అలరువిలుతుఁడు. దే. వి. మన్మథుఁడు. రూ. అలరువిల్తుఁడు

అలర్కము. స. వి. తెల్లజిల్లేడు, వెట్టి కుక్క, ఒకవిధమగు పురుగు

అలవ. దే. వి. ఆవరణముగాఁ జేసినకంప, కంచె, దడి, గోడ

అలవడు. ద్వ. అ. క్రి. అభ్యాసమగు, సిద్ధించు, కను, స్వాధీనపడు, సాధ్యమగు, పరిచయమగు

అలవరి. దే. వి. అలంగము, వస్త్రము

అలవరించు. ద్వ. స. క్రి. అభ్యాసపఱచు, అలంకరించు, సవరించు, సిద్ధపఱచు, స్వాధీనపఱచు, వహించు, గ్రహించు, ఒప్పించు

అలవఱచు. దే. స. క్రి. అభ్యసించు, అలంకరించు, సవరించు. రూ. అలవర్చు

అలవాటు. దే. వి. అభ్యాసము, వాడుక. విణ. అలవరించినది, సిద్ధము

అలవి. దే. వి. కొలఁది. విణ. శక్యము

అలవు. దే. వి. అభ్యాసము, పరిశ్రమము, శ్రమము, బలము, ఖడ్గము [అశ్రద్ధ

అలవోక. ద్వ. వి. స్వేచ్ఛ, లీల, నిర్లక్ష్యము, అలస. స. వి. అల్లుఁడుగ

అలసందియలు. త. వి. కాయధాన్యవిశేషము, పెద్దబొబ్బర్లు. రూ. అలసందెలు

అలసట. దే. వి. ఆయాసము

అలసత. స. వి. ఆలస్యము, సోమరితనము, మాంద్యము

అలసపడు. దే. అ. క్రి. మందమగు, జాగగు

అలసము. స. విణ. మందమైనది

అలసాంద్రము. స. వి. అలసందెలు

అలసు. దే. వి. తిరస్కారము. రూ. అలచు

అలసుఁడు. స. విణ. మందుఁడు, ఓపిక యుండియు పనిచేయని సోమరి

అలా. త. అవ్య. సంబోధనార్థకము. రూ. అల

అలాకు. దే. వి. అలక్ష్యము, తిరస్కారము

అలాగు. దే. అవ్య. ఆప్రకారము

అలాతము. స. వి. కొఱివి, కొఱకచ్చు, బొగ్గు

అలాబువు. స. వి. సొరకాయ, అనుగలీఁగ

ఆలాయిదా. వా.క్రి. విణ. ప్రత్యేకము వేఱుగా
ఆలారము. స. వి. తలుపు
ఆలి. స. వి. = ఆళి
ఆలింగుఁడు. స. విణ. గుఱుతులేనివాఁడు
ఆలింజరము = ఆలాజరము
ఆలిందము. స. వి. తలవాకిటిముందఱి నలు చేదరపుచోటు, ఒకానొకదేశము
ఆలికము. స. వి. లలాటము, నొసలు
ఆలికిడి. దే. వి. చేప్పుడు, ధ్వని
ఆలిని. స. వి. ఆఁడుతుమ్మెద, ఆఁడులేలు, తుమ్మెదలగుంపు
ఆలిపిరి. దే. వి. బక్క-వాఁడు, మందమైనది
ఆలిపిరిది. దే. వి. సన్ననూలు వడుకు సాధనము. విణ. పలుచనిది
ఆలిప్రియము. స. విణ. తుమ్మెదలకుప్రియమైనది. వి. ఎఱ్ఱగలువ, మామిడిచెట్టు
ఆలిప్స. స. వి. వాంఛలేమి
ఆలియము. దే. ఆ. క్రి. ఆలయము
ఆలివేణి. స. వి. తుమ్మెదవంటి పెండ్రుకలుగల స్త్రీ, వనిత
ఆలీకము. స. విణ. అప్రియమైనది. వి. నొసలు, బొంకు, బాణము, ఆకాశము. రూ. ఆళీకము
ఆలుఁగు. దే. వి. ఖడ్గము, చెఱువుతూము, ములికి, ఆయుధము. రూ. అల్గు
ఆలుక. దే. వి. కోపము, ద్రోహచింత
ఆలుకు. దే.ఆ. క్రి.భయపడు, జంకు, వెనుదీయు. స. క్రి. ఇల్లు లోనగువానిని
ఆలుకు. వి. భయము, జంకు. రూ. ఆల్క-
ఆలుకుజోట్టు. దే. వి. ఆలికెడుగుడ్డ
ఆలుకుడు. దే. వి. ధ్వని, చప్పుడు. రూ. ఆల్కుఁడు
ఆలుకువ. దే. వి. ఆలుక, కోపము, జంకు
ఆలుక్సమాసము. స. వి. విభక్తిలోపము లేని సమాసము
ఆలుగు. దే. ఆ. క్రి. కోపముచేయు, ద్రోహము తలచు. రూ. అల్గు
ఆలుగులపడు. ద్వ. ఆ. క్రి. నలఁగుపడు, బాధపడు, క్షోభపడు [కులత
ఆలుగుల. దే. వి. నలఁగుడు, బాధ, వ్యా
ఆలుగులము = ఆలుగుల [నీచుఁడు
ఆలుచే. త. వి. మందుఁడు, దుర్బలుఁడు.
ఆలుపము. త. విణ. అల్పము. వి. అల్పకార్యము. సన్ననినూలుపోఁగు
ఆలువు. దే. ఆ. క్రి. ఆలుగు. వి. పరీవాహము, ఆలుఁగు
ఆలేఖము. స. వి. న్యాయనిపుస్తకము. విణ. వ్రాతలేనిది, జాబులులేనిది, దేవశలులేనిది
ఆలేఖ్యము. స. విణ. వ్రాయనలవిగానిది
ఆలోకనము. స. వి. అదృశ్యత, కానరామి
ఆలోకము. స. విణ. నిర్జనము, కనఁబడనిది, గతులులేనిది. వి. పాతాళము
ఆలోకికము. స. విణ. కనఁబడనిది
ఆలోక్యత. స. వి. స్వర్గమునకు పనికిరామి
ఆలోభము. స. వి. లోభములేమి, ఆశలేమి
ఆలోమశము. స. విణ. బొచ్చులేనిది
ఆలోలము. స. విణ. చంచలముకానిది, స్థిరమైనది
ఆలోలుపము. స. విణ. ఇచ్చలేనిది
ఆలౌకికము. స. విణ. వైదికము, లోకసంబంధము కానిది, అపూర్వమైనది
ఆలౌకికుఁడు. స. విణ. లౌకికుఁడుకానివాఁడు, లోకజ్ఞానములేనివాఁడు, చాదస్తుఁడు [సూత్రము, లేఖ
అల్క-. దే. వి కోపము, ఆలుక. విణ.

అల్కా. హిం. విణ. తేల్కైనది, నీచమైనది, చలంచలిది

అల్గోజా. హిం. వి. పిల్లగ్రోవి

అల్పంపచమం. స. వి. చిన్నవంటగిన్నె

అల్పాపచుడు. స. వి. లోభి

అల్పము. స. విణ. సూక్ష్మము, నీచము

అల్పాచమనము, స. వి. మూత్రము, మూత్రము విడుచుట

అల్పితము. స. విణ. తగ్గింపబడినది, తక్కువగాఁ దలఁపబడినది

అల్పిష్ఠము. స. విణ. మిక్కిలియల్పము

అల్పీయము. స. విణ. మిక్కిలియల్పము

అల్పీకరించు. స. స. క్రి. చిన్నదిగాఁజేయు, తగ్గించు

అల్పుఁడు. స. విణ. నీచుడు

అల్మారు. హిం. వి. = అలమారు

అల్లెరా. హిం. వి. సామానులుంచుకొనుటకై గోడలోనమర్చిన పెట్టె[విశేషము

అల్యూమినియము. ఆం. వి. తెల్లనిలోహ

అల్ల. దే. విణ. ప్రసిద్ధినిఁ తెలుపును, ఎదుట

కొంచెముదూరమునున్నది. క్రి. విణ. కొంచెముగా, మందముగా

ల్ల. త. విణ. మందము. వి. పరదేవత, కల్లి

అల్లకము. దే. వి. గోఁచి, కౌపీనము, అల్లుట, అల్లిక [కలఁకనొందినది

అల్లకల్లోలము. దే. విణ. తాఁటిమాటు,

అల్లట. దే. వి. కష్టము, పీడ [కష్టపెట్టు

అల్లటపెట్టు. దే. స. క్రి. శ్రమపఱచు,

అల్లన. త. వి. తిన్నన, మెల్లన. క్రి. విణ. మెల్లగా

అల్లనల్లన. దే. క్రి. విణ. మెల్లమెల్లగా

అల్లనేరెడు = అల్లోనేరెడు [యొకదుంప

అల్లము త. వి. ఆర్ద్రకము, శారమంగల

అల్లరి. దే. వి. గర్హ, దోషమయొక్కప్రకటనము, నింద. విణ. పెద్దది, తాఁటిమాటు

అల్లలనాడు. ద్వ. అ. క్రి. కదలు, చలించు

అల్లలాడు. ద్వ. అ. క్రి. అల్లాడు, మిక్కిలిచలించు

అల్లల. దే. క్రి. విణ. మెల్లమెల్లగా

అల్లల్లాడు = అల్లాడు

అల్లాటము. ద్వ. వి. అల్లాడుట, త్రిప్పట

అల్లాడు. దే. అ. క్రి. చలించు, తిరుగు, క్షోభపడు, బాధనొందు.

అల్లారుచేయు. ద్వ. స. క్రి. అల్లాడఁజేయు. రూ. అల్లార్చు

అల్లారుపు. దే. వి. అల్లార్చుట, ఆడించుట, అవయవములకదలిక. రూ. అల్లార్చు

అల్లారుబెల్లము. ద్వ. విణ. మిక్కిలిప్రియము [యమైనది, జనసమ్మతి

అల్లారుముద్దు. ద్వ. విణ. మిక్కిలి రమణీ

అల్లి. దే. వి. కలుపవంటి యొకపుష్పము, బాలక్రీడావిశేషము, ఒకానొకపెట్టు

అల్లిక. దే. వి. అల్లుట, శేత, పదములకూర్పు

అల్లికవిల్లిక = అల్లివిల్లి

అల్లితెచ్చెర. ద్వ వి. చేల్లగాలి

అల్లివిల్లి. దే. విణ. ఒద్దిక. కలసిమెలసియుండునది. వి. పెనఁటువ, బాలక్రీడావిశేషము

అల్లివిల్లిక = అల్లివిల్లి

అల్లివిల్లికొను. దే. అ. క్రి. పెనఁగొను, కలసి మెలసియుండు

అల్లియ. దే. వి. వింటిసారి. రూ. అల్లె

అల్లియము. దే. వి. అల్లెము

అల్లు. దే. అ. క్రి. (తీగ) వ్రాకు. స. క్రి. అల్లికవేయు, కూర్చు

అల్లుగట్టి. దే. వి. అల్లుడు, మేనల్లుడు
అల్లుడు. దే. వి. కూఁతుమగఁడు, మేనల్లుఁడు
అల్లుడుమోహాట్లు. దే. వి. ప్రభువుతో సమానముగ భుజించి అతనికి అంగరక్ష కులుగ నుండువారు [పించు
అల్లుఁగొను. దే. అ. క్రి. వెనఁగొను, వ్యా
అల్లుడు. దే. వి. అల్లిక
అల్లుబచ్చెలి. దే. వి. తీఁగబచ్చెలి †
అల్లువాఁడు. దే. వి. అల్లుఁడు [మము
అల్లె. దే. వి. వింటిసారి, అల్లియ, మౌర్వీవిశే
అల్లెదమ్ము. దే. వి. మీనవిశేషము
అల్లెము. దే. వి. పెండ్లియయినతోడనే ఆల్లుఁడి బిలిచి యత్తవారింటఁ బెట్టెడి విందు, మఱుగుదుపు. రూ. అల్లియము
అల్లొనేరేడు. దే. వి. ఒకవిధమైన నేరేడు పండు, రాజజంబువు, నమస్కారము, పాటలలోని విశేషము. రూ. అల్లో నేరేడు [నేరేడు
అల్లోనేరేడు = అల్లోనేరేడు. రూ. అల్లో
అల్లోనేరేళ్లు. దే. వి. బ. నమస్కారములు, బాలక్రీడావిశేషము
అల్వరించు. ద్వ. స. క్రి. అలవరించు
అవ. త. వి. అవ్వ, అమ్మ, పూజ్యస్త్రీ
అవ. స. అవ్య. పెద్ద అను అర్థమును తెలుపు శుభసూచకము. దే. అవ. సంఖ్యావాచక ములపై పూరణార్థమున వచ్చును
అవంతి. స. వి. ఉజ్జయినీపట్టణము, పుణ్య నగరము లేడింటిలో నొకటి, ఏబది యాఱుదేశములలో నొకటి, ఆక్ర
అవంతీసోమము. స. వి. పులికడుగు, బియ్యపుకడుగు
అవంధ్య. స. వి. గొడ్రాలుకానియాఁడుని, గొడ్డుపోనియాఁవు
అవంధ్యము. స. విణ. గొడ్డుపోనిది, అమో ఘము [లము. వి. విరోధము
అవకటము. స. విణ. విరుద్ధము, ప్రతికూ
అవకతవక. దే. విణ. సందర్భములేనిది, సంచర్భముమాలినది
అవకరము. స. వి. ఊడ్చిన పెంటకుప్ప, నీచకార్యము, దోషము
అవకర్ణనము. స. వి. అనాదరముతో వినుట
అవకర్ణించు. స. స. క్రి. పెడచెవినిఁబెట్టు
అవకర్తనము. స. వి. కోయుట
అవకర్షణము. స. వి. వెదలించుట, బలవం తముగాఁ బట్టి యీడ్చుట, బలాత్కా రముగ విడలఁగొట్టుట
అవకలితము. స. విణ. పాఁచఁబడినది, దుష్టమైనది, చూడఁబడినది, తెనియఁ బడినది
అవకాశము. స. వి. ఎడము, తెఱపి, వీలు
అవకీర్ణము. స. విణ. చల్లఁబడినది, పాడి చేయఁబడినది, వ్యాపించినది. వి. బ్రహ్మ చర్యముచెడుట
అవకీర్ణి. స. వి. వ్రతముచెడిన బ్రహ్మచారి
అవకుంఠనము. స. వి. చేట్టువాఱుకొనుట, మేలి ముసుఁగు [వస్త్రము
అవకుంఠము. స. వి. ముసుఁగు, ముంగు
అవకుంఠితము. స. విణ. చుట్టఁబడినది, ముసుఁగిడఁబడినది
అవకృష్టము. స. విణ. విడలింపఁబడినది లాగఁబడినది, అధమము
అవకృష్టుఁడు. స. వి. సేవకుఁడు, నీళ్లు మోయువాఁడు
అవకేశి. స. వి. గొడ్డుపోయినచెట్టు, కుటుచ వెండ్రుకలు గలవాఁడు
అవక్రవ్యము. స. వి. చెప్పఁగూడనిది

అవక్రందనము. స. వి. ఏడ్పు [నది
అవక్రందము. స. వి. ఏడ్పు. విణ. ఏడ్చు
అవక్రమము. భ. విణ. వంకరకానిది, నీలిగలది
అవక్రయము. స. వి. బాడిగ, వెల, కూలి పన్ను [సిద్ధమైనయవస్థ, నష్టము
అవక్షయము. స. వి. నాశము, నాశమునకు
అవక్షిప్తము. స. విణ. తప్పుపెట్టి త్రోయఁబడినది, చిమ్మఁబడినది
అవక్షేపణము. స. వి. తప్పుపెట్టి త్రోయుట, నిందించుట, చిమ్ముట
అవక్షేపము. స. వి. = అవక్షేపణము
అవక్షోణిక. స. వి. గుట్టమునోటి కల్లెము నకు తగిలించెడు పగ్గము, వాగె
అవఖాతము. స. వి. లోఁతైన అగడ్త
అవగండము. స. వి. భూటిమ, మొటిమ, కుఱుపు
అవగడము. త. విణ. దుష్టము, అసాధ్యము, కష్టమయినది. వి. అగడము, కష్టము, ప్రమాదము
అవగణన. స. వి. తిరస్కారము, అనాదరము, నిరసనము. రూ. అవగణనము
అవగణితము. స. విణ. అవమానింపఁబడినది, తిరస్కరింపఁబడినది, నిరసింపఁబడినది
అవగణితుఁడు. స. విణ. తిరస్కరింపఁబడినవాఁడు
అవగతము. స. విణ. తెలియఁబడినది, ప్రాపంచబడినది, తెలియుట, పొందుట
అవగతి. స. వి. బోధము, తెలివి, పొందుట
అవగమము. ష. వి. జ్ఞానము, తెలిసికొనుట
అవగాఢము. స. విణ. దట్టమైనది, మునిగినది, లోపల ప్రవేశించినది, తెలిసికొనఁబడినది, అతికష్టమైనది
అవగాఢము. స. వి. ప్రాగస్న్నానము
అవగాహనము. స. వి. ఆకళింత, ముసుక, తెలియుట
అవగాహము = అవగాహనము
అవగాహించు. స. ఆ. క్రి. ముసుఁగు. స. క్రి. ఆకళించు, తెలిసికొను
అవగీతము. స. వి. దూఱు, వికారముగా పాడుట. విణ. నిందింపఁబడినది, నాదము లేనిది, అపస్వరముగా పాడఁబడినది, చెప్పఁబడినది [చూడఁబడనివాఁడు
అవగీతుఁడు. స. విణ. నిందితుఁడు, పలుమాఱు
అవగీర్ణము. స. విణ. పాగడఁబడినది
అవగుంఠనము. స. వి. ముసుఁగు, మఱుఁగు
అవగుంఠితము. స. విణ. ముసుఁగు వేయఁబడినది
అవగుంఫితము. స. విణ. = అవగుంభితము
అవగుంభితము. స. విణ. అల్లఁబడినది, కూర్పఁబడినది
అవగుణము. స. వి. దుర్గుణము, లోపము
అవగృహీతము. స. విణ. ఆటంకపఱుపఁబడినది [దరము
అవగ్రహణము. స. వి. అడ్డపాటు, అనాదరము
అవగ్రహము. స. వి. వఱుపు, వీనుఁగునొప్పు, అడ్డపాటు, స్వాతంత్ర్యములేమి, స్వభావము (సంస్కృతసంధియందు) వీ, ఓ-ల తర్వాత ఆకారలోపమును సూచించు (2) గుర్తు, వీనుఁగులపమూహము, అంకుశము, దండనము
అవగ్రాహము. స. వి. అవగ్రహము, శాపము
అవఘట్టనము. స. వి. తుడిచివేయుట, కదల్చుట [కదల్చుట
అవఘట్టము. స. వి. నేలబొటియ్య, తిరుగలి,
అవఘుర్ణము. స. వి. క్రిందఁబెట్టిరాఁపుట, పిండిగా విసరుట, శుద్ధిచేయుట

అవఘుష్టము. దే. వి. వ్యాపనము, హెచ్చు, సామర్థ్యము, నేర్పు. విణ. అధికము, అసాధ్యము

అవఘుష్టించు. దే. అ. క్రి. వ్యాపించు, పరియగు. స క్రి. మాటు, అడఁచు

అవఘుష్టుఁడు. దే. విణ. వ్యాపకుఁడు, శక్తిమంతుఁడు [దంచుట, చంపుట

అవఘూతము. స. వి. దెబ్బ, కొట్టుట,

అవఘోష. సవి చాటించుట, ప్రకటించుట

అవఘోషణ(ము) = అవఘోష

అవఘ్రాణము. స. విణ. మూర్కొనఁబడినది. వి. మూర్కొనుట

అవచక్షిణుఁడు. స విణ. నిందిత మగు దానిని చెప్పువాఁడు

అవచనము. స. విణ. మాటాడనిది. వి. మాటాడకుండుట, నింద [కానిది

అవచనీయము. స విణ. అశ్లీలము, నింద్యము

అవచయము. స. వి. (పూవులు మొదలైనవి) చేతితో కోయుట. చూ. అపచయము

అవచాయము = అవచయము

అవచూడము. స. వి. సిగ, జెండాగుడ్డ క్రిందికుచ్చు [సలఁగఁగొట్టుట

అవచూర్ణనము. స. వి. పొడిచేయుట,

అవచూర్ణితము. స. విణ. పొడిచేయఁబడినది

అవచ్ఛదము. స. వి. కప్పు, ముసుఁగు

అవచ్ఛాదము = అవచ్ఛదము

అవచ్ఛిన్నము. స. విణ. ఛేదింపఁబడినది, వేఱుపఱుపఁబడినది, పరిమితమైనది

అవచ్ఛేదకము. స. విణ. వేఱుచేయునది, హద్దునేర్పఱుచునది, నిశ్చయించునది. వి. మేర, ముఖ్యమగునట్లుచేయుట

అవచ్ఛేదము. స. వి. భాగము, వేఱుపాటు, ఏర్పఱుపఁబడిన పరిమితి

అవచేటము. త. క్రి. విణ. అకస్మాత్తు

అవజ్ఞ. స. వి. తిరస్కారము, తెగడిక

అవజ్ఞత. స. వి. తెలివిలేమి, అవివేకము

అవజ్ఞాతము. స. విణ. తిరస్కరింపఁబడినది, అనాదరముచేయఁబడినది

అవజ్ఞానము. స. వి. అనాదరము, అవమానము [అజ్ఞాని

అవజ్ఞుఁడు. స. విణ. తెలివిలేనివాఁడు,

అవటము. స. వి. బొక్క, పల్లము, నూయి, దేహమునపల్లముగానుండుభాగము, పుఱ్ఱిపిల్ల. విణ. మోసముచేఁ బ్రతుకునది

అవటీట. స. వి. చేప్పటముక్కు

అవటీటము. స. వి. ముక్కుచేప్పట. విణ. చప్పటముక్కుగలది [వాఁడు

అవటీటుఁడు. స. విణ. చేప్పటముక్కుగల

అవటువు. స. వి. వెడతల, ముచ్చిలిగుంట, నూయి, పల్లము [పరుగు

అవడీనము. స. వి. పుఱ్ఱి క్రిందికి దిగునప్పటి

అవడు. దే. వి. అగడు, నింద

అవతంసము. స. వి. కర్ణభూషణము, శిరోభూషణము

అవతంసితము. స. విణ. అవతంసముగాఁ జేయఁబడినది, అవతంసము కలదిగాఁ జేయఁబడినది [ము

అవతతము. స. విణ. కప్పఁబడినది, వ్యాప్త

అవతతి. స. వి. వ్యాప్తి, మఱుఁగుపాటు

అవతమసము. స. వి. తగ్గినచీఁకటి, కనుచీఁకటి, మసకమసకగ

అవతరణము. స. వి. దిగుట, దాఁటుట, రేవు, అవతరింపుట [అవతరణి

అవతరణిక. స. వి. పీఠిక, పరిపాటి. రూ.

అవతరించు. స అ. క్రి. దిగు, పుట్టు

అవతలి. ద్వ. వి. వెనుక, ఆవలిప్రదేశము

అవతారణము. స. వి. ఉపోద్ఘాతము, అవతరింపఁజేయుట, భూతాదులను ఆవేశింపఁజేయుట

అవతారపురుషుఁడు. స. వి. మహాత్ముఁడు

అవతారము. స. వి. జన్మము, నీళ్లశేవు, దిగుట, (దేవతాదులు భూలోకమున) మనుష్యాద్యాకారముల పుట్టుట, ఆవిర్భావము

అవతారిక. స. వి. గ్రంథాదులందలి పీఠిక, పరిపాటి, వ్యాఖ్యానాదులలో రాఁబోవు వాక్యాన్వయము లేలఁపుటకై ముందు వ్రాయఁబడు సందర్భసూచక వాక్యము

అవతీర్ణము. స. విణ. దిగినది, దాఁటఁబడినది, ఆవతరించినది [నది

అవత్రస్తము. స. విణ. భయపడినది, జంకి

అవదంశము. స. వి. ఊరుఁగాయ

అవద. దే. విణ. దుష్టము, నింద్యము

అవదగాఁడు. దే. విణ. పలుగాకి, దుష్టుఁడు

అవదరణము. స. వి. తుఱుపుపనులుట

అవదాతము. స. వి. తెల్లన, పచ్చన. విణ. తెల్లనిది, పచ్చనిది, స్వచ్ఛము. శ్రేష్ఠము, ఖండింపఁబడినది

అవదానము. స వి. కడచినపని, జరిగిన చరిత్ర, నఱుకుట

అవదాయము. దే. వి. (ఖేదమున) తప్పుపదాయము, తప్పుడాట

అవదారణము. స. వి. చీల్చుట, గుద్దలి

అవదానము. స. వి. నీటివట్టివేరు, కాలుట, వేఁడి [పెట్టఁబడినది

అవదీర్ణము. స. విణ. చీల్చఁబడినది, కలఁత

అవదోహము. స. వి. పాలుతీయుట, పాలు

అవద్యము. స. విణ. అధమము, నికృష్టమైనది, చెప్పఁదగనిది. వి. దోషము, చెఱుపు

అవధరించు. స. స. క్రి. వినుట, నిశ్చయించుచు ధరించు, తలఁచు. అ క్రి. ఎచ్చరిక పడు, శ్రద్ధవహించు

అవధానము. స. వి. ఎచ్చరిక, మనోయోగము, ఆలస్యము, వేదమున క్రమము జట ఘనము అనువానిని నేర్చుట

అవధాని. స. విణ. అవధానము కలవాఁడు, వేదము బాగుగ వచ్చినవాఁడు, బుద్ధి చెదరకుండ అనేకవిషయములు ధారణ చేయువాఁడు [చేయువాఁడు

అవధాయకుఁడు. స. విణ. అవధానము

అవధారణము. స. వి. నిశ్చయము, అవధరించుట [గింపుము

అవధారు. గ్రా. త. అవ్య. వినుము, చిత్తగిం

అవధి. స. వి. మేర, ఎడము, వేళ, గడువు, రంధ్రము, దుఃఖము, కష్టము

అవధీరణము. స. వి తిరస్కరించుట, నింద

అవధీరితము. స. విణ. తిరస్కరింపఁబడినది

అవధూతుఁడు. స. విణ. భార్యలేనివాఁడు

అవధూతము. స. విణ. త్రోసివేయఁబడినది, కదల్పఁబడినది

అవధూతుఁడు. స. వి. దిగంబరసన్న్యాసి. విణ. కదలింపఁబడినవాఁడు. రూ. అవధూత

అవధ్యము. స. విణ. చంపరానిది [వాఁడు

అవధ్యుఁడు. స. విణ. చంపనర్హుఁడు కాని

అవధ్వంసము. స. వి. పాడిచేయుట, విడుపు, పాడి, దూఱు, నాశము

అవధ్వస్తము. స విణ. పాడిచేయఁబడినది, విడువఁబడినది, దూఱుపఁబడినది.

అవనతము.స. విణ. వంగినది;విషయముగలది
అవనద్ధము. స. వి. మృదంగము మొదలగు తోలుకప్పిన వాద్యము. విణ. కాపడము చేయఁబడినది, కట్టఁబడినది
అవనము. స. వి. కాపాడుట, తృప్తిపఱచుట, సంతోషము
అవనాటు. స. విణ. చేప్పటముక్కఁగల వాఁడు. రూ. అవనాటము [నది
అవనాయము. త. విణ. న్యాయము తప్పి
అవనాయము. స. వి. పడఁద్రోయుట
అవని. స. వి. భూమి స్థానము
అవపథ్యము. స. విణ. అపథ్యము
అవపాకము. స. విణ. సరిగా పండఁబడనిది
అవపాతము. స. వి. ఏటుఁగును పట్టుటకై త్రవ్వఁబడిన పల్లము, ఓదము
అవపాత్రికుఁడు. స. విణ. అపాత్రుఁడు
అవబోధకుఁడు. స. విణ. మేలుకొలుపు వాఁడు. వి. సూర్యుఁడు, బోధకుఁడు
అవబోధము. స. వి. మేలుకొనియుండుట, బోధించుట, జ్ఞానము
అవభంగము. స. వి. ఓడించుట, చెడుపుట
అవభాషణము. స. వి. సంభాషించుట, అసందర్భసంభాషణము [ప్రకాశము
అవభాసము. స. వి. భ్రాంతి, జ్ఞానము,
అవభృథము. స. వి. యజ్ఞాంతస్నానము, న్యూనాతిరిక్తదోషపరిహారమునకై యజ్ఞాంతమునఁ జేయు కర్మము
అవభ్రట. స. వి. చేప్పటముక్క
అవమంతవ్యము. స. విణ. అవమానింపఁదగినది, తిరస్కరింపఁదగినది
అవమతము. స. విణ. అవమానింపఁబడినది
అవమతి. స. వి. అవమానము [మానపఱచు
అవమతించు. స. స. క్రి. నిందించు, అవమానించు
అవమము. స. వి. మూఁడు తిథులు గూడిన వారము. విణ. అధమము
అవమర్దనము.స. వి. చాయించుట, పరులచేఁ గలుగు రాయిడి, నలఁగఁగొట్టుట
అవమర్దము. స. విణ. పరులచేఁ గలుగు రాయిడి, బాధ, చంపుట
అవమర్యాద. స. విణ. అమర్యాద
అవమర్శము. స. వి. స్పర్శము, నాటకము లోని పంచసంధులలో నాలవది
అవమానము. స. వి. తిరస్కారము,పరాభవము
అవమానపడు. మి. అ. క్రి. భంగపడు
అవమానపెట్టు. మి. స. క్రి. భంగపఱచు, అవమానించు
అవమానము. స. వి. తిరస్కారము, భంగము
అవమానించు. స. స. క్రి. అవమానపెట్టు
అవమానితము. స. విణ. అవమానింపఁబడినది, నిరసింపఁబడినది [బడినవాఁడు
అవమానితుఁడు. స. విణ. తిరస్కరింపఁ
అవముఁడు. స. విణ. తుంటరి [పించుట
అవమోచనము. స. వి. విడిచిపెట్టుట, విడి
అవయవము. స. వి. కరచరణాది అంగము, జీవము, ఉపకరణము, ఒకానొక తర్కశాస్త్రగ్రంథము
అవయవి. స. విణ. అవయవములు గలది
అవయోగము. స. వి అపకర్షణము, అపలక్షణము
అవరజ. స. వి. చెల్లెలు, శూద్రస్త్రీ
అవరజుఁడు. స. వి. తమ్ముఁడు, శూద్రుఁడు
అవరతి. స. వి. విశ్రాంతి, మరలుట
అవరము. స. విణ. వెనుకటిది, నీచము, శ్రేష్ఠము కానిది, అత్యంతశ్రేష్ఠము, చిన్నది. వి. ఏనుఁగుతోడ వెనుకటి భాగము.

అవరవర్ణుడు. స. వి. హీన్ద్రుడు
అవరీణము. స. విణ. ధిక్కరింపఁబడినది
అవరుగ్ణము. స. విణ. పగిలినది, రోగము గలది
అవరుద్ధము. స. విణ. ఉపరుద్ధము, అడ్డగింపఁబడినది [పఁబడినది, గుప్తము
అవరూఢము. స. విణ. క్రిందికిదిగినది, పెకలింపఁబడినది [నది (కంచె)
అవరోధకము. స. విణ. అడ్డునది, ఆవరించు
అవరోధనము. స. వి. అడ్డు, ముట్టడించుట, ప్రతిబంధము, అంతఃపురమునస్త్రీలుండుగది, రహస్యస్థలము, అంతఃపురస్త్రీ, రాణి, భార్య
అవరోధము. స. వి. అంతఃపురము, అంతఃపురకాండ, అడ్డగింత, మఱుఁగు, ముట్టడి
అవరోధించు. వ. స. క్రి. నిరోధించు, అడ్డగించు, ముట్టడించు
అవరోపణము. స. వి. పెకలించుట
అవరోహణము. స వి. దిగుట
అవరోహము. స. వి. దిగుట, ఊడ, చెట్టు పైకి ఎగఁబ్రాకుతీఁగ, స్వర్గము
అవరోహి. స. వి. మట్టిచెట్టు. విణ. క్రిందికి దిగువాఁడు
అవర్ణము. స. వి. అపవాదము, నింద, అకారము. విణ. వర్ణము లేనిది
అవర్ణణము. స. వి. వానలేమి
అవర్షము = అవర్షణము
అవల. దే. వి. అవ్వల, అవతల
అవలంబనము. స. వి. పట్టు, ఊత, ఆశ్రయము, శరణు
అవలంబము = అవలంబనము
అవలంబించు. వ. స. క్రి. ఆశ్రయించు, చేపట్టు, ఊతగాఁగొను [వ్రేలాడినది
అవలంబితము. స. విణ. ఆశ్రయింపఁబడినది,
అవలక్షణము. స. వి. దుర్లక్షణము, వికారమైనది, అవశకునము
అవలక్షము. స. వి. తెలుపు. విణ. తెల్లనిది
అవలగ్నము. స. వి. నడుము. విణ. తగులుపడినది. రూ. వలగ్నము
అవలిప్తము. స. విణ. పూయఁబడినది, గర్వము నొందినది
అవలీఢము. స. విణ. నాకఁబడినది, ఆస్వాదింపఁబడినది. వి. గుఱ్ఱపుసుడి
అవలీల. స. వి. చులుకన, సులభము, అనాదరము, ఆట
అవలుంచనము. స. వి. ఛేదించుట, పెకలించుట, జుట్టు మొ. వితీయఁబోసికొనుట
అవలుంఠనము. స. వి. పారలుట, పారలిక, దోఁచుకొనుట [దోఁచుకొనఁబడినది
అవలుంఠితము. స. విణ. పారాడినది,
అవలేపనము. స. వి. చందనాదికము, చందనాదులపూఁత, సంబంధము, గర్వము
అవలేపము. స. వి. పూఁత, గర్వము.
అవలేహనము. స. వి. నాకుట, ఆస్వాదించుట
అవలేహము. స. వి. ఆస్వాదించుట, నాకుట, ఆస్వాదింపఁదగినది
అవలేహ్యము. స. విణ. నాలుకతో నాకఁదగినది, ఆస్వాదింపఁదగినది. వి. నాలుకతోఁ నాకఁదగిన లేహ మొ. వస్తువు
అవలోకనము. స. వి. చూచుట, చూపు, కన్ను, పరికీలనము. రూ. ఆవలోకము
అవలోకించు. వ. స. క్రి. చూచు, పరికించు, విచారించు
అవలోకితము. స. విణ. చూడఁబడినది
అవలోడనము. స. వి. పరామర్శనము, పరికించుట
అవలోధనము. స. వి. కామము

అవల్గుజము. స. వి. కారుగచ్చెమొక్క
అవవరము. స. వి. సందు
అవవర్షణము. స. వి. వానకురియమి, పఱపు
అవవాదము. స. వి. ఆజ్ఞ, నింద, ఆమ
ర్యాద, నమ్మిక
అవశ. స.విణ. స్మారకము లేనిది [డనివాఁడు
అవశంగమూఁడు. స. విణ. ఎవరికిని లోఁబ
అవశకునము. స. వి. దుశ్శకునము
అవశము. స. విణ. వశముకానిది, పరా
ధీనము, ఒడలు తెలియనిది
అవశాత్తు. స. విణ. ఆకస్మికము [శేషము
అవశిష్టము. స.విణ. మిగిలినది.వి.మిగిలినది,
అవశీలనము. స. వి. లేలు
అవశేషము. స. వి. మిగఱ
అవశేషించు. స. ఆ. క్రి.మిగులు, శేషించు
అవశ్యకత. స. వి. ఆవశ్యకత
అవశ్యకము. స. విణ. ఆవశ్యకము
అవశ్యము. స. క్రి. విణ. నిశ్చయము,
నెట్టన, అగత్యము. విణ. వశముకానిది,
పరాధీనము తప్పనిది
అవశ్యాయము. స. వి. మంచు, గర్వము
అవష్టంధము. స. వి. అవలంబము, ఓఁత,
గర్వము, ప్రయత్నము, స్రుగు పాటు,
ఆఁపుట, ఆధారము, బంగారు. రూ.
అవష్టంధనము
అవష్టబ్ధము. స. విణ ఆక్రమింపఁబడినది,
కట్టఁబడినది, ఆశ్రయింపఁబడిన, సమీ
పించినది
అవసడి. మి. వి. అపవాదము, నింద
అవసథము. స. వి. ఇల్లు. బస, మఠము,
విద్యార్థుల వసతిగృహము, గ్రామము
అవసన్నము. స. విణ. తుదముట్టినది, నశిం
చినది, విషాదమునొందిన

అవసరము. స. వి. సమయము, సమయము
నకుఁ దగినది, తరుణము, వేళ, అవ
కాశము, కుదియుట, అగత్యము, అ
క్కఱ, నైవేద్యము, మంత్రవిశేషము
అవసర్గము. స. వి. నిరాటంకము, స్వాతం
త్ర్యము [ముగిపు, దుఃఖము
అవసాదము. స. వి. నాశము, ఆయాసము,
అవసానము. స. వి. అంత్యము, చేవ, తరు
వాత అక్షరములు లేకుండుట (వ్యాక.),
హద్దు. [ముగియిక
అవసాయము. స. వి. నిశ్చయము, శేషము,
అవసితము. స. విణ. ముగిసినది, తెలియఁ
బడినది, ఎడ్లచే నుఱుపఁబడినది, నిశ్చ
యింపఁబడినది, పక్వమైనది. వి. నుఱి
చినధాన్యము
అవసృష్టము. స. విణ. విడిచిపెట్టఁబడినది,
పాఱిపోయినది, తీయఁబడినది
అవసేకము. స. వి. తడుపుట, చల్లుట
అవసేచనము. స. వి. తడుపుట, చల్లుట
అవస్కందము. స. వి. నిద్రాసమయమందు
శత్రువులపైఁబడుట, డేరా. రూ. అవ
స్కందనము
అవస్కంది. స. విణ చెఱచువాఁడు, పైఁ
బడువాఁడు
అవస్కరము. స. వి. కుండయడుగంటు,
రథావయవము, మలము, గుహ్యావయ
వము, తుడిచిప్రోగుచేసినపెంట
అవస్థ్యము. స. వి. విల్లు [టము, దశ
అవస్థ. స. వి. కాలకృతమైనస్థితి, సం
అవస్థపడు. స. అ. క్రి. బాధపడు
అవస్థపెట్టు. స. స. క్రి. బాధించు
అవస్థానము. స. వి. ఉనికి, చోటు [చుట
అవసాపనము. స. వి. నెఱవేర్చుట, ఉం

అవస్థాయి. స. విణ. నివసించువాఁడు, ఉండునది

అవస్థితము. స. విణ. ఉన్నది, నిలిచినది, తెలియఁబడినది, పోలునది

అవస్థితి. స. వి. ఉనికి, మర్యాద, నిలుచుట

అవహతము. స. విణ. దంపఁబడినది, కొట్టఁబడినది, చంపఁబడినది [చంపుట

అవహననము. స. వి. దంచుట, కొట్టుట,

అవహరణము. స. వి. అపహరించుట, తొలఁగించుట, సేనలను శిబిరమునకు నడపించుట

అవహాతి. స వి. ధాన్యముదంచుట, కొట్టుట, చంపుట [కటిభాగము

అవహస్తము. స. వి. పెడచేయి, చేలిపెను

అవహారము. స. వి. ఒకవిధమైన మొసలి, యుద్ధమునుండిగాని భోజనమునుండిగాని మరలుట

అవహారుఁడు. స. వి. దొంగ

అవహాలిక. స. వి. ఆవరణపుగోడ

అవహాసము. స. వి. చిఱునవ్వు, ఎగతాళి

అవహితము. స. విణ. అవధానము నొందినది, ఇకరధ్యానములేనిది [వాఁడు

అవహితుఁడు స. విణ. సావధానము కల

అవహిత్థ. స. వి గౌరవకాటిల్యాదులచేఁ జేయు హర్షాద్యాకారముల మఱుఁగుపాటు

అవహిత్థము, స. వి. అభినయవాస్తవిశేషము

అవహేల = అవహేలనము

అవహేలనము. స. వి. తిరస్కారము, నింద

అవాంతరదిక్కు. స. వి. కోణము, మూల

అవాంతరము. స. విణ. లోపలిది, మధ్యవచ్చినది. వి. అడ్డు, విఘ్నము

అవాంత్రము. క. వి. ఆపద, కష్టము, అంకిలి

అవాక్పుష్ప. స. వి. సదాబహుమొక్క

అవాగ్రము. స. విణ. వంగినది

అవాచి. స. వి. దక్షిణదిక్కు

అవాచీనము. స. విణ. దక్షిణదిక్కునందుఁబుట్టినది, వ్యత్యస్తమైనది

అవాచ్యము. స. విణ. వంచింపఁగూడనిది, చెప్పశక్యముగానిది [పాత్రుఁడు

అవాచ్యుఁడు. స. వి. చండాలుఁడు, పా

అవానము. స. వి. నిశ్వాసము

అవాపము. స. వి. పాదు [బడినది

అవాప్తము. స. విణ. ప్రాప్తము, పొందఁ

అవాప్తి. స. వి. ప్రాప్తి, పొందుట

అవాయి. దే. వి. ఆకాశబాణము, పైకిపోవు బాణసంచు

అవారణము. స. వి. అడ్డులేమి. విణ. నివారింపశక్యముకానిది. రూ. అవారణ

అవారపారము. స. వి. సముద్రము

అవారము. స. వి. ఈవలిదరి

అవారి. త. విణ. అవ్వారి, అపరిమితము. క్రి. విణ. అపరిమితముగా

అవారితము. స. విణ. అడ్డగింపఁబడనిది, నిషేధింపఁబడనిది

అవార్యము. స. విణ. అడ్డగింపఁగూడనిది

అవాసనుఁడు. స. విణ. వస్త్రములేనివాఁడు, దిగంబరుఁడు. వి. జినదేవత. రూ. అవాసుఁడు

అవి. స. వి. మట్టుది, సూర్యుఁడు, గొడ్డెద్దు, పర్వతము, కంబళి ఎఱక, గాలి, కరుబొమ్మ, గుడిమొ. వానిచుట్టుగోడ. దే. స. 'అది' అనుదాని బహువచనరూపము

అవికటము. స. వి. మేకలసంపు. విణ. సౌమ్యము, వంకరకానిది

అవికలము. స. విణ. కొఱుమాఱుకానిది, సంపూర్ణము
అవికిరి. దే. వి. నలికండ్లపాము
అవికృతుఁడు. స. విణ. వికారములేనివాఁడు
అవిగీతము. స. విణ. నిందింపఁబడనిది, స్తుతింపఁబడినది, శ్రేష్ఠము [కములేమి
అవిఘ్నము. స. విణ. విఘ్నములేమి, ఆటం
అవిచారణీయము, స. విణ. విచారింపఁ గూడనిది [వి. వివేచనములేమి
అవిచారము. స. విణ. వివేచనములేనిది.
అవిచారితము. స. విణ. ఆలోచింపఁబడనిది
అవిచ్ఛిత్తి. స. ఆవ్య. నిరాటంకముగా
అవిచ్ఛిన్నము. స. విణ. విచ్ఛిన్నముకానిది, వేఱుకానిది, నిరాటంకమైనది
అవిచ్ఛేదము, స. వి. పూర్ణత, స్థిరము
అవిజ్ఞాత. స. విణ. తెలివిలేనివాఁడు [నిది
అవిజ్ఞాతము. విణ. స్పష్టముగా తెలియఁబడ
అవిజ్ఞుఁడు. స. విణ. మూఢుఁడు
అవిజ్ఞేయము. స. విణ. ఎఱుఁగరానిది
అవిటి. దే. విణ. అంగహీనుఁడు, అంధుఁడు
అవిత. స. విణ. రక్షింపఁబడినది, కాచే వాఁడు [కానిది. వి. సత్యము
అవితథము. స. విణ యథార్థము, వ్యర్థము
అవిత్తము. స. విణ. తెలియఁబడనిది, బీదది
అవిదగ్ధము. స. విణ. కాలనిది, వేర్పులేనిది
అవిదితము. స. విణ. తెలియనిది
అవిద్య. స. వి. అజ్ఞానము, విద్యలేమి. మాయ
అవిద్యమానము. స. విణ. లేనిది
అవిధి. స. వి, సంకటము, దుఃఖము, అక్ర మము, ధర్మశాస్త్రమునకు విరుద్ధము
అవిధేయుఁడు. స. విణ. విధేయుఁడు కాని వాఁడు [పఱుచఁబడనిది
అవిద్ధము. స. విణ. పొడువఁబడనిది, గాయ
అవినయము. స. విణ. వినయములేనిది, వినయములేమి, దుర్నయము
అవినాభావము. స. వి. వేఱుచేయఁగూడని తనము, ఎడతెగని సంబంధము
అవినీత. స. వి. అంకుటాలు, కులట
అవినీతుఁడు. స. విణ. అడ్డుకువలేనివాఁడు, చక్కఁగా శిక్షితుఁడుకానివాఁడు, తెలివిలేనివాఁడు [పంచుకొనని
అవిభక్తము. స. విణ. భాగింపఁబడనిది,
అవిభక్తులు. స. విణ. పొట్లుపంచుకొనని వారు (సోదరులు మొ. వారు)
అవిముక్తము. స. వి. కాశీపట్టణము. విణ. విడువఁబడనిది
అవిమృశ్యము. స. విణ. విమర్శింపదగనిది, చక్కఁగా విమర్శింపనిది [బడనిది
అవిమృష్టము. స. విణ. స్పష్టముగా తుడువఁ
అవిమృష్యము. స. విణ. సందేహములేనిది, ప్రశ్నింపరానిది
అవియఁబోఁతు. స. ఆ. క్రి. పసులు
అవియించు. దే. స. క్రి. బ్రద్దలుచేయు, భేదించు [పైకి నిగిడివచ్చు
అవియు. దే. అ. క్రి. పసులు, చెడు, నొచ్చు,
అవిరతము. స. క్రి. విణ. ఎల్లప్పుడు. విణ. ఎడతెగనిది [లేమి
అవిరతి. స. వి. అత్యాసక్తి, విరామము
అవిరతికము. స. విణ. ఎడతెగనిది [పైనది
అవిరళము. స. విణ. విరళముకానిది, దట్ట
అవిరి. దే. వి. నీలిచెట్టు, నేత్రరోగవిశేషము
అవిలఘనీయము. స. విణ. దాఁట గూడ నిది [విణ. జాగులేక, త్వరగా
అవిలంబము. స. విణ. త్వర, వేగము. క్రి. అవిలంబితము. స. క్రి. విణ. వేగము, వడిగలది. విణ. ఆలస్యములేనిది, విలంబములేదని

అవిలక్ష్యము. స. విణ. గుఱుతులేనిది, కపటములేనిది
అవివక్షితము. స. విణ. చెప్పఁబడనిది, ఉద్దేశింపఁబడనిది
అవివాదము. స. వి. వివాదములేమి
అవివేకము. స. వి. అజ్ఞానము, తెలివిలేమి
అవివేకి. స. విణ. తెలివిలేనివాఁడు, మంచిచెడ్డలు తెలియనివాఁడు
అవిశంక. స. వి. సందేహములేమి
అవిశుద్ధి. స. విణ పరిశుద్ధముకానిది
అవిశేషము. స. వి. భేదములేమి
అవిశ్వసనీయము. స. విణ. నమ్మఁగూడనిది
అవిషహ్యము. స. విణ. సహింపశక్యముగానిది, సహింపఁగూడనిది
అవిసి. క. వి. అవిసెచెట్టు, అగస్త్యవృక్షము
అవిసియ = అవిసి
అవిసె = అవిసి
అవిసోధము. స. వి. గొల్లెపాలు
అవిహితము. స. విణ. శాస్త్రమందుఁ జెప్పఁబడనిది [విశేషము
అవీచి. స. విణ. అలలులేనిది. వి. నరక
అవీతకము. స. వి. ఆవరణములేనిప్రదేశము
అవీర. స. విణ. మగఁడును బిడ్డలునులేనిది, బలిమిలేనిది
అవు. దే. అ. క్రి. ఉను, కలుగు, శక్యమగు, పరిణమించు. అవ్య. అంగీకారమును చెల్లునది
అవుకు. దే. విణ. దృఢముకానిది, స్థిరముకానిది. వి. జంకు, లోభము
అవుఁగాములు. దే. వి. కష్టసుఖములు, ఆసుటయు కాపోవుటయు, యుక్తాయుక్తతలు, మంచిచెడ్డలు. రూ. ఔఁగాములు [రూ. ఔగాము
అవుఁజే. దే. వి. ఱురద, కాలువ, కేళాకూళి.
అవుడు. దే. వి. క్రిందిపెదవి. రూ. ఔడు
అవుతుఖానా. హిం. వి. స్నానముచేయు తొట్టి
అవుదల. దే. వి. తల. రూ. ఔదల
అవుదు. దే. వి. నీటికాలువ, జలయంత్రము గల దిగుడుబావి. రూ. ఔదు
అవుర. దే. వి. అవ్య. ఔర. రూ. అవురా
అవురు. దే. వి. వీరణము, అవురుగడ్డి. రూ. ఔరు
అవురు సవురు. దే. విణ. = ఔరుసౌరు
అవుసు. దే వి. సొగసు, ఒయ్యారము. రూ. ఔసు [ఆలోచించుట
అవేక్ష. స. వి. హెచ్చరిక, పరిశీలించుట,
అవేక్షణము. స. వి. = అవేక్ష
అవేక్షించు. స. స. క్రి. చూచు, పరిశీలించు, ఆలోచించు, రక్షించు
అవేదన. స. వి. తెలివిలేమి, బాధలేమి
అవేలము. స. వి. మితిలేమి, మేరలేమి. వి. మఱుఁగుమాట
అవ్వండ. స. వి. దూలగొండిమొక్క
అవ్యక్తగణితము. స. వి. బీజగణితము
అవ్యక్తము. స. విణ. స్పష్టముకానిది, సృష్టికి బీజమై తెలియరాకయుండునది. వి. పరమాత్మ, మూలప్రకృతి
అవ్యక్తరాగము. స. విణ. కొంచెము ఎఱుపు
అవ్యక్తుఁడు. స. వి. విష్ణువు, శివుఁడు. విణ. మూర్ఖుఁడు [ర్తాడనిది
అవ్యక్తురాలు. స. వి. తెలివిలేనిస్త్రీ, సమ
అవ్యథ. స. వి. కరకచెట్టు, మెట్టతామర, దుఃఖములేమి [లేనిది
అవ్యథము. స. వి. పాము. విణ. దుఃఖము
అవ్యయము. స. వి. శుభము. ఒకశబ్దసంజ్ఞ, వ్యయములేమి. విణ. వ్యయములేనిది

అవ్యయీభావము. స. వి. సమాసములలో నొకటి

అవ్యయుఁడు. స. వి. విష్ణువు, శివుఁడు

అవ్యవధానము. స. వి. వ్యవధానము లేమి. విణ. (దేశకాలములందు) వ్యవధానము లేనిది [లేమి

అవ్యవస్థ. స. వి. హద్దులేమి, నియమము

అవ్యవస్థితము. స. విణ. చంచలమైనది, క్రమపద్ధతి లేనిది, హద్దులేనిది, ఒక చోట నిలుపులేనిది

అవ్యవహితము. స. విణ. వ్యవధానము లేనిది, కదిసినది, ఎడము లేనిది [నీతి

అవ్యసనము. స. వి. చెడువాడుకలు లేమి,

ఇంద్రనీలము. స. వి. నీలమణి, వస్త్ర విశేషము

ఇంద్రపదవి. స. వి. స్వర్గసౌఖ్యము

ఇంద్రపుష్పి. స. వి. చేఁదుపుచ్చ

ఇంద్రపుష్పము. స. వి. లవంగము, కొడిసెపాలవిత్తు

ఇంద్రపుష్పి. స. వి. దూలగొండి, ఒకదినమను తఱి గొట్టుకూర

ఇంద్రప్రియము. స. వి. మలయ పర్వతమునఁ బుట్టిన పచ్చగంధపుఁజెట్టు

ఇంద్రభగిని. స. వి. పార్వతి

ఇంద్రభేషజము. స. వి. సొంటి

ఇంద్రభోజనము. స. వి. మహాభోజనము, ఘక్కున భోజనము

ఇంద్రము. స. విణ. శ్రేష్ఠము. వి. కాకి వెదురు, ఆఁబోతు, కొండనువ్వై, కొడిసె గింజలు, నవఖండములలో ఫొక్కటి

ఇంద్రయవము. స. వి. కొడిసె విత్తు

ఇంద్రలుప్తకము. స. వి. వేను, బట్టతల. విణ. వేనుగొఱిగినది. రూ. ఇంద్రలుప్తము [వాఁడు

ఇంద్రలుప్తకుఁడు. స. విణ. బట్టతలగల

ఇంద్రవజ్ర. స. వి. ఒకానొక వృత్తము

ఇంద్రవల్లి. స. వి. ఇల్లిందచెట్టు, పెద్దపాఁపర, పారిజాతలత

ఇంద్రవస్తి. స. వి. చీలమంద

ఇంద్రవారుణి. స. వి. పెద్దపాఁపరచెట్టు

ఇంద్రవిష. స. వి. అతివస, వచ [కొడిసె

ఇంద్రవృక్షము. స వి. దేవదారు, తెల్ల

ఇంద్రసురభము. స. వి. వావిలిచెట్టు

ఇంద్రాగ్ని. స. వి. మెఱుపు

ఇంద్రాణి. స. వి. ఇంద్రునిభార్య, శచి, నల్ల వావిలిచెట్టు, సప్తమాతృకలలోనొకతె, పెద్దయేలకి

ఇంద్రాయుధము. స. వి. మేఘములందు అనేకము వర్ణములుగలదై ప్రతిఫలించుచు ధనురాకారముగాఁ గనుపడు సూర్యకిరణము, ఇంద్రధనుస్సు, నల్ల కన్నులగుఱ్ఱము

ఇంద్రారి. స. వి. రాహుసుఁడు [ద్రుఁడు

ఇంద్రావరజుఁడు. స. వి. విష్ణువు, ఉపేం

ఇంద్రియగ్రామము. స. వి. ఇంద్రియముల సమూహము

ఇంద్రియము. స. వి. త్వక్కు మొదలైనవి, వాక్కు మొదలైనవి, రేతస్సు, ఏమసంఖ్య [లుఁడు

ఇంద్రియారాముఁడు స. వి. విషయలో

ఇంద్రియార్థము. స. వి. శబ్దాదివిషయము

ఇంద్రుఁడు. స. వి. దేవేంద్రుఁడు, ఒకఆదిత్యుఁడు, పరమేశ్వరుఁడు, సమాసోత్తరపదమై శ్రేష్ఠుఁడు శ్రేష్ఠము అని యర్థమిచ్చును, 14 అనుసంఖ్య

ఇంధనము. స. వి. చిదుగు, వంటచెఱకు, వెలిఁగించుట. విణ. వెలిఁగించునది

ఇంధమఁ. స. వి. వంటకట్టె. విణ. వెలిఁగించునది, వెలుఁగునది

ఇంపారు. ద్వ. అ. క్రి. ఆనందించు

ఇంపితము. దే. విణ. ఇంపైనది

ఇంపు. దే. వి. ఆనందము, ఇచ్ఛ, లీల, విలాసము, ప్రేమము, వలపుఁడని, శోభ, వాత్సల్యము. విణ. ఇష్టము, హితము

ఇంపెసలారు. దే. అ. క్రి. శోభించు, వెలుఁగు

ఇంపొందు. దే. అ. క్రి. ఒప్పు, ఆనందించు

ఇంపొలయు. దే. అ. క్రి. తగియుండు, మనోహరముగా నుండు

ఇంబు. దే. వి. ఇంపు, ఆనందము, విలాసము. విణ. హితము

ఇఁక. దే. అవ్య. ద్రు. ఇకమందు, మఱియు, ఇందుమీఁద, ఇంతకన్న, దీనితో, ఇంకవలుకు

ఇఁకమీఁద. దే. అవ్య. ద్రు. ఇఁక, ఈపైని

ఇఁగ = ఇఁక

ఇఁడి. దే. ఆఁడ. అభావార్థమంచువచ్చే ప్రత్యయము. రూ. ఇఁడి

ఇక్క. దే. వి. స్థానము, సంకేతస్థలము, ఇల్లు, ఆధారము [ఇఱుకైనది

ఇక్కట్టు. దే. వి. ఆపద, సంకటము. విణ.

ఇక్కడ. దే. వి. ఈచోటు, ఈలోకము

ఇక్కడక్కడవడు. ద్వ. అ. క్రి. కలఁగు, క్షోభించు [నేత్రద్వయము

ఇక్కన్ను. దే. వి. ఔ. (ఇరు+కన్ను)

ఇక్కపట్టు. దే. వి. ఉనికిపట్టు

ఇక్కము. దే. వి. ఇఱుకటము, సంకటము

ఇక్కలుపడు. ద్వ. అ. క్రి. స్థానభ్రంశమునొందు, చలించు

ఇక్కిలి. దే. వి. మార్దవము

ఇక్కు. దే. వి. ఇఱుకు, సంకటము, ఆయుస్థానము, నడినెత్తి

ఇక్కుపాటు. దే. వి. ఇక్కట్టు

ఇక్కువ. దే. వి. ఉనికి, జాడ, స్థానము, కళాస్థానము, సంకేతస్థలము, ఉపాయము

ఇక్కువము. దే. విణ. ఆనంతము

ఇక్షుక. స. వి. చెఱకు, లిప్తవెల్లు

ఇక్షుకాండము. స. వి. చెఱకుగడ†, వెల్లు†, ముంజిగడ్డి†

ఇక్షుగంధ. స. వి. పల్లేరు†, వెల్లు†, గొలిమిడిచెట్టు†, తెల్లనేలగన్నేరు†

ఇక్షుదండము. స. వి. చెఱకుగడ†

ఇక్షుధన్వుఁడు. స. వి. మన్మథుఁడు

ఇక్షునాళిక. స. వి. నల్లచెఱకు

ఇక్షుయోని. స. వి. నలుపుకలిసిన యెఱ్ఱచెఱకు, పుండ్రేక్షువు [చెఱకుగడ

ఇక్షురము. స. వి. ములుగొలిమిడిచెట్టు,

ఇక్షువనము. స. వి. చెఱకుతోఁట

ఇక్షువు. స. వి. చెఱకు, ఇంచే

ఇక్షుశరము. స. వి. ఒకజాతివెల్లు

ఇక్షుశరాసనుఁడు. స. వి. మన్మథుఁడు

ఇక్షుశాకటము. స. వి. చెఱకు దండెడు పొలము

ఇక్షుశాకినము = ఇక్షుశాకటము

ఇక్షుసముద్రము. స. వి. చెఱకుసముద్రము

ఇక్షుసాయకుఁడు. స. వి. మన్మథుఁడు

ఇక్షూదము. స. వి. చెఱకుసముద్రము

ఇక్ష్వాకుడు. స. వి. సూర్యవంశపు రాజులలో నొకడు

ఇక్ష్వాకువు = ఇక్ష్వాకుడు, చేదుసొర

ఇక్ష్వారి. స. వి. తెల్లుగడ్డి, గనుపులు

ఇగము. క. వి. మంచే, శైత్యము, హిమము. రూ. ఇవము

ఇగిడించు. దే. స. క్రి. ప్రయోగించు, ఏయు. రూ. నిగిడించు

ఇగిరించే. దే. అ. క్రి. చిగిరించే, ఎట్టినను, కలుగు. స. క్రి. ఇగిరిపోఁజేయు, నశింపఁజేయు [ఇగిరికె

ఇగిరిక. దే. వి. హవిస్సు, అత్తెసరు. రూ.

ఇగిలించు. దే. అ. క్రి. పండ్లసువెలిపఱచు

ఇగిలింత. దే. వి. ఇగిలించేటి

ఇగురాకు. దే. వి. లేతయాకు, చిగురు

ఇగురాకుఁబోణి. దే. వి. మనోజ్ఞురాలగు స్త్రీ, స్త్రీ

ఇగురుఁబోడి. దే. వి. ఆఁడుది

ఇగురు. దే. అ. క్రి. ఇంకు, వట్టు, నిర్జలమగు. వి. చిగురు, అంకురము, పండ్లచేట్టు నుండెడుకండ

ఇగురుఁగైదువు బోదు. ద్వ. వి. మన్నథుఁడు

ఇగురుఁబోడి. దే. వి. మనోజ్ఞురాలగుస్త్రీ, స్త్రీ. రూ. ఇగురుఁబోణి

ఇగురుతూర. దే. వి. పులుసులేక వండిన తూర, ఉడికించి వార్చి పాగపులో వేసినతూర [ఇగురొక్కు

ఇగురుకొను. దే. అ. క్రి. చిగిరించు. రూ.

ఇగురుచే. దే. అ. క్రి. ఇగురుకొను. రూ. ఇగుర్చు, పొడము, ఇగురఁజేయు

ఇగురువిలుకాఁడు. ద్వ. వి. మన్నథుఁడు

ఇగురువెట్టు. దే. అ. క్రి. ప్రేమకలదగు, మోహముకొను

ఇగురొత్తు. దే. అ. క్రి. ప్రేమగలదితనగు, చిగురించు, అలరు, ప్రారంభమగు, కలుగు

ఇగురొక్కు = ఇగురుకొను

ఇగుర్చు = ఇగురుచు

ఇగులుచు. దే. స. క్రి. ఇగిలించు. రూ. ఇగుల్చు

ఇగో. దే. అవ్య. ఇదిగో, ప్రేలితోచూపుటకు దెల్పును

ఇగ్గు. దే. అ. క్రి. వెనుకకు ఒఱగు, ఈగు. స. క్రి. లాగు. రూ. ఈగు

ఇగ్గులాట. దే. వి ఇగ్గులాడుట

ఇగ్గులాడు. దే. స. క్రి. ఒకరినొకరు లాగికొను. వెనుకకీడ్చు. అ. క్రి. వెనఁగు

ఇగ్రుచే. దే. అ. క్రి. ఇగురుచే, పొడము

ఇచ్చిపుచ్చుకోలు. ద్వ. వి. ఇచ్చిపుచ్చుకొనుట

ఇచేట. దే. అవ్య. ద్రు. ఇక్కడ

ఇచేటు. దే. వి. ఈచోటు. రూ. ఇచోటు

ఇచ్చే. క. వి. ఇచ్ఛ, చిత్తము, కాంక్ష. విణ. ప్రియము. క్రి. విణ. యథేచ్ఛగా

ఇచ్చేకదారి. ద్వ. విణ. ఇచ్ఛగొండి, ముఖప్రీతిచేయువాఁడు [లాడు

ఇచ్చేకమాడు. దే. స. క్రి. అచ్చికబుచ్చిక

ఇచ్చేకము. క. విణ. ప్రియము, ఎదుటఁ బ్రీతికరము పిదప బాధాకరమునైనది. వి. ప్రీతి, ప్రియవచనము, ఇష్టోక్తి, వ్యామోహము [లుకు

ఇచ్చేకములాడు. దే. అ. క్రి. ముఖప్రీతిగాఁ

ఇచ్చేకాలమారి. ద్వ. విణ. ఇచ్చకదారి, ప్రియవాది [ఇచ్చకాలమారి

ఇచ్చేకుఁడు. క. విణ. ఇచ్చేకములాడువాఁడు,

ఇచ్చేగలవాఁడు. దే. విణ. కామకుఁడు

ఇచ్ఛగించు. త. అ. క్రి. ఇష్టపడు, అనందించు. స. క్రి. కోరు, మెచ్చు, సమ్మతించు [రము

ఇచ్ఛగింత. త. వి. ఇయ్యకోలు, అంగీకా

ఇచ్ఛగొండి. త. విణ. ఇచ్ఛకములాడువాడు

ఇచ్ఛగొను. ద్వ. స. క్రి. కోరు

ఇచ్ఛటి. దే. వి. ఈచోట

ఇచ్ఛటు. దే. వి అవ్య. ఇచ్చట

ఇచ్ఛు. దే. వ. క్రి. ఒసఁగు, దానముచేయు, అంగీకరించు [ఇచ్ఛోట, ఇచ్ఛో

ఇచ్ఛోట. దే. అవ్య. ఇక్కడ. రూ..లు

ఇఱ్ఱోటు = ఇచ్ఛోటు

ఇచ్ఛో. దే. అవ్య. ద్రు. ఈప్రదేశమున, ఈ సమయమున

ఇచ్ఛోటు. దే. వి. ఈస్థలము

ఇచ్ఛ. స. వి. కోరిక, వాంఛ

ఇచ్ఛయించు. స. స. క్రి. కోరు

ఇచ్ఛాపరి. స. వి. సంభోగముతప్ప తక్కిన విషయములందు ఇచ్ఛగలస్త్రీ

ఇచ్ఛావృత్తి. స. వి. ఇష్టమువచ్చినట్లు సంచరించుట [నొకటి

ఇచ్ఛాశక్తి. స. వి. శక్తులు మూడింటిలో

ఇచ్ఛించు. స. స. క్రి. కోరు. అ. క్రి. ఇష్టపడు

ఇజ్జలము. స. వి. ఎట్టగన్నేరు?

ఇజ్య. స. వి. పూజ, ఈవి, యజ్ఞము, సంగమము, ఆవుప్రతిమ, పంచెనకత్తె

ఇజ్యము. స. వి. పుష్యమినక్షత్రము

ఇజ్యుఁడు. స. వి. బృహస్పతి, గురువు, విష్ణువు, ఈశ్వరుడు, అంకపురపాలకుడు. విణ. పూజ్యుఁడు

ఇఱ్ఱా. హిం. వి. వృద్ధి, ఎక్కువలాభము

ఇఱ్ఱారా. హిం. వి. గుత్త, ఘనప్రదమైన యొక సొత్తును దాని యజమానునికి తగిన ధనమిచ్చి తనయనుభవములకుఁ దెచ్చుకొనుట

ఇఱ్ఱారాదారుఁడు. హిం. వి. గుత్తచేసికొన్నవాడు, గుత్తకెత్తినవాడు

ఇఱ్ఱారాపాటు. మి. వి. కల్లుమొదలైనవానిని గుత్తకు వేలమున పాడుట

ఇఱ్ఱారు. హిం. వి. చల్లడము, లాసు

ఇఱ్ఱాకు. దే. వి. శ్రమము, సంకటము

ఇట. దే. అవ్య. ఇక్కడ, ఇది, ఈవల

ఇటఁబట్టి. దే. అవ్య. ఇదిమొదలుకొని

ఇటమీఁద. దే. అవ్య. ఈపైన

ఇటిక. త. వి. బంకమట్టితోఁజేసి కాల వేయఁబడినదొంకి, ఇష్టిక. రూ. ఇటుక

ఇటికపగడము. త. వి. మట్టిపగడము, లిక్కఁటిక

ఇటీవల. దే. అ. వ్య. అదిమొదలు, ఇంతకు మునుపు, ఈనడుమ [ప్రకారము

ఇటు. దే. అవ్య. ఇక్కడికి, ఈవైపు, ఈ

ఇటుక = ఇటిక

ఇటులు = ఇటు

ఇటువంటి. దే. అవ్య. ఇట్టి

ఇటువలె. దే. అవ్య. ఈలాగు

ఇట్కరము. స. వి. అఁబోతు, అచ్చెదెద్దు

ఇట్టట్టు. దే. అవ్య. ఇటునటు, ఆవలీవల, తొణుమాటైనది

ఇట్టలము. దే. విణ. అధికము, విస్తారము. వి. ఆధిక్యము

ఇట్టి. దే. విణ. ఇటువంటి. త. వి. అయుధనిశేషము

ఇట్టిఁడు. దే. విణ. ఇటువంటివాడు

ఇట్టిక. త. వి. ఇటిక, ఇటికాఖండము. రూ. ఇట్టుక

ఇట్టికాఁడు. ద్వ. విణ. ఇట్టిట్టో యుద్ధము చేయు వీరుఁడు

ఇట్టిపాటి. దే. విణ. ఇటువంటి

ఇట్టు. దే. అవ్య. ఈప్రకారము, ఈవైపు. రూ. లు. ఇట్టులు, ఇట్టువోలె, ఇటు

ఇట్టె. దే. అవ్య. ఋణములో, అతి త్వరిత ముగా. రూ. ఇట్టే

ఇట్లు. దే. అవ్య. ఈరీతి. రూ. ఇటులు

ఇడ. స. వి. ఒకనాడి, నేల, బుధుని పెండ్లామ, పురోడాశపాత్రము, అవ్య. వారిన్నము, దుర్గాదేవి

ఇడాచిక. స. వి. కణుదురీఁగ

ఇడాఫలము. స. వి. ఒకవిధమగు సారించ పండు, ఈడెపండు

ఇడి. దే. వి భిక్ష్యవిశేషము, సేనీయ

ఇడిక. స. వి. భూమి

ఇడికుదక. దే. వి. భిక్ష్యవిశేషము

ఇడిక్కము. స. వి. పాట్లేలు, వీడకము

ఇడియఁగొట్టు. దే. స. క్రి. కొట్టి పడఁ ద్రోయు, పోఁగొట్టు, కాఁవిడుచు

ఇడియు. దే. అ. క్రి. చీలు, భేదిల్లు, నలఁగు, ఓఁటగు, పోవు

ఇడిసిపోవు. దే. అ. క్రి. బద్దలగు, ఇడియు

ఇడు. దే. స. క్రి. ఇచ్చు, ఉంచు, చల్లు, నాటు, విడిచిపెట్టు, ప్రయోగించు, ఆరోపముచేయు, (పుట్టలు మొ.) పోయు, (గుడ్లు మొ.) పెట్టు, దాఁచి యుంచు, నిశ్చయించు, వ్రాసియిచ్చు

ఇడుగడ. దే. వి. అసూయ, హీనత్వము, అవమానమ, బాధ [బాధపడు

ఇడుగడపఁఁ. ద్వ. అ. క్రి. ఘటిల్లించు,

ఇడ్పు. దే. వి. చీలిక, గోడ యిరు పార్శ్వమునొఁడిచేఁటు, పార్శ్వము, ద్వారప్రాంతభూభాగ, గరోష్ట్రి

ఇడుము దే. వి. ఆపద, ఆలసట, కష్టము

ఇడుమపడు. ద్వ. అ. క్రి. కష్టపడు

ఇడుమపాటు. ద్వ. వి. ఇడుమపడుట

ఇడుము. దే.స.క్రి. చేర్చు. వి. దారిద్ర్యము

ఇడుముఁజొను. ద్వ. అ. క్రి. భిక్రమించు

ఇడుముడి. దే. వి. ఇడుము, కష్టము

ఇడుముడిపాటు. ధ్వ. వి. ఇడుమపాటు

ఇడుమ్రానుఁ. దే. వి. కల్పవృక్షము

ఇడ్డెన. దే. వి. వాసెనకుడుము, అడ్డరిక

ఇడ్వరము. స. వి. ఆఁబోతు

ఇతఁడు. దే. సర్వ. ఈతఁడు, ఈశబ్దము

ఇతఃి. స. అవ్య. ఇంతకంటె, ప్రశ్నా విధ్యర్థరూపము [ఇంతకంటె వేఱు

ఇతఃపరము. స. క్రి. విణ. ఇఁకమీఁద,

ఇతఃపురము. స. క్రి. విణ. ఇంతకుముందు

ఇతఃపూర్వము=ఇతఃపురము [వాఁడు

ఇతకరి. త. విణ. హితకైనది,హితము సేయు

ఇతఁగాఁడు=ఇతఁడు

ఇతము. త. వి. హితము, ఇంగితము. స.వి. గతి, జ్ఞానము. విణ. పోయినది, పొంది నది, పొందఁబడివది

ఇతము. స. విణ. తలఁపఁబడినది, పొందఁ బడినది [తక్కువ

ఇతరము. స సర్వ. అన్యము. విణ. నీచము,

ఇతరుఁడు. స. సర్వ. అన్యుఁడు, అధముఁడు

ఇతరేతరము. స. విణ. పరస్పరము

ఇతవరి. త. విణ. హితము చెప్పువాఁడు, మేలుఁగోరువాఁడు

ఇతవు. త. వి. హితము, ప్రీతి. విణ. హితపు ప్రియమైనది, హితము చెప్పువాఁడు

ఇతవుఁడు. త. విణ. హితుఁడు [దనుట

ఇతికర్తవ్యత. స. వి. ఇట్లు చేయఁదగిన

ఇతికర్తవ్యము. స. విణ. ఇట్లు చేయఁదగినది

ఇతివృత్తము. న. వి. కథ, కథావస్తువు, చరితము [వాడు
ఇతిహాసకుడు. న. వి. చరిత్రము చెప్పు
ఇతిహాసము. న. వి. పరంపరగా చెప్పుకొ చెడు పూర్వపుకథ, చరిత్రాంశము, పూర్వచరిత్రమును వివరించుగ్రంథము. (భారత రామాయణములు)
ఇతోధికము. న. పారిభాషికము. ఇంత కంటె హెచ్చు
ఇత్తడి. త. వి. ఒక లోహము, ఆరకూటము
ఇత్తరి=ఇత్తడి [మూడు బొట్లజత
ఇత్తిగ. ద్వ. వి. ఆఱు, పాచికలమీది
ఇత్థం. న. అవ్య. ఇట్లు, ఈ విధముగా
ఇత్థంభూతము. న. విణ. ఇట్టిది, ఈ విధముగా జరిగినది
ఇత్థంవిధము. న. విణ. ఈ విధము గలది
ఇత్యాది. న విణ. ఇది మొదలైనది
ఇత్రాలము. న. వి. కరఖజేముచెట్టు
ఇత్వము. న. పా. ఇకారము
ఇత్వరము. న. వి. ఆఁబోతు, ఇట్వరము
ఇత్వరి. న. వి. వారస్త్రీ, కులట, అంకులాడి
ఇత్వరుడు. న. విణ. బాటసారి, నీచుడు, దరిద్రుడు, క్రూరకర్ముడు
ఇదమ్. న. సర్వ. ఈ
ఇదంతనుడు న. విణ. ఇప్పటివాడు
ఇదమిత్థము. న. వాక్య. (ఇదమ్ - సర్వ. ఇత్థమ్. అవ్యం.) ఇవి యిట్టిది
ఇదానింతనము. న. విణ. ఇప్పటిది
ఇదానింతనుడు. న. విణ. ఇప్పటివాడు
ఇది. దే. సర్వ. ఈ శబ్దమునకు మహతీ అమహాదర్థకములంను ప్రథమైకవచన రూపము, ఇద్ది, ఈమె, వీడు. వి. ఈ తృణము, తుప్పరి
ఇదిగాక. దే.అవ్య. మఱియు, ఇది కాని చో
ఇదిగో. దే. అవ్య. ద్రు. చోపుటకు దెలు పుకు, ఓహో; ఇప్పుడే, ఇదియే, ఇంద. రూ-లు ఇదిగో, ఇదుగో
ఇదియో. దే. అవ్య. ఇదిగో [రూ. ఇదే
ఇది. దే. అవ్య. ఇదిగో, ఇదియే, ఇప్పుడే.
ఇద్దరి. దే. వి. ఈవలిగట్టు
ఇద్దఱు. దే. సర్వ. ఇరువురు
ఇద్ది. దే. సర్వ. ఇది [క్షేత
ఇద్దుగ. దే. వి. పాచికలమీది రెండుబొట్ల
ఇద్దుము. దే. వి. రెండు తూములు
ఇద్ధపదము. న. విణ. ఊచ్చస్థితి
ఇద్ధము. న. విణ. ప్రకాశితము, పరిశుద్ధము, దగ్ధము, ఉగ్రము, అడ్డులేనిది. వి. ఎండ, ప్రకాశము
ఇధ్మజిహ్వుడు. న. వి. అగ్ని
ఇధ్మము. న. వి. సమిధ, చిదుగు, కాష్ఠము
ఇనాము. అన్య. దే. వి. బహుమానముగా నిచ్చిన భూభాగము, మాన్యము. రూ. ఈనాము
ఇని. దే. సర్వ. ఇన్ని
ఇను. దే. సర్వ. (సమాసమందు రెండు శబ్ద మునకు ఆదేశముగా వచ్చును.) ఇరు, రెండు, రెట్టి
ఇనుడు. న.వి. సూర్యుడు, రాజు, మగడు
ఇనుకు. దే. వి. బొంతుధాన్యము, ఊకతో కూడిన ధాన్యము [రూ. నినుచు
ఇనుచు. దే. ఆ. క్రి. అతిశయించి పెరుగు.
ఇనుపకచ్చడము. ద్వ. వి. ఇనుపగోచి, ఇంద్రియ నిగ్రహత్వము
ఇనుపకుందులు. ద్వ. వి. బ. కలుపులు తిరు గుటకు గోడలయం దేర్పఱిచి సుద్రని యినుపగుంటలు

ఇనుపగోలె. దే. వి. హనుమంతిక, కుంపటి
ఇనుపచిట్టెము. దే. వి. మండూరము
ఇనుపలేలు. దే. వి. ఎనుపలేలు, నల్ల లేలు
ఇనుపదారి. దే.వి. కైలబండిపోవుమార్గము
ఇనుమడి. దే. వి. రెట్టింపు. విణ. రెట్టింపు గలది. రూ. ఇన్మడి
ఇనుమడించు. దే. అ. క్రి. రెట్టింపగు. స. క్రి. ద్విగుణీకరించు, రెట్టించు. రూ. ఇన్మడించు
ఇనుమద్ది. దే. వి. నల్లమద్దిచెట్టు [కొడుకు
ఇనుమనుమఁడు. దే. వి. మునిమనుమని
ఇనుమనుమరాలు. దే. వి. మునిమనుమని కూఁతురు [ఇన్మాఱు
ఇనుమాఱు. దే. వి. రెండుమాఱులు. రూ.
ఇనుమిక్కిలి. దే. విణ. అత్యధికము
ఇనుము. దే. వి. ఒకలోహము, కాలాయము [ఇన్నిదినములు
ఇన్నాళ్లు. ద్వ. వి. బ. (ఇన్ని + నాళ్లు)
ఇన్ని. ద్వ. సర్వ. బ. బొ. ఇంతశబ్దము నకు అమహాదర్థక బహువచనరూపము, ఇంతసంఖ్యగలవి, అధికసంఖ్య గలవి, అల్పసంఖ్య గలవి, ఈసమస్తము
ఇన్నుగ. దే. వి. చిల్లగింజ
ఇన్నూఱు. దే. సర్వ. బొ. రెండునూఱులు
ఇన్నగుండు. దే. వి. హుపాకిగుండు
ఇన్మడి. దే. విణ. ఇనుమడి
ఇన్మడించు=ఇనుమడించు
ఇన్మాఱు=ఇనుమాఱు
ఇన్ము=ఇనుము
ఇపుడు=ఇప్పుడు. రూ. ఇప్డు
ఇప్ప. దే. వి. ఇప్పచెట్టు, మధూకము
ఇప్పనూనె. దే. వి. ఇప్పపూవులనుండియు, గింజలనుండియు తీయునూనె
ఇప్పపిండి. దే. వి. ఇప్పనూనె తీయఁగా మిగిలిన పిండి, చిడ్డు పోఁగొట్టఁగలిగినది
ఇప్పపూదండ. దే. వి. ఇప్పపూలతో కూర్చినదండ [ధాన్యవిశేషము
ఇప్పపూరాజనములు. దే. వి. బ. కారి
ఇప్పాట. దే. వి. ఈలాగు
ఇప్పించు. దే. స. క్రి. (ఇచ్చు. ధా. ప్రే) ఈయఁజేయు [ఈ బ్రాహ్మణుడు
ఇప్పుడు. దే. వి. వి. బొ. ఈ కాలము,
ఇబ్బంది. దే. వి. మిక్కిలి నిర్బంధము, ఆపదవిపందికిని డోరఁబందికిని బుట్టినపంది, కష్టము. విణ. మూర్ఖుడు, సంకరజాతివాఁడు
ఇబ్బందిగాఁడు. దే. వి. పెద్దపులికిని చిఱుతపులికిని పుట్టినపులి, ఎలుఁగుగొడ్డు
ఇబ్బందిపడు. ద్వ. అ. క్రి. చిక్కుపడు, శ్రమపడు
ఇబ్బడి. ద్వ. వి. ఇనుమడి, అధిక్యము
ఇబ్బడించు. దే. అ., స. క్రి. ఇనుమడించు
ఇబ్బడిక=ఇబ్బడి
ఇబ్బెడ. దే. వి. వృద్ధివిశేషము
ఇభనిమీలిక. స. వి. నేర్పు, భంగు
ఇభమాచలము. స. వి. సింహము
ఇభము. స. వి. ఏనుఁగు, ఎనిమిది అనుసంఖ్య
ఇభ. స. వి. ఆఁడేనుఁగు [అందుగు
ఇభ్య. స. వి. ఆఁడేనుఁగు, ఒడయురాలు,
ఇభ్యుఁడు. స. వి. ధనికుడు, ఒడయుఁడు, మాపటికాఁడు

ఇమిడిక. దే. వి. కొండిక, చేరియుండుట
ఇముకు=ఇంకు
ఇముడు. దే. అ. క్రి. అడఁగు, కొందుకడు, ఉండు, కలసిపోవు

ఇముడుకొను. దే. ఆ. క్రి. ఇముడు, పొందు
ఇముడు. స. క్రి. ఇమిడ్చుకొను, దాచు, పోషించు [రూ. ఇముడ్చు
ఇముడ్చు. దే. స. క్రి. ఇముడఁజేయు.
ఇమురు. దే. ఆ. క్రి. ఇంకిపోవు
ఇమురుకొను. దే. ఆ. క్రి. ఇంకు, హరించు
ఇమ్మడి. దే. విణ. ఇమిడి, ద్విగుణము, ద్వితీయుఁడు, రెండవవాఁడు
ఇమ్మడించు = ఇబ్బడించు
ఇమ్ము. దే. వి. స్థానము, ఇంపు, అనుకూల్యము, ఉపాయము, సుఖము, విరివి, ఆశ్రయము, వీలు, మోసము, అవకాశము, ప్రత్యేకార్థము లేక యుపయోగించు, వాక్యాలంకారము. విణ. అనుకూలము, మొదలఁటునది, ఇంపైనది, గమనయోగ్యము, యుక్తము, బాగు, స్పష్టము, రుచ్యము, సమృద్ధము
ఇమ్ముకొను. దే. ఆ. క్రి. వసించు, కలుగు, ఉండు. స. క్రి. ప్రాప్తించు, పొందు
ఇమ్ముదప్పు దే. వి. సంకటము, ఇక్కట్టు
ఇమ్మెయి. దే. వి. ఈశరీరము. అవ్య. ఈ ప్రకారము [ఇయత్త్వము
ఇయత్త. స. వి. కొలఁది, హద్దు. రూ.
ఇయ్యం దే. అవ్య. సరే. క. వి. అపేక్ష, ఈయ (ఇవ్వఁబోవు) తెలుఁగున కొను, చేయు ధాతువులకుఁ జేరియేగాని వ్యస్తప్రయోగము లేదు. [యుండు
ఇయ్యఁబడు. ద్వ. స. క్రి. ఈయఁబడు
ఇయ్యకొను. ద్వ. స. క్రి. ఈయఁగొను, సమ్మతించు. ప్రే. క్రి. అంగీకరించు
ఇయ్యకొలుఁపు. ద్వ. స. క్రి. సమ్మతింపఁజేయు, ఒప్పించు
ఇయ్యకోలు. ద్వ. వి. ఈయఁగోలు, అంగీకారము, అనుమతి
ఇయ్యది. దే. పర్వ. ఈయది
ఇయ్యన. దే. పర్వ. ఈయన
ఇయ్యసేయు. త. ఆ. క్రి. సమ్మతించు
ఇర. స. వి. ఊదకము, కల్లు, మాట, భూమి, మేర, అన్నము, సరస్వతి, కశ్యపభార్య లలో నొకతె
ఇరణము. స. వి. చవుటినేల, ఎడారి
ఇరమ్మదము. స. వి. మేఘుమండలియగ్ని
ఇరవందు. దే. ఆ. క్రి. ఇరవొందు, ఒప్పారు
ఇరవగు. దే. ఆ. క్రి. కెలఁకొను, ఉండు
ఇరవారు. దే. ఆ. క్రి. స్థిరపడు
ఇరవు. దే. వి. స్థానము, ఇల్లు, బస. విణ. యుక్తము, స్థిరము
ఇరవుకొను. దే. ఆ. క్రి. కెలఁకొను, స్థిరపడు, పొడము. స. క్రి. ఆక్రమించు
ఇరవుకొలుపు. దే. స. క్రి. కెలఁకొలుపు, నిల్పు. రూ. ఇరవుకొల్పు
ఇరవుపట్టు. ద్వ. వి. స్థానము, గృహము
ఇరవుపడు. ద్వ. ఆ. క్రి. ఇరవుకొను, లోఁబడు
ఇరవుపఱచు. ద్వ. స. క్రి. ప్రతిష్ఠించు, నిల్పు
ఇరవొందు. దే. ఆ. క్రి. చక్కనగు, ఒప్పు, అమరు, కలుగు, వసించు
ఇరసాలు. హిం. వి. ప్రభుత్వమునకు భూస్వాములు చెల్లించుపన్ను
ఇరస. దే. ని. = ఇరుభ
ఇరసాలునాఫా. హిం. వి. ఇరసాలుపట్టిక
ఇరాంబరము. స. ని. వడగల్లు
ఇరాచరము. స. ని. వడగల్లు. విణ. భూచరము, జలచరము
ఇరాఱు. దే. పర్వ. ఈరాఱు, సుండ్రెండు
ఇరింగణము. ప్ర. వి. వడిగాలి
ఇరిణము. స. వి. చవుటినేల. విణ. శూన్యము, పాడైనది, చాటిది [భస్మముచేయు
ఇరియించు. ధే. స. క్రి. చేయించు, పుట్టు,

ఇరివిలి. దే. వి. పోగర, పోగరతోఁజేయఁ బడిన రంధ్రము

ఇరు. దే. సర్వ. రెండు (వృత్తియందు రెండునకు వాల్లుపరమగుచో నాదేశముగా వచ్చురూపము)

ఇరుగడ. దే. వి. ఉభయపార్శ్వములు

ఇరుగన్ను. దే. వి. నేత్రద్వయము

ఇరుగాలిపసి. (ఇరు+కాలి+పసి). ద్వ. వి. రెండుకాళ్లబాధ

ఇరుగిల్లు. దే. వి. ఇరుగు, ప్రక్కయిల్లు

ఇరుగెలఁతలు = ఇరుగడ

ఇరుగు. దే. వి. ప్రక్కయిల్లు, పార్శ్వము, ప్రక్కనున్నది

ఇరుగఁడుం. దే. వి. శింశుపావృక్షము

ఇరుగుపొరుగులు. దే. వి. ల. ఇంటి కిరు ప్రక్కనున్నవారు, ఇరుగునను పొరుగునను ఉన్నవారు

ఇరుగురు. దే. సర్వ. ఇద్దఱు

ఇరుచక్కి. దే. వి. రెండుప్రక్కలు

ఇరుచెవి. దే. వి. (ఇరుగు+చెవి) రెండవ చెవి. విణ. రెండవవాఁడు, అన్యుఁడు

ఇరుచేయి. దే. వి. బొ. హస్తద్వయము.

ఇరుచోవంచ. దే. స. (ఇరు+చోవంచ)పది

ఇరుదల గుడ్డుకానుపు. దే. వి. గండభేరుండపక్షి

ఇరుదఁడొర. దే. వి. అగ్ని

ఇరుదలదొరలేఁజి. దే. వి. అగ్నిజ్వాలని వాహనము, మేషము [తలలపాము

ఇరుదలపాము. దే. వి. దుందుభము, రెండు

ఇరునూఱు = ఇన్నూఱు

ఇరుపర్వనేల. దే.వి. రెండుక్రోసులమార్గము

ఇరుమాఱ్లు దే. వి. రెండుసార్లు

ఇరుమూఁడు. దే. స. ఆఱు

ఇరులగొంగ. దే. వి. సూర్యుఁడు, చంద్రుఁడు, అగ్ని. రూ. ఇరులుగొంగ

ఇరులదాయ = ఇరులగొంగ

ఇరులిగ. దే. సర్వ. ఆఱు, షట్సంఖ్య

ఇరుదంతి. దే. వి. ఏనుఁగు

ఇరుదలపాము. దే. వి. రెండుప్రక్కలఁ దలలఁగల పాము

ఇరుదలపులుఁగు. దే. వి. గండభేరుండపక్షి

ఇరుపుట్టువు. దే. వి. పక్షి, బ్రాహ్మణుఁడు, దంతము [నలుపు

ఇరులు. దే. వి. ఏ. చీఁకటి, అంధకారము,

ఇరులుకొను. దే. అ. క్రి. చీఁకటిపడు, భయముగొలుపు, దట్టముగా నల్లుకొను

ఇరులుగొంగ. దే. వి. సూర్యుఁడు, చంద్రుఁడు, అగ్ని

ఇరువంద్రు. దే. సర్వ. ఇరువదిమంది

ఇరువది. ద్వ. సర్వ. రెండుపదులు, ఇరువై

ఇరువయి = ఇరువై, ఇరువది

ఇరువాఁగు. దే. వి. ఉభయసేన [రోగము

ఇరువాయికట్టు. దే. వి. మలమూత్రబంధ

ఇరువాయిపక్షి. దే. వి. గండభేరుండపక్షి

ఇరువు. దే. వి. పక్షియిలు, పక్షిస్థానము

ఇరువుకొను = ఇరవుకొను

ఇరువుడు = ఇరుగుడు

ఇరువుపడు = ఇరవుపడు [ఇర్వురు

ఇరువురు. దే. సర్వ. ఇరుగురు. రూ.

ఇరువై = ఇరువది

ఇరుసు. దే. వి. రెండుకుంచముల పరిమితిగల మానవిశేషము, ఆరడుగులు, భూమియొక్క ఉత్తరదక్షిణము (జాపురేఖ

ఇరుసక. దే. స. (ఇరు+సత) పదునాలుగు

ఇరుసు. దే. వి. బండికన్ను, ఏకప్రమాణ నడిమి అడ్డుకొయ్య

ఇర్వది = ఇరువది [కైనది, పన్నెండవది
ఇఱి. దే. వి. ఇట్టి, హరిణము. విణ. ఇఱు
ఇఱియించు = ఇరియించు, ఇఱియించు. దే. స. క్రి. నొక్కబట్టు
ఇఱికి. దే. వి. బాలక్రీడావిశేషము
ఇఱికించు. దే. స. క్రి. ఇముడఁజేయు, ఇఱుకఁజేయు [జేయు
ఇఱియించు. దే. స. క్రి. బిగించు, నశింపఁ
ఇఱియు. దే. అ. క్రి. కదియు, పన్నగిల్లు, నలఁగు, అధికమగు. స. క్రి. చేర్చు.
ఇఱియుఁగొనగిలి. దే. వి. ద్వం. బిగికౌఁగిలి
ఇఱుకటము. దే. వి. ఇఱుకుచోటు, మోసపుమాట. విణ. ఇఱుకైనది
ఇఱుకాటము = ఇఱుకటము
ఇఱుకు. దే. అ. క్రి. కొంచెపు చోటున అడఁగు, రెంటిసందున చిక్కి అసుమపడు. ప్రే. క్రి. ఇఱికించు, రెంటి సందుఱఁ జిక్కఁబట్టి యదుము. వి. ఇఱుకటము, గొంది. విణ. ఇఱుకైనది, బిగువు
ఇఱుకుడు. దే. వి. బాధ, నలఁగుడు, ఇఱుకటము. విణ. బాధకము [సంతాపించు
ఇఱుకుపడు. దే. అ. క్రి. ఆరాటపడు, ఇఱుకుమ్రాను. దే. వి. తోటలోపలికిఁ బోవుద్వారమునందు ఒక్కొక్క మనుష్యుఁడుగా సంకటపడి పోఁదగినట్లు నాటిన పంగల గుంజ లొనగునది
ఇఱుము. దే. వి. మఱుఁగు, మాఱుమూల
ఇఱుముకొను. దే. అ. క్రి. మఱుఁగుపడు
ఇట్టి. దే. వి. మగజింక, కృష్ణమృగము, హరిణము [యింకుట
ఇట్టింకు. దే. వి. (ఇంకు+ఇంకు) మిక్కిలి
ఇట్టింకుజాపు. దే. వి. క్రేఁగంటి చూపు
ఇట్టింకులించు. దే. స. క్రి. (ఇట్టింకులింక ధా. ప్రే.) భయపెట్టు
ఇట్టింకులింకు. దే. అ. క్రి. మిక్కిలి తుష్కించు, భయపడు, నశించు, నిష్పస్తుపడు
ఇట్టింకులుచేయు. దే. స. క్రి. పోఁగొట్టు, నశింపఁజేయు, అణఁచు
ఇట్టిగోఅజిము. ద్వ. వి. కస్తూరి
ఇట్టిపోతు. దే. వి. ఇట్టి
ఇట్టు. దే. వి. ఇదంతము
ఇట్టియలు. దే. వి. బ. పార్శ్వము, ప్రక్క
ఇల. స. వి. భూమి, బుధునిపెండ్లామ, ఆవు, భూలోకము. రూ. ఇడ
ఇలకఱచు. దే. అ. క్రి. ఈలకఱచు, ఆయాస భయములచే గట్టిగ బండ్లు బిగించు. స. క్రి. బిగఁబట్టు. రూ. ఇల్కఱచు
ఇలకోడి. దే. వి. తొలపురుఁగు, చిమ్మట
ఇలాకా. హిం. వి. ఒకవిషయమునకు సంబంధించిన శాఖ, డిపార్టుమెంటు
ఇలాయి. దే. వి. చుట్టవత్తులుచేయుదివ్వటి. రూ. ఇలాయీ
ఇలారము = ఇలువారము
ఇలావృతము. స. వి. భూమండల మందలి నవవర్షములలో నొకటి
ఇలి. దే. వి. అన్నము, ఎంగిలి మెతుకు, ఎలుక. స. వి. కటారము, చేఁగత్తి
ఇలిక. స. వి. భూమి
ఇలిపాషాణము. ద్వ. వి. (మి. వి.) ఎలుకలకు పెట్టు విషము
ఇలు. దే. వి. ద్రా. ఇల్లు, గృహము, కుటుంబము, గృహకృత్యము. అసు. కొన్ని ధాతువుల మీఁద ఇంచుగాగమమునకు ఆదేశముగా వచ్చునది. రూ. ఇల్లు

ఇలంకరించు. దే. స. క్రి. విప్పు, తెలుచు
ఇలంకు. దే. వి. కీళ్లనరము చెణుకుట, దే. ఆ. క్రి. చెణుకు
ఇలుగు. దే. ఆ. క్రి. ఈలుగు, చేచ్చే
ఇలుదొర. దే. వి. గృహస్థుడు
ఇలునింపడము. దే. వి. వధూవరుల మొదట గృహప్రవేశము
ఇలుపట్టు. దే. వి. ఇంటిపట్టు, నివేశనస్థలము
ఇలుపుట్టు. దే. వి. ఇలు వరుసను వచ్చినది
ఇలుపుట్టులెంక. ద్వ. వి. సేవకుడు
ఇలుమేడు. దే. వి. గృహస్థుడు
ఇలువడి. దే. వి. కులీనత, మంచినడత, పాతివ్రత్యము, అభిమానము
ఇలువరము. దే. వి. చిన్నగుడిసె, గడ్డిచే నేర్పఱిచిన పుట్టింటి గూడ
ఇలువరుస దే. వి. వంశానుక్రమము, కుల మర్యాద, ఇంటివంటు, పాతివ్రత్యము. అభిమానము. రూ. ఇల్వరుస
ఇలువారము. దే. వి. ఇలువరము [వేల్పు
ఇలువేలుపు. దే. వి. కులదేవత. రూ. ఇలు
ఇల్ల. దే. అవ్య. లేదు
ఇల్లంట్రము. దే. వి. అల్లుడు భార్యతో మామగారింటనే వాసముగా నుండుట
ఇల్లటము = ఇల్లంట్రము. రూ. ఇలటము
ఇల్లడ. దే. వి. అడిగినపు డిచ్చునట్లుగా నొకవస్తువు నొకరియొద్ద దాచుట, న్యాసము, అప్పగింత [సొమ్ము
ఇల్లడధనము. ద్వ. వి. ఇల్లడ పెట్టిన
ఇల్లడపెట్టు. దే. స. క్రి. ఇల్లడగా నుంచు. ఆ. క్రి. ఇల్లడగా నుండు
ఇల్లడమానిని. ద్వ. వి. ఇల్లడగా నుంపఁబడిన స్త్రీ [వాసస్థానము
ఇల్లడము. దే. వి. ఆవకాశము, తెఱపి,
ఇల్లడయిడు = ఇల్లడపెట్టు
ఇల్లము. దే. వి. రెండు పలములు
ఇల్లరి. దే. వి. ఇంటిపన్ను, అద్దె
ఇల్లటికము. దే. వి. ఇల్లటము
ఇల్లవ. దే. వి. ఒకదినమునుచేఁప
ఇల్లాది. మి. వి. ఇంటిల్లిపాది
ఇల్లాలె. దే. వి. గృహిణి, భార్య
ఇల్లామల్లి. దే. విణ. కొండెగాడు, పిఱికివాడు [పతివ్రత
ఇల్లాలు. దే. వి. భార్య, గృహిణి, ఆడుది,
ఇల్లి. దే. వి. ఉపవాసము
ఇల్లింద. దే. వి. ఇంద్రవల్లీలత, పెద్దపాఁపర
ఇల్లిగ్గులు. దే. వి. బ. మిక్కిలి వెనుకతొ ఒఱగుటలు, కర్గుఁబాటు, ఆధైర్యము, హృదయము కుంగిపోవుట
ఇల్లిముక్కు. దే. వి. పగిలి నెర్రులు కాఁబడు మొక్కలొఱలి భాగము
ఇల్లు. దే. వి. బ. గృహము, ఉనికిపట్టు, గృహకృత్యము, కుటుంబము, (జ్యోతి) రాశి, స్థానము, మంచపుగడి, అపుడొత్తి ధాతువులమీఁద ఇంచుగాగమమునకు ఆదేశముగా వచ్చు ప్రత్యయము
ఇల్లుటాలు. దే. వి. ఇల్లాలు, భార్య
ఇల్లెము. దే వి. మత్స్యవిశేషము
ఇల్వడి. దే. వి. ఇలువడి
ఇల్వలలు. స. వి. బ. మృగశీర్ష నక్షత్రము నకు శిరోదేశమునందుండు ఏడునక్షత్రములు
ఇవ. త. వి. చలి. శైత్యము
ఇవక. త. ఏ. శైత్యము, చెమ్మ, చలువ
ఇవకల. ద్వ. వి. ఈవలి ప్రదేశము, ఈవలి యొడ్డు, ఈపిమ్మట

ఇస్తువు. దే. వి. సొత్తు, ఆస్తి

ఇస్పేటు. ఆ. వి. చీట్లాటయందలి యొక కాకితము పేరు (స్పేడు)

ఇస్సిరో = ఇసిరో

ఇస్సిస్సి. దే. అవ్య. ఇసిరో

ఇస్సిస్సియగు. దే. అ. క్రి. అసహ్యమగు

ఇస్సిస్సిరో. దే. అవ్య. ఇసిరో

ఇస్సీ. దే అవ్య. ఇసి

ఇహత్యము. స. విణ. ఇక్కడిది, ఇప్పటిది

ఇహము. స. వి. ఈలోకము. రూ. ఇహలోకము [లందలి కర్తఫలము

ఇహాముత్రఫలము. స వి. ఇహపరలోకము

ఇహాముత్రలు. స. అవ్య. ఇహపరములు

ఇహిహీ. దే. వి. పళ్ళటయందలి అనుకరణధ్వని. అవ్య. ఇసీ, నిందార్థకము

ఇహీ. దే. వి. ఇహిహీ

ఇళ. స. వి. బుధునిభార్య, అవ్వ, మాట, భూమి, ఒక నొక నాడి

ఈ

ఈ. ఉభ. దే. వి. ఒక యక్షరము. స్వర వర్ణములలో నాల్గవది. సర్వ. ఎదుట నుండువానిని చెలుపును. ఇచ్ఛార్థాతువు నకు భవిష్యదర్థక వ్యతిరేకార్థక ప్రార్థనాదర్థకతుమున్నర్థప్రత్యయములపర మగునపు డాదేశముగా వచ్చుచున్నది. అవ్య. సంప్రార్థనమున మధ్యమపురుష "మండు" వర్ణములపై ఒత్తామనను ప్రయుక్తమగునది. ప్రశ్నార్థకమున 'ఏ' అనుశబ్దమున కను ప్రయుక్తమై అర్థవిశేషములను దెల్పునది. ఇకారాంత పదములకు సంబుద్ధియందు ఒత్తామగా నాదేశముగా వచ్చునది.

ఈంద్ర. దే. వి. కాటికెట్టు లాగగువానిని గీచెడు జాతి, ఈడిగ

ఈంద్రము. దే. వి. పీడనము, రాపిడి

ఈంద్రముసేయు. దే. స. క్రి. పీడించు, బాధించు

ఈంద్రవాడు. దే. వి. ఈడిగవాడు

ఈంద్రించు. దే. స. క్రి. పీడించు

ఈక. దే. వి. పక్షియొకక, పక్షియొక్క

ఈకియ. దే. వి. ఈక. రూ. ఈకె.

ఈకు. దే. అ. క్రి. ఇంకు

ఈకె = ఈకియ

ఈకెలదారము. దే. వి. ఒకరకము పందెపు కోడి పుంజు [యంకుపూస

ఈగ. దే. వి. మక్షిక, తుపాకి చివరనున్న

ఈగపురి. దే. వి. సాలెపురుగు, చెలది

ఈగు. దే. అ. క్రి. ప్రవేశించు, నివర్తిల్లు, ఓడు, దస్సిపోవు, చేచ్చిపోవు. స. క్రి. పోగొట్టు, తొలగించు, తొలగించుకొను, తీర్చు

ఈచి. దే. వి. కణికవృంతము, డొంచి

ఈచెటి. దే. వి. ఒకదినుసు కంద, ఇంచెటి

ఈటియ. దే. వి. ఈటె, కుంతము

ఈటె = ఈటియ

ఈటెకాడు. దే. వి. ఈటెను ఆయింధముగా గలవాడు, కొంతికుడు

ఈడు. దే. అవ. స్వార్థమునందును కల అను అర్థమునందును వచ్చెడి ఒక పుంప్రత్యయము

ఈత. దే. వి. ఈదుట, ఈతుట, ఈతచెట్టు

ఈతకాడు. దే. విణ. ఈదెడువాడు

ఈతకాయ. దే. వి. ఈదుటకు సహాయపడు సొరకాయ, ఖర్జూరకాయ

ఈఁతకొట్టు. దే. అ. క్రి. ఈఁదు
ఈఁతలు. దే. అవ్య. ద్రు. అత్యంతము, మిక్కిలి
ఈఁద. దే. వి. ఈఁదర, చలిగాలి, గాలి
ఈఁదకొమరుఁడు. ద్వ.వి. వాయుంపుత్త్రుఁడు, హనుమంతుఁడు, భీముఁడు
ఈఁదర. దే. వి. = ఈఁద
ఈఁదాఁడు. త. వి. గిఱకతాడిచెట్టు. దే. అ. క్రి. ఈఁదులాఁడు, సక్తమగు
ఈఁదు. దే. అ. క్రి. ఈఁతకొట్టు, దాఁటు. వి. ఈఁతచెట్టు, వాయువు, లేము
ఈఁదుఁగాయ. దే. వి. ఈఁతకాయ
ఈఁదుఁగొయ్య. దే. వి. ఈఁదుటకుసహాయమగు మ్రాను
ఈఁదులాట. దే. వి. ఈఁదుట
ఈఁదులాడు. దే. అ. క్రి. ఈఁతకొట్టు, వ్రేలాడు, డోఁగు
ఈక. దే. అవ్య. ఇచ్ఛార్థమునకు వ్యతిరేకక్త్వార్థకరూపము. రూ. ఈయక
ఈకడ. దే. వి. ఇక్కడ
ఈకువ. దే. వి. తడి, చెమ్మ
ఈకె. ద్వ. సర్వ. వి. ఈమె [కరించు
ఈకొను. ద్వ. స. క్రి. ఇష్యకొను, అంగీ
ఈకోలు. ద్వ. వి. అంగీకారము, ఈయకోలు [దృష్టి
ఈక్ష. స. వి. చూచుట, పర్యాలోచనము,
ఈక్షకుఁడు. స. వినా. చూచేవాఁడు
ఈక్షణము. స. వి. కన్ను, చూపు, చూచుట
ఈక్షణిక. స. వి. దైవజ్ఞ, సోదసాని
ఈక్షణికుఁడు. స. వి. దైవజ్ఞుఁడు, సోదచెప్పువాఁడు [చించే
ఈక్షించే. దే. స. క్రి. చూచే, ఆలో
ఈక్షిక. స. వి. కన్ను, చూపు
ఈక్షిక. స. వినా. చూచువాఁడు, ఆలోచించువాఁడు
ఈక్షితము. స. వినా. చూడఁబడినది, ఆలోచింపఁబడినది. వి. చూపు, దృష్టి
ఈగడ. దే. వి. బోడ, ఆచూకి, పోఁబడి
ఈగి. దే. వి. దానము, ఇచ్చుట, చతురుపాయములలో నొకటి. రూ. ఈచి
ఈగికాఁడు. దే వినా. త్యాగశీలుఁడు. రూ. ఈచికాఁడు [తుడిచేయి
ఈగిచేయి. ద్వ. వి. దానముచేయుహస్తము,
ఈగిమ్రాను. దే. వి. బొ. కల్పవృక్షము
ఈగు. దే. అ. క్రి. వెనుకకొఁగు, ఇగ్గు
ఈగులకొంపు. దే. వి. చింతామణి
ఈచి. దే. వి. కాలుసేతుల వంకర, వ్యర్థపదము. వినా. ఎండినది, తుష్కించినది, వ్యర్థమైనది
ఈచిపోవు. దే. అ. క్రి. ఈచిపడు
ఈచిపడు. ద్వ. అ. క్రి. కాళ్లుచేతులు వంకరగు, సన్నగిల్లు. రూ. ఈచిపడు
ఈచిపోవు = ఈచపడు, వ్యర్థమగు
ఈచు. దే. అ. క్రి. పాలుపట్టిపోవు, ఆడుగంటు, ఎండిపోవు
ఈచుకపోవు. దే. అ. క్రి. చూలు కరఁగిపోవు, చావుమూడగువేయు, చచ్చినదూడకు ఈను
ఈచుకొనిపోవు = ఈచుకపోవు
ఈటార్చు. దే. స. క్రి. తడిపోఁగొట్టు, ఎండించు
ఈటాఱు. దే. అ. క్రి. ఎండు, తడిమాఱు
ఈటు. దే. వి. వ్యర్థము, శూన్యము, గడి
ఈటుపోవు. దే. అ. క్రి. వ్యర్థమగు, శూన్యమగు
ఈటేరు. దే. అ. క్రి. (అన్నము) చేల్లాఱు.

ఈడ. దే. వి. ఇక్కడ, ఒకదినును ఎట్టి కిత్తలి

ఈడ. స. వి. స్తోత్రము, పొగడ్త

ఈడఁబడు. ద్వ. అ. క్రి. వెనుకఁబడు, స్రాఁతపడు [పలాయనము

ఈడఁబోక. దే. వి. యుద్ధమువలనఁబాఱుట,

ఈడఁబోపు. దే. అ. క్రి. వెనుదీయు, తగ్గు

ఈడనము. స. వి. పొగడుట, స్తుతి

ఈడము. దే. వి. లంక, సింహళద్వీపము. రూ. ఈళము [దిగవిడుచు

ఈడవిడుచు. దే. స. క్రి. జోఱవిడుచు,

ఈడాడు. దే. స. క్రి. మాఱ్ఱాను, కవియు

ఈడాము. దే. వి. ఈడము.. రూ. ఈళాము

ఈడిక. దే. వి. గడ్డిదెచ్చేఁబొణ్ణెడి యొక విధమగు బండివంటి సాధనవిశేషము, కంపలోడుగు, విత్తనములు చల్లిన తరువాత చేను చదునుచేయుంటకై పైన ఈడ్చు ముండ్లకంప

ఈడిగ. దే. వి. ఈర్ద్రజాతి

ఈడిగవాఁడు. దే. వి. ఈర్ద్రవాఁడు

ఈడిగిలఁబడు. ద్వ. అ. క్రి. మొండిచేసి కొని కూర్చుండు, చేతికిలఁబడు, వెలికిలఁబడు [ఈడిగిల్లు

ఈడిగిలు. దే. అ. క్రి. ఈడిగిలఁబడు. రూ.

ఈడితము. స. విణ. స్తోత్రము చేయఁబడినది

ఈడు. దే. అ. క్రి. చాఁగు, జాఱు. స. క్రి. పాలుపిదుకు. వి వయస్సు. యౌవనము, జీవితకాలము, తాకట్టు, సామ్యము. విణ. సమానము, అనుగుణము, శక్యము, వయోరూపములకుఁ దగినది

ఈడుచేయు. దే. స. క్రి. ఆకర్షించు, లాగు. రూ. ఈడ్చు

ఈడుజోడాడు. దే. స. క్రి. ఎదుర్కొను

ఈడుజోడు. దే. విణ. సమానము, సాటి

ఈడుపడు. ద్వ. అ. క్రి. సమానముచేయు, సరిపోల్చిచూచు. రూ. ఈడ్వడు

ఈడుపఱుచు. దే. స. క్రి. జతపఱుచు

ఈడుపాయము. ద్వ. వి. జవ్వనము

ఈడుపు. దే. వి. ఆకర్షణము, లాగుట, విలంబనము, ఆలస్యము [అను చెవినగ

ఈడుపులు. దే. వి. బం. ఱుగడల గొలుసు

ఈడుపెట్టు. దే. స. క్రి. తాకట్టుపెట్టు, జోడించు [స్వలయగు

ఈడుమాఱు. దే. అ. క్రి. ఈడేఱు, రజ

ఈడుముంత. దే. వి. పాలుపితుకు కుండ

ఈడువచ్చు. దే. అ. క్రి. సమానమగు, సాటియగు, రజస్వలయగు, రజస్వలకానుండు

ఈడువాఁడు. దే. విణ. సమానుఁడు

ఈడుసేయు. దే. స. క్రి. పోల్చు, సాటిచేయు [ఈడ

గూడె. దే. వి. ఎట్టికిత్తలి, సారంగము. రూ.

ఈడేర్చు. దే. స. క్రి. ఈడేఱఁజేయు, సిద్ధింపఁజేయు, కాపాడు

ఈడేర్చుకొను. దే. అ. క్రి. కార్యసిద్ధి యొనరించు, సిద్ధింప:జేసికొను

ఈడేఱించు. దే. స. క్రి. సిద్ధింపఁజేయు, అపనయించు

ఈడేఱు. దే. అ. క్రి. వృద్ధిపొందు, నెఱవేఱు, సఫలమగు, సిద్ధించు, ప్రశస్తమరజస్వల యగు, రజస్వలయగు

ఈడేఱుచు. దే. స క్రి. నెఱవేఱుచు, సిద్ధింపఁజేయు, కాపాడు. రూ. ఈడేర్చు

ఈడ్డిలఁబడు. దే. అ. క్రి. ఈడిగిలఁబడు

ఈడ్గిలు = ఈడిగిలు
ఈడ్చు. దే. స. క్రి. ఈడుచు
ఈడ్పు. దే. వి. ఈడుపు
ఈద్యము. స. విణ. పొగడదగినది
ఈద్వడు. ద్వ. అ. క్రి. సమముగు. రూ. ఈడుపడు [షుడు
ఈతడు. దే. సర్వ. ఏ. ఇతడు, ఈపురు
ఈతగాడు = ఈతడు, ఈయన
ఈతల. దే. వి. బొ. ఈవలిప్రదేశము, తరువాత
ఈతి. స. వి. కొల్ల, కృషినిపాడుచేయు అతివృష్టి మొదలగు ఉపద్రవము, అతి బాధ, అంటురోగము, ప్రవాసము
ఈతిబాధలు. స. వి. అతివృష్టి, అనావృష్టి, మిడుతలు, పందికొక్కులు, చిలుకలు, సన్నిహితరాజులు అనువారు చేయు బాధలు
ఈద. దే. వి. ఒకవిధమగు ఆయుధము
ఈదు. హిం. వి. మహమ్మదీయులపండుగ
ఈదృక్కు. స. విణ. ఇట్టిది
ఈదృఙ్మము. స. విణ. ఇటువంటిది
ఈదృశము. స. విణ. ఇటువంటిది
ఈధ్రము. స. వి. చిట్టుడుకునీరు, వారుపుడు
ఈన. దే. వి. చీఁపురుపుల్ల, ఆకులనరము. రూ. ఈని
ఈనపుడక = ఈన, ఈనపుల్ల [రాశి
ఈనరాసి. త. వి. పూర్ణముగా పండని వడ్ల
ఈనాము. హిం. వి. ఇనాము, బహుమతి
ఈనిక. దే. వి. పశువులు ఈనుట, ఈత
ఈనియ. దే. వి. ఈని, ఆకులనరము
ఈను. దే. అ. స. క్రి. పశ్వాదులు ప్రసవించు, కలిగించు, వెలువరించు
ఈని. దే. వి. ఆకులనరము. రూ. ఈనియ, అల్పభాగము, చీఁపురుపుల్ల
ఈనెగట్టు. దే. అ. క్రి. ఈనెవలెనేర్పడు
ఈనెగాజులు. ద్వ. వి. బ. బాలిక్రీడావిశేషము
ఈనగుజ్జము. దే. వి. బాలక్రీడావిశేషము
ఈపి. దే. వి. తలయందుండెడి ఈరు, అంటుపేను, పుంటిమీఁద కఁగపెట్టిన గ్రుడ్డు, కఁగమలము
ఈపె. ద్వ. సర్వ. ఏ. ఈమె
ఈప్స. స. వి. ఇచ్ఛ, కోరిక, వాంఛ
ఈప్సితము. స. విణ. కోరఁబడినది పొందుట కిష్టమైనది. వి. ఈప్స, కోరినవస్తువు
ఈప్సువు. స. విణ. కోరువాఁడు
ఈబరి. దే. విణ. నిమ్నయోజకుఁడు
ఈబరిగొట్టు = ఈబరి
ఈబిడ. దే. సర్వ. ఏ. ఈమె
ఈమిరి. దే. వి. తడి
ఈము. త. వి. ఇవము, హిమము, శీతము. దే. క్రి. ఇచ్చునకు వ్యతిరేకార్థక ఉత్తమపురుషబహువచనరూపము. రూ. ఈయము [రాలు
ఈమె. ద్వ. సర్వ. ఏ. ఈబిడ, ఈపూజ్యు
ఈయ. త. వి. అపేక్ష. (దీనికి ప్రత్యేక ప్రయోగములేదు. కొను మొదలగువానితో చేరియే ప్రయోగము)
ఈయక. దే. అవ్య. ఈక (ఇచ్ఛుచారుచునకు వ్యతిరేకక్త్వార్థకరూపము)
ఈయకొను. ద్వ. స. క్రి. ఇయ్యకొను, అంగీకరించు [కారము
ఈయకోలు. ద్వ. వి. ఇయ్యకోలు, అంగీ
ఈయది. దే. సర్వ. ఏ. ఇది
ఈయన. దే. సర్వ. ఏ. ఈతఁడు
ఈయప. దే. సర్వ. ఏ. ఈక
ఈయము. దే. సర్వ. ఏ. ఈయమ్ము = ఈయత
ఈరణం. స. వి. పురికొలుపు, పోక

ఈరణము. సం. వి. చలనము, తోలుట, పోవుట, పురికొల్పుట, చొటిసేల. విణ. పురికొల్పునది. రూ. ఈరణ [కార
ఈరకార. దే. వి. కాఱుమాఱు. రూ. ఈఱ
ఈరమి. దే. వి. తీఁగలు ఆఁకులు మొదలగు వాని గుంపు, సాంద్రత. రూ. ఈఱమి
ఈరము. దే. వి. పొదరిల్లు, నికుంజము. విణ. సాంద్రము, దట్టము. రూ. ఈఱము
ఈరములుపట్టు. ద్వ. అ. క్రి. పొదల చాటునదాఁగియుండి పొటసాపులఁగొట్టి ధనాదులు దోఁచుకొనుట
ఈరస. త. వి. ఈర్ష్య, అసూయ, కోపము, పగ. రూ. ఈరసము
ఈరసపడు. త. అ. క్రి. ఈర్ష్యనొందు, ఓర్వలేకపోవు, అసూయపడు
ఈరసముడు. ద్వ. స. క్రి. తిరస్కరించు
ఈరసము. త. వి. అసహనము, అసూయ, ద్వేషము, క్రోధము, పట్టుపల
ఈరసమెత్తు. ద్వ. అ. క్రి. అసూయపడు, ఈర్ష్యాగ్రస్తుడగు
ఈరసించు. త. అ. క్రి. ఈర్ష్యపడు, కోపించు, ద్వేషించు
ఈరాఱు. దే. సర్వ. పండ్రెండు
ఈరిక. దే. వి. మొలక, అంపరము, చిన్న గుడ్డముక్క, చీరిక
ఈరికలీను = ఈరికలెత్తు [మొలకెత్తు
ఈరికలెత్తు. దే. అ. క్రి. అంకురించు,
ఈరిణము. సం. వి. ఇరిణము, చేవుటిసేల, ఎడారి. రూ. ఇరిణము. విణ. పాడైనది
ఈరితము. సం. విణ. చెప్పఁబడినది, ప్రేరేపింపఁబడినది
ఈరు. దే. విణ. అల్పము. హీనము. వి. పేపగుడ్డు. సర్వ. వృత్తిలో రెండునకు ఆదేశముగ వచ్చినది, మీరు, తమరు
ఈరుచేఁ. దే. స. క్రి. (ఈర్ష్యనతో ఈళ్ళను) ఈడ్చు. రూ. ఈర్చు
ఈరుపెన. దే. వి. ఈళ్ళనీడ్చెడు దువ్వెన. రూ. ఈర్పెన [తెరుగట
ఈరువాటు. దే. వి. వినోదము, వేడుకగా
ఈరువు. దే. వి. మాంసము, ఎఱచి
ఈరె. దే. వి. పుటెసు జుట్టిలీసిన నూలు
ఈరెండ. దే. వి. కొంచెపాటియెండ, నీరెండ, లేతయెండ
ఈరెలుఁగు. దే. వి. హీనస్వరము
ఈరెలుఁగుపడు. ద్వ. అ. క్రి. గద్దదికుఁడగు, హీనస్వరుఁడగు
ఈరేడు. దే. సర్వ. పదునాలుగు
ఈరేను. దే. సర్వ. పది
ఈరైదు = ఈరేను
ఈరైదుకడలు. దే. వి. బ. దశదిశలు
ఈర్మము. సం. వి. పుండు, కుఱుపు, గాయము
ఈర్ష్య. సం. వి. ధ్యానమౌనాది వ్రతముల యందు చాంచల్యముఁలేక స్థిరుఁడై యుండుట, సమాధి, ఈర్ష్యి
ఈర్ష్యాపథము. సం. వి. ధ్యానమౌనాది రూపకమగు సన్న్యాసిమార్గము, శ్రుతి స్మృత్యుక్తప్రకారము నడచుట
ఈర్ష్యాళువు. సం. వి. దోస
ఈర్ష్యి. సం. వి. ఓర్వలేని తనము, అసూయ
ఈర్ష్యాళువు. సం. విణ. ఓర్వలేనివాఁడు
ఈర్ష్యువు. సం. వి. ఈర్ష్యాళువు
ఈఱకాఱులు. దే. విణ. ఎచ్చుతగ్గులు, వక్రము, కాఱుమాఱైనది, వ్యతిరిక్తము. వి. ఓరొలవలేనూఁగుట, ముందునకు వెనుకకుఁ బోయివచ్చుట. రూ. ఈర కారలు

ఈటిమి. దే. వి. తీగలు మొదలగువాని తటిచే, జొంపము, సాంద్రము. రూ. ఈరమి

ఈటిమము = ఈటిమి. రూ. ఈరము

ఈల. దే. వి. ఒకకూరాకు, చిమ్మటకూత, సిగ్గు, గోపకులులోనగువారిసంకేతధ్వని, ఈలవెట్టుట కుపయోగించుసాధనము

ఈలకటిచే. దే. స. క్రి. ప్రాణము బిగబట్టు. రూ. ఈల్కటిచు [మము

ఈలకూతలు. దే. వి. బ. బాలక్రీడావిశే

ఈలకూర. దే. వి. ఒకజాతిఉప్పనికూరాకు

ఈలగోడి = ఇలగోడి, చిమ్మట [లోభి

ఈలగ్రద్ద. ద్వ. వి. ఒకదినుసుడేగ. వ్యా.

ఈలపురుగు. దే. వి. ఇలగోడి, చిమ్మట

ఈలాగు. దే. అవ్య. ఇట్లు

ఈలి. స. వి. ఒకయాయుధము, చిన్నచేతికత్తి, దుడ్డుకట్టి. రూ. ఈలిక [మ్లు

ఈలుగు. దే అ. క్రి. చేచ్చు. నీల్గు. రూ.

ఈలువు. దే. వి. పాతివ్రత్యము, మానము, ధైర్యము, కులాచారము, మనస్సు, సద్వర్తనము

ఈలువుగొను. దే. అ. క్రి. మానముచెఱచు

ఈలువ్రటాలు. దే. వి. బ. పతివ్రత. పతివ్రతయగుభార్య, మంచిగుణములు గలయాడుది

ఈల్కటిచు = ఈలకటిచు

ఈవ. దే. వి. ఈగ

ఈవరి. దే. వ్యా. ఈవిక్కాడు, చాత

ఈవరితనము. దే.వి. దాతృత్వము, త్యాగము

ఈవల. దే. వి. ఈప్రక్క, ఇటుపిమ్మట, ఇక్కడ [చేయు

ఈవలావలసేయు. దే. స. క్రి. తలక్రిందు

ఈవలావలగు. దే. అ. క్రి. తలక్రిందులగు

ఈవి. దే. వి. ఈగి, దానము, వరము, పారితోషికము

ఈవిక్కాడు. దే. వి. ఈగిక్కాడు, దాత

ఈవిమ్రాను. దే. వి. కల్పవృక్షము

ఈవిలి. స. వి. ఈలి

ఈవు. దే. సర్వ. నీవు

ఈవుక. దే. అవ్య. ద్రు. ఒసగుచుగాక, ఇచ్చునశాశీరర్థకరూపము

ఈవులకొంపు. దే. వి. చింతామణి

ఈవులమొదవు. దే. వి. కామధేనువు

ఈవులమ్రాను. దే. వి. కల్పవృక్షము

ఈవులరతనము. ద్వ. వి. చింతామణి

ఈశ. స. వి. వాగటియేడికోల, ఐశ్వర్యము, ధనవంతురాలు, దుర్గాదేవి

ఈశనము. స. వి. ఐశ్వర్యము

ఈశానదిక్కు. స. వి. తూర్పునకు ఉత్తరమునకు నడిమిదిక్కు

ఈశానము. స. వి. వెంతురు, శివునిరైదుముఖములలో నొకటి, పదనొకండు అను సంఖ్య. ఆర్ద్రానక్షత్రము

ఈశాని. స. వి. దుర్గాదేవి, బూరుగు

ఈశానుడు. స. వి. శివుడు, రాజు, ఈశానదిక్పాలకుడు. వ్యా. ఐశ్వర్యశీలుడు

ఈశాన్యభూమి. స. వి. శ్మశానభూమి

ఈశాన్యము. స. వి. ఒకదిక్కు, తూర్పు ఉత్తరములనడిమిదిక్కు

ఈశి. స. వి. గౌరి

ఈశిత. స. వ్యా. ప్రభువు. వి. ఈశిత్వము

ఈశిత్వము. స వి. శివుని అష్టసిద్ధులలోనొకటి

ఈశుడు. స. వి. రాజు, శివుడు, యజమానుడు, భర్త. ఈశానదిక్పతి, నాయనుడు

ఈశ్వర. స. ఎ. ఒకసంవత్సరము, దుర్గ, లక్ష్మి

ఈశ్వరప్రియములు. స. వి. బ. ధాన్యవిశేషము

ఈశ్వరాగమములు. స. వి. శివాగమములు

ఈశ్వరి. స.వి. పార్వతి, లక్ష్మి, రుద్రజడ, † పర్వాణి†, వంధ్యాకర్కటీలత†, క్షుద్ర జటాలత†, లింగినీలత†, సాకులీవృక్షము†

ఈశ్వరుఁడు. స. వి. పరమాత్మ, ప్రభువు, యజమానుఁడు, భర్త, శివుఁడు, పరమేశ్వరుఁడు, మన్మథుఁడు. విణ. శ్రేష్ఠవాచకము, ప్రభువు. సమర్థుఁడు, ధనవంతుడు

ఈష. స. వి. నాగటియేఁడికోల, నూటయెనిమిదంగుళముల ప్రమాణము

ఈషణ, స. వి. వేగము, త్వర

ఈషణము. స. వి. కోరిక, ప్రేమ, పెండ్లాము బిడ్డలు ధనము అనుమూటియందుగల ఆశ. విణ. త్వరపడునది, త్వర పెట్టునది

ఈషత్తు. స. అవ్య ఇంచుక, కొంచెము

ఈషిక. స. వి. వీఁగుకఱ్ఱ, బాణము, తుంచెకోల, ఒకవిధమగుపత్రము

ఈసడము. దే. వి. నింద [ఈసడించు

ఈసడముచేయు. దే. స. క్రి. నిరసించు,

ఈసడించు. దే. అ. క్రి. కోపించు అసహ్యపడు, విరోధించు. స. క్రి. నిందించు, తక్కువపఱచు

ఈసపిట్ట. ద్వ. వి. ఒకదినుసుచేప

ఈసపోవు. దే. అ. క్రి. శుష్కించు,సన్నగిల్లు, వ్యర్థమగు

ఈసరపోవు = ఈసపోవు

ఈసరుఁడు. క. వి. ఈశ్వరుఁడు

ఈసు. క. వి. ఈర్ష్య, కోపము, వైరము, చలము, నింద

ఈసుకాఁడు. క. విణ. ఉడుకుబోతు

ఈసుపడు. క. అ. క్రి. దూఱుపడు, నింద నొందు

ఈసువాఁడు = ఈసుకాఁడు

ఈసుట్లు = ఈసుట్లు [కిరణము

ఈహ. స. వి. కోరిక, కడఁక, చేష్ట, శోభ,

ఈహనము. స. వి. కోరిక, చేష్ట,ఉద్యమము

ఈహమానుఁడు. స.విణ. కోరుచున్నవాఁడు

ఈహము. స. వి. ప్రయత్నము

ఈహామృగము. స. వి. తోఁడేలు, కృత్రిమపులేఁడి, ఒకానొకరూపకభేదము

ఈహిత. స.విణ. కోరువాఁడు, చేయంవాఁడు

ఈహితము. స. విణ. కోరఁబడినది, యత్నింపఁబడినది. స. వి. కోరిక, చేష్ట, కడఁక

ఈహితవ్యము స.విణ. కోరఁదగినది,చేయఁదగినది

ఈహీ. దే. అవ్య. ఇహీ, ఇహీ

ఈహ్యము = ఈహితవ్యము

ఈళము = ఈడము

ఈళ్ళాము = ఈళము

ఈళిక. స. వి. కత్తిపీట, చురకత్తి. రూ. ఈళిక [ఈడితము

ఈళితము, స. విణ. పొగడఁబడినది. రూ.

ఉ

ఉ. ఉభ. దే. ఒకయక్షరము. అవ్య. ద్రు. అంగీకారార్థకము, అపిశబ్దార్థకము, సర్వార్థకము. సం. వి. శివుఁడు, బ్రహ్మ, విష్ణువు, రాజు (తెలుఁగున దీనికి వ్యస్తప్రయోగములేదు) [మసు, ఉఁచు

ఉంకించు. దే. అ. క్రి. యత్నించు, సిద్ధపఱచు

ఉంకింపు. దే.వి. యత్నము విజృంభణము, గంతు [వి. సమ్మతి, లోభము

ఉంకు. దే.అ.క్రి. భయపడు, వైకిగురు

ఉంకుటుంగరము. దే. వి. పెండ్లియందు వధూవరులు పరస్పరము మార్చుకొనెడి యుంగరము

ఉంకుణము. స. వి. నల్లి, పేను

ఉంకువ. . దే. వి. అల్లుఁడు కన్యకొఱకు మామ కిచ్చెడు ద్రవ్యము, శుల్కము, ఓలి, నివాసస్థానము. రూ. ఉంకువు.

ఉంకెక్కు. దే. అ. క్రి. జంకు

ఉంగ. దే. వి. శిశువులకు ఉగ్గుపాలుపోయు నపుడు వారి యేడ్పునొక్క ధ్వన్యను కరణము

ఉంగడి. దే. వి. జొన్న మొక్కలను ఆము దపు ఆకులను మేయంటచే గలుగు పశురోగవిశేషము

ఉంగరము. త. వి. చేతివ్రేలియాభరణము, ఉంగరమువలె నుండు వస్తువు. రూ. ఉంగ్రము

ఉంగిడి = ఉంగడి [వచ్చు

ఉంగిడిగొను దే.అ.క్రి. (పసులకు) ఉంగిడి

ఉంగుంగ. దే. వి. బిడ్డలుచ్చరించుధ్వని కనుకరణము (బ్రా) [స్థము

ఉంగుటము. త. వి. బొటనవ్రేలు, అంగు

ఉంగే = ఉంగ

ఉంగ్రము. దే. వి. ఉంగరము

ఉంచు. దే. స. క్రి. ఉండఁజేయు, పెట్టు, నిలువరయించు, కట్టు, నియమించు, తాకట్టిడు

ఉంచుకొను.దే.స క్రి.పెట్టుకొను, ధరించు

ఉంఛము. స వి. ఓళ్లదగ్గరఁగాని పొల ములలోఁగాని పడియున్న ధాన్యపు గింజలను ఏఱుకొని బ్రతుకుట, లేకి బ్రతుకు. రూ. ఉంఛనము

ఉంఛవృత్తి. ప. వి. ఉంఛము

ఉంట. దే. వి. ఉండ, ఉండుట. విణ. గుండ్రము [యొకదినమును గాలము

ఉంటగాలము. దే. వి. సీసపు గుండు కట్టిన

ఉండ. దే. వి. మన్ను మొదలగువానితోఁ జేయఁబడు గులిక, గుండ్రము. విణ. ఉండవలెనుండునది

ఉండక్రోవి. దే. వి. చేలికఱ్ఱ, పడిసెల, ఒక విధమైన వేటసాధనము (ఈయర్థమున) రూ. ఉండలక్రోవి

ఉండగట్టు. దే. అ. క్రి. ఉండగా నేర్పడు. స. క్రి. ఉండగాఁజేయు

ఉండవిల్లు. దే. వి. ఉండలుచేయువిల్లు

ఉండసురియ. ద్వ. వి. ఆయుధవిశేషము

ఉండి. దే. అప. పంచమీవిభక్తిలో వచ్చు నొక ప్రత్యయము. అవ్య. మొదలు గొని అను నర్థమును దెలుపును, హేత్వర్థకము [వేయుపాత్ర

ఉండిగ. దే. వి. దేవాలయమందుముడుపులు

ఉండు. దే. అ. క్రి. వసించు, మిగులు, ఆగు, జీవించు, ఓరకుండు, తుమున్నంత క్రియల కనుప్రయుక్తమై కొన్నిపట్ల భవిష్యదర్థకమును కొన్నిపట్ల 'సిద్ధమగు' అను నర్థమును సూచించును. స. క్రి. చేయు, కొందు

ఉండె. దే. వి. ఓరుమూలదేశము

ఉండేరకము. స. వి. ఉండ్రము, కుడుము

ఉండ్ర. దే. వి. చేండ్రచెట్టు†

ఉండ్రకము. త. వి. ఉండ్రము

ఉండ్రము. దే. విణ. గుండ్రము, వర్తులము

ఉండ్రములు. దే.వి. బ. ఉప్పివండిన పిండి యుండలు, మోదకములు

ఉండ్రస. దే. వి. చేండ్రచెట్టు

ఉండ్రాలు. దే. వి. బ. ఉండ్రములు. ఏ. ఉండ్రాయి

ఉండ్రిన. దే. వి. కంపుచండ్ర †
ఉందరువు. స. వి. ఎలుక, పుండికొక్కు. రూ. ఉందురువు, ఉందూరువు
ఉందురము. స. వి. ఎలుక, పుండికొక్కు
ఉంపడము. దే. వి. వేశ్య నుంచుకొనుట, ఉంచుకొనఁబడిన వేశ్య
ఉంపుమక్తె. దే. విణ ఉంచుకొన్న స్త్రీ
ఉంబ. త. వి. ఎద్దుకూత
ఉంబళి. దే. వి. పన్ను లేని గ్రామము, ముకాసా. విణ. పన్ను లేనిది. రూ. ఉంబళిక
ఉంబరము. స. వి. ద్వారబంధముమీఁదికమ్మి
ఉంభశము. స. వి. నిండించేట, పూయఁట
ఉంభికము. స. విణ. నిండింపఁబడినది, పూయఁబడినది
ఉఁ. త. అవ్య. విపటను సమ్మతిని విసుగును కోపమును సూచించును
ఉక. దే. ప్రత్య. చిఱుత మొదలగువానికి స్వార్థమునవచ్చు తద్ధితప్రత్యయము
ఉకుణము. స. వి. నల్లి
ఉక్క. దే. వి. కోపము, ఉమ్ము, వేఁడి
ఉక్కఁబట్టు. దే. స. క్రి. వదలు, ఊపిరాడకచేయు
ఉక్కట. త. వి. మదము, గర్వము
ఉక్కడఁగించు. దే. స క్రి. ఉక్కడఁచు, చంపు
ఉక్కడఁగు. దే. అ. క్రి. ఉక్కుచెడు, చచ్చు. తీఱపడు. రూ. ఉక్కణఁగు
ఉక్కుమడఁగు = ఉక్కడఁగు [చంపు
ఉక్కడఁచు. దే. స క్రి. ఉక్కడఁగఁజేయు,
ఉక్కడము. త. విణ. గొప్ప. వి. దుస్సహత్వము, చేనను రక్షించుకావలి
ఉక్కఁడీఁడు. త. విణ. కూరుఁడు
ఉక్కణము. దే వి. కావలి, రక్షణము
ఉక్కపెట్టు. ద్వ. అ. క్రి. ఎండకాలమున గాలిలేక దేహము తపించు
ఉక్కపోయం. ద్వ. అ. క్రి.=ఉక్కపెట్టు
ఉక్కరి. దే. విణ. శౌర్యవంతుఁడు, ధైర్యశాలి [ర్యపడు
ఉక్కఱు. దే. అ. క్రి. ఉక్కడఁగు, ఆధై
ఉక్కఱుఁడు త. విణ. ఓర్వఁగూడని వాఁడు, ధురంధరుఁడు
ఉక్కస. దే. వి. ఆయాసము
ఉక్కళము. దే. వి. దండెత్తివచ్చుటను దెలిసికొనుటకై యుంచే కావలి
ఉక్కళము. స. వి. పురాభిముఖరాజమార్గము, ఉపనిష్క్రమము [గొను
ఉక్కాడు. దే. అ. క్రి. విరోధించు, పగ
ఉక్కించు. దే. స క్రి. త్రొక్కు
ఉక్కిరిబిక్కిరి. దే. విణ. ఊపిరి తిరుగనిది, విశ్రాంతిలేకపోవుట. వి. ఊపిరియాడకుండుట, విశ్రాంతిలేకుండుట
ఉక్కివము. దే. వి కపటము, లోసుట్టు
ఉక్కివుఁడు. దే. విణ. కుల్సితుఁడు, కపటము గలవాఁడు, మూర్ఖుఁడు
ఉక్కిస దే. వి. పాడిదగ్గు, కాసరోగము
ఉక్కిఁడు. దే. వి. మూర్ఖుఁడు, లేఁవి లేనివాఁడు. దుష్టుఁడు
ఉక్కు. దే. అ. క్రి. చేచ్చు, గాలిలేక తపించు, ఊపిరియాడకుండు, నలఁగ. వి. అయస్సారము, దృఢత్వము, కార్యము, గౌరవము, ధైర్యము, ఔద్ధత్యము. విణ. క్రూరము, చారుణము
ఉక్కుతీఁగ. దే. వి. ఉక్కుతంతి
ఉక్కుతునియ. దే. వి. ఉక్కుతునుక. విణ. శూరుడు, ధైర్యవంతుఁడు

ఉక్కునీరు. దే. వి. ద్రవరూపముననున్న యినుము

ఉక్కుపడఁగు. దే. అ. క్రి. = ఉక్కపడఁగు

ఉక్కుపడఁచు. దే. స. క్రి. చంపు

ఉక్కుమిగులు. దే. అ. క్రి. అతిశయించు

ఉక్కుమీఱు. దే. అ. క్రి. ఉక్కుమిగులు

ఉక్కురోసము. దే. వి. అధికగర్వము, అధికకోపము

ఉక్కుక్కు దే.అ.క్రి. కార్యమెక్కువగు, [దృఢమగు

ఉక్కెఱ. తా. వి. చక్కెర కలిపి వేయించిన పిండి

ఉక్త. స. వి. ఒకానొక ఛందస్సు

ఉక్తము. స. విణ. చెప్పఁబడినది. వి. మాట, వాక్యము

ఉక్తి. స. వి. వాక్కు, సరస్వతి, శబ్దశక్తి

ఉక్తుఁడు. స. విణ. చెప్పఁబడినవాఁడు

ఉక్థము స. వి. సామవేదము, ప్రాణము, చాటువు

ఉక్షము. స. వి. ఎద్దు, ఒకానొకయోషధి† [బడినది

ఉక్షాలము. స. వి. కోఁత

ఉక్షితము. స. విణ. చల్లఁబడినది, తడుపఁ

ఉఖ. స. వి. వంటకుండ, కుంపటి, సూర్యకిరణము [వండఁబడినది

ఉఖ్యము. స. విణ. వంటకుండయందు

ఉగము. దే. వి. ఆకుఱ్ఱ, ఱోపిరి

ఉగాది. దే. వి. చాంద్రాయణసంవత్సరాది

ఉగిరము. దే. అ. క్రి. స్రవించు, కాఱు

ఉగ్ర. దే. విణ. భీకరమైనది

ఉగ్గఁగట్టు. దే. స. క్రి. బిగించు

ఉగ్గడన. తా. వి. చాటింపు

ఉగ్గడి. దే. వి. మేఁత, మర్యాద, గడువు

ఉగ్గడించు. తా. అ. క్రి. శబ్దించు, మ్రోగు. స.క్రి. పలుకసారంభించు, ప్రకటించు, చెప్పు, రచించు

ఉగ్గడింపు. దే. వి. పొగడ్త

ఉగ్గడువు. తా. విణ. అధికము, త్వర

ఉగ్గము. తా. వి. పట్టుకొనిపోవుటకు అనుకూలముగా చెంబు మొదలైనవానికి గట్టుత్రాడు. ఉద్గ్రాహము

ఉగ్గవట్టు. దే. స. క్రి. బిగఁబట్టు, నిశ్చయించుకొను

ఉగ్గఱించు. తా. అ. క్రి. పట్టువుఁడు కొలికించు. స. క్రి. కాఁగిలించు, పెంచు

ఉగ్గాడు. దే. స. క్రి. సాహసముచేయు

ఉగ్గించు. దే. స. క్రి. పడుగు పేకలపోఁగులను దట్టముగానేయు, భూషించు

ఉగ్గు. దే. వి. ముడుక, బిడ్డలకుఁ గలిపిపోసెడి చేఁబాలాముదము, అవ్యక్తవచనము. విణ. పంపుగలది

ఉగ్గుడు. దే. వి. మర్యాద, మేర

ఉగ్గుపడు. దే. అ. క్రి. ముడుఁగుపడు, చెడు. రూ. ఉగ్గువడు

ఉగ్గులువాటు. దే. అ. క్రి. (నూలిపోఁగులు) మెలివడు [ఇల్లాలు

ఉగ్మలి. దే. వి. స్త్రీ, స్నేహితురాలు,

ఉగ్ర. స. వి. వస† ఓమము, దనియాలు. విణ. భయంకరురాలు భార్య

ఉగ్రంపశ్యుఁడు. స. విణ. భయంకరుఁడు, క్రూరుఁడు [కుఁడు

ఉగ్రకర్ముఁడు. స. విణ. క్రూరుఁడు, హింస

ఉగ్రగంధ. స. వి. ఒకదినుసు ఓమము, వస†

ఉగ్రగంధము. స. వి. సుపెఁగ†, వెల్లుల్లి, ఇంగువ. విణ. అధికమగువాసన గలది

ఉగ్రధన్వుఁడు. స. వి. శివుఁడు. విణ. భయంకరమైన విల్లుగలవాఁడు

ఉగ్రము. స. విణ. భయంకరము, తీక్ష్ణము, దీర్ఘము. వి. ములయాళదేశము, పస శాళ్ళి, క్రూరనక్షత్రపంచకము (పూర్వ ఫల్గుని, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, మఖ, భరణి)

ఉగ్రుడు. స వి. శివుడు. విణ. భయం కరమైన కన్నులుగలవాడు

ఉగ్రాణము. దే. వి. సామగ్రులుంచెదుగది, బొక్కసము [కరుడు

ఉగ్రుడు. స. వి. శివుడు. విణ. భయం

ఉచకము. స. వి. అముదము

ఉచిత = ఉచ్చింత. దే. వి. ఉన్తెత్తెట్టు

ఉచితజ్ఞుడు. స. విణ. ఉచితము నెఱిగిన వాడు

ఉచితము. స. విణ. తగినది, ఉంచేబడినది, దొరకు, ఎఱుగబడినది, మితము

ఉచ్చండము. స. విణ. త్వరగలది, అగ్ర హముగలది, మిక్కిలివేడియైనది

ఉచ్చంద్రము. స. వి. అపరరాత్రము, రాత్రికాలము [వాడుక

ఉచ్చట. స. వి. వట్టిమొన్తె, గర్వము,

ఉచ్చత. స. వి. ఎత్తు, అధిక్యత

ఉచ్చనీచములు. స. వి. బ. ఎక్కువతక్కువలు, మంచిచెడ్డలు. విణ. పెరకపల్లములుగలది

ఉచ్చము. స. విణ. ఉన్నతము, పొడవు, మిక్కుటము. వి. గ్రహగతియొక్కవైభాగము, గ్రహగతికిఁగారణమైన జీవభేదము

ఉచ్చయము. స. వి. సమూహము, పోక ముడి, పూవులు మున్నగునవిరోయంట, అతిశయము

ఉచ్చరణము. స. వి. ఉచ్చరించుట, వైకి వెడలుట, బయటికివెడలుట

ఉచ్చరించు. స. స. క్రి. వెల్వ, రచించు

ఉచ్చరితము. స. వి. మలము, మూత్రము. విణ. వైకివెడలినది, వెలుపలికిపోయినది, ఉచ్చరింపఁబడినది

ఉచ్చరియించు. స. స. క్రి. చేయం

ఉచ్చలము. స. వి. మనస్సు. విణ. చలించు స్వభావముకలది

ఉచ్చాటనము. స. వి. వేళ్ళతోఁ బెఱుకుట, విరోచములను పాఱఁదోలుట, లేవఁ గొట్టుట. రూ. ఉచ్చాటము [గించు

ఉచ్చాటించు. స. స. క్రి. వేళ్ళతోఁ బెళ్ళ

ఉచ్చారణము. స. వి. ఉచ్చరించుట

ఉచ్చారము. స. వి. మలము, పురీషము, పలుకుట

ఉచ్చావచము. స. విణ. నానావిధములై నది. వి. బ ఉచ్చనీచములు

ఉచ్చి. దే. వి. బ్రహ్మరంధ్రము, సోడు

ఉచ్చింత = ఉచిత

ఉచ్చైశ్శ్రవము. స. వి. ఇంద్రునిగుఱ్ఱము. విణ. నిక్కినచెవులుగలది, చెవిటిది

ఉచ్చైస్స్వరము. స. వి. పెద్దకంఠధ్వని. విణ. పెద్దకంఠధ్వని గలది

ఉచ్చైకరించు. దే. అ. క్రి. అనాదరముచే ఉచ్చైక్కుమను

ఉచ్చైక్కు. దే. వి. అనాదరమును విషాద మును సూచించు ధ్వనికినుకరణము

ఉచ్చె. క. వి. మూత్రము, కాలుమడి

ఉచ్చెగిత్త. ద్వ. వి. ఆవులమూత్రమువా సనచూచుచు వానిపెంటఁ గామముతో సేఁగుగిత్త, స్త్రీలోలుఁడు

ఉచ్చెబుడ్డ. దే. వి. ఉచ్చె చేరునట్టి లిత్తి

ఉచ్చెమన్లి. దే వి విసమొలఱాచుచి, రోత పుట్టించుస్త్రీ

ఉచ్చెం. దే. వి. ఊరి, పట్టీబంధనము. అ. క్రి. నాటి బయలువెడలు, అంకురించు, పొచ్చుపొను. స. క్రి. చీల్చు, నాటు, వెలువఱుచు

ఉచ్చుచ్చికే. దే. వి. కుక్కకు పిలుచుట యుదగు ధ్వన్యనుకరణము

ఉచ్ఛిత్తి. స. వి. గోళ్ళతో త్రుంచుట, వేళ్ళతో వెకలించుట, నశింపఁజేయుట

ఉచ్ఛిన్నము. స. విణ. నాశము చేయఁబడినది, గోళ్ళతో త్రుంపఁబడినది, చీల్పఁబడినది

ఉచ్ఛిష్టము. స. స. విణ. తినఁగా మిగిలినది, పూర్వులుపయోగించినది. వి. లేమి, ఎంగిలి

ఉచ్ఛిష్టుఁడు. స. విణ. భోజనానంతరము నోటిని చేతులను కడుగుకొనక యట్లు చిగా నుండువాఁడు

ఉచ్ఛ్వాసము. స. విణ. దట్టము, ఎత్తైనది. వి. పొంగుట, వాచుట, బలియుట

ఉచ్ఛృంఖలము. స. విణ. నియామకుఁడు లేనిది, అడ్డులేనిది, క్రమపద్ధతులు లేనిది

ఉచ్ఛేదనము. స. వి. నాశముచేయుట. రూ. ఉచ్ఛేదము

ఉచ్ఛేదించు. స స. క్రి. గోళ్ళతోత్రుంచు, పోఁజేయు

ఉచ్ఛేషము. స. వి. మిగత

ఉచ్ఛోషణము. స. వి. ఎండిపోవుట, కపించుట, ఇంకించుట. ఎండించుట. విణ. ఎండిపోయినది, ఎండించినది, కపింపఁజేసినది

ఉచ్ఛ్రాయణము. స. వి. గొప్పఁదనము, ఎత్తు

ఉచ్ఛ్రాయము. స. వి. పొడవు, గ్రహోడుల యుదయము, అతిశయము

ఉచ్ఛ్రాయము = ఉచ్ఛ్రాయము

ఉచ్ఛ్రితము. స. విణ. పెరిఁగినది, పొడ వైనది, పుట్టినది. వి. దేవాలయధ్వజము, సరళదేవదారువు†

ఉచ్ఛ్రితి = ఉచ్ఛ్రాయము

ఉచ్ఛ్వాసము. స. వి. ఊపిరివిడుచుట, నిట్టూర్పు విడుచుట

ఉచ్ఛ్వసితము. స. వి. ఊపిరి బయటకు విడుచుట, విడువఁబడినది, ప్రాణము, వికసించుట విణ. ఉచ్ఛ్వసించినది, వికసించినది, చెదరినది, ఓదార్పఁబడినది

ఉచ్ఛ్వాసము. స. వి. ఊపిరి బయటకు విడుచుట, లోనికిపీల్చుట, ఊఁపుట, నిట్టూర్పు, గ్రంథపరిచ్ఛేదము, ప్రాణము

ఉచ్ఛ్వాసనిరోధము. స. వి. ఊపిరికుట్టు

ఉచ్ఛ్వాసావరోధము. స. వి. ఊపిరి పుచ్చుక నొప్పించెడి రోగము

ఉజ్జయిని. స. వి. ఒకానొకపట్టణము. రూ. ఉజ్జయని, ఉజ్జేని

ఉజ్జాసనము. స వి. వధము, చంపుట

ఉజ్జి. దే వి. ఉర్ది. పోటి, జేత. రూ. ఉజ్జీ

ఉజ్జీవనము. స. వి. జీవనము, బ్రతుకు, బ్రతికించుట, మరల ప్రాణమువచ్చుట

ఉజ్జీవించు. స. క్రి. జీవించు, బ్రతుకు, చక్కఁగా వెరుఁగు

ఉజ్జృంభణము. స వి. ఆవులించుట

ఉజ్జృంభము. స. వి. వికాసము, ఆవులింత, విజృంభణము. విణ. వికసించినది, ఆవులించినది, విజృంభించినది

ఉజ్జృంభించు. స. అ. క్రి. చెలరేఁగు, విజృంభించు

ఉజ్జ్వంభితము. స. వి. ఆవులింత, చేష్టవిణ. పగిలినది, చెలరేగినది [మందుట

ఉజ్జ్వలనము. స. వి. వెలుగొందుట,

ఉజ్జ్వలము. స. వి. సింగారము, బంగారము. విణ. ప్రకాశించేనది, మండునది, అడ్డు లేనిది, ప్రకటితము

ఉజ్జ్వలితము. స. విణ. మండినది, వెలుగొందినది, మండింపబడినది, వెలుగొందఁజేయఁబడినది

ఉజ్ఝనము. స. వి. విడుచుట

ఉజ్ఝితము. స. విణ. విడువఁబడినది

ఉజ్జె. దే. వి. ఊహ, లక్ష్యము

ఉజ్జెగము. త. వి. విసర్జనము, విడుపు

ఉజ్జెగించు. త. స. క్రి. లొలఁగించు, విడుచు, చల్లార్చు

ఉజ్జగింపు. దే. వి. విడి, విడువల

ఉజ్జెగిల్లు. త. అ. క్రి. లొలఁగు, నశించు. రూ. ఉజ్జగిలు [చేయు

ఉజ్జెగొను. దే. స. క్రి. ఊహించు లక్ష్యము

ఉజ్జెనము. త. వి. విడుపు, ఉత్సర్జనము

ఉజ్జెనసేయు. ద్వ. స. క్రి. విడుచు

ఉజ్జెని. త. వి. ఉజ్జయిని, ఒకానొకపట్టణము

ఉజ్జోయించు. దే. స. క్రి. ఊహించు

ఉజ్జోయింపు. దే. వి. ఊహ, దాదాపు, రమారమి [బయలుఁదీఱాయి

ఉజ్జేవళ్లు. దే. వి. అగ్నిపర్వతములోనుండి

ఉటంకము. స. వి. సంగ్రహము

ఉటంకి. దే. విణ. ధైర్యముగలవాఁడు, నీచుఁడు, సాహసికుఁడు

ఉటంకించు. దే. స. క్రి. సంగ్రహము చేయు, ఉదాహరించు, ఎత్తిపొడుచు

ఉటంకు దే. విణ. ఉటంకి, నీచురాలు

ఉటజము. స. వి. ఋషులయొక్క-పర్ణశాల, ఇల్లు

ఉటము. స. వి. ఆకు, గడ్డి

ఉట్టంకణము. స. వి. స్థాపనము

ఉట్టంకించు. స స. క్రి. స్తుతించు, స్థాపించు

ఉట్టంకితము. స. విణ. స్థాపింపఁబడినది

ఉట్టాడు. దే. అ. క్రి. ఊటాడు, త్వరపడు

ఉట్టి. దే. వి. ఒకవిధమైనచిక్కము, శిక్యము, చింతపండులోని పీచు [చీల

ఉట్టిచీల. దే. వి. ఇరుప్రక్కల తలలుగల

ఉట్టిపడు. దే. అ. క్రి. ఉన్నట్టుండికలుగు, అతిశయించు, కాఱు, శీఘ్రముగా వచ్చు, ఊడిపడు

ఉట్టు. దే. వి. ఉప్పుపండఁదగిననేల. అ. క్రి. కాఱు, స్రవించు, పుట్టు

ఉట్టవడియము. దే. వి. కూరలలో వేయు ఒకదినుసు చిన్నవడియము, ఒకదినుసు పిండివంట

ఉట్లబొద్ది. దే. వి. ఒకానొకచెట్టు†

ఉఠాణి. అన్య. దే. విణ. గొప్ప, ఉన్నతము

ఉడాయించు. హిం. అ. క్రి. పాతిపోవు, ఎగిరిపోవు. స. క్రి. దొంగిలించు

ఉడాయింపు. హిం. వి. పాతిపోవుట, దొంగిలించుట

ఉడికించు. దే. స. క్రి. ఉడుకునట్లుచేయు, నొప్పించు, బాధించు, ఎత్తిపొడుచు, అవమానపఱచు

ఉడికిలించు. దే. స. క్రి. బాధించు, నొప్పించు

ఉడికిల్లు. దే. అ. క్రి. ఉడుకు, తపించు. రూ. ఉడికిలి [చేయు స్త్రీ

ఉడిగపుఁగత్తె. దే. వి. దాసి, ఊడిగము

ఉడిగము. దే. వి. పరిచర్య, సేవ, ఊడిగము, వినయము

ఉడిగించు. దే. స. క్రి. మానిపించు,సంహరించు, ఆణఁచు. రూ. ఉడివించు

ఉడికిపోవు. దే. అ. క్రి. ఆణఁగు, ఉడుగు, వ్యర్థమగు

ఉడివించు. దే. స. క్రి. = ఉడిగించు

ఉడివుచ్చు. దే. స. క్రి. చెఱచు

ఉడిసోవు. దే. అ. క్రి.వ్యర్థమగు,తొలఁగు, నశించు, ఎడఁతెగు

ఉడుఁగోఁత. దే. వి. మొక్కలు కాపుడిగిన తర్వాత కోయుకోఁత [కింద

ఉడుఁగోఁతపిందె. దే. వి. నిస్సారమయిన

ఉడుఁబోతు. దే విణ. ఉడుగువాఁడు, విరలికీలుఁడు

ఉడుఁబోతుపిందె. దే. వి. చెట్టు కాపుడిగిపిమ్మట పుట్టుపిందె

ఉడుక. త. వి. చర్మ వాద్యవిశేషము, ఉడుక్కుము, ఉక్క

ఉడుకాటము. దే. వి. ఉడుకాడుట

ఉడుకాడు. దే. అ. క్రి. ఉడికిల్లు

ఉడుకు. దే. అ. క్రి. పుటపించే, కాఁగు, పచనమగు, బాధపడు, కోపించు. వి. వేడి, బాధ, తాపము. విణ. వేడిమిగలది. రూ. ఉడ్కు

ఉడుసుఁబోఁతు. దే. విణ. ఓర్వశేనివాఁడు, పరిహాసమసహించక దుఃఖపడువాఁడు

ఉడుకువ. దే. వి. ఊఁట, మాఁట. రూ. ఉడ్కువ

ఉడుకెత్తు. దే. అ. క్రి. కాఁగు,వేడెక్కు

ఉడుక్కు. త. వి. ఉడుక

ఉడుగర. దే. వి. బహుమానము, కానుక, కట్నము, పాడవసువస్త్రము

ఉడుగు. దే. స.క్రి. మాను. చాలించు. అ. క్రి. చిక్కిపోవు, నశించు, ఇంకిపోవు. రూ. ఉడుపు

ఉడుచు. దే. స. క్రి. మరలించు, తీఁగించఁజేయు

ఉడుక. దే. వి. ఒకజంతువు, చిఱోదము

ఉడుకచాఱు. దే. వి. బ. ఉడుకచాఱల వంటిచాఱఁగలవస్త్రవిశేషము [భక్తి

ఉడుకభక్తి. దే. వి. యథాశక్తిచూపెడు

ఉడుపకుక్క. స. వి. వేఁటకుక్క

ఉడుపతి. స. వి. చంద్రుఁడు, వరుణుఁడు

ఉడుపము. స. వి. నక్షత్రమార్గము

ఉడుపము. స. వి. తెప్ప

ఉడుపు. దే. వి. వస్త్రము, దుస్తు, ఉడిగించేట. స. క్రి. పోఁగొట్టు, ఆణఁచు, బంధించు, విడుచు, ఆఁపు. రూ. ఉడ్పు

ఉడుపుఁడు. స. వి. చంద్రుఁడు

ఉడుపుష్పము. స. వి. ఆశోకవృక్షము, దాసనచెట్టు

ఉడుము. దే. వి. బల్లిపంటి ఒకపెద్దజంతువు

ఉడుపు. దే. స. క్రి. ఉడుగు

ఉడువు. స. వి. నక్షత్రము

ఉడుసర. దే. వి. కాఁచిచెట్టు

ఉడ్కువ. దే. వి. ఉడుకువ

ఉడ్డ. దే. వి నాలఁగు, రాశి

ఉడ్డకేల్దొఁబిడ్డ. ద్వ. వి. విష్ణువు

ఉడ్డకేల్తిడిదొఁబిడ్డ. ద్వ. వి. గుహుఁడు

ఉడ్డకేలుగలాఁడు. ద్వ. వి. చతుర్భుజుఁడు, విష్ణువు [జుఁడు

ఉడ్డకేలువేఁపు. దే. వి. విష్ణువు, చతుర్భు

ఉడ్డఱుగడలు. దే. వి. చెఱసరము లనునగ

ఉడ్డమోముపేఁపు. దే. వి. బ్రహ్మ, చతుర్ముఖుఁడు

ఉడ్డా. దే. వి. కుప్ప, ఉడ్డ[కుక్కవచేయు

ఉడ్డాడించు. దే. స. క్రి. త్రిప్పు, పీడించు,

ఉడ్డాసు. దే. అ. క్రి. కలఁగు

ఉడ్డీనము. స. వి. పట్టీ క్రిందనుండి పైకి గరుటు. రూ. ఉడ్డినము

ఉడ్డుం. దే. వి. కలత, ఉక్కిరిబిక్కిరి

ఉడ్డుగుడుచు: దే. ఆ. క్రి. ఊపిరి త్రిప్ప లేకబాధపడు, ఉక్కిరిబిక్కిరియగు

ఉద్రమము. స. వి. ఓఢ్)దేశము [మము

ఉద్దరల్లించి. దే. వి. బాలికా క్రీడా విశే

ఉతక. దే. వి. ఉత్తరాసి తిరిగెడుకొయ్య. రూ. ఉదుక

ఉతమం. స. విణ. ఊతము, నేసినది, కోరిక

ఉతుకు. దే.స.క్రి. ఉదుకు, గుఁజు, కొట్టు

ఉత్కం. స. వి. ప్రియుఁడు రానందున చింతతో సంకేతస్థానమునుజేరునాయిక

ఉత్కంచుకము. స. విణ. అవిక లేనిది

ఉత్కంత. స. వి. కోరినవస్తువు పొందుటకు కలుగు వేగిరపాటు, చింత

ఉత్కంఠిత. స. వి. ప్రియుఁడువేకకురామి విచారించు నాయిక

ఉత్కంపము. స. వి. వణకు [చునది

ఉత్కంపి. స. విణ. వణకునది, వణకిం

ఉత్కంపించు. స. స. క్రి. వణకు

ఉత్కటము. స. విణ. అధికమైనది, మదించినది, తీవ్రమైనది. వి. మదగజము, ఎల్లచెఱకు, లవంగపుఁబట్ట, దాల్చిన చెక్క

ఉత్కటుఁడు. స. విణ. దుస్సహుఁడు

ఉత్కమము. స. విణ. ఉత్కంఠగలది

ఉత్కరము. స. వి. సమూహము, ధాన్య రాశి, పెంట

ఉత్కర్తనము. స. వి. త్రుంచుట

ఉత్కర్షము. స. వి. శ్రైష్ఠ్యము, అతిశయము, మేలు, అభివృద్ధి, బడాయి, సంతోషము [క్రి. అతిశయించు

ఉత్కర్షించు. స. స. క్రి. స్తుతించు. ఆ.

ఉత్కలనము. స. వి. పెండ్లిమొదలగు సన్నాహము

ఉత్కలము. స. వి. ఓఢ్)దేశము. విణ. అతిశయమైనది, జాలిగలది

ఉత్కలిక. స. స. ఉత్కంఠ, గొప్పతరంగము, మొగ్గ, కామాదులచేగలుగు స్మరణము, ఒకానొకఛందస్సు

ఉత్కలితము. స. విణ. విడువఁబడినది, వికసించినది, వృద్ధిపొందినది

ఉత్కలుఁడు. స. విణ. నిర్వాహకుఁడు. వి. ఓఢ్)దేశస్థుఁడు, బోయవాఁడు

ఉత్కారము. స. వి. ధాన్యము తూర్చి ఱాబోయుట [పైకిచిమ్మఁబడినది

ఉత్కీర్ణము. స. విణ. తొలంచఁబడినది,

ఉత్కీర్తనము. స. వి. స్తుతించుట, బిగ్గరగా పలుకుట, చాటుట. [బడినది

ఉత్కీలితము. స. విణ. మేకులు కొట్ట

ఉత్కుణము. స. వి. నల్లి, పేను

ఉత్కూటము. స. వి. గొడుగు

ఉత్కూలము స. విణ. గట్టువఱకుపుగలది

ఉత్కూలితము. స. విణ. గట్టునకుఁజేర్చఁ బడినది

ఉత్కృతి. స. వి. గొప్పది, గొప్పగ్రంథము, ప్రతిపాదమునను 26 అక్షరములుగల ఛందోవిశేషము

ఉత్కృష్టము. స. విణ. శ్రేష్ఠము, మేలు చేయు, దున్నఁబడినది, పైకిలాగఁబడినది

ఉత్కోచము. స వి. లంచము, ప్రచూరణము [పొందఁదగినవాఁడు

ఉత్కోచుఁడు. స. విణ. నేర్పరి, కానుక

ఉత్క్రమణము. స. వి. పైకిఁ బోవుట, మీఱుట, చావు [క్రమముతప్పుట

ఉత్క్రమము. స. వి. ఉత్క్రమణము,

ఉక్కిమించు. స. అ. క్రి. (ప్రాణము) నిక్కిమించు, పెడలు [చేచ్చినది
ఉక్కింతము. స. విణ. పోయినది,
ఉక్కింతి. స. వి. ఉక్కిమణము, మరణము
ఉక్కిమము. స. వి. ఉక్కిము
ఉక్కిష్టము. స. వి. గట్టిగాపిలుచుట, గట్టిగానేర్చుట. విణ. గట్టిగాపిలువఁబడినది, గట్టిగానేర్చినది
ఉక్కోకిశము. స. వి. లపముకిపిట్ట,ఉద్రేకము,సంకటము,సముద్రవ్యాధి, మొట్టి, చాటింపు. విణ. ఉక్కిష్టము
ఉక్కోకించు. దే. అ. క్రి. ఉప్పొంగు, సంతోషించు
ఉక్షిప్తము. స. విణ. ఎగఁజిమ్మఁబడినది, పైకెత్తఁబడినది, తోలఁగింపఁబడినది
ఉక్షేపణము. స. వి. ఉక్షేపము, పీవన, రోకలి
ఉక్షేపము. స. వి. ఎగఁజిమ్ముట, పంపుట, డోఁకు, పాఱవేయుట. విణ. ఎగఁజిమ్మునది
ఉక్షేపించు. స. స. క్రి. ఎగఁజిమ్ము
ఉక్షాతము. స. వి. గజక్రీడ. విణ. పెల్లగింపఁబడినది
ఉత్త. దే. విణ. శూన్యము, రిక్తము, కేవలము, అనవసరముగా మోద పడినది, ఫనిలేనిది, వీర్యము
ఉత్తండములు. దే. వి. బ. ఆడువారు మెడను గట్టుకొను ఒక నగ. రూ. ఉత్తండాలు
ఉత్తంధనము. స. వి. నిలఁపుట. రూ. ఉత్తంధము
ఉత్తంభించు. స. క్రి. నిలుపు, బొడిగించు
ఉత్తంభితము. స. విణ. నిలుపఁబడినది
ఉత్తంసము. స. వి. కర్ణభూషణము, శిరోభూషణము, కిరీటము, శ్రేష్ఠవాచకము
ఉత్తంసుఁడు. స. విణ. గొప్పవాఁడు
ఉత్తటము. స. విణ. గట్టుమోఁదికి ప్రవహించేనది
ఉత్తప్తము. స. వి. సంతాపము, ఎండిన మాంసము. విణ. కాఁచఁబడినది, కాఁగినది, సంతాపమందినది, స్నానమాడినది
ఉత్తమ. స. వి. ఉత్తమురాలు, చిఱుపాల మొక్క †, నేలయుసిరిక †, నాయికాభేదము
ఉత్తమపురుషుఁడు. స. వి. నేను మేము మనము కర్తగాఁగల క్రియారూపము
ఉత్తమము. స. విణ. ముఖ్యము, శ్రేష్ఠము (వ్యాకరణమునందు) రెంటికన్ననధిక ముగాఁ గల వర్ణములలో కడపటిది
ఉత్తమర్ణుఁడు. స. విణ. అప్పిచ్చినవాఁడు
ఉత్తమాంగము. స. వి. తల, మగసుతి, ఆఁడుగుతి
ఉత్తమాంగుఁడు. స. విణ. యోగ్యుఁడు
ఉత్తమాయము. స విణ. మిగులశ్రేష్ఠమైనది
ఉత్తము. స. విణ. తడిసినది
ఉత్తముఁడు. స. విణ. శ్రేష్ఠుఁడు
ఉత్తర. స. వి. ఒకనక్షత్రము, ఉత్తరపు దిక్కు, విరాటునికూఁతురు, ధనిష్ఠర్క్షము
ఉత్తరంగము. స. వి. ద్వారముమోఁదికమ్మి. విణ. లేచుసట్టి అలలుగలది, చాపల్యముగలది [ఊర్ధ్వభాగము
ఉత్తరకాయము. స. వి. శరీరముయొక్క
ఉత్తరక్రియ. స. వి. అపరకర్మము
ఉత్తరజంఘము. మి. వి. జుఁబెమువలె ధరించు ముక్యాలహారము మున్నగు ఆభరణవిశేషము రూ. ఉత్తరజన్నిదము

ఉత్తరడొక్కరము. దే. వి. మల్లబంధ విశేషము [దాటునది

ఉత్తరణము. స. వి. దాటుట. విణ.

ఉత్తరదోకరణము. స.వి. ఉత్తరడొక్కరము

ఉత్తరపక్షము. స. వి. సిద్ధాంతము, కృష్ణ పక్షము [సములోని తుదిపదము

ఉత్తరపదము. స. వి. తర్వాతిమాట, సమా

ఉత్తరపూర్వము. స. వి. ఈశాన్యమూల

ఉత్తరఫల్గుని. స. వి. నక్షత్రవిశేషము

ఉత్తరభద్రపద. స. వి. నక్షత్రవిశేషము. రూ. ఉత్తరాభాద్ర

ఉత్తరమీమాంస. స. వి. వేదవ్యాసవిరచిత మగు శారీరకసూత్రగ్రంథము, జ్ఞాన కాండము

ఉత్తరము. స. వి. సమాధానము, జాబు, ఉత్తరపుటిక్క, మోదిది, భవిష్య త్కాలము, ప్రతివాదము, పూర్వపక్ష ఖండనము, సిద్ధాంతము, దాటుట, ఎడమవైపు, రెండుసంఖ్యలకుఁ గల భేదము [చెప్పువాఁడు

ఉత్తరవాది. స. వి. ప్రతివాది, సమాధానము

ఉత్తరవాసము. స. వి. ఉత్తరీయము. రూ. ఉత్తరవాసస్సు

ఉత్తరసభ. స. వి. పైన్యాయస్థలము

ఉత్తరసాక్షి. స. వి. సాక్షులవాఙ్మూలము సమర్థించు సాక్షి

ఉత్తరస్ఫుటితము. స. వి. యోనిచుంబనము

ఉత్తరాధికారి. స. వి. వారసు

ఉత్తరాపణము. స. వి. ఉత్తరదేశము

ఉత్తరాపర. ష. వి. వాయవ్యదిక్కు

ఉత్తరాయణము. స. వి. సూర్యోత్తరగతి (మకరసంక్రాంతి మొదలు కర్కాట సంక్రాంతివఱకుఁగలఱెండలకాలము)

ఉత్తరాభాద్ర = ఉత్తరభద్రపద

ఉత్తరార్ధము. స. వి. దేహముమోదిభా గము, రెండవభాగము

ఉత్తరాషాఢ. స. వి. ఒకానొకనక్షత్రము

ఉత్తరాసంగము. స. వి. ఉత్తరీయము

ఉత్తరాసి. దే. వి. తలుపుక్రింద తిరిగెడు కుబుసము

ఉత్తరించు. స. స. క్రి. దాటు, కడచు, దాటిముందునకుఁబోవు (ఈయర్థమున రూ. ఉత్తరయించు) [రించు

ఉత్తరించు. దే. స. క్రి. ఖండించు, తిరస్క-

ఉత్తరిగ. త. వి. ఒకవిధమగుసరము, పై వస్త్రము

ఉత్తరీయము. స. వి. పైబట్ట, పైట

ఉత్తరుఁడు. స. వి. శివుఁడు, విష్ణువు, విరా టునికొడుకు. విణ. ఉత్తముఁడు(?)

ఉత్తరువు. త. వి. సెలవు, ఆజ్ఞ

ఉత్తరేను. దే. వి. ఒకానొకమొక్క†, చంద్రసెట్టు†, అపామార్గము †

ఉత్తరోత్తరము. స. క్రి. విణ. పైపై, మఱిమఱి, ఎడతెగక. విణ. క్రమ ముగా హెచ్చునది, తర్వాతిదానికంటె తర్వాతిది. వి. ఉత్తరప్రత్యుత్తరములు గలవాదము

ఉత్తలపడు. దే. అ. క్రి. త్వరపడు, చింత పడు, వ్యత్యస్తమగు, కలఁతనొందు

ఉత్తలపాటు. దే. వి. త్వర, పరితాపము, వ్యత్యస్తమగుట, కలఁత

ఉత్తలపెట్టు. దే. స. క్రి. త్వరపఱచు, పరి తాపపఱచు, వ్యత్యస్తముచేయు, కలఁత నొందించు

ఉత్తలము. దే. వి. త్వర, పరితాపము, వ్యత్యాసము, భయము, సంభ్రమము

ఉత్తాడించు. స. స. క్రి. కొట్టు

ఉత్తానము. స. విణ. లోతులేనిది, వెలికిలఁబడినది, విరివియైనది. వి. మెరకనేల, మిట్టనేల, హస్తప్రచారభేదము

ఉత్తానశయుఁడు. స. వి. వెలికిల పండుకొను బిడ్డ, పాలుత్రాగెడు శిశువు

ఉత్తారకుఁడు. స. విణ. దాటించేవాఁడు

ఉత్తారణము. స.వి. దాఁటుట, రక్షించుట. విణ. దాఁటించునది, రక్షించునది

ఉత్తారము. స. వి. దాఁటుట, కాపాడుట. విణ. పైకిత్రిప్పఁబడిన గుడ్లుకలది, అధికమైన ధ్వనికలది

ఉత్తార్యము. స. విణ. దాఁటఁదగినది

ఉత్తాలకము. స. వి. తెల్లలొద్దుగు †

ఉత్తాలము. స. విణ. పొడవైనది, నోట్రు పాటుగలది, విస్తరించినది, బలమైనది. ఓ. కోతి

ఉత్తి. దే. వి. ఈఁడు, ప్రతినిధి, చెల్లు, పరిహారము. త. వి. ఉపాయము

ఉత్తిష్ఠమానము. స. విణ. అభివృద్ధినొందుచున్నది

ఉత్తీర్ణము. స. విణ. దాఁటఁబడినది, దాటినది, కృతార్థమైనది, కడచినది

ఉత్తీర్ణుఁడు. స. విణ. విద్యలను చేదివిముగించినవాఁడు, తెలివిగలవాఁడు

ఉత్తుంగము. స. విణ. పొడవైనది, ఎత్తైనది

ఉత్తుండి. స. వి. గురజీవెట్టు †

ఉత్తుఁడు. త. విణ. తగినవాఁడు, యుక్తుడు, సమర్థుఁడు [వాఁడిచేయఁబడినది

ఉత్తేజకము. స. విణ. ప్రేరణచేయఁబడి,

ఉత్తేజనము. స. వి. ప్రేరేపించుట, వాఁడిచేయుట, నడపుట, మెఱుఁగిడుట

ఉత్తేజితము. స. విణ. ప్రేరేపింపఁబడినది, వాఁడిచేయఁబడినది, మెఱుఁగిడఁబడినది. వి. ఉత్తేజనము, అశ్వగతిభేదము

ఉత్త్వము. స. వి. ఉకారము (=ఉ)

ఉత్థము. స. విణ. నిలిచినది, పుట్టినది, మేల్కొనినది

ఉత్థానము. స. వి. కూర్చుండి లేచుట, సైన్యము, ప్రయత్నము, సంతోషము, నిలుచుట, ఉదయము, మొంగిలి, తంత్రము, కోరిక, ఇల్లు

ఉత్థాపకము. స. విణ. లేపునది, లేవదీయునది, ప్రేరించునది, నిలుపునది

ఉత్థాపనము. స. వి. లేపుట

ఉత్థాపించు. స. స. క్రి. నిగిడించు

ఉత్థాపితము. స. విణ. లేపఁబడినది, పురికొల్పఁబడినది

ఉత్థితము. స. విణ. లేచినది, పుట్టినది

ఉత్పతనము. స. వి. ఎగయుట, పుట్టుక, ఎక్కుట [గలవాఁడు

ఉత్పతిత. స. విణ. ఎగిరెడు స్వభావము

ఉత్పతితము. స. విణ. ఎగసినది, పుట్టినది

ఉత్పతిష్ణువు. స. విణ. ఎగిరెడు స్వభావము

ఉత్పత్తి. స. వి. జననము, పుట్టుక, జన్మస్థలము, పైకిపోవుట

ఉత్పథము. స. వి. ఆకాశమార్గము, కాలిత్రోవ. విణ. కప్పుదారిని బడినది, న్యాయము నతిక్రమించినది

ఉత్పన్నము. స.విణ. పుట్టినది సమకూడినది

ఉత్పలపత్రము. స. వి కలువపూపు, తిలకభేదము, పిఱుఁదులమీది నఖక్షతము

ఉత్పలపూరక. స. వి. అఁగాకర †

ఉత్పలము. స. వి. కలువ, నల్లకలువ, చెంగల్వకోష్ట † విణ. కృశించినది

ఉత్పలకారిబు. స. వి. మూమెనపెట్టు †, సుగంధిపాల † [స్రోగు
ఉత్పలిని. స. వి. కలువతీగ †, నల్లకలువల
ఉత్పత్యుఁడు. స. విణ. మీఁదుచోచే వాఁడు, ముఖము పైకెత్తినవాఁడు
ఉత్పాటనము. స. వి. పెల్లగించుట, కుఱుపు పలనఁ గలుగుబాధ
ఉత్పాటించు. స. స. క్రి. పెల్లగించు
ఉత్పాటితము. స. విణ. పెల్లగింపఁబడినది
ఉత్పాతకారి. స. విణ. ఉపద్రవముచేయు వాఁడు
ఉత్పాతము. స. వి. అవశకునము, తెలియకుండ వచ్చెడి కీడు, భావికుధసూచకమగు భూతవికారము, పైకిపోవుట
ఉత్పాదకము. స. విణ. కలిగించునది. వి. శరభమృగము
ఉత్పాదకుఁడు. స. విణ. కలుగఁజేయువాఁడు, పుట్టించువాఁడు. వి. తండ్రి
ఉత్పాదనము. స. వి. కలిగించుట. విణ. పుట్టించునది
ఉత్పాదము. స. వి. పుట్టుక. విణ పైకిపాదములుగలది, ఎత్తినపాదములుగలది
ఉత్పాదశయనము స. వి. టిట్టిభము, లకుముకిపిట్ట. రూ. ఉత్పానశయము
ఉత్పాదశయుఁడు. స. వి. శిశువు
ఉత్పాదించు. స. స. క్రి. పుట్టించు, వెలిగించు
ఉత్పానిక. స. వి. చెపపుసగు, తల్లి
ఉత్పాదితము. స. విణ. కలిగింపఁబడినది
ఉత్పాదిల్లు. స. అ. క్రి. కలుగు, బయలు వెడలు, ప్రవేశించు, పుట్టు
ఉత్పాద్యము స. విణ. పుట్టింపఁదగినది, ప్రసంగవశమునవచ్చినది, ప్రాసంగికము
ఉత్పూతము. స. విణ. చక్కఁగా శుద్ధిచేయఁబడినది
ఉత్పృసవము. స. వి. గర్భస్రావము
ఉత్ప్రాసనము. స. వి. మనసు నొచ్చునట్లు ఆడునట్టి అపహాస్యవచనము [డోహ
ఉత్ప్రేక్ష. స. వి. ఒక అర్థాలంకారము
ఉత్ప్రేక్షించు. స.స. క్రి. ఉత్ప్రేక్షకలుగఁ జెప్పు, ఊహించు
ఉత్ప్లవ. స. వి. పడవ
ఉత్ప్లవనము. స. వి. దాటు, గంతు, పైకి దూకుట, తేలుట. రూ. ఉత్ప్లవనము
ఉత్ఫుల్లము. స. విణ. వికసించినది, తెఱచియున్నది, వెలికిలఁబడియుండునది. వి. సురతబంధభేదము
ఉత్సంగము. స. వి. ఒడి, తొడ, పిట్ట, శిఖరము, కొఁగిలింత, మిక్కుటమగు కలయిక, ఒకానొక హస్తాభినయము
ఉత్సంగుఁడు. స.వి. సన్న్యాసి, సమస్తము పరిత్యజించినవాఁడు
ఉత్సన్నము. స విణ. చెడనిది, నాశమునొందినది, విడువఁబడినది, పెల్లగించఁబడినది, శిథిలమైనది, వ్యవహారమునలేనిది
ఉత్సవము. స. వి. ఊట, కొండయూట, జలప్రవాహము
ఉత్సర్గము స. వి. దానము, విడుపు, న్యాయము, (ఎడ్లు మొదలైనవి) విచ్చల విడిగా విడుచుట, సమాప్తి
ఉత్సర్జనము = ఉత్సర్గము, త్యాగము
ఉత్సర్జించు. స. స. క్రి. విడిచిపెట్టు, విడుచు
ఉత్సర్జితము. స. విణ. విడువఁబడినది
ఉత్సర్పము. స. వి. దాటుట, ఎగఁబ్రాకుట

ఉత్సవము. స. వి. పండుగ, ఓరేఁగింపు, గర్వము, కోపము, కోరికలు సిద్ధించుట, ఆనందముపుట్టించు శుభాదికార్యము

ఉత్సహనము. స. వి. ఆస్థ, ఆసక్తి

ఉత్సహించు. స. స. క్రి. యత్నించు, సంతోషించు, ఉత్సాహపడు

ఉత్సాదనము. స. వి. నలుఁగు, పెల్లగించుట, చెదఁగొట్టుట, పుండుమాన్చుట, దున్నుట, తొలంగించుట

ఉత్సాదము. స. వి. నాశము, నష్టము

ఉత్సాదించు. స. స. క్రి. పెల్లగించు, పైకెత్తు, నాశముచేయు

ఉత్సాదితము. స. విణ. పెల్లగింపఁబడినది, నలుఁగుపెట్టఁబడినది, పైకెత్తఁబడినది

ఉత్సారకుఁడు. స. వి. గుంపులో మనుష్యులను పొండనుచే దారిచేయువాఁడు, ద్వారపాలకుఁడు, కావలివాఁడు. విణ. తొలగించువాఁడు

ఉత్సారణము. స. వి. కదలించుట, తొలఁగించుట, జనులనుండి దారిచేయుట. రూ. ఉత్సారణ [గించు

ఉత్సారించు. స. స. క్రి. కదలించు, తొలఁ

ఉత్సారితము. స. విణ. కదలింపఁబడినది, దూరముగా పెట్టఁబడినది

ఉత్సాహనము. స. వి. ఉత్సాహము పుట్టించుట. రూ. ఉత్సాహన

ఉత్సాహము. స. వి. ప్రయత్నము, సంతోషము, బలము, కోరిక, పట్టుదల, ప్రభుశక్తి, శక్తి, ధైర్యము, సూత్రము, సౌఖ్యము, వృత్తవిశేషము

ఉత్సాహవర్ధనము. స. వి. వీరరసము

ఉత్సాహించు. స. అ. క్రి. ప్రయత్నించు, ఉత్సాహపడు, ఉత్సాహంగ

ఉత్సిక్తము. స. విణ. అతిశయించినది, గర్వించినది [చింక

ఉత్సుకత. స. వి. కౌతూహలము, ప్రేమ,

ఉత్సుకము. స. వి. తహతహ, వేడుక

ఉత్సుకుఁడు. స. విణ. ఇష్టమైనపనియందు ప్రయత్నించువాఁడు, కుతూహలపడువాఁడు

ఉత్సూరము. స. వి. సాయంకాలము

ఉత్సృష్టము. స. విణ. విడిచిపెట్టఁబడినది, ఈయఁబడినది

ఉత్సృష్టి. స. వి. విడుచుట, ఇచ్చుట

ఉత్సేకము. స. వి. అతిశయము, గర్వము, ప్రౌఢిమ, పొందు

ఉత్సేకించు. స. అ. క్రి. అతిశయించు, గర్వించు, ప్రౌఢించు, పొంగు, ఉప్పొంగు [చల్లుట

ఉత్సేచనము. స. వి. ప్రౌఢిమ, పైకి

ఉత్సేధము. స. వి. శరీరము, పొడవు, ఘనత, బలిమి. విణ. పొడవైనది

ఉత్స్నాయము. స. వి. చిఱునవ్వు. విణ. వికసితము

ఉత్స్నేకము స. వి. ఉత్స్నాయము

ఉదంచనము. స. వి. మూఁకుడు, చేద, విజృంభించుట, పైకిపైచేయుట. విణ. ఎగఁజిమ్ముటకు సాధనమైనది

ఉదంచితము. స. విణ. విజృంభించినది, పైకిపైవఁబడినది, గౌరవింపఁబడినది, చెలరేఁగినది [రూ. ఉదంకము

ఉదంకము. స. వి వృత్తాంతము, సంగతి.

ఉదంకిక. స. వి. తనివి, తృప్తి

ఉదంకుఁడు. స. విణ. మంచిమనుష్యుఁడు, వడ్డివర్తకుఁడు

ఉదకమాడు. వి. అ. క్రి. స్నానముచేయు

ఉదకము. స. వి. జలము, నీరు, కుందము† ఉత్పలము†, యోనిమూలము

ఉదకీర్యము. స. వి. కానుగ†

ఉదకేచరము. స. వి. జలజంతువు

ఉదక్కు. స. విణ. ఉత్తర దిక్సంబంధమైనది, ఎత్తైనది, పైకిపోవునది, పిమ్మటిది

ఉదక్తము. స. విణ. చేదఁబడినది (జలాది)

ఉదక్య. స. వి. రజస్వల, మూట్టుది

ఉదగద్రి. స. వి. హిమాలయ పర్వతము

ఉదగయనము. స. వి. ఉత్తరాయణము

ఉదగాహము. స. వి. స్నానము

ఉదగ్రము. స. విణ. పొడవైనది, భయంకరమైనది, పెద్దది, రమణీయమైనది, బలమైనది, వృద్ధము

ఉదజము. స. వి. పశువులకు ద్రోలుట, పద్మము. విణ. నీటియందుఁ బుట్టినది

ఉదధి. స. వి. సముద్రము, నాలుగు

ఉదధిమేఖల. స. వి. భూమి

ఉదధిశమి. స. వి. తెల్లవిసెచెట్టు†

ఉదధీకము. స. వి. తగరము

ఉదన్య. స. వి. నీళ్లు త్రాగనిచ్చు

ఉదన్వంతము. స. వి. సముద్రము

ఉదపానము. స. వి. నుయ్యి

ఉదబంధని. స. వి. దూసరతీఁగె†

ఉదయనము. స. వి. ఉదయించుట,సమాప్తి

ఉదయనీయ. స. వి. సమాప్తేష్టి

ఉదయనుఁడు. స వి. అగస్త్యుఁడు, వత్సరాజు, ఉదయనాచార్యుఁడు

ఉదయము. స. వి. పుట్టుక, తూర్పుకొండ, ప్రాతఃకాలము, ఉన్నతి, పెడలుట, సృష్టి, ఫలసిద్ధి, వడ్డి [షము

ఉదయరాగకట్టులు. మి. వి. బ. వ్యవహారము

ఉదయాద్రి. స. వి. తూరుపుఁగొండ

ఉదయి. స. విణ. ఉదయించునది, వృద్ధినందునది [ఛించు

ఉదయించు. స. క్రి. పుట్టు, లేచు, ఆరంభించు

ఉదరంభరి. స. విణ. ఆతిథి పూజాదులేవియుం లేక కేవలము తన పొట్టపోసికొనువాఁడు

ఉదరము. స. వి. కడుపు, లోపలిభాగము, పెరిగిన పొత్తికడుపు, రోగవిశేషము, వధ, మధ్యభాగము

ఉదరిణి. స. వి. చూలాలు

ఉదరిపడు. ద్వ. అ. క్రి. అదరిపడు

ఉదరిపాటు. ద్వ. వి. అదరిపాటు, ఉలికిపాటు [కోపించు

ఉదరు. దే. అ. క్రి. అదరు, చలించు,

ఉదర్కము. స. వి. రాఁగలకాలము, భవిష్యత్కాలము, శాకవిశేషము

ఉదర్చి. స. వి. అగ్ని, శివుఁడు. విణ. పైకెగయు మంటలు గలది

ఉదర్ధి. స. వి. ఎద్దు

ఉదలు. దే. స. క్రి. విడుచు

ఉదలుచు. దే. స. క్రి. విడుచు, విడిపించు. రూ. ఉదల్చు

ఉదవసితము. స వి. ఇల్లు

ఉదవహము. స. వి. మేఘము [లేక చేల్లు

ఉదశ్విత్తు స. వి. సగము నీళ్లు కలసిన మజ్జిగ

ఉదస్తము. స. విణ. లేవఁగొట్టఁబడినది, నిరసింపఁబడినది, అవమానింపఁబడినది

ఉదస్తుఁడు. స. విణ. అవమానింపఁబడినవాఁడు, తొలఁగింపఁబడినవాఁడు, దేశభ్రష్టుఁడు

ఉదాకరము. స. వి. సముద్రము

ఉదాత్తము. స. విణ. వేదమందలి యూర్ధ్వ స్వరము, ఈవి, ధారాళము, ఒకయర్థాలంకారము, పెద్దమద్దెల. విణ. ఎత్తైనది, గౌరవము కలది, ప్రియమైనది

ఉదాత్తుడు. స. విణ. గొప్పవాడు, దయ గలవాడు, మనోజ్ఞుడు. వి. ధీరోదాత్త నాయకుడు [బొద్దు

ఉదానము. స. వి. కంఠమునందలి గాలి,

ఉదారము. స. విణ. గొప్పది. వి. ఉదర ధాన్యము

ఉదారుడు. స. విణ. ఇచ్చేవాడు, గొప్పవాడు, పరశస్వభావుడు, గంభీరుడు, సేర్వరి [ఉపేక్షించుట

ఉదాసము. స. వి. తగులము, నిరసనము,

ఉదాసించే. స. స. క్రి. తిరస్కరించే, ఉపేక్షించు. విణ. ఉపేక్షించునది, నిరసించునది [సంబంధము లేనిది

ఉదాసీనము. స. విణ. తటస్థముగా నున్నది,

ఉదాసీనుడు. స. విణ. తగులనివాడు, పరాయివాడు, నిశ్చింతభావము కలవాడు, తటస్థుడు. వి. కూటస్థుడు, శత్రువును మిత్రుడునుగాని రాజు

ఉదాస్థితుడు. స. వి. వాకిటి కావలివాడు, వేగులవాడు, ఆధ్యక్షుడు

ఉదాహరణము. స. వి. దృష్టాంతము, ఉపమానము, కథనము, ప్రమాణము, మచ్చు, ప్రబంధవిశేషము, అలంకారవిశేషము [దృష్టాంతము

ఉదాహారము. స. వి. ఉదాహరణము,

ఉదాహరించే. స. స. క్రి. ఉదాహరణ పఱచే

ఉదాహితము. స. విణ. ఎత్తైనది [లడినది

ఉదాహృతము. స. విణ. ఉదాహరింప

ఉదిశము. స. వి. చెప్పుట, వాక్యము, లగ్నము. విణ. చెప్పఁబడినది, పుట్టినది, ఉదయించినది

ఉదియ. త. వి. ఉద్దియ, యత్నము

ఉదియగొను. దే. స. క్రి. యత్నించే

ఉదిరి. దే. వి. అపరంజి, మేలిమి బంగారము. విణ. మేలిమి, మేలిమి బంగారముతో చేసినది

ఉదిరిగొను. ద్వ. అ. క్రి. తపించే

ఉదిరిపడు. ద్వ. అ. క్రి. ఆదరిపడు

ఉదిరిమల. దే. వి. మేరుపర్వతము

ఉదిల. దే. వి. పరితాపము, భయము, అధైర్యము

ఉదిలగొను. దే. అ. క్రి. పరితపించే, అధైర్యపడు, భయపడు, త్వరపడు, వ్యాపించు [పరికపించు

ఉదిలగొను. దే. అ. క్రి. చలించు, జంకు,

ఉదిలపడు=ఉదిలగొను

ఉదిలు. దే. అ. క్రి. పడిపోవునట్లుండు

ఉదీచి. స. వి. ఉత్తరపుదిక్కు

ఉదీచీనము. స. వి. ఉత్తరపు దిక్కుది, ఉత్తరకాలమున నున్నది

ఉదీచ్యము. స.వి. శరావతినదికి వాయవ్యమున నున్న దేశము. విణ. ఉదీచీనము.

ఉదీపము. స. వి. వెల్లువ. విణ. వెల్లువగలది

ఉదీరణము. స. వి. పలుకుట, చెప్పుట, ఆయుధప్రయోగము

ఉదీర్ణము. స. విణ. గొప్పది, ఉదారము, అతిశయించినది, మించినది

ఉదుంబరపర్ణి. స. వి. దంతిచెట్టు†

ఉదుంబరము. స. వి. రాగి, గడప, మేడి చెట్టు†, కుష్ఠభేదము, మేడిపండు, కర్పూరపుష్పము

ఉదుంబరుడు. స. వి. నపుంసకుడు, పేడి

ఉడుక=ఉతక

ఉడుకు. దే. స. క్రి. ఉతుకు, గుంజు

ఉడుటూరు. దే. ఆ. క్రి. త్రుళ్లిపడు

ఉడుటు. దే. విణ. దృఢము, పొగరెక్కినది, విలాసము గలవాఁడు. వి. నీటు, ఉద్ధతి, దార్ఢ్యము [విలాసము కలదగు

ఉడుదెక్కు. దే. ఆ. క్రి. ఉద్ధతిదాల్చు,

ఉడురు. దే. వి. బొ. ఉడుటు, ఉద్ధతి. ఆ. క్రి. గర్వించు, తిరస్కరించు, పాఱు

ఉడురుషిడుకు. దే. విణ. ఉద్ధతుఁడు, దుర్వినీతుఁడు [ఖలము, సగ్గిలము †

ఉడూఖలము. స. వి. ఓలు. రూ. ఉలూ

ఉడూఢము. స. విణ. పెండ్లియైనది, బలిసినది, మోయఁబడినది

ఉద్గతము. స. విణ. భేదించుకొని బయట వచ్చినది, క్రక్కివేయఁబడినది, పుట్టినది

ఉద్గతి. స. వి. ఎగపు, పుట్టుక, వాంతి

ఉద్గమనీయము. స. వి. ఉడికిన దోవతి, కట్టి విడిచిన వస్త్రము. విణ. ఎగయఁదగినది

ఉద్గమము. స. వి. ఎగపు, పుట్టుక, ఎత్తు, నిక్కు విడుపు, పైకిపోవుట [డొరు

ఉద్గమించు. స. ఆ. క్రి. ఎగయు, వెడలు,

ఉద్గరణము. స. వి. క్రక్కుట, త్రేఁపు

ఉద్గాఢము. స. విణ. అధికము. వి. అతిశయము [గంత్రము నడపువాఁడు

ఉద్గాత. స. వి. యజ్ఞమునందు సామవేద

ఉద్గారము. స. వి. పెళ్లఁగక్రక్కుట, స్రావము, త్రేఁపు [పెళ్లఁగక్రక్కు

ఉద్గారించు. స. ఆ. క్రి. త్రేఁచు. స. క్రి.

ఉద్గిరణము. స. వి. క్రక్కుట, మ్రింగుట. రూ. ఉద్గిరి

ఉద్గీతి. స. వి. పాడుట, ఒకానొక మాత్రాపృక్తము, సామగానము చేయుట

ఉద్గీథము. స. వి. సామవేదభాగము, ప్రణవము, మేఘుము [చంద్రుఁడు

ఉద్గీథుఁడు. స.వి. ఒకానొక ఋత్విజుఁడు,

ఉద్గీర్ణము. స. విణ. క్రక్కఁబడినది, పైకి వ్యాపింపఁ జేయఁబడినది

ఉద్గూర్ణము. స. విణ. పైఁకెత్తఁబడినది

ఉద్గ్రంథము. స. విణ. కట్టువిప్పఁబడినది. వి. గ్రంథములోని భాగము

ఉద్గ్రాహము. స. వి. ఉగ్గము, ఎత్తిపట్టుట, రూ. ఉద్గ్రాహణము

ఉద్గ్రీవుఁడు. స. విణ. పైకెత్తఁబడిన మెడ గలవాఁడు, గర్వము గలవాఁడు

ఉద్ఘటనము. స.వి. ఏకము, నూతిరాట్నము. రూ. ఉద్ఘాటనము [ఉద్ఘట్ట

ఉద్ఘట్టనము. స. వి. ఒరపిడి, రాయిడి. రూ.

ఉద్ఘనము. స. వి. కఱ్ఱను చెక్కునపుడు దాని క్రింద నూఁతగా నుంచేకొను కఱ్ఱ, దాగలి

ఉద్ఘము. స. విణ. శ్రేష్ఠవాచకము, ప్రశస్తము. వి. అగ్ని, అఱిచేయి, దేహము నందలి వాయువు

ఉద్ఘాటనము. స. వి. నీట్లతోడు సాధనము, ఏకము, ఛేదించుట, ఎత్తుట, తెఱచుట, తాళముచెవి

ఉద్ఘాటించు. స. స. క్రి. ఎత్తు, పెల్లగించు, భేదించు, ఎడరొక్కును, చంపు, పెఱుకు

ఉద్ఘాటితము. స. విణ. ఛేదింపఁబడినది, భేదింపఁబడినది

ఉద్ఘాతము. స. వి. ఇనుపసుదియ, ఆరంభము, దెబ్బ, తొట్రుపాటు, ప్రాణాయామము, రేచక కుంభక పూరకములలో నొకటి. అడ్డు. విణ. ఎత్తినది

ఉద్ఘుష్టము. స. విణ. ఉద్ఘోషింపఁబడినది. వి. ధ్వని

ఉద్ఘోషము. స. వి. మొట్టి, చాటింపు, జన ప్రవాదము, బిగ్గఱగా మాట్లాడుట

ఉద్ఘోషించు. స. అ. క్రి. మొఱపెట్టు, గర్జించు

ఉద్ద. దే. అవ్య. మిక్కిలి

ఉద్దండము. స. విణ. పొడుపైనది, ఎక్కువైనది, భయంకరమైనది, ఎత్తఁబడిన దండముకలది. వి. పెద్దకఱ్ఱ

ఉద్దండించు. స. అ. క్రి. ఎక్కువపఱచు, పొడపఱచు, వ్యాపించు. స. క్రి. త్యజించు

ఉద్దంతురము. స. విణ. ఉన్నతమైనది, మిట్టపండ్లది, భయంకరమైనది [వాఁడు

ఉద్దంతురుఁడు. స. వి. పొడవరి, మిట్టపండ్ల

ఉద్దఁశము. స. వి. నల్లి, పేను, దోమ, జోఁలీఁగ

ఉద్దడ. దే వి. మల్లబంధవిశేషము

ఉద్దపరి. దే. వి. ఉద్దవడి

ఉద్దము. దే. వి. పాదరక్ష, పొడవు, ఎత్తు

ఉద్దర. దే. వి. పదువ, వడ్డిలేని యప్పు. రూ. ఉద్దనవు

ఉద్దరి. దే. వి. వాటమై పొడవైనగట్టు, నదిలో దిగుటకు యుక్తము కానిదరి. విణ. ఉత్తది, లేనిది [వడ్డిలేనియప్పు

ఉద్దరువు. త. వి. కాకట్టుపెట్టి తీసికొనెడి

ఉద్దవడి. దే. అవ్య. అత్యంతవేగము, క్రమము

ఉద్దవిడి = ఉద్దవడి [బడినది

ఉద్దాంకము. స. విణ. మిక్కిలి యణఁపఁ

ఉద్దానము. స. వి. కట్టు, బంధనము

ఉద్దాముఁడు. స. వి. వడుణుఁడు. స. విణ. స్వతంత్రుఁడు, భయంకరమైనవాఁడు, బంధరహితుఁడు, గాఁభీర్యముగలవాఁడు

ఉద్దారుఁడు. హిం. వి. ఒకానొకయధికారి

ఉద్దాలకము. స. వి. ఎఱ్ఱజొన్న †, ధాన్యవిశేషము, కొండగోగు †, మణివిశేషము. రూ. ఉద్దాలము

ఉద్దాలము. స. వి. విరిగిచెట్టు

ఉద్దాలు. దే. వి. చెప్పలు, పాదుకలు

ఉద్ది. దే. వి. బేత, జట్టు, చెలిమి, మినుము, గూడమున్నగువానితో తోడిన నీరు పారలిపోకుండుటకై బోదె మొదట నేర్పఱిచిన మిట్టు. విణ. సమానము, ఉజ్జి, జంటగలది [పోలు

ఉద్దించు. దే. అ., స. క్రి. బేరపఱచు,

ఉద్దికాఁడు. దే. వి. చెలికాఁడు, బేరకాఁడు

ఉద్దిగొను. దే. అ. క్రి. జతగూడు

ఉద్దిచేయు. దే. స. క్రి. జతగూర్చు

ఉద్దిశము. స. విణ. కట్ట బడినది

ఉద్దినము. స. వి. పట్టపగలు

ఉద్దియ. త. వి. యత్నము

ఉద్దియసేయు. ద్వ. అ. క్రి. యత్నించు

ఉద్దిష్టము. స. విణ. ఉద్దేశింపఁబడినది, కోరఁబడినది

ఉద్దీఁడు. దే. వి. ఉద్దికాఁడు, జతగాఁడు

ఉద్దీపకము. స. వి. కొండచీమ. విణ. వెలిఁగించేసది, ఉద్రేకింపఁజేయునది, ప్రకాశింపఁజేయునది

ఉద్దీపనము. స. వి. వెలుఁగుట, ప్రకాశించుట, మెఱుఁగుపెట్టుట, వెలిఁగించుట, విభావభేదము.

ఉద్దీపించు. స. అ. క్రి. ప్రకాశించు, అతిశయించు. స. క్రి. రగుల్చు

ఉద్దీపితము. స. విణ. వెలిఁగింపఁబడినది, ప్రకాశింపఁజేయఁబడినది, అతిశయింపఁబడినది

ఉద్దీప్రము. స. వి. గుగ్గిలము. విణ. ప్రకాశించునది, మండునది

ఉద్దులు. దే. వి. బ. మినుములు, బాల క్రీడావిశేషము

ఉద్దేశకము. స. వి. ఉదాహరణమున కిచ్చు వాక్యము, అభ్యాసార్థ మిచ్చిన గణిత ప్రశ్నములు

ఉద్దేశము. స. వి. తలంపు, నిశ్చయము, గుఱి, అనుసంధానము, ఉపదేశము, ఉన్నతప్రదేశము, ఏకదేశము, పెదకుట

ఉద్దేశించు. స. స. క్రి. తలఁచు, భావించు

ఉద్దేశ్యము. స. విణ. తలఁపఁబడినది, ఉపదేశింపఁబడినది, అభిలషింపఁదగినది. వి. అభిలాషమునకుఁగాని అభిప్రాయము నకుఁగాని గల కారణము

ఉద్దేహిక. స. వి. పెదపురుగు

ఉద్ద్యోతము. స. వి. కిరణము, కాంతి, వ్యాకరణగ్రంథము

ఉద్ద్యోతించు. స. అ. క్రి. ప్రకాశించు, వెలుఁగొందు

ఉద్ధావము. స. విణ. పెరుదీయునది, పరుగెత్తునది, జంపునది. వి. ఈడఁబోక, పలాయనము

ఉద్ధుతము. స. విణ. పెరుదీయఁబడినది, పాఱిపోయినది, వడిగా పరుగెత్తినది

ఉద్ధతము. స. విణ. గర్వించినది, ఎత్తఁబడినది, కదల్పఁబడినది, అతిశయమైనది, కఠినమైనది [పనము

ఉద్ధతి. స. వి. గర్వము, పెద్దదెబ్బ, ఉద్దీ

ఉద్ధర్తుఁడు. స. విణ. దుడుకుకాఁడు

ఉద్ధరణము. స. వి. మీఁదికెత్తుట, ఆపద నుండికాపాడుట, ఈడఁదీయుట, అప్పు తీర్చుట, ఉద్యోగమునుండి తీసివైచుట, పెకలించుట, ముక్తి, వాంతి

ఉద్ధరణి. స. వి. ఆచమనాదులందు నీళ్లు చేతిలో పోసికొనుటకు తగిన లోహ సాధనవిశేషము, ఏతము రూ. (వా.) ఉద్ధరిణి, ఉద్ధరిణె

ఉద్ధరించు. స. స. క్రి. పెల్లగించు, మీఁది కెత్తు, రక్షించు

ఉద్ధర్త. స. విణ. ఉద్ధరించువాఁడు, పైకెత్తు వాఁడు, నాశముచేయువాఁడు, ఆపద నుండి కాపాడువాఁడు

ఉద్ధర్షము స. వి. ఉత్సవము, పండుగ. విణ. సంతోషించునది

ఉద్ధవము. స. వి. పండుగ యజ్ఞాగ్ని

ఉద్ధానము. స. వి. ప్రాయ్యి, వాంతి. విణ. లేచినది, క్రక్కఁబడినది

ఉద్ధారకుఁడు. స. విణ. ఉద్ధరించువాఁడు

ఉద్ధారణము. స. వి. ఉద్ధరించుట, రక్షణము, నీళ్లు మున్నగునవి తోడుట, పంచుకొనుట

ఉద్ధారము. స. వి. వడ్డిలేనియప్పు, పైకెత్తుట, కాపాడుట, ఈడఁ బెఱుకుట, విడఁదీయుట, జ్యేష్ఠునకీయఁదగినసొమ్ము, అప్పు. ముక్తి, ఋణశుద్ధి [పుట్టినది

ఉద్ధితము. స. విణ. పెరిఁగినది, నిక్కినది,

ఉద్ధురము. స. విణ. దట్టమైనది, బరువైనది, బిగ్గరయైనది, బరువుదింపుకొన్నది, నిండినది, సమర్థమైనది

ఉద్ధూతము. స. విణ. కదలింపఁబడినది, ఎగురఁగొట్టఁబడినది, వణఁకింపఁబడినది, గట్టిగా విలువఁబడినది

ఉద్ధూనము. స. వి. ఎగఁజిమ్ముట, ఎగురఁ గొట్టుట, వణఁకించుట. విణ. ఎగురఁ గొట్టునది

ఉద్ధృతము. స. విణ. పైకెత్తఁబడినది, చేదఁబడినది, నిర్మూలము చేయఁబడినది, పేటు చేయఁబడినది, రక్షింపఁబడినది, అనుభవించి విడువఁబడినది, పెకలింపఁబడినది, తీసిచేయఁబడినది, చెల్లాచెదరు చేయఁబడినది

ఉద్ధృతి. స. వి. గర్వము, పైకెత్తుట, ఎగఁజిమ్ముట, తోడుట, రక్షించుట, పెలికిఁదీయుట, విముక్తి

ఉద్ధృతుఁడు. స. విణ. పైకెత్తఁబడినవాఁడు

ఉద్ధేతము. స. విణ. చక్కఁగాఉతకఁబడినది

ఉద్బంధము. స. వి. పైకెత్తికట్టుట, ఉరితీయుట. విణ. కట్టువీడినది, చెఱసుండి విముక్తినొందినది [వాఁడు

ఉద్బలుఁడు. స. విణ. మిక్కిలిబలముగల

ఉద్బుద్ధము. స. విణ. మేలుకొన్నది, తెలియఁజేయబడినది, కలఁపుగలుపఁబడినది, ఉద్రేకించినది, వికసించినది, ఉద్బోధముగలది

ఉద్బోధకము. స. విణ. తలఁపునకుఁదెచ్చుట, మేలుకొలుపునది

ఉద్బోధకుఁడు. స. విణ. కలఁపునకుఁదెచ్చువాఁడు, మేలుకొలుపువాఁడు

ఉద్బోధనము. స. వి. మేలుకొనుట, వికాసము, సంస్కారోద్దీపనము

ఉద్బోధము. స. వి. తలఁపు, మేలుకొనుట

ఉద్బోధించు. స. స. క్రి. మేలుకొలుపు, రగుల్చు [బేలు, చేట

ఉద్భటము. స. విణ. అధికము. వి. తాఁ

ఉద్భటుఁడు. స. విణ. శ్రేష్ఠుఁడు, శూరుఁడు, అధికుఁడు. వి. సూర్యుఁడు

ఉద్భవము. స. వి. పుట్టుక, జన్మకారణము. విణ. పుట్టినది

ఉద్భవించు. స. అ. క్రి. పుట్టు

ఉద్భవిల్లు = ఉద్భవించు

ఉద్భాసము. స. వి. ప్రకాశము, కాంతి

ఉద్భాసితము. స. విణ. ప్రకాశింపఁజేయఁబడినది [శించు

ఉద్భాసిల్లు. స. అ. క్రి. మిక్కిలి ప్రకా

ఉద్భిజ్జము. స. విణ. భూమిని భేదించుకొని పుట్టు చెట్టు మొదలైనది

ఉద్భిత్తు. స. విణ. ఉద్భిదము

ఉద్భిదము. స. విణ. మొలచునది

ఉద్భిన్నము. స. విణ. వికసించినది, మొలచినది, చీల్చఁబడినది

ఉద్భూతము. స. విణ. పుట్టినది. వి. కాళ్లు తడఁబడుట

ఉద్భూతి. స. వి. పుట్టుక, ఐశ్వర్యము, ఔన్నత్యము. విణ. గొప్పయైశ్వర్యముగలవాఁడు [శనము

ఉద్భేదనము. స. వి. ఉద్భేదము, ప్రకా

ఉద్భేదము. స. విణ. బద్దలగుట, పుట్టుక, చీఁచ్చాట

ఉద్భ్రమణము = ఉద్భ్రమము

ఉద్భ్రమము. స. వి. ఉబ్బించుట, ఉద్వేగము, చుట్టుఁదిరుగుట, పైనితిరుగుట, మనోవ్యాకులత

ఉద్భ్రాంతము. స. విణ. తిరుగుడుపడినది, భ్రాంతినొందినది, త్రిప్పఁబడినది. వి. చుట్టుఁదిరుగుట, పైనితిరుగుట, గిరగిరఁదిరుగుట, కత్తిత్రిప్పుట

ఉద్యతము. స. విణ. యత్నించినది, ఎత్తఁబడ్డది, సిద్ధమైనది. వి. యత్నము, ఉద్యమము

ఉద్యతి. స. వి. యత్నము, పైకెత్తుట

ఉద్యమనము. స. వి. లేవనెత్తుట

ఉద్యమము. స. వి. యత్నము, పైకెత్తుట, శ్రమము, సిద్ధమగుట [మొదలుపెట్టు
ఉద్యమించే. స. స. క్రి. యత్నించు,
ఉద్యానకము. స. వి. తోట
ఉద్యానము. స. వి. రాజుయొక్కతోట, విహారార్థము వెడలుట, ప్రయోజనము
ఉద్యాపనచేయు, మి. స. క్రి. విడుచు, త్యజించు [లించుట
ఉద్యాపనము. స. వి. వ్రతసమాప్తి, వెడ
ఉద్యానము. స. వి. మిశ్రమము, కలుపుట
ఉద్యాసము. స. వి. యత్నము
ఉద్యుక్తము. స. విణ. ఉద్యోగించినది, సిద్ధమైనది
ఉద్యుక్తుడు. స విణ. యత్నించువాడు, సిద్ధముగా నున్నవాడు [కారము
ఉద్యోగము. స. వి. యత్నము, పని, అధి
ఉద్యోగి.సువిణ.ఉద్యోగము కల (చేయు) వాడు, యత్నించువాడు, పాటుపడు వాడు [సిద్ధపడు
ఉద్యోగించే. స. అ. క్రి. యత్నించే,
ఉద్యోతించే. స. అ. క్రి. ప్రకాశించే
ఉద్యోతికము. స. విణ. ప్రకాశికము
ఉద్రంగము. స. వి. అంతరమున నిలుచు వస్తువు
ఉద్రథము. స. వి. కోడి
ఉద్రము. స. వి. వీరుపిల్లి
ఉద్రిక్తము. స. విణ. ఉద్రేకించినది, అతిశయించినది, విదితము
ఉద్రేకము. స. వి. అతిశయము, విజృంభణము, కామాదులు హెచ్చగుట
ఉద్రేకించు. స. అ. క్రి. అతిశయించే, విజృంభించే, కలగు
ఉద్వర్తనము. స. వి. నలుగుబిండి, అతిశయము, ఎగయుట, అతిక్రమించిన నడత, నలుగుపెట్టుట, వృద్ధియగుట, రాపిడి. విణ. అతిశయించినది
ఉద్వసించు. స. స. క్రి. పూజానంతరము దేవతాదులను స్వస్థానమునకుజేర్చు
ఉద్వహ. స. వి. కూతురు
ఉద్వహనము. స వి. పైకిఎబట్టుట, పెండ్లియాడుట, భరించుట, లేపికొనిపోవుట
ఉద్వహము. స. వి. వివాహము, ఒకానొకవాయువు
ఉద్వహించే. స. స. క్రి. పైకిఎబట్టు, మోచే, ధరించు, పట్టుకొను, పెండ్లియాడు, ఎత్తిపట్టుకొను
ఉద్వహుడు. స. వి. పితృదేవతలనరకమునుండి రక్షించువాడు, కొడుకు. విణ. పైకెత్తువాడు, వంశమును వృద్ధినొందించువాడు
ఉద్వాంతము. స. విణ. క్రక్కబడినది, భేదించి పైకివచ్చినది. వి. మదమడిగిన యేనుగు
ఉద్వానము. స. వి. ప్రాయిష్ట
ఉద్వాపనము. స. వి. శేవగొట్టుట, తొలగించుట, చంపుట, పూజానంతరము దేవతాదుల స్వస్థానము చేర్చుట
ఉద్వాసము. స. వి. ఉద్వాసనము. విణ. గృహాదులనుండి వెడలినది, ప్రవాసమనసున్నది
ఉద్వాసించే. స. స. క్రి. వెడలగొట్టు
ఉద్వాసనముచేయు = ఉద్వాసించు
ఉద్వాహనము. స. వి. పెండ్లాడుట, ఎత్తుట, చింత, పెండ్లిచేయుట, తోడుట, స్థలాంతరమునకు తీసికొనిపోవుట. విణ. పైకెత్తునది, తోడునది [మోయుట
ఉద్వాహము. స. వి. పెండ్లి, పైకెత్తుట,

ఉద్వాహిని. స. వి. స్త్రీ
ఉద్విగ్నము. స. విణ. వెఱపునొందినది, చింతగలది, దుఃఖమునొందినది
ఉద్వీక్షణము. స. వి. మీఁదుచూచుట, చూపు, కన్ను, చూచుట
ఉద్వృత్తము. స. విణ. గర్వించినది, దుష్ప్రవర్తనముగలది, పైకెత్తఁబడినది, కలఁతనందినది, అధికమైనది
ఉద్వృత్తి. స.వి. ఉద్ధతి, గర్వము, దుష్ప్రవర్తనము. కలఁత, ఆధిక్యము, ఎగిరిపడుట, పైకెత్తుట
ఉద్వేగము. స. వి. ఉద్విగ్నంచేట, భయము, చమత్కారము, పోఁక (పందు,చెక్క) కలఁతనందిన మనస్సు, వడఁకు, విరహవ్యథ. విణ. వేగముగాఁ బోవునది, నిశ్చలమైనది, మెల్లఁగాఁబోవునది
ఉద్వేగించు. స. ఆ. క్రి. వ్యాకులపడు, భీతిల్లు
ఉద్వేగి. స. విణ. ఉద్వేగముగలవాఁడు
ఉద్వేగిల్లు.స. ఆ. క్రి. భీతిల్లు, వ్యాకులపడు
ఉద్వేజకము. స. విణ. చిత్తచాంచల్యము గలిగించునది, దుఃఖించునది, భీతిచెందించునది
ఉద్వేజనము. స. వి. వెఱపు, చింత, దుఃఖము, విరహవ్యథ, భయము, భయపెట్టుట, కలఁత, కలఁతపెట్టుట. విణ. భయపెట్టునది, కలఁచునది
ఉద్వేజితము. స. విణ. వెఱపింపఁబడినది, కలఁపఁబడినది
ఉద్వేలము. స. విణ. గట్టుదాఁటి ప్రవహించునది, మేరమీఱునది, అధికము
ఉద్వేల్లితము. స. విణ. కదల్పఁబడినది
ఉద్వేష్టనము. స. వి. చుట్టుకొనుట
ఉద్వేష్టితము. స. విణ. చుట్టుకొనఁబడినది
ఉద్వోఢ. స. వి. వివాహమాడినవాఁడు, భర్త
ఉద్ధానము. స. వి. భ్రాయ్యి [బ్రదుకు
ఉనికి. దే. వి. ఉండుట, స్థితి, నివాసము, ఉనికిపట్టు. దే. వి. నివాసగృహము, ఇల్లు
ఉను. దే. సముచ్చయము, వినను
ఉనుకువ. దే. వి ఉనికి, వాసము [సించు
ఉనుకువగొను. దే. ఆ. క్రి. ఉండు, నివ
ఉనుచు. దే. స. క్రి. ఉంచు, ఉండఁజేయు
ఉన్కి. దే. వి. ఉనికి
ఉన్నతము. స. విణ. పొడవైనది, ఎత్తఁబడినది. వి. ఉన్నతి
ఉన్నతి. స వి. పొడువు, వృద్ధి, ఉచ్చస్థితి
ఉన్నతిల్లు. స. అ. క్రి. మిక్కుటమగు
ఉన్నద్ధము.స.విణ. కట్టఁబడినది, పెంచఁబడినది
ఉన్నమనము. స. వి. పైకెత్తుట
ఉన్నమితము. స. విణ. పైకెత్తఁబడినది, పొడిగింపఁబడినది
ఉన్నము. స. విణ. కడిసినది
ఉన్నయము. స. వి. పైకెత్తుట, ఓడఁదీయుట, ఎత్తు, ఓహా. రూ. ఉన్నాయము
ఉన్నరూపు. దే. వి. యథార్థము
ఉన్నవాఁడు. దే. విణ ఉన్నట్టివాఁడు, ఆఢ్యుఁడు
ఉన్నాయము. స. వి. ఉన్నయము
ఉన్నాహము. స. వి. పుల్లసీళ్లు, తరవాణి, కట్టుట, పైకుబికియున్నది, నిక్కుట
ఉన్ని. త. వి. గొఱ్ఱెబొచ్చు
ఉన్నగాఁడు. దే. వి ఉన్మత్తుఁడు
ఉన్నిద్రము. స. విణ. మేలుకొన్నది. పరిసినది, ఎచ్చరికగలది
ఉన్నె. దే. ఆ. క్రి. ఉండుమా
ఉన్నే = ఉన్నె

ఉన్మంథనము. స. వి. కదలించుట, చెంపుట. చూ. ఉన్మథనము

ఉన్మంథము. స. వి. చిలుకుట, చెంపుట

ఉన్మంథితము. స. విణ. కదలింపఁబడినది

ఉన్మత్తము. స విణ. వెఱ్ఱెత్తినది, మత్తు గలది, గర్వించినది, పిశాచాదులచే నావేశింపఁబడినది. వి. ఉన్మత్తక†

ఉన్మత్తుడు. స. విణ. వెఱ్ఱివాఁడు

ఉన్మథనము. స. వి. కదలించుట, కలఁచుట, మర్దనము, పీడించుట, చంపుట. విణ. కదల్చునది, మథించునది, చంపునది, మర్దించునది, పీడించునది [కలది

ఉన్మదనము. స. విణ కామోద్రేకము

ఉన్మదము. స. వి. వెఱ్ఱి, మత్తు. విణ. వెఱ్ఱియెత్తినది, మత్తెక్కినది [కలవాఁడు

ఉన్మదితుఁడు స. విణ. చిత్తభ్రమము

ఉన్మదిష్ణువు = ఉన్మదితుఁడు

ఉన్మనుఁడు. స. విణ. ఊర్కొనఁగలవాఁడు, అన్యమనస్కుఁడు, వ్యాకులచిత్తుఁడు

ఉన్మాథము. స. వి. ఉన్మదనము, జంతువులను బట్టుబోను, చెంపుట. విణ. ఉన్మథనము

ఉన్మాథుఁడు. స. విణ చెంపువాఁడు

ఉన్మాదకుఁడు. స. విణ. వెఱ్ఱివాఁడు

ఉన్మాదనము. స.వి. మన్మథునిశరవిశేషము విణ. వెఱ్ఱియెత్తించునది, మత్తెక్కించునది

ఉన్మాదము. స. వి. చిత్తవిభ్రమము, అలంకారశాస్త్రమున సంచారిభావములలో నొకటి

ఉన్మాది. స. విణ. ఉన్మాదముకలవాఁడు

ఉన్మానము. స. వి. కొలుచుట, తూచుట, తూము, ఒక తులామానము

ఉన్మార్గము. స. వి. వెడ్డనడక, కష్టస్థితి

ఉన్మార్జనము. స. వి. తుడిచివేయుట

ఉన్మార్జించు. స. స. క్రి. తుడిచివేయు

ఉన్మిశ్రితము. స.విణ. కొలువఁబడినది, తూచఁబడినది

ఉన్మిషి. స. వి. ఉన్మేషము [సించినది

ఉన్మిషము. స. వి. వికాసము విణ. వికసించినది

ఉన్మిషితము. స. విణ. వికసించినది, తెఱవఁబడినది. వి. వికాసము, చూపు, తెఱచుకొనుట

ఉన్మీలనము. స. వి. వికసించుట, కన్ను తెఱచుట, బయలగుట, రంగువేయుట

ఉన్మీలితము. స. విణ. వికసించినది, తెఱవఁబడినది, బయలుపెట్టఁబడినది, రంగువేయఁబడినది. వి. ఉన్మీలనము, ఒకానొకయర్థాలంకారము

ఉన్ముఖము. స.విణ. పైకిచూచునది, ఎదురుచూచునది, సిద్ధమైనది, పలుకునది

ఉన్ముద్రము. స. విణ. వికసించినది, తెఱచుకొన్నది

ఉన్ముద్రించు. స. స. క్రి. వెల్లడిచేయు

ఉన్మూలనము. స. వి. వేరుతోఁ బెల్లగించుట, పూర్తిగ నాశముచేయుట

ఉన్మూలము. స. విణ. వేరు తెగినది. స. విణ. పైకివచ్చిన వేరుగలది, మొదలంట నాశమైనది [నశింపఁజేయు

ఉన్మూలించు. స. వి. క్రి. పెల్లగించు,చంపు, ఉన్మూలితము. స. విణ. వేరుత్రెంపఁబడినది, నాశముచేయఁబడినది

ఉన్మేష. స. వి. ఉన్మేషము

ఉన్మేషణము. స. వి. ఉన్మేషము

ఉన్మేషము. స. వి. కన్నువిచ్చుట, వికాసము, తెలివి, కాంతి, మెలఁకువ, స్ఫురణము, ప్రకటనము, అభివృద్ధి

ఉన్మేషి. స. విణ. వికసించునది, తెలియు గొనియుండునది, ప్రకాశించునది

ఉన్మేషించుట. స. వి. వికసించుట [చుట

ఉన్మోచనము. స. వి. కట్టువిప్పుట, విడిపిం

ఉప. స. అవ్య. (సమాసపూర్వపదముగా నుండి క్రియాయర్థములిచ్చును.) దగ్గఱ నున్నది. చిన్నది, అధికము, సదృశము

ఉపకంఠము. స. అవ్య. సమీపము, దగ్గఱ. విణ. దగ్గఱనున్నది. వి. పాలిమేర, ఆశ్వగతులలో నొకటి, సమీపమునఁ గలకాలము, దగ్గఱనున్న దేశము

ఉపకథ. స. వి. కథలో వచ్చుకథ

ఉపకరణము. స. వి. సాధనము, పనిముట్టు, రాజాదులచత్రాదిచిహ్నము,ఉపయోగ పడుట [ఒదవు

ఉపకరించు. స. అ. క్రి. ఉపయుక్తమగు,

ఉపకర్ణనము. స. వి. విసుట

ఉపకర్ణిక. స. వి. వదంతి

ఉపకర్త. స. విణ. మేలుచేయువాఁడు, కార్యసాధనమున కనుకూలుఁడు

ఉపకారము. స. వి. మేలు

ఉపకారి. స. విణ. ఉపకర్త

ఉపకారిక. స. వి. ఉపకారముచేసెడు స్త్రీ, డేరా, రాజుల విడిదియిల్లు, ఉక్కొఱ్ఱి, మేడ [ఉపకరింప దగినది

ఉపకార్య. స. వి. మేడ, డేరా. విణ.

ఉపకార్యము. స. విణ మేలుచేయఁదగినది, మేలఁపొందఁదగినది

ఉపకుంచిక. స వి. నల్లజీలకఱ్ఱి, సన్నయేలకులు, మైలతుత్థము

ఉపకుర్వాణుఁడు. స. వి. గృహస్థధర్మము చేసిన బ్రహ్మచారి. విణ. ఉపకర్త

ఉపకుల్య. స. వి. పిప్పలివెట్టు?, పిల్లకాలువ

ఉపకూజితము. స. వి. ప్రతిధ్వని, కూఁతను బట్టికూసినకూఁత. విణ. ప్రతిధ్వనించునట్లు చేయఁబడినది

ఉపకృతము. స. విణ. ఉపకరింపఁబడినది. స. వి. ఉపకారము, మేలు

ఉపకృతి. స. వి. ఉపకారము, ఒకానొక తత్సమధాతువు కర్తృమధాతుగణములు మూఁడింటిలో నొకటి. విణ. ఉపకారము పొందినవాఁడు

ఉపక్షిప్తము. స విణ. సిద్ధముచేయఁబడినది, ఉంపఁబడినది, తగినది

ఉపక్రంత. స. విణ. ఉపక్రమించువాఁడు

ఉపక్రమణము. స. వి. దగ్గఱపచ్చుట, పూనుట, ప్రారంభము, చికిత్స [క్రమణి

ఉపక్రమణిక.స.వి పీఠిక, భూమిక. రూ.ఉప

ఉపక్రమము. స. వి. ప్రారంభము, పరాక్రమము, దగ్గఱపచ్చుట, సామాద్యుపాయము,మంత్రిజపరీక్ష,చికిత్స,ఉపక్రమణిక, (వేదాంత.) హేతువాదము

ఉపక్రమించు. స. స., అ. క్రి. మొదలు పెట్టు [ప్రారంభింపఁబడినది

ఉపక్రాంతము. స. విణ. విశాలమైనది,

ఉపక్రియ. స. వి. ఉపకారము, సహాయక్రియ (వ్యా.)

ఉపక్రీడ. స. వి. ఆటకొనుచోటు

ఉపక్రోశము. స. వి. నింద, దూఱు. రూ. ఉపక్రోశము

ఉపక్వణము. స. వి. వీణానాదము

ఉపక్వాణము. స. వి. ఉపక్వణము

ఉపగతము. స. విణ. అఁగీకరింపఁబడినది, లభించినది, గణించినది, దగ్గఱపచ్చినది, తెలియఁబడినది, ప్రాప్తము, స్వీకరింపఁబడినది. వి ప్రాప్తి, జ్ఞానము,అఁగీకారము, స్వీకృతి

ఉపగతి. స. వి. స్వాప్తి, సమ్మతి, దగ్గఱకు వచ్చుట, జ్ఞానము, స్వీకృతి

ఉపగతుఁడు. స. విణ. పొందినవాఁడు

ఉపగమము. స. వి. అంగీకారము, సమీపించుట, ఉపగతి [దేశము

ఉపగిరి. స. వి. పర్వతసమీపమందున్న

ఉపగీతి. స. వి. గానము, స్తోత్రము, చపలాకందమువాయను నడచు నొకానొక పద్యము [యుండు

ఉపగురువు. స. వి. సహాయోపాధ్యా

ఉపగూఢము. స. విణ. కౌగిలింపఁబడినది, దాఁచఁబడినది, పట్టుకొనఁబడినది

ఉపగూహనము. స. వి. ఆలింగనము దాఁచుట

ఉపగ్రహము. స. వి. ఉపయోగము, చెలిబంది, ఆటంకము, ఆసూహల్యము, గ్రహసమానమైనది, సుధి సూర్యాదిగ్రహణము [మతి

ఉపగ్రాహము. స. వి. ఉపన, కానుక, బహు

ఉపగ్రాహ్యము. స. వి. కానుక, సమీపమునందుకొనఁదగినది, కానుక గానిచ్చుటకుతగినది [రోగము, ఆపకృతి

ఉపఘాతము. స. వి. దెబ్బ, బాధ, నాశము, ఉపఘృష్టము, స. విణ. ప్రతిధ్వనిగలది, మ్రోఁగునది

ఉపఘ్నము. స వి. సమీపాశ్రయము, స్త్రీకుడుముయ్య, ఆధారము [ఎత్తు

ఉపచయము. స. వి. వృద్ధి, పాడవు, స్రోగు,

ఉపచరము. స. వి. ఉపచరించుట, చికిత్స చేయుట, దగ్గఱకువచ్చుట

ఉపచరణము. స. వి. గోమహిష్యాది గర్భగ్రహణము, చెడ

ఉపచరించు.స.క్రి.సమ్మానించు, సేవించు, బోధించు, ఉపచారము చేయించు

ఉపచరితము. స. విణ. సమ్మానింపఁబడినది, సేవింపఁబడినది, బోధింపఁబడినది

ఉపచరితుఁడు.స. విణ. సేవింపఁబడినవాఁడు

ఉపచర్య. స వి. సేవ, చికిత్స

ఉపచాయ్యము. స. వి. యాగాగ్నియందు ఉపయోగింపఁదగిన పేరు

ఉపచారము. స. వి. సమ్మానము, సేవ, లంచము, పూజ.చుట, మర్యాదగా మాటలాడుట, అంజలి, చికిత్స, వాడుక, పుష్పసమర్పణము, ప్రార్థనము, ఒకదానియందుండు ధర్మమును మఱియొకదానియం దారోపించుట. పరప్రీతికై యసత్యభాషణము, దగ్గఱుట

ఉపచితము. స. విణ. కాలినది, కూడఁబెట్టినది, వృద్ధిపొందింపఁబడినది, పూయఁబడినది, కుదురుపడినది

ఉపచితి. స. వి. సమూహము, ఎత్తు, వృద్ధి

ఉపచిత్ర.స.వి.ఎలుకచేడెమొక్క†, చిత్రపు సమీపనక్షత్రము, ఒకానొకపృక్షము

ఉపచ్యవము. స. వి. ఇంటిలోనుండి గదిలోనికిఁ బోవుట, సంభోగార్థమై సమీపించుట

ఉపజననము. స. వి. అభివృద్ధి

ఉపజనము. స. విణ. ఆధికము, చేర్చఁబడినది. వి. పుట్టుక

ఉపజల్పనము. స. వి. సంభాషణము. బ.

ఉపజాతి. స. వి. జాతిలోఁజేరినభాగము, గీతాదిపద్యములు

ఉపజాపకము. స. వి. రాజద్రోహముచేయునది [వాఁడు

ఉపజాపకుఁడు. స. విణ. భేదము పుట్టించు

ఉపజాపము. స. వి. భేదోపాయము, కలహించు మని చెవిలోఁజెప్పి దురోభ్రధన చేయుట

ఉపజాప్యము = ఉపజాపము

ఉపజిహ్వా. స. వి. కొండనాలుక, ఒకా నొకరోగము

ఉపజిహ్విక. స. వి. కొండనాలుక, ఒకా నొకరోగము

ఉపజీవనము. స. వి. ఉపజీవిక

ఉపజీవి. స. విణ. ఒకరినానుసరించి జీవించు వాఁడు [జీవించు

ఉపజీవించు స. స. క్రి. ఒకరినాశ్రయించి

ఉపజీవిక. స. వి. జీవనోపాయము, ఒకరి నాశ్రయించి జీవించుట

ఉపజీవికత్వము. స. వి. జీవనము. బ్రదుకు, జీవనోపాయము

ఉపజీవిత = ఉపజీవిక

ఉపజీవ్యుఁడు. స. వి. పోషకుఁడు

ఉపజ్ఞ. స. వి. పరుల యుపదేశము లేక తనంతటనే మొట్టమొదట పుట్టెడు జ్ఞానము

ఉపతపనము. స. వి. తపింపఁజేయుట. విణ. తపింపఁజేయునది, బాధించునది

ఉపతపించు. స. అ. క్రి. దుఃఖపడు, అసూయపడు

ఉపతప్త. స. వి. రోగము, వేడిమి. విణ. మిక్కిలి తపింపఁజేయునది

ఉపతప్తము. స. విణ. కాఁగినది, బాధింపఁ బడినది, రొందర [రోగము, పీడ

ఉపతాపము. స. వి. సంతాపము, బాధ,

ఉపతాయి. దే. వి. మల్లవిజ్ఞానము

ఉపదిష్యము. స. వి. పుష్యమినక్షత్రము నకు సమీపమునందుండు నది-పునర్వసు, ఆశ్లేష [కొండచేరువనేల

ఉపత్యక. స. వి. పర్వతసమీపభూమి,

ఉపద. స. వి. కానుక, కానుకగానిచ్చు ద్రవ్యము, లంచము

ఉపదంశము. స. వి. ఊరుఁగాయ, కొఱుకు రోగము, సంజ్ఞకొనువస్తువు, కొఱుకుట, మునగ†, ఏఱువంగ†

ఉపదర్శకుఁడు. స. విణ. గప్పుజరుగకుండఁ గనిపెట్టువాఁడు, చూపువాఁడు, బోధించువాఁడు [నము

ఉపదర్శనము. స. వి. వ్యాఖ్యానము, పెత్త

ఉపదర్శి. స. విణ. యజ్ఞసాక్షి

ఉపదానము. స. వి. కానుక, లంచము

ఉపది. స. వి. బదనిక†, చెదపురుగు

ఉపదిశ. స. వి. విదిక్కు

ఉపదిష్టము. స. విణ. ఉపదేశింపఁబడినది, ఇట్టివని తెలుపఁబడినది. వి. ఉపదేశము

ఉపదేశకుఁడు. స. విణ. ఉపదేశించువాఁడు, బోధించేవాఁడు

ఉపదేశనము. స. వి. ఉపదేశించుట

ఉపదేశము. స. వి. మంత్రాదులుపదేశించేట, చేర్పాట, హితవచనము, విధివాక్యము

ఉపదేశించు. స. స. క్రి. ఉపదేశముచేయు

ఉపదేశి. స. విణ. ఆలోచన చెప్పువాఁడు, బోధకుడు

ఉపదేష్ట. స. విణ. ఉపదేశకుఁడు

ఉపదేహిక. స. వి. చెదపురుగు

ఉపదోహము. స. వి. పాలకుండ, ఆవుచేను మొన [వాని, కష్టము

ఉపద్రవము. స. వి. దేశోపద్రవము, పీడ,

ఉపద్రవి. స. విణ. బాధకుఁడు, ఉపద్రవము చేయువాఁడు

ఉపద్రవ్యములు. స. వి. బ. ఒకవస్తువు నుత్పత్తిచేయునపుడు దాని ననుసరించినయికరోత్పత్తులు, అనుగతోత్పత్తులు

ఉపద్రష్ట. స. విణ. కార్యములను విచారించుకొనువాఁడు. వి. ఒకానొకబుల్వికు

ఉపధ. స. వి. మంత్రి మొదలగు నుద్యోగ ములకై పరీక్షించుట, (వ్యాకరణమున) కడపటి యక్షరమునకు ముందున్న యక్షరము, మోసము, ఉపాయము

ఉపధర్మము. స. వి. పాషండధర్మము

ఉపధానము. స. వి. తలగడ, విషము, స్నేహము, స్థాపనము, విశేషము

ఉపధాపనము. స. వి. పెంబడించుట, మన నము చేయుట [డించు

ఉపధాపించు. స. స. క్రి. పరుగుత్తు, పెంబ

ఉపధి. స. వి. కపటము, భయము, రథ చక్రము, మిష, ఉన్నవస్తువు నింకొక విధముగా బ్రకటించుట

ఉపధూపితము. స. విణ పొగవేయబడి నది, చావు సమీపించినది, సంతాపము గలది. వి. మృత్యువు [నది

ఉపధ్వస్తము. స. విణ. నాశముచేయబడి

ఉపధ్మానము. స. వి. పెదవి

ఉపధ్మానీయము. స. విణ. పెదవియందుఁ బుట్టినది. వి. పత్రములకు ముందునిలిపెడు విసర్గ [భాగము

ఉపనగరము. స. వి. పేట, నగరమందలి

ఉపనతము. స. విణ. కదిసినది, వంచేబడి నది, సంభవించినది, వంగినది

ఉపనయనము. స. వి. వడుగు, దగ్గఱకుఁ దెచ్చుట, అర్పించుట

ఉపనయము. స. వి. ఉపనయనము, పొం దుట, ఉపయోగించుట

ఉపనామము. స. వి. ఇంటిపేరు

ఉపనాయనము. స. వి. ఉపనయము. రూ. ఉపనాయము

ఉపనాహము. స. వి. గాయమునకు వేయు మందు, మూట, వీణాదులకంచిచుట్టెడు బిరడ

ఉపనిధి. స. వి. పెప్పక చూపక దాఁచి పెట్టినసొమ్ము

ఉపనిషత్తు. స. వి. వేదాంతగ్రంథము, ధర్మము, బ్రహ్మజ్ఞానము, రహస్యము

ఉపనిష్క్రమము. స. వి. రాజమార్గము. రూ. ఉపనిష్క్రమము

ఉపనీతుడు, స. విణ. పడుగైనవాఁడు, సమీపమునకుఁ దేబడినవాఁడు, పొందఁ బడినవాఁడు [చ్చోటు

ఉపనృత్యము. స. వి. నాట్యముచేయు

ఉపనేత. స. వి. ఆచార్యుఁడు. విణ. వడుగు చేయువాఁడు

ఉపనేతవ్యుఁడు. స. విణ. ఉపనయనార్హుఁడు

ఉపనేయుఁడు. స. విణ. దగ్గఱకుఁ దేదగిన వాఁడు, ఉపనయనార్హుఁడు

ఉపన్యసించు. స. స. క్రి. ఉపన్యాసము చేయు, చెప్పు, వివరించు

ఉపన్యాసము. స. వి. దేనినిగుఱించియైనను విస్తరించి చెప్పుట, దగ్గఱఁ బెట్టుట, ఇల్లడయిడుట, వేదాంతవిచారము

ఉపన్యాసకుఁడు. స. విణ. ఉపన్యాసము చేయువాఁడు. రూ. ఉపన్యాసి

ఉపపట్టణము. స. వి. పేట

ఉపపతి. స. వి. జారుఁడు, అంకుమగఁడు

ఉపపత్తి. స. వి. కలిమి, అనుకూలము, కారణము, అంతము, పుట్టుక, దృష్టాం తము, ఉపాయము, సిద్ధి, ముగియిక, సంగతి, సాహాయ్యము, యుక్తి

ఉపపత్ని. స. వి. ఉంచేకొన్నభార్య

ఉపపన్నము. స. విణ. ఉపపత్తిగలది, పుట్టి నది, ధనవంతము, యుక్తియుక్తము

ఉపపన్నుఁడు. స. వి. భాగ్యవంతుఁడు

ఉపపాతకము. స. వి. మహాపాతకములకుఁ దగ్గినపాతకము

ఉపపాతము. స. వి. ఆపాయము, ఆపద

ఉపపాదకము. స.విణ. కలిగించేవాడు, యుక్తముగా చెప్పువాడు, ఉపపత్తికలదిగా నొనరించువాడు

ఉపపాదనము. స. వి. కలిగించేట, వివరించిచెప్పుట, యుక్తియుక్తముగా సమర్థించుట, ఇచ్చుట [చెప్పు

ఉపపాదించు. స.గ.క్రి. కలిగించు. తెలుపు,

ఉపపాదితము. స. విణ. కలిగింపబడినది, సమర్థింపబడినది, చక్కగా ప్రతిపాదింపబడినది

ఉపపాలనము. స. వి. పోషించుట, పెంచుట

ఉపపురాణము. స. వి. పురాణముకంటె తక్కువది, (వ్యాసేశర ఋషిప్రోక్తములగు పదునెనిమిదింటికి పేరు.)

ఉపప్రదానము. స. వి. కానుక, లంచము

ఉపప్లవము. స. వి. చంద్రాదిగ్రహణము, ఉపద్రవము, భయము, విఘ్నము, ఊర్ధ్వపాతమున్నగు నుత్పాతము, రాహుగ్రస్త, నీటిపైకేలుట, దగ్గఱనుండుట

ఉపప్లావి. స. విణ. బాధనొందినవాడు

ఉపప్లావ్యము. స. వి. మత్స్యదేశమందలి నగరము. విణ. పీడింపదగినది

ఉపబర్హము. స. వి. తలగడ, పీడించుట. రూ. ఉపబర్హణము

ఉపబలము. స. వి. సహాయము

ఉపబృంహణము. స వి. సంపుష్టి

ఉపబృంహితము. స. విణ. చేకూడిపుష్టిపొందినది

ఉపభుక్తము. స. విణ. అనుభవింపబడినది, కొలబడినది, ఉపయోగింపబడినది

ఉపభృత్తు. స. వి. సుగ్గేదము

ఉపభోగము. స. వి. అనుభవము, వినియోగము, విషయసుఖము, ఆస్వాదనము, భుక్తపఱచుకొనుట

ఉపభోగించు. స. స. క్రి. అనుభవించు

ఉపభోగ్యము. స. విణ. అనుభవింపదగినది

ఉపమంథని. స. వి. నిష్పకలియతీసెడికఱ్ఱ

ఉపము. త. వి. ఉపాయము

ఉపము. స. వి. ఒక అర్థాలంకారము, పోలిక, పోల్చదగిన చంద్రుడుమొదలైనవి. ఒక ప్రమాణము. విణ. సమానము

ఉపమర్దనము, స. వి. పిలుపు ఖుజ్జగింపు

ఉపమరి. త. వి. ఉపాయశాలి

ఉపమాత. స. వి. చాది, తల్లితో సమానురాలు. విణ. ఉపమించేవాడు, ఉపమానము చెప్పెడివాడు

ఉపమానము. స. వి. పోలిక, పోల్చదగిన చంద్రుడు మొదలైనవి, తర్కశాస్త్రమునఁగల ప్రమాణములలో నొకటి

ఉపమించు. న. స. క్రి. పోల్చు, పోలు

ఉపమితము. స. విణ. పోల్చబడినది

ఉపమితి. స. వి. ఉపమానము

ఉపమేయము. స. విణ. పోల్చదగినది. వి. పోలికయందలి విషయము [కారము

ఉపమేయోపము. స. వి. ఒక యర్థాలం

ఉపయంత. స. వి. మగడు, భర్త. విణ. ఆజ్ఞాపించువాడు [బాధనసాధనము

ఉపయమనము. స. వి. ఉపయమము,

ఉపయమము. స. వి. పెండ్లి, కట్టుపాటు

ఉపయాచితము. స. వి. మ్రొక్కుబడి సొమ్ము

ఉపయాచితము. స. వి. యాచన. విణ. యాచింపబడినది. అభీష్టసిద్ధికై దేవతకలకీయబడినది

ఉపయాతము. స. వి. వచ్చుట, తిరిగి వచ్చుట. విణ. వచ్చినది, తిరిగివచ్చినది

ఉపయానము. స. వి. సమీపించుట

ఉపయామము. స. వి. పెండ్లి

ఉపయుక్తము. స. విణ. అనుకూలమైనది, సరిపడినది, కూర్చఁబడినది, న్యాయమైనది, ఉపయోగింపఁబడినది, తగినది

ఉపయోగత. స. వి. అర్హత, ఉపయోగము

ఉపయోగము. స. వి. ఆనుకూల్యము, ఒదవుబడి, వాడుక, అనుభవించుట, లాభము

ఉపయోగి. స. విణ. ఉపయోగపడునది, ఉపయోగపడఁజేయునది

ఉపయోగించు. స. అ. క్రి. సరిపడు, ఒదవు. స. క్రి. వాడుకొను, అనుభవించు, భక్షించు [నుపేసి బండికట్టుట

ఉపయోజనము. స. వి. గుఱ్ఱమునకు సామా

ఉపరంధ్రము. స. వి. మృగముల పెనుక శాలిమూలమునకును ప్రక్కకును నడిమిచోటు

ఉపరక్తము. స. విణ. బాధింపఁబడినది, గ్రహణము కలిగినది, రంగు వేయఁబడినది

ఉపరక్తుఁడు. స. విణ. రాహువుచేఁ బట్టఁబడినవాఁడు, భిన్నుఁడు, శరీరపీడ గలవాఁడు

ఉపరక్షణము. స. వి. పెత్తములవారు సందడి లేక తొలగించుట

ఉపరతము. స. విణ. ఉడిగినది, మరణించినది, మరలినది, విరక్తినందినది. వి. ఉపరతి

ఉపరతి. స. వి. నిలుపుదల, పురుషాయితము, ఈప్సిత, బుద్ధి, చావు, ఇంద్రియనిగ్రహము

ఉపరశ్య. స. వి. పుంత, చిన్నదారి

ఉపరమము స. వి. ఉడుగుట, విషయనిరసనము, చావు, మరలుట

ఉపరసము. స. వి. మందులో చేర్చఁబడు అనుపానరసము

ఉపరాగము. స. వి. గ్రహణము, వ్యసనము, అన్యాయము, ఎఱుపు, నింద, దుఃఖము

ఉపరామము. స. వి. నిలుపుదల

ఉపరి. స. అవ్య. పైని, మీఁద, తరువాత

ఉపరితలము స. వి. మీఁదిభాగము

ఉపరుద్ధము. స. విణ. అడ్డగింపఁబడినది, ఆవరింపఁబడినది, పీడింపఁబడినది, చెఱపఁబడినది

ఉపరోధకము. స. వి. పనుకట్టిల్లు. విణ. ప్రతిబంధకము, ఆవరించునది, మొట్టడించునది [ఆవరించుట, బంధించుట

ఉపరోధము. స. వి. అడ్డగింత, మొట్టడి,

ఉపరోధించు. స. స. క్రి. అడ్డగించు

ఉపల. స. వి. పాత్రము, గులకరాయి, కల్వపుగుండు [తెలిసికొనుట

ఉపలంభము. స. వి. అనుభవము, పొందుట,

ఉపలక్షణము. స. వి. ఒకదాని నుద్దేశించి చెప్పినది, సామాన్యధర్మముచే తదితర స్థలములయందును ప్రవర్తించుట, గుర్తు, సూచన

ఉపలక్షించు. స. స. క్రి. చూచు

ఉపలక్షితము. స. విణ. చూడఁబడినది, ఊహింపఁబడినది, కూడియున్నది

ఉపలబ్ధము. స. విణ. పొందఁబడినది, తెలియఁబడినది

ఉపలబ్ధి. స. వి. బుద్ధి, తెలివి, ప్రాప్తి

ఉపలము. స. వి. రాయి, రత్నము, మేఘము

ఉపలాలనము. స. వి. ఋజ్జగము
ఉపలాలించు. స. స. క్రి. ఋజ్జగించు
ఉపలాలితము. స. విణ. ఋజ్జగింపఁబడినది
ఉపలింగము. స. వి. అరిష్టసూచకమగు భూకంపము మొదలగు ఉపద్రవము
ఉపలిప్తము. స. విణ. అలుకఁబడినది, పూయఁబడినది
ఉపలేపనము. స. వి. అలుకుట, పూయుట, రాచుట, పైవానికుపయోగించువస్తువు
ఉపలేపము = ఉపలేపనము
ఉపవదమగు. దే. అ. క్రి. మేలుకొను, మెలఁకువగను
ఉపవదము. దే. వి. మేలుకొనుట
ఉపవనము. స. వి. పెంచిన తోట, ఉద్యానము. అవ్య. వనసమీపమున [చెప్పుట
ఉపవర్ణనము. స. వి. విశదముగ వివరించి
ఉపవర్తనము. స. వి. దేశము, మండలము, వ్యాయామరంగము, ప్రదేశము
ఉపవసథము. స. వి. గ్రామము, యాగము నకు ముందుదినము [నము లేకుండు
ఉపవసించు. స. అ. క్రి. పస్తుండు, భోజ
ఉపవస్త. స.విణ. ఉపవాసము చేయువాఁడు
ఉపవస్తవము. స. వి. పస్తు, భోజనము చేయ కుండుట
ఉపవాసకుఁడు. స.విణ. ఉపవసించువాఁడు
ఉపవాసము=ఉపవస్తము. రూ. ఉపవాసనము
ఉపవాసి. స. విణ. ఉపవాసకుఁడు
ఉపవాహ్యము. స. వి. రాజెక్కిడి ఏనుఁగు. విణ. రాజాదు లెక్కఁదగినది
ఉపవిలోకనము. స. వి. చూచుట
ఉపవిష. స. వి. ఆలివస
ఉపవిష్టుఁడు. స. విణ. కూర్చుండినవాఁడు
ఉపవీతము. స. వి. సవ్యముగా వేసికొన్న జంధెము
ఉపవీతి. స.విణ. ఉపవీతము ధరించినవాఁడు
ఉపవేదము. స. వి. వేదతుల్యములగు ఆయుర్వేదము మొదలగునవి
ఉపవేశము. స. వి. కూర్చుండుట
ఉపవేశించు. స. అ. క్రి. కూర్చుండు
ఉపవేష్ట. స.విణ. కూర్చుండియున్నవాఁడు
ఉపశమనము = ఉపశమము
ఉపశమము. స. వి. శాంతి, నెమ్మది, ఇంద్రియనిగ్రహము, ఆకసళించుట, ఓర్పు
ఉపశమించు. స. అ. క్రి. తగ్గు, శాంతించు, ఆడఁగు. స. క్రి. శాంతింపఁజేయు, అణఁచు. రూ. ఉపశమియించు
ఉపశమిల్లు. స. అ. క్రి. చల్లారు, ఆడఁగు, నశించు
ఉపశయము. స. వి. మృగములను బట్టుటకై దాఁగియుండెడు కల్లము, మాటు, ప్రక్కన బరుండుట, రోగమును ఉపశమము గావించుట. విణ. ప్రక్కను బరుండునది. అవ్య. చేలిదగ్గఱ
ఉపశల్యము. స. వి. గ్రామసమీపప్రదేశము, పొలిమేర [నది
ఉపశాంతము. స. విణ. ఉపశమమునొందిన
ఉపశాంతి. స. వి. ఉపశమనము
ఉపశాఖ. స. వి. పిల్లకొమ్మ, కైమ్మ
ఉపశాయము. స. వి. శ్రావలివారు వంతుల ప్రకారము పండుకొనుట, పరుస
ఉపశిక్షణము. స. వి. చక్కఁగా విద్య నేర్పుట, చక్కఁగా విద్యనేర్చుకొనుట
ఉపశిష్యుఁడు స. వి. శిష్యుని శిష్యుఁడు

ఉపశోభ. స. వి. ప్రకాశము, అలంకరణము
ఉపశోభనము. స. వి. ప్రకాశించుట, శోభింపఁజేయఁబడినవాఁడు
ఉపశోభితము. స. విణ. ప్రకాశించినది, ప్రకాశింపఁజేయఁబడినది
ఉపశోభితుఁడు. స. విణ. ప్రకాశించువాఁడు, ప్రకాశింపఁజేయఁబడినవాఁడు
ఉపశోషణము. స. విణ. ఎండునది. వి. ఎండుట
ఉపశ్రుతము. స. విణ. అంగీకరింపఁబడినది
ఉపశ్రుతి. స. వి. శుభాశుభసూచక మగు ఇతరుఁసంభాషణమును వినుట, సప్తతి, పోచిట్లు. అవ్య. వెవిదగ్గఱ
ఉపశ్లేషము. స. వి. కౌగిలి
ఉపశ్లోకించు. స. స. క్రి. స్తోత్రముచేయు
ఉపసంపన్నము. స. విణ. సమృద్ధము, చాలినది, సమీపమున నున్నది, యజ్ఞమునందు చంపఁబడినది, పక్వముచేయఁబడినది, ప్రాప్తి, కూడియున్నది, సంసిద్ధము
ఉపసంయమనము. స. వి. ఉపసంహారము, బంధనము, చక్కఁగా నియమించుట
ఉపసంవాదము. స. వి. ఒడంబడిక
ఉపసంవ్యానము. స. వి. దోవతి, కట్టుబట్ట
ఉపసంహరణము. స. వి. ఉపసంహారము
ఉపసంహరించు. స. స. క్రి. మరలించు, సంహరించు, అణఁచు, ముగించు
ఉపసంహారము. స. వి. ఏడిచిన బాణమును మరల నాకర్షించుట, సంహారము, సమాప్తి, సంకుచితముచేయుట, చంపుట. రూ. ఉపసంహృతి
ఉపసక్త. గ. విణ. ఆసపరించువాఁడు, సేవ చేయువాఁడు
ఉపసదనము. స. వి. ఉపాధ్యాయుని పాద సమీపమునఁ గూర్చుండుట, శిష్యుఁడగుట, సేవ. అవ్య. ఇంటిదగ్గఱ
ఉపసమాధానము. స. వి. రాశిగా చేర్చుట
ఉపసరము. స. విణ. ఉపచరము, సమీపించునది. వి. నిరంతరగమనము, ఎదపదనున్న స్త్రీపశువులను పురుషపశువులు చేరుట
ఉపసర్గము. స. వి. ధాతువునకు ముందు వచ్చెప్ర పర మొదఁగునవి; మారితెవులు, ఉత్పాతము, ఆపద, హాని, గ్రహణము, దుశ్శకునము, దయ్యమువట్టుట
ఉపసర్జనము. స. వి. అప్రధానము. వి. త్యాగము, ఉపద్రవము
ఉపసర్పణము. స. వి. ఉపసర్పించుట, ప్రాపు. రూ. ఉపసర్పము
ఉపసర్పించు. స. స. క్రి. ఆశ్రయించు, ప్రాపుగొను, సమీపించు
ఉపసర్య. స. వి. తొలిచోలావు
ఉపసాంత్వన (ము) స. వి ఓదార్పు, ఊఱట [గుడి
ఉపసూర్యకము. స. వి. సూర్యపరివేషము,
ఉపసృత్వము. స. వి. లాభము, భూమి మీఁద వచ్చునాదాయము
ఉపసృష్టము. స. విణ. కూడినది, విడువఁబడినది, ఉపసర్గములోఁ గూడినది
ఉపసేకము. స. వి. తడుపుట
ఉపసేచనము. స. వి. తడుపుట. విణ. తడుపునది, తడుపుటకుపయోగించునది
ఉపసేవనము. స. వి. సేవించుట, ఆరాధించుట, భోగించుట
ఉపస్కరణము. స. వి. మార్పు, నింద, రుచికలిగించుట, ఇంటిపనిముట్లు, సముదాయము

ఉపస్కరము. స. వి. సంభారము, హింస, మాన్పు, అలంకరించువస్తువు, ఇంటిపని ముట్టు, వాక్యమందలి యథ్యాహారము

ఉపస్కారము. స. వి. మార్పు, అలంకారము, సగ

ఉపస్తరించు. స. స. క్రి. అభిమంత్రించు

ఉపస్థ. స.వి. స్త్రీపురుషులరహస్యావయవము

ఉపస్థము. స. విణ. సమీపమందున్నది. వి. ఒడిమధ్యభాగము, ఆడుగుటి, మగ గుటి, ఆసనము, కటిప్రదేశము

ఉపస్థాత. స. విణ. సేవకుడు, నమ్మక కలవాడు, పరిచారకుడు

ఉపస్థానము. స. వి. చేరిక, సేవ, వాస స్థానము, దేవపూజాగృహము, పొం దుట, ఉపాసన, స్మరణ

ఉపస్థితము. స. విణ. సేవింపబడినది, స్మృ తికి వచ్చినది, కొందబడినది, చేరినది. వి. సమీపమునకు వచ్చుట, సేవ, స్మరణ [ఉపాసన, సేవ

ఉపస్థితి. స. వి. చేరిక, స్మృతి, లోచేటు,

ఉపస్నేహము. స. వి. తడుపుట

ఉపస్పర్శము. స. వి. ఆచమనము, తాకుట, స్నానము [డుది

ఉపస్త్రీ. స. వి. ఊంచుకొనబడినయాఁ

ఉపస్వేదము. స. వి. నిప్పు మొదలగువాని దగ్గఱ నుండుటవలనఁ గలిగిన వేడిమి, చెమట

ఉపహతము. స. విణ. నాశనము నొంది నది, నిందింపబడినది, చెడినది, కొట్ట బడినది, ఉపద్రవము గాంచినది

ఉపహతి. స. వి. ఉపద్రవము, నాశము, దెబ్బ, ఆడ్డగింత

ఉపహరణము. స. వి. సమీపమునకుఁ దెచ్చుట, పట్టుకొనుట, బలియిచ్చుట, వడ్డించుట, కానుకలిచ్చుట

ఉపహసించు. స. ఆ. క్రి. నవ్వు. స. క్రి. పరిహసించు, ఎగతాళిచేయు

ఉపహసితము. స. వి. ఎగతాళితోఁగూడిన నవ్వు. విణ. పరిహాసముతోఁ గూడినది

ఉపహారము. స. వి. కానుక, పూజ

ఉపహాసము. స. వి. వెక్కిరింపు, ఎగతాళి

ఉపహితము. స. విణ. ఉంచఁబడినది, కూడియున్నది, ఆరోపింపఁబడినది, అర్పింపఁబడినది

ఉపహూతము. స. విణ. పిలువఁబడినది

ఉపహూతి. స. వి. పిలుపు

ఉపాకృతము. స. విణ. ఇయ్యఁబడినది, యజ్ఞపశువుగా నొసఁగఁబడినది, చంపఁ బడినది. కానుకగానీయఁబడినది, వడ్డిం పఁబడినది

ఉపాకారము. స. వి సమీపము, ఏకాం తము, నిర్జనప్రదేశము

ఉపాకృనము. స. వి. ఆహ్వానము, నుంత్రో చ్చారణముచే దేవతాదులయాహ్వా నము

ఉపాంగము. స. వి. సుతిపోసెడిత్తి, తిలకము, చుక్క. వి. మామాంస మొదలైనవి

ఉపాంతము. స. వి. సమీపము, మూల. విణ. సమీపించినది, సమానమైనది, అంతమునకు దగ్గఱనున్నది

ఉపాంత్యము. స. విణ. కడపటిదానికి ముందున్నది

ఉపాంశువు. స. అవ్య. ఏకాంతము, రహ స్యము. వి. మంత్రమున ప్రణవము

ఉపాకరణము. స. వి. యథావిధిగా వేద మును గ్రహించుట

ఉపాకరించు. స. స. క్రి. తెచ్చు, పిలుచు, ఇచ్చు, పొందు, ఆరంభించు

ఉపాకర్మము = ఉపాకరణము

ఉపాకృతము. స. వి. యజ్ఞమునందు చం పఁబడిన పశువు, ఉపద్రవము, ఉపా కర్మము. విణ. ఉపద్రవమునందినది

ఉపాఖ్య. స. వి. నిర్వచించుట

ఉపాఖ్యానము. స. వి. ఇతిహాసము, ఒక కథాకథనమున సుదార్ఢానుసారముగా నుదువఁబడునొక కథ, చెప్పుట

ఉపాగతము. వి విణ. పొందఁబడినది, వచ్చి నది, అంగీకరింపఁబడినది, బరిగినది

ఉపాత్తము స. విణ. పొందఁబడినది, మొదలుపెట్టఁబడినది, గడింపఁబడినది. వి. మదము తగ్గినయేనుఁగు

ఉపాత్యము. స. వి. అతిక్రమణము, నాశము, వ్యతిరేకము

ఉపాదానము. స. వి. ప్రధానకారణము, భిక్షము, ఇంద్రియముల మఱలించుట, ప్రతిగ్రహము, ఆయుధారము, కార ణము

ఉపాదేయము. స. విణ. గ్రహింపఁదగినది, ఉత్తమమైనది, పొందఁదగినది, ఉపా దానకారణమునుండి పుట్టినకార్యము

ఉపాధానము. స. వి. ఉంచుట, ధరిం చుట, కప్పుట, ఆరోపించుట

ఉపాధి. స. వి. ధర్మచింత, కుటుంబపోష కము, విశేషణము, అడ్డి, కపటము, కారణము, ఉపనామము, కుటుంబ మున మిక్కిలియాసక్తిగలవాఁడు

ఉపాధ్యాయ. స. వి. ఉపాధ్యాయత్వము చేసెడి స్త్రీ [భార్య

ఉపాధ్యాయాని. స. వి. ఉపాధ్యాయుని

ఉపాధ్యాయి స. వి. ఉపాధ్యాయత్వము చేసెడిస్త్రీ, ఉపాధ్యాయునిభార్య

ఉపాధ్యాయుఁడు. స. వి. వేతనముతీసి కొని వేదమును జదివించువాఁడు, పురో హితుఁడు

ఉపానహము స. వి. చెప్పు, చెప్పులజోడు

ఉపాయనము. స. వి. కానుక, ప్రాప్తి, గురువులు మొదలైనవారి సమీపమున కుఁ బోవుట

ఉపాయము స. వి. నేర్పు, వెరవు, వడ్డి వ్యాపారము, ఉపశమము, రాజుశత్రు వులను లొంగఁదీయుట

ఉపారతము. స. విణ. సంతోషింప.జేయఁ బడినది, పనిగలిగియున్నది

ఉపారము. త. వి. కానుక, ఉపహారము, తప్పు, పాపము, మల్లబంధవిశేషము

ఉపార్జనము. స. వి. సంపాదనము

ఉపార్జించు. స. స. క్రి. సంపాదించు

ఉపార్జితము. స. విణ. సంపాదింపఁబడినది

ఉపాలంభము. స. వి. దూషణ, ఎత్తి పొడుపు. రూ. ఉపాలంభనము

ఉపాలంభించు స. స. క్రి. దూషించు, దూఱు [చెప్పఁబడినది

ఉపాలబ్ధము. స. విణ దూషింపఁబడినది,

ఉపావర్తనము. స. వి. మరలుట, సమాపిం చుట [బొర్లాడినది

ఉపావృత్తము. స. విణ. పలుమారు నేలఁ

ఉపాశ్రయము. స. వి. ప్రాపు, కటకటాలు, ఆనిక

ఉపాశ్రయించు. స. స. క్రి. సేవించు, కొలుచు, ఆశ్రయించు [నది
ఉపాశ్రితము. స. విణ. ఆశ్రయింపబడి
ఉపాశ్రితుఁడు. స. విణ. ఆశ్రయించు వాఁడు, ఆశ్రయింపబడినవాఁడు
ఉపాసంగము. స. వి. అస్థులపాది, సమీపము
ఉపాసకుఁడు స. వి. సేవకుఁడు. విణ. పూజించువాఁడు, సేవించువాఁడు
ఉపాసన. స. వి. సేవ, పూజ, మర్యాద, ధ్యానము, శరాభ్యాసము, పీఁట
ఉపాసనము = ఉపాసన
ఉపాసము. త. వి. ఉపవాసము, పస్తు
ఉపాసించు. స. స. క్రి. సేవించు, పారాయణముచేయు
ఉపాసిత. స. విణ. ఉపాసించువాఁడు
ఉపాసితము. స. విణ. సేవింపఁబడినది, చింతింపఁబడినది, పూజితము
ఉపాసీనుఁడు. స. విణ. సమీపమందుఁ గూర్చున్నవాఁడు
ఉపాస్తి. స. వి సేవ, ఉపాసనము, పూజ
ఉపాస్థి. స. వి. (ఉప+అస్థి) కోమలాస్థి, కూర్చ (ఆం. కార్టిలేజ్)
ఉపాస్యము. స. విణ. ఉపాసింపఁదగినది, సేవింపఁదగినది, చింతనముచేయఁదగినది
ఉపాహారము. స. వి. ఫలాహారము, చిఱుతిండి
ఉపాహితము. స. విణ. ఆరోపితము, కలిగింపఁబడినది, ఉంపఁబడినది, ధరింపఁబడినది. వి. తోకచిచ్చు, ఉల్కాపాతాద్యుపద్రవము
ఉపాహృతము. వి. విణ. పట్టుపడినది, పొందఁబడినది, ఈయఁబడినది
ఉపేంద్రుఁడు. స. వి. ఇంద్రునికమ్ముఁడు, విష్ణువు, కృష్ణుఁడు, వామనుఁడు
ఉపేక్ష. స. వి. అశ్రద్ధ, నిర్లక్ష్యము, ఉదాసీనత, ఒకానొకభావన, ఒకానొక యుపాయము.
ఉపేక్షకుఁడు. స. విణ ఉపేక్షించువాఁడు
ఉపేక్షణము. స. వి. ఉపేక్ష
ఉపేక్షించు. స. స క్రి. అశ్రద్ధచేయు, విడిచిపుచ్చు
ఉపేక్షితుఁడు. స. విణ. ఉపేక్షింపఁబడినవాఁడు [వాఁడు, సమీపించేవాఁడు
ఉపేత. స. విణ. ఉపాయములు పన్ను
ఉపేతము. స విణ. కూడుకొన్నది, పొందినది, పొందఁబడినది
ఉపోఢము. స. వి. పన్నఁబడినసేన, వ్యూహము. విణ. మోయఁబడినది, పన్నఁబడినది, వివాహమైనది, సమీపమునందింపఁబడినది [బచ్చలి†
ఉపోదక. స. వి. దుంపబచ్చలి†. మట్టు
ఉపోదకి = ఉపోదక
ఉపోద్ఘాతము. స. వి. పీఠిక, ఉదాహరణము, ఆరంభము, ఒకానొకసంగతి (తర్కమున) [ధైర్యముచెప్పుట
ఉపోద్బలము. స. వి. ప్రోత్సాహము,
ఉపోషణము. స. వి. ఉపవాసము, పస్తు
ఉపోషితుఁడు. స. విణ. పస్తున్నవాఁడు
ఉపోష్యము. స. విణ. పస్తుండఁదగినది. (తిథి మొ.)
ఉప్తము. స. విణ. విత్తఁబడినబీజము, గొఱిగింపఁబడినది. వి. కుంకుమము
ఉప్తి. స. వి. విత్తుట, ధాన్యము చల్లుట
ఉప్ప. దే. విణ. ఉప్పనిది
ఉప్పట్టి. దే. వి. బాలక్రీడావిశేషము. రూ. ఉప్పుట్టు

ఉప్పఁదనము. దే. వి, ఉప్పున

ఉప్పత. దే. వి. ఓర్వలేనితనముచేత ఆడిపోసికొనుట, రవ్వ, దృష్టితాఁకునట్లు నులించుట

ఉప్పతి. త. వి. ఉత్పత్తి, జన్మము

ఉప్పతించు దే.స.క్రి. ఓర్వలేనితనముచేత ఆడిపోసికొను, దృష్టితాఁకునట్లుచూచు

ఉప్పతిల్లు. త. అ. క్రి. పుట్టు, పొంగు, ఉత్పత్తియగు, అతిశయించు, నిండు

ఉప్పన. దే. వి. ఒకరసము, ఉప్పఁదనము, ఊషరభూమి

ఉప్పనఁబట్టెలు. దే. వి. బ బాలక్రీడావిశేషము, పేకమేడలు

ఉప్పయనము. దే. వి గుమిగూఁటు

ఉప్పఱనముచేయు. దే. అ. క్రి. గుమిగూడు, మొత్తమగు, ప్రయాణమునకు ముందు పరస్థానముచేయు. (శ. ర.)

ఉప్పర. దే. వి చెఱువులు మొదలైనవి త్రవ్వి జీవించెడు నొక్కజాతి

ఉప్పరగుడి. దే. వి. (ఉప్పర+కుడి) మిక్కిలియెత్తుననిలిపినశిఖరము

ఉప్పరము. త. వి. ఆకాశము, ఊర్ధ్వప్రదేశము. విణ. ఎత్తైనది

ఉప్పరముదాఁటు. ద్వ. అ. క్రి. వ్యాపించు, మిన్నుముట్టు [మిన్నుముట్టు

ఉప్పరమెగయు ద్వ. అ. క్రి. అతిశయించు,

ఉప్పరమెత్తు. త. స. క్రి. ఎత్తైకొత్తు

ఉప్పరవట్టము. ద్వ. వి. (ఉప్పరము+వట్టము) నగరమలంకరించుటకు దారి ప్రక్కగా కొత్తనునిలుపు ధ్వజాదికము

ఉప్పరవీది. త.వి. ఆకాశమార్గము, ఆకాశము

ఉప్పరి. దే. వి. ఉప్పరవాఁడు

ఉప్పరించు. దే. స. క్రి. ఎత్తైకొత్తు (ఇది) మల్లయుద్ధ క్రియావిశేషము. రూ. ఉప్పరించు

ఉప్పరిగ. త. వి. మేడ

ఉప్పరీడు. దే. వి. ఉప్పర

ఉప్పలము. దే. వి. ఉప్పళము

ఉప్పలవాయి. దే. వి. బొట్టనవ్రేలికిని చూపుడువ్రేలికిని నడిమిభాగము

ఉప్పలి. దే. వి. కీడు, ఆపద

ఉప్పవడమసు = ఉపవడమసు

ఉప్పవడము. దే. వి. ఉపవడము [పట్టి

ఉప్పళము. దే. వి. ఉప్పపుండెడిసేల, ఉప్ప

ఉప్పళించు. దే. స. క్రి. ఉప్పరించు, కొట్టు, తాడించు, ఊనుము

ఉప్పి దే. వి. కుండలి†

ఉప్పిఁడి. దే. విణ. ఉప్పులేనిది, తుమ్మకము. వి. ఉప్పు కారము పులుసు విడిచి యే కాయోపండోలినియుండు ఉపవాసము

ఉప్పిడి. దే. వి. ఉప్పుదుబియ్యము

ఉప్పరింత. దే. వి. జ్యోతిష్మతీలత,† మానేరు †

ఉప్పిలము. దే. వి. ఉప్పుతయారగుచోటు

ఉప్పిళ్లు. దే. వి. ఉప్పుదుబియ్యము

ఉప్పు. దే. వి. లవణము, ఓదుటయందగుధ్వన్యనుకరణము, సొమ్ము, ఉప్పఁదనము. స. క్రి. ఆవిపోక యుండుకఁ బెట్టు [బెట్టిన మాంసఖండము

ఉప్పుగండ. దే. వి. ఉప్పుచరిమియొండఁ

ఉప్పుఁగడలి. దే. వి. లవణసముద్రము

ఉప్పుఁగల్లు. దే. వి. ఉప్పురాయి. రూ. ఉప్పుగలు

ఉప్పుఁగాయ. దే వి. ఊరుగాయ [మను

ఉప్పుఁగుండము. దే. వి. బాలక్రీడావి

ఉప్పఁగొటారు = ఉప్పలము.రూ. ఉప్ప కొటారు, ఉప్ప నిలువచేయం చోటు
ఉప్పఁజేఁప. దే. వి. ఉప్పచరిమి ఎండఁ బెట్టిన చేప
ఉప్పఁబట్టెలు. దే. వి. బాలక్రీడావిశేషము
ఉప్పఁబట్టి. దే. వి. తనంతట ఉప్పపండెడి నేల, చవుటినేల, ఊషరక్షేత్రము
ఉప్పఁబిండి (ఉప్ప+పిఁడి) ఉప్పదుపిండి
ఉప్పకూర. దే. వి. ఈలకూర
ఉప్పడు. దే. విణ. ఊడికినది, ఉడుకఁ బెట్టఁబడినవి (పప్పు), ఊడికినవి
ఉప్పడుబియ్యము. దే వి. పప్పు ఉడుకఁ బెట్టి ఆరనిచ్చి దంచి చేసినబియ్యము
ఉప్పరియం. దే. అ. క్రి. ఉప్ప మట్టిగా రాలి పెడిపోవు. ఊరిపిపోవు
ఉప్పవాము. దే. వి. ఉప్పపుటపెట్టెడు చోటు [పొంగి ప్రవహించుట
ఉప్పెన క.వి. (సం. ఉబ్బనమ్) సముద్రము
ఉప్పొంగు. దే. అ. క్రి. ఉబుకు, సంతోషించు, విజృంభించు [కరణము
ఉప్ప. దే. వి. ఊఁగుటయందగుధ్వని కను
ఉబలాటము. దే. వి. మిక్కిలిఅభిలాషము, బ్లోలి [పొంగుట
ఉబుకు. దే. అ. క్రి. పొంగు. వి. పృష్ఠి,
ఉబుకువాఁడు. దే. విణ. ఆభివృద్ధి నంచఁ గలవాఁడు
ఉబుసు. దే. వి. పనిలేనికాలము, పనిలేని వృత్తాంతము. రూ. ఊసు
ఉబుసుపుచ్చు. దే. అ. క్రి. కాలముసు గడపు, ఆలస్యముచేయు
ఉబుసుపోక. దే. వి. కాలక్షేపము
ఉబుసుపోవు. దే. అ. క్రి. కాలక్షేపమగు, ఆలశ్యమగు

ఉబ్బు. క. వి. ఉక్కు, ఉష్మ, వేఁడి
ఉబ్బకము. క. వి. హెచ్చు, ఉత్సాహము
ఎనుబండ్రు. దే. సర్వ. ఎనిమిదిమంది

ఎనుబది. ద్వ. సర్వ. సం. ఎనుమిదిపదులు. రూ. ఎన్బది

ఎనుము. న. వి. బఱ్ఱె

ఎన్నఁడు. దే. వి. ప్ర. ఎప్పుడు, ప్రతిదినము, ఏకకాలము, ఎల్లప్పుడు

ఎన్నాళ్లు. దే. వి. బ. ఎన్ని దినములు

ఎన్ని. ద్వ. సర్వ. ప్ర. ఎంతకల్పమునకు అమహాదర్థక బహువచన రూపము. ప్రశ్నార్థకము, యావదర్థకము, అనేకము, ఎంతసంఖ్యగలవి, అన్ని

ఎన్నిక. దే. వి. గణనము, కీర్తి, అపకీర్తి, కలపోత, నిర్ణయము, నాలుగుపోగుల దారము. విణ. శ్రేష్ఠము, ఉచితము

ఎన్నికచేయు. దే. స. క్రి. ఎంచు

ఎన్నికపెట్టు = ఎన్నికచేయు

ఎన్ను. దే. స. క్రి. గణించు, ఆక్షేపించు, కీర్తించు, నిందించు, తలపోయు. వి. వరి మొదలైనవానికంకి [కొను

ఎన్నుకొను. దే. స. క్రి. గ్రహించు, వీలు

ఎన్నువ. దే. వి. ఆడువారు వీడ్కునపుడు తలఁచుకొని తలఁచుకొని పాటగా పాడెడు చచ్చినవారి చారిత్రము

ఎన్నెత్తు. దే. వి. పురిటిలో బిడ్డలను వీడించెడు భూతవిశేషము, పురుషరూపమున వచ్చు పైభూతము

ఎన్నెము. దే. వి. పురిటిపురుగు

ఎన్నది. దే. విర్వ. ఎనుబది

ఎపుడు. ద్వ. వి. ఎప్పుడు. రూ. ఎప్డు [వలె

ఎప్పటి. దే. అవ్య. మఱి, అప్పటి, ఎప్పటి

ఎప్పుడు. ద్వ. వి. వి. కా. వికాలము, వీక్షణము, ఎల్లప్పుడు, మెనక

ఎబ్బె. దే. అవ్య ఆసహ్యించుకొనునప్పుడు ఉపమోసింపఁబడుమాట, వీమియంతే దని చెప్పునపుడనుమాట

ఎబ్బెట్టు. దేవిణ. అసహ్యము, ఆభ్యంతరము

ఎబ్బెటనము. దే. వి. రోత, అసహ్యము

ఎబ్బెరాసి. ద్వ. విణ. రోతగలవాఁడు, రోతపుట్టించువాఁడు

ఎబ్బెటికము. దే. వి. రోత, పిన్ను

ఎమకు. దే. స. క్రి. నెమకు, వెదకు

ఎమిడిక. దే. వి. కడుపులోఁ గలుగు తెల్లని పురుగు, నులిపురుగు, ఎట్టి, వానపాము

ఎముక. దే. వి. ఎమ్ముక, అస్థి

ఎముకయూట. దే. వి. ఎమ్మూడు. మజ్జ

ఎముకలపోగు. దే. వి. అస్థిరాశి. విణ. మిక్కిలి చిక్కినవాఁడు, మిక్కిలి చిక్కినది [వాఁడు, చిక్కినది

ఎముకపట్టు. దే. విణ. రోగముచే జిక్కిన

ఎముకలేఱు. ద్వ.స. క్రి. బాధించు, చంపు

ఎమ్ము. దే. వి. ఎముక. రూ. ఎమ్ముక

ఎమ్మూట దే. వి. మూలగ, ఎముకలలోని క్రొవ్వు [ప్రీతి

ఎమ్మె. దే. వి. అందము, విలాసము, గర్వము,

ఎమ్మెకాఁడు. దే. విణ. విలాసవంతుఁడు, సుందరుఁడు, ప్రియుఁడు

ఎమ్మెలాఁడి. దేవిణ. విలాసముగలయాఁడుది

ఎమ్మెలాఁడు = ఎమ్మెకాఁడు

ఎయిదించు. దే. స. క్రి. ఎఱిఁగించు, తెలియఁజేయు

ఎయిదు. దే. స. క్రి. వెంబడించు, పొందు, ఎఱుఁగు, చేరు. రూ. ఎయు. అ. క్రి. ఇముడు, వచ్చు, పోవు, నిలుచు, సరిపోవు

ఎయు = ఎయిదు. దే. అ. క్రి. పోవు, వచ్చు, ఎగురు. స. క్రి. పొందు, వెంబడించు

ఎయ్యది. దే. స. ఏది, ప్రశ్నార్థకము, కాక్వర్థము (లేదని యర్థము), యచ్చ బ్దార్థకము [ద్రు. ఎల్లప్పుడును

ఎయ్యెడ. దే. వి. ఎక్కడ,ఏచోటు. అవ్య.

ఎయ్యేది. దే. సర్వ. ఏది [నము

ఎర. దే. వి. ఆహారము, ఆకలి, బలి, వ్యస

ఎరఁగు. దే. అ. క్రి. దిగు, నమస్కరించు, ఊఁకు

ఎరఁగుడు. దే. వి. నమస్కారము

ఎరగలి. దే. వి. కార్చిచ్చు, అడవిని దహించెడు అగ్ని. రూ. ఎరగలిచిచ్చు

ఎరగలివడు. ద్వ. స. క్రి. కాల్చు, దహించు

ఎరగొను. దే. అ. క్రి. పరవశమగు, ఆఁకలి గొను. స. క్రి. మ్రింగు [విశేషము
ఎరబిల్లపురుగు. దే. వి. క్షుద్రజలజంతు
ఎరవలి. దే. వి. రగలి. రూ. ఎరవళి
ఎరవళులుపోవు. దే. అ. క్రి. దావానలముచే దగ్ధమగు
ఎరవు. దే. వి. ఒకటి రెండు దినములు వాడుకొనుటకై యడిగి తెచ్చుకొనెడి సొమ్ము, యాచికము, భేదము. విణ. అన్యము, అశాశ్వతమైనది, అసక్తుడు, విపరీతము [కలహించు
ఎరవుపడు. ద్వ. అ. క్రి. భేదము నొందు,
ఎరవుపేయం. ద్వ. స. క్రి. ఉపేక్షించు, వేఱువిధముగా తలఁచు
ఎరియఁబెట్టు. దే. స. క్రి. పోఁగొట్టు, నశింపఁజేయు, కాల్చు
ఎరియించు. దే. స. క్రి. కాల్చు, బాధించు
ఎరియు. దే. అ. క్రి. కాలు, మండు, పరితపించు, నశించు
ఎరివు. దే. వి. బాధ, మేఁకపెంటికలు
ఎరువంటి. దే. వి. పంచెవెట్టు†
ఎరువాటు. దే. వి. ఎరువువేయుట, ఎరువు
ఎరువు. దే. వి. పైరుకై అనేకదినములు చేర్చిపెట్టిన చేడ లాసగుపెంట
ఎరుస. దే. వి. ఒకదినునుబంగారునాణెము, దీనారాంశము
ఎరుసు. త. వి. ఈర్ష్య, అసూయ
ఎర్కఁ. దే. వి. ఎఱుకు, కిరాతుఁడు
ఎర్ర = ఎఱుఁగు [ఎఱ్ఱనైనది
ఎఱ. త. వి. వానపాము. ఎఱుపు. విణ.
ఎఱఁగు. దే. అ. క్రి. దిగు, నమస్కరించు, ఊఱుకు, న్యాయం, సక్తతగను. రూ. ఎరఁగు
ఎఱక. దే. వి. తెఱక, భుజము
ఎఱగందు. దే. వి. తేఁకవిడ్డ
ఎఱగన్ను. ద్వ. వి. బొ. శివునియొక్క అగ్ని నేత్రము, ఎఱ్ఱనికన్ను
ఎఱగొను. ద్వ. అ. క్రి. కోపగించు
ఎఱగొయ్యి. ద్వ. వి. ఎండుకును పఁకిరాని తృణవిశేషము
ఎఱచి. దే. వి. మాంసము [ధర్మకుఁడు
ఎఱచిదిండి. దే. వి. రాక్షసుఁడు, మాంస
ఎఱచిపిడుక. దే.వి. చోరపుష్ప†, కట్టతీఁగ†
ఎఱడాలు. దే. వి. బ. ధాన్యవిశేషము
ఎఱబలిక. దే. వి. రోఁత, భేదము
ఎఱమట్టి. త. వి. ఎఱ్ఱమట్టి, జేగురుమన్ను
ఎఱయుట. దే.వి. అంతటసేన వ్యాపించుట
ఎఱసంజ. త. వి. సంధ్యాకాలము
ఎఱి.గించు. దే. స. క్రి. ప్రకటించు, తెలుపు, నేర్పు
ఎఱుఁగమి. దే. వి. తెలియుమి, అజ్ఞానము
ఎఱుఁగు. దే. స. క్రి. తెలియు, నేర్పు
ఎఱుక. దే. వి. తెలివి, మెలఁకువ, పరిచయము, సోది, గుఱుతు, భోస్యము
ఎఱుకచేయఁ. దే. స. క్రి. తెలియఁజేయు, నిజమనుకొను [ఎఱుకత
ఎఱుకత. దే. వి. సోదిచెప్పునది. రూ.
ఎఱుకపడు. ద్వ. అ. క్రి. విదితమగు, ప్రకటమగు, బాధించు
ఎఱుకపఱుచు. దే. స. క్రి. తెలియఁజేయు, బోధపఱుచు, ప్రకటించు
ఎఱుకసాని. దే. వి. ఎఱుకత
ఎఱుకు. దే. వి. కిరాతుఁడు
ఎఱుకువ. దే. వి. తెలివి, జ్ఞానము, అనురాగము, మోహము
ఎఱుపు. త. వి. ఎఱ్ఱన
ఎఱుపులు. త. వి. బ. అగ్ని, ఔపరంగు, కలశచే కలిగిన రంగు

ఎట్టి. క. వి. వానపాము, ఎఱుపు, రక్తము. విణ. ఎట్టిపైనది

ఎట్టికాంచేనము. ద్వ. వి. వృక్షక్షేమము †

ఎట్టిగలువ. క. వి. చెంగల్వ†

ఎట్టిగంధము. ద్వ. వి. కుచందనము

ఎట్టిగడ్డ. దే. వి. వీరుల్లి

ఎట్టిగన్నేరు. ద్వ. వి. చండకము†

ఎట్టిగరువు. క. వి. ఎట్టిమట్టినేల

ఎట్టిగలితేరు. ద్వ. వి. వర్షకేతువు†

ఎట్టిగిసె. ద్వ. వి. లాలసి†

ఎట్టిగురిజే. ద్వ. వి. కృష్ణల†

ఎట్టిగొల్ల. దే. వి. ఒకానొక గొల్లజాతి. బ. ఆజాతివారు [గోరంట

ఎట్టిగోరంట. క. వి. ఎట్టిపూవులుగల పెద్ద

ఎట్టిచిత్రమూలము. ద్వ. వి. ఒకానొక మందు దినుసు†

ఎట్టిచీమ. ద్వ. వి. రక్తపిపీలిక

ఎట్టిచేమంతి. ద్వ. వి. రక్తసేవంతిక †

ఎట్టితుమ్మ. ద్వ. వి. రక్తారిమేదము †

ఎట్టితుమ్మి. ద్వ.వి. ఒకానొకకురాకుచెట్టు†

ఎట్టితుమ్మెద. ద్వ. వి. గండోలిక

ఎట్టితెగడ. ద్వ. వి. కాకనాసిక†

ఎట్టిదాసానము. ద్వ. వి. ఒకజాతిచెట్టు†

ఎట్టిన. క. వి. ఎఱుపు. విణ. ఎట్టినిది

ఎట్టినున్ను. ద్వ. వి. ఎట్టినట్టి

ఎట్టినివేలుపు. దే. వి. సూర్యుఁడు, అగ్ని

ఎట్టిపులిమము. ద్వ. వి. కుష్ఠభేదము

ఎట్టిపోతమ్మ. ద్వ. వి. ఒకానొకగ్రామదేవత

ఎట్టిపోలిక. ద్వ. వి. ఒకానొకచెట్టు†

ఎట్టిప్రత్తి. ద్వ. వి. రక్తకార్పాసము†

ఎట్టిమల్లె. ద్వ. వి ముచుండ†

ఎట్టిమీను. ద్వ. వి. రోహితము

ఎట్టిమునుగ. న్య. వి. మధుళిస్రవ †

ఎట్టిలొద్దుగు. ద్వ. వి. పట్టిక†

ఎట్టివాఁడు. ద్వ. అ. క్రి. ఎట్టినగు, కోపగిల్లు

ఎట్టిశాముదపుఁజెట్టు. ద్వ. వి. హస్తిపర్ణి†

ఎట్టింత. దే. వి. తుంగ†

ఎల. దే. విణ. యౌవనముగలది, లేఁతది, క్రొత్తది, ఎడమది, సాఫీయైనది. క్రి. విణ. స్వల్పముగా

ఎలగోలు. దే. వి. మొదటిపని, కలకలము, మొదటియుద్ధము, మొదటిప్రసారము, ముందునడచేసేన, పటపటమనివచ్చే వాన, సేనకు ముందుభాగము. విణ. ఘోరమైనది, మొదటిది

ఎలగోలుజల్లు. దే. వి. పటపటమని మొదట వచ్చువాన

ఎలదోఁట. దే. వి. ఆరామము, ఉద్యానము

ఎలనవ్వు. దే. వి. మందహాసము, చిఱునవ్వు

ఎలనాగ. దే. వి. యౌవనముగల ఆఁడుది

ఎలనీరు. దే. వి. లేతటెంకాయనీరు

ఎలపొర. దే. వి. లేతచిగురు

ఎలప్రాయము. దే. వి. యౌవనము

ఎలమావి. దే. వి. తియ్యమామిడిచెట్టు

ఎలమి. దే. వి. వికాసము, ప్రేమ, సంతోషము, ధైర్యము, వివేకము, కృప, పెంపు

ఎలమికాఁడు. దే. విణ. వికాసవంతుఁడు, సంతోషి

ఎలము. దే. అ. క్రి. వికసించు, ఒప్పు

ఎలయించు. దే. స. క్రి. తీసికొనిపోవు, ప్రోత్సహించు

ఎలయు. దే. అ. క్రి. చేరు, ప్రవేశించు వశమగు, పొందు, ఆసక్తిపడు, కలుగు, మూఁగు

ఎలరారు. దే.అ. క్రి. ఒప్పు, అతిశయించు, ప్రకాశించు, వికసించు

ఎలరు. దే. వి. అతిశయము, వికసనము

ఎలరుచేయు. దే. అ. క్రి. అలికరించు, వికసించు, సంతోషించు. రూ. ఎలర్చు

ఎలరుపు. దే. వి. సంతోషము, అధిక్యము. రూ. ఎలర్పు

ఎలసము. దే. వి. ఉత్సాహము, వెలిమి

ఎలిసె. దే. వి. గోడకును పైకప్పునకును నడుమ నుండుస్థలము, వాచారు. రూ. వెలిసె

ఎలివేటరు. ఆం. వి. బరువు పైకెత్తు యంత్రము

ఎలుఁగించు. దే అ. క్రి. కూయు [లిచ్చు

ఎలుఁగిచ్చు. దే. స. క్రి. పిలుచు, బదు

ఎలుఁగిడు. దే. అ. క్రి. మొఱుఁగు

ఎలుఁగు. దే. వి. కంఠస్వరము, పిలుపు, కూత, ఎలుఁగుగొడ్డు. రూ. ఎల్గు

ఎలుఁగుగొడ్డు. దే. వి. ఎలుఁగు, భల్లూకము

ఎలుఁగుచేయు. దే. అ. క్రి. కూయు

ఎలుఁగుబంటి = ఎలుఁగుగొడ్డు

ఎలుఁగుసూపు. ద్వ. అ. క్రి. పలుకు, హుంకరించు

ఎలుక. దే. వి. మూషికము

ఎలుకవెవి. దే. వి. ఎలుకచెడి, మూషికపర్ణి †

ఎలుకమొక్క. దే. వి. ఒకానొకవెట్టు †

ఎలుచు. దే. స. క్రి. తలఁచు, భావించు

ఎలువు. దే. వి. ఎలుఁగు

ఎల్ల. దే. వి. పొలిమేర మర్యాద. అవ్య. ద్రు. సమస్తము

ఎల్లంకి. దే. వి. పక్షివిశేషము

ఎల్లది. దే. స. సమస్తము [ఎల్లప్పుడు

ఎల్లపుడు. దే. వి. క్రి. సర్వకాలము. రూ. ఎల్లప్పోటి. దే. విణ. అందఱివంటి

ఎల్లమ్మ. ద్వ. వి. ఊరి పొలిమేరయందుండునది - ఒకానొక గ్రామదేవత

ఎల్లరు. దే. సర్వ. అందఱు

ఎల్లలుపెట్టు. దే. అ. క్రి. అవధియేర్పఱుచు

ఎల్లవాఁడు. దే. సర్వ. వి. ఎవ్వఁడును

ఎల్లాఁపి. దే. వి. ఊరి యెల్లయందుండి కొట్టి దోఁచుకొను దొంగ, దొంగ

ఎల్లాఁపికత్తియ. దే. వి. దొంగతనము చేయు స్త్రీ. రూ. ఎల్లాఁపికత్తె

ఎల్లి. దే. వి. గొడుగు. వి. కొ., అనా. జేపు, మరణానంతరము

ఎల్లితము. దే. వి. తిరస్కారము, ఎల్లిదము

ఎల్లిదము. దే. వి. చేలుకఁదనము. విణ. చేలుకనిది, గౌరవహీనము

ఎల్లిదుఁడు. దే. విణ. చేలుకనివాఁడు, అసమర్థుఁడు [దినము

ఎల్లుండి. దే. వి. కొ., అనా. జేపటికి ఆవలి

ఎల్లెడ. దే. వి. అంకట

ఎల్లెడలు. దే. వి. మేలుకట్టు

ఎవఁడు. దే. సర్వ. వీఁడు. బ. అందఱు

ఎవత. దే. సర్వ. వీస్త్రీ

ఎవతి = ఎవత

ఎవతుక. దే. సర్వ. వీస్త్రీ

ఎవతె = ఎవ్వతె

ఎవయుఁ. దే. అ. క్రి. ఎగయు

ఎవరిత. దే. సర్వ. వీస్త్రీ. రూ. ఎవర్త

ఎవరితి = ఎవరిత. రూ. ఎవర్తి

ఎవరితె. దే. సర్వ. వీస్త్రీ. రూ. ఎవర్తె

ఎవర్తుక. దే. సర్వ. వీస్త్రీ. రూ. ఎవతుక

ఎవుచు. దే. స. క్రి. ఎగుచు

ఎవ్వఁడు. దే. సర్వ. వీఁడు

ఎవ్వత. దే. సర్వ. వీస్త్రీ. రూ. ఎవ్వతి

ఎవ్వతుక = ఎవతుక

ఎవ్వతె = ఎవతె

ఎవ్వరిత = ఎవరిత. రూ. ఎవ్వర్త

ఎవ్వరితి = ఎవరితి. రూ. ఎవ్వర్తి

ఎవ్వరితె = ఎవరితె. రూ. ఎవ్వర్తె
ఎవ్వర్తుక = ఎవ్వతుక
ఎవ్వల. దే. వి. ఏవైపు
ఎవ్వాఁడు. దే. సర్వ. ఎవఁడు
ఎవ్వి. దే. సర్వ. ఏమి. రూ. ఎవి
ఎస. దే. వి. ఆధిక్యము, రీతి, ప్రేరణము. క్రి. విణ. మిక్కిలి, చక్కఁగా
ఎసఁగించు. దే. స. క్రి. కలుగఁజేయు
ఎసఁగు. దే. అ. క్రి. తనరు, అతిశయించు, కలుగు, ప్రవర్తిల్లు
ఎసకము. దే. వి. అతిశయము, ప్రీతి, విధము, ఉద్రేకము. విణ. అధికము, ప్రియము [ఒప్పు, కఁటగు
ఎసకమెసఁగు. దే. అ. క్రి. అతిశయించు,
ఎసకరి. దే. వి. కిరాతభేదము
ఎసకొను. దే. అ. క్రి. పురికొను [గించు
ఎసకొల్పు. దే. స. క్రి. పురికొల్పు, కలి
ఎసగొట్టు. దే. విణ. పనికిమాలినవాఁడు
ఎసటిపోఁతలు. దే వి. బ. ఎసట పోయఁదగిన దియ్యము [వ్యయించు
ఎసపోయు. దే. స. క్రి. వినియోగించు,
ఎసరు. దే. అ. క్రి. మాఱు, విజృంభించు. వి. వంటకై కాఁగబెట్టిన నీరు. విణ. మిగుల వేఁడిమిగలది
ఎసరుపెట్టు. దే. అ. క్రి, వంటకై నీరు కాఁగఁబెట్టు, కీడుమూఁడు
ఎసరేఁగు. దే. అ. క్రి. విజృంభించు
ఎసల. దే. వి. చేట్టి, ఆటిక
ఎసలారు. దే. అ. క్రి. అతిశయించు, ఒప్పు
ఎసలిక. దే. వి. తీతిక, అవకాశము (వా. ఎసిలిక, ఎసిరిక)
ఎసలు. దే. వి. దొమ్మియుద్ధము
ఎసవు. దే. అ. క్రి. ఎసఁగు
ఎసవెట్టు. దే. స. క్రి. పురికొల్పు, ప్రేరించు
ఎళ్లము. దే. వి. ఏడుపలముల మానము
ఎళ్లు. దే. వి. బ. ఎడ్లు

ఏ

ఏ. ఒకయక్షరము. దే. అవ్య. ప్రశ్నమును, వ్యతిరేకమును, దుఃఖమును, ఆడుదగుటను తెలుపును
ఏ. త. అవ్య. మఱియొక దానిలేమిని దెలిపెడి, చూపుటను దెలిపెడి, తనంతట అను సర్థమును దెలిపెడి, వీవార్థకము (అ, ఎ, ఏ)-లలో నొకటి. అవధారణార్థకము; నిర్ధారణార్థక ప్రార్థనార్థక క్రియలపై వచ్చెడి ప్రత్యయములలో నొకటి. సర్వ. యచ్ఛబ్దార్థకము, అంశవాఁడు
ఏఁకట. దే. వి. మిక్కిలి ఆపేక్ష, బాధ
ఏఁకటపడు. ద్వ. అ. క్రి. ఆపేక్షించు, వాఁచిపోవు [సరి, ఎసకరి
ఏఁకరి. దే. వి. కిరాతభేదము. రూ. ఎక
ఏఁకరు. దే. అ. క్రి. వాఁచిపోవు, కృశించు, ఉడుగు, భయపడు, ఉవ్విళ్లూరు
ఏఁకారు. దే. అ. క్రి. ఏఁకరు, సేవించు, బాధపడు [ముతో క్రిప్పు
ఏఁగించు. దే. స. క్రి. పంపు, ఉత్సవ
ఏఁగు. దే. అ. క్రి. పోవు, కడచు, మరణించు, ఉత్సవములో తిరుగు [ణము
ఏఁగుడు. దే. వి. ఏఁగుట, గూ త్ర. ప్రయా
ఏఁగుదెంచు, దే. అ. క్రి. వచ్చు, పోవు
ఏఁగుపెండ్లి. దే. వి. పెండ్లితుదను వధూవరుల నూరేఁగించు నుత్సవము
ఏఁచు. దే. స. క్రి. బాధించు
ఏఁజెల్ల. దే. అవ్య. సంతాపమును దెలుపు
ఏఁడాది. దే. వి. ఏఁడు, సంవత్సరము

వీడి. దే. సర్వ. ఎక్కడనున్నాడు. రూ. వీడీ

వీడిగోల. దే. వి. నాగటికొయ్య

వీడు. దే. వి. సంవత్సరము, ఆమూవు సర్వ. వీపురుషుడు, ఎల్లవాడు, ప్రతి వాడు. రూ. వేడు

వీడుడి. దే. వి. ఆబ్దికము, సాంవత్సరీకము

వీదర. దే. వి. కుటుంబముతో్ కేరని స్వ తంత్రపు సొమ్ము మొదలైనవి. విణ. స్వార్జితము

వీదుము. దే. వి. ఆయిదుతూములు

వీపు. దే. వి. బాధ

వీబండ్రు. ద్వ. సర్వ. బ. వీబదిమంది

వీబది. ద్వ. సర్వ. బొ. ఆయిదుపదులు

వీబలము. ద్వ. వి. ఆయిదుపలములు. రూ. వీబులము [కుబేరుడు, ఆదిశేషుడు

వీకకుండలుండు. స. వి. బలరాముడు,

వీకకుడు. స. విణ. అసహాయుడు, ఎక్కటి [కొనినవాడు

వీకగురువు. స. వి. సహపాఠి, కూడఁజదువు

వీకచక్ర. స. వి. వీకచక్రము

వీకచక్రము. స. వి. భీముడు బకాసురుని జంపిన పురము

వీకచరము. స. విణ. ఖడ్గమృగము, అడవి పంది, ఒంటిగాడు. విణ. వీకాంతమైనది

వీకచారి. స. విణ. ఒంటరిగాదిరుగువాడు

వీకచ్ఛత్రము. స. విణ. ఒకేరాజు నేలు బడిలో నున్నది

వీకచ్ఛత్రాధిపత్యము. సమి. సర్వాధికారము

వీకజన్ముడు. స. వి. రాజు, మండలేశ్వ రుడు, శూద్రుడు

వీకజాతి. స. వి. శూద్రుడు, కీటభేదము

వీకడ. దే. వి. ఎక్కడ

వీకతమాడు. ద్వ. అ. క్రి. రహస్యముగ మాటలాడు. స. క్రి. ఆలోచించు, తలచు

వీకతము. త. వి. ఆలోచన, ఆలోచనపూ దగినచోటు. విణ. ఒంటరిగా నున్నది. క్రి. విణ. రహస్యముగా

వీకతరము. స. విణ. రెంటిలో నొకటి

వీకతానము. స. వి. పాట వాద్యము తాళము అభినయము అనువాని సమ మైన క్రియ

వీకతానుడు. స. వి. ఒకటే విషయమున మనసుచెల్లినవాడు, వీకాగ్రచిత్తుడు

వీకతాళము. స. వి. తాళభేదము †, లయ తోడికూడిక, గీతము వాద్యము లయ ముల సామ్యము

వీకదండి. స. వి. సన్న్యాసి

వీకదంతుడు స. వి. విఘ్నేశ్వరుడు. విణ. ఒకదంతము గలవాడు

వీకదృక్కు. స. వి. శివుడు, శుక్ర చార్యుడు, కాకి. విణ. ఒక కన్నుగల వాడు, బ్రహ్మజ్ఞాని

వీకదృష్టి. స. వి. కాకి, ఒకచూపు గలది

వీకదేశము. స. వి. అంశము, భాగము

వీకదేహుడు. స. విణ. బుధుడు

వీకధనుడు. స. విణ. ఆస్తి పంచుకోవని వాడు. వి. సోదరుడు, జ్ఞాతి

వీకధురము. స. విణ. సాగలిబండి మున్నగు వానిని ఒంటిగా లాగు ఎద్దు గుణ్ణము మొదలగునది. రూ. వీకధురీణము

వీకన. దే. వి. అంచు [పతి

వీకపత్ని. స. వి. పతివ్రత, సవతిలేని స్త్రీ.

వీకపత్నివ్రతము. స. వి. ఒక్క భార్య తోనే ఉండుట యను వ్రతము

ఏకపది. స. వి. మూర్ఖము, ఒక్కఁడు మాత్రము నడువఁదగినత్రోవ
ఏకపాటులు. స. వి. పార్వతి
ఏకపాది. స. వి. చిత్రకవిత్వ విశేషము
ఏకపాదిక. స. వి. పటములాంటికాలిపై నిలుచుట
ఏకపింగళుఁడు. స. వి. కుబేరుఁడు
ఏకపిండుఁడు. స. విణ. శ్రాద్ధమున నీయఁదగినపిండము గలవాఁడు, సపిండుఁడు
ఏకపుష్కరము. స. వి. కాకా, కాహళ వాద్యము
ఏకఫలి. స. వి. ఒక్కపండుకాయోఁషధి†
ఏకభుక్తికుఁడు. స. వి. దినమునకు ఒకసారి భోజనము చేయువాఁడు
ఏకమాత్ర. స. వి. ఒక్కకృతికాలము
ఏకము. స. విణ. అన్యము, ఒక్కటి, ముఖ్యము, అసహాయము, సత్యము, అల్పము, అసమానము, ఒకొక్కటి
ఏకముఖము. స. విణ. ఒక్క ముఖమేగలది, ఒకవైపుమాత్రమే యున్న ముఖముగలది
ఏకమూలస.వి. నూనెయవిసె†,ముయ్యాకు పొన్న † [రూ. ఏకయష్టిక
ఏకయష్టి. స. వి. ఒక్కపేటగలహారము.
ఏకరజము. స. వి. గుంటగలగర,† భృంగరాజము † [రకస
ఏకరంగి. మి.వి.ఒక్కరంగుగల మొకమాలు,
ఏకరాత్రము. స. వి. ఒక దినములోఁ జేయు యజ్ఞము, ఒక రాత్రి, ఒక దివసము [పల్లె
ఏకరాత్రుఁడు. స. వి. అల్లుఁడు. వి. ఒక్క
ఏకరువు. మి. వి. ఒక్కపల్లె
ఏకరువుపెట్టు. త. స. క్రి. పఠించు, చదువు
ఏకలము. స. వి. అడవిపంది. విణ. అసహాయము
ఏకలీఢు. త. వి. అడవిపంది
ఏకవచనము. స. వి. (వ్యాకరణము) ఏకత్వమును దెలుపుప్రత్యయము
ఏకవర్షిక. స. వి. ఒక్కయేఁడు ఈడుగల ఆవుపెయ్య
ఏకవాదము. స. వి. ఒకచేతితో వాయించువాద్యము, అద్వైతవాదము
ఏకవారము. స. వి. ఒకపర్యాయము, ఒకమాఱు
ఏకవార్షికములు. స. వి. బ. ఒక సంవత్సరము బీవించి కాయలు కాయఁగనే చచ్చుచెట్లు
ఏకవాలి. స. వి. కకారి [చేయువాఁడు
ఏకవిషయి. స. విణ, ప్రతిస్పర్ధి, పోటీ
ఏకవీరము. స. వి. బింక, ఉల్లిపాషాణము
ఏకవీరుఁడు. స. వి. కర్ణుఁడు, అర్జునుఁడు, శ్రీరామునఁడు, ఒకవీరుఁడు
ఏకవృంతము. స. వి. కంతరోగవిశేషము
ఏకవృక్షము. స. వి. కంటిమేరదూరము లోపల రెండవవృక్షము లేనిది, కంతరోగభేదము
ఏకశఫము. స. విణ. ఒంటిడెక్కగలది, గుఱ్ఱము, గాడిద మొ.
ఏకశృంగము. స. విణ. ఒకకొమ్ముగలది, ఒకశిఖరముగలది. వి. అడవిపంది
ఏకశృంగుఁడు. స. వి. విష్ణువు
ఏకశేషము. స. విణ. సమానమైన ఒకటి మాత్రము మిగులుగా గలది. వి. ఒకటే మిగులుట, రహస్యప్రదేశము
ఏకసర. దే. వి. పల్లబంధవిశేషము
ఏకసర్గము. స. వి. ఏకాగ్రచిత్తము, ఏకదృష్టి. విణ. ఏకాగ్రచిత్తముగలది
ఏకసర్గుఁడు. స. విణ. ఏకకాసుఁడు

ఏకసూత్రము. స. విణ. ఒక్కత్రాడుగలది. వి. దమరువాద్యము, వైడూర్యరత్నము

ఏకస్థము. స. విణ. ఒకచోట స్థిరముగా నుండునది, ఒంటరిగా నుండునది

ఏకస్థులు. స. విణ. కలసియున్నవారు

ఏకహాయని. స. వి. ఒకసంవత్సరము ఈడుగల అవుపెయ్య, శిశువు

ఏకాంగము. స. వి. చందనము, శిరస్సు, ఒకయవయవము, బుధగ్రహము, అంగారకగ్రహము

ఏకాంగి స. వి. ఒంటివాడు, సన్యాసి, విరక్తుడైన విష్ణుభక్తుడు

ఏకాండము. త. వి. ఖండములుకానిది, ఆరుకులు లేనిది.

ఏకాంతము. స. విణ. రహస్యము, మిక్కిలి, మాఱుపాటులేనిది. క్రి. విణ. తప్పక, అవశ్యము, అత్యంతము, రహస్యముగా, ఒంటరిగా. వి. రహస్యప్రదేశము, రహస్యవిషయము, అతిశయము, అవయవము [కాడు

ఏకాకి. స. విణ. ఆసహాయుండు, ఒంటరి

ఏకాక్షము. స. వి. కాకి. విణ. ఒక కన్నుగలది, ఒకయిరుసుగలది

ఏకాగ్రము. స. వి. ఒక విషయమందే చిత్తముగలది. విణ. మనుష్యులు మొదలైనవి

ఏకాగ్రుడు. స. విణ. ఒకటిమనసుచెల్లినవాడు, కలకాలమునివాడు

ఏకాదశము. స. విణ. పదునొకండు, పదునొకండవది

ఏకాదశి. స. వి. పదునొకండవతిథి, పదునొకండు తంత్రులుగల వీణ

ఏకధ్యాయి. స. వి. ఒంటరిగా చేదువు కొనువాడు

ఏకాబ్ద = ఏకహాయని

ఏకాయనగతుడు. స. వి. ఏకతానుడు

ఏకాయనము. స. విణ. ఒకడు మాత్రము నడువదగిన కాలిత్రోవ, ఏకాగ్రము

ఏకాయనుడు = ఏకతానుడు

ఏకావళి. స. వి. ఒంటిపేటహారము, ఒకానొక యర్థాలంకారము

ఏకాష్టీల. స. వి. చిఱుబొద్దిపెట్టు†

ఏకాష్టీలము. స. వి. ఒకపుష్పవృక్షము †

ఏకాహము. స. వి. ఒకదినము, చనిపోయినవానికి పదునొకండవ దినమునచేయు శ్రాద్ధము, ఒకరోజునాచేయు నుత్సవము

ఏకాహారము, సం వి. దినమున కొక్కసారి భోజనము

ఏకీకరించు. స. స. క్రి. ఒకటిగాఁజేయు, చేర్చు [నది, కలుపఁబడినది

ఏకీకృతము. స. విణ. ఒకటిగాఁ జేయఁబడి

ఏకీధవించు. స. అ. క్రి. ఒక్కటియగు

ఏకీభావము. స. వి. ఒక్కటియగుట, ఐక్యము [పినది

ఏకీభూతము. స. విణ. ఒకటిగానైపోవు

ఏకు. దే. స. క్రి. దూదిని చక్కఁజేయు, నిందించు. వి. ఏకినదూదిచుట్ట

ఏకుడు. దే. వి. దూదిఏకుట

ఏకుదోఁక. దే. వి. ఏకువంటి తోఁకగల యొకానొకపక్షి

ఏకులశారిగాఁడు. దే. వి. ఏకుదోఁక

ఏకె. దే. పర్వ. ఏమె

ఏకైకము. స. విణ. ఒక్కొక్కటి, తదేకము

ఏకోత్తరము. స. విణ. ఒకటి ఒకటివంతున అధికము చేయఁబడినది

ఏకోత్తరశతము. స. విణ. నూటఒకటి

ఏకోత్సవము. స. విణ. మహోత్సవము

ఏకోదరులు. స. వి. బ. ఏకగర్భజనితులు

ఏకోద్దిష్టము. స. విణ. ఒకఁడుద్దేశింపఁబడిన వాఁడుగాఁగలది, ఒకని జ్ఞాపకార్థమై నది, ఒక శ్రాద్ధము

ఏకోనము. స. విణ. ఒకటి తక్కువయైనది

ఏకోను. దే. వి. సమిష్టి, మొత్తము

ఏగాని. దే. వి. దుగ్గాని, రెండుపైసలఁ, కారిలోహగము విలువగల రాగినాణెము

ఏగుడు. దే. విణ. అసహ్యము

ఏగురు. దే. సర్వ. బ. అయిదుగురు

ఏగుస. దే. వి. అయిదుకుంచములమానము

ఏచే. దే. విణ. వంకర, గ్రామ్యము, వికృతము

ఏచేకంటిచుక్క. ద్వ. వి. వంకరమంచము పలెనుండు చుక్క, ఉత్తరాషాఢ నక్షత్రము

ఏచే. దే. అ. క్రి. అతిశయించే, విజృంభించే, పొడచూపు, పెరుఁగు

ఏజకము. స. విణ. కదలునది, వెలుఁగునది

ఏజనము. స. వి. చలనము, చలింపఁజేయుట, ప్రకాశము, ప్రకాశింపఁజేయునది

ఏజితము. స. విణ. చలించినది, చలింపఁజేయఁబడినది, ప్రకాశించునది, ప్రకాశింపఁజేయఁబడినది

ఏటెఱుఁ. ఆం. వి. కర్త, ప్రతినిధి, కార [కుఁడు

ఏటెన్సీ. ఆం. వి. కారకత్వము, హేతువు

ఏట. దే. వి. పక్షము, పక్షపాతము. త. వి. మేషము. విణ. అతిశయము

ఏటమం. దే. వి. ప్రక్క. విణ. ముఖ్యము, అధికము

ఏటలవి. దే. వి. ఏటునకందుదూరము

ఏటవాలు. దే. వి. వంపు, పక్షపాతము. విణ. ఒఱగిఁది. క్రి. విణ. వంపుగా

ఏటిక. దే. వి. వానపాము, కడుపులోఁబుట్టి పాముపలె నుండు క్రిమి

ఏటి. దే. విణ. ఎట్టి, ఎటువంటి

ఏటికపాము. దే. వి. ఎమిడిక

ఏటికోళ్లు. దే. వి. బ. నమస్కారములు

ఏటికుంక. దే. వి. ఏట్రింక, భరద్వాజపక్షి

ఏటికేఁడు. దే. వి. సముద్రుఁడు

ఏటు. దే. వి. బాణప్రయోగము, దెబ్బ

ఏటుకాఁడు. దే. విణ. విలుకాఁడు

ఏటుపోటుకల. ద్వ. వి. రణరంగము

ఏటులాడు. దే. అ. క్రి. ఆయుధమును ధరించి పోట్లాడు

ఏట్రింక. దే. వి. భరద్వాజపక్షి

ఏడ. దే. వి. ఏ. ఎక్కడ

ఏడక. స. వి. ఆడుగొఱ్ఱె. రూ. ఏళిక

ఏడకము. స. వి. పొట్టేలు, అడవిమేక. రూ. ఏళకము

ఏడగజము. స. వి. తగిరిసచెట్టు†

ఏడది. దే. విణ. ఎక్కడిది

ఏడము. దే. వి. చెవుడు

ఏడము. స. వి. చెవిటి, ఒకవిధమగుగొఱ్ఱె

ఏడమూఁకుడు. స. విణ. చెవిటిమూఁగ, మోసగాఁడు

ఏడాకుపాన్న. దే. వి. ఒకదినుసుపాన్న

ఏడాకుమొలకలు. దే. వి. బ. ధాన్యవిశేషము

ఏడాకులరఁటి. దే. వి. ఒకదినుసు అరఁటి. రూ. ఏడాకులనఁటి

ఏడాగోడము. దే. విణ. విరుద్ధము, ఎగతాళి

ఏడాటలాడించే. దే. స. క్రి. మిక్కిలి బాధపెట్టు

ఏడి. త. వి. పొట్టేలు

ఏడిక = ఏడి [అగ్ని

ఏడికపడేరు. ద్వ. వి. మేషవాహనుఁడు -

ఏడిపించే. దే. స. క్రి. ఏడ్పించు, రోదనము చేయించు, బాధించు

ఏడు. దే. సర్వ. అయినొకటి

వీడుఁడు. స. విణ. చెడినవాఁడు
వీడుకము. స. వి. మెత్తినగోడ, నడుమ నుంచఁబడిన ఎముకలు గల గోడ
వీడుకొండలరాయఁడు. దే. వి. తిరుపతి వేంకటేశ్వరస్వామి [ములు
వీడుకొండలు. ద్వ. వి. బ. సప్తకుల పర్వత
వీడుగడ. దే. వి. రక్షకము, రక్షకుఁడు, దిక్కు
వీడుగడయుఁ. దే. అవ్య. ద్రు. సమస్తము
వీడుగురు. దే. సర్వ. వీడుమంది, వీడునకు మహాన్మహాత్యర్థకరూపము. వీడువురు
వీడుగుతాలజోడు. ద్వ. వి. సూర్యుఁడు
వీడుచేఁ. దే. అ. క్రి. రోదనముచేయఁ. రూ. వీడ్చు [వీడ్నాఱు
వీడునూఱు. దే. స. వీడువందలు. రూ.
వీడుపు. దే. వి. రోదనము. రూ. వీడ్పు
వీడుమ్రొక్కులు. దే. వి. బ. అనేక నమస్కారములు
వీడూకము = వీడుకము
వీడ్గడ = వీడుగడ
వీడ్తెఱ. దే. వి. విజృంభణము, పరాక్రమము, అతిశయము, యుద్ధము, త్వర, వేగము, శక్తి, ప్రకాశము [మానము
వీడ్దుము. దే. వి. వీడుతూములపరిమితిగల
వీణము. స. వి. పెద్దకన్నుల నల్లయిట్టి [క్రిమి
వీణి. స. వి. లేడి, జింక, ఒకానొక విష
వీతఁడు. దే. సర్వ. ఎతఁడు
వీతదీయము. స. విణ. దీని సంబంధమగునది
వీశస్తార్థుఁడు. స. విణ. సామాన్యుఁడు
వీతము. త. వి. నీళ్లాతెడి యంత్రము
వీతము. స. వి. చిత్రవర్ణము, లేడి. విణ. చిత్రవర్ణముగలది, వచ్చినది, [పరుఁడు
వీతరి. దే. విణ. తుజనుఁడు, గర్వి, దుర్జన
వీతరితనము. దే. వి. చెడ్డతనము
వీతలము = వీతలము
వీతా. దే. వి. అసత్యము
వీతాదృశము. స. విణ. ఇటువంటిది. రూ. వీతాదృక్కు
వీతాము. త. వి. వీతము
వీతు. దే. వి. ఉద్ధతి, గర్వము
వీతుల. దే. వి. చాపల్లెదు నొక జాతి విశేషము, సామాన్య స్త్రీ. విణ. సామాన్యము [జరుగు
వీతెంచు. దే. క్రి. వచ్చు, పోవు, కలుగు,
వీద. దే. వి. ఒకానొక చెట్టు, హొచ్చరిక
వీదడి. దే. వి. ఒక దినము ఎలుఁగుబంటి
వీది. దే. సర్వ. వీ ఎది. అవ్య. ఎట్లు
వీదించు. త. స. క్రి. హెంపొందించు, చెడునట్లు చేయు [ఎట్లు
వీదీ. దే. సర్వ. ఎక్కడ నున్నది. అవ్య.
వీదు. దే. అ. క్రి. నళించు, పెంపొందు. స. క్రి. విడుచు. వి. ముండ్లపంది
వీను. త. క్రి. పెంచు, పోషించు, పొందు
వీనుకన్ను. దే. వి. ముండ్లపందికన్ను, దొరకని పదార్థము
వీనుకట్టలు. దే. వి. బ. ధాన్యవిశేషము
వీనుదు. దే. వి. విడుపు [వీధము
వీధ. స. వి. ధశాదిసమృద్ధి, వింపు. రూ.
వీధమానము. స. విణ. వర్ధిల్లుచున్నది
వీధము. స. వి. వంటచెఱకు, సమిధలు. రూ. వీధస్సు
వీధకుఁడు. స. వి. మనుజుఁడు, అగ్ని
వీధనము. స. వి. వీధ. విణ. వర్ధిల్లుచున్నది.
వీధితము. స. విణ. వృద్ధిపొందినది, పెరిగినది. వి. కొండకాలువ, అడవి
వీనస్సు. స. వి. అపరాధము, పాపము

వీనాఁడు = ఎన్నఁడు
వీనాదము. దే. వి. సముద్రతీరము
వీనాది. దే. వి. ఒక హీనజాతివాఁడు
వీనాళ్లు. దే. వి. బ. అయిదు దినములు, పెండ్లియైనపిమ్మట వియ్యంకు లొకరినొకరికి పంపఁబడుసారె
వీని. దే. అవ్య. పక్షాంతరమును అనిశ్చయమును దెలుపును, వాక్యాలంకారముగ నుపయుక్తము, అనిర్ధారక తెలుపును
వీనిక. త. వి. వీఁగు
వీనికలిండి. ద్వ. వి. సీమాము
వీనికదోమ. ద్వ. వి. పెద్దదోమ
వీను. దే. సర్వ. అయిదు, నేను
వీనుఁగడుగుగాలు. ద్వ. వి. బ. ధాన్య విశేషము
వీనుఁగడుగులు. దే. వి. చిత్రపర్ణపత్రము
వీనుఁగు. త. వి. వినిక. విణ. పెద్దది, అధికము
వీనుఁగుకలబందఁ. దే. వి. పెద్దకలబంద†
వీనుఁగుకాలు. దే. వి. వీనుఁగుకాలివరె కాలుబ్బురోగము, బారకాలు
వీనుఁగుగొమ్ములు. దే. వి. బ. కాలిధాన్య విశేషము
వీనుఁగుకోల. దే. వి. అగ్రవిశేషము
వీనుఁగుగొంగ. దే. వి. సీమాము
వీనుఁగులుగ. ద్వ. వి. నిడుపుపోనిక
వీనుఁగురుమ్మ. దే. వి. పెద్దరుమ్మ†
వీనుఁగుతోలుదాల్పు. ద్వ. వి. శివుఁడు, గజచర్మధరుఁడు
వీనుఁగుదాయ = వీనుఁగు గొంగ
వీనుఁగు దాహము. వి. వి. అధికాశ, పేరాస
వీనుఁగుపల్లేరు. ద్వ. వి. పెద్దపల్లేరు
వీనుఁగుపాఁడి. దే. వి. సమృద్ధి
వీనుఁగుమొగసాల. దే. వి. మొదటి మొగసాల [రుఁడు
వీనుఁగుమోమునామి. త. వి. విఘ్నేశ్వ
వీనుఁగురాశిగొంగ. ద్వ. వి. శివుఁడు
వీనుఁగులనూడు. ద్వ. వి. వీనుఁగుదాయ
వీనుఁగుసారము. దే. వి. సప్తస్వరములలో నొకటి, నిషాదము [అయిదు నూఱు
వీనూఱు. (వీను + నూఱు) దే. సర్వ.
వీఁకడచు. దే. స. క్రి. నశింపఁజేయు
వీఁపరి. దే. వి. ఉడుము [బాధించు
వీఁపరించు. దే. స. క్రి. దుఃఖపఱచు,
వీఁపారు. దే. అ. క్రి. అతిశయించు, విలసిల్లు, గర్వించు
వీఁపి. దే. వి. కుక్క
వీఁపిరి. దే. వి. ఎల్లు
వీఁపు. దే. వి. అధిక్యము, ఔద్ధత్యము, గర్వము, విలాసము, మదము, బాధ, ఉత్సాహము. విణ. బాధకము, ప్రియమైనది, దట్టము. స. క్రి. బాధించు
వీఁపుమాపు. దే. స. క్రి. మించు, చంపు
వీఁపుమిగులు దే.అ.క్రి. విలసిల్లు,ఉత్సహించు
వీఁపురేగు. దే. క్రి. చెలరేగు, విచ్చలవిడిగ వివరించు [నల్లమద్ది†
వీఁపె. దే. సర్వ. ఏ. ఏపెం. వి ఏపిచెట్టు†
వీఁవిడ. దే. వి. వీఁపె
వీఁర్యము. దే. వి. అసహ్యత
వీఁర్రాసి. దే. విణ. అసహ్యము పుట్టించువాఁడు. త. వి. అంబేడ
వీఁర్యకాశి. స. వి. వీఁర్రాసి
వీఁవటి. దే. వి. నిలుకడ
వీఁవటిపేయు. దే.అ.క్రి. ఆఁగు, నిలిచిపోవు
వీఁవిణి. దే. వి. వీఁవిణిపాటు

ఏమఱించు. దే. స. క్రి. పరాకుకల్గునట్లు చేయు, మోసపుచ్చు

ఏమఱిక. దే. వి. ఏమఱుపాటు, పరాకు

ఏమఱిపడు. ద్వ. అ. క్రి. పరాకుపడు

ఏమఱిపాటు. దే. క్రి. విణ. ద్రు. అకస్మాత్తుగా, అనాలోచితముగ [అకస్మాత్తుగ

ఏమఱిపాటు. దే. వి. పరాకు. క్రి. విణ.

ఏమఱిల్లు. దే. అ. క్రి. ప్రమాదపడు, పొరపడు. స. క్రి. మఱచిపోవు

ఏమఱు. దే. అ. క్రి. ఏమఱిల్లు. స. క్రి. మఱచు, ఉపేక్షించు [ఏమాఱుచే

ఏమఱుచే. దే. స. క్రి. ఏమఱఁజేయు. రూ.

ఏమఱుపాటు. దే. క్రి. విణ. అకస్మాత్తుగా, వంచనగా [నొక కావ్యదోషము

ఏమఱుపు. దే. వి. ఏమఱిపాటు, ఒకా

ఏమి. దే. సర్వ. ఏ. బౌ., అనా. ఏది, ఉచ్చరింపరాని అశ్లీలపదములకు బదులుగా వచ్చును. అవ్య. ప్రశ్నార్థకము. (సందర్భానుసారముగ ననేకార్థముల సూచించును) రూ. ఏమీ

ఏము. దే. సర్వ. మేము

ఏమె. దే. సర్వ. ఏ. ఏపూజ్యారాలు

ఏమొ. దే. అవ్య. సందేహార్థకము, ఊహార్థకము. [విధమున పరిణమించు

ఏమోయగు. దే. అ. క్రి. చెప్పరాని

ఏయది. దే. సర్వ. ఏ. ఏది

ఏయు. దే. స. క్రి. బాణము ప్రయోగించు, పడఁగొట్టు, వైచు

ఏరండ. స. వి. పిప్పలి† [ఏరండఫల

ఏరండపత్రిక. స. వి. నాగదంతి† రూ.

ఏరండము. స. వి. ఆముదపుఁజెట్టు†

ఏరక. స. వి. ముసలములు అనఁగా రోఁకట్లు అయి యాదవులను నాశనముచేసిన తుంగగడ్డి

ఏరకము. స. వి. రత్నకంబళి, తివాసీ, మేషము

ఏరవకడ. దే. వి. దేవతాళము†

ఏరా. దే. అవ్య. ఓరి. రూ. ఏర [గుఱ్ఱము

ఏరాది. దే. వి. ఒకదాని సంతతియైన

ఏరాలు. దే. వి. బౌ. తోడిదోడలు

ఏరాళము. స. విణ. అధికము, హేరాళము. క్రి. విణ. అసంఖ్యాకముగా

ఏరి = ఏరీ

ఏరీ. దే. సర్వ. ఎక్కడ నున్నారు?

ఏరు. దే. వి. బౌ. ఎద్దులనుకట్టియున్న నాఁగలి, కలనొప్పి

ఏరుఁబ్రాలు. దే. వి. బ. ధాన్యవిశేషము

ఏరుకలప. దే. వి. ఏరగట్టు, వాలోపకరణము

ఏరుగడము. దే. వి. ఏరుగు, విత్త, మలము

ఏరుగు. దే. అ. క్రి. విష్ఠించు. వి. విత్త

ఏరునేల. దే. వి. భూపరిమాణవిశేషము, ఒక్కనాఁగటితో దున్నఁగలంతభూమి

ఏరుపడు. ద్వ. అ. క్రి. లేటపడు, నిర్ణయింపఁబడు, బయలుఁపడు, పంక్తులు దీఱు, రూపుపడు, వేఱుపడు, సిద్ధించు, సిద్ధపడు. రూ. ఏర్పడు

ఏరుపఱుచు. దే. క్రి. నిర్ణయించు, ఏర్పాటుచేయు. రూ. ఏర్పఱుచు

ఏరుపాటు. ద్వ. వి. నిర్ణయము, వివరణము, విభజనము, భేదము. రూ. ఏర్పాటు

ఏరువాక. దే. వి. దుక్కియొక్కఆరంభము

ఏరుసాగించు. దే. స. క్రి. దుక్కిదున్నించు

ఏరుసాగు. దే. అ. క్రి. దుక్కిదున్ను

ఏరోప్పేసు. ఆం. వి. ఆకాశవిమానము

ఏర్పు. దే. అ. క్రి. నొప్పికలుగు. స. క్రి. ఏర్పఱుచు, చక్కఁబఱుచు, కాల్పు, మంచివి యొన్ను, కూర్పు, పన్ను, పరిశీలించు, లోలఁగించు. రూ. ఏఱుచు

వీర్పడు. దే. అ. క్రి. తేటపడు, వెలుగు, రూపముగలుగు, నిర్ణయింపఁబడు. రూ. వీరుపడు [ప్రకటమగు

వీర్పడుచెంచు. ద్వ. అ. క్రి. వచ్చు,

వీర్పుచు. ద్వ. స. క్రి. విభాగించు, నిర్ణయించు, చూపు, అచ్చుకట్టు, నిర్మించు

వీర్పరించు. ద్వ.స.క్రి. వీర్పుచు, తెలుపు, నిర్మించు, వ్యూహముపన్ను

వీర్పాటు. ద్వ. వి. నిర్ణయము, విభాగము. రూ. వీరుపాటు. విణ. స్పష్టము, నిర్ణీతము

వీర్పు. దే. వి. మంట, బాధ

వీర్వారువు. స. వి. నక్కదోస

వీఱు. దే. వి. బొ. నది. స. క్రి. క్రింద నుండు వస్తువులను ఒకటొకటిగా తీసికొను, ఎన్ను, నణకు

వీఱునుగ్గు. దే. వి. వీఱుపిడక

వీఱుపిడక. దే. వి. నేలఁబడి యెండి యేఱుఁబడెడి పేడపిడ

వీఱుపుచ్చు. దే. వి. కళింగపత్రము†

వీఱుమద్ది. దే. వి. ఖదీపర్ణము†

వీఱుమల్లె. ద్వ. వి. వాసంతిక†. బ. ధాన్యవిశేషము

వీఱువ. దే. వి. ఒలాతి, దేశము, సీమ

వీఱువంగ. దే.వి.ఒకజాతివంగ†గండీరము†

వీఱువావిలి. దే.వి.నక్షత్ర† ఒకజాతివావిలి†

వీల. దే. అవ్య. ఎందుకు. రూ. వీలా

వీలు. త. వి. ఒకవీఱు, ఇది గోదావరిమొదలములోని ఏలేఱు, శృంగారపుఁబాట, పెద్దయేలకి†, విలాసము, వృత్తివిశేషము

వీలకి. త. వి. వీలాలత. బ. వీలకిగింజలు

వీలకికాయ. ద్వ. వి. వీలాఫలము, పిండి వంటలోని భేదము

వీలకూఁతలు. దే.వి. బ. బాలక్రీడావిశేషము

వీలగొ. దే. అవ్య. ఎందుగో. రూ. వీలగో

వీలపాట. దే. వి. వీల, ఒకవిధమగుపాట. జ. బాలక్రీడావిశేషము

వీలబిలుఁడు. స. వి. వీలబిలుఁడు

వీలము. త. వి. కల్లుగీచువాఁడు ఆతోఁపు నందు వేసికొనెడి గుడిసె. రూ. వీలాము, అమ్మటలో నొక విధము. రూ. వేలము

వీలము. దే. వి. వేలము, ప్రకటనము. రూ. వీలాము [బాటలు

వీలలు. త. వి. జోలపాటలు, శృంగారపుఁ

వీలవాలుకము. స. వి. ఒకానొక సుగంధ ద్రవ్యము, నూఁగుదోస, కూఁతురు బుడమ, వెలగపట్ట. రూ.వీలావాలుకము

వీలవాలువు. స. వి. వీలవాలుకము. రూ. వీలావాలువు

వీలా. దే. అవ్య. వీల

వీలా. స. వి. పెద్దయేలకిచెట్టు

వీలాటము. దే. వి. చెరలాటము

వీలాపత్రము. స. వి. తక్కోలము†

వీలాము. త. వి. వీలము

వీలావాలుకము. స. వి. నూఁగుదోస

వీలి. దే. వి. కృత్రిమము, ఇచ్ఛకము

వీలిక. దే. వి. రాజు, ప్రభువు, భర్త, మగఁడు [మము

వీలికరాజన్నాలు. దే. వి. బ. ధాన్యవిశే

వీలికసాని. దే. వి. దొరసాని, యజమానురాలు

వీలిదము. దే. వి. చేలకఁదనము, ఉపేక్ష. విణ. చేలుకనిది. రూ. ఎల్లిదము

వీలివాఁడు. దే. వి. రాజు. బ. గౌరవవాచకము

వీలిక. స. వి. చిట్టేలకి†

ఏలుఁ. దే. స. క్రి. పోషించే, పాలించే, పరిగ్రహించే, కాసించు, ఆజ్ఞాపించు

ఏలుకొను. దే. స.క్రి. ఏలు, పరిగ్రహించే

ఏలుఁతోటి. దే. వి. ఏలుబడికి లోఁబడిన జనము, ప్రకృతిజనము

ఏలుబడి. దే. వి. పాలనము. రూ. ఏల్బడి

ఏలొకొ. దే. అవ్య. ఏలకొ, ఏలతో

ఏవ. దే. వి. రోఁత, అసహ్యము, రోషము. విణ. రోఁతయైనది, నీచము. రూ. ఏవము

ఏవకాఁడు. దే. విణ. రోఁతగలవాఁడు, ఓర్వలేనితనముకలవాఁడు, దుష్టుఁడు

ఏవగించే. దే. అ. క్రి. అసహ్యపడు. స. క్రి. నిందించే, విడుచే

ఏవగింపు. దే. వి. రోఁత, అపవాదము

ఏవపడు. ద్వ. అ. క్రి. రోఁతపడు

ఏవము. దే. వి. రోఁత, చెడునడవడి. విణ. రోఁతయైనది, నీచము

ఏవల. దే.వి. కొ., అనా. ఎవ్వల, ఏప్రక్క

ఏవాఁడు. దే. సర్వ. ఎవ్వఁడు, ఎక్కడి వాఁడు, ఎల్లవాఁడు

ఏవి దే. స. బ. యచ్ఛబ్దార్థక బహువచన జడవాచకము

ఏవురు. దే. సర్వ. బ. అయిదుగురు, ఏగురు

ఏష. స. వి. కోరిక, ఇచ్ఛ, గమనము

ఏషణ. స. వి. భార్య పుత్త్రుఁడు ధనము అనువానియందలి కోరిక, యాచన

ఏషణము, స. వి. ఇరుపబాణము, ఏషణ

ఏషణి. స. వి. పుంటికోనికి నెక్కించెడు శలాక

ఏషణిక. స. వి. త్రాసు

ఏష్యము. స. విణ. కోరఁదగినది, పొందఁదగినది, రాఁదగినది, పరుగు, కోరిక

ఏవ్యము. స. వి. రాఁగలది, కోరఁదగినది, రాఁదగినది, పరుగఁబోవునది, పరుగఁబోవుదానికి గుఱుతు, మూఁడులెక్కలు గలది

ఏస. దే. విణ. విభ్రంభణము, వికృతము, చిన్నది, వక్రము. క్రి. విణ. మిక్కిలి. వి. వంకర

ఏసరు. దే. అ. క్రి. మాఱు

ఏసరేఁగు. దే. అ. క్రి. విభ్రంభించే. రూ. ఏసరేయు [దిని తెల్పును)

ఏసి. దే. అవ్య. చొప్పున, వంతున (కొలఁ

ఏసె. దే. వి. నారపోచే, గడ్డిపఱక

ఏహస్యం. స. వి. కోపము

ఏహ్యము. స. విణ. అసహ్యమైనది

ఐ

ఐ. ఒకయక్షరము. సం. శివుఁడు (వ్యస్త ప్రయోగము వక్రతమాక్షరము లేదు)

ఐ. దే. తత్సమేతరములగు పదములలో 'అయి' కి పర్యాయముగా వచ్చునది. దే. అవ్య. అయి, అనుధాతువునకు క్త్వార్థకరూపము, తనంతట తాను అను నర్థమును చెల్పును. 'కి,కు' అను ప్రత్యయములకు చతుర్థీవిభక్త్యర్థమున నను ప్రయుక్తమగును

ఐంగుదము. స. వి. గారపండు. విణ. గార చెట్టునకు సంబంధించినది

ఐందవము. స. వి. చంద్రసంబంధమైనది, చంద్రదేవతాకమైనది. వి. మృగశీర్ష నక్షత్రము, చాంద్రమాసము, చాంద్రాయణవ్రతము

ఐందవాతపము. స. వి. వెన్నెల

ఐందవి. స. వి. వాణి, సరస్వతి, కారుగచ్చు

ఐంద్రజాలికుఁడు. స. విణ. ఇంద్రజాల విద్య నేర్చినవాఁడు, మోసగాఁడు

బింద్రము. న. వి. ఒక గ్రహయోగము, మూలకాశి, జ్యేష్ఠానక్షత్రము, అడవి యల్లము. వీణ. ఇంద్రసంబంధమైనది, ఇంద్రదేవతాకమైనది

బింద్రలుప్తికుడు. న. వీణ పేనుకొంటికిన కలగువాడు, బట్టతల గలవాడు

బింద్రవ్యము. న. వి. విషయాసక్తి

బింద్రి. న. వి. జయంతుడు అర్జునుడు, వాని, మూలకాశి, జ్యేష్ఠానక్షత్రము, తూర్పుదిక్కు, చలత్తీ, ఒకజాతిదోసకాయ

బింద్రియకము. న. వీణ. ప్రత్యక్షము వి.

బింద్రియము. న. వీణ. ఇంద్రియములకు సంబంధించినది

బికకంకర్యము న. వి. వికకంకర్వము, ఒద్దిక

బికధర్యము. న. వి. పరాధికారము

బికథావ్యము. న. వి. వీథావము

బికమర్యము. న. వి. ఒద్దిక

బికాంతికము. న. వీణ. గప్పుక కలుగునది

బికాగారికుడు. న. వి. దొంగ. వీణ ఒక యిల్లు గలవాడు [కలఁపు గలది

బికాగ్రము. న వీణ. ఒక్కకార్యముండే

బికాగ్రుడు. న. వీణ. వికాగ్రుడు

బికాత్మ్యము. న. వి చేరిక, పరమాత్మతో చేరియొకటి యగుట

బికాహారము. న. వీణ. ఒకదినమందునది, ఒక దినమున సాధ్యమైనది (యజ్ఞాది)

బికాహుడు. న. వి. ఒక దినము తూలి చేయువాడు, సత్కారము పొంది యొక్కదినము అధ్యయనము చేయుము అధ్యాపకుడు

బిక్కము. న. వి. వీథావము, వికమర్యము

బిక్షవము. న. వి. చొక్కర, చెల్లము

బిక్షవ్యము. న. వీణ. చెలుగుగడతో చేయబడినది

బిక్షురము. న. వి. చెలుగుపూనము

బిచ్ఛికము. న. వీణ. ఇష్టము వచ్చినది.

బిటము. అం. వి. పద్దు, అంశము

బిణము. న. వీణ. ఇట్టిదొయ్యక్క చర్మము మొదలైనది [వాడు

బిణికుడు. న. వీణ. బింకలను చేయువాడు

బిణేయము. న. వీణ. తోడియొక్క చర్మము మొదలైనది. వి. ఒకానొక రతిబంధము

బితి. దే. వీణ. శక్యము, వల్ల, అయింది

బితిహాసికుడు. న. వి ఇతిహాసము తెలిసిన వాడు

బితిహ్యము. న. వి. అనాదిప్రవాద పరంపరగా చెప్పుకొను వార్త, పారంపర్యోపదేశము

బిన. దే. అవ్య. ద్రు. వెంబడి, వెంట

బిపంపర్యము. న. వి పారము, ముఖ్యతాత్పర్యము [అయిదు

బిను. దే. పర్వ. సం. నాలుగునొకటి,

బినుకైదువులబోంత. ద్వ. వి. మున్నూరుడు

బిపనరు. దే. న. ఐదుమంది [థుడు

బిపమెగలచూపుజోడు. ద్వ. వి. మున్న

బిపపదిచేయు. దే. అ. క్రి. పరుగిడు, ఓడిపోవు, వెనుదీయు

బిదుమోములవేలుపు. దే. వి. శివుడు, పుచముఖుడు [సౌభాగ్యవతి

బిపవ. దే. వి. మాంగల్యవుగల స్త్రీ,

బిపవతనము. దే. వి. సువాసినీత్వము

బిపవరాలు = బిపవ

బిపవత్రాడు. దే. వి. మంగళసూత్రము

బిద్దాయులు. దే. వి. ఱు. ఐదుపుత్తులు (ఆనగా వడ్రంగి, కమ్మరి, కంసాలి, కంచరి, కాశీ పనివాడు, వీరిపుత్తులు)

ఏన. దే. అవ్య. ద్రు. అయినప్పటికి, ఏని. విణ. అయిన, అగు ధాతువు భూతార్థక విశేషణము, పూర్వోత్తరపద వైరుద్ధ్యము, ఊత్కర్ష తెలుపును, అపకర్షను తెలుపును [బము

ఏనిల్లు. దే. వి. కొ. నట్టిల్లు, మంచికుటుం

ఏపమొక్క. దే. వి. తెల్లని యెన్నులు తోసిన తరిమొక్క [అయిపు

ఏపు. దే. వి. తప్పు, దోషము, బోడ,

ఏపోవు. దే. అ. క్రి. ముగియు, వెచ్చమై తీఱు, అయిపోవు [మూల

ఏమూల. స. విణ. మూలవాటు, అము

ఏర. దే. వి. పేత్రరోగము, అయిర, లిస్నఁ దనము

ఏరకొను. దే. అ. క్రి. చేక్కఁబడు, వెరుఁగు. రూ. అయిరకొను [పకరణము

ఏరగట్టు. దే. వి. సాఁగలిపనిముట్టు, వాలో

ఏరావణము. స. వి. ఇంద్రుని యేనుఁగు, ఏరావతము, సారింజ†, అమృతము

ఏరావతము. స. వి ఏరావణము, తూర్పు దిక్కునందలి యేనుఁగు, ఒకానొక పాము, సారంగము, గజనిమ్న, ఏరావతీ స్రాంతప్రదేశము, వంపులేక నిడుపుగ నుండు ఇంద్రధనుస్సు, ఒకానొక దేశము, ఎట్టగందము, మబ్బుమీఁద వచ్చెడి మబ్బు, దేవయూనము

ఏరావతి. స. వి. మెఱుపు, ఏరావతము భార్య, అభ్రము, యమునిభార్య, ఏరావతీనది

ఏరిసము. సం. వి. చాటిసేలలోఁ బుట్టిన యొక విధపుసనుపు, పెట్లుప్పు

ఏరేని. దే. ఫి. బచ్చెనపుపేసిన పెండ్లికుఁ డలు, ఆయిరేని

ఏరేయము. స. వి. నూఁగుదోస, సారాయి. విణ. అన్నముతో సంబంధించినది

ఏరోపా. ఆం. వి. భూపంచఖండములలో నొకటి

ఏలబిలుఁడు. స. వి కుబేరుఁడు, దిలీపుఁడు

ఏలము. స. విణ. భూమి సంబంధమైనది. వి. అన్నరాశి [పరిమళద్రవ్యము

ఏలారము. దే. వి. మూలికావిశేషము†

ఏలుఁడు. స. వి. అందకాఁడు, పురూరవుఁడు

ఏవచ్చు. దే. అ. క్రి. అచ్చివచ్చు, అయి వచ్చు [నునిపట్టణము

ఏశాని. స. వి. ఈశాన్యదిక్కు, ఈశా

ఏశి. స. వి. గంగ, రాణి

ఏశుఁడు. స. వి. ఈశ్వరుని కుమారుఁడు

ఏశ్యము. స. వి. ప్రభుత్వము [అణిమాది

ఏశ్వర్యము. స. వి. ప్రభుత్వము, సుఖద,

ఏషమస్తనము. స. విణ. ఈయేటిది

ఏషమస్థ్యము. స. విణ. ఈయేటిది

ఏష్టికము. స. విణ. ఇటికలతోఁ జేయఁబడినది

ఏష్టికుఁడు. స. వి. దుడ్డుకఱ్ఱపట్టువాఁడు

ఏహలౌకికము. స. విణ. ఈలోక సంబంధమైనది

ఏహికము. స. విణ. ఇహలోక సంబంధమైనది, ఈలోకమును గుఱించినది, ఇచ్చటిది. వి. ఇహలోకవ్యాపారము

ఏసఁడు = ఏలుఁడు

ఓ

ఓ. ఒకయాశ్చర్యము. వక్రాశ్చర్యము. దే. అవ్య. సంజ్ఞామును ఆజ్ఞను తెలుపును, ప్రశ్నార్థక కార్యార్థములను తెలుపును, సంభావన ప్రార్థనములఁ దెల్పును.

ఓంకియం. దే. వి. ఓంకె
ఓంకె. శ. వి. పాగమొదలైనవి తగిలించెడు చిలుకకొయ్య [కలవాడు
ఓంబిలి. దే. వి. దుఃఖము. విణ. దుఃఖము
ఓంబేలి. దే. వి. కార్యము, పని
ఓటడుగు. దే. వి. మల్లలుద్ధవిశేషము
ఓటనివాడు. దే. వి. విరోధి. విణ. గిట్టనివాడు
ఓటమి. దే. వి. విరోధము, భేదము
ఓటరము. దే. వి. విరోధము
ఓటరమింటరములు. దే. వి. ఎక్కువతక్కువలు, పరుషవాక్యములు
ఓటరి. దే. వి. అసహాయుడైనబంటు, అదవిపంది. బ. కాలిబంట్లు. విణ. ఏకాకి
ఓటరికత్తె. దే. విణ. ఒక్క స్త్రీ, ఏకాకిని
ఓటరికము. దే. వి. ఓటరిగానుండుట
ఓటరికాడు. దే. వి. ఏకాకి, పంది, అసహాయుడైన బంటు
ఓటరిచేరిక. ద్వ. వి. చెట్టురెమ్మలలో ఆకులు కణుపున కొకటిగా నుండుట
ఓటరిపడు. ద్వ. అ. క్రి. ఏకాకియగు
ఓటరిపాటు. దే. వి. ఏకాకిత్వము
ఓటరివాడు. దే. వి. ఏకాకి
ఓటరీడు. దే. వి. అసహాయుడైన బంటు, ఏకవీరుడు. బ. పరిజనము
ఓటరులు. దే. వి. బ. కాలిబంట్లు, ఒకానొక జాతివారు
ఓటి. శ. వి. ఏకాకిత్వము. విణ. ఒకటి
ఓటింపు. దే. వి. అనుకూల్యము, సహాయము, తోడని, వీనికి, వేడు తోడని సేయవలె నని యేర్పఱచే నేర్పాటు
ఓటికంటిగాము. దే. వి. శుక్రుడు
ఓటికంటియురుము. ద్వ. వి. చర్మవాద్య విశేషము
ఓటికాడు. దే. వి. ఏకాకి, పంది, సన్యాసి, విదోగి [వేలుపు
ఓటికొమ్మదేవర. దే. వి. ఓటికొమ్ము
ఓటికొమ్మువేలుపు. దే. వి. విఘ్నేశ్వరుడు
ఓటిజోడెపువాడు. దే. వి. పడుగు, బ్రహ్మచారి
ఓటిపడు. ద్వ. అ. క్రి. అసహాయుడగు
ఓటిపాటు. దే. వి. ఏకాంతము
ఓటిపోగు. దే. వి. బలరాముడు, ఏకకుండలుడు
ఓటిమ్రాకులపెసుమప్ప. దే. వి. గాలి
ఓటియం. శ. వి. లొడెపిట, ఉష్ట్రము
ఓటియడుగుగత్తెర. ద్వ. వి. మల్లయుద్ధవిశేషము
ఓటివేలు. దే. వి. అల్పాచమానము విడుచుటకు బడిపిల్లలు పంతులుగారిని అడుగుటకు చూపెడి వేలి గుఱుతు. (వ్య. ఒంటేలు)
ఓంటీలు. దే. వి. బ. చెవిపోగులు
ఓంటు. దే. అ. క్రి. అనుకూలించు, సరిపడు, ఇమ్ము. స. క్రి. స్పృశించు, చేరు. వి. గ్రామసమూహము, మైత్రి
ఓంటుకొను. దే. స. క్రి. చేరు, పొందు
ఓంటుబావి. దే. వి. కర్ణభూషావిశేషము
ఓంటులు. దే వి. బ. చెవులపోగులు. రూ. ఒంట్లు
ఓండె = ఒంటియ
ఓంట్రింపు. దే. వి. అసహాయుడైన బంటు
ఓంట్లు. శ. వి. బ. ఒకటి మొదలైన అంకెలు, దే. వి. పురుషుల కర్ణభూషణము
ఒండ. దే. వి. చెలుపు, గోరుచుట్టు
ఒండమిందరిమాటలు. దే. వి. వ్యర్థవచనములు

ఒండు. దే. వి. వరదనీరు తీసినపిమ్మట నేల కంటుకొనియున్న ఱొద [స్వరము
ఒండు. త. సర్వ. అన్యము, ఏకము, పర
ఒండె. దే. అవ్య. అటుగానిపక్షమున, కాని
ఒండేని. దే. అవ్య. అట్లుకానిపక్షమున, కాని
ఒండొండ. దే. అవ్య. క్రమక్రమముగా
ఒండొండు. దే. సర్వ. పరస్పరము, అన్యోన్యము [చుక, కొంచెము
ఒండొక. దే. సర్వ. వేఱొక. అవ్య. ఇం.
ఒండొకఁడు. దే. సర్వ. ఇతరుఁడు
ఒండొకరుఁడు. దే. స. పరస్పరము
ఒండొరుఁడు = ఒండొకరుఁడు. రూ. ఒండొరువుఁడు
ఒండ్లు. దే. విణ. ఇతరులు [జేయు
ఒందించు. దే. స. క్రి. పొందించు, కలుగఁ
ఒందిక. దే. వి. ఒద్దిక, మైత్రి
ఒందిలి. దే. వి. దుఃఖము, ఆపద. విణ. దుఃఖము కలవాఁడు. రూ. ఒంజిలి
ఒందిలిపడు. ద్వ. అ. క్రి. దుఃఖించు, దైన్యమందు
ఒందు. దే. స. క్రి. పొందు, ప్రవేశించు, రమించు. అ. క్రి. కలుగు, ఇంపగు.
ఒక. త. స. ఒకానొక, ఒక్కటి, అన్యము, సామాన్యము, కొంత, గణనీయము, (ఈ పదము అనిర్వాచ్యము అనిర్దేశము మున్నగు వానిం దెల్పును.)
ఒకఁడు. త. సర్వ. ఆపుఁడు, ఏకాకి, అన్యము, ఏకము [ఒకచోట
ఒకట. త. అవ్య. ద్రు. ఏకకాలమున, కూడ,
ఒకటి. త. సర్వ. ఏకము. అన్యము, ఒక విషయము, సమానము
ఒకఱ = ఒకతె
ఒకతల. దే. వి. ఒకవైపు
ఒకతి = ఒకత
ఒకతుక = రూ. ఒకర్తుక
ఒకతె. త. సర్వ. ఏకస్త్రీ, ఒకఆఁడుచి, పరస్త్రీ
ఒకలేపు. దే. అవ్య. ఒక కడప
ఒకపరి. దే. అవ్య. ఒకలేపు. రూ. ఒకసారి
ఒకపెట్టు. దే. అవ్య. ఏకకాలమున
ఒకమొగి. దే. అవ్య. ఏకకాలమున
ఒకరిత = ఒకత. రూ. ఒకర్త
ఒకరితి = ఒకతి. రూ. ఒకర్తి
ఒకరితె = ఒకతె. రూ. ఒకర్తె [వుఁడు
ఒకరుఁడు. త. సర్వ. ఒకఁడు. రూ. ఒకరు
ఒకర్తు. త. సర్వ. ఒక ఆఁడుది. రూ. ఒకర్తుక
ఒకానొక. త. విణ. ఉద్దేశింపఁబడని, నిర్దిష్టమైన [ఇంచుక
ఒకింత. త. స. మిక్కిలి కొంచెము. అవ్య.
ఒకొ. దే. అవ్య. సందేహాము ప్రశ్నము డోహాము దెలుపును. కాక్యర్థము. రూ. ఒఁకొ, ఒక్కొ
ఒకొఁడు = ఒకఁడు
ఒకొట = ఒకట
ఒకొటి = ఒకటి
ఒకొత = ఒకత
ఒకొతి = ఒకతి
ఒకొతుక = ఒకతుక
ఒకొతె = ఒకతె
ఒకొరిత = ఒకరిత
ఒకొరితి = ఒకరితి
ఒకొరితె = ఒకరితె
ఒకొరుఁడు = ఒకఁడు. రూ. ఒకొరువుఁడు
ఒకొర్త = ఒకత, కేవలార్థకార్థనిర్దేశాద్యర్థకము
ఒకొర్తు = ఒకర్తు
ఒకొర్తుక = ఒకర్తుక
ఒక్క = ఒక

ఒక్కంత. ద్వ. విణ. ఒక్క పరిమాణము గలది, సమానము, ఖండములైనది, ఒక్కమాఱుగా

ఒక్కఁడు = ఒకఁడు

ఒక్కట = ఒకట

ఒక్కటి = ఒకటి

ఒక్కత = ఒకత

ఒక్కతి = ఒకతి

ఒక్కతుక = ఒకతుక

ఒక్కతూరు. దే. అవ్య. ఒక తడవ

ఒక్కతె = ఒఁకతె, ఏకశబ్దమునకు మహార్థకరూపము

ఒక్కపొద్దు. త. వి. ప్రతనియమముతోఁ జేయఁబట్టి ఒక్కపూఁట భోజనము, ఉపవాసము

ఒక్కము. త. వి. ఏకసంఖ్య

ఒక్కయూక. దే. అవ్య. ద్రు. ఒక్కొక్కలు, ఒక్కొక్కఁడి

ఒక్కరిత = ఒకరిత

ఒక్కరితి = ఒకరితి

ఒక్కరితె = ఒకరితె [వుఁడు

ఒక్కరుఁడు = ఒకఁడు. రూ. ఒక్కరు

ఒక్కర్తు = ఒకర్తు

ఒక్కర్తుక = ఒకర్తుక [క్రీడ

ఒక్కసిగొప్పు. దే. వి. ఒకానొక బాల

ఒక్కాణము. త. వి. వ్యాఖ్యానము

ఒక్కాణించు. త. స. క్రి. వ్యాఖ్యానించు, చెప్పు [ఒక్క యుమ్మడి

ఒక్కుమ్మడి. దే. అవ్య. ఒక పెట్టున. రూ. ఒక్కొఁఱి. త. క్రి. విణ. ఉగ్రము, ఉగ్ర భావము, వాతాత్తుగా [స. ఒక

ఒక్కొ. దే. అవ్య. ఒక్కో. రూ. ఒక్కొఁక.

ఒక్కొఁడు. దే. సర్వ. ఒక్కఁడు

ఒక్కొలు. దే. అవ్య. ఒక్కసారిగా

ఒగఁతె = ఒకతె [వాని రుచి

ఒగరు. త. వి. పచ్చిదానిమ్మ మొదలగు

ఒగరుచు. త. అ. క్రి. ఒగరగు, ఆహూస పడు. రూ. ఒగర్చు

ఒగరుపు. దే. వి. ఒగర్పుట. రూ. ఒగర్పు

ఒగరొక్కు. ద్వ. అ. క్రి. ఒగరగు

ఒగి. దే. అవ్య. ద్రు. క్రమముగా, పరుసగా, చక్కఁగా, శ్రద్ధతో, (కొన్ని యెడల వాక్యాలంకారముగాఁ గాన నగును)

ఒగిదిగ. దే. వి. బేడబిల్ల

ఒగుము. దే. వి. ఎండిన జొన్నచోప్ప, సొరుగాకు [చిక్కు

ఒగుదుపఱచు. దే. అ. క్రి. కృశించు,

ఒగ్గము. దే. వి. ఏనుఁగులను పట్టుటకై చేయఁబడిన పల్లము, ఓదము; తఁటిమెన పట్టువస్త్రవును కదలనీక నుంచు పని ముట్టు

ఒగ్గు. దే. అ. క్రి. ఒడ్డు, సిద్ధపడు, స్వాధీనపడు, చేఁచు. స. క్రి. పట్టు, పఱచు, పన్ను, నిల్పు. పంచు

ఒగ్గుబల్ల. దే. వి. తఁటిమెనపట్టెడు కొయ్యకు ఆధారమయిన బల్ల

ఒచ్చెము. దే. వి. కొఱఁత, అవమానము, హైన్యము, తప్పువ్యాజము. విణ. అసుచితము. రూ. ఒచ్చేము

ఒచ్చెల. దే. అవ్య. ఓచెల్ల (సంతాపాశ్చర్యాదులఁ దెల్పును)

ఒచ్చేవడు. ద్వ. అ. క్రి. అవమానపడు

ఒజ్జ. త. వి. ఉపాధ్యాయుఁడు, గురువు, పురోహితుఁడు [యత్వము

ఒజ్జనము. త. వి. ఒజ్జదనము, ఉపాధ్యా

ఒజ్జబంతి. త. వి. ఉపాధ్యాయుఁడు చూపినపద్దతి, మేలుబంతి, ఒరవడి

ఒజ్జెరి. ద్వ. వి. పురోహితుఁడు, హీన విప్రుఁడు

ఒజ్జెఱికము = ఒజ్జెనము

ఒజ్జెసాని. త. వి. ఉపాధ్యాయునిభార్య

ఒజ్జొ = ఒజ్జె

ఒట్టు. దే. అ. క్రి. కలుగు, ఉంచు. స క్రి. రగుల్చు, కాల్చు, పెట్టు, క్రాగు. వి. ఆన, శపథము, మొత్తము

ఒట్టుగొను. దే. అ. క్రి. ఒట్టుపెట్టుకొను

ఒట్టుపెట్టు. దే. స. క్రి. నిషేధించు, శపించు

ఒడఁగూడు. దే. అ. క్రి. సిద్ధించు, చేరు, వర్తిల్లు, ప్రాగుపడు, వీలగు. స. క్రి. పొందు

ఒడఁగూర్చు. దే. స. క్రి. ఒడఁగూడఁజేయు, కలిగించు, కూర్చు, సమకూర్చు, ఫలింపఁజేయు

ఒడఁబడిక. దే. వి. సమ్మతి, సమ్మతించి వ్రాసి ఇచ్చిన వ్రాత. రూ. ఒడంబడిక

ఒడఁబడు. దే. అ. క్రి. సమ్మతించు, అనుకూలించు, సరిపోవు, కుదురు. స. క్రి. సహించు, ఓర్చు, సంతోషించు. రూ. ఒడంబడు

ఒడఁబఱిచు. దే. స. క్రి. ఒడఁబడఁజేయు

ఒడఁబఱుచు. దే. స. క్రి. ఒప్పించు, ఆమోదింపఁజేయు. రూ. ఒడఁబర్చు

ఒడఁబాటు. దే. వి. సమ్మతి, సంధి

ఒడఁబాటువడ్డి. దే. వి. అడిగినపు డిచ్చు చుండెడివడ్డి

ఒడగొను. దే. స. క్రి. కొల్లగొట్టు

ఒడగోలు. దే. వి చూ. కొల్లగొట్టుట

ఒడగోలుకొను. దే. స. క్రి. అపహరించు, చూ. కొనగొను

ఒడచూ. దే. వి. దోపుడు

ఒడదోలు. దే. వి. తోలుకపచము

ఒడపప్పు. దే. వి. వడపప్పు

ఒడపి. దే. వి. గండి, రంధ్రము

ఒడమి. దే. వి. ధనము, నగ

ఒడమె = ఒడమి

ఒడయఁడు. దే. వి. ప్రభువు, మగఁడు, ప్రధాన సేనాపతి. విణ. స్వామి శ్రేష్ఠుఁడు. రూ. ఒడయండు

ఒడయురాలు. దే. వి. స్వామిని, ప్రభువు భార్య. విణ. అధికారిణి

ఒడలిచోపాడయఁడు. దే. వి. ఇంద్రుఁడు

ఒడలు. దే. వి. శరీరము

ఒడలెత్తు. దే. అ. క్రి. జన్మించు

ఒడి. దే. వి. తొడపైభాగము, ఒడుపు, బట్టముంగొంగు, పశుయోని

ఒడిఁబ్రాలు. దే. వి పెండ్లికూఁతురి ఒడియందు మంగళార్థము పోసెడి బియ్యము

ఒడికట్టు. దే. అ. క్రి. యత్నించు, అన్నిటికిని సిద్ధపడు. వి. ఒడ్డాణము, ఒడిపై ధరించిన వస్త్రము

ఒడికము. దే. వి. యుక్తము, ఉపాయము, ఆందము, ప్రేమ, వాత్సల్యము. విణ. ఇంపైనది, తృప్తి నిచ్చునది [వాఁడు

ఒడికాఁడు. దే. విణ. సమయము తెలిసిన

ఒడికారము. దే. వి. ఉద్రేకము, ఒడుపు

ఒడిదాడు. దే. వి. పెటసాధనము, ఉచ్చు

ఒడిదారము. దే. వి. ఆడుదాని మొలనూలు

ఒడిపిలి. దే. వి ఒకవిధమగు బియ్యము

ఒడియించు. దే. స. క్రి. ఒడియఁజేయు, లీయించు

ఒడియము. దే. అ. క్రి. ప్రవహించు, వడియు, కాలు, పైకెగరు. స. క్రి. ఆకర్షించు, పైకెగిరిపట్టుకొను, లాగు, పొందు

ఒడిసియ. దే. వి. ఒడిసె, ఒడిసెగడ్డ
ఒడిసె. దే. వి. వృత్తవిశేషము, ఒడిసెగడ్డ
ఒడిసెగడ్డ. దే. వి. బిళ్లరోగము
ఒడిసెప్రా. దే. వి. బ. అడవిలోపండు ధాన్యవిశేషము
ఒడిసెల. దే. వి. రాళ్లవిసరివ్రేయుత్రాడు
ఒడిసెలకాఁడు. దే. వి. ఒడిసెలవేయువాఁడు
ఒడుచు. దే. స. క్రి. ఓడించు, పాడుచు, బాధించు, వధించు, బలాత్కారముగా లాగు, గ్రహించు
ఒడుదొడుకు. దే. విణ. కష్టమైనది, సమముకానిది, ఎగుడుదిగుడైనది. వి. సమముకామి, సంకటము
ఒడుపరి. దే. విణ. టక్కరి, మోసగాఁడు
ఒడుపు. దే. వి. టక్కు, మాయపూనిక, లాభము, ఉపాయము, వీలు. స. క్రి. లక్ష్యము పెట్టి దాఁటినదాఁటు, ఎత్తుకొనిపోవఁజూచు
ఒడ్డగ. దే. వి. రెండిట్టికొమ్ములు జతచేసి యేర్పఱచిన ఆయుధవిశేషము
ఒడ్డగించు. దే. స. క్రి. ఆతిశయిల్లఁజేయు, పంచు, వ్రాల్చు
ఒడ్డగిలు = ఒడ్డగిల్లు
ఒడ్డగిల్లు. దే. ఆ. క్రి. ఒత్తిగిలు, అతిశయించు, స్రవించు, ఉప్పొంగు, ఒఱగు
ఒడ్డగొడవు. దే. విణ. బండివాటుపడు, తలక్రిందైనది, విపర్యస్తము
ఒడ్డణము. త. వి. ఒడ్డాణము
ఒడ్డణము. దే. వి. వ్యూహము, పందెము పెట్టినవస్తువు
ఒడ్డతనము. త. వి. కేడెము
ఒడ్డరి. దే. విణ. ఆశచూపువాఁడు
ఒడ్డరితనము. దే. వి. ఆశపెట్టుట
ఒడ్డాణము. త. వి. యోగపట్టె, స్త్రీలు నడుమునకు వేసికొనెడి ఆభరణము, ఆసన విశేషము. రూ. ఒడ్డియాణము
ఒడ్డావి. త. వి. ఓఢ్రదేశము
ఒడ్డారము. దే. వి. ద్వేషము, ప్రతిఘటించుట, వేళాకోళము, పంతము, మాటెత్తు
ఒడ్డారించు. దే. ఆ. క్రి. పలుకు, సాహసించు, ఖగగొను, మాఱొడ్డు
ఒడ్డించు. దే. ఆ. క్రి. వ్యతిరేకించు, నిరాకరించు. స. క్రి. ఒడ్డునట్లుచేయు
ఒడ్డిక. దే. వి. ఒకవిధమగుపాత్ర
ఒడ్డిమి. త. వి. ఒడ్డు, పందెము
ఒడ్డియ. త. వి. ఒడ్డెవాఁడు
ఒడ్డీ. దే. వి. ఒకజాతి పావురము
ఒడ్డీఁడు. త వి. ఓఢ్రదేశపురాజు, ఒకజాతి పావురము, ఉడ్డీన గతి
ఒడ్డు. దే. న, క్రి. పందెము వేయు, చాఁచు, ఉంచు, దాఁటు, ఒగ్గు, ఏయు. వి. తీరము, పందెము, వ్యూహము, పూనిక, అడ్డశాటు. విణ. స్థూలము, పెద్ద, అధికము, విశాలము
ఒడ్డు. త. సర్వ. అన్యుఁడు, ఏకకుఁడు
ఒడ్డుకొను. దే. ఆ. క్రి. తప్పుకొను. స. క్రి. ప్రారంభించు
ఒడ్డుగుండ్లు. దే. వి. బ. బాలక్రీడావిశేషము, అచ్చనగండ్లకాయలు
ఒడ్డువిడుపు. దే. వి. బాలక్రీడావిశేషము
ఒడ్డె. త. వి. ఒడ్డియ, ఓఢ్రదేశస్థుఁడు
ఒడ్డొఱకము. దే. విణ. ఎగుడుదిగుడైనది (భూమి) [కొలువు
ఒడ్డోలగము. దే. వి. పెద్దసభ, నిండు
ఒత్తగిల్లు. దే. ఆ. క్రి. ఒఱగు, అంటుకొను, తోలఁగు. రూ. ఒత్తగిలు, ఒత్తిగిలు
ఒత్తడము. దే. వి. తఱచు, ఒత్తుడు, పీడనము

ఒత్తడి. దే. వి. రాపు, తఱుచుఁదనము, బాధ, సమ్మర్దము

ఒత్తరము. దే. ఒ. ఉద్రేకము, ముమ్మరము. విణ. ఉద్రేకించినది

ఒత్తరించు. త. స. క్రి. మించు, ఉద్రేకము కలుగఁజేయు, అతిశయింపఁజేయు, చిమ్ము

ఒత్తి. దే. అవ్య. గట్టిగా

ఒత్తిడి. దే. వి. పీడనము, అదుముడు

ఒత్తియాడు. దే. స. క్రి. దూషించు

ఒత్తిరించు. దే. స. క్రి. మించు, ఆక్రమించు, చిమ్ము, ఉద్రేకము పుట్టించు

ఒత్తిలి. దే. అవ్య. గట్టిగా, పట్టుగా

ఒత్తిలు. దే. అ. క్రి. ప్రక్కకు ఒఱగు, తప్పుకొను, ఒత్తు, నొక్కు, రూ. ఒత్తిల్లు

ఒత్తు. దే. స. క్రి. పాదుచేసికొను, దట్టపఱచు, అదుము, కాళ్లుపిసుకు, శంఖములు ఊఁదు, బాధించు, నొక్కు, బలాత్కరించు, పిసుకు, తుడుచు, అద్దు, గొంటు, ఒఱగు, త్రోయు, పరివాహించు, పరీక్షించు, చేర్చు, ఆక్రమించు. అ. క్రి. అధికమగు, కేకవేయు, మీఁదికి వచ్చు, గుచ్చుకొను, పాదను, ఒఱగు. వి. ఒత్తుడు, దట్టము, ఆక్రమణము, బాధ, తఱుచు, పిడుచు, ఊనిపలుకుటకై కొన్ని యక్షరముల క్రింద వేయఁబడు గుర్తు, మెత్త, తుడుపు, అద్దుట, వ్రాయునపుడు కాకితమున కడుగున పెట్టుకొను అట్ట మొ. ద్వితీయము. విణ. సాంద్రము, మిక్కుటము

ఒత్తుకమ్మి. ద్వ. వి. బొద్దులకు ప్రక్కల కమ్మివలె నేర్పఱచెడు అవయవ విశేషము

ఒత్తుకాఁడు. దే. వి. సుతిపోయుంవాఁడు

ఒత్తుకొను. దే. స. క్రి. పాదుచుకొను, ఆక్రమించుకొను, అద్దుకొను. అ. క్రి. ముమ్మరమగు, లొలఁగు

ఒత్తుడు. దే. ది. అదుముఁడు, పీడనము. రూ. ఒత్తిడి, వ్రాయునపుడు కాగితము క్రింద నుంచఁబడినది

ఒత్తుదెంచు. దే. స. క్రి. నొక్కు

ఒత్తులు. దే. వి. బ. బిడ్డలచేతియొకదినుసు బంగారు సొమ్ము, స్త్రీలయాభరణ విశేషము

ఒత్తువడు. ద్వ. అ. క్రి. అదుముడుపడు

ఒత్తెడుపిల్ల. దే. వి. పుసుఁగుపిల్ల

ఒత్తొరవు. దే. వి. మిక్కిలి రాపిడి, అదుముఁడు, ఒత్తుడు, బాధ

ఒదకలి. దే. వి. సరసము

ఒదరు. దే. అ. క్రి. సంభ్రమించు, వదరు, విజృంభించు, గర్వించు. స. క్రి. నిందించు

ఒదరుచు. దే. స. క్రి. ఊడఁదీయు, పెఱుకు. రూ. ఒదర్చు

ఒదలు. దే. అ. క్రి. వృద్ధిపొందు, పొదలు

ఒదవు. త. అ. క్రి. ఉపయోగించు, యుక్తమగు, కాఱు, దొరకు, వినియోగపడు, పెంపారు, సిద్ధించు, వచ్చు, ఒప్పారు. స. క్రి. ఇచ్చు. [ఉపయుక్తము

ఒదవుబడి. ద్వ. వి. ఉపయోగము. విణ.

ఒదిగిలి. దే. వి. ఒఱఁగుట [కొఱగు

ఒదిగిలు. దే. అ. క్రి. ఒత్తగిల్లు, ప్రక్కకొఱగు

ఒదికిలఁబడు. ద్వ. అ. క్రి. ప్రక్కకొఱగు

ఒదికిలు. దే. అ. క్రి. ఒత్తిగిలు, ప్రక్కకొఱగు

ఒదిపిరిపాలు. దే. ప. బ. అధికమగు, క్రమ్ము

ఒదుఁగఁబడు. ద్వ. అ. క్రి. ఒదుఁగు

ఒదుఁగఁబాఱు. ద్వ. అ. క్రి. ఒదుఁగు

ఒదుఁగు. దే. అ. క్రి. లొలఁగు, దాఁగు, ముడుఁగు, కలిసిపోవు, విధేయమగు

ఒదుఁగుపడు. ద్వ. అ. క్రి. లొలఁగు, ఆణఁగు, నశించు

ఒదుఁగువాటు. ద్వ. వి. లొలఁగుట

ఒదుఁగు. దే. విణ. సమృద్ధము,అధికము.వి. సంగీతమున సంగతులు పలుకుట. అ. క్రి. అధికమగు. రూ. ఒదువు

ఒదుఁగుబడి. దే. వి. సమృద్ధి, సంగీతమున సంగతులు పలుకు శక్తి

ఒదుపు. దే. అ. క్రి. అధికమగు, క్రమ్ము

ఒద్ద. దే. వి. ఔ., అనా. సమీపము

ఒద్ది. దే. వి. అజశృంగి †

ఒద్దిక. దే.వి. అనుకూల్యము, మిత్రభావము, ఒక వస్తువునకు సరియగు తూనికకాయి మొదలగునవి, ప్రేమము, సామ్యము, పొందిక [ఒద్దియ

ఒద్దె. దే. విణ. విస్తారము, అధికము. రూ.

ఒనగూడు. దే. అ. క్రి. సిద్ధించు, కలియు

ఒనగూర్చు. దే.స.క్రి. సిద్ధించునట్లుచేయు, కలుగఁజేయు, తూర్చు [అలంకరించు

ఒనరఁజేయు. దే. స. క్రి. పొసఁగఁజేయు,

ఒనరారు. దే. అ. క్రి. ఒప్పు

ఒనరించు. దే. స. క్రి. చేయు, ఇచ్చు, రచించు, నిర్మించు, సియమించు

ఒనరిక. దే. వి. పొంకము, పొందిక

ఒనరు. దే. అ.క్రి. ఒప్పు, నెరపడు, కలుగు, పొసఁగు. వి. ఇంపు, వీలు, వాటము, పొందిక. విణ. ఇంపైనది

ఒనరించు. దే. స. క్రి. ఒనరించు, చేయు, ఇచ్చు, నియమించు. రూ. ఒనర్చు

ఒనరుపడు. ద్వ. అ. క్రి. పొందుపడు, అనుకూలించు

ఒనర్చు. దే. స. క్రి. చేయు, సృజించు, రచించు, నిర్మించు, సిద్ధింపఁజేయు, తూర్చు, విభజించు

ఒనవెట్టుకొను. దే. అ. క్రి. పొంచువేయు

ఒప్పందము. దే. వి. ఒప్పించిన నిర్ణయము, బేరము , వెలలవిషయమై ఏర్పఱచికొనిన నిర్ణాటు

ఒప్పగించు. త. స. క్రి. అప్పగించు, అధీనముచేయు, కంఠస్థముచేసి చదువు

ఒప్పగించుకొను. దే. స. క్రి, స్వాధీనముచేసికొను, బాలునిపాఠమును విను

ఒప్పగింత. త. వి. అప్పగింత

ఒప్పచెప్పు. దే. స. క్రి. ఒప్పగించు

ఒప్పనము. త. వి. అప్పనము, అర్పణము

ఒప్పనసేయు. ద్వ. స. క్రి. అప్పగించు

ఒప్పనికనము. దే వి. అపచారము,దోషము

ఒప్పనివాఁడు. దే. వి. విరోధి

ఒప్పమి. దే. వి. అంగీకరింపకుండుట, కీడు. కప్పు, నింద, అవమానము [చేవ్రాలు

ఒప్పము. దే. వి. మెఱుఁగు, అందము, అజ్ఞ,

ఒప్పరకించు. దే. స. క్రి. ఒప్పగించు

ఒప్పరము. దే. వి. జలదారి, నీళ్లు పోవు తూము

ఒప్పరికము. త. వి. ఉపేక్ష

ఒప్పరికించు. త. స. క్రి. ఉపేక్షించు

ఒప్పఱి. దే. విణ. కురూపి

ఒప్పఱు. దే. అ. క్రి. చలించు [లికా

ఒప్పాచారము. మి.వి ఒప్పందము, ముచ్చి

ఒప్పించు. త. స. క్రి. ఇచ్చు. ఒప్పగించు, స్వాధీనపఱచు,సమ్మతింపఁజేయు,చేర్చు

ఒప్పిదము. దే. వి. అంగీకారము, శోభ, అందము, అలంకారము, విధము విణ. మనోజ్ఞము, తగినది, ఒప్పనది

ఒప్పు. దే. అ. క్రి. తగు, శ్లేష్మమగు, అంద
మగు. స. క్రి. సమ్మతించు. వి. ఆందము,
తప్పుకాము, సమ్మతి, కాంతి, విధము,
గుణము, సత్పదార్థము, నేర్పు. విణ.
యుక్తము, తృప్తికరము, నమ్మదగినది,
అంగీకరింపదగినది

ఒప్పుకొను. దే. అ. క్రి. సమ్మతించు.
స. క్రి. లీలగొను

ఒప్పుకోలు. దే. వి. ఒప్పుకొనుట

ఒప్పుమిగులు. దే. అ. క్రి. ఒప్పారు

ఒప్పులకుప్ప. దే. వి. సౌందర్యరాశి, అంద
గత్తె, బాలికాక్రీడా విశేషము. విణ.
మిక్కిలి అందము గలది

ఒప్పులాడి. దే. వి. చక్కదనమగల
ఆడుది, ఆడుది

ఒప్పులు. దే. వి. బ. మంచివిషయములు

ఒప్పెసలారు. దే. అ. క్రి. మనోహరమగు

ఒబ్బట్లు. దే. వి. పోళీలు, హోళిగలు,
భక్ష్యవిశేషము

ఒబ్బిడి. దే. వి. పంటనుఱపిడి, నాశము,
చక్కదిద్దుట, చెదరియున్న వస్తువుల
నొకచోట జేర్చుట

ఒమ్మచ్చు. దే. వి. మణులను పొదుగుటకు
చేయబడిన బంగారునగ

ఒమ్మమి. దే. వి. సరిపడమి, పగ

ఒమ్మిక. దే. వి. పొందిక, ఇమిడిక

ఒమ్మివచ్చు. దే. క్రి. అచ్చివచ్చు

ఒమ్ము. దే. అ. క్రి. ఒప్పు. చుట్టుకొను,
సరిపడు, ఒప్పు. వి. బలుపు, కీడు. విణ.
స్థూలము, విశాలము, వికసికము

ఒమ్మువచ్చు. దే. అ. క్రి. ఒమ్ము సరిపడు

ఒయారము. దే. వి. విలాసము, గర్వము,
సౌందర్యము, విధము. విణ. విలాసము
గలది

ఒయారి. దే. వి. శృంగారచేష్టలుగల స్త్రీ.
విణ. సౌందర్యము గలది, మనోహ
రుడు

ఒయ్య. దే. అవ్య. ద్రు. మెల్లగా,
తిన్నగా, స్పష్టముగా, సాటునట్లు

ఒయ్యన. దే. అవ్య. తిన్నగా, మెల్లగా,
వరుసగా, విలాసముగా [అందము

ఒయ్యారము. దే. వి. విలాసము, గర్వము,

ఒయ్యారి. దే. వి ఒయారి

ఒర. దే. వి. ఒరపెట్టుట, సామ్యము, రాజ
కీయాలోచనము [గంటగీయం

ఒరకొను. దే. స. క్రి. పరీక్షించు, ఒర

ఒరగట్టు. దే. వి. చుట్టగా జుట్టికట్టిన
వస్త్రపుకట్టు

ఒరగడుగు. దే. వి. రెండవసారి బియ్యము
కడిగిననీరు, తేటకడుగు

ఒరగల్లు. దే. వి. బంగారమును ఒరపెట్టెడు
రాయి, పరీక్షాస్థానము

ఒరగాలు. దే. వి. బ. ఒరగినకాలు,
కుంటికాలు, ఒంటికాలు

ఒరగావించు. దే. స. క్రి. ఒరగొను

ఒరగు. దే. అ. క్రి. పడు, వంగు, చచ్చు,
వ్రాలు, లేకపోవు. వి. వంపు, లోపము,
ఒరగుదిండు

ఒరగుబిల్ల. దే వి. తలగడ [ఒరగొడ్డెము

ఒరగొడ్డియము. దే. వి. వంకరమాట. రూ.

ఒరగొను. దే. స. క్రి. ఒరపెట్టు, రాచే,
అణుగదేయు, బంగారులోనగువానిని
ఒరయు, తోము [బాతినదుక్కి

ఒరచాలుదుక్కి. దే వి. చాలాలేకగా

ఒరచే. దే. స. క్రి. నునుపుచేయు

ఒరచేబద్ద. దే. వి. చిత్రిక, పలకలు లో
నగువానిని నునుపుచేయు పట్టువాని పని
ముట్టు

ఒరపదను. దే. వి. కొంచెపుతడి
ఒరపిడి. దే. వి. రాయిడి, ఘర్షణము
ఒరపు. దే. వి. ఒరపిడి, అదుముడు
ఒరపెట్టు. దే. క్రి. బంగారును ఒరయు
ఒరము. దే. స. క్రి. వేడెక్కు, పొందు
ఒరయక. దే. వి. రాపిడి, మచ్చరము
ఒరయు. దే. అ. క్రి. మచ్చరించు, తగులు, ఒరపిడి కలిగించు. స. క్రి. ఒరపెట్టు, రాచు, పొందు. పరీక్షించు, వెదకు, విచారించు, సమీపించు, గోరు, ఎదుర్కొను
ఒరయుగడ. దే. వి. ఒరపిడి
ఒరలు. దే. అ. క్రి. దొరలు
ఒరవడి. దే. వి. విద్యార్థులు అక్షరములు కుదురుటకై మేలుబంతిఁ జూచి వ్రాసెడి వ్రాత, మేలుబంతి
ఒరసికొనిపోవు. దే. అ. క్రి. రాచుకొని పోవు, దోగిపోవు, పుండుపడు
ఒరసికొను. దే. స. క్రి. తాకు, తగులు
ఒరసు. దే. వి. పోలిక, ఉపమ
ఒరి. దే. వి. పగ
ఒరిగ. దే. వి. నమస్కారము, కైమోడ్పు
ఒరిగట్టు. దే. అ. క్రి. పగగొను
ఒరిజే. దే. వి. ఏరుగు మెడగొలను
ఒరిజనలు. ఆం. విణ. అసలు, దరఖాస్తు
ఒరిమ. త. వి. ఆనుకూల్యము, ఒద్దిక, ఐక మత్యము, మైత్రి. ఆసక్తి [లుఁడు
ఒరిమిఁడి. ద్వ. విణ. విరోధి, ప్రతికూ
ఒరిమిక. దే. వి. ఒరిమ, వినయము, శ్రద్ధ
ఒరుఁడు. త. సర్వ. ఒకరుఁడు, ఇతరుఁడు
ఒరుదల. దే. వి. కొండెకానికనము. విణ. కొండెకాఁడు
ఒరుదలకాఁడు. దే. విణ. కొండెకాఁడు
ఒరుము. దే. అ. క్రి. కలయు, చుఱుకగు, తీక్ష్ణమగు [రూ. ఒరుఁడు
ఒరువుఁడు. త. సర్వ. అన్యుఁడు, ఒకఁడు.
ఒఱ. దే. వి. కల్పితమాత్ర, గొసెన, బూటి యొఱ
ఒఱకటము. దే. వి. సంకటము. విణ. విషమము, ఎగుడు దిగుడు [కము
ఒఱకము. దే. వి. కల్లము, సంకటము, సర
ఒఱకాటము = ఒఱకటము
ఒఱగఁబడు. ద్వ. అ. క్రి. ఒఱగు
ఒఱగడ్డము. దే. వి. సంకటము, ఇక్కట్టు. విణ. విషమము [ఒఱగుదిండు
ఒఱగు. దే. అ. క్రి. వంగు, వ్రాలు. వి.
ఒఱగువోవు. దే. అ. క్రి. ఒఱగఁబడు
ఒఱగొడ్డెము. ద్వ. వి. మనస్సు నొప్పించెడు వంకరమాట. రూ. వఱగొడ్డము
ఒఱటు. దే. విణ. దుష్కీలుఁడు, మొఱకు
ఒఱపరి. దే. విణ. సౌందర్యవంతుఁడు, ఉపాయశాలి, చతురుఁడు
ఒఱపారు. దే. అ. క్రి. మధురమగు
ఒఱపిడి. దే. విణ. ఆయోగ్యుఁడు, నీచుఁడు
ఒఱపు. దే. వి. సౌందర్యము, ఉపాయము, ఆదర్శము, విధము, యోగ్యత, దృఢము, యోగ్యము, నీతి, ధైర్యము, లేజు, కోపము, ఓపిక, వానలేమి, చేవ, గట్టి. విణ. యుక్తము, దృఢము, విశాలము, అధికము
ఒఱపులాఁడి. దే. విణ. సౌందర్యవతియైన స్త్రీ
ఒఱపులాఁడు. దే. విణ. సుందరుఁడు
ఒఱపెంకు. దే. వి. బూటియొఱ
ఒఱలు. దే. అ. క్రి. విలపించు, మ్రోగు, కలఁగు
ఒఱవ. దే. విణ. వక్రము, వ్యత్యస్తము, వికృతము

ఒఱివఁబడు. ద్వ. అ. క్రి. ఒఱిగఁబడు

ఒఱివు = ఒఱిగు

ఒఱుగొమ్ము. ద్వ. వి. ఒకవైపుభారము హెచ్చగుటచే కలిగిన తూకము

ఒఱుబీజము. దే. వి. ఒక్క-ప్రక్క- బీజము వాఁచెడి వ్యాధివిశేషము

ఒట్టి. దే. విణ. కారమైనది. వి. కారము

ఒట్టిదనము. దే. వి. కటువు, కారము

ఒట్టికసింద. ద్వ. వి. కచోరము†

ఒట్టిన. దే. వి. కారము, వేడి

ఒట్టియ. దే. వి. సాధువుకానియావు. విణ. వక్రము. రూ. ఒట్టె [వి. కారము

ఒట్టు. దే. విణ. గొప్పది, పెద్దది, లోపము.

ఒట్టె. దే. విణ అవశేము, లోఁబడనిది

ఒలపఱ్ఱము. మి. వి. ఒక పఱ్ఱమును వహించుట, పఱ్ఱపాతము [టించు, విడుచు

ఒలయించు. దే. స. క్రి. కూర్చు, సంఘ

ఒలయు. దే. అ. క్రి. వ్యాపించు, కలుగు, వ్రేలాడు, ప్రవేశించు, ఒప్పు, చుట్టుకొను, కలయు, వీచు, బయలుపడు, ఇష్టపడు, ఒప్పు, జ్ఞప్తికివచ్చు. స. క్రి. కాంక్షించు, దగ్గఱు, వ్రాలు, అంటు, చేరు

ఒలి. దే. వి. ఒలుపు, దోఁపుడు

ఒలికి. దే. వి. సాదపేర్చెడిచోటు, చితి

ఒలికించు. దే స. క్రి. ఒలుకఁజేయు, క్రక్క-

ఒలికిబూడిద. దే. వి. చోరసాధనవిశేషము

ఒలిదామర. దే. వి. ఒకానొక చెట్టు†

ఒలిపించు. దే. స. క్రి. విప్పించు, ఊడదీయించు

ఒలిపుచ్చుకొను. దే. స. క్రి. బయటఁబడునట్లుచేయు, పోఁగొట్టుకొను

ఒలియు. దే. అ. క్రి. తోలు ఊడిపోవు

ఒలివడు. ద్వ. అ. క్రి. దోఁపుడుపోవు, కొల్లపోవు

ఒలుకు. దే. అ. క్రి. కిలుగు, కలఁగు, చిందు, దగ్ధమగు, కాఱు, ప్రకటమగు, స్రోగువడు, పోయు. స. క్రి. చల్లు. వి. ఒలుకుట

ఒలుకులమిట్ట. దే. వి. శ్మశానము, వల్లకాడు

ఒలుచు. దే. స. క్రి. ఊడుచు, తోలూడ్చు, అపహరించు, పొట్టుతీయు. రూ. ఒల్చు

ఒలుపు. దే. వి. ఒలుచోట, ఒకానొక కావ్యదోషము. రూ. ఒల్పు

ఒలె. దే. వి. ఒల్లె, వస్త్రము, ఉత్తరీయము

ఒలెవాటు. దే. వి. వస్త్రధారణము, ఒయ్యారముగా ధరించిన యుత్తరీయము (ఉత్తరీయమునకు కుచ్చెపెట్టి మెడచుట్టివచ్చునట్లు భుజములమీఁద ధరించుట). రూ. వల్లెవాటు, ఒల్లెవాటు

ఒల్చు = ఒలుచు, ఊడఁదీయు, కొల్లగొట్టు, పెఱుకు

ఒల్ల. త. క్రి. విణ. అల్ల, అలస్యము

ఒల్లఁబడు. ద్వ. అ. క్రి. ఒల్లమినందు

ఒల్లఁబోటు. ద్వ. వి. ఉపేక్ష, ఒల్లమి. విణ. అపేక్షింపఁబడనిది, పనికిమాలినది

ఒల్లఁబుచ్చు. దే. స. క్రి. మూర్ఛపుచ్చు

ఒల్లఁబోక. దే. వి. అనాదరము, కోపము

ఒల్లఁబోవు. దే. అ. క్రి. మూర్ఛిల్లు, చేష్టలుడుగు, ఆదరింపఁబడనిదగు, చిన్నఁబోవు, వాడు [పాయు, తీఱించు

ఒల్లగిల్లు. దే. అ. క్రి. ఆదరింపఁబడనిదగు,

ఒల్లన. త. క్రి. విణ. పిన్నఁగా, అల్లన, మిక్కుటముగా, శీఘ్రముగా

ఒల్లమి. దే. వి. వలవమి, వలపులేకయుండుట, విరోధము, అసహ్యత, నిరాకరణము

ఒల్లమం. దే. వి. మూర్ఖ [రూ. ఒల్లె
ఒల్లియ. దే. వి. పాగ, చీర, ఉత్తరీయము
ఒల్లు. దే. స. క్రి. ఇష్టపడు, కోరు, ప్రేమించే [వాటు
ఒల్లెవాటు. దే. వి. ఒలెవాటు. రూ. వల్లె
ఒవ్వమి. దే. వి. ఒప్పమి, విరోధము, దోషము
ఒవ్వు. దే. అ. క్రి. సరిపడు, గిట్టు, రూపు చెడు. వి. ధాన్యపుపన
ఒసఁగు. దే. స. క్రి. ఇచ్చు, నైవేద్యము పెట్టు, కలిగించే, ఒప్పగించు, బహూకరించు. వి. ఈవి, బహుమానము
ఒసపరి. దే. విణ. సుందరుడు, ఉత్కృష్టము, విలాసవంతము.
ఒసపరితనము. దే. వి. అందము, విలాసము
ఒసవు = ఒసఁగు (ఇచ్చు)
ఒసి. దే. అవ్య. చేటికాదిసంబోధనార్థకము. రూ. ఒసీ, ఓసీ
ఒసుకు. దే. వి. ఒకవిధమగుగాలము
ఒసులు. దే. అ. క్రి. తప్పుకొను
ఒవో. దే. అవ్య. ఓవో, ఆశ్చర్యార్థకము, సంబోధనార్థకము, ప్రశంసార్థకము
ఒవోహో. దే. అవ్య. ప్రశంసార్థకము
ఒళగు. దే. వి. ఒళవు
ఒళరు. దే. వి. వేరము, వ్యాజము. అ. క్రి. తబ్బిబ్బు మాటలాడు
ఒళవరి దే. విణ. మర్మజ్ఞుడు
ఒళవు. దే. వి మర్మము, రహస్యము, లోకువ, కలపు, వీణాదండము, బీటిక, చిన్నకుప్ప, నీచుడు
ఒళ్లమం. దే. వి. ఎళ్లమ, వీడుకలములు
ఒళ్లు. దే. వి. ఒడలు
ఒళ్లుచేయు. దే. అ. క్రి. బలిష్ఠముగ శరీరము పెరుఁగు, నిస్సత్త్వముగ శరీరము ఊరు
ఒళ్లుపెట్టు. దే. అ. క్రి. బలియు, రక్తము పెట్టు, కండపట్టు

ఓ

ఓ. ఒక యక్షరము, వక్రాక్షరములలో నొకటి. దే. అవ్య. సందేహమును, ప్రార్థనను, దుఃఖమును, ప్రశ్నమును, పిలిచినపుడు ఎచ్చరించుకొనుటను, అమ్మటను, సంబోధనమును, కిమర్థకాక్వర్థకములను, కాక్వర్థములను, కాఁబోలు నసూనర్థమును, ఆక్షేప నిరసన ప్రాచుర్యాదులను, సంఖ్యాధిక్యాదులను సూచించును
ఓంకారము. స. వి. ఓం అను ప్రణవాక్షరము, ప్రారంభము, సమ్మతి
ఓంకారేశ్వరుఁడు. స. వి. శివుఁడు
ఓంకృతి = ఓంకారము
ఓండ్ర. దే. వి. గాడిదయొక్క కూత
ఓండ్ర పెట్టు. దే. అ. క్రి. ఓండ్రించు
ఓండ్రించు. దే. వి. (గాడిద) కూయు, అఱచు
ఓఁక. దే. వి. పుల్లకలివెచెట్టు†
ఓఁకలివె = ఓఁక
ఓకణము. స. వి. పేరు. రూ. ఓకణి
ఓకము. స. వి. స్థానము, ఇల్లు
ఓకర. త. వి. వాంతి, రోఁత, డోఁకు
ఓకరించు. త. అ. క్రి. ఓకరవచ్చి ఉమియు, రోఁతఁడు
ఓకరింత. త. వి. ఓకరించుట, రోఁత
ఓకస్సు. స. వి. స్థానము, ఇల్లు, ఆశ్రయము
ఓకిలి. త. వి. ఓకర, డోఁకు

ఓకిలించు. త. అ. క్రి. వాంతిచేయు, ఓకరించు

ఓకిలింత. త. వి. ఓకరింత, రోత

ఓకు. గ్రా. వి. దుర్నిణీయంత్రము, అపకారము, ఒడుపు [వి. మంచిఓవు

ఓక్యము. స. విణ. ఇంటికనుకూలమైనది.

ఓగాత్యము. త. విణ. అశుభము, అమంగళము, అవాచ్యము

ఓగిలపగు. త. అ. క్రి. తగు, పాలుపడు

ఓగిలము. త. వి. యోగ్యము, యుక్తము

ఓగిరము. త. వి. ఆహారపదార్థము, తిండి, అన్నము. రూ. ఓయిరము, ఓరెము

ఓగు. దే. వి. చెఱుపు, కీడు, మూర్ఖుడు. విణ. అశుభమైనది [గుర్తుగలవాడు

ఓగులవాడు. దే. విణ. అధమాధముఁడను

ఓగులొడుచు. దే. అ. క్రి. దేవురించు, దైన్యపడు [వరుస, ఉపదేశము

ఓఘము. స. వి. సమూహము, ప్రవాహము,

ఓచెల. దే. అవ్య. ఆశ్చర్య సంతాపములను దెలుపును. రూ. ఓచెల్ల

ఓచే = ఓగు

ఓచేవాడు. దే. విణ. దుష్టుడు

ఓజము. స. విణ. జ్యోతిశ్శాస్త్రమునందు చేసి, ఓజస్సు, కావ్యగుణములు పదింటిలో నొకటి

ఓజస్వంతుడు. స. విణ. ఓజస్వి

ఓజస్వి. స. వి. ఓజస్సు కలవాడు

ఓజస్సు స. వి. తేజము, బలము, పరాక్రమము, ఉత్సాహము, వెలుఁగు, ఎండ, శ్రేష్ఠత, పటిమ, ధాతుపుష్టి, ఒకానొక కావ్యగుణము

ఓ.జే దే. వి. క్రమము, విధము, స్వభావము, ఆజ్ఞ, సన్నార్గము, నీతి, విరివి, భయము. త. వి. ఉత్సాహము, భయము, ఉపాధ్యాయుఁడు, నేర్పు

ఓజెగొను. దే. అ. క్రి. సానుకూలమగు

ఓజెగొల్పు. దే. స. క్రి. నేర్పుచూపు

ఓజెపడు. ద్వ. అ.క్రి. క్రమపడు, సిద్ధించు

ఓజెపఱుచు. ద్వ. స. క్రి. అలవఱుచు, సిద్ధముచేయు

ఓజెబంతి. త. వి. ఒజ్జెబంతి, ఆదర్శము

ఓజ్జె. దే. వి. కంసాలి, శిల్పి, శిల్పుల బిరుదాంకము [పరాజయము

ఓట. దే. వి. భయము, సంకోచము, నేర్పు,

ఓటకండ. దే. వి. భయము, పిటికికండ

ఓటమి. దే. వి. భయము, భంగము, ఓడిపోవుట

ఓటమిక = ఓటమి

ఓటమిపడు. ద్వ. అ. క్రి. ఓడు

ఓటమిపెట్టు. దే. స. క్రి. ఓడించు

ఓటము. దే. వి. అపజయము. అపమానము

ఓటరి. దే. విణ. అపజయము, ఆటయందోడినవాడు [నెన్నుకొనువాడు

ఓటరు. ఆ. వి. ఓటునిచ్చువాడు, ఆభ్యర్థి

ఓటఱు. దే. అ. క్రి. నిస్సత్త్వమగు, ఓడిపోవు, బెదరు. రూ. ఓటాఱు

ఓటిగుల్ల. దే. వి. నత్తగుల్ల [మాట

ఓటిపలుకు. దే. వి. ఓటిమాట, పరపతిలేని

ఓటిల్లుచిందఱి. దే. వి. బాలురాడుకొను నొక యాట

ఓటు. దే వి. అపజయము, భంగము.అవ్య. ప్రశ్నమును దెలుపును. (ఆం.) అభ్యర్థికిచేయు జయసూచకమగు గుఱుతు

ఓటుపడు. ద్వ.అ.క్రి. అపజయమునొందు, మోసపోవు, కోలుపోవు, పోగడపెట్టు. స. క్రి. ఓడిపోయి పోగొట్టుకొను

ఓటుపాటు. ద్వ. వి. ఓటుపడుట, పరాజయము

ఓటుపుచ్చు. ద్వ. స. క్రి. ఓడించు

ఓటుపోవు. ద్వ. అ. క్రి. ఓటుపడు. స. క్రి. అవమానపెట్టు

ఓటుసేయు. ద్వ. స. క్రి. భంగపఱుచు

ఓట్రించు. దే. స. క్రి. మోసగించు, వర్ణించు

ఓడ. తే. వి. నావ, కలము

ఓడంగి. త. వి. ఓడవాఁడు, పడవవాఁడు, దోనెకు లోకట్టువేసెడు దూలము

ఓడకంబము. దే. వి. ఓడనడుమవేయు నిడ్డుపాటి స్తంభము, ఓడకొడికంబము

ఓడకాఁడు. దే. వి. నావికుఁడు, ఓడలపై సరకులుదెచ్చియు అంపియు వ్యాపారము చేయువాఁడు

ఓడకూలి = ఓడకేవు [పణ్యము

ఓడకేవు. ద్వ. వి. ఓడకిచ్చెడుకూలి, తర

ఓడకొయ్య. ద్వ. వి. గుణవృక్షకము

ఓడపసుపు. ద్వ. వి. విదేశములనుండి దిగుమతియగు పసుపు, మేలిపసుపు

ఓడపోక. త. వి. ఓడలపై విదేశములనుండి దిగుమతియగు శ్రేష్ఠమైన పోక

ఓడబేరము. ద్వ. వి. ఓడపై జేయు వ్యాపారము [కాఁడు

ఓడబేహరి. ద్వ. వి. ఓడవర్తకుఁడు, ఓడ

ఓడమాలి. ద్వ. వి. సరంగు

ఓడము. స. వి. రాగాలాడము

ఓడరేవు. దే. వి. ఓడలువచ్చి నిలుచునట్టియు బయలుదేఱునట్టియు స్థలము, రేవుపట్టణము

ఓడవము స. వి. ఒకానొక రాగము

ఓడనాఁడు. ద్వ. వి. ఓడనడపువాఁడు

ఓడించు. దే. స. క్రి. జయించు, ఓడునట్లు చేయు

ఓడిక. దే. వి. ప్రవాహము, క్రిందికి పాఱెడు నీరు. విణ. ప్రవహించునది. స. వి. ధాన్యము [వేయు

ఓడిగించు. దే. స. క్రి. పూర్తిగా పోసి

ఓడిగిల్లు. దే. అ. క్రి. ప్రవహించు, పఱుగెత్తు, కాఱు. రూ. ఓడిగిలు

ఓడినక్క. దే. వి. పొట్టినక్క

ఓడు. దే. అ. క్రి. అపజయమునొందు, పశమగు, భయపడు, కాఱు, సంకోచించు, పాఱు, శక్తిహీనమగు. వి. కుండలో నగువానిబొక్క. విణ. ఓటిది, పగిలినది

ఓడుపడు. ద్వ. అ. క్రి. పగులు

ఓడుపఱుచు. ద్వ. స. క్రి. పగులఁగొట్టు, చిల్లులుపుచ్చు

ఓడుబిళ్ల దే. వి. ఇంటిపైఁగప్పెడు పెంకు

ఓడుపేయు. ద్వ. స. క్రి. చిల్లులుపుచ్చు, ఓడించు

ఓఢ్యాణము. స. వి. ఆసనవిశేషము, భూపా విశేషము, ఒడ్డాణము

ఓఢ్ర)పుష్పము. స. వి. దాసనపుచెట్టు†

ఓఢ్ర)ము. స. వి. ఉత్కలదేశము, ఆదేశపు భాష, దాసనపుచెట్టు† [వాఁడు

ఓఢ్రు)ఁడు. స. వి. ఓఢ్ర)దేశస్థుఁడు, ఒడ్డె

ఓణి. దే. వి. ఉత్తరీయము, ఉత్తరిగము, పైఁట. రూ. ఓణీ

ఓతప్రోతము. స. వి. నిలువుగాను అడ్డముగాను అంతటను వ్యాపించియున్నది, విరివియైనది [ప్రోగులు

ఓతము. స. విణ. నేయఁబడినది. వి. నిడుపు

ఓతువు. స. వి. పిల్లి

ఓదనము. స. వి. అన్నము, మేఘము

ఓదము. త. వి. ఏనుఁగులను పట్టుకొనుటకై చేయఁబడిన పల్లము, ఒగ్గము

ఓదారుచే. దే. స. క్రి. ఓరార్చు. రూ. ఓదార్చు

ఓదియ. దే. వి. చేనియందు కోతకోసి అక్కడక్కడ ఉంచఁబడిన పన. రూ. ఓది.

ఓదెకొంగ. దే. వి. కోతకాలములో ఓదెలయొద్దచేరు ఒక విసుసు కొంగ

ఓదెకొఱుకు. దే. ఒ. ఓదెకొంగ [కూలు

ఓదెపడు. ద్వ. అ. క్రి. ఓదెలవలెపడు,

ఓదెపాటు. ద్వ. వి. ఓదెవలెపడుట, కుప్ప గూలుట

ఓనమాలు = ఓశామాలు త. వి. బ. ఓం నమఃశివాయ మున్నగు నఱీరసము దాయము

ఓనికట్టు. దే. వి. కొండలనడిమి గొందిదారి

ఓనేయు. దే. స. క్రి. తూఁటునట్లు చేయు

ఓపమి. దే. వి. ప్రాలుమాలిక, బద్ధకము, అశక్తత, నింద

ఓపిక. దే. వి. శక్తి, సహనము, ఓమ

ఓపు. దే. అ. క్రి. చాలు, ఇచ్ఛగించు, సహించు. వి. ఓపిక, బలిమి

ఓపె. దే. అవ్య. ఓమె, స్త్రీసంబోధన

ఓమటి. దే. వి. అన్నము

ఓమనగాయలు. దే. వి. బ. ఓమనగుంట లాడు గింజలు, లేతకాయలు [ఆట

ఓమనగుంటలు. దే. వి. బ. బాలికలాడు ఒక

ఓమనపీట. దే. వి. ఓమనగుంటలాడుపీట

ఓమము. దే. వి. వామ, ఒకానొక యంగడి దినుసు [పొందు,పురుడుపోయు

ఓము. దే. స. క్రి. రక్షించు, దాఁచు,

ఓమె = ఓపె [మఁగా

ఓయన. దే. అవ్య. ద్రు. ఒయ్యన, సత్య

ఓయూరము. దే. విణ. ఒయ్యారము, విలాసము

ఓయారి. దే. వి. ఒయ్యారి

ఓయి. త. అవ్య. పురుష సంబోధనము నందు వచ్చునది, ప్రార్థనార్థకమందు క్రియల కనుప్రయుక్తము. రూ. ఓయీ

ఓయిరము. త. వి. అన్నము. రూ. ఓగిరము

ఓర. దే. వి. అంచు, క్రిందగంటి ప్రక్క, గట్టు, మర్యాద, చూపు విణ. వంగినది, ఆడ్డమైనది, కొంచెము మూయఁబడినది. అవ్య. ఆడ్డముగా, ఓర. త. వి. అవరోరాత్రము

ఓరంతప్రొద్దు. త. వి. దినమంతయు, ఎల్ల కాలము, ఆసాయము, రవంత, ఇసుమంత

ఓరకన్ను. దే. వి. కొ. ఓరచూపు

ఓరకొప్ప. దే. వి. వంకకొప్ప, ఓరసిగ

ఓరగచ్చు. దే. వి. ప్రక్కతూఁదీసిన కాపీనము

ఓరగట్టు. దే. విణ. ప్రతిస్పర్ధి, పోటి

ఓరగించు. దే. స. క్రి. త్రిప్పు, విడుచు

ఓరగిల్లు. దే. అ. క్రి. ఒరగు, ఒదుఁగు, తొలఁగు. రూ. ఓరగిలు

ఓరచూపు. దే. వి. వక్రదృష్టి, వాలుచూపు, విలాసపుఁజూపు

ఓరచ్చెలు. ద్వ. వి. బ. గుదికా లుంచెడు చోట ఎత్తుగా అట్టలుచేసికుట్టిన ఓరట్ట చెప్పలు

ఓరడి. దే. వి. పట్టుదల, చలము

ఓరణము. దే. వి. ఒకటాటి దోగ

ఓరతలపాగ. దే. వి. ఒరసు పాగ

ఓరపాక. దే వి. పాక, పాదలి [గుట

ఓరపాటు. ద్వ. వి. ఒరగుడు, ప్రక్కకొర

ఓరపారము. దే. విణ. పొడుచుతగ్గు, ఎగుడు దిగుడు, దోషము, భేదాభిప్రాయము. రూ. ఓరపారలు.
ఓరపోము దే. వి. పెడమొగము
ఓరవలి. దే. వి. పలురంగులచీర
ఓరవాకిలి. దే వి. ఓరగా నున్న తలుపులుగల వాకిలి. విణ. సగము తెరువబడినది
ఓరవ్రచ్చు. దే. స. క్రి. ప్రక్కకుఁ ద్రిప్పి
ఓరవోవు. దే అ. క్రి. ఒరగు, వంగు
ఓరసిఁచు. త. స. క్రి. విడిచిపెట్టు, తొలగు [లెట్టుట
ఓరసిపు. త. వి. తొలగుట, పెడగాఁ
ఓరసిల్లు. త. అ. క్రి. ఓరసిలు, తొలఁగు, ఓరసేయు. దే. స. క్రి. ప్రక్కకువంచు
ఓరి. దే.అవ్య. సంబోధనార్థకము. రూ.ఓరీ
ఓరిమి. దే. వి. ఓర్పు, క్షమ
ఓరు. దే. వి. గోడలయడుగున తీర్చెడు ఎఱ్ఱమట్టిపట్టె
ఓరు. త. దే. వి. ఇంటిలోన్నిగోడల యడుగునను మూలలను తీర్చెడు ఎఱ్ఱమట్టిపట్టె, వర్షవాతాదిభ్వని. త. ఉప. పెద్ద
ఓరుఁగల్లు. దే. వి. పొ. వికశిలానగరము, వరంగల్లు
ఓరుగాలి. దే. వి. మిక్కిలి బలిమిగల వాయువు, పెద్దగాలి, పోరుగాలి
ఓరుచు. దే. అ. క్రి. సిద్ధమగు, ఓపు స. క్రి. ఓడఁజేయు, గెలుచు. అ. క్రి., స. క్రి. సైచు, క్షాళు. రూ. ఓర్చు
ఓరుతీయు. దే. అ. క్రి. ఎఱ్ఱమట్టితో పట్టెలు తీర్చు [ఓర్వరి
ఓరుపరి దే. వి. క్షమించేవాఁడు. రూ.
ఓరుపు. దే. వి. క్షతు జయము, సహనము. రూ. ఓర్పు [ఓగిరము
ఓరెము. త. వి. అన్నము, ఆహారము. రూ.
ఓర్చు = ఓరుచు
ఓర్త. త. సర్వ. ఒకతె. రూ. ఒకరిత
ఓర్తి. త. సర్వ. రూ. ఒకర్తి
ఓర్తు. త. సర్వ. అన్యస్త్రీ. రూ. ఒకర్తు
ఓర్తుక. త. సర్వ. రూ. ఒకర్తుక
ఓర్తె. త. సర్వ. రూ. ఒకర్తె [వాఁడు
ఓర్వరి. దే. విణ. శాంతుఁడు, ఓర్చుకల
ఓర్పు. దే. వి. క్షమ, సహనశక్తి,ఓడించుట
ఓర్వమి. దే. వి. సహింపలేమి, ఈర్ష్యారూ. ఓరువమి
ఓల. దే. వి. జలవిహారమునం దుల్లాసముచేఁ బలికెడు శబ్దము, జలక్రీడ, అపజయము, వ్యాజము, నెపము
ఓలగందము. దే. వి. వ్యాఁతకపనుపు
ఓలగము. దే. వి. సభ, కొలువు, కొలువుకూటము
ఓలగించు. దే. స. క్రి. కొలుచు, సేవించు, అ. క్రి. సభదీర్చు, ఒప్పారు
ఓలచెంగనాలు. దే. వి. బ. అపజయము
ఓలమాసగొను. ద్వ. అ. క్రి. మఱుఁగుపడు, పరాఙ్ముఖుఁడగు, పాఱిపోవు
ఓలము. దే. వి. చోటు, రక్షణ, దాఁగెడుస్థలము, దేహము, మూలధనము
ఓలము. స. విణ. తడిసినది.వి.కంద,ఱిల్లము
ఓలాడు. దే. అ. క్రి. జలక్రీడచేయు, మునుఁగు, నిండు. రూ. ఓలలనాడు, ఓలాడు
ఓలాపు. దే. వి. అలయిక, శ్రమము, కలఁత
ఓలాకుపడు. ద్వ. అ క్రి. అలయు, కలఁతపడు [నిండు
ఓలాడు. దే. అ. క్రి. మునుఁగు, తేలు, ఓలారుచు. దే. స. క్రి. ఓలాడఁజేయు. రూ. ఓలార్చు
ఓలి. దే. వి. ఉంకువ, శుల్కము

ఓలి. త. వి. వరుస, క్రమము, వాక్యాలం కారము [ఎడఁబాటు
ఓలిమి. దే. వి. మఱుఁగుచోటు, ఓలము.
ఓల్లము. స. వి. అల్లము, కంద†
ఓవరి. త. వి. చంద్రశాల, పైమేడ, లోపలిగది, అంకఃపురము
ఓవిదము. త. వి. ఓగిరము
ఓవలు. అం. వి. అండాకృతి
ఓవు. దే. అ. క్రి. ఒవ్వు, సరిపడు
ఓషణము. స. వి. కారము, ఔరము
ఓషణి. స. వి ఒకానొకకాకము†
ఓషధి. స. వి. ఫలించినతోడనే నశించెడి యరటి మొదలగునవి, మందుచెట్టు, జ్యోతిష్మతి †
ఓషధీశుఁడు. స. వి. చంద్రుఁడు
ఓషము. స. వి. కాలుట, కాల్చుట
ఓష్ఠము. స. వి. పెదవి, ఉష్ణాహారముచే కందునది [వాఁడు
ఓష్ఠకుఁడు. స. వి పెదవులకు రంగుపూయు
ఓష్ఠపుష్పము. స. వి. మంకెనపువ్వు
ఓష్ఠఫలం. స. వి. దొండతీఁగ†
ఓష్ఠ. స. వి. దొండ
ఓష్ఠ్యము. స. విణ. పెదవులకుఁదగిలి పలుకునది, (ప, ఫ, బ, భ, మ) పెదవులయందున్నది
ఓష్ణము. స. విణ. సులివెచ్చనిది
ఓష్ణర్మము. స. విణ. కొంచెము వేఁడి గలది
ఓసరించు. త. స. క్రి. తొలఁగించు, లక్ష్యించు. ఆ. క్రి. తొలఁగు, పంగు, ఇష్టపడకుండు
ఓసరింత. త. వి. తొలఁగుట, విడివడుట
ఓసరిల్లు. త. ఆ. క్రి. తొలఁగు, ఆపసరిల్లు, విరమించు, అల్పత్వమొందు, అలయు, తగు. రూ. ఓసరిలు

ఓసరు. త. ఆ. క్రి. ఓసరిల్లు [ఓసి
ఓసి. దే. అవ్య. సంబోధనార్థకము. రూ.
ఓహాటము. దే వి. వెసుబీయుట
ఓహాటించు. దే. అ. క్రి. వెసుబీయు, ఓడు, తొలఁగు, భయపడు, లయమగు
ఓహాటిల్లు = ఓహాటించు, అలసిపోవు. రూ. ఓహాటిలు
ఓహారిసాహారి. దే. అవ్య. ద్రు. తండోప తండముగా, అవిచ్ఛిన్నముగా, ముష్టా ముష్టి. వి అహమహమిక, అహంకారము
ఓహో. దే. అవ్య. సంబోధనమునందు వచ్చునది, ఏమి. రూ. ఓహో, పిలిచిన బదులు పలుకుటయం దుపయుక్తము
ఓహో. త. అవ్య. బళి, ఆశ్చర్యార్థకము
ఓహోహో. త. అవ్య. ఆశ్చర్యాద్యర్థకము
ఓళిగ. త. వి. భక్ష్యవిశేషము

ఔ

ఔ. ఒక యక్షరము. దే. అ. క్రి. అగు, అవు అవ్య. ద్రు. అంగీకారమును తెలుపును, ప్రశంసను తెలుపును
ఔఁగదె. దే. అవ్య. ఔరా, అవ్వఁగదె. రూ. ఔఁగదే [గాక
ఔఁగాఁగా. దే. అవ్య. అట్లేఁగాని, అవ్వ
ఔఁగాదను. దే. స. క్రి. విమర్శించు, ఆలోచించు
ఔఁగు. దే. వి. భక్ష్యవిశేషము, అవ్వఁగు
ఔఁకాఁపు. దే. వి. అడ్డకాఁపురము, అవ్వకాఁపు
ఔఁకు. దే. విణ. అవుకు [గుంపు
ఔఁకము. స. వి. ఉష్ట్ర సమూహము, ఎడ్ల
ఔఖ్యము. స. వి. కుండలో వండినది
ఔఁగామి. దే. వి (ఔను+కామి) తుంటి చెడ్డలు

ఔగాములు. దే. వి. బ. కలిమిలేములు, యుక్తాయుక్తములు, మేలుకీళ్లు, సత్యాసత్యములు, గాములు [ర్యము
ఔగ్ర్యము. స. వి. ఉగ్రభావము, క్రౌ
ఔఘము. స. వి. ప్రవాహము, వరద
ఔఘళము. దే. వి. అతిశయము, ఓటమి
ఔఘళించు దే. స. క్రి. ఓడించు, క్రిందుపఱచు. ఆ. క్రి. చలించు
ఔచితి. స. వి. యోగ్యత, సత్యము
ఔచిత్యము = ఔచితి
ఔజసము. స. వి. బంగారు [గలవాడు
ఔజసికుడు. స. వి. శూరుడు, బలము
ఔజ్జ్వల్యము. స. వి. ఉజ్జ్వలత్వము
ఔఠి. దే వి. కాలువ, పనివాడు, అవుఠి
ఔటుసుండు. హిం. వి. ధిరంగిసుండు
ఔడవము. స. విణ. సహస్రసంబంధమయినది. వి. విదుస్వరములుంగల రాగము. రూ. ఓడవము [దంతము
ఔడు. త. వి. పెదవిక్రిందిచోటు, అవుడు,
ఔడుకఱచు. ద్వ. అ. క్రి. రోషముచేత పెదవులఁ గొఱుకు, పల్లుకఱచు
ఔడుగొట్టు. ద్వ. అ. క్రి. ఔడుకఱచు
ఔడుమాయు. ద్వ. అ. క్రి. పెదవిదాటి పచ్చు, ఖండితమగు [కవా
ఔత్కంఠ్యము. స. వి. ఉత్కంఠ, తవ
ఔత్కర్ష్యము. స. వి. ఉత్కర్ష, మేలు
ఔత్కృష్ట్యము. స. వి. ఉత్కర్ష, మేలు
ఔత్తరాహులు. స. విణ. ఉత్తరాదివారు, ఉత్తరకాలమువారు
ఔత్తరేయుఁడు. స. వి. పరీక్షిత్తు
ఔత్తర్యులు = ఔత్తరాహులు
ఔత్పాతపాది. స. వి. భూతుఁడు, భూవ సహస్రము

ఔత్పత్తికము. స. విణ. పుట్టినప్పుడే కలిగినది, స్వభావసిద్ధమైనది
ఔత్సంగికము. స. విణ. ఒడిలో నుంచుకొని పోవునది
ఔత్సము. స. విణ. సెలయేటఁ బుట్టినది
ఔత్సర్గికము. స. వి. సామాన్యమయినవిధి స్వభావసిద్ధము
ఔత్సుక్యము. స. వి. ఉత్సుకత్వము, తీవ్రమయిన యిచ్ఛ
ఔదకము. స. విణ. ఉదకసంబంధమైనది. వి. ఇంద్రనీలమణి
ఔదనికుడు. స. విణ. వంటవాడు
ఔదరి. దే. వి. కాలువ, అవుదరి
ఔదరికుడు. స. వి. కేవలము తనపొట్ట పోసికొనువాడు
ఔదర్యము. స. వి. రాగి, మేడిచెట్టు
ఔదల. దే. వి. శిరస్సు, నడితల, అవుదల
ఔదలఁదన్ను. దే. స. క్రి. మించు
ఔదాత్యము. స. వి. మహానుభావత
ఔదార్యము. స. వి. ఉదారత్వము, మహానుభావత, ఒకానొకకావ్యగుణము
ఔదాసీన్యము. స. వి. అలక్ష్యము, ఒంటరితనము, విహితమందు వైరాగ్యము
ఔదు. దే. వి. నీటికాలువ, ఔజ, జలయంత్రములఁగల దిగుడుబావి, అవుదు
ఔదుంబరచ్ఛదము. స. వి. దంతిచెట్టు†
ఔదుంబరము. స. వి. రాగి, కుష్ఠరోగవిశేషము. విణ. మేడిచెట్టు సంబంధమైనది
ఔద్ధాలకము. స. వి. పుట్టలోపెట్టెభక్షణము
ఔద్దేశికము. స. విణ. ఉద్దేశమును గనఁబఱచినది
ఔద్ధతి. స. వి. పుట్టలేవ
ఔద్ధత్యము. స. వి. ఉద్ధతి, విపు

ఔద్వాహికము. స. విణ. వివాహసంబంధమైనది, వివాహకాలమందు కన్యకకు ఇచ్చినది

ఔద్భిదము. న. వి. ఊటనీరు

ఔధస్యము. స. వి. పాలు. రూ. ఔధసము. విణ. పొదుగునకు సంబంధించినది

ఔను. దే. అవ్య. అవును, అంగీకారార్థకము, యథార్థకము

ఔన్నత్తి. స. వి. ఔన్నత్యము

ఔన్నత్యము. స. వి. ఎత్తు, గొప్పదనము

ఔన్సు. ఆం. వి. తూనిక. (వైద్యులు వ్యాపారులు ఉపయోగించునవి.) పరిమాణము

ఔపకార్యము. స. వి. డేరా

ఔపచారము. స. విణ. ఉపచారమువలన అనగా ఒకదానియందుండు ధర్మమును మఱియొకదానియం దారోపించుటచే గలిగినది

ఔపచారికము. స. విణ. ఉల్లేఖింపబడినది, అముఖ్యమైనది

ఔపద్రష్టవ్యము. స. వి. వైవిచారణ

ఔపధర్మ్యము. స. వి. పాషండధర్మము

ఔపధికుడు. స. విణ. మోసకాడు

ఔపనిషదము. స. విణ. ఉపనిషత్తులలోనిది, ఉపనిషత్సంబంధము

ఔపనిషదుడు. స. విణ. ఉపనిషత్తు తెలిసినవాడు

ఔపపత్తికము. స. విణ. ఉపపత్తిగలది, సిద్ధముగ నందుకాటులో నున్నది, తగినది

ఔపమ్యము. స. వి. స్తోళిక, సామ్యము

ఔపయికము. స. విణ. యుక్తము, న్యాయమును లోఁగూడినది. వి. ఉపాయము

ఔపరాజికము. స. విణ. ఉపరాజసంబంధమైనది, రాజప్రతినిధికి సంబంధించినది

ఔపరిష్టము. స. విణ. పైనున్నది

ఔపరోధికము. స. విణ. ఉపరోధము కారణముగాఁ గలది వి. గోగుకట్ట

ఔపలము. స. విణ. రాతితోఁ జేయఁబడినది, రాతిసంబంధమైనది, రాళ్లమోది పన్ను [నున్నది

ఔపవన్యము. స. విణ. ఉద్యానవనమున

ఔపవస్తము. స. వి. ఉపవాసము, పస్తు

ఔపవాస్యము = ఔపవస్తము

ఔపవాహ్యము. స. వి. రాజెక్కెడి ఏనుఁగు, పట్టపుటేనుఁగు

ఔపవిభక్తికము. స. వి. ఉపవిభక్తి (ద్వితీయాద్యేకవచనములు పరమైనపుడు వచ్చెడు ఇ, టి, తి అను ప్రత్యయములు). ఉపవిభక్తులు చేర్చఁబడు ప్రాతిపదికము

ఔపసర్గికము. స. వి. అమంగళసూచకమైన గ్రహదోషాది, సన్నిపాత జ్వరము

ఔపస్థానికుడు. స. విణ. కాచియుండి గాని పూజచేసిగాని జీవించేవాడు

ఔపస్థికి. స. విణ. కులట, జారిణీవృత్తి ననుసరించి జీవించునది

ఔపస్థికుడు. స. విణ. స్త్రీసంగమము చేసి డబ్బు సంపాదించి జీవించువాడు

ఔపహారికము. స. వి. నైవేద్యము, బలి

ఔపాధికము. స. విణ. స్థిరముకానిది, ఉపాధివలనఁ గలిగినది

ఔపానహ్యము. స. విణ. చెప్పుల కుపయోగించునది (తోలు)

ఔపాసనము. స. పి. బ్రాహ్మణుడు ప్రాతస్సాయమ్ములఁ జేయు అగ్నుపాసన

పొబలము. స. వి. ఒకానొక మల్లబంధ క్రియ

పొమము. స. విణ. ఉమ (అవిసె)తు సంబంధించినది, అవిసెచెట్టువలనఁ బుట్టినది. (నారమొ వి.)

పొమినము. స. వి. ఉమ (అగిసె)లు పండుపొలము

పొర. దే. అవ్య. ఆశ్చర్యమును దెలుపును

పొరగము. స. వి. ఆశ్లేషానక్షత్రము

పొరడి. దే. వి. తిరస్కారము, నిర్లక్ష్యము. రూ. అవురడి

పొరభ్రకము. స. వి. ఉరభ్రముల అనఁగా గొఱ్ఱెల సమూహము

పొరభ్రికుఁడు. స. వి. గొఱ్ఱెలకాపరి, గొఱ్ఱెలపలని యీదాయముఁన జీవించువాఁడు-గొల్లవాఁడు [వి. అక్షరము

పొరసము. స. విణ. ఉరమునఁ బుట్టినది.

పొరసి. స. వి. అగ్నిసాక్షిగఁ బెండ్లాడిన భార్యయందుఁ బుట్టినకూఁతురు

పొరసికము. స. విణ. ముఖ్యము

పొరసుఁడు. స. వి. ఔనశుధర్మపత్నియందుఁ బుట్టినకొడుకు

పొరస్యము = పొరసము

పొరస్యుఁడు = పొరసుఁడు

పొరు. దే. వి. అవురుగడ్డి, వీరణము

పొరుపొరు. దే. విణ. నళించినది

పొరుపొరుఁడు. ద్వ. అ. క్రి. నళించు

పొర్జిత్యము. స. వి. గొప్పతనము

పొర్ణము. స. విణ. ఉన్నితోఁజేయఁబడినది

పొర్ధ్వదేహము. స. వి. చచ్చినవానికిఁ జేయఁబడు కర్మము

పొర్ధ్వదేహికము. స. విణ. చచ్చినవానికిఁ జేయఁబడు కర్మకు సంబంధించినది

పొర్ధ్వదైహికము. స. విణ. మృతులైన వారిని గుఱించినదానము

పొర్వము. స. వి. బడబాగ్ని, పాంశులవణము. విణ. పొర్వబుషికి సంబంధించినది, ఊర్వికి సంబంధించినది

పొర్వరము. స. విణ. భూమిసంబంధమైనది

పొర్వవ్రతి. స. విణ. జలాహారనియమము గలవాఁడు [వసిష్ఠుఁడు

పొర్వశేయుఁడు. స. వి. అగస్త్యముని,

పొల. దే. వి. అవుల, అవల, అవల, ఆయువు

పొలాసము. స. వి. పీరుదెంకి, ఆధారము

పొలు. దే. అ. క్రి. ఆగులు, అవులు, ఓడు

పొలూకము. స. వి. ఉలూకముల అనఁగా గుడ్లగూబలగుంపు [లెమ్ము

పొలెమ్ము. దే. అవ్య. అవునులెమ్ము, అవు

పొలే. దే. అవ్య. పొలెమ్ము

పొల్యాణ్యము. స. విణ. అతిశయము

పొశనము. స. వి. అమ్మవారిజాతర

పొశనసము. స. వి. శుక్రాచార్యరచితమగు నీతిశాస్త్రము

పొశినరుఁడు. స. వి. శిబిచక్రవర్తి

పొశిరము. స. వి. చామరదండము, శయనము, ఆసనము. విణ. పట్టివేరువలనఁ బుట్టినది

పొషధము. స. వి. మందు, ఓషధి. విణ. ఓషధిసంబంధమైనది

పొషరము. స. వి. జాతియుప్పు

పొషసి. స. వి. స్రాకశిశాలము, చేకువ

పొష్ట్రకము. స. వి. ఉష్ట్రముల అవఁగా ఒంటెలగుంపు

పొష్ట్యము. స. విణ. పెదవులకుఁ దగిలి పలుకునది. (వర్ణము), పెదవికి సంబంధించినది

పొష్ణము. స. వి. వేడిమి. రూ. పొష్ణ్యము

కౌష్మ్యము. స. వి. వేడిమి, తాపము

కౌసీనరుఁడు = కౌశీనరుఁడు

కౌసు. దే. వి. సొగసు, వశాసు, విలాసము. రూ. అవ్వసు. [పురుషుఁడు

కౌసుకాఁడు. దే. వి. నీటుకాఁడు, విలాస

క

క. ఒకయక్షరము, వ్యతిరేకక్త్వార్థకప్రత్యయము, కృత్ప్రత్యయము, కొన్నిధాతువులకు భావార్థకమున వచ్చు ప్రత్యయము. అవ్య. ద్రు. అగు ధాతువు యొక్క నుబ్యంతరూపము, స్వార్థమును దెలుపును, అల్పార్థమును దెల్పును.

కంకటము. స. వి. కవచము

కంకటి. త. వి. మంచేము, ఆయుంధవిశేషము. రూ. కంగటి

కంకటిరజ్జువు. దే. వి. నులక, గోఁగునార

కంకటిల్లు. దే. అ. క్రి. భయకంపితుఁడగు

కంకణము. దే. వి. ఒకానొకనీటిపక్షి, రాపులుఁగు. స. వి. ఆఁడువాండ్రు చేతికి ధరించుకొను నొకనగ, జలబిందువు, చేతఁగట్టుకొనెడు తోరము, ముత్తెములు భగదములులోనగువానిని చేర్చి గ్రువ్వఁబడిన పరము, వీరు లోనగువానిబొట్టు

కంకణగ్రహణము. స. వి. పలమూకారముగ నుండు పెద్ద (సూర్య) గ్రహణము

కంకణాయి. దే. వి. ఒకానొకనీటిపక్షి

కంకణి. స. విణ. కంకణము కలవాఁడు. వి. స్త్రీ. చిటుగంట, గజ్జె

కంకతేము. స. వి. దువ్వెన, ఇనుదలపాము

కంకతి. స. వి. దువ్వెన, ఆడు డుంబుళి సర్పము

కంకత్రోటము. స. వి. గ్రద్దముక్కుచేఁప

కంకతిక. స. వి. దువ్వెన

కంకపత్త్రము. స వి. బాణము, అమ్ము, గ్రద్ద యొడలిపై యీఁక

కంకము. స. వి. రాపులుఁగు, పద్మము

కంకముఖము. స. వి. కాఁచిన లోహము నెత్తెడి సాధనము, పటుకాఱు

కంకర. త. వి. శిలావిశేషము. విణ. కఠినము

కంకరగాడిద. త. వి. కంచేరగాడిద

కంకరతల. దే. వి. మూఢుఁడు, అజ్ఞాని

కంకరము. దే. వి. నీరుకలిసిన మట్టిగ. విణ. తుల్పితమైనది

కంకాళము. స. వి. డొక్క, చర్మమాంస రహితమైన ఒడలియెముకలగూఁడు

కంకి. దే వి. జొన్న మొదలగువానివెన్ను

కంకు. దే. స. క్రి. గద్దించు, తిట్టు

కంకుఁడు. స. వి. యముఁడు, కపట బ్రాహ్మణుఁడు, రాపులుఁగులను చంపి తినెడుదోయ, ధర్మరాజు

కంకులుపెట్టు. దే. స. క్రి. తిట్టు

కంకేళి. స. వి. అశోకవృక్షము†

కంఖాణము. స. వి. గుఱ్ఱము, అశ్వజాతి విశేషము

కంఖాణి. స. వి. ఆడుగుఱ్ఱము

కంగటి. త. వి. కంకటి, మంచేము [కాఁట్లు

కంగటికాట్లు. దే. వి. పంగకాట్లు, దొడ్డి

కంగరు. దే. ఖి. ఒకరకపుపిచ్చెన

కంగళు. దే. ఖి. స్థానము

కంగాణము. దే. ఖి. కొల్లము నంటిపట్టి కాచని

కంగాణింగా. దే. క్రి. విణ. సూటిగ, సులభముగా, స్పష్టముగా [తూఁటి

కంగారి. దే. చీడఱగా నుండుట, కాఁటి

కంగారు. దే. వి. యుద్ధము, పోట్లాట. వా. ఆపత్సమయమున కలుగు తొందర

కంగారుపడు. ద్వ. అ. క్రి. కలవరపడు, తొందరపడు

కంగాళీ. హిం. విణ. నీచమైన, సంకరమైన, కలవరపడిన, చెడిపోయిన

కంగిస = కంగారు

కంగు. దే. వి. నూలిపోగుతో పంకరగా చేర్చతీచినకన్ను, పటము, శిశువులకుఁ బోసెడు ఉగ్గు, ధ్వనివిశేషము. అ. క్రి. తప్తమగు, కదలు

కంగుపీపత్రము. స. వి. తుత్తిరిచెట్టు†

కంగులము. స. వి. హస్తము, చేయి

కంగువు. స. వి. కొఱ్ఱలు, ప్రియంగువు†

కంగేలి. త. వి. ఆశోకవృక్షము

కంగోరు. దే. వి. నిడుపుకాసె

కంచి. త. వి. కాంచీపురము. విణ. పెద్ద

కంచిగరుడసేవ. మి. వి. భీతము బత్తెము లేని సేవ

కంచిమేఁక. దే. వి. పెద్దపొదుఁగు గల యొక దినుసుమేఁక

కంచియ. త. వి. పశువులు మేయింటకై దున్నక నిలిపిన పొలము, తోఁటచేట్టు వేయఁబడిన వెలుగు. రూ. కంచె

కంచుకము. స. వి. అధిక, చొక్కాయ, పామరయొక్క కుబుసము, కవచము, పొట్ట, వస్త్రము

కంచుకి. స. వి. అంతఃపురపు కావలి వాఁడు, పాము, విటుఁడు, అగరు వృక్షము†. చిన్ని. కంచుకము కలవాఁడు

కంచులిక. స. వి. కంచుకము

కంచూలము. స. వి. కంచుకము

కంచె. త. వి. కంచియ, బీడు

కంచెకోట. ద్వ. వి. పెదురుచేము లోనగు వానిచే కోటకుచుట్టు వేయఁబడిన ఆవరణము

కంచెగోడ. ద్వ. వి. కంపపాతినగోడ

కంచెల. త. వి. అధిక. రూ. కంచేల, బీడు చేల

కంచేము. త. వి. కంచుతోచేసిన భోజన [పాత్రము, పళ్ళెము

కంచేర. త. వి. కంచేపనిచేసి బ్రతికెడు జాతి

కంచేరగాడిద. త. వి. కంచరమునకుఁ బుట్టిన ఒక దినుసు గాడిద

కంచేరము. త. వి. రథవిశేషము, బండి, కంచరిపని [వాఁడు

కంచేరవాఁడు. త. వి. కంచేపనిచేయు

కంచేరి = కంచేరవాఁడు

కంచే. త. వి. ఒక లోహము, కాంస్యము

కంచేకంటు. దే. వి. బాణలి, బుఱ్ఱెల మూఁకుడు, పెనము

కంచేకాగడాలు. ద్వ. వి. మిక్కిలి ప్రకాశమానమైన దీపములు

కంచేమొగ్గు. ద్వ. వి. ఒకానొక వాద్యము

కంచేపదను. ద్వ. విణ. మృదువు, మెత్తనిది, కంచేమించు. దే. విణ. అగోచరము, అధికము. వి. కాలిక్రేలికి వేసికొను పలయము, ఒక జాతి దేగ

కంచేమించు. దే. క్రి. విణ. వేగము

కంచుఁజాయి. ద్వ. వి. కంచేపరె మైరెడు నొక రకపు జాయి

కంజజుఁడు. స. వి. బ్రహ్మ [పెద్దుక

కంజము. స. వి. కాతుర, అమృతము,

కంజయోని. స. వి. బ్రహ్మ

కంజిర్రము. స. వి. వీతఁగు, కడుపు, జిల్లేడు†

కంజభుఁడు. స. వి. సూర్యుఁడు, బ్రహ్మ

కంజాతము. స. వి. పద్మము, వీటిపుట్టుగు

కంజారము. సం. వి. కంజరము, మణి, మర్మావయవము. విణ. ఆశుధ్వమైనది
కంజారుడు. సం. వి. కంజరుడు
కంజుడు. సం. వి. బ్రహ్మ
కంజే. త. వి. కొంజుపిట్ట
కంట. దే. వి. కనుట, కనుగొనుట, నాట్య బంధము, నాట్యభేదము
కంటఁబడు. ద్వ. ఆ. క్రి. అగపడు
కంటక. సం. వి. ఎఱ్ఱతుమ్మెద, కడుదురీగ
కంటకపుంఖి. సం. వి. ములువెంపలిచెట్టు†. రూ. కంటకపుంఖిని [వంగ†పల్లేఱు†
కంటకఫలము. సం. వి. పనసచెట్టు,† ఏఱు
కంటకము. సం. వి. ముల్లు, కాకి, రోమాంచము, తెదురు, మొసలి, చేప లోనగు వానియెముక, నూదిమొన, జ్యోతిశ్చక్రమున కేంద్రస్థానము, బాధాకరము, చుఱుకు, మనుసొప్పి, కప్పిదము. దే. వి. విరోధోక్తి. విణ. విరుద్ధము [కంటకారి
కంటకారిక. సం. వి. వాతుడుచెట్టు. రూ.
కంటకాశనము. సం. వి. ఒంటె
కంటకి. దే. వి. బట్టలకువేయు నొకానొక రంగు. సం. వి. చేప, వెదురు†, చేగు†, పల్లేరు†, ములక†. విణ. కంటకములుగలది
కంటకితము. సం. విణ. గగుర్పాటుగలది
కంటకుడు. సం. వి. క్షుద్రశత్రువు, కఠినుడు [ములుగోరంట
కంటకురంటకము. సం. వి. నల్లగోరంట,
కంటగించు. దే. అ. క్రి. విరోధించు, నొచ్చు, అసహ్యపడు
కంటగింపు. దే. వి. రోత, అసహ్యము
కంటగిల్లు. దే. అ. క్రి. నొచ్చు. రూ. కంటగిలు
కంటదళ. సం. వి. మొగలి
కంటలము. త. వి. ఎద్దుమూఁద వేసెడు పంచులజేత, దూదిమూట, తొమ్మిది మణుగుల బరువు. రూ. కఁట్లము. సం. వి. ఋష్మ†
కంటసము. దే. వి. విరోధోక్తి
కంటసరి. త. వి. మెడను ధరించెడు నొకానొక సామ్ము. రూ. కంటసరము [వడ్లు
కంటసరులు. దే. వి. బ. ఒకానొక రకము
కంటాణి. దే. వి. కాగితపు పుస్తకములు కుట్టుకొను సాధనము. రూ. కంతాణి
కంటాలము = కంట్లము
కంటిపాప. దే. వి. కంటిలోని నల్ల గ్రుడ్డు
కంటియ. త. వి. కంటె
కంటివాలు. ద్వ. వి. చక్రాయుధము
కంటివిక్కిరి. దే. వి. సర్పము
కంటీలు. దే. వి. జు. చెవిపోగులు
కంటు. దే. వి. భగ, విరోధము, శత్రువు
కంటుపడు. ద్వ. ఆ. క్రి. భగగొను, విరోధించు [ప్రత్యయము
కంటె. దే. అప. ద్రు. పంచమీవిభక్తి
కంటె. త. వి. (కంటియకు రూపాంతరము.) కంఠాభరణము, మంగళసూత్రము. [ఒకరకమైన పెడ నగ
కంటెబొట్టు. ద్వ. వి. కంఠాభరణవిశేషము,
కంటెబొట్టుపేయు. ద్వ. ఆ. క్రి. భర్త యసు [చోటు, శిబిరము
కంటోన్మెంటు. ఆం. వి. దండు విడియు
కంట్రాక్టు. ఆం. వి. సుత్త, ఒప్పందము, ఇకారా, ఒడంబడిక, కరారు. రూ. కంత్రాక్టు.
కంతకూణిక. సం. వి. పీఁచె
కంతగుణిక. సం. వి. పీఁచె

కంతకలాసిక. సం. వి. గుజ్జుపుమెడకుఁ గట్టెడు తోలుపట్టె, త్రాడు మొ.
కంతదగ్నుము. సం. విణ. కుత్తుకలంటి, మెడలోఁతు
కంతసీడకము. సం. వి. చీపరపిట్ట [కచ్చు
కంతసీలకము. సం. వి. పెద్ద దివ్వటి, కొఱి
కంతపాతము. సం. వి. పుస్తకము చూడకయె అప్పగింపఁగల పాతము
కంతపాశము. సం. వి. ఊరిత్రాడు, పలుపు, ఏనుఁగు మెడత్రాడు
కంతమణి. సం. వి. కుత్తుకయందుఁ బైకిఁ గనఁబడు బుడిపి
కంతమాల. సం. వి. గండమాల, కంఠము చుట్టు పుండ్లుగా లేచి చీముకునట్టి వ్యాధి విశేషము
కంతము. సం. వి. కుత్తుక, ఎలుఁగు, కంఠస్వరము, మెడ.సమీపము,మ్రుగపెట్టు†
కంతలక. సం. వి. లీఁగపంటి మెడనగ
కంతశోషణము. సం. వి. గొంతెండుట, వ్యర్థ ప్రసంగము [కంతసరము
కంతసరి. సం. వి. కంఠాభరణవిశేషము. రూ.
కంతసిర. సం. వి. మెడప్రక్కనుండు పెద్ద సిర [కంతపాతముగా వచ్చినది
కంతసూత్రము. సం. విణ. కంఠమందున్నది,
కంతస్నానము. సం. వి. తల తడపకుండ చేయు స్నానము
కంతాగ్ని. సం. వి. పక్షి
కంతాణి = కంటాణి
కంతాల. సం. వి. పెరుఁగుత్రచ్చుకుండ
కంతాలము. సం. వి. కందగడ్డ, యుద్ధము, కంటలము, లొట్టె
కంతి. సం. వి. కంటె, మెఱుపు, కుత్తుక, గుజ్జుపు పలుపు. విణ. కంఠము కలది
కంతిక = కంతి
కంతీరథము. సం. వి. బాలకాదుల క్రీడాశకటము, పల్లకి
కంతీరవము. సం. వి. సింహము, మదపుటేనుఁగు, పావురము
కంతేకాలుఁడు. సం. వి. శివుఁడు (కంఠమందు నలుపుగలవాఁడు)
కంతేరథము. సం. వి. పల్లకి
కంతేరుఁడు. సం. విణ. దరిద్రుఁడు
కంతోక్తము. సం. విణ. నోటితో స్పష్టముగాఁ జెప్పఁబడినది
కంత్యము. సం. విణ. కంఠమునఁ బుట్టినది, కంఠమున నున్నది, కంఠమునకు హితమైనది
కండ. తం. వి. మాంసఖండము, మాంసము, పటికబెల్లము, ఇసుక పులకండము, గుంజు. విణ. క్రొవ్వెక్కినది, కండపెరిగినది [గిన నేత్రములు
కండకన్నులు. తం. వి. దుర్దాంసము పెరిఁ
కండకావరము. తం. వి. గరువము [కండ్ర
కండచీమ. దే. వి. పెద్దనల్లచీమ. రూ.
కండచెక్కెర. తం. వి. కలకండ, పటిక బెల్లము, కండచక్కెర
కండచక్కెర. తం.వి. కడుపులో కుడిప్రక్కనల్లనైయుండెడు మాంస విశేషము, కాలఖండము [నుకొక్కులు
కండతుండములు. ద్వ. వి. బ. మొక్క
కండనము. సం. వి. తవుడు, దంచుట
కండని. సం. వి. తోలు, రోఁకలి
కండపట్టు. ద్వ. అ. క్రి. బలియు
కండపెట్టు. ద్వ. అ. క్రి. మదించు, క్రొవ్వెక్కు [పాదుగు
కండపాదుగు. ద్వ. వి. పాలు లేని
కండముక్క. తం. వి. నల్లగుండె, యకృత్తు, కారిజము

కండరము. స. వి. గొప్పసరము, స్నాయువు, మహాసాడి, చేపీ. రూ. కండర

కండిక. త. వి. భూమిలో కొంతభాగము, ఖండ్రిక. స. వి. వేదములో చిన్న యంతర్భాగము

కండియ. త. వి. నూలికండె

కండుకము = కండుకము [దురదకలది

కండురము. స. వి. కంద†, కాఁకర†. విణ.

కండువా. హిం. :. వెడల్పుగలయంగవస్త్రము, అడ్డదూలము. రూ. కండువ

కండువు. స. వి. తీఁట, దురద

కండూతి = కండువు

కండూయ = కఁడూతి

కఁడూయనము. స. వి. గోఁకుకొనువాఁడు

కఁడూర. స. వి. దూలగొండిచెట్టు†, పుల్లబచ్చిలి [లము

కండూరము. స. వి. కంద. రూ. కండూ

కండె. త. వి. జొన్నకంకి, డొంకతుచుట్టిన నూలిచుట్ట [చీర

కండెకోక. ద్వ. వి. మేలునూలిచీర, పట్టు

కండెము. త. వి. సాముచే మిక్కిలి గట్టి పడిన భుజముఖము

కండెపట్టు. ద్వ. ఆ. క్రి. నొప్పికలుగులాగు [కండోలకము

కండోలము. స. వి. గంప, ఒంటె. రూ.

కండోలపీణ. స. వి. మూలపీణ, కిన్నెర, చాండాలిక. రూ. కండోలి

కండ్రావి. దే. విణ. వ్యసనకరము, కావు, క్రోధాదులవల్లఁ బుట్టినదోషముతో సంబంధించినది

కండ్రిక. త. వి. ముక్క, భూఖండము

కంత. దే వి. సందు,సందుపీథి.రూ.క్రంత

కంతి. త. వి. గడ్డవలె బుట్టెడురోగ విశేషము, దద్దు, బొప్పి. రూ. కణితి

కంతు. దే. వి. గడువు, మితి

కంతుఁడు. స. వి. మన్మథుఁడు

కంతువు. స. వి. గాఁడె, హృదయము. విణ. సుఖవంతుఁడు

కంత్రాట్టు. అం. వి. పనిచేయుటకు ఒడంబడిక. రూ. కంట్రాక్టు

కంత్రి. దే. విణ. సంకరము, సంకీర్ణము

కంథ. స. వి. బొంత, చింపిగుడ్డ, మట్టిగోడ, ఊరు

కంథటిక. స. వి. బొంత, కంథ

కంథరి. స. వి. వాఁడిముండ్లుగల యొకానొక వృక్షము†. రూ. కంథారి

కంథావాటము. స. వి. ప్రాకారము

కంద. స. వి. కందగడ్డ†. ఏ. కందదుంప

కందఁబాఱు. దే. ఆ. క్రి. నల్లపడు

కందకము. దే. వి. అగడిత, పరిఖ

కందగుడూచి. స. వి. ఒకదిసను తిప్పతీఁగ

కందణము. దే. వి. మల్లబంధవిశేషము

కందనగాయ. దే. వి. గుండియ. రూ. కందనకాయ [పిలుపు

కందనము = కందణము. స. వి. శోకము,

కందఫల. స. వి. పొట్టికాఁకర, చిఱు కాఁకర

కందము. త. వి. పలుజాతిమూఁపు, పద్య విశేషము స. వి. గడ్డ, ముఖ్యు, కంద గడ్డ, దుంప, హరితికర్పూరము, తామర దుంప, యోనిరోగవిశేషము

కందమూలము. స. వి. గడ్డ, దుంప, ముల్లంగి

కందర = కందరము

కందరము. స. వి. గుహ, కనుమ, అంకుశము, అల్లము, మొక్క

కందరాలము స. వి. కొండగొనగుచెట్టు, కలఁజేవిచెట్టు

కందరికము. దే. వి. గంతకు అడుగున వేయుమెత్త

కందరువాము. స. వి. అరటి

కందర్పభోగలు. స. వి. బ. ధాన్యవిశేషము

కందర్పుఁడు. స. వి. మన్మథుఁడు [గంత

కందవము. దే. వి. ఎద్దువీపుపై వేసెడు

కందళము. దే. వి. గంత

కందళము. స. వి. క్రొత్తమొలక, నింద, శబ్దము, మధురధ్వని, ఒకజాతి అరటి శెట్టు, గుంపు, బంగారు, యుద్ధము, ఉపరాగము, కపాలము, సూర్యాది గ్రహణము

కందళి. స. వి. దొక్కుము, ఒకదినుసులేడి, ఒకవిధమైన పాద, అవ్యక్త మధుర ధ్వని [కలుసు, వికసించు,

కందళించు. స. అ. క్రి. అంకురించు,

కందళిక. స. వి. పుట్టుక, కనఁబడుట

కందళికము. దే. వి. గంత [సించినది

కందళితము. స. విణ. అంకురించినది, వికసిం

కందా. దే. వి. రాజబంధువులకు భృత్యులకు వేఱుగానేర్పఱిచిన బల్ల

కందాడిక. దే. వి. కంబళి

కందాయము. స. వి. సంవత్సరమునందు జ్యేష్ఠమాసము మొదలు మూలంగేసి మాసములకాలము, పన్ను [టక †

కందారి. దే. వి. ఒకానొకచెట్టు, తీక్ష్ణకం

కంది. దే. వి. సస్యవిశేషము, తువరి. బ. ధాన్యవిశేషము, కందగడ్డ, కంది

కందు. దే. అ. క్రి. తప్తమగు, వివర్ణమగు, సలగు, కొర్గు, కృశించు, చెడు, దుఃఖించు, భయపడు, కోపించు. వి. సల్లమచ్చు, మాలిన్యము, దుఃఖము, దోషము, సెగ, కాక, బిడ్డ, పిల్లి. విణ. సల్లనిది

కందుఁడు. త. వి. కుమారస్వామి, స్కందుఁడు

కందుకము. స. వి. చెండు, బంతి, తలగడ

కందురీగ. త. వి. కందురు

కందురు. త. వి. కందురీగ

కందులఁ. దే. వి. బ. ధాన్యవిశేషము, ఆఢకములు

కందువ. దే. వి. భీడ, గుర్తు, సంకేతస్థలము, ఋతువు, ఏకాంతము, పశువు, చమత్కారము, ప్రదేశము, సామర్థ్యము, తెగ, చలోక్తి, ప్రతిజ్ఞ. విణ. ముచ్చటైనది, విలాసైనది, మాయ

కందువము. దే. వి. నేర్పు, సామర్థ్యము

కందువాఱు. దే అ. క్రి. మలిన మగు, వివర్ణమగు

కందువు. దే. వి. బిడ్డ. స. వి. వెనము, నూలఁబంతి, వంటయిల్లు

కందెన. దే. వి. బండియిరుసునకుఁ బూసెడు మసి, బండికన్నులకుఁ బట్టించు చమురు. రూ. కందియన

కందెఱ. దే. వి. తెప్ప

కందోటము. స. వి. తెల్లగలువ, నల్లగలువ

కందోతము. స. వి. కుముదము, తెల్లగలువ

కంధము. స. వి. మేఘము, ముస్తె †

కంధర = కంధరము

కంధరము. స. వి. మబ్బు, మెడ, ముస్తె †

కంధి. స. వి. సముద్రము, మెడ

కంప. దే వి. ముండ్లమండ. స. వి. కంపము, పణఁగు

కంపకోట. ద్వ. వి. కంచెకోట, ఆవ

కంపగట్టు. దే. అ. క్రి. కంచెవేయు

కంపగోడ. దే. వి. కంపపాలినగోడ, చుట్టును గోడవలె నేర్పఱిచిన కంచె

కంపణము. స. వి. ఆయుంధవిశేషము

కంపతోడుగు. దే. వి. రెండెడ్లు చేర్చి చల్లిన పాలమ్మపై తోలెడు కంప ప్రోగు

కంపనము. స. వి. కదలుట, వణుకు, శీత బుతువు, ఒకానొక యస్త్రము, ఒకవిధ మగు సన్నిపాతజ్వరము. విణ. వణుకు నది, వణుకించునది, చలింపఁజేయునది, చలించునది

కంపపులుగు. దే. వి. శకునపక్షి

కంపము. స. వి. వణుకు

కంపరము. దే. వి. పాడె, శవమును మోసి కొనివెళ్లుసాధనము. త. వి. గగుర్పాటు. రూ. కంప్రము

కంపరమెత్తు. ద్వ. అ. క్రి. గగుర్పొడుచు

కంపలక్ష్మి. స. వి. గాలి

కంపవేట్టు దే. స. క్రి. పాడుచేయు

కంపింపు. స. అ. క్రి. వణుకు

కంపితము. స. విణ. వణుకొత్తినది, వణుకించబడినది. వి. వణుకు, వణుకించుట

కంపిరుగుడు. దే. వి. భస్మగర్భ†. రూ. కంపుటిరుగుడు [కంపిల్లు

కంపిలు. స. అ. క్రి. కంపించు, కదలు. రూ.

కంపిల్లకము. స. వి. గోలికూర†

కంపిల్లము. స. వి. రోచని అను ఓషధి

కంపు. దే. వి. గంధము, దుర్గంధము

కంపుదుమ్మ. దే. వి. తెల్లతుమ్మచెట్టు†

కంపుకొట్టు. దే. అ. క్రి. వాసనవేయు, దుర్వాసన కలదగు

కంపునాగు. ద్వ. వి. ఒకజాతి పాము

కంపె. దే. వి. తాంబూలపాత్రము

కంపెనీ. ఆం. వి. వ్యాపారసంఘము, సహవాసము

కంపెలుక. దే. వి. చీంచీ

కంప్రము. స. విణ. కదలునది, వణుకునది. త. వి. కంపరము

కంబకట్టు. ద్వ. వి. పెండ్లియరుగు స్తంభ ములచుట్టు కట్టెదు గుడ్డ

కంబడి. త. వి. కంబళి

కంబమయ్య. త. వి. నృసింహమూర్తి

కంబము. త. వి. స్తంభము, ఒకానొక మల్ల పరికరము

కంబమురాయుడు. త. వి. కంబమయ్య

కంబరకాడు. గ్రా. వి. కొల్బరిపీచుతో నల్లినకాడు

కంబరము. స. విణ. కలిసినది, చిత్రవర్ణము కలది. వి. చిత్రవర్ణము

కంబవల్లి. త. వి. ఉపనయనమునందుఁ గడపటిదినము చేయు స్తంభపూజలో నగునది, వడుగు కడపటిదినము, నాగ వల్లి మఱుటినాఁడు చేయుసంస్కార విశేషము

కంబళము. స. వి. నీరు, కంబళి, ఉత్తరీ యము, కంబళిపురుగు, గంగడోలు

కంబళి. త. వి. కంబళము, గొంగళి. పట్టు పురుగుచెట్టు. విణ. దుష్టుడు, కంబళము గలది. స. వి. ఎద్దు

కంబళిక. స. వి. చిన్నకంబళి, ఒకానొక జాతి ఆడుజింక [పండు

కంబళిపండు. ద్వ. వి. పట్టుపురుగుచెట్టు

కంబళిపురీషము. స. వి. ఒకానొక లిట్టు, కంబళి కంటి యెంత శోధించినను విడు వని మలము

కంబళిపురుగు. త. వి. తూకకీటము

కంబాలకూడ. దే. వి. కూరాకుదంటు

కంబాలాట. దే. వి. నాలుగు స్తంభాలాట

కంబి. స. వి. పెదురుకమ్మ, గరిటె, తెడ్డు

కంఱు. దే. వి. పచ్చపైరు. బ. పచ్చధాన్యము. సం. వి. నీరు, తల, శంఖము

కంఱుకంఠ = కంఱుకంఠి [గల స్త్రీ

కంఱుకంఠి. సం. వి. శంఖమువంటి కంఠము

కంఱుగ్రీవ. సం. వి. మూడుమడుతలుగల మెడ, శంఖమువంటి కంఠము గలది. రూ. కంఱుగ్రీవము

కంఱులు. దే. వి. బ. పచ్చలు

కంఱువు. సం. వి. శంఖము, వీనుగు, కడియము, నక్షత్రపుల్ల, కంఠము, చిత్రవర్ణము, గొట్టమువంటియెముక. విణ. చిత్రవర్ణము కలది

కంఱూకము. సం. వి. తవుడు

కంధకట్టు. మి. వి. కంబకట్టు

కంధము. త. వి. కంబము

కంపము. సం. వి. చెమ్ము, కంచే, కంచు గిన్నె, ఒక కొలత, వంస

కంసకారుడు. సం. వి. కంచేరి

కంసారాతి. సం. వి. కృష్ణుడు, కంసారి

కంసాలి. దే. వి. కమసాలి. రూ. కంసాల

కంసికము. వ. వి. కంచుతో చేయఁబడినది

కంసీయము. సం. వి. కంచు

కంసుడు. సం. వి. ఒక రాక్షసుడు

కకంచము. సం. వి. బంగారు

కకపాల. త. వి. సన్యాసులసంచి, కపాల, మంగలి పాది

కకవిక. త. విణ. చెల్లాచెదరు [పడు

కకవికపడు. త. అ. క్రి. గర్వించు, మిట్టి

కకవిక = కకపిక [శోభింపఁజేయు

కకవికచేయు. ద్వ. స. క్రి. కలచు,

కకవికలు. త. వి. బ. యథాయథలు

కకావిక. త. విణ. చెల్లాచెదరు, భయపడినది

కకావికలు = కకవికలు

కకుత్తు. సం. వి. ఎద్దుమూఁపురము, రాజచిహ్నము, పర్వతాగ్రభాగము, శ్రేష్ఠము

కకుదము = కకుత్తు

కకుద్మంతము. సం. వి. ఎద్దు. విణ. గొప్ప మూఁపురము గలది

కకుద్మతి. సం. వి. పిఱుఁదు, యెముల

కకుప్పు. సం. వి. దిక్కు, శోభ, చంపకమాల, పర్వతాగ్రము, ప్రాణము, వాక్కు

కకుభ = కకుప్పు

కకుభము. సం. వి. మద్దిచెట్టు, దిక్కు, శాంతి, అందము, సంపెఁగపువ్వులదండ, శిఖరము, ఓవిరి, పీనుగుకట్టిన సొరకాయ

కక్కు. దే. వి. పినతండ్రి, చిన్నపిల్లలు తండ్రిని పిలుచుమాట

కక్కుపాల. త. వి. కకపాలము

కక్కుర. త. వి. కర్కశేటుపక్షి

కక్కురము. త. విణ. కఱకు. వి. కల్లచేయి

కక్కురించు. త. అ. క్రి. మోటుగా కేకలువేయు

కక్కుసపడు. త. అ. క్రి. బాధపడు, ఇతరులయెడ కఠినముగా నడచుకొను

కక్కుసపెట్టు. త. స. క్రి. బాధపెట్టు

కక్కుసము. త. వి. కళ, బాధ, సంకటము. విణ. వాడియైనది, కఠినము, కష్టము

కక్కుసములాడు. దే. స. క్రి. మోటుతనముగా నుండు

కక్కుసించు. త. స. క్రి. బాధించు

కక్కుసిల్లు. త. అ. క్రి. వ్యాపించు, నిండు

కక్కు. దే. వి. పినతల్లి

కక్కుంచు. దే. స. క్రి. కక్కుఁజేయు, పోఁగొట్టు

కక్కురికిక్కిరి. దే. విణ. తొందరతొందర

కక్కు: దే. స. క్రి. కడుపులోనిదివెలిపుచ్చు, వెడలించు. వి. అంపము తాయి మొదలగువానికిఁ గలుగఁజేసెడిగజ్జుకు

కక్కుఁదెవులు. దే. వి. వాంతిరోగము

కక్కుడు. దే. వి. కక్కుట, డోకు

కక్కుపెట్టు. ద్వ. అ. క్రి. అంపము మొదలైనవానికి పదనుపెట్టు

కక్కుబిత్తి. దే. వి. అశ్రద్ధ, లోభము. రూ. కక్కుర్తి. రూ. కక్కూబిత్తి

కక్కుబిత్తికాఁడు. దే. విణ. అశ్రద్ధగలవాఁడు, లోభి. రూ. కక్కూబిత్తికాఁడు

కక్కుబిత్తిపడు. ద్వ. అ. క్రి. లోభపడు, ఆశపడు

కక్కుతాయి. దే. వి. కణుపుతాయి

కక్కులకక్లెము. దే. వి. అంపమునపుండు కక్కులవంటి కక్కులుగల కక్లెము, ఎక్కువ నిర్బంధముచేయుట

కక్కువాయి. ద్వ. వి. కాసరోగవిశేషము

కక్కువేయు. ద్వ. స. క్రి. తోలు మొదలైనవానికి కక్కులువేయు

కక్కూర్తిపఱుచు. ద్వ. స. క్రి. ఆశకొలుపు

కక్కెర. శ. వి. పక్షివిశేషము, పెద్దదాతికొంగ

కచ్. స. వి. కచ్చు, చెంగు, పోటి, ఒడ్డాణము, చుట్టుగోడ, లోపలిగది, నడుము, ఆక్షేపము, నడికట్టు

కచ్పాల. స. వి. కకపాల

కచ్ము. స. వి. చేంక, కచ్చపాద, ఱురదనేల, గడ్డి, ఎండిన యడవి, దాఁగుచోటు, అంతఃపురము, ప్రక్క, ప్రహరిగోడ, మొలనూలు

కచ్వంకము. స. వి. వీనుఁగు

కచ్చ. స. వి. తొట్టికట్టు, మొలనూలు, ఇంటిముందటి వసారా, వీనుఁగు నడుమునకట్టెడు మోకు, భూమధ్యరేఖ

కచ్చము. శ. వి. ఖడ్గము, కత్తి

కచ్చు. దే. అ. క్రి. రంగుకచ్చు, కందు

కచ్చులు. దే. వి. బ. అగ్నికణములు

కచ. స. వి. ఆఁడేనుఁగు

కచంకసము. స. వి. సంక

కచంగలు. స. వి. జంతువులు మిక్కిలి కణుచుగాఁ గల నేల

కచంగలము. స. వి. కడలి, సముద్రము

కచము. స. వి. వెండ్రుక, ఎండినపుండు, కట్టు, మబ్బు, పురువేరు†

కచాకచి. స. అవ్య. ఒకరినొకరు జుట్టుపట్టుకొని పోట్లాడుట, కేశాకేశి

కచిక. దే. వి. కచ్చిక

కచిక్కు. దే. వి. పొదుచుటయం దసధ్వన్యనుకరణము

కచుఁడు. స. వి. బృహస్పతి కొడుకు

కచేరి. హిం. వి. కొలువుకూటము, ఉద్యోగశాల, వేశ్యాస్త్రీలు మొదలగువారు జరుపుగానసభ. రూ. కచ్చేరి

కచేలము. స. వి. జాఱువడుపు, ఉత్తరముంచు సంచి

కచోరము. స. వి. మర్దించి†

కచోలము. స. వి. మానవిశేషము

కచ్చరము. స. విణ. మయిలడి, మఱికిది. వి. మఱ్ఱిగ [నీచమైనది

కచ్చా. హిం. వి. పచ్చిది, తక్కువైనది,

కచ్చి. దే. వి. సాలెవాఁడు కొయ్యలను పడుగునందుఁ జొప్పించెడు సందు, కచ్చిదేశపుగుఱ్ఱము

కచ్చించు. దే. స. క్రి. సాలెలు మొదలగు వానిని వడుపు, ఇంటికి గోడ మొదలగువాని కొలతలు నిశ్చయించు. త. ఆ. క్రి. చదురంగపుకాయలు జరుపు, దట్టి బిగించు

కచ్చించే. త. ఆ. క్రి. కచ్చెఁగట్టు, సన్నద్ధమగు, చదురంగమఁలో నొక కాయను జరుపు, కోపముగానుండు, గర్వించు

కచ్చించుకొను. దే. ఆ. క్రి. గర్వించు

కచ్చింపు. దే. వి. కచ్చించుట, మచ్చరత్వము

కచ్చిక. దే. వి. కాచినపిడక

కచ్చితము. త. విణ. ఎచ్చుతక్కువలులేక సరిగా నుండునది

కచ్చియ. త. వి. కలహము, విరోధోక్తి, కచ్చభేదము. రూ. కచ్చె

కచ్చె = కచ్చియ

కచ్చెపోతు. ద్వ. విణ. కలహశీలుఁడు

కచ్చేరి. త. వి. న్యాయవిచారణస్థలము, వినోదగోష్ఠి, కాలీచి

కచేరించే. త. ఆ. క్రి. కచ్చెపోసి బట్టకట్టు

కచోరము. న. వి. కచ్చూరకము

కచ్చే. త. వి. గోఁచి, గోఁచిగా పెట్టఁబడు దోవతికొంగు, కాసె

కచ్చెకాఁడు. ద్వ. వి. మని [డట్టిగట్టు

కచ్చెగట్టు. త. ఆ. క్రి. కాసె బిగించు, కచ్చెదము. దే. వి. దూఁ మొదఁగువాఁడఁ దెచ్చెదఁబుండి. రూ. కచ్చరము

కచ్చేడము. త. వి. గోఁచి, కాపీనము

కచ్చే. దే. స. క్రి. సాలెలు లోనగువాని వడపు. వి. గర్వము, చేకు, భూతగుత్తి, పిగిలంటి, పెద్దవాసము. త. వి. ఆశ, గర్వము

కచ్చేదనము. దే. వి. గర్వము

కచ్చేకొను. దే. ఆ. క్రి. ఆశించు, పట్టు పట్టు, డీకొను

కచ్చేవాసము. దే. వి. ఇండ్లకు వేసెడు పెద్ద వాసము, దూలములోఁ దొనుపుచిన్న వాసము [రించు

కచ్చేపెట్టు. ద్వ. ఆ. క్రి. డీకొను, ఎది

కచ్ఛ. స. వి. చిమట, వెనుక చెక్కుకొ వెడు దోవతికొంగు, గోఁచి, ఓడయంగము, దరి, భూఁదోఁట, నీట్లగలసేల

కచ్ఛటిక. స. వి. గోఁచి

కచ్ఛపము. స. వి. తాఁబేలు, ఒక నిధి, ఒకానొక మల్లబంధము

కచ్ఛపి. స. వి. ఆఁడుతాఁబేలు, సరస్వతి యొక్కవీణె, మొటిమ

కచ్ఛము. స. వి. వెనుకఁచెట్టు దోవతి కొంగు, గోఁచి, ప్రక్క, దరి, తాఁబేటి చిప్ప, నావాంగము, దేశభేదము

కచ్ఛోర. స వి. గంట్లకచోరము†, వాకుఁడు చెట్టు†, కేగడిదూల† [గలవాఁడు

కచ్ఛురుఁడు. స. వి. జారుఁడు. విణ. గజ్జి

కచ్ఛువు. స. వి. గజ్జి [కచోరము

కచ్ఛూరకము. స. వి. కచోరము, గంద

కచ్ఛూరము = కచ్ఛూరకము [నది

కజము. స. వి. కమలము. విణ. నీటఁబుట్టి

కజ్జలధ్వజము. స. వి. దీపము

కజ్జలము. స. వి. కాటుక, చీఁకటి, మబ్బు, సిరా, కలువ, దీపపుమసి

కజ్జలి. స. వి. సిరా, దీపపుమసి

కజ్జా. హిం. వి. జగడము, పోరు

కజ్జాకోరు. హిం. విణ. కలహశీలుఁడు

కజ్జికాయ = కజ్జ

కజ్జెము = కజ్జికాయ

కజ్యా. హిం. వి. పోరు

కజ్జాయము. త. వి. భక్ష్యము

కజ్జేము = కజ్జాయము
కజ్జాయము = కజ్జాయము
కజ్జూరము. త. వి. ఖర్జూరము, పేరీదు
కట. త. అవ్య. ఆయ్యో, సంతాపమును తెల్పును. రూ. కటా [మూలము
కటంకటము. స. వి. నిప్ప, బంగారు, చిత్ర
కటంకటుఁడు. స. వి. గణపతి, శివుఁడు
కటంబకుఁడు. స. వి. కూరలువండువాఁడు
కటంబము. స. వి. భాణము, వాద్యము
కటంధర. స. వి. ఆఁడేనుఁగు, కటుకరోహిణి, కప్ప, మణిసిల, తీఁగబచ్చలి†, గలిజేరు†
కటకట. త. అవ్య. సంతాపార్థకము. రూ. కటకటా. వి. కొఱుకుటయం దగు ధ్వన్యనుకరణము, కష్టము, కోపము
కటకటపడు. త. అ. క్రి. కోపించు, బాధపడు, కలఁతచెందు
కటకటము. స. వి. ఉత్తమము
కటకటా = కటకట [పండ్లుకొఱుకుట
కటకటాక్కారము. దే. వి. కటకట మని
కటకటాలు. దే. వి. ఇనుపకమ్ములు మొదలగు వానిచే నేర్పఱచెడియద్దు. రూ. కటకటాకమ్ములు
కటకము. స. వి. కడియము, కొండనడుము, రాజధాని, ఒడ్డాణము, చోప, ఉప్పు, ఉన్నతభూమి, సేన, ఇల్లు, ఉక్కల దేశపురాజధాని, దండునిడియంచోటు, పటము [ఒంటెపిల్ల, కడంటి
కటకరము. త. వి. ఒకానొక మృగము,
కటకాముఖము. స. వి. అభినయవస్తునిశేషము, వింటియందుభాణము తూర్చిలాగునపుడు పట్టెడు హస్తముద్రావిశేషము [మేదరవాఁడు
కటకారుఁడు. స. వి. చోపలల్లువాఁడు,
కటకోలము. స. వి. కమ్మటిదిగము
కటపుట. దే. వి. విజృంభణము
కటపెట. దే. వి. ఒరయంటియందును వానకురియంటియందును అగు ధ్వన్యనుకరణము
కటభి. స. వి. మానేరుతీఁగ† [భాగము
కటమర. మి. వి. హాసువు, చెక్కిలిమీఁది
కటము. స. వి. ఏనుఁగుచెక్కిలి, చోప, అతిశయము, కాలకూటము, సమయము, ప్రతిజ్ఞ, సముద్రలవణము, సొంటి, కణత, పీనుఁగు, మొల, శ్మశానము, కొయ్యచెక్క
కటా. త. అవ్య. ఆయ్యో. రూ. కట్టా
కటాకటి. హిం. వి జగడము. విణ. చాలీచాలనిది [చోపు
కటాక్షము. స. వి. కడకన్ను, కడకంటి
కటాక్షించు. స. స క్రి. కడకంటఁజూచు, అనుగ్రహించు, ఆసాదరించు
కటాదము. స. వి. దున్నపోతు
కటాయించు. దే. స. క్రి. ఎగఁబెట్టు
కటారి. త. వి. కత్తి, బాఁకు. రూ. కటారము
కటారికన్నియ. త. వి. కటారిగలయూఁడుది, పురుషులహృదయములు సొందర్యముచే గలఁచునది [ఖడ్గధారి
కటారికాఁడు. త. వి. కటారిగలవాఁడు,
కటారు. త. వి. కత్తి, బాఁకు. రూ. కటారి
కటాహము. స. వి కడవ, కప్పెర, తాఁచేటివెన్నచిప్ప. ఒకానొక దీవి, అబ్బురపడే కొమ్ములు తలచూపెడి యెనుపచూడ, భాణి, ఒకానొకనరకము, తలపుఱ్ఱె, చెవులుగల గంగాళము
కటి. స. వి. మొల, పిప్పలిచెట్టు†, ఏనుఁగు, పిఱుఁదు, చెక్కిలి. విణ. కటము గలది

కటిక. త. వి. మాంసమమ్మువాడు, వెండి వెత్తమువాడు, మల్లసాధనవిశేషము. విణ. క్రూరము, ధైర్యము

కటికచీకటి. దే. వి. వెండేకటి

కటికన. వే. ఖి. మల్లసాధనవిశేషము

కటికమెరుము. త. వి. ఖడ్గమృగము

కటిని. త. విణ. అధికము, కఠినము, దట్టము, తీక్ష్ణము, శేషలము

కటినీవ్యు. ద్వ. వి. విషపునవ్వు

కటిత్రము. స. వి. మొలనూలు, మొలను ధరించువస్త్రము

కటినము. న. వి. పుండ్లుమొదుబుట్ట

కటిల్లకము. న. వి. కప్ప, కాకర†

కటిసూత్రము. స. వి. మొలత్రాడు, ఒడ్డాణము, కాసె

కటీరము. స. వి. మొల, గుహ, తొట్టి, పిఱుదు [కటుంబర

కటుంధర. స. వి. కటుకరోహిణి†. రూ. కటుక = కటుంధర. కాంబూలి†, కొత్తిమిరి†

కటుకము. స. వి. సొంటిపిప్పలిమిరియములు, కారము, పాట్ల†. విణ. కారముగలది, తీక్ష్ణమైనది, ఇంపుకానిది, భయమగొల్పునది, పరుషమైనది, చెడ్డది

కటుకరోహిణి. స. వి. కషాయాదులందు ప్రయోగించు ప్రసిద్ధమగునోషధి

కటుక్కు. దే. వి. కొంకుటయం దను ధ్వన్యనుకరణము. రూ. కటుకు

కటుతుంబి. స. వి. చేదుసొరకాయ

కటూమరలు. దే వి. చెక్కిళ్లమీదిభాగములు

కటూరవము. స. వి. కఠిన, పరుషధ్వని

కటురోహిణి. స వి. కటుకరోహిణి

కోటువు. త. వి. పాడై

కటువు. స. వి. కటుకరోహిణి, కూడనిమాట, నింద, కారము, వాపన, వెల్లుల్లి. విణ. ఇంపుకానిది, కారముగలది, వాపన గలది, మచ్చేరముగలది, వాడిమిగలది

కటోర. స. వి. లోఁతులేనిగిన్నె

కటోరము. న. వి. మట్టిపాత్ర

కటోలపీణ. స. వి. మూలపీడె, కిన్నర

కటోలి. స. వి. చండాలస్త్రీ

కట్ట. దే. వి. మోపు, చెఱువులోనగు వాని కట్ట, గుంపు, ఆనకట్ట [రూ. కట్టా

కట్ట. దే. అవ్య. సంశాపమును దెలుపునది.

కట్టకడ. దే. వి. అన్నిటికిఁగడ

కట్టడ. దే. వి. నియమము, ధర్మము, మర్యాద, రీతి, ఉత్తరువు, స్వభావము, ప్రతిఫలము, దేవాలయములలో భక్తులకు నియమముగా నిచ్చెడు ప్రసాదము [ఇచ్చు

కట్టడచేయు. దే. స. క్రి. ఆజ్ఞాపించు

కట్టడము. దే. వి. కట్టఁబడిన గొప్పయిండ్లు

కట్టడి. దే. వి ఏర్పాటు, నియమము, కట్టుదిట్టు. రూ. కట్టడ

కట్టడికట్ట. దే. వి. పేల, చెలియలికట్ట

కట్టనము. దే. వి. కానుక, బంధనము, వస్త్రము

కట్టమర = కటమర

కట్టరము. త. వి. నాట్యబంధము, కంట

కట్టాణి. దే. వి. గుంద్రముకు శ్రేష్ఠమైన జాతి ముత్తెము

కట్టాణిగుండ్లు. దే. వి. మెడనగ

కట్టాయికపడు. ద్వ. అ. క్రి. సిద్ధపడు

కట్టాయికము. దే. వి. యుద్ధమునకు అయిత్తమైన సైన్యము. విణ. సిద్ధమైనది

కట్టారము. దే. వి నాట్యబంధము. రూ. కట్టరము

కట్టాఁవి. వి. మిక్కిలివేఁడిమి

కట్టించే. దే. స. క్రి. నిర్మింపఁజేయు, బంధింపఁజేయు

కట్టిఁడి. దే. విణ. క్రూరుఁడు, క్రూరము, కఠినము, క్రౌర్యుఁడు, చెడుగు

కట్టిక. త. వి. పెండిబెత్తమువాఁడు

కట్టికవాఁడు. ద్వ. వి. వేత్రహస్తుఁడు, స్తుతిపాఠకుఁడు [వింపఁజేయు

కట్టికుడుపు. దే. స. క్రి. అవశ్యమనుభ

కట్టిడి = కట్టడి (నియతి, భాగ్యము)

కట్టిపెట్టు. ద్వ. స. క్రి. చాలించు, ఱాఁచు, ఆణఁగఁగొట్టు, నిర్మించు, బంధించు, అంటఁగట్టు [రూ. కట్టె

కట్టియ. త. వి. కట్ట, బాణము, కాష్ఠము.

కట్టివేయు. దే. అ. క్రి. విలుపుచేయు. స. క్రి. నిర్మించు, బంధించు

కట్టు. దే. అ. క్రి. పశువులు గర్భము ధరించు, కట్టఁబడ. స. క్రి. బంధించు, తూడఁబెట్టు, నిర్మించు, వస్త్రమును ధరించు, చెల్లించే, విధించే, దోమమును మోపు, మాయ, వహింపఁజేయు, చెల్లించు. వి. బంధనము, తొట్టికట్ట, వస్త్రధారణము, నిర్బంధము, మితి, ప్రదేశము, ఉడికిన కందిపప్పు మొదలగుపానిరసము, మంత్రించుట, ఏకమత్యము, బుఱువు, ఒకానొకజాతి పామున కుండు నల్లచార. క్రి. విణ. మిక్కిలి

కట్టుఁగంబము. దే. వి. పశువులు మొదలయిన వానిని గట్టుస్తంభము

కట్టుఁగొంగు. దే. వి. కోకయొక్క కట్టుకొను చెఱఁగు

కట్టుఁగొత్త. దే. వి. ఆనకట్ట, నీరువు

కట్టుఁగొయ్య. దే. వి. బాఁగచేఁడి, పశువులను కట్టుటకు పాతినగుంజ

కట్టుఁగొట్టు = కట్టుఁగొయ్య

కట్టుఁగోక. దే. వి. కట్టుకొమ్మకోక

కట్టుఁతోరు దే. వి. దయ్యాలుఁబట్టించువాఁడు, పొగరుఁబోతు, దుష్టకాఁడు

కట్టుక. దే. వి. పశుగర్భస్రావము

కట్టుకట్టు. దే. అ. క్రి. (పని చేయఁజూచుటకు) నిర్ణయించు, సమ్మెచేయు

కట్టుకత. ద్వ. వి. కల్పితగాథ

కట్టుకొను. దే. స. క్రి. ధరించు, పొందు, తెచ్చుకొను, బంధించుకొను, పెండ్లాడు

కట్టుగడ. దే వి. చేర్చిపెట్టఁబడిన వస్తుశ్రేణులు

కట్టుచేయు. ద్వ. అ. క్రి. (కాపరాతుల చే) నిశారించు

కట్టుపిట్టము. దే. వి. కట్టుపాటు

కట్టుదొర. దే. వి. కోపేటు. చెఱువు

కట్టుపడాను ద్వ. వి. యుద్ధమునకు పిలువఁబడినముగా నుండుకొరుఁడు. విణ. అతలుండు. రూ. కట్టుబడాసి

కట్టుపట్టు. దే. వి. ఆటపట్టు, విశ్రామము

కట్టుపడు. దే. అ. క్రి. బద్ధమగు. రూ. కట్టువడు [రూ. కట్టుపఱచు

కట్టుపఱచు. ద్వ. స. క్రి. నిరోధించు.

కట్టుపాటు. ద్వ. వి. కట్టుపడుట, నిబంధనము, ఏర్పాటు [పించు

కట్టుపాటుచేయు. ద్వ. స. క్రి. ఆజ్ఞా

కట్టుపోరు. దే. వి. దయ్యాలుపెట్టువాఁడు

కట్టుబండి. దే. వి. సకలపరికరములతోనున్నబండి

కట్టుబట్ట. దే. వి. కట్టుకొనుబట్ట

కట్టుబడి. దే.వి. బాటున కిచ్చెడు మాన్యము

కట్టుమట్టు. దే. వి. పశువులను గట్టుచోటు, ఉనికిచావు, ఏర్పాటు

కట్టుమామిడి. దే. వి. చిలుకలులోనగునవి గొఱకుండ బుట్టలలో పండ్లు మూసి కట్టఁబడిన మామిడి, ఆఁటుమామిడి

కట్టుమ్రాను. దే. వి. బొ. తెప్ప, ప్లవము

కట్టువ. దే. వి. వెలుగు, కాంతి, ఒకవిధమైన ఉచ్చు

కట్టువడు. ద్వ. స. క్రి. బద్ధమగు, ఆడ్డు పెట్టఁబడు, తక్కువగు

కట్టువర్గము. దే వి. ధరించువస్త్రాదికము

కట్టువఱచు. ద్వ. స. క్రి. కట్టుపఱచు

కట్టువిడుపు. దే. వి. మైలగుడ్డ, మాపు

కట్టె. క. వి. కట్టియ, కఱ్ఱ

కట్టెగుఱ్ఱము. దే. వి. బాలక్రీడావిశేషము

కట్టెచీమ. దే. వి. పెద్దనల్లచీమ

కట్టెడ. దే. వి. మధ్యమధ్యకట్టుగలసర్పము

కట్టెపండు. దే. వి. గింజలలో నున్నచింత పండు

కట్టెపాఁపర. దే. వి. ఒకానొకపెట్టె †

కట్టెవిఱుపుమాట. దే. వి. పరుషవచనము

కట్నము. దే. వి. కానుక, నెలకట్టు, కూర్పు వస్త్రము [టేపు †

కట్పలము. స. వి. పిసగుమ్ముడుమొక్క †,

కట్ల. క. వి. ఒకానొకలీఁగ †, కట్లమంచము. రూ. కట్టి [గుడ్డ

కట్లంక. దే. వి. పరుసద్దలపైనుంచెడు ఒంటి

కట్లగుదియ. ద్వ. వి. ఆయుధవిశేషము

కట్లపెట్టి. దే. వి. కట్లుగల పెద్దపెట్టి

కట్లదండ. దే. వి. మధ్యమధ్య బంగారు కట్లుగుచ్చిన నల్లపూసలసరము

కట్లపాము. దే. వి. కట్టెడ

కట్లపురుగు. దే. వి. కట్లపాము

కట్లబల్ల. ద్వ. వి. కత్తెరకాళ్లుకలిగి మనుషుఁ డదిన బల్ల

కట్లమంచము = కట్ల

కట్లమాఱి. దే. విణ. కట్లుగలది

కట్లసంచి. దే. వి. చుట్టు ఆఱలేర్పఱిచి కుట్టిన నిడుపాటిసుండు సంచి

కట్లసరి. దే. వి కట్లదండ

కట్లి. త. వి. మంచిపుడోలి. రూ. కట్టె

కట్లియ. దే. వి. బంగారుతూఁచెడుగుండ్లు

కట్టె = కట్లియ

కట్టెసంచి = కట్లసంచి

కట్వంగము. స. వి. దుండిగపు మొక్క †

కట్వరము. స. వి. నీరు కలసిన మజ్జిగ

కఠము. స. వి. కంఠస్వరము, కట్ల, యజుర్వేద భాగము, ఒకానొక యుపనిషత్తు

కఠరము. స. విణ. గట్టి

కఠారము. స. వి. కత్తి, బాఁకు

కఠింజరము. స.వి. నల్లగన్నేరచెట్టు †, తులసి †

కఠిన. స. వి. బెల్లపుచక్కెర, మిఠాయి, వంటకుండ

కఠిల్యము. స. వి. వంటకుండ. విణ. గట్టి, క్రూరము, బాధకలుగఁజేయునది

కఠినహాసము. స. వి. కటికినవ్వు

కఠిని. స. వి. బలపము

కఠిల్లకము. స. వి. కఱ్ఱ, కాఁకర

కఠిల్లు = కఠిలు

కఠిలు. దే. వి. కఠినవస్తు సంఘర్షణమునఁ గాని తుపాకి మొ. పేలుటవలనఁ గాని కలుగు ధ్వన్యనుకరణము

కఠేరుఁడు. స. వి. దురవస్థలోనున్నవాఁడు, నిరుపేదవాఁడు

కఠోరము. స. వి. కఠినము, గట్టి, క్రూరము, భూర్తియయినది, నిండినది

కడ. త. వి. దిక్కు, అంతము, దూరము, చావు, ప్రక్క, సమీపము, స్థానము. విణ. అంత్యము, అన్యము

కడంగము. సం. వి. ఒకవిధమునకట్ల [పొల్లు
కడంగరము. సం. వి. ధాన్యమునొక్క—
కడంగరీయము. సం. వి. పొల్లుగడ్డిమేసెడి ఎద్దు, ఆవు మొ. [కొన
కడంబము. సం. వి. కలంబము, కూరకాడ,
కడఁక. దే. వి. యత్నము, ధైర్యము, పొగరు, శక్తి, కలఁపు, ఉత్సాహము
కడఁగించు. దే. స. క్రి. ప్రోత్సాహపఱచు
కడఁగు. దే. అ. క్రి. యత్నించు, సాహసించు, నిలుచు, కవియు, అతిశయిల్లు, ఆరంభించు
కడఁజేము = కణఁజేము [దుప్పి
కడఁజు. దే. వి. గోకర్ణమృగము, ఒకజాతి
కడఁత. దే. వి. కంటిదగ్గరిచోటు, కణఁత
కడఁతి. దే. వి. గంధర్వమృగము
కడఁతి. త. వి. కంతి, గ్రంథి
కడఁబడు. ద్వ. అ. క్రి. తగ్గు, పడిపోవు
కడకుఁబోవు. దే. అ. క్రి. బహిష్ఠయగు
కడకట్టు. ద్వ. స. క్రి. కడగట్టు. అ. క్రి. యత్నించు, విలసిల్లు. వి. వీర్వాటు
కడకడ. త. వి. ఈశాన్యదిశ
కడకడలి. ద్వ. వి. పడమటిసముద్రము
కడగన్ను. ద్వ. వి. కొ. కంటిచివర, కడకంటిచూపు
కడకాలము. మి. వి. మరణకాలము
కడకాలు. ద్వ. వి. పాదము, పాదముచివర
కడకాళ్లఁద్రోచు. ద్వ. స. క్రి. తన్ను, నిరసించు
కడపఁబోవు. ద్వ. అ. క్రి. ముట్టగు
కడకొంగు. ద్వ. వి. కొంగుచివర
కడకొత్తు. ద్వ. స. క్రి. నిరసించు
కడకొలువి. దే. వి. కాలఁగా మిగిలినకట్టె
కడగండ్రమారి. దే. విణ. కష్టకుఁడు
కడగండ్లు. దే. వి. బ. కష్టము, విపత్తు

కడగట్టు. ద్వ. స. క్రి. నిర్ణయించు, విధమించు. వి. చక్రవాళపర్వతము
కడగను = కడముట్టు
కడగన్ను. దే. వి. కటాక్షము [పటిది
కడగొట్టు. ద్వ. అ. క్రి. చచ్చు. విణ. కడ
కడగోరు. ద్వ. వి. కొనగోరు
కడచేను. ద్వ. అ. క్రి. చచ్చు, నశించు, ముగియు, అసారమగు, ఫలించు. స. క్రి. దాఁటు
కడచు. దే. అ. క్రి. గతించు చచ్చు, నశించు, మించు, కాలముపుచ్చు, మేర మీఱు, జారగు, హెచ్చు. స. క్రి. దాఁటు, జవదాఁటు, తప్పించుకొను, మించు
కడచుక్క. న. వి. రేవతీనక్షత్రము
కడచేయు. ద్వ. స. క్రి. విడిచిపెట్టు
కడచేరుచు. ద్వ. స. క్రి. ధ్యానించు
కడజల. త. వి. తుదిచోటు
కడతెఱచు. దే. స. క్రి. కడచు, దాఁటు
కడతెరచు. ద్వ. అ. క్రి. సమాప్తమగు, అంతకలుగు [ప్తమగు
కడతేఱు. దే. అ. క్రి. చచ్చు. లేఱు, సమా
కడతేర్చు. దే. స. క్రి. రక్షించు. రూ. కడతేఱుచు
కడనుంచు. ద్వ. స. క్రి. గొంటిచేయు
కడప. దే. వి. ఇంటిగడప. త. వి. కదంబ పృష్ఠము†
కడపని. దే. వి. చేఁతకొడి
కడపల. త. వి. కొ. అంతము, చివర. విణ. చివఱిది
కడలచేరు ద్వ. అ. క్రి. నశించు
కడపిపుచ్చు. దే. స. క్రి. ఊపేక్షించు, కాలయాపనచేయు, కప్పిపుచ్చు

కడపు. దే. న. క్రి. ఈయకపొట్టను, బిడ్డలు మొదలగువానిని ప్రోలు, చంపు, పదలు, జేరపు, జవదాటు, ఎక్కించు

కడపుచేయి. దే. వి. పదవయొక్క చేక్కాను, రెడ్డు

కడము. దే. వి. కొఱత, మిగత, ఇతరము. విణ. లోటుగలది, శేషించినది

కడపుపడు. ద్వ. అ. క్రి. కొఱతపడు, మిగులు, పూర్తికాకుండు

కడపుపఱుచు. ద్వ. న. క్రి. లోపింపఁజేయు

కడముంక. దే. వి. చిన్న వట్టిపాత్రము

కడముట్టు. ద్వ. అ. [క్రి. సమాప్తమగు, సిద్ధించు కలోకము, స్వర్గము

కడమొల్లు దే. వి. ద పటియిల్లు, తరువాతి

కడయెత్తు. దే. వి. ఇంటియొక్క చుట్టు గోడలమీద వేయు దూలము. రూ కడయెత్తు

కడలి. దే. వి. సముద్రము

కడలిహంతురు. దే. వి. లక్ష్మి

కడలిజేడు. దే. వి. వరుణుఁడు. రూ. కడలిరాయఁడు

కడలిపెన్న. దే. వి. చంద్రుఁడు

కడలిపెలఁదుక. దే. వి. గంగ

కడలు. దే. వి. అల

కడలుకొను. దే. అ క్రి. అతిశయించు, ఉప్పొంగు, వ్యాపించు. రూ. కడల్కొను

కడలుకొలుపు. దే. న. క్రి కలిగించు

కడవెత్తు. దే. అ. క్రి. పొంగు

కడలొత్తు. ద్వ. అ. క్రి. వ్యాపించు, పొంగారు

కడవ. త. వి. పెద్దతుండ

కడవఱుఁ. దే. వి. భుగసుఖ్యమ్ము

కడవకుఁ. ద్వ. అ. క్రి. గలించు, కడచు

కడవఁబెట్టు. దే. న. క్రి. దాటించు, కడవఁ జేయు [విశేషము

కడవటీటు. దే. వి. తుదుము అను వాద్య

కడవన్నెగుబ్బలి. ద్వ. వి. మేరుపర్వతము

కడవరాశి. దే. వి. కుంభరాశి

కడవటాయి. ద్వ. వి. కడవలుచేయుంట కుప యోగించు టాయి

కడవమంత. దే. వి. చిన్నకడవ

కడవసము. దే. వి. చర్మము. రూ. కడాసము

కడవాఁడు. దే. విణ. అన్యుఁడు, కనిష్ఠుఁడు

కడవెళ్లు. దే. క్రి. సమాప్తమగు, దాటు

కడవ్రేలు. ద్వ. వి. చిటికెనవ్రేలు

కడసంజ. త. వి. సాయంసంధ్య [సము

కడసరము. దే. విణ. తుదిది. వి. శ్యేనవిశే

కడసారము. దే. వి. తుది, చివర

కడాని. దే. వి. ఆపరంజి, మేలిమిబంగారము

కడారము. న. వి. గోరోజనమువంటి వర్ణము, జలము. విణ. నిస్సారము, గర్వించినది, పింగళవర్ణముకలది

కడాసము. దే. వి. చర్మము

కడి. దే. వి. కలశము. పేడకడి, వాసన, గాయము, చోరసాధనవిశేషము

కడిది. దే. వి. ఆపద, కష్టము, కార్యము. విణ. అధికము, అశక్యము, కఠిన ము దుర్లభము, పరిహరింపశక్యముకానిది

కడికంచెము. దే. వి. భోజనపాత్రము

కడికండలు. దే. వి. ఖండఖండములు. రూ కడికండములు

కడగించు. త. స. క్రి. కడుగఁజేయు

కడిగొను. దే. స. క్రి. కబళించు, మ్రింగు

కడితము. త. వి. సల్లసుర్దనంటించిన లెక్కపుస్తకము, కవిలె, నల్లచీర

కడికలు. దే. వి. కేడెము

కడిలి. దే. వి. గోకర్ణమృగము. రూ. కడిలి

కడినము. దే. వి. మాంసము
కడిమి. దే. వి. అతిశయము, అధిక్యము, పరాక్రమము, పట్టుదల, బలము, విణ. పెద్దది
కడిమిడి. త. వి. కడపచెట్టు
కడిమి. దే. విణ. పచ్చికగలది
కడియపుటట్టు. ద్వ. వి. భక్ష్యవిశేషము, చేక్కిలము, పాదభూషణము [మము
కడియము. త. వి. కంకణము, భక్ష్యవిశే
కడిలము. త. వి. వృక్షవిశేషము †
కడివోవు. దే. అ. క్రి. చెడు, అడఁగు, వాడు, శుష్కమగు
కడు. దే. వి అవ్య. ద్రు. అత్యంతము, మిక్కిలి
కడుఁదుపు. త. వి. కంచురీఁగ
కడుకొను. దే. అ. క్రి. అతిశయించే, ఉత్సహించే, యత్నించే, ఓపికపట్టు
కడుగు. దే. స. క్రి. ప్రక్షాళించే, తీసివేయు. వి. బియ్యముకడిగిననీరు. రూ. కడ్గు
కడుగుడు. దే. వి. కడుగుట, గాలింపు
కడుజే. దే. వి. డేగ. రూ. కణంజే
కడుపు. త. వి. గర్భము, గర్భములోని పిండము, సంతతి, పొట్ట, బిడ్డ [తండి
కడుపుకూడు. ద్వ. వి. కడుపునకు సరిపడిన
కడుపుచేయు. ద్వ. అ. క్రి. గర్భిణిగా నొనర్చు, గర్భమునిలుపు
కడుపుచలువ. ద్వ. వి. సంతతిచేఁమముగానుండుట [మైన
కడుపుచల్లన. ద్వ. విణ. సంతతిగల, పుణ్య
కడుపునఱఁచెట్టు. ద్వ. అ. క్రి. పాలిచ్చు, ఉగ్గుపోయు
కడుపుబ్బు. ద్వ. వి. తుద్బాధ, అపాయ, మూత్రమును బంధించు రోగవిశేషము
కడుపుమంట. దే. వి. ఓర్వలేనితనము, ఈర్ష్య, తుద్బాధ
కడుపూఁద. ద్వ. వి. పశువులకు కడుపు ఉబ్బునట్టిరోగము, ఈర్ష్య
కడుపేడు. దే. వి. మేదరవాఁడు కట్టుట కుపయోగించే సన్ననివెదురుపేడు
కడువుఁకడుగు
కడెము. త. వి. కడియము
కడ్డాయము. మి. వి. పరకలపై హెచ్చు వెలలుపేసి దానిని కొను మని నిర్బంధించుట, బలాత్కారము
కడ్డి. త. వి. బలపపుఁగోపు, దళమగు లోహపుఁదీఁగ, పలకపుల్ల, పాళము. రూ. కడ్డీ
కడ్పు. త. వి. గర్భము, కడుపు,
కడ్మి. దే. వి. కడిమి (బలము) [భేదము
కడాకు. దే. వి. కత్తివిసరులలో నొక
కణ. స. ఒకదినమును ఈఁగ, జీలకఱ్ఱ, పిప్పలి
కణక. దే. వి. కడఁక, ప్రయత్నము, వికాసము [కడఁకు
కణకు. దే. వి. ఇంగలము, నిప్ప. రూ.
కణగు. దే. అ. క్రి. కడఁగు, అతిశయించు
కణఁజే. త. వి. గాదె
కణఁజేము. త. వి. ధాన్యముంచెడు పాఁతఱి లేక కొట్టు. రూ. కడఁజేము
కణఁజే. దే. వి. కడఁజే
కణఁత. దే. వి. కడఁత [మము, కంటి
కణఁతి. దే. వి. కడఁతి. త. వి. రోగవిశే
కణము. స. వి. నీటికొట్టు, లేశము, గింజ, మూక. భిణా. మూత్మమైనది
కణయము. స. వి. బల్లెము, క్రతువిశే
మము. దే. వి. వాయుమార్గము, గాలి యుండుమేర

కణశము. స. అవ్య. కొంచెముగా, బొట్టు బొట్టుగా, చుక్క-చుక్కగా
కణింపు.వా.స క్రి. సూక్ష్మముగ గ్రహించు
కణసరము. దే. వి. ఒకజాతిదేగ
కణి. దే. వి. బుడి. స. వి. అడవిలో వైరసు జీలకఱ్ఱ
కణిఁతి. త. వి. కంత
కణిక. స. వి. నీటిబొట్టు, గోదుమరవ, లేశము, తూలిక, సూచి, వీణదిరడ, కొల్లి †, జీలకఱ్ఱ. త. వి. కొలగానుండు పస్తువు, బలపము
కణితము. స. వి. కొప్పిచేత వీడ్చుట
కణిది. దే. వి. కడది
కణిశము. స. వి. సన్యతుంజి, ఎన్ను
కణిష్ఠము. స. విణ. మిక్కిలి కొంచెము, కడుఁ జిన్నది [రూ. కణీయము
కణీయస్సు. స. విణ. మిక్కిలి కొంచెము.
కణుఁదురు. త. వి. కడుఁదురీగ
కణుఁపు. దే వి. కడుపు, పగడములు తూచు మానవిశేషము
కణుగురు. దే. వి. ఒకానొక చెట్టు
కణ్వము. స. వి. పాపము, నగ
కణ్వుఁడు. స. వి. ఒకానొకబుషి. విణ. చెవిటివాఁడు, మేధావంతుఁడు
కత. త. వి. కథ, పృత్తాంతము, సామెత, దుశ్చేష్ట
కతకము. స. వి. చిల్లగింజ
కతకఫలము. స. వి. చిల్లగింజచెట్టు †
కతకారి. త. వి. కథలంచెప్పువాఁడు
కతన. త. వి. కారణము
కతపత్రము. మి. వి. ప్రయాణపత్రము
కతమిచ్చు దే. అ. క్రి. సూచించు
కతము. దే. వి. కారణము; సుఖము. స. వి. చిల్లగింజ, ఇందుగ †.
కతలకాచి. ద్వ. విణ. పెక్కు-కళలఁదెల్పఁగల యాఁడుది
కతిపయము. స. విణ. కొన్ని, అనేకము
కతుకు. దే స. క్రి. తక్కు- ద్రవపదార్థము నాలుకతో పీల్చు, భుజించు
కతుక్కు- = కటుక్కు-
కత్తరి. దే. విణ. నానావర్ణములు గలది, వర్ణసాంకర్యము గలది
కత్తరించు. దే. స. క్రి. కత్తిరించు, ఆడించు, నశింపఁజేయము [కలిసిపోవు
కత్తరిగలయు. దే అ. క్రి. సంకరమగు,
కత్తరిల్లు. దే. అ. క్రి. చించు
కత్తలాన. త. వి. ఖట్వానదేశపుగుఱ్ఱము, కవచము తొడిగిన గుఱ్ఱము
కత్తలానము. త. వి. వాహనము
కత్తలాని. త.వి. కవచము తొడిగిన గుఱ్ఱము, అశ్వాది వాహనము
కత్తవము. దే. వి. చిన్నముతికి కాలువ
కత్తళీడు = కత్తలాని
కత్తళము. దే. వి. కవచము, ఆయుధవిశేషము. రూ. కత్తరము
కత్తళీడు. దే. విణ. కవచముదొడిగినవాఁడు
కత్తి. త. వి. ఖడ్గము, మంగలికత్తి, చాకు, మల్లబంధవిశేషము, పరిమితమైన పాలము [మగ
కత్తికట్టు. ద్వ. అ. క్రి. కలహమునకు సిద్ధ
కత్తికాను. న. వి. వడ్లవాని ఆయుధవిశేషము
కత్తిగంటము. ద్వ. వి. ఒకవైపున కత్తిగము ఇంకొకవైపున గంటముగను నుప యోగించు సాధనము
కత్తిగొంటు. ద్వ. వి. క్రూరురాలు
కత్తిపిడిక. త. వి. ఈటెవాని కత్తులఱట్ట

కత్తిపీట. త. వి. కూరలు తఱుఁగుటకుఁ బీటయం దమర్చిన కత్తి

కత్తిపేరిమెకము. త. వి. ఖడ్గమృగము

కత్తిమందు. ద్వ. వి. తుఱుపులకు పూయు మందు, కత్తియొఱుకు పూయురంగు

కత్తిమీఁదిసాము. ద్వ. వి. అపాయకర మైన పని [యము. రూ. కత్తె

కత్తియ. త. అప. ఒకానొకస్త్రీ ప్రత్య

కత్తియము. దే. వి. అంకెలయడ్డబంతి, వరుస. రూ. కత్తెము

కత్తిరించు. త. స. క్రి. వస్త్రము మొద లగువానిని కత్తెరతో ఛేదించు

కత్తిరిల్లు. త. ఆ. క్రి. ఖండితమగు

కత్తివాటు. దే. వి. కత్తిచేతఁగలిగినగా యము [ణము

కత్తివాలిపాపు. ద్వ. వి. అర్ధచంద్రబా

కత్తులదోను. ద్వ. వి. కత్తులనిచ్చి బోను. వ్యా. ప్రయోజకరణము

కత్తువ. దే. వి. మన్న పెల్లగించెనుగానిక, గనిమ, చేనిగట్టు

కత్తృణము. స. వి. కామంచిగడ్డి నిమ్న గడ్డి, నాఁచు, గడ్డివిల్లు

కత్తెర. త. వి. కత్తిరించెడిఆయుధము, కృత్తికా నక్షత్రము, కుక్క కిమ్యుఁ లడినపేరు, భరణి మూఁడు నాలుగు పాదములయందును కృత్తికయందును రోహిణి మొదటిపాదమందును సూ ర్యుఁడుండు కాలము [గాఁడు

కత్తెరకాఁడు. త. వి. కత్తెరదొంగ, మోస

కత్తెరకాలు. త. వి. ఆందలపుకాళ్లకు అడు గున పాటిగ నమర్చెడు మార్పుకాలు, మరకాలు

కత్తెరకూల = కత్తెర. (కత్తిరించుసాధనము)

కత్తెరగడ్డము. ద్వ. వి. చివరలు కత్తిరింపఁ బడిన గడ్డము

కత్తెరగాయము ద్వ. వి. గవాక్షవిశేషము

కత్తెరచీల. ద్వ. వి. మీటలు మొదలయిన వానిచీల పదలి రాకుండుటకై చివర రంధ్రమున అడ్డముగా వేసెడు చీల

కత్తెరదొంగ. త. వి. జేబులు కత్తిరించుకొని పోవుదొంగ

కత్తెరబావిలి. త. వి. స్త్రీకర్ణభూషావిశేషము

కత్తెరయెండ. త. వి. కత్తెరలోహాయం విశే షముగుణెండ

కత్తెరవంగ. త. వి. పెద్దవంగచెట్టు†

కత్తెరవాసము. ద్వ. వి. ఎదురెదురుగాఁ గత్తెరవలె నుండెడువాసము

కథనము. స. వి. బడాయి చెప్పుట. విణ. ఆత్మస్తుతి పరుఁడు. రూ. కథన

కథ్రి. దే. వి. జక్కిణీయను నాట్యముయొ క్కయంగము

కథ్రించు. త. స. క్రి. కత్తిరించు

కథ. స. వి. కొంచెము నిజము గల్గి కల్పిత మైన వృత్తాంతము, కల్పితప్రబంధము చెప్పుట, చరిత్ర

కథకుఁడు. స. విణ. కథలుచెప్పువాఁడు, చెప్పెడువాఁడు. వి. పురాణములు చెప్పు సూతుఁడు. రూ. కథనుఁడు

కథనము. స. వి. చెప్పుట

కథయిత. స. వి. కథకుఁడు

కథానకము. స. వి. చిన్నకథ, పెక్కుచిన్న కథలు గల గ్రంథము [పురుషుఁడు

కథానాయకుఁడు. స. వి. కథలోని ప్రధాన

కథాసిక. స. వి. ఒక యంశమునుమాత్రము వివరించు చిన్నకథ

కథాపీఠము. స. వి. పీఠిక, ఉపోద్ఘాతము

కథాముఖము = కథాపీఠము

కథావశేషుఁడు. స. విణ. మృతినొందిన వాఁడు [శేషుఁడు
కథాశేషుఁడు = కథావశేషుఁడు, కీర్తి
కథించు. స. స. క్రి. చెప్ప
కథికుఁడు. స. విణ. కథచెప్పువాఁడు
కథితము. స విణ. చెప్పఁబడినది
కద. దే. అవ్య. ప్రసిద్ధిని నిశ్చయమును ప్రశ్నను దెలిపెడిది. రూ. కదా. త. వి. కథ, వృత్తాంతము
కదంబకము. త. విణ. మిశ్రము, కలిసినది. స. వి. గుంపు, తెల్లావాలు
కదంబము. త. విణ. మిశ్రము. స. వి. గుంపు, కడిమిచెట్టు†, తెల్లావాలు†, దేవతాళము
కదంబించు. త. అ. క్రి. మిళితమగు, అంటుకొను. స. క్రి. మిశ్రముచేయు
కదధ్వము. స. వి. చెముర్లోవ
కదనము. స.వి. యుద్ధము, పాపము హింస, మర్దనము, విహ్వలత
కదను. దే. వి. అశ్వగతివిశేషము
కదన్న = కద [యన్నము
కదన్నము. స. వి. చెడ్డకూడు, తినరాని
కదపా. దే. వి. ముచ్చిలిక
కదము. త. వి. సుట్టపునడకభేదము, ఆస్కందితము. స. వి. మేనుము. విణ. సుఖము నిచ్చునది
కదమ్మ = కద
కదయ్య = కద
కదరము. స. వి. వెలిచేంద్రచెట్టు†, అంపము, మేల్కట్టు, పాలవిఱుగు
కదరె. దే. అవ్య. కద. రూ. కదరే
కదర్యుఁడు. స. విణ. పిసినిగొట్టు
కదలాడు. దే. అ. క్రి. చలించు, కదలు
కదలించు = కదల్చు
కదలిక. దే. వి. చలనము, యత్నము, యాత్ర
కదలు. దే. అ. క్రి. చలించు, యత్నించు, ప్రయాణమగు, నడచు, వెడలు, పాటిపోవు, నళించు, దండెత్తు. వి. చలనము, యత్నము, ప్రయాణము
కదలుచేయు. దే. స. క్రి. కదలించు, చలింపఁజేయు. రూ. కదల్చు
కదలుడు. దే. వి. ప్రయాణము, యాత్ర
కదలుభరువడి. దే. వి. పల్లబంధవిశేషము
కదలుమొన. దే. వి. మల్లబంధవిశేషము
కదళ. స. వి. కోలపొన్నచెట్టు†, బూరుగచెట్టు†, దొండచెట్టు†. రూ. కదళము
కదళి. స. వి. అరటిచెట్టు, ఒకదినునులేడి, టెక్కెము
కదా. స. అవ్య. ఎప్పుడు. దే. అవ్య. కిలార్థప్రసిద్ధార్థములం దెల్పును. రూ. కద
కదించు. దే. స. క్రి. కదియఁజేయు, అతుకు, చేర్చు, బిగించు. కలుపు, ధరించు. రూ. కదియించు
కదియఁబడు. ద్వ. స. క్రి. కదియు, కలుసు
కదియించు. దే. స. క్రి. బిగించు, పొదుగు, రచించు, చేర్చు, మర్దించు [వచ్చుట
కదియిక. దే. వి. కదియంట, దగ్గఱగా
కదియు. దే. అ. క్రి. దగ్గఱవచ్చు, కలియు, అంటు, సమానమగు, కలుసు. స. క్రి. చేరు, మార్కొను
కదుఱొను. దే. అ. క్రి. అతిశయించు
కదుపు. త. వి. సజాతీయపశుపక్ష్యాది సమూహము, గోసమూహము, కులము, శాల్యలము
కదుపుగట్టు. దే. అ క్రి. గుమిగూడు, కలిసి మెలసియుండు

కదుము. దే. స. క్రి. ఆక్రమించు, పీడించు. వి. దెబ్బతగిలినచోట వెత్తురు రూడు కొనినవాపు, బొప్పి

కదుముకట్టు. దే. అ. క్రి. దెబ్బ తగిలి వెత్తురు గడ్డకట్టు, బొప్పికట్టు

కదురు. దే. వి. నూలువడికెడుకదురు తృణవిశేషము. అ. క్రి. విజృంభించు, అతిశయించు, కలుగు, వ్యాపించు

కదురుకొను. దే. అ. క్రి. కవియు, ఎదురొక్కును, మిక్కుటమగు

కదుష్ణము. స. వి. ఇంచుకవేడిమి. విణ. నులివెచ్చనిది [కదే

కదె. దే. అవ్య. ప్రసిద్ధి చెలుపునది. రూ.

కద్ది దే. వి. ప్రణయశాపము

కద్దు. దే. అ. క్రి. కలదు

కద్దుము. దే. విణ. దట్టము

కద్రువ. స. వి. పన్నగులకల్లి

కద్రువు. స. వి. గోరోజనమువంటివర్ణము. విణ. పింగళవర్ణముగలది

కద్వమఁడు. స. విణ. నిందింపఁదగుమాటలాడువాఁడు

కన. దే. అవ్య. ద్రు. కాఁబట్టి, కనుక, వాక్యాలంకారము డొ త ప ద ము గా ప్రయుక్తము

కనఁబడు. ద్వ. అ. క్రి. అగపడు

కనకక్షారము. స. వి పెలిగారము

కనకచ్ఛద. స. వి. మొగలిచెట్టు

కనకతప్పెట. మి. వి. పటహ మను వాద్య విశేషము

కనకదండెలు. మి. వి. బ. వస్త్రవిశేషము

కనకన. దే. వి. నిష్ఫలాందలియధిక్ప్రకాశము, మండుటయెండను కోపమునందును ధ్వన్యనుకరణము

కనకనమను. దే. అ. క్రి. నిష్ఫలమిక్కిలి మండు, మిక్కిలి ప్రకాశించు

కనకనలాడు = కనకనమను

కనకము. స. వి. బంగారు, ఉమ్మెత్తచెట్టు†, సంపెంగచెట్టు†, కాంచనము†, వెలదుసు†, మహిషాక్షము

కనకరంభ. స. వి. స్వర్ణకదళి, పచ్చరటి†

కనకాంగి. స. వి. బంగారువంటి దేహము కలది - స్త్రీ, సౌందర్యవతి

కనకాక్షి. స. వి. ఒకవిధపుగుపపక్షి, పైఁడికఁటిపక్షి, గుడ్లగూబ

కనకాచలము. స. వి. మేరుపర్వతము

కనత్. స. విణ. ప్రకాశమానమైన

కనరు. దే. వి. ఒగరు, వెగటు, నస, దురద. అ. క్రి. వెగటు చూపు, అసహ్యించు. విణ. హితవు కానిది, అహితము, వెగటైనది [కాటువాసనవేయు

కనరువోవు. దే. అ. క్రి. కాటువోవు,

కనవెక్కు. దే. అ. క్రి. కాటువోవు, వెగటుదోఁచు [చేయు

కనలించు. దే. స. క్రి. కోపగించునట్లు

కనలు. దే. అ. క్రి. కోపగించు, మండు. వి. కోపము, మంట

కనాతి. హిం. వి. బట్ట

కనాతిగోడ. మి. వి. బట్టతో నేర్పఱిచిన గోడ [పించు

కనాపిలు. దే. అ. క్రి. కోపగించు, పరితపించు

కనికరము. దే వి. కరుణ, శోకము

కనికరించు. దే. అ. క్రి. కరుణించు, శోకించు. స. క్రి. కరుణించు

కనిపట్టు. దే. స. క్రి. వెదకిపట్టుకొను, క్రొత్తగా కనుగొను

కనిపించు దే. అ. క్రి. కనఁబడు. స. క్రి. కనఁజేయు, ప్రసవింపఁజేయు

కనిపెట్టు. దే. అ. క్రి. ఎదురుచూచు, శ్రద్ధయుండు, వేచు, ఆగు

కనిపెట్టుకొను. దే. అ. క్రి. ఎదురుచూచు

కనియు. దే. అ. క్రి. మాఁసు, మెత్తఁబడు. స. క్రి. చూచు

కనిష్ఠ. సం. వి. చిటికెనవ్రేలు, తమ్మునిభార్య, చెల్లెలు, ఒకానొకశాయిక

కనిష్ఠము. సం. విణ. నీచము, చిన్నది

కనిష్ఠిక. సం. వి. చిటికెనవ్రేలు

కనిష్ఠుఁడు. సం. వి. తమ్ముఁడు. విణ. మిక్కిలియల్పుఁడు, అతికరుణుఁడు

కనిసెరము. దే. వి. డేగ

కనీనక. సం. వి. బాలిక, కంటిపాప

కనీనకము. సం. వి. కంటిపాప

కనీనకుఁడు. సం. వి. బాలుఁడు [వ్రేలు

కనీనిక. సం. వి. కంటినల్లగ్రుడ్డు, చిటికెన

కనీయుఁడు. సం. విణ మిక్కిలియల్పుఁడు, మిక్కిలికొంచెమయిన వయస్సుగల వాఁడు. వి. తమ్ముఁడు

కనీనము. త. విణ. అధమము

కను. దే. వి. కన్ను, చెఱుకులోనగువాని గంపు, క్రిందిగుంట. స. క్రి. చూచు, ప్రసవించు, గ్రహించు, ఎదిరించు, తెలియు, పొందు. అ. క్రి. సంధవించు, కలుగు. విణ. అల్పము

కనుఁగాపు. దే. వి. దృష్టి, దృష్టిదోషము

కనుఁబొంటి. దే. వి. కీలుగుపిట్ట

కనుఁబ్రామ. దే. స. క్రి. మోసముచేయు

కనుక. దే. అవ్య. ద్రు. హేతువును దెలుపును, శాఁటట్టి, విను, సుమా, ఆవధారణార్థకము. (రూ. కనక)

కనుకట్టు. దే. వి. జాలవిద్యావిశేషము. రూ. గంత, కనికట్టు

కనుకని. దే. వి. సంభ్రమము, అక్కఱ, భయము. రూ. కనక్కని

కనుకను. దే. అ. క్రి. జాగ్రత్తగా నుండు. వి. బొ. ప్రతిజ్ఞాక్షరము

కనుకలి. దే. వి. చూపు, దృష్టి

కనుకుట్టు. దే. విణ. బాధకుఁడు, పగవాఁడు, ఈర్ష్యాళువు [పోపమి

కనుకుట్టుదనము. దే. వి. ఈర్ష్య, చూ

కనుకూర్కు. దే. అ. క్రి. నిద్రపోవు, కపటమాయము

కనుకూలి. దే. వి. పనివాండ్రకిచ్చు ధాన్యాది రూపకమయినబత్తెము

కనుగట్టు. దే స. క్రి. మోసగించు, మాయచేయు

కనుగిఱుపు = కనుగిలుపు

కనుగవ. దే. వి. కన్నులజోడ

కనుగిట్టు. దే. అ. క్రి. కన్నుగీటు, సైగచేయు

కనుగిలుపు. దే. వి. కంటితో చేయఁబడిన సంజ్ఞ. అ. క్రి. కంటితో సంజ్ఞచేయు. రూ. కనుగిల్పు

కనుగీటు = కనుగిలుపు, పరిహసించు

కనుగొలుపు. దే. అ. క్రి. స. క్రి. సైగచేయు [లే చీఁకటి

కనుచీఁకటి. దే. వి. సంధ్యాకాలమందలి

కనుచోటు. దే. వి కనుమఱుఁగు, రహస్యము

కనుదోయి. దే. వి. నేత్రద్వయము

కనుపండువు. దే. వి. కన్నులపండువు

కనుపట్టు. దే. అ. క్రి. అగపడు, కనఁబడు

కనుపపులు. దే. వి. తెల్లుగడ్డి

కనుపడు. దే. అ. క్రి. కనఁబడు

కనుపఱుచు. దే. వి. కంటిలోనిప్రతిమ

కనుపాలవిత్తులు. దే. వి. ఒ. కుటుంబాంజనము

కనుపు. దే. వి. గనుపు, పర్వము

కనుపుగొట్టు. దే. స. క్రి. ఖండించు, భంగ పఱచు, పోఁగొట్టు. చిందరవందర చేయు, తొలఁచివేయు

కనుపులగుండ్లు. దే. వి. బ. మణిమయ వాస్తభూషావిశేషము

కనుపులవిలుకాఁడు. దే. వి. మన్మథుఁడు

కనుపెట్టు. దే. అ. క్రి. ఎదురుచూచు, కనిపెట్టు, (ఈకడపటిపదము వాడుక లోనిది) [తెప్పలు

కనుపొట్టలు. దే. వి. బ. కంటిపైక్రింది

కనుబంటి. దే. వి. జీలుగుపుఱి

కనుబడి. దే. వి. ఉత్పత్తి, రాబడి, అంచెసా

కనుబేటము. దే. వి. చూచినంతనే గలుగు ప్రేమ, వలపు

కనుబొమ. దే. వి. కంటికి పైభాగమందు విల్లువంటి యాకారముగల ప్రదేశము, భ్రుకుటి. రూ. కనుబొమ్మ, కనుంబొమ

కనుమ. దే. వి. సందు, కొండసందు త్రోవ, గండి, కన్నము

కనుమబ్బు. దే వి. కొంచెమంచీఁకటి

కనుమరి. దే. వి. కమరి

కనుమఱి. దే. వి. చాటు రహస్యము

కనుమఱుఁగు. దే. వి. చాటు, కన్నులకుఁ గట్టినగంత. రూ. కనుమఱువు, కన్నఱుఁగు

కనుమఱుపడు. ద్వ. అ. క్రి. కంటికి మఱుఁగగు, దాఁగుకొను

కనుమాటు. దే. స. క్రి. మోసగించు

కనుమాపు. దే. అ. క్రి. మాయముచేయు. వి. కొంచెము మాపు [విద్య

కనుమాయ. దే. మి. వి. కనుకట్టు. యక్షిణీ

కనుమారి. దే. వి. పర్వతసానువు

కనుము. దే. వి. బొ. మకరసంక్రమణము గ్రహణము శవదహనము గ్రామదేవతసమము కక్కుర్త్యప్పసము మున్నగునవి జరిగిన మరుసటిదినము, పెల్లు

కనుమూయు. దే. స. క్రి. వంచించు. అ. క్రి. నిద్రపోవు

కనుమూసిగంతలు. దే. వి. బ. కన్నులుగప్పి యాడెడియాట, దాఁగిలిమూఁతలు, బాలక్రీడావిశేషము

కనుమొఱఁగు. దే. అ. క్రి. వంచించు. స. క్రి. అదృశ్యమగు. రూ. కన్మొఱఁగు

కనుమోడుచు. దే. అ. క్రి. నిద్రించు. రూ. కన్మోడ్చు [జరుగుమోసము

కనుమోసము. దే. వి. చూచుచుండఁగనే

కనుమెఱపు. దే. వి. కంటిమెఱపు

కనువడు. ద్వ. స. క్రి. ఎదుర్చు, రాఁబు

కనువలి. దే. వి. సంకోచము

కనువిందు. దే. వి. కన్నులపండువు

కనువిచ్చు. దే. అ. క్రి. కనుమెఱయు

కనువినికి. దే. వి. పామ

కనువెచ్చు. దే. విణ. నులివెచ్చు

కనువెలుఁగు. దే. వి. కంటిప్రకాశము, మార్గదర్శకుఁడు

కనువేడుఱు. దే. వి. కంటికిచ్చి, చూచినంతనే కలుగు వలపు

కనువేయు. దే. అ. క్రి. ప్రియముతో చూచు, వలపు కలుగు [సంజ్ఞ

కనుసన్న. దే. వి. కంటితో చేయఁబడిన

కన్క = కనుక (అవధారణార్థకము)

కన్కని = కనుకని, భయహేతువు, కక్కుట పాటు [కండ్లముందఱ

కన్గంట. దే. అవ్య. ద్రు. ప్రత్యక్షముగా,

కన్గవ. దే. వి. కనుదోయి

కగ్గిఱుపు. దే. స. క్రి. కనుగిఱుపు. వి. కంటిని ఒకవిధముగా ద్రిప్పుట

కగ్గిఱుపు. దే. అ. క్రి. కనుపైగచేయు. వి. కంటిని ఒకవిధముగా ద్రిప్పుట

కగ్గొను. దే. క్రి. కనుగొను

కగ్గొదరు. దే. అ. క్రి. కంటితోచూడ లేనంత బాగుండు, చెల్లాచెదరగు

కగ్దాఱి. దే. వి. కనుతెప్ప ముందున్నది, కండ్లు తెఱచువాడు

కగ్దోయి. దే. వి. రెండుకండ్లు

కన్న. దే. అపు. ఒకానొకప్రత్యయము, కంటె. విణ. కనిన

కన్నగాడు. దే. వి. కన్నముపేసి దొంగిలించెడు దొంగ

కన్నడ. దే. వి. ఉపేక్ష, తిరస్కారము

కన్నడము. త. వి. భాషావిశేషము, కర్ణాటదేశము [చేయువాడు

కన్నడి. త వి. కర్ణాటదేశస్థుడు, ఉపేక్ష

కన్నడించు. దే. స. క్రి. ఉపేక్షించు, కర్ణాటభాషలోనికి పరివర్తించు

కన్నడీడు. దే. విణ. ఉపేక్షచేయువాడు

కన్నది. దే. వి. తల్లి [కత్తి

కన్నపుగత్తి. దే. వి. దొంగకన్నముపేయు

కన్నపెట్టు. ద్వ. అ. క్రి. కన్నముపేయు. స. క్రి. అపహరించు [బడు

కన్నపోవు. ద్వ. అ. క్రి. కన్నముపేయ

కన్నమిడు. ద్వ. స. క్రి. కన్నపెట్టు

కన్నము. త. వి. బొక్క, దొంగలోపలికిఁ బోవుటకైగోడయందుఁజేసెడు సారంగము

కన్నముపెట్టు = కన్నపెట్టు

కన్నయ్య. త. వి. కృష్ణుడు, కన్నతండ్రి

కన్నఱి. దే. వి. దుఃఖము

కన్నఱి. దే. విణ. దుఃఖితుడు

కన్నళపు. దే. వి. ఉపేక్ష

కన్నవిటి. దే. విణ. అంధుడు

కన్నాఁగు. దే. అ. క్రి. నిద్రించు

కన్నాకు. దే. వి. తమలపాకు నట్టయందు మొదటనుండెడి యాకు. విణ. అగ్రేసరుడు, ముఖ్యుడు, శ్రేష్ఠము, రక్షకుడు

కన్నాక. దే. వి. వల్లవిద్యావిశేషము, మల్లబంధవిశేషము

కన్నాన. ద్వ. విణ. కనుపండువైనది

కన్నిచ్చు. దే. విణ. కనుపండువు, కంటికింపైనది

కన్నియ. త. వి. కన్నె, పెండ్లికానిపడుచు, కూఁతురు, ఒకానొక రాశి, ఆడుది. విణ. క్రొత్త, చిన్న, మొదటిది

కన్నియలేడి. ద్వ. వి. కారండవపక్షి

కన్నీరు. దే. వి. కన్నులయందుండి కాఁబెడు నీరు

కన్ను. దే. వి. నేత్రము, చూపు, జోడ, పెదురులోనగువానిగనుపుక్రిందిగుంట, బండిచక్రము, నెమిలిపురికన్ను, మద్దెల మీఁది గుండ్రని నీలమండలము, వల యుదలిరంధ్రము, వ్రణాదిరంధ్రము, వంతెనద్వారము, కపటచేష్ట, వంతెన ద్వారము [కన్నాము

కన్నుఁబ్రాయము = కనుఁబ్రాము. రూ.

కన్నుదోయి. దే. వి. నేత్రద్వయము

కన్నునీరు. దే. వి కన్నీరు

కన్నుమొఱఁగు. దే. స. క్రి. వంచించు

కన్నుమోడ్చు. దే. అ. క్రి. నిద్రపోవు

కన్నులఁగప్పగొను. దే. స. క్రి. దయాదృష్టిచేకఁ జూచు

కన్నులకచ్చి. దే. వి. బాలక్రీడావిశేషము

కన్నులమ్రానుఁ. దే. వి. చెఱకు

కన్నులవిలుకాఁడు. ద్వ. వి. మన్మథుఁడు
కన్నువేయం. దే. స. క్రి. ఆశించు
కన్నువైచు. దే. అ. క్రి. వలపుపొందు
కన్నె. త. వి. కన్నియ. విణ. క్రొత్త, చిన్న. రూ. కన్నిక [లొలిపోరు
కన్నెకయ్యము. దే. వి. యుద్ధారంభము,
కన్నెకూర్మి. దే. వి. లొలివలపు
కన్నెకొమర. ద్వ. వి. ఒకానొక యౌషధి
కన్నెబావి. దే. వి. నీళ్లులేనినూయి, చిన్న బావి
కన్నెము. దే. వి. కోడిగుండెకాయ
కన్నెరాసి. త. వి. కన్యారాశి
కన్నెఱి. దే. వి. కోపము
కన్నెఱికము. దే. వి. కన్యాత్వము, వార కన్యాప్రథమసంగమము [కొను
కన్నెఱుగు. దే. స. క్రి. చూచు, తెలిసి
కన్నెలేడి. దే. వి. కారండవపక్షి
కన్నెసరులు. ద్వ. వి. బ. ధాన్యవిశేషము
కన్నోటు. దే. వి. జడుపు, భయము
కన్పట్టు. దే. అ. క్రి. కనుపట్టు
కన్గొఱఁగు. దే. స. క్రి. కనుమొఱఁగు
కన్య. త. విణ. క్రొత్త, చిన్న, మొదటిది
కన్య. స. వి. పెండ్లికానిపడుచు, కూఁతురు, పదేండ్లపిల్ల, ఒకరాశి, దుర్గ, ఒకానొక నాయిక, ఆఁడుది, కలబంద †
కన్యక. స. వి. పెండ్లికానిపడుచు, చెల్లెలు
కన్యాశుల్కము. స. వి. పురవిశేషము, దేశ విశేషము
కన్యాకుమారి. స. వి. దుర్గ
కన్యాదానము. స. వి. కన్యను వరునకిచ్చి చేయం పెండ్లి
కన్యాశుల్కము. స. వి. ఓలి, ఉంతువ
కన్వెలుఁగు. దే. వి. రతికుఁడు
కన్వేగు. దే. అ. క్రి. తెల్లవాఱు

కపటము. స. వి. కైతవము, కపుడు, మాయ
కపటి. స. విణ. కపటము గలవాఁడు
కపటించు. స. అ. క్రి. కపటమొందు
కపటికుఁడు. స. విణ. మోసగాఁడు, కపటి
కపర్దము. స. వి. శివుఁడు
కపాటము. స. వి. తలుపు, కవాటము
కపాలపాణి. స. వి. శివుఁడు
కపాలభృత్తు. స. వి. శివుఁడు
కపాలమాలి. స. వి. శివుఁడు
కపాలము. స. వి. తలపుచ్చె, కుండలోనగు వాని పెంచిక, గుంపు, గిన్నె, యాచకుని భిక్షాపాత్రము, మూఁక, గుడ్డు యొక్క పైచిప్ప
కపాలమోచనము. స. వి. సన్యాసులశవ శిరస్సును దెంకాయలతో పగులఁ గొట్టుట
కపాలి. స. వి. శివుఁడు, యాచకుని భిక్షా పాత్రము [పినుఁగు
కపి. స. వి. కోతి, సూర్యుఁడు, విష్ణువు,
కపింజలము. స. వి. కముఁజుపిట్ట
కపిచూతము. స. వి. అంబాళపుచెట్టు †
కపితాను. ఆం. వి. సేనాపతి, అధికారి. రూ. కప్తాను
కపిత్థము. స. వి. వెలఁగచెట్టు, †వెలఁగపండు, ఆభినయవాస్తవిశేషము
కపిత్థాస్యము. స. వి. కొండమ్రుచ్చు, గోలాంగూలము
కపిధ్వజుఁడు. స. వి. అర్జునుఁడు
కపిభుఁడు. స. వి. రాముఁడు, అర్జునుఁడు
కపిల. స. వి. ఆగ్నేయదిశయందలి యూఁ డేనుఁగు, పుల్లాపు, మెఱుపు, కలబంద †
కపిలము. స. వి. గోరోజనమువంటి వర్ణము, చేమనచేయ, తుక్క, చిల్లమడ్డి. విణ. చేమనచేయ గలది

కపిలుఁడు. స. వి. ఒకానొక ముని, అగ్ని హోత్రుఁడు, కపిలాచార్యుఁడు, సూర్యుఁడు

కపిశె. దే. వి. ఎడ్లనుకట్టినోలి నీరెత్తెడి యంత్రవిశేషము, మోట, తూనిక డాయి

కపిలోహము. స. వి. ఇత్తడి

కపివల్లి. స. వి. గజపిప్పలి †

కపిశ. స. వి. చిన్న యెఱ్ఱచీమ, ఒకానొక నది, ఒకానొక దేవత, బండిసురివెంద †

కపిశము. స. వి. పసుపుమిశ్రిత ఎఱుపు, కందువర్ణము, చిల్లమడ్డి. విణ. ఎఱుపు నలుపుగాని పసుపు నలుపుగాని కలిసిన రంగు గలది [చివర, మదురు

కపిశీర్షము. స. వి. కోటకొమ్మ, గోడపయి

కపీతనము. స. వి. దిరిసెనపుచెట్టు †, రావి చెట్టు † [రము

కపురము. త. వి. కర్పూరము. రూ. కప్పు

కపురు. దే. వి. శోభ, సొగసు

కపోణి. స. ఖి. మోఁచేయి

కపోతపాలిక. స. వి. కొణిగయందేర్పఱిచిన పావురపుగూడు

కపోతము. స. వి. పావురము, గువ్వ, పక్షి, పావురపురంగు, ఆభినయవస్తువిశేషము

కపోతాంఘ్రి. స. వి. గువ్వగుత్తిచెట్టు †

కపోదా. దే. వి. పెద్దవిల్లు

కపోలము. స. వి. చెక్కిలి, గండము

కప్ప. దే. వి. జలజంతువిశేషము, మండూకము

కప్పకుఱుపు. దే. వి. కారకముచే అణు కాలియందు లేచెడిగుల్ల, ఎండలో కాల్చ కాలుటచే నేర్పడు బొబ్బ

కప్పచిప్ప. దే. వి. నీటియందలిగుల్ల, ఆల్చిప్ప

కప్పటము. దే. వి. కప్ప, మూఁక

కప్పడము. త. వి. వస్త్రము, చినిఁగిన వస్త్రము

కప్పతాళము. దే. వి. ముద్దబీగము

కప్పనావురు. దే. వి. చిఱుకప్పకాటుచేఁత పసులకుఁ గలిగెడు పాసనపురోగము. రూ. కప్పనాగురు

కప్పపొక్కు. దే. వి. కప్పకుఱుపు

కప్పము. దే. వి. ప్రజలు రాజున కిచ్చెడి ధనము, పన్ను, కానుక, ప్రభువులకు సామంతు లిచ్చు బహుమతి

కప్పరపడు. ద్వ. అ. క్రి. సంభ్రమపడు

కప్పరపాటు. ద్వ. వి. కప్పరపడుట, తొట్రుపాటు [మము

కప్పరము. దే. వి. పొట్రుపాటు, సంభ్ర

కప్పలి. దే. వి. ఓడ, నావ, నౌక

కప్పారు. దే. వి. ప్రకాశమానమయిన నలుపు. అ. క్రి. నల్లపడు

కప్పి. దే. వి. బరువు లెత్తుటలో నుపయోగింపఁబడు యంత్రవిశేషము, గిలక

కప్పికోల. దే. వి. బాణవిశేషము, ఒకవిధమగు కోల

కప్పిడు. దే. స. క్రి. దాఁచు, కప్పిపుచ్చు

కప్పిపుచ్చు. దే. స. క్రి. దాఁచు

కప్పిరి. దే. విణ. చీఁకటిగల, నల్లని. వి. కొంచెపాటి చీఁకటి, నలుపు

కప్పు. దే. అ. క్రి. క్రమ్ము. స. క్రి. ఆచ్ఛాదించు, ఆచ్ఛాదింపఁజేయు, మూయు, దాఁచు, చుట్టునుండు. వి. ఇంటిపై కప్పు, నలుపు, చీఁకటి, వస్తువుమోది పైభాగము, దంతహేతము, పండ్లకు వేసికొను నల్లరంగు. విణ. నల్లని

కప్పుగుత్తుకప్పుల్లు. దే. వి. కొమలి

కప్పుగుత్తుకవాఁడు. దే. వి. శివుఁడు

కప్పూదెరువరి. దే. వి. అగ్ని
కప్పూదెరువుజోణ. ద్వ. వి. కప్పూదెరువరి
కప్పూద్రోవదొర = కప్పూదెరువుజోణ
కప్పూద్రోవరి = కప్పూదెరువరి
కప్పుకొను. దే. ఆ. క్రి., స. క్రి. క్రమ్ము, వ్యాపించు. స. క్రి. దాచు, మఱుగు చేయు
కప్పుటిల్లాలు. దే. వి. కాళి, పార్వతి
కప్పుటేటిగొంగ. దే. వి. బలరాముడు
కప్పుడు. దే. వి. ఆచ్ఛాదనము, కప్పు
కప్పుదెంచు. దే. ఆ. క్రి. క్రమ్ము
కప్పుబల్ల. దే. వి. ద్వారమునొద్దిబల్లచెక్క
కప్పుమల. దే. వి. కాటుకకొండ, అంజనాద్రి
కప్పుముత్తైదువ. ద్వ. వి. పార్వతి
కప్పుమేనిగాము. ద్వ. వి. శనిగ్రహము
కప్పురగంది. త. వి. కర్పూరవాసనవంటి వాసనగల స్త్రీ
కప్పురగంధి. మి. వి. కప్పురగంది
కప్పురపుటనంటి ద్వ. వి. కర్పూరకదళీ పృక్షము † [గంధమూలము
కప్పురపుబెండ. ద్వ. వి. ఒకానొకబెండ†,
కప్పురపువంగ. ద్వ. వి. ఒకజాతివంగ †
కప్పురబోగి. త. వి. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము
కప్పురమద్ది. ద్వ. వి. ఒకజాతి మద్ది†
కప్పురము. త. వి. కర్పూరము. (పృత్తి యందు మువర్ణమునకు లోపము). రూ. కపురము
కప్పుతాయి. దే. వి. నీలమణి
కప్పువేలుపు = కటివేలుపు
కప్పెక్కు. దే. ఆ. క్రి. నల్లనగు.
కప్పెట. దే. వి. ఒకజాతి పక్షి
కప్పెర. త. వి. కపాలము, భిక్షాపాత్రము, కమండలువు, కుంపటి
కప్రము. త. వి. కర్పూరము
కప్రములక. దే. వి. కప్పురపువంగమొక్క†
కఫము. స. వి. శ్లేష్మము, తెమడ
కఫాని. స. వి. సొంటి, మిరియాలు
కఫి. స. విణ. కఫరోగము గలవాడు
కబంధము. స. వి. నీరు, తలతెగినమొండెము శరీరము, ఆట్ట, సముద్రము, కడుపు, మేఘము, ధూమకేతువు
కబంధుడు. స. వి. ఒకానొక రాక్షసుడు, కేతువు
కబరము. స. విణ. మిశ్రము, పలురంగులు కలసినది. వి. ఊప్ప, పులుసు
కబళి. స. వి. కొప్ప, వాయింటచెట్టు†
కబళనము. స. వి. మ్రింగుట, కబళించుట
కబళము. స. వి. గ్రాసము, ముద్ద, ఒకజాతి చేప
కబళించు. స. స. క్రి. మ్రింగు, తిను, నశింపజేయు, జయించు, పట్టుకొను, మించు.
కబాడము. దే. వి. ఎడ్లమోద తెచ్చెడు గడ్డి మొదలగువాని జంటమోపు
కబాయి దే. వి. అంగీ. రూ. కబాయా
కబురు. దే. వి. వర్తమానము, దంభము
కబోది. దే. విణ. కన్నులు లేనివాడు
కబ్బపుగూరుపరి. ద్వ. వి. కావ్యము రచించేవాడు, కవి. రూ. కబ్బపుగూర్వరి
కబ్బము. త. వి. కావ్యము, ప్రబంధము
కబ్బముప్రోయాలు. ద్వ. వి. సరస్వతి
కబ్బాయి = కబాయి
కబ్బి. దే. వి. మోసము
కబ్బిలి. దే. వి. కల్లమ్మువాడు

కమండలము. క. వి. సన్యాసులు జల ముంచుకొనుపాత్ర, కమండలువు

కమండలువు. స. వి. సన్యాసులును బ్రహ్మ చారులు నుపయోగించుకొనెడు మట్టి పాత్ర, జొవ్వి †, ఒకానొక శాల్లు కాళ్లజంతువు

కమటము. దే. వి. అగసాలెవాని కుంపటి

కమఠము. స.వి. భిక్షాపాత్రము, కాఁబేలు, కాఁబేటియెముక, మునిభిక్షాపాత్రము, నిదురు †. విణ. పొట్టిది

కమఠి. స. వి. ఆఁడుకాఁబేలు

కమఠకాఁడు. దే. వి. కమఠముచేయు వాఁడు, పేద్యగాఁడు

కమఠము. దే వి. అనేకులుచేరి చేయు సేద్యము. రూ. కమ్మఠము

కమఠీఁడు. దే. వి. కమఠకాఁడు

కమఠుఁడు. దే. వి. సేవకుఁడు, కమఠీఁడు

కమనీయము. స. విణ. మనోహరము, కోరఁదగినది

కమనుఁడు. స. విణ. ఇచ్ఛగలవాఁడు, కామకుఁడు, అందగాఁడు, వి. మన్మథుఁడు

కమరి. దే. వి. కమరు, ఒడ్డాణము

కమరించు. దే. స. క్రి. కాల్చు, కాల్చి నల్లనగునట్లుచేయు, అసూయకలిగించు

కమరు. దే. వి. కాలినకంపు, మొలనూలు, ఒడ్డాణము. ఆ. క్రి. కాలు, కాలి నల్లనగు, ఎండు, కాఁగు, వాడిపోవు, కరఁగు, జీర్ణమగు, అసూయ మొదలైనవి కలుగు

కమరుచేయు. దే. స. క్రి. కమరఁజేయు, కాల్చు. రూ. కమర్చు

కమర్చు. దే. స. క్రి. కమరుచు. ఆ. క్రి. కంది, (రోషముచే) కమలు

కమల. న. వి. లక్ష్మి, ఉత్తమురాలు, ఒకానొక ఫలవృక్షము †

కమలచ్ఛదము. స. వి. పక్షివిశేషము, కాపులుఁగు, కామరకోకు

కమలజుఁడు. స. వి. బ్రహ్మ

కమలము. స. వి. కామర, ఎఱ్ఱకామర, నీరు, తుందు, రాగి, కస్తియొఱి, కడుపులో నొకప్రక్కనుండు నెఱ్ఱని మాంసవిశేషము

కమలవనము. స. వి. కమలమండము

కమలమండము. స. వి. కమల సముదాయము, కామరకొలను [కొలను

కమలాకరము. స. వి. సరస్సు, కామర

కమలాక్షుఁడు. స. వి. విష్ణువు. విణ. పద్మములవంటి కన్నులుగలవాఁడు

కమలాప్తుఁడు. స. వి. సూర్యుఁడు, విష్ణువు

కమలాఫలము. స. వి. ఒకవిధమగు నారింజపండు

కమలాలయ. స. వి. లక్ష్మి

కమలాసనుఁడు. స. వి. బ్రహ్మ

కమలించు. దే. స. క్రి. కాల్చు, కాల్చి నల్లనగునట్లుచేయు. అ. క్రి. వీడ్చు, దుఃఖించు [లీఁగ, కామరతంపర

కమలిని. స. వి. కామరకొలను, కామర

కమలు. దే. అ. క్రి. కందు. వి. వైపర్ణ్యము, విన్నదనము

కమలుచు. దే. స. క్రి. కమలించు, కాల్చు. రూ. కమల్చు

కమలుఁడు. స. వి. బ్రహ్మ

కమలోత్తరము. స. వి. పుసుమపుప్పు

కమలోద్భవుఁడు. స. వి. బ్రహ్మ

కమసాలవాఁడు. త. వి. లోహకారుఁడు

కమసాలి = కమసాలవాఁడు. రూ. కంసాలి

కమాను. హిం. వి. విల్లు, ప్రయాణము, పడవనడపుసాధనము

కమామీసు. హిం. వి. వ్యవహారదశ, కాలము, విశేషము

కమి. దే. వి. కమికిలి, కలళనము, తృప్తి

కమికిలి. దే. వి. వంపఁబడిన వ్రేట్లుగల పుడిసిలి, కట్టిలి

కమిచీ. హిం. వి. కొరడా, చేబుకు

కమిటీ. ఆం. వి. సంఘము, ఏదేనొక కార్యముచేయంట కేర్పడిన సంఘము

కమిత. స. విణ. ఇచ్ఛగలవాఁడు, కాముకుఁడు

కమితము. స. విణ. ప్రేమింపఁబడినది

కమియం. దే. ఆ. క్రి. కవియు, నలఁగు, మాఁగు, అతిశయించు, దట్టమగు. స. క్రి. కొఱకు, తిను, త్రాగు, క్రమ్ము

కమిఁజే. త. వి. కపింజలపక్షి, కాఁజేపిట్ట

కమిచే. దే. స. క్రి. గ్రహించు, మ్రింగు కట్టుకొను, ఓడఁజెఱుకు, కొఱుకు, చేర్చు, భక్షించు, రుచిచూచు, ఆక్రమించు, ఆకర్షించు, నొక్కు-

కమ్మ. దే. వి. స్త్రీకర్ణభూషణము, పత్రిక, లేఖ, శూద్రజాతి విశేషము, కాకానాళము, కాఁడ, తాటియాకు. విణ. పులుసులేనిది, మధురము, వాసనగలది, సొగసైనది

కమ్మకట్టు. దే. వి. ఓడినరాజు గెలిచిన రాజున కవసరమైనపుడు సంధియొడంబడిక ననుసరించి సాయమంపెడుసేన, ధనముపుచ్చుకొని నిర్ణీతమునకాలము వఱకే రాజుపక్షమున యుద్ధము చేయవచ్చుగుఱు [స్త్రము

కమ్మకత్తి. దే. వి. తనుమూయుధము, పుష్పా

కమ్మకసింత. దే. వి. ఒకజాతి కసింద†

కమ్మగాడ్పు. దే. వి. మలయమారుతము

కమ్మచ్చేఁ. త. వి. అగసాలెవాఁడు పెండిబంగారు మొదలైనవాని కమ్మి తీసెడి పనిముట్టు

కమ్మటము. దే. వి. అగసాలెవానికుంఁటి

కమ్మటీఁడు. దే. వి. అగసాలెవాఁడు

కమ్మడి. దే. వి. కంబళి

కమ్మకము. దే. వి. అనేకులుచేరి చేయం సేద్యము, పాలము, సస్యము. రూ. కతుతము [కమతీఁడు

కమ్మతీఁడు. దే. వి. కమతకాఁడు. రూ.

కమ్మన. దే. వి. కమ్మఁదనము, మాధుర్యము, సౌరభము. విణ. కమ్మనిది

కమ్మనిమ్మ. దే. వి. నిమ్మపండువంటి రంగుగల కిత్తలిపండు, తియ్యనిమ్మ†

కమ్మనీరు. దే. వి. మకరందము, సుగంధోదకము, పన్నీరు

కమ్మనూనియ. హే. వి. సంపెఁగ మొదలగువానిఁజేర్చి చేసెడు తైలము

కమ్మనూని = కమ్మనూనియ

కమ్మపంజేలు దే. వి బ. రత్నములు చెక్కిన కమ్మలు, పంజేలకమ్మ. రూ. కమ్మచాఁజు

కమ్మపిల్లి. దే. వి. పుఱుగుపిల్లి, మార్జాలిక

కమ్మపువ్వు = కమ్మపంజే [కాగము

కమ్మపూత. ద్వ. వి. మైపూత, అంగ

కమ్మచాఁజు = కమ్మపంజు [కాతి

కమ్మర. త. వి. ఇనుమునిచేసి బ్రద్దెకెడు

కమ్మరము. త. వి. ఇనుపపని, కమ్మరవృత్తి

కమ్మరి. త. వి. కమ్మరవాఁడు, కాణాచారుఁడు

కమ్మరీఁడు = కమ్మరి

కమ్మరు. దే. వి. కమురు, మొలనూలు

కమ్మరుబొందు. దే. వి. రెండుగాడికమ్ముల నడిమి బిగిబద్ద

కమ్మచేను. దే. వి. కాశీరుకవృక్షము†. రూ. కమ్మచేగు [మము
కమ్మపడ. ద్వ. వి. లియ్యవడ, భక్ష్యవిశే
కమ్మవలచు. దే. అ. క్రి. పరిమళించు
కమ్మవిలుకాడు. దే. వి. మన్మథుడు
కమ్మవిలుతుడు = కమ్మవిలుకాడు. రూ. కమ్మవిల్తుడు
కమ్మవిల్లు. దే. వి. ఇక్షుధనుస్సు, చెఱకవిల్లు
కమ్మను. దే. వి. తీపి
కమ్మనుకొను. దే. అ. క్రి. లియ్యనగు
కమ్మి. త. వి. వెదురులోనగువానికమ్మి, బంగారు లోనగువానికమ్మి, వస్త్రపుగమ్మి, బండికంటికడకమ్మి, చేసరి యను సాధారణ విశేషము, పేముబొద్దు
కమ్మించు. ద్వ. అ. క్రి. కమ్మిలీయు
కమ్మిచీర. ద్వ. వి. అంచులుపట్టినచీర
కమ్మిలీయు. ద్వ. అ. క్రి. లీగదీయు, సన్నగిల్లిపోవు [లీయు
కమ్మినూతు. ద్వ. స. క్రి. కమ్మచ్చున బెట్టి
కమ్మిబండి. ద్వ. వి. కమ్మివేసినమ్రానిచక్రపు బండి
కమ్మియచ్చు = కమ్మచ్చు
కమ్మిరించు. దే. స. క్రి. మాయు, మాఁత పెట్టు, దాఁచు
కమ్ము. త. స. క్రి. కమ్మిగా చాఁగఁగొట్టు. దే. స. క్రి. మూయు, ఆక్రమించు. వి. కప్పు
కమ్ముకొను. దే. స. క్రి. చుట్టుకొను, ఆక్రమించు. అ. క్రి. వ్యాపించు
కమ్మదలు. దే. వి. మఱుగుపాటు
కమ్మనీల్లు. దే. వి. చాకలవాఁడు వస్త్రములను శుభ్రపఱచుటకుపయోగించు నట్టి సున్నమును చాదును కలసిననీల్లు
కమ్మరాతు. దే. వి. కారపు సల్లతములపాతు
కమ్ర. స. విణ. ఇంపైనది, ఇచ్చోగలది
కమ్ర్యుఁడు. స. విణ. స్త్రీకామాతురుడు, కోరికగలవాఁడు [దూడ
కయూహము. స. వి. ఎనుపదూడ, గేదె
కయి. దే. వి. చేయి. అప. నిమిత్తము, చతుర్థీవిభక్త్యర్థకము. రూ. కై
కయి. త. వి. కవి, కావ్యకర్త
కయిక. త. వి. కైకేయి. రూ. కైక
కయికానుక. దే. వి. ఉపాయనము
కయికూడు. దే. స. క్రి. కలుగు, సంభవించు. రూ. కైకూడు [గొను
కయికొను. దే. స. క్రి. పొందు, సరఫు
కయిచోఅ. దే. విణ. కొల్ల, సమృద్ధి
కయిజోరు. దే. వి. మొలకత్తి. రూ. కైజారు
కయిత. త. వి. కవిత్వము. రూ. కయితము
కయిదండ. దే. వి. చేయూఁత
కయిదు. దే. వి. చెఱ, కముజేపిట్ట [డేగ
కయిదువు. దే. వి. ఆయుధము, ఒకజాతి
కయిపడు. దే. అ. క్రి. క్రిందికొఱగు
కయిపు. దే. వి. మత్తు, మైకము, సారాయి, కపటము, ఉద్రేకము
కయిబార. దే. వి. చేతిబార
కయిముట్టు. దే. స. క్రి. చేఁజిక్కించుకొను, చుట్టుముట్టు
కయిముడి. దే. వి. ఒకానొక చర్మవాద్యము, తాళము
కయిమోడ్పు. ద్వ. వి. నమస్కారము
కయిరడు. దే. వి. ఒకజాతిగుఱ్ఱము
కయిరవడి. త. వి. తాంబూలఘుటిక
కయిలాగు. దే. వి. కైదండ, చేయూఁత
కయిలాటు. దే. వి. మాయ
కయిలాటకత్తె. దే. వి. మాయలాడి
కయిలాటము. దే. వి. నమస్కారము

కయిలాసకి. దే. వి. శాట్యవిశేషము
కయిలు. అన్య. దే. వి. ధాన్యపుబొలెంత
కయివడి. దే. వి. చేతిచుఱుకు, పోలిక, రీతి
కయివార. త. వి. స్తోత్రము. దే. వి. గనిమయంచే
కయివారి. త. వి. స్తుతిపాతకుడు
కయివాలు. దే. అ. క్రి. వంగు, వ్రాలు
కయివీగు. దే. స. క్రి. విరమించు, పని మానుమాను
కయిసాటిచుక్క. ద్వ. వి. హస్తానక్షత్రము
కయిసేత. దే. వి. అలంకారము
కయిసేయు. దే. వి. అలంకరించు
కయీసరుడు. త. వి. కవీశ్వరుడు
కయ్య. త. వి. ఊరిదగ్గఱనుండు చిన్న కాలువ, పరిమడి
కయ్యపుగ్రచ్చె. ద్వ. వి. కలహశీలుడు
కయ్యపుదిండి. ద్వ. వి. నారదుడు
కయ్యమిచ్చు. దే. అ. క్రి. యుద్ధమువకు వచ్చు
కయ్యము. దే. వి. జగడము, యుద్ధము
కయ్యముపొడుచు. ద్వ. అ. క్రి. యుద్ధము చేయు, పోరు
కయ్యర. దే. వి. హీనజాతిమత్స్యము
కయ్యాటము. దే. వి. పోట్లాట, జగడము
కయ్యాలగ్రచ్చె. దే. వి. కలహశీలుడు
కయ్యాలమెకము. త. వి. నక్క
కర. దే. వి. తీరము, గట్టు, ఆవరణము, అల, ఒకరకపు వంతెన. త. విణ. తీక్ష్ణము
కరంకము. స. వి. డొక్క, తల, కొబ్బెర చిప్ప, కమండలువు, ఒకజాతిచెఱకు
కరంజము. స. వి. కానుగచెట్టు†, పులిగోరు
కరండము. స. వి. కత్తి, కరాటము, లేశపెర, భూలగజ్జ, కన్నెలేడి, కారిజము
కరంబము. స. వి. మంచివస్తువులమేళనము
కరంబితము. స. విణ. కలుపబడినది
కరంభము. స. వి. పెరుగుతోగలిపినపేలపిండి, వేచిన యవలు, వివిధవస్తువుల కలయిక చే గలుగు పరిమళము, ప్రేంకణము†
కరగించు. దే. స. క్రి. ద్రవింపజేయు, మెత్తబఱచు, అంగీకరింపజేయు
కరగు. దే. స. క్రి. ద్రవించు, కరగించు. అ. క్రి. ద్రవమగు, సోలు, భస్మమగు
కరగువడు. ద్వ. అ. క్రి. కరగు, తీరించు
కరచు. దే. స. క్రి. కరగఁజేయు
కరక. దే. వి. కరకకాయ†
కరక. స. వి. పడగల్లు
కరకంచు. దే. వి. కరక్కాయనీటితో వ్రాసినయంచు,అట్టియంచుగల వస్త్రము
కరకణి. దే. వి. వేటాడుటకు ఉపయుక్తమగు సాధనవిశేషము
కరకము. స. వి. కమండలువు, కొబ్బెర బుట్ట, పడగల్లు, పుట్టగొడుగు, గిండి వంటి పాత్రము, దానిమ్మచెట్టు†, మామిడి†
కరకర. దే. వి. వ్రాయుటయందును కోయుటయందును నమలుటయందును అగు ధ్వన్యనుకరణము. రూ. కఱకఱ
కరకరపడు. ద్వ. అ. క్రి. మండిపడు
కరకరి. దే. వి. క్రూరభావము, ద్వేషము, కోపము, పట్టుదల. [ముగా నుండు
కరకరించు. దే. అ. క్రి. మండిపడు, కోప
కరకస. త. వి. విరోధము, భగ. విణ. కఱకు
కరక్కాయ. దే. వి. కరకచెట్టుకాయ
కరగపము. త. వి. అంపము

కెరగోడ. ద్వ. వి. పొడిమట్టితో నేర్పఱిచినగోడ

కర్మగ్రహణము. స. వి. పన్ను పుచ్చుకొనుట, పెండ్లి. రూ. కర్మగ్రహము [గోరు

కరజము. స. వి. కానుగుచెట్టు†, పులిగోరు,

కరట. స. వి. ప్రయాసముచేత పితుకఁదగినరూపు, కాఁచిచెట్టు†

కరటఁడు. స. వి. సాస్తికుఁడు, నీచుఁడు, నీచబ్రాహ్మణుఁడు

కరటము. స. వి. కాకి, ఏనుఁగుచెక్కిలి, నింద్యజీవనము, ఒకానొకవాద్యము, శ్రాద్ధవిశేషము, కుంకుమపువ్వు. దే. వి. బరణి

కరటి. స. వి. ఏనుఁగు

కరడము. దే. వి. అల

కరడిగ. త. వి. ఱుట్ట

కరడియ. దే. వి. భూలసజ్జ. రూ. కరడె

కరడు. దే. వి. అల, పక్షివిశేషము

కరణకమ్మలు. దే. వి. బ్రాహ్మణులలో నొకజాతి, ఱుక్కాళ్ళకుచెందిన బ్రాహ్మణులు

కరణము. త. వి. లెక్కవ్రాయువాఁడు. స. వి. పనిముట్టు, బవ బాలవ మొదలయినవి, కారణము, క్రియాభేదము, పని, క్షేత్రము, ఇంద్రియము, శరీరము, చేయుట, వ్రాయఁబడిన పత్రము, పరమాత్మ, పాలము, వ్రాత పనిచేయుజాతి, ఒకానొకదేశము, తాళభేదము

కరణి. త. వి. విధము

కరణిక. త. వి. కంటిగ్రుడ్డు

కరణీకము. త. వి. కరణముచానిపని. రూ. కరణికము, కరిణీకములు

కరణీయము. స. విణ. చేయఁదగినది

కరతలము. స. వి. అఱచేయి

కరతలామలకము. స. వి. అఱచేతిలోనియుసిరికకాయ. విణ. అవలీల, సులభము (అరచేతిలోనున్నయుసిరికకాయవలె)

కరతాళము. స. వి. ఒకవిధమగు తాటిచెట్టు, చేతులతో తాళముచేయుట, చేప్పట్లుకొట్టుట [మము

కరతిత్తి. త. వి. పట్రపుసంచి, పాత్రవిశే

కరతోయ. స. వి. పార్వతివివాహకాలమున జలధారపోయునపు డీశ్వరుని హస్తముపలనఁబుట్టిన యొకనది, సదానీర

కరదము. స. వి. కానుక

కరదివియ. త. వి. దివ్వటి. రూ. లు. కరదివ్వియ, కరదివ్వె

కరదీపిక. స. వి. దివ్వటి [తాయి

కరపక్క. దే. వి. పర్ణహీనమయిన కొంపు

కరపత్రము. స. వి. అంబము, బలక్రీడ, ప్రకటనపత్రము

కరపాని. స. వి. రోగవిశేషము

కరపీడనము. స. వి. పెండ్లి

కరపుచ్చ. దే. వి. సోమకర్కటివృక్షము†

కరపుటము. స. వి. అంజలి, దోసిలి

కరఫలము. స. వి. గుట్టముసుదోమెడుగొఱపము, అర్ధచంద్రబాణము

కరబుజము. దే. వి. ఇక్ష్వాలవృక్షము†

కరబూజ. హిం. వి. ఒకజాతిపండు, కరపుచ్చ

కరభము. స. వి. మునికట్టు పొందలుచిటికెన వ్రేలినాఁకఁ గలచేతి పెలుపలిచోటు, ఒంటెపిల్ల, ఒంటె, గాడిద, వభమను పరిమళద్రవ్యము, గజపిప్పలి

కరము. దే. అవ్య. మిక్కిలి, అత్యంతము. స. వి. చేయి, కిరణము, తొండము, వడ్లగల్లు, కప్పము, వాస్తానక్షత్రము, హింస, ముద్ర, విశేషము, ఇంద్ర ధనుస్సు, అన్నము. విణ. చేయునది. (ఈయర్థమున సమాసాంతములందే వచ్చును.)

కరుహము. స. వి. గోరు

కరవటము. త. వి. బరణి, శీర్ణకరండము

కరవాక. దే. వి. సముద్రపుఒడ్డున నుండు ఖురదనేల

కరవాడి. దే. విణ. మిక్కిలి వాడి

కరవాయి. దే. వి ఆగసాలెవాని పనిముట్టు

కరవాలము. స. వి. ఖడ్గము, కత్తి

కరవాలు. త. వి. కత్తి

కరవాళిక. స. వి. కత్తిపీట, చురకత్తి

కరవీర. స. వి. మణిసిల

కరవీరము. స. వి. కత్తి, గన్నేరుచెట్టు† గన్నేరుపువ్వు, శ్మశానము, మద్ది †

కరవీరి. స. వి. పుత్రవతి, మంచిఆవు, ఆవిది

కరశాఖ. స. వి. వ్రేలు

కరశీకరము. స. వి. ఏనుగు తొండము చివరినుండి చిమ్మబడు సజలము

కరశూకము. స. వి. గోరు

కరసాన. త. వి. రత్నములు మొనలగు వానిని సానఁ బెట్టెడు చక్రాకార మయినసాన, గంధము తీయు చిన్న సాన

కరహాటము. స. వి. తామరమొగ్గ, మొగ్గ †

కరా. త. విణ. వాడిగలది

కరాంగణము. స. వి. సంక, కన్నువసూలు చేయుంకాస్థ.

కరాచేరక త్తి. త. వి. ఖడ్గము

కరాచేరి = కరాచేరక త్తి. రూ. కరాచోరి

కరాటము. త. వి. బరణి

కరాపువు. త. వి. లవంగము

కరారు. హిం. వి. నిర్ణయము, నిశ్చయము

కరారునామా. హిం. వి. నిర్ణయపత్రము, ఒడంబడికపత్రము

కరాళము. స. వి. వెన్నెముక. సర్జరస ముతో కలిసిననూనె, కస్తూరిమృగము, నల్లతుళసి, ఒనానొక నరకము. విణ. భయంకరము, పొడవయినది, తెలుపు వంబడినది, పెదలైనది, గొప్పది, మొనగలది, కఠినమైనది, విశాలమైనది, కురూపియైనది

కరాళి. స. వి. అగ్నిజిహ్వలలో నొకటి. త. వి. చెడ్డది, భయంకరము

కరాళించు. దే. అ. క్రి. బొబ్బరించు, మొఱుఁగు, సకిలించు. స. క్రి. నిందించు

కరి. దే. వి. నిదర్శనము, గుఱి, మేర, సాక్షి, మర్యాద. స. వి. ఏనుఁగు, కోఁతి, నాగకేసరము, ఎనిమిదిసంఖ్య. విణ. సాక్ష్యమైనది

కరికోత. దే. వి. మిక్కిలిబాధ

కరికొను. దే. స. క్రి. సాక్ష్యముచేసికొను

కరిఖలము. స. వి. వేముకగా నాడెడు జూదము [విశేషము

కరిజేతాయ. దే. వి. ఒకానొక భక్ష్య

కరిటే. దే. వి. భక్ష్యవిశేషము [వాద్రు

కరిణలు. దే. వి. బ. ఒకానొకజాతి సాలె

కరిణి. స. వి. ఆఁడేనుఁగు

కరిది. దే. వి. చర్మవాద్యవిశేషము

కరిపిప్పలి. స. వి. గజపిప్పలి

కరిపోతము. స. వి. ఏనుఁగు గున్న

కరిమూచలము. స. వి. సింహము

కరిముఖుఁడు. స. వి. గణపతి

కరివె. దే. వి. పీణకాయముఖమందుండు నది, కకుభము. రూ. కరివియ

కరివేద. దే. వి. నేలదున్ని విత్తుటకు వాన కయి ఎదురుచూచేట

కరిసనము. త. వి. కృషి, సేద్యము

కరిసించే. త. స. క్రి. ఘర్షించే, డీకొను

కరిసింపు. త. వి. ఘర్షణము

కరిసె. త. వి. కాలుపలము, పలములో నాలుగవవంతు

కరీరము. స. వి. పెదురుమొలక†, కుండ, మొలక†, ముండ్లబొద†, చిన్నమిడత

కరీరిక. స. వి. ఏకుఁగుమ్మ మొదలు, చిమ్మట [పేడ

కరీషము. స. వి. ఎరువు, వీఱుపిడక, పిడక,

కరుగు. దే. వి. పోతపోసెడియచ్చు. త.వి. వరి పొట్టకట్టి, గర్భము

కరుగుడు. దే. వి. సీసము, తగరము

కరుడు. దే వి గట్టిపడినమొద్ద, ప్రతి దినము వ్రాసెడు సంకీర్ణపులెక్క-

కరుడుగట్టు. దే. అ. క్రి. గట్టిమొద్దయగు

కరుణ. స. వి. కనికరము, దయ

కరుణము. స. వి. ఒకానొకచెట్టు, ఒక రసము, జాలి, దయ, దుఃఖము. విణ. దయగలది, జాలిపుట్టించునది, విచార కరమైనది [రించే

కరుణించు. స. స. క్రి., అ. క్రి. కనిక

కరుబూజో. హిం. వి. పృథ్వీవికేము†

కరుమపుసాకిరి. త. వి. కర్మసాక్షి, సూర్యుఁడు

కరుమల. త. వి. కమ్మర

కరుమలి. త. వి. కమ్మరి

కరువ. త. వి. కొండ.

కరువటిల్లు. దే. అ. క్రి. కడఁబడు. వణఁకు

కరువలి. దే. వి. గాలి

కరువలికుడుపరి. దే. వి. పాము

కరువలికొడుకు. ద్వ. వి. ఆంజనేయుఁడు, భీముఁడు [అగ్ని

కరువలిచేట్టము. ద్వ. వి. వాయుసఖుఁడు,

కరువు. దే. వి. కరుగు, మట్టిమొద్ద, కరి గెడు మూస, పోతపోసెడి యచ్చు

కరువు. త. వి. గర్భము అనఁగా గర్భస్థ పిండము, వరిపొట్టకట్టి

కరువుగట్టు. దే. అ. క్రి. అచ్చుపోయు

కరుసు. త. వి. పరుషోక్తి. దే. వి. పచ్చి చర్మము

కరూసము. స. వి. ఒకానొకదేశము

కరేకరము. స. వి. పిడికిటిపోటు

కరేటువు. స. వి. పెద్దకొక్కెర

కరేణువు. స. వి. ఆఁడేఁగు, ఏఁగు

కరోటకము. స. వి. వస్త్రములు పెట్టెడు పెట్టె, బొక్కస, తలపుట్టె

కరోటి. స. వి. తలయొముక, పుట్టె

కర్కంధువు. స.వి. రేగుచెట్టు†, వ్రణము, యంద్ధము, కాఁడి

కర్కటకము. స. వి. కర్కటము

కర్కటకి. స. వి. గొడ్డుకాఁకర మొక్క†, ఆఁడు ఎండ్రి

కర్కటము. స. వి. ఎండ్రి, కొక్కెర, ఒక రాశి, నూఁగుదోస†, చెఱుపు†, అభినయ హస్తవిశేషము, బూరుగుకాయ, క్రానుదండపుకొన [స్వరము

కర్కటి. స. వి. దోసమొక్క†, ఆఁడుపీత,

కర్కము. స. వి. అందము, అద్దము, కుండ, తెల్లగుఱ్ఱము, నూఁగుదోస, నిప్పు, ఎండ్రి, కర్కటరాశి. విణ. తెల్లనిది

కర్కరము. స. వి. కంకరరాయి, అద్దము. విణ. కఱకైనది, దృఢము, కఠినము

కర్కరి. స. వి. దోసచెట్టు†, గిండివంటి మట్టిపాత్రము, వెనమునుండి లేచిన వానిని వెలికితీయుసాధనము, ఒకతాటి చెఱకు

కర్కశేటువు. స. వి. పెద్దకక్కెర

కర్కశము. స.వి చెఱకు, కంపిల్ల పృక్షము†, కత్తి, రత్నదోషములలో నొకటి. విణ. కనికరములేనిది, కఱకైనది, గట్టిది, తెగువగలది, నొప్పించేనది, పొలమున సరిపాద్దులవిషయమై జరుగు కలహము

కర్కశుడు. స. విణ. కఠినుడు, నిర్దయుడు [చెట్టు

కర్కారుకము. స. వి. పుచ్చెచెట్టు, గుమ్మడి

కర్కారువు. స. వి. గుమ్మడితీగ†

కర్కోటకము. స. వి. ఒకానొకపాము, మారేడుచెట్టు [నుడు

కర్కోటకుడు. స. విణ. కఠినుడు, దుర్జ

కర్కోటము. స. వి మట్టకాగర, అష్టనాగములలో నొకటి, మారేడు†

కర్కోలకము. స. వి. తక్కోలపుచెట్టు. రూ. కర్కోలికము

కర్చు. దే. వి. కఱచు. హిం. వి. వ్యయము

కర్చూరము. స. వి. కచోరము†, బంగారము, హరిదళము

కర్జకాయ. దే. వి. భక్ష్యవిశేషము

కర్జము. త. వి. కార్యము

కర్జూరము. త. వి. ఖర్జూరవృక్షము

కర్ణకీటి. స. వి. జెట్టి

కర్ణజపము. స. వి. కొండెములుచెప్పుట

కర్ణజలూక. స. వి. చెవిం జొరుపాము, జెట్టి. రూ. కర్ణజలౌకము

కర్ణధారుడు. స. వి. ఓడనడపువాడు

కర్ణపత్రము. స. వి. చెవికమ్మ

కర్ణపూరము. స. వి. చెవికమ్మ, నల్లగలువ, తిలకము†, శిరీషము†

కర్ణమంత్రము. స. వి. చావఁబోవువాని చెవిలోఁ జెప్పుమంత్రము

కర్ణమలము. స. వి. గులిమి

కర్ణము. స. వి. చెవి, కన్నము, చుక్కాను

కర్ణలత. స. వి. చెవికమ్మె. రూ. కర్ణలతిక

కర్ణలుఁడు. స. విణ. గొప్పశ్రవణశక్తికల వాఁడు

కర్ణవేష్టనము. స. వి. కుండలము, పోగులు

కర్ణాకర్ణి. స. అవ్య. వినికివరుస, ఒకరు చెప్పఁగా విని వారు మఱి యొకరికి చెప్పుటచే వ్యాప్తము

కర్ణాకర్ణిక. స. వి. కర్ణాకర్ణిగా విను

కర్ణాటకము. స. వి. కన్నడదేశము, కన్నడభాష. రూ. కర్ణాటము

కర్ణాటి. స. వి. కర్ణాటదేశపుస్త్రీ, ఒకానొక రాగము [విన్నాణము

కర్ణాతు. దే. వి. మల్లయుద్ధములో నొక

కర్ణిక. స. వి చెవికమ్మ, తొండముచివర, తామరదుద్దు, చేతినడిమివ్రేలు, చెవిలక్కాకు, కుంటెనకత్తె, బాణవిశేషము

కర్ణికము. స. వి. కృష్ణాజినము. విణ. పెద్ద చెవులుగలది, చుక్కానుగలది

కర్ణికారము. స. వి. కొండగోగు†, జేల†

కర్ణీరథము. స. వి. పిల్లలాడుకొనుబండి, పల్లకీగాని వాహనము [కొడుకు

కర్ణుడు. స. వి. కుంతియొక్క మొదటి

కర్ణేజపుడు. స. విణ. కొండెకాడు

కర్త. స. వి. బ్రహ్మ. చేయువాడు, అధికారి, ప్రభువు, వ్యాకరణమున ధాతువు ఇచ్చు అర్థమునొక్క వ్యాపారమును ఆశ్రయించునది

కర్తనము. స. వి. కత్తిరించుట, కోయుట, రాట్నము వడుకుట, సాలెవానిమగ్గము. విణ. కత్తిరించునది, తెగఁగొట్టునది

కర్తము. స. వి. రంధ్రము

కర్తరి. స. వి. కత్తెర, ధరణి మూఁడు సాలుగు పాదములయందును కృత్తిక నాలుగు పాదములయందును రోహిణి మొదటి పాదమందును సూర్యుఁడుండు కాలము, బాణము మొదటిభాగము

కర్తరీముఖము. స. వి. అభినయహస్తవిశేషము [కత్తలాని

కర్తలాణము. స. వి. ఒకవిధమగు సుట్టము,

కర్తవ్యము. స. విణ. చేయఁదగినది

కర్తారి. స. వి. కత్తెరవంగచెట్టు

కర్తారు. హిం. వి. మహమ్మదీయులదైవము, అల్లా, సూర్యుఁడు. రూ. కర్తారుఁడు, కర్తాలు [చేయం

కర్తిఁచు. స. అ. క్రి. కర్తయను, కార్యము

కర్త్రి. స. వి. కత్తెర, చురకత్తి

కర్తృకము. స. వి. చేయుట, పని

కర్తృత్వము. స వి. చేయునధికారము

కర్దమము. స. వి. అసుసు, పాపము, మాంసము [రుమాలు

కర్పటము. స. వి. చినిగినవస్త్రము, చేది

కర్పరము. స. వి. కలపుఱ్ఱె, భిక్షాపాత్రము, పెద్దకాఁగు, శస్త్రభేదము, వైనము, వెన్నెముక, మరక, నిప్పు, మేడిచెట్టు †

కర్పరాలము. స. వి. కొండగోఁగుచెట్టు †

కర్పరి. స. వి. మ్రానిపనుపున వండిన అంజన విశేషము, కొప్పు

కర్పాసము. స. వి. ప్రత్తిచెట్టు †

కర్పూర. స. వి. మ్రానిపనుపు

కర్పూరగంధి. ఉ. విణ. కప్పురగంది - స్త్రీ. వి. బ. వస్త్రవిశేషము

కర్పూరము. స. వి. ఘనసారము, కప్పురము, పచ్చకర్పూరము

కర్పుర. స. వి. కలిగొట్టుచెట్టు † వాయింట †

కర్పురము. స. వి. నీరు, బంగారము, పాపము, చిత్రపర్ణము, ఉప్పెత్త † విణ. చిత్రవర్ణముగలది

కర్పురుఁడు. స. వి. రాహుసుఁడు

కర్మ. స. వి. పని, విధాయకకృత్యము, మతవిషయిక మగుకార్యాచరణము, కర్మఫలము, దురదృష్టము, వ్యాకరణమునఁ గ్రియాఫలమును బొందునది

కర్మంది. స. వి. సన్న్యాసి [వాఁడు

కర్మకరుఁడు. స. విణ. పనివాఁడు, కూలి

కర్మకరుఁడు. వి. కర్మప్రకారము హింసించువాఁడు - యమువాఁడు

కర్మకారుఁడు. స. వి. కమ్మరవాఁడు. విణ. పెట్టికి పనిచేయువాఁడు

కర్మకీలకుఁడు. స. వి. చోఁకలి

కర్మకుఁడు. స. వి. నెలవేఱుదాఁక నొక పని చేయువాఁడు, కర్మము దాస్తికలవాఁడు

కర్మక్షేత్రము. స. వి. భారతదేశము

కర్మచండాలుఁడు. స. వి. కర్మచే చండాలుని వంటివాఁడు, చండాలకర్మము చేయువాఁడు

కర్మజము. స. వి. కలియంగము, మట్టి †. విణ. కర్మవలనఁ గలిగినది

కర్మకుఁడు స. విణ. పూనిన కర్మము నొనసాగువఱకు పనిచేయువాఁడు

కర్మణ్య. స. వి. కూలి, జీవకము

కర్మధారయము. స. వి. వ్యాకరణమున సమానాధికరణతత్పురుషము

కర్మభూమి. స. వి. భారతదేశము

కర్మము. స. వి. పని, కారకవిశేషము, నిత్యనైమిత్తికాది, షట్కర్మములు, తర్కశాస్త్రమున పంచవిధకర్మములలో నొకటి, వైద్యశాస్త్రమున పంచవిధ కర్మములలో నొకటి, యజ్ఞము, శిల్పము, యాతన, వడ్డి, పుణ్యము, పాపము, జ్యోతిశ్శాస్త్రమున జన్మ నక్షత్రమునకు పదియవ నక్షత్రము, లగ్నమునకు పదవ స్థానము

కర్మమూలము. స. వి. దర్భ, కుశము

కర్మయంగము. స. వి. కలియంగము

కర్మయోగము. స. వి. కోరికవిడిచి విధ్యుక్త కర్మల నాచరించుట

కర్మవాటి. స. వి. తిథి - పాడ్యమి మొ.

కర్మశాల. స. వి. శిల్పభవనము

కర్మశూరుడు. స. వి. ప్రారంభించిన కార్యమును పూర్తిచేసి విరమించువాడు

కర్మసచివుడు. స. వి. రాజునకు కార్యములపట్ల సలహాచెప్పెడు మంత్రి

కర్మసన్న్యాసి. స. వి. కర్మలను విడిచిపెట్టిన సన్న్యాసి, ఫలాపేక్షపెట్టుకొనక కర్మల నాచరించువాడు

కర్మసాక్షి. స. వి. సూర్యుడు విణ. పని చేయించుండగా చూచువాడు

కర్మాంతరము. స. వి. అపరకర్మము

కర్మారము. స. వి. వెదురు†

కర్మారుడు. స. వి. కమ్మరి

కర్మి. స. విణ. కర్మముచేయువాడు. వి. శిల్పి, కాల [వాడు

కర్మిష్ఠుడు. స. విణ. పనిలో తెలివిగల

కర్తవ్యము. స. వి. పని, కర్మము

కర్మేంద్రియములు. స. వి. బ. చేతులు, కాళ్లు, వాక్కు, పాదము, పాయువు, ఉపస్థ - అను నింద్రియములు

కర్వటము. స. వి. రెండువందల గ్రామముల మధ్యనుండు ప్రసిద్ధ పట్టణము

కర్వరము. స. వి. వ్యాఘ్రము, అంజలి, పాపము, జలము, కర్మము [భూమి

కర్వరి. స. వి. పార్వతి, ఆడుపులి, రాక్షసి,

కర్వరుడు. స. వి. రాక్షసుడు

కర్వలి. దే. వి. కరువలి, గాలి

కర్షకుడు. స. విణ. కృషించువాడు, కృషింపజేయువాడు

కర్షకుడు. స. విణ. ఈడ్చువాడు, దున్ను కొని బ్రతుకువాడు. వి. కుజుడు

కర్షణము. స. వి ఈడ్పుట, దున్నుట, ఒరయంట. విణ. దున్ననది, ఆకర్షించునది

కర్షణి. స. వి. జారస్త్రీ

కర్షఫలము. స. వి. కాండ్రచెట్టు†

కర్షము. స. వి. ఇరువది చిన్నములయెత్తు, పదునాఱుమాషములయెత్తు, ఒరయిక, ఈడ్పుట, గీత, దున్నుట, కాండ్ర† (వింటినారిని) లాగుట

కర్షితము. స. విణ. ఈడువఁబడినది, దున్నఁబడినది, ఒరయఁబడినది, పీడింపఁబడినది

కర్షువు. స. వి కాలువ, పిడకనిప్ప, యజ్ఞార్థము దున్నిన నేల, గొయ్యి. నది

కర్సనము. త. వి. కరిసనము, కృషి, దున్నుట

కళి. న. వి. నలుపు, మసిక, అపకీర్తి. విణ. నల్లనిది. రూ. కళ్లి [ఱుడు

కళికంఠుడు. త. వి. శివుడు, గరళకం

కళికంఠతలమానికము. ద్వ. వి. చంద్రుడు

కళికంఠతలయేఱు. ద్వ. వి. ఆకాశగంగ

కళికంఠరాణి ద్వ. వి. గౌరి, శివునిభార్య

కళికరి. త. వి. కవియుడు, నిపుణుడు

కటికట. దే. వి. తటుఁగుట, ప్రొద్దుపొడుచుట లోనగువానియందగు ననుకరణము

కటికటి. దే. వి. బాధ, ద్వేషము

కటికు. త. వి. కాఠిన్యము, కౌర్యము. విణ. కఠినము, గటుకైనది, మోటువాఁడు, పదునైనది, దట్టము [బిరుసుకనము

కటికుఁదనము. ద్వ. వి. పారుష్యము,

కటికుగిలు. త. అ. క్రి. బిరుసగు

కటికుట్లు. దే. వి. బ. కట్టికుట్లు, ఇనుప సలాకయందు స్రుచ్చి కాల్చెడు మాంసఖండము

కటికుదుమ్మ. ద్వ. వి. ఇనుక

కటికులు. త. వి. పరుషవచనములు, క్రూరకృత్యములు, అంపము మొ. వాని కక్కులు [నిలచు

కటిగొను. ద్వ. అ. క్రి. కాళ్వకముగా

కటిగొఱ. దే. వి. అగౌరవము, అపకీర్తి

కటిచే. దే. స. క్రి. అభ్యసించే, కాటు వేయు, ఖండించు, నాటు, పుడ్లలో నొక్కిపట్టు, లిఖు, నేర్చు, స్మరించు

కటిటి. దే. విణ. వంచకుఁడు, దుర్జనుఁడు, మూర్ఖుఁడు

కటిక. త. వి. దుశ్చేష్ట, చేష్ట

కటికలాఁడు. త. విణ. దుశ్చేష్టుఁడు, విఱ్ఱాఁడు [మాటలు, వింకలు

కటిన. త. వి. బుద్ధి, కోరిక, మాయ

కటినాపము. త. వి. గృహాధూమము, పొగచూటినదూగర [శైలము

కటినూని. ద్వ. వి. కట్టినూని, మ్రాని

కటిపడు. ద్వ. అ. క్రి. లోపించు

కటిపించే. దే. స. క్రి. న్వోంచు, కటివఁ జేయు

కటిపు. దే. వి. దురోధ్ధ, బోధనము. స. క్రి. నేర్పు, దురోధ్ధ చేయు, కలుగఁజేయు, చెప్పు

కటివ. దే. వి. ఒకానొకమూలిక

కటివాడు. దే. వి. ఎండినచేప

కటివు. దే. వి. తెమము, పూరియిండ్లు కల్పనపుడు పీర్పుఅచేమొనుకొంత ప్రదేశము, దారిద్ర్యము. విణ. దుర్లభము

కటివుసేయు. దే. స. క్రి. లోపింపఁజేయు

కటి. త. విణ. నల్లనిది. వి. పశుయోని, ఇంద్రుఁడు, నల్లఁదనము [వదు

కటిగొను. దే. అ. క్రి. నల్లనగు, అంటు

కటిజేజేయన్న. ద్వ. వి. ఇంద్రుఁడు

కటిపక్కము. త. వి. కృష్ణపక్షము, బహుళపక్షము

కటిపాము. ద్వ. వి. బొ. నల్లత్రాచు

కటిమానికము. త. వి. ఇంద్రనీలమణి

కటిమెడదొర. ద్వ. వి. శివుఁడు

కటిమొలలు. దే. వి. బ. అడ్డకుతగిలించు నాగవాసము

కటియ. త. వి. కృష్ణవర్ణము, కటి. రూ. కటె

కటివేము. దే. వి. కటివేఁపాకుచెట్టు, కాలకాకము [వేలు

కటివేలుపు. దే. వి. కృష్ణుఁడు. రూ. కటి

కటివేల్పుడాకన్న. ద్వ. వి. చంద్రుఁడు

కటివేల్పురిక్క. దే. వి. శ్రవణనక్షత్రము

కటివేల్పువాజ్జే. ద్వ. వి. విష్ణుపాదము, ఆకాశము

కటుకు. దే. స. క్రి. రాచే. త. వి. కౌర్యము, మందాకు మాడ్చి రాచిన పొడి, తీక్ష్ణము, కటుకుట మొదలగువాని యందగు ధ్వని. రూ. కటుక్కు

కఱుకుట్లు. దే. వి. కఱుకుట్లు, ఇనుప సలాకయందు స్రుచ్చికాల్చెడు మాంసపు ముక్క.

కఱుకోల. దే. వి. వాతవేయు ఇనుపకమ్మి

కఱుదు. త. వి. నేర్పు

కఱుదులాఁడు. త. విణ. నేర్పరి

కట్ట. దే. వి. కొయ్య, దండము, చాటి, సస్యగుచ్ఛము

కట్ట. త. వి. కలుపు, మణిక. విణ. నల్లనిది

కట్టకుట్లు. దే. వి. కఱుకుట్లు [మదము

కట్టజేవ్వాది. ద్వ. వి. ప్రశస్తమైన సంకు

కట్టపెత్తనము. దే. వి. కట్టచేఁబట్టుకొని చేయు యా జమాన్యము [పనిముట్టు

కట్టమడ. దే. వి. త్రవ్వుట కుపయోగించు

కట్టి. త. వి. అర్జునుఁడు. విణ. నల్లనివాఁడు

కట్టియ = కటియ

కట్టు. దే. వి. నాఁగటిదుంపయందుపేసి దున్ననది, తలుపులీయం ధ్వని కనుకరణము, కాకధ్వని విశేషము, దగ్గుట యందగు ధ్వనికనుకరణము

కట్టుకుట్లు. దే. వి. కఱుకుట్లు

కట్టుగుద్దలి. దే. వి. తొర్లిక

కట్టె = కట్టియ

కల. దే. వి. స్వప్నము

కల. సం. వి. ముప్పది కాష్ఠలకాలము, చంద్రునిలోపదునాఱవభాగము, లావణ్యము, రేకస్సు, మొదలిసొమ్ము, వడ్డి, స్వప్నము. ఆప. భవిష్యదర్థక, విధ్యర్థక, ఆస్త్యర్థకములఁ దెల్పునది. విణ. ఉన్న, కలిగిన [కలంకు

కలంక. త. వి. కలుషము, చిహ్నము. రూ. కలంకము. సం. వి. గుఱుతు, నింద, ఇనుప చిట్టెము. రూ. కళంకము

కలంకారి. దే. వి. వస్త్రములపై చేసెడు అద్దకపుపని, వ్రాతపనివస్త్రము

కలంజము. సం. వి. గంజాయి, పొగాకు, విషముఁపూసిన బాణముచేఁ జంపఁబడిన మృగాదికము

కలందాను. హిం. వి. కలము (పేనా) లుంచుకొను పెట్టె

కలంబము. సం. వి. బాణము, తూరనార, కలహము, సమూహము, కడప †

కలంబి. సం. వి. తీఁగబచ్చెలి

కలఁక. దే. వి. కలఁగుట, నేత్రరోగము, బురద, నిండ, పాపము, జంకు, వలపు

కలఁకఁబాఱు. దే. అ. క్రి. కలఁతపడు, వెలవెల బోవు [భించు

కలఁకపడు. ద్వ. అ. క్రి. కలఁగు, క్షోభ

కలఁకపాటు. దే. వి. కలఁత, క్షోభము

కలఁకు. త. వి. స్థానము, కళ్లము, యుద్ధము. రూ. కలకు

కలఁకువ. దే. వి. కలఁత, క్షోభము

కలఁగఁబడు. ద్వ. అ. క్రి. కలఁగు, సంక్షోభించు, చెదరు, ఆపార్థముచేయఁబడు

కలఁగఁబాఱు. దే. అ. క్రి. కలఁగు, విచ్చు, కలుషమగు, బుద్ధి వికలతనందు, నశించు

కలఁగించు. దే. స. క్రి. కలఁచు, చెఱచు

కలఁగు. దే. అ. క్రి. కలఁకఁబాఱు, కలఁతపడు, చలించు, భయపడు, కామపడుఁడగు, కసులు కలఁకనందు

కలఁచియాము. దే. స. క్రి. కలఁచు

కలఁచు. దే. స. క్రి. కలఁగఁజేయు, క్షోభ పెట్టు, మనోవైకల్యము కలిగించు

కలఁత. దే. వి. క్షోభము, కలఁక

కలఁతపడు. ద్వ. అ. క్రి. కలఁగు, సంక్షోభించు [డిగొను

కలఁబడు. ద్వ. అ. క్రి. (ఒకరినొకరు)

కలకంఠకంఠి. స. వి. అవ్యక్తమధుర ధ్వనిగల స్త్రీ, స్త్రీ, భార్య

కలకంఠము. స. వి. అవ్యక్తమధురధ్వని, పావురము, కోకిల, హంస

కలకండ. దే. వి. పటికబెల్లము, తెల్ల చక్కెర. రూ. కలకండము

కలకల. దే. వి. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము, పక్షికూతయందు పలుకుటయందు బాధకలుగుటయందగు ధ్వన్యనుకరణము

కలకలము. స. వి. గుంపునపుట్టిన పెద్దధ్వని, వీణాదులధ్వని, ఒకానొక ధూపద్రవ్యము

కలకాలము. మి. వి. ఎల్లప్పుడు

కలగంప. దే. వి. కలగూరగంప, అనేకవస్తువులుగల గంప. విణ. అనేకము

కలగర. దే. వి. గుంటకలగర, భృంగరాజము

కలగలప. దే. వి. కలుపుగోలుతనము, రెండు మూడు దినుసులు గలిపివండిన కూర, కూటమి. విణ. మిశ్రము. రూ. కలగల్పు [కలుపు

కలగలపుచేయు. దే. స. క్రి. కూర్చు,

కలగుండు. దే. వి. కలఁత, క్షోభము

కలగుండుగొను. దే. అ. క్రి. కలఁగు

కలగుండువడు. ద్వ. అ. క్రి. కలఁగు, చెల్లాచెదరగు, గండశిలలు కలదగు

కలగుండువెట్టు. దే. స. క్రి. కలఁచు

కలగూర. దే. వి. పెక్కుదినుసులు గలిసిన కూర, కూరాకు

కలగూరగంప. దే. వి. రకరకముల కూరలు గలిసినగంప, అనేక విషయములుగల గ్రంథభాగము, విషయవ్యత్యాసము

కలగొను దే. అ. క్రి. కలఁగు, వ్యాపించు, దగ్గఱించు, వెలువడు. స. క్రి. కలియు

కలఘోషము. స. వి. కోయిల, అవ్యక్తమధురధ్వని

కలజేవ్వి. దే. వి. కందరాలపృష్ఠము, కొండజువ్వి. రూ. కలుజువ్వి

కలతెఱఁగు. దే. వి. నిజము, ఉన్నరీతి

కలధౌతము. స. వి. వెండి, బంగారు

కలధ్వని. స. వి. కోకిల, చెమిలి, పావురము, అవ్యక్తమధురధ్వని

కలన. స. వి. ఎఱుఁగుట, పొందుట, ధరించుట, కలనముచేయుట, విప్పుట, చేత, గ్రహించుట, జ్ఞానము. స. వి. ప్రబ్బలి †, గుర్తు, దోమము, పట్టుకొనుట, గ్రాసము, జ్ఞానము

కలనాదము. స. వి. రాజహంస, అవ్యక్తమధురధ్వని. విణ. మధురధ్వనిగలది

కలను. త. వి. బొ. కర్ణము, స్థానము, యుద్ధము, (బ. కలఁకులు)

కలప. దే. వి. ఇల్లుగట్టుట కుపయోగించెడు కట్టలు, నాఁగలి, నాఁగటిసామాను

కలపకట్టియ. త. వి. వ్రాసెడుకలము

కలపడము. దే. వి. ఒకటితో నొకటి కలియుట [సాయి, కాఁపు

కలపతాల్పు. దే. వి. బలరాముఁడు, వ్యవ

కలపదారి. దే. వి. బలరాముఁడు [యము

కలపన. త. వి. లేనిదికల్పించుట, ఉపా

కలపనగంప. ద్వ. విణ. కలవాఁడు, లేనిమాటలు కల్పించువాఁడు

కలపనఁబిడి. దే. వి. క్షోభము

కలపము. దే. వి. కలపుట, పరిమళద్రవ్యములను గలిపిన చందనము

కలపు. దే. వి. కలయఁజేయు, కలపుట. స. క్రి. కలుపు, చేర్చు

కలబంద. దే. వి. ఒకానొకమందుచెట్టు †

కలభము. స. వి. ఏనుఁగుగున్న

కలమము. స. వి. వ్రాసెడుకలము, జ్యేష్ఠలో విత్తఁగా పుష్యమున కోతకువచ్చు పరిపైరు, అంకురము

కలమరి. దే. వి. ఓడయెక్కిపోవువాఁడు

కలమరించు. దే. స. క్రి. జీర్ణముచేసికొన లేకపోవు

కలము. దే. వి. ఓడ, పద్రెండుతూముల పరిమాణము. త. వి. వ్రాయుట కుపయోగించుసాధనము, లేఖని. స. వి. రేకన్ను

కలముఁడు. స. వి. దొంగ

కలయ. దే. అవ్య. ద్రు. అంకటను, మిక్కిలి, అందఱును, బాగుగా

కలయంపి. దే. వి. దుమ్మడగుటకై చల్లెడు నీరు, పేడనీరు, కలాపి, అలుకుట

కలయఁబడు. ద్వ. అ. క్రి. కలయు, ఒరసికొను, కవియు [కొనుట

కలయిక. దే. వి. సంగడుము, రతి, కలిసి

కలయుం. దే. స. క్రి. కూడు, చేరు, రమించు. అ. క్రి. ఏకమగు

కలరవము. స. వి. పావురము, కోయిల, అవ్యక్తమధురధ్వని

కలరు. దే. విణ. కలవారు. ఆం. వి. రంగు

కలరూపు. ద్వ. వి. యాథార్థ్యము, సత్యము

కలలము. స. వి. గర్భపిండము, మావి, రాగి చెంబు, లోహమలము, ఎముక, తోలు సంచి [కలసిన యిసుకసున్నము

కలవ. దే. విణ. కలసినది. వి. కలయఁట,

కలవంటకము. దే. వి. చిత్రాన్నము

కలవడము. దే. వి. పేడనీళ్లు

కలవడుఁ. ద్వ. అ. క్రి. కలయు, ఏకమగు

కలవరపడు. ద్వ. అ. క్రి. కలఁతపడు

కలవరపాటు. ద్వ. వి. కలఁత, చలనము

కలవరపోవు. ద్వ. అ. క్రి. కలవరపడు

కలవరము. దే. వి. కలఁత, చింత, కలవరింత

కలవరించు. దే. అ. క్రి. మైమఱచి మాటాడు, మోహపడు. స. క్రి. (నిద్రలో) పలుకరించు, పేరొక్కును

కలవరింత. దే. వి. మైమఱచినమాట, స్వప్నభాషణము

కలవరింపు. దే. వి. నిద్రలోమాటలాడుట

కలవాఁడు. దే. విణ. ఆప్తుడు, ధనవంతుఁడు, శక్తుడు, కుబేరుఁడు

కలవింకము. స. వి. డొరఁబిచ్చిక, కళంకము, కూఁకటిమూఁగయనుపక్షి

కలశము. స. వి. కుండ, జాడీ, కవ్వము, గోపురముమీఁది శిఖరము. రూ. కలసము [కలసాబ్ధి

కలశాబ్ధి. స. వి. పాలసముద్రము. రూ.

కలశి. స. వి. పెరుఁగుచిలికెడు కుండ, కుండ

కలహంస. స. వి. ధూమ్రవర్ణములయిన ముక్కు కాళ్లు తెల్లలుగల హంస, రాజహంస, రాజశ్రేష్ఠుఁడు. రూ. కలహంసము

కలహకంటి. దే. విణ. పోట్లాడు స్వభావముగల యాఁడుది, (కలహమందు కన్నుగలది)

కలహకంఠి. స. విణ. పోట్లాడు స్వభావముగల యాఁడుది. (కలహము కంఠమందు అనఁగా మాటయందుఁ గలది)

కలహము. స. వి. పోట్లాట, యుద్ధము, కత్తియొఱ

కలహాంతరిత. స. వి. ముందుకోపముచేతఁ బ్రియుని విడిచిపెట్టి పెనుక విచారపడెడు నాయిక

కలహారము. త. వి. సౌగంధికము

కలహాశుఁడు. స. వి నారదుఁడు

కలహించు స. అ. క్రి. జగడమాడు

కలాపి. దే. వి. కలయంపి

కలాచి. స. వి. తప్పబడిగము. రూ. కలాచిక
కలాదుడు. స. వి. ఆగసాలెవాడు, చంద్రుడు. రూ. కళాదుడు
కలాపకము. స. వి. ఏనుఁగుమెడసంకెల, సొంటి, ఏకవాక్యముగానున్న నాల్గు శ్లోకములు
కలాపన. దే. వి. కలఁత
కలాపము. దే. వి. కలఁత. స. వి. ఇరువది యైదు పేటలుగల స్త్రీలయొడ్డాణము, నెమలిపురి, అమ్ములపొది, భూషణము. సమూహము, వ్యాకరణభేదము
కలాపి. స. వి. నెమలి, నెమలిపురివిచ్చు కాలము, ఈశ్వరుడు, జ్ఞేవ్వి
కలాపుడు. స. వి. చంద్రుడు. విణ. వైదగ్ధ్యముకలవాడు
కలాయము. స. వి. గుండ్రనిసెనగలు
కలాయి. హిం. వి. చిలుమూరకుండుటకై పాత్రలకు తగరముతోపూసిన పూత
కలాలి. హిం. వి. కల్లు సారాయి అమ్మువాడు
కలావంతుడు. స. వి. చంద్రుడు. విణ. కళలుగలవాడు, కళావేది, సమర్థుడు
కలావతి = కళావతి
కలి. దే. వి. పులియఁబెట్టిన కడుగునీరు. ప్రత్య. కొన్నిధాతువులపై భావార్థమున వచ్చునది. స. వి. కల్మి, జేగడము, ఒకయుగము, యుద్ధము, శూరుడు, కలిపురుషుడు, విభీతకక†. మొగ్గ [వీణామూలము
కలిక. స. వి. మొగ్గ, జ్వాల, కల్మి, కలికము. దే. వి. కంటికి వేసెనెమందు. విణ. స్వల్పము [యడుగుబెట్టు†
కలికారము. స. వి. ఒకానొకపక్షి, నెమలి
కలికి. దే. విణ. మనోజ్ఞురాలగునాఁడుది, స్త్రీ, సుందరము, కొంగతలయొఁక, నేర్పరి [నేర్పు
కలికితనము. దే. వి. మనోహరత్వము, కలికితురాయి. దే. వి. కొంగతలయొఁకలతో చేసినశిరోభూషణము
కలికిపిట్ట. దే. వి. పక్షివిశేషము [సృజించు
కలిగించు. దే. స. క్రి. నిలుపు, ప్రకటించు, కలిగొట్టు. దే. వి. పాటలవృక్షము†
కలితనము. దే. వి. సామర్థ్యము, శూరత్వము, చాతుర్యము
కలితము. స. విణ. పొందఁబడినది, ఎఱుఁగఁబడినది, మనోహరము, పట్టుకొనఁబడినది, పగిలినది, కలుపఁబడినది, వేఱు చేయఁబడినది, ఆలోచింపఁబడినది, కూడుకొన్నది [మిశ్రితము
కలితీ. హిం. విణ. స్వచ్ఛముకానిది, కలిపడగ. దే. వి. (కలిమి+పడగ) ఉత్సవసమయములలో ఎత్తెడు జెండా
కలిద్రుమము. స. వి. కాంద్రకెట్టు
కలిపొత్తి. దే. వి. (కలికి+పొత్తి) గాయములు మొ. కాఁచుటకు నేర్పుతో మడిచిన మెత్తని గుడ్డపొత్తి
కలిమము. దే. వి. మాంసము
కలిమారకము. స. వి. నెమలియడుగుచెట్టు†
కలిమి. దే. వి. కలుగుట, సంపద. రూ. కల్మి
కలిమికొండ. దే. వి. శ్రీశైలము
కలిమిచెలి. దే. వి. లక్ష్మి
కలిమిగండుగ. ద్వ. వి. చేరములేకున్నను ధనవంతులయొద్ద రాజుపుచ్చుకొనెడు ధనము, ఆస్తిపై పన్ను [మోదఁబడు
కలియఁబడు. దే. అ. క్రి. పోట్లాటకై
కలియఁబెట్టు. దే. స. క్రి. కలుపు

కలియుం. దే. స. క్రి. పొందు, అంటు, కవయు. ఆ. క్రి. వికసను, చేరు

కలిలము. స. విణ. ఎఱుఁగరానిది, చొర రానిది, కలిసినది. వి. కాలుష్యము, గుంపు, దేహము, పాపము, గాంభీర్యము, జీవముగల శుక్రశోణితముల ముద్ద

కలివిరి. దే. వి. ఒకానొక పృక్షము

కలివె. దే. వి. కరమర్దపృక్షము. రూ. కలివి

కలీయము. స. వి. కల్లెము

కలు. దే. వి. బండిచక్రము, తాయి

కలు. త. వి. మద్యము. రూ. కల్లు

కలుఁగానుగు. దే. వి. కలుక్రాంతపృక్షము† క్రాయంతీలత†

కలుఁగు. దే. వి. బొక్క, గువా

కలుఁజే. దే. వి. చెఱువులోనగువాని నీళ్లు పోవుటకు తాతితోఁ గట్టినమార్గము, నూతిగోడ [దగు ననుకరణము

కలుక్కు. దే. వి. మనస్సు నొచ్చుటయం

కలుక్రాంత. దే. వి. కలుఁగానుగు†

కలుగచ్చే. దే. వి. ఒకదినుసుపచ్చ

కలుగానుఁగ. దే. వి. తాతిగానుఁగ

భాణము. త. వి. గుఱ్ఱము మొదలగువాని యొక్క యులవలు మొదలుగాఁ గల భక్ష్యము, చానా

భాణా = భాణము [తీసెడువాఁడు

భాతకుఁడు. స. వి. క్రవ్వెడువాఁడు, ఆప్వ

భాతకము. స. వి. అగడ్త, భాతిక

భాతము. స. వి. పుమ్మరిణి, కోనేఱు, బొక్క, అగడ్త, గుహ, క్రవ్వుట. విణ. క్రవ్వఁబడినది, తొలువఁబడినది

భాతరు. హిం. వి. లెక్క, లక్ష్యము. రూ. భాతీరు [కోలులెక్క

భాతా. హిం. వి. ఇచ్చికోలు పుచ్చు

భాతీరు. హిం. వి. లెక్క, లక్ష్యము

భాత్రము. స. వి. గుద్దలి, దారము, అడవి, కోనేఱు [అప్వతీసెడువాఁడు

భాదకుఁడు. స. విణ. తినువాఁడు. వి.

భాదకము. స. వి. పల్లు, దంతము, తినుట, తిండి

భాదనము. స. వి. తినుట, తిండి, పల్లు

భాదము. స. వి. భాదనము. విణ. తినునది

భాదితము. స. విణ. తినఁబడినది

భాదిరము. స. వి. కవిరియుండ, రంగదము. విణ. భదిరసంబంధమైనది.

భాద్యము. స. విణ. తినఁదగినది. వి. మిఠాయి మొ. తినులండము

భాన = భాను

భానకము. స. వి. ఎలుక, చందికొక్కు

భానకుఁడు. స. విణ. గనిక్రవ్వువాఁడు. వి. కన్నపుదొంగ

భాని. స. వి. గని

భాను. హిం. వి. తురుష్కప్రభువు. రూ. భానుఁడు, తురుష్కసామంత వాచకము [భావందు

భామందు. హిం. వి. యజమానుఁడు రూ.

భాయము. హిం. విణ. స్థిరము, శాశ్వతము

భారము = భారి

భారి. స. వి. పుట్టి [దగినది-పొలము

భారీకము. స. విణ. పుట్టెడు విత్తులు విత్తఁ

భారీవాపము = భారీకము [చేయుధ్వని

భార్కారము. స. వి. ఓండ్ర, గాడిద

భాలత్యము. స. వి. బట్టతల గలిగియుండుట

భాలీ. హిం. విణ. ఉత్తది, ఆక్రమింపఁబడనిది. రూ. భాళీ

భావందు. హిం. వి. అధికారి, ప్రభువు

భాసా. హిం. విణ. సొంతమైనది

భి

భిందానము. స. విణ. భేదపడుచున్నది, దుగిభించుచున్నది

భిఖ. స. వి. కొంకనక్క [దరిద్రుఁడు

భిదిరుఁడు. స. వి. చంద్రుఁడు, తపస్వి,

భిద్రుఁడు. స. వి. బీదవాఁడు

భిన్నత్వము. స. వి. భేదము

భిన్నము. స. విణ. భేదము నొందినది, దైన్యపడినది

భిన్నుఁడు. స. విణ భేదమునొందినవాఁడు

భిలము. స. విణ. దున్నినది, చెడినది, గ్రంథాంతమునఁ జేర్పఁబడినది, శిథిలము, పంక్తిభ్రష్టము. వి. శేషము

భిలీధవించు. స. క్రి. చెడు, భిలమగు

ఖు

ఖుడకము. స. వి. చీలమండ, గుల్ఫము

ఖుదా. హిం. వి. అల్లా, దేవుడు

ఖుద్దున. హిం. క్రి. విణ. సొంతముగా, స్వయముగా, మధ్యవర్తిలేకుండ

ఖురణసుడు. స. విణ. బుట్టమీకుక్క గల వాడు

ఖురప్రము. స. వి. కొడవలి, అర్ధచంద్ర బాణము. రూ. క్షురప్రము

ఖురము. స. వి. గొంజే, మంగలికత్తి, మంచిపుకోడు, నఖమునుగంధద్రవ్యము†

ఖురముఖము. స. వి. బూరగొమ్మ

ఖురళి. స. వి. సాము, గరిడీ, శస్త్రాభ్యాసము, శస్త్రాభ్యాసముచేయు చోటు. రూ. ఖురళిక

ఖురళిక = ఖురళి

ఖురాకము. స. వి. మృగవిశేషము, పశువు

ఖురాలకము. స. వి. ఇనుపబాణము, చిన్న యీటె

ఖురాలికము. స. వి. మంగలపాది, బాణ ములపాది, కలగడ, కలదిపక్క, ఈటె

ఖుర్దనము. స. వి. ఆట, క్రీడ [నెమ్మది

ఖులాసా. హిం. వి. క్షేమము, సుఖము,

ఖుల్లకము. స. విణ. అల్పము, క్షుల్లకము

ఖుల్లసు. హిం. వి. వివరము

ఖుసీ. హిం. వి. సంతోషము

ఖూ

ఖూనీ. హిం. వి. కూని

ఖూబు. హిం. అవ్య. సెబాసు, బళి

ఖే

ఖేంఖాణము. స. వి. గుట్టము

ఖేచరము. స. వి. మృగవిశేషము, పక్షి, మబ్బు, గాలి. రూ. ఖచరము

ఖేచరి. స. వి. ఆకాశమున సంచరించుస్త్రీ దేవత, దుర్గ, ప్రసిద్ధమగునొకయోగముద్ర

ఖేచరుడు. స. వి. వేలుపు, ఆకాశమున సంచరించేవాడు. రూ. ఖచరుడు

ఖేటకము. స. వి. డాలువాటు, గ్రామ విశేషము

ఖేటము. స. వి. పుటకాపు లుండెడిపల్లె, డాలు, సూర్యాదిగ్రహము, సునందక మను పేరుగల బలరాము నిగద, చర్మము, వేట, గడ్డి, కఫము. విణ. అధమము, పడ్డిచే బ్రదుకునది

ఖేటా. హిం. విణ. వేటు

ఖేటాయించు. మి. స. క్రి. వేటుపఱుచు. అ. క్రి. వేటుపడు. రూ. కేటాయించు

ఖేటి. స. విణ. చోరుడు, కామకుడు

ఖేటించు. మి. స. క్రి. విడిచిపెట్టు, ఖాళీ చేయు [పెట్టువాడు

ఖేదకుడు స. విణ. ఖేదపడువాడు, ఖేద

ఖేదనము. స. వి. అలసట, బాధ, దుఃఖము, దారిద్ర్యము, దైన్యము, రోగము, క్షయము [ఖంచు

ఖేదపడు. మి. అ. క్రి. బాధపడు, దుఃఖిం

ఖేదము. స. వి. శోకము, అలసట, బాధ

ఖేదించు. స. అ. క్రి. దుఃఖించు, ఖేదపడు

ఖేదిల్లు = ఖేదించు

ఖేయము. స. వి. అగడ్త, నీళ్లుపాఱుటకు గట్టిన ఆనకట్ట. విణ. త్రవ్వఁదగినది

ఖేల. స. వి. ఆట, క్రీడ [లాడుచున్న

ఖేలత్. గ. శ. కర్తృక. క్రీడించుచున్న, ఆల్ల

ఖేలనము. స. వి. ఖేల, ఆల్లాడుట, క్రీడా సాధనము [పక్షిగీకము

ఖేలి. స. వి. ఆట, బాణము, సూర్యుడు,

ఖేలిహారుడు. స. వి. వేల్పు, ఖేచరుడు

ఖేసరము. స. వి. కంచేరగాడిద, నీచగార్దభము

ఖై

ఖైదీ. హిం.విణ. చెఱలోనుంచఁబడినవాఁడు

ఖైదు. హిం. వి. చెఱ, కారాగృహము

ఖైలికము. స. విణ. అనులంధముఁ జనునన్నది, ఖలమందలిది

ఖో

ఖోటి. స. వి. మాయాంబని, జాణ, ధూప సాంబ్రాణి, అందుగఁటిగురు

ఖోడుఁడు. స. విణ. కుంటివాఁడు. వి. శని

ఖోలకము. స. వి. కుల్లాయ, గుడ్డ, పోక చిప్ప, పాశము

ఖోల్వుకము. స. వి. అంగారకగ్రహము

ఖ్యా

ఖ్యాత. స. విణ. చెప్పువాఁడు

ఖ్యాతము. స. విణ. ప్రసిద్ధికెక్కినది, తెలియఁబడినది, తెలుపఁబడినది, చాటఁబడినది, చెప్పఁబడినది. వి. ప్రకటనము, చెప్పుట [నది

ఖ్యాతవ్యము. స. విణ. ప్రసిద్ధికెక్కఁదగి

ఖ్యాతి. స. వి. ప్రసిద్ధి, కీర్తి, స్తుతి, జ్ఞానము

ఖ్యాతుఁడు. స. విణ. ప్రసిద్ధుఁడు

ఖ్యానము. స. వి. చెప్పుట [చెప్పునది

ఖ్యాపకము. స. విణ. తెలియఁబఱచేది,

ఖ్యాపనము. స. వి. తెలియఁబఱచుట, ఒప్పుకొనుట, ప్రసిద్ధికెక్కఁజేయఁట, అంగీకరించుట

ఖ్యే

ఖ్యేయము. స. విణ. ఖ్యాతవ్యము, చెప్పఁదగినది

గ

గ. దే. ఒకయక్షరము

గంగ. దే. విణ. పూజ్యము, పెద్దది

గంగ. స. వి. నది, భాగీరథి, నీరు

గంగచిప్ప. దే. వి. పెద్దజాతి ఆలిచిప్ప

గంగడోలు దే. వి. ఆవులకును ఎద్దులకును మెడక్రింద వ్రేలాడెడు తోలు, పెద్ద డోలు

గంగనమ్మ = గంగమ్మ. వా. గంగానమ్మ

గంగనురుగు. మి. వి. భస్మవిశేషము

గంగపైలావు. దే వి. నలుపును పసుపును గలసిన వర్ణముగల ఆవు [గంగానది

గంగమ్మ. దే. వి. ఒకానొక గ్రామదేవత,

గంగరావి. దే. వి. బ్రహ్మదారువృక్షము†

గంగరేగు. దే. వి. పెద్దరేగు, లికుచము†. రూ. గంగరేగు

గంగవాడిజిల్లు. దే. వి. గుంటూరు నడుమునఁ గట్టెడు అధరణవిశేషము

గంగసిందూరము. మి. వి. కుంకుమలోఁ గలిపి బొట్టుపెట్టుకొను నొక జాతి సిందూరము

గంగాజలములు. స. వి. బ. ధాన్యవిశేషము, గంగలోనినీళ్లు [మాయాపురి

గంగాద్వారము. స. వి. హరిద్వారము,

గంగాధరము. స. వి. ఆకాశము, సముద్రము

గంగాధరుఁడు. స. వి. శివుఁడు

గంగానమ్మ. దే. వి. ఒకానొక గ్రామదేవత

గంగాపుత్రుఁడు. స. వి. భీష్ముఁడు, కుమారస్వామి, గంగాతీరమున యాత్రికులచే స్నానముచేయించు బ్రాహ్మణుఁడు, ఒకానొక సంకీర్ణజాతివాఁడు

గంగాళము. దే. వి. లోహముతోఁ జేయఁబడి మూతిపెళ్లవైనపీఁకపాత్ర, భోజనపాత్రము

గంగి. దే. విణ. పూజ్యము, సాధువైనది. వి. సాధువను నావు, గంగమ్మ

గంగిఱుట్టి. దే. వి. సాధువైన యూవ్వ. విణ. పరమసాధువైనవాడు

గంగిరెద్దు. దే. వి. విచ్చేపువాండ్రు శృంగారించిలీసిరొనివచ్చుకెద్దు, దేవవృషభము

గంగెద్దు = గంగిరెద్దు

గంగెద్దులాట. దే. వి. బాలక్రీడావిశేషము

గంజ. సం. వి. కల్లుమ్మెడియిల్లు, గని, కల్లు కుండ, గంజాయి

గంజము. సం. వి. బండారము, తిరస్కారము, గని, పళువులదొడ్డి, సంత, ధాన్యమును నిలువయుంచేచోటు

గంజి. తం. వి. అన్నరసము

గంజిక = గంజ

గంజికాలు. దే. వి. వంచినమోఁకాలు

గంజిగుల్ల. తం. వి. పీటిబుగ్గవలెలేచెడి బొల్ల

గంజిరొరక. దే. వి. గంజిమోఁది మోఁగడ

గంజీ. దే. వి. కృషికియోగ్యమైనభూమి

గంజీనగాలు. దే. వి. బాలక్రీడావిశేషము. చూ. భుజపాదము

గంజోయి. తం. వి. మత్తుపుట్టించుపట్టియొక వస్తువు, గంజోయిమొక్క†, దాని యాకు. రూ. గంజో

గంజో. దే. వి. తూరల బజారు, కాయ కూర లమ్మెడు వీథి

గంట. దే. వి. గడ్డిమిఱ్ఱి

గంట. తం. వి. వాద్యవిశేషము, చిలుగంట, కాలవిశేషము, అఱుపది ఏమిషములు, రెండున్నర గడియలకాలము, ఒక గడియ

గంటకట్టు. దే. అ. క్రి. దుర్భేద్యపడినపసగు

గంటకట్టి దే. వి. సస్యశాకము

గంటము. దే. వి. కాటాకుమోఁదవ్రాయు టకు నుభయంబుక్తమైన యంత్రసాధనము

గంటలమ్మ. తం. వి. ఒకానొక గ్రామదేవత

గంటవేఁటు. దే. వి. వేఁటగోభేదము

గంటి. తం. వి. గాయము, కన్నము, దుఃఖము

గంటిపడు. ద్వ. అ. క్రి. ఉక్కపడగు, రంధ్ర మేర్పడు [చిల్లుపఱుచు

గంటిపఱచు. ద్వ. స. క్రి. గాయపఱచు, గంటిసేయు. ద్వ. స. క్రి. గాయపఱచు

గంటిపెట్టు ద్వ. స. క్రి. గంటిపడఁజేయు, బొజ్జెపెట్టు [గులు

గంటీలు. దే. వి. బ. ఒకరకపు చెవిపోగు

గంటు. తం. స. క్రి. గాయముచేయు. వి. గనుపు. ముడి, రూకలముడి, పెండ్రు కలముడి, క్రోధము. గాయము [పెట్టు†

గంటుబారంగి. ద్వ. వి. ఒకానొక సుందు

గంటుపెట్టు. తం. స. క్రి. కోపము చే మొగము ముడుచుకొను

గంటె. దే. వి. గరిటె, సజ్జపైరు

గంటెకామ. దే. వి ఒకానొకచెట్టు†

గంటెలు. దే. వి. బ. సజ్జలు [దము

గంట్లమ. దే. వి గర్భాణులకోరిక, దోహ

గండ. దే. వి. మొక్కుబడి. తం. వి. శూరుడు. రూ. గండఁడు

గండంగి. దే. వి. కొండముచ్చు

గండఁడు. తం. వి శూరుడు, మగఁడు

గండకట్టెలు దే. వి. బ. పటకట్టెలు

గండకత్తెర. తం. వి. మెడకు కత్తిరించే కొనెడి యొకవిధమగు పెద్ద కత్తెర, ఇబ్బంది, సంకటము

గండకము. సం. వి. భద్రమృగము, ఖడ్గము, జ్యోస్యము, పులిగోరుపతకము, చేఁపపిల్ల

గండకి. సం. వి. ఒకానొకనది, ఆఁడుఖడ్గ మృగము

గండగొడ్డలి. త. వి. కొ. బరకుపు. రూ. గండ్రగొడ్డలి [రామఁడు
గండగొడ్డలిశాలుపు. ద్వ. వి. బరకు
గండడగించు. ద్వ. స. క్రి. గండడఁచు, సశింప:శేయం [డగు, చచ్చు
గండడఁగు. ద్వ. అ. క్రి. పరాక్రమహీనుఁ
గండడఁచు = గండడగించు [నిచ్చుతల
గండదల. దే. వి. మ్రొక్కుబడికి బలిగా
గండదీపము. మి. వి. మ్రొక్కుబడికై పెట్టు దీపము
గండపెండరము. ద్వ. వి. శూరులు చిరుదుగా కాలసుధరించెడియుందియు, ఆభరణవిశేషము. రూ. గండపెండారము, గండపెండెము, గండపెండేరము
గండభేరి. స. వి. గంధభేరి
గండభేరుండము. స. వి. పక్షివిశేషము, మృగవిశేషము
గండమాల. స. వి. పెడచుట్టు గడ్డలు లేదెడు వ్రణవ్యాధివిశేషము. రూ. గండమాలము
గండము. స. వి. చెక్కిలి, వీనుఁగు చెక్కిలి, ఒక్కగ్రహయోగము, అపాయము ఖడ్గమృగము, పుండు, వీటి బుడగ, కిణము, గుర్తు, అశ్విన్యాది నక్షత్రముల దుష్టగుడియలు, దుష్ట నక్షత్ర ఘటికలలోఁ గలిగిన జననము వలని వాని, గుండ్రాయి, అశ్వకంఠ భూషణము, కవచము. విణ. ప్రశస్తము, శ్రేష్ఠము (ఈయర్థము సమాస మందే వచ్చును) [శూరుఁడు
గండరగండడు. త. వి. శూరులకెల్ల
గండరించు. దే. అ. క్రి. పుట్టు, ఆవిశ యించు. స. క్రి. కాయి మొ. తొలిచి రూపమేర్పఱచు
గండరులు. త.వి. తునుకలు. రూ. గండ్రలు
గండరువు. దే. వి. పడియచ్చు, కాయి మొ. తొలిచి చేసిన యాకారము, గండరించినరూపు
గండపడము. త. వి. కెర
గండశైలము. స. వి. కొండనుండి జాఱి పడిన పెద్దకాయి
గండాడు. దే. అ. క్రి. రమించు
గండారపుబొమ్మ. దే. వి. దృష్టిదోషమును పోఁగొట్టు విగ్రహము
గండారము = గండరువు
గండారు. దే. వి. చెఱసాల
గండాలి. స. వి. ఓఁగగతిక†, పర్వాణి†. రూ. గండాలి
గండి. త. వి. బిలము, రంధ్రము, సందు, పగులు, నీళ్లధికముగా వచ్చేటిచేఁ దెగిన చెఱువుకట్ట లోనగువానిసందు. రూ. గండిక. స. వి. గులకకాయి, వేట్లు మొదలు కొమ్మవఱకుఁగల చెట్టు భాగము
గండిచేయు. దే. స. క్రి. బొజ్జపాడుచు
గండిదొంగ. దే. వి. కన్నపుదొంగ, గజదొంగ
గండివనము. త. వి. గ్రంథిపర్ణము, పచ్చేరు
గండీరము. స. వి. చిట్టికూర†, వీఱువంగ చెట్టు, తురుజకూర
గండీరి. స. వి. చిట్టికూర, మల్లుచెముసు†
గండు. త. వి. శూరుడు, శక్తి, బలము, పశుజాతియందు మగది, మగకుక్క, కోపము, గర్వము. విణ. అసాధ్యము. కష్టము, మగది
గండుఁడు. స. వి. శూరుడు [ఒప్పి
గండుమిగులు. దే. అ. క్రి. విజృంభించు

గండుమొఱుం. దే. అ. క్రి. సాహసార్థ్యము పొచ్చు

గండూపదము. సం. వి. ఎఱ్ఱ, వానపాము

గండూపది. సం. వి. ఈడువానపాము

గండూషము. సం. వి. పుక్కిలింత, పుడిసిలి, వీపుగలొండముచివర, పుక్కిట బట్టిన నీరు. రూ. గండూష

గండూషించు సం. స. క్రి. పుక్కిలించు, పొట్టఁజెట్టుకొను

గండె. త. వి. చేఁప, ఒకజాతిచేప

గండెప్పు. ద్వ. అ. క్రి. మదించు

గండోలము. సం. వి. కుచ్చులమాను, చెల్లము, చెల్లములోపండిన యొకానొక ఔషధము, నోరుపట్టుముద్ద, గోరీ

గండోలి. సం. వి. ఎఱ్ఱతుమ్మెద, కణుఁదురీఁగ. దే. వి. గండోలిగాఁడు

గండోలిగాఁడు. దే. వి. విశృతవేషమునఁ గడుపుబ్బ నవ్వించువాఁడు. రూ. గండొడివాఁడు [పెద్దది, ధృష్టుఁడు

గంద్ర. దే. విణ. దిట్టతనముకలవాఁడు,

గంద్రచీమ. దే. వి. పెద్దకల్లచీమ

గంద్రపుఁ. దే. వి. పెద్దపుఁ, ఓఁతకోల

గంద్రలు. దే. వి. పరుషవచనములు, కఠినవాక్కులు

గంద్రలు. త. వి. ఖండములు, తుఱకలు

గండ్రించు. త. స. క్రి. ఖండించు

గండ్రిక. త. వి. ఖండము, ఒకనిధమగు పిండివంట

గంత. త. వి. బొంత, మెత్తగాఁ బఱచి కొనుటకై స్త్రీలు గుడ్డలతోఁ జేసి దట్టముగాఁ గుట్టిన బొంత, ఎద్దు మొదలగు వానిమీఁద వేసెడు గోనె, గానుఁగెద్దులు మొ. వానికిఁ గనఁబడకుండఁ గళ్లకుఁ గట్టెడు తోలుముక్క

గంత. సం. విణ. పోవువాఁడు, పొందువాఁడు

గంతవ్యము. సం. విణ. పోఁదగినది

గంతవ్యుఁడు. సం. విణ. పోఁదగినవాఁడు

గంతు. దే. అ. క్రి. దుమికు. వి. దుముకు, అశ్వగతివిశేషము. బు. త్రుళ్లు, మిడిసిపాటు

గంతుకొను. దే. అ. క్రి. దుముకు, చచ్చు

గంతువు. సం. విణ. పోవువాఁడు

గంత్రి. సం. వి. ఎడ్లబండి

గందకము. త. వి. గంధకము

గందపటుక. త. వి. చందనలేపనము

గందపట్టె. త. వి. తలుపుమోఁద నమర్చిడి యడ్డుకొయ్య, స్కంధపట్టిక, గందపు శేఖ. రూ. గందపట్టియ

గందపుకొండ. త. వి. మలయపర్వతము

గందపుగొండటూఁకారు. ద్వ. వి. వాయు దేవుఁడు [ముంచుకొనుపాత్ర

గందపుకుడక. దే. వి. బొట్టుకై చందన

గందపుమ్రాను. దే. వి. చందనవృక్షము

గందపొడి. దే. వి. బుక్కా, కొన్ని గంధద్రవ్యములఁ జేర్చి చేసినపొడి. రూ. గందపుఁబొడి, గందవొడి

గందము. త. వి. చందనము, చందనవృక్షము†

గందరగోళము. త. వి. సందడి, అల్లరి, గొడవ. రూ. గంద్రగోళము

గంధకము. సం. వి. నుందులోను తుపాకిమందులోను వేయఁబడు పచ్చనియొక వస్తువు, ఒకానొక యుపధాతువు

గంధకారి. సం. వి. ముడుఁగుదావర†. పిణ. ఱుక్కావాఁడు

గంధకాశిక. సం. వి. సైరంధ్రి, గట్టువాలు

గంధకుటి. సం. వి. మూర యనెడు గంధద్రవ్యము†

గంధగజము. సం. వి. మదపుటేనుఁగు

గంధగర్భము. స. వి. కొండమామిడిచెట్టు†
గంధధూళి. స. వి. కస్తూరి
గంధనము. స. వి. ఎఱిగించుట, కొప్పించుట, కలుగిడుట, ఉత్సాహపెట్టుట, ప్రకటించుట, వెఱిగింపుట
గంధనాకులి. స. వి. పర్వాణీపృక్షము†
గంధనాళి. స. వి. ముక్కు. రూ. గంధనాళిక
గంధపాషాణము. స. వి. గంధకము
గంధపుష్పము. స. వి. మొగలి†, ప్రబ్బ†, అంకోలము†
గంధఫల. స. వి. ప్రియంగువు†, నేల గుమ్మడి†, మొఱులు†
గంధఫలి. స. వి. సువెగమొగ్గ, ప్రేమ కణపుచెట్టు†
గంధమాదనము. స. వి. ఒకానొకకొండ, కులపర్వతము లేడింట నొకటి, పర్వ పర్వతము లెనిమిదింట నొకటి, మదపు టేనుగు, గంధకము, గంధమాదన మందలి యడవి, పల్లని పెద్దతుమ్మెద
గంధమార్జాలము. స. వి. పునుగుపిల్లి
గంధము. స. వి. వాసన, సువాసన, గంధకము, గర్వము, లేశము, సంబంధము పరిమళద్రవ్యము, చందనము
గంధమూలము. స. వి. ఆడవికాకోరము†
గంధమూలి. స. వి. గంట్లకాకోరము†
గంధమూషి. స. వి. చెంచు. రూ. గంధమూషిక [మృగము
గంధమృగము. స. వి. పునుగుపిల్లి, కస్తూరి
గంధరసము. స. వి. బాలెంకబోళము, ఉపధాతు విశేషము
గంధరాజము. స. వి. ఒకానొక గంధద్రవ్యము, చందనవృక్షము†
గంధర్వశైలము. స. వి. ఆముదము, వీరండశైలము
గంధర్వనగరము. స. వి. (దుఃఖాదులు లేక పరమ సుఖప్రదమగు) గంధర్వుల పట్టణము, భూమియం దెండమావుల వలె నాకాశమునఁ దోఁచు మిథ్యానగరము
గంధర్వము. స. వి. మృగవిశేషము, గుఱ్ఱము, మగకోయిల, మరణించిన తర్వాత మరల జన్మమెత్తుచూఁడల యాతశరీరము ధరించుప్రాణి
గంధర్వహస్తకము. స. వి. ఆముదపుచెట్టు†
గంధర్వుఁడు. స. వి. దేవయోనివిశేషము, గాయకుఁడు, పాటపాడువాఁడు
గంధవతి. స. వి. కల్లు, వాయుదేవుని నగరము, వ్యాసునితల్లి, నేల. ఆడవిమల్లె†, మురయనుగంధద్రవ్యము†
గంధవహ. స. వి. ముక్కు
గంధవహము. స. వి. వాయువు, ముక్కు
గంధవహాయనము. స. వి. నాసికాయనము, కిటికీ [రూ. గంధవాహుఁడు
గంధవాహుఁడు. స. వి. వాయువు, గాలి.
గంధశఠులు. బ. వి. ధాన్యవిశేషము
గంధసారము. స. వి. చందనము
గంధాఖువు. స. వి. చెంచు
గంధాశ్మము. స. వి. గంధకము
గంధించు. స. ఆ. క్రి. పరిమళించు [గలది
గంధికము = గంధాశ్మము. వినా. గంధము
గంధికుఁడు. స. వి. పరిమళద్రవ్యముల నమ్మువాఁడు
గంధిని. స.వి. మురయనెడుగంధద్రవ్యము†
గంధిలము. స. వి. పెద్దజాతినక్క, పటము, వినా. వాసనగలది, విస్తరించునది
గంధేభము. స. వి. మదపుటేనుగు
గంధోత్తమ. స. వి. కల్లు, కచోరము†, కణుఁదురీఁగ

గంధోలి. సు. వి. కనుదురేగ, సొంటి. రూ. గంధోళి

గంప. దే. వి. వెదురుబద్దలు మొదలగు వానితో వల్లిన తట్ట, కండోలము

గంపపులంగు. దే. వి. తుక్కుభము, అడవి కోడి [గంబూర

గంబుర. త. వి. కర్పూరము.రూ.గంబురా,

గంబురము = గంబుర. రూ. గంబూరము

గంబూరరాజబాలు. ద్వ. వి. బ. ధాన్య విశేషము

గంభారి. సు. వి. గుమ్మడు†

గంభీరము. సు. విణ. లోతుగలది, గట్టు గలది, ముద్రము, దురపగాహము. వి. తామర†, నిమ్న†

గంభీరవేది. సు. వి. అంకుశముతో బొడిచి యెంతబాధపెట్టినను ఒళ్లె ఱుగని మదపుటేనుగు [ర్యము

గంభీరిమ. సు. వి. గంభీరభావము, గాంభీ

గగనకుసుమము. సు. వి. ఆకాశపుష్పము, శూన్యము [ప్రయత్నము

గగనప్రయత్నము. సు. వి. మిక్కిలి గొప్ప

గగనము. త. విణ. దుర్లభము, (తెలుగు నానేప్రయుక్తము)

గగనము. సు. వి. ఆకాశము, మహావాయువు, శూన్యము, సున్న, స్వర్గము

గగనరత్నము. సు. వి. సూర్యుడు

గగురు. దే. వి. భయహర్షాదులచేత మేని వెండ్రుకలు నిక్కపొడుచుట, రోమాంచము

గగురుపాటు. దే. వి. రోమాంచముకలుగుట

గగురుపు. దే. వి. రోమాంచము. రూ. గగుర్పు [కము

గగురుపొడము. దే. అ. క్రి. రోమాంచి

గగురుపొడుచు. దే. అ. క్రి. రోమాంచిత మగు [రోమాంచము

గగురుపొడుపు. దే. వి. గగురుపాటు,

గగుర్పొడుపు = గగురుపొడుపు

గగ్గలిల్లు. దే. అ. క్రి. కంపించు

గగ్గు. దే. అ. క్రి. సంకోచించు

గగ్గు. త. వి. గద్దదిక, సంతోషాదులచేఁ గల్గు గొంతడపు. దే. అ. క్రి. సంకోచించు

గగ్గరు. దే. వి. గగురు

గగ్గలకాఁడు. దే. వి. కొ. ధాన్యము రాల్చిన కంపుల సమూహము, ధ్వంసము, నిస్సారము, వల్లకాడు, శ్మశానము. విణ. చెల్లాచెదరైనది, కలఁగినది, క్షోభపడినది, చెదరఁగొట్టుబడి

గగ్గలు. దే. వి. బ. గింజలురాల్చినకంపలు

గగ్గర. దే. వి. ఒకానొకచెట్టు†, భూజకుపయోగించు నొకరకపు మొక్క†

గగ్గోలు. దే. వి కలఁత, పెద్దగొడవ, క్షోభము. విణ. అధికము, ప్రియము. రూ. గగ్గోడు

గగ్గోలువడు. దే.అ.క్రి. కలఁగు, క్షోభించు, ప్రతిధ్వనించు, అధికమగు. రూ. గగ్గోడువడు

గచ్చు. దే వి. గ్రచ్చెచెట్టు†, యక్షకర్దమ†

గచ్చకాయలు. దే. వి. బ. గచ్చకాయలతోసాము ఆట, బాలక్రీడావిశేషము

గచ్చు. దే. వి. కాంతి, భూత, గారపూత, ఇసుక సున్నము దంచి తయారుచేసిన పదార్థము. విణ. కపటము, గ్రస్తము, కొత్తదైనది. బ. బీరములు

గచ్చు. త. విణ. వర్ణలోపముగాని పదలోపముగాని కలిగినది – మాట

గచ్చొనుము. దే. అ. క్రి. పట్టుకొను, వాయురోగముచేత బిగిసికొను, అంటియుండు

గచ్చులాఁడి. దే. విణ. మాయలాఁడి, బయటికి యోగ్యురాలివలె నటించేనట్టి స్త్రీ, విలాసిని

గచ్చువిచ్చెగు. దే. అ. క్రి. కార్యవైకల్యమగు, అఱుమూఁడగు [విసనకఱ్ఱ

గజకర్ణము. స. వి. ఏనుఁగు చెవివంటి యొక

గజగామిని. స. వి. ఏనుఁగునడకవంటి నడక కల యీడుది, స్త్రీ. ఇట్లే గజయాన

గజచ్ఛాయ. స. వి. ఏనుఁగుయొక్క నీడ, సూర్యగ్రహణసమయము

గజచ్ఛాయము. స. వి. దున్నపోతు, ఏనుఁగు నీడ

గజత. స. వి. గజసమూహము, గజధర్మము

గజదంతము. స. వి. ఏనుఁగు దంతము, చిలుకకొయ్య, ఆధిపత్య హస్తవిశేషము

గజదానము. స. వి. ఏనుఁగు మదజలము

గజనిమీలనము. స. వి. ఏనుఁగు సింహళీలిచే చూచియు చూడనట్లు కనులుమూసికొనుట

గజపతిశాగీలం. మి. వి. బ. ధాన్యవిశేషము

గజపిప్పలి. స. వి. ఏనుఁగుపిప్పలి, పెద్దపిప్పలి†

గజపుష్పము. స. వి. నాగకేసరపుష్పము

గజభక్ష్య. స. వి. అందుగచెట్టు†

గజము. స. వి. ఏనుఁగు, ఎనిమిదిసంఖ్య, మూఁడడుగులకొలత

గజయాన. స. వి. ఏనుఁగునడకవంటి నడక గల ఆఁడుది, ఆడుది

గజరిపువు. స. వి. సింహము

గజాదేవుఁడు. స. వి. మావటీఁడు

గజాననుఁడు. స. వి. విఘ్నేశ్వరుఁడు, వినాయకుఁడు

గజాశనము. స. వి. అశ్వత్థము†, కాయుర వేరు†

గజాహ్వాయము. స. వి. హస్తినాపురము

గజి. స. వి. ఆఁడేనుఁగు

గజిబిజి. దే. వి. కలఁత, నలఁగుడు, సందడి, కలవరము, విడుపు, తమకము, బాధ, దైన్యము. విణ. నలఁగినది, కలవరపడినది, గాయపడ్డది, వ్యయమైనది

గజిబిజించు. దే. అ. క్రి. కలఁగు, గడిబిడ చేయు

గజిబిజిపడు. ద్వ. అ. క్రి. కలఁతపడు

గజేంద్రగజము. స. వి. పదిగజములకు సమానమగు గొప్ప గజముకొలత

గజ్జ. త. వి. లేఁటకుఱుపు, చిన్నకుఱుపుల మొత్తము [మువ్వ. రూ. గజ్జె

గజ్జియ. దే. వి. గజ్జె, కింకిణి, చిఱుగంట,

గజ్జెగొలుసు. దే. వి. స్త్రీపాదాభరణ విశేషము, పాఁకేబిలు

గజ్జె. త. వి. పెద్ద [ణము

గజ్జెగజ్జె. దే. వి. పడఁకుటయందగు ననుకర

గజ్జెదండ. ద్వ. వి. మల్లవిద్యావిశేషము

గజ్జెదొంగ. ద్వ. వి. పెద్దదొంగ, గొప్ప దొంగ

గజ్జెదొండ. ద్వ. వి. పెద్దదొండ†

గజ్జెనిమ్మ. ద్వ. వి. పెద్దనిమ్మ, లకుచము†

గజ్జెసు. దే. వి. కపటము

గజ్జెబొంకు. ద్వ. వి. గొప్పయసత్యము, పచ్చిబొంకు [ఇనుపసళాక

గజ్జెము. దే. వి. తుపాకి మందుగట్టించెడి

గజ్జెయాఁత. ద్వ వి. గొప్పయాఁతి

గజ్జె. త. విణ. పెద్ద. దే. వి. తొడసందు

గజ్జు. దే. వి. మదము, అధిక్యము

గజ్జుగెలయు. ద్వ. అ. క్రి. మదించు, పొగరెక్కు

గజ్జెరము. త. వి. ఖర్జూరము
గజ్జెలాడు. ద్వ. వి. మదించినవాడు,గర్వి
గటక. దే. వి. పిండితోఁజేసినభావ, లేప సార్థము నూతి యుండికించినపిండి
గట్ట. త. వి. సిద్దినోటికివేసిగట్టించెదు బిరడ
గట్టన. త. వి. గట్టించేట
గట్టము. దే. విణ. గట్టిది
గట్టి. దే. విణ. కఠినము, దృఢము, ఉచ్చైశ్చా ర్నాదముకలది, అధికము, నిశ్చితము, తప్పనిది, దిట్ట, గుల్లకానిది. వి. బొల్లు కానిగింజ, కౌర్యము, ధైర్యము, బాలురు వ్రాసిగొను మ్రానిపలకమీఁద బొగ్గుపొడి పసరుకలిపి పూయు పూత, ఉండ
గట్టించు. త. స. క్రి. గట్టనచేయు
గట్టిగా. క్రి. విణ. ద్రు. కఠినముగా, బిగువుగా, శ్రద్ధతో, పూర్ణముగా, స్పష్టముగా, బాగుగా ఆసునట్లు, నిశ్చలముగా, రూఢముగా, బిగ్గరగా. రూ. గట్టిగ [గట్టితనము గలిగించు
గట్టిచేయు. ద్వ. స. క్రి. దృఢపఱుచు,
గట్టితనము. దే.వి. బిగువు, బిగి, దృఢత్వము
గట్టిపఱు. దే.అ.క్రి. బలపడు, బెదరులీఱు
గట్టినబోది. దే. వి. బాలక్రీడావిశేషము
గట్టివ. ద్వ. విణ. ధూర్తుడు
గట్టివా. ద్వ. విణ. మాటకారి, గట్టిగమాటలాడువాఁడు, గట్టిగ మాటలాడునది, ధూర్తుడు, ధూర్తురాలు, దిట్టఁడు, బరుషవాక్కుగలది
గట్టివాఁడు. దే. విణ. సమర్థుఁడు
గట్టివాయి. దే.విణ. గయ్యాళి, ధూర్తురాలు
గట్టివాలు = గట్టువాలు
గట్టు. త. వి. తీరము. కొండ, గనిమ
గట్టుఁదిమ్మరి. దే. వి. కోతి
గట్టుశాలుపు. ద్వ. వి. విష్ణువు
గట్టుదాయ. ద్వ. వి. ఇంద్రుఁడు
గట్టుపట్టి. దే. వి. మైనాకుఁడు, పార్వతి
గట్టురాచోలి. దే.వి. పార్వతి,మైనాకుఁడు
గట్టులజేఁడు. దే. వి. హిమవంతుఁడు
గట్టుపకాఁడు. దే. వి. శూరుఁడు
గట్టువాలు. దే. విణ. సైరంధ్రి, పర్వతము పలెఁ జలింపనిది, అనఁగా పురుషసాంగత్యము: గోరక ధైర్యములోనుండునది, విచ్చలవిడియై యొకరిముద్దకుండి శృంగారించుటలోనగు పనులుచేయుచు శీలము కాపాడుకొను స్త్రీ
గట్టుచిప్పకాఁడు. దే. వి. శివుఁడు
గట్టువిలుతుఁడు = గట్టువిలుకాఁడు
గట్ట్రాచూలి. దే. వి. పార్వతి
గట్లగొంగ. దే. వి. దేవేంద్రుఁడు
గట్లసూఁడు = గట్లగొంగ
గడ. త. వి. నిడుపాటిగోల, సమూహము, కంబము, ఓడకంబము, యుద్ధసాధనవిశేషము, శూలము, కంబమువంటి చెట్టు యొక్క అడుగుభాగము, సమూహము, (ఘటకు వికృతి). దే. ప్ర. చేర్వాదుల కంటె పచ్చునొకానొక కృత్యార్థ యము. [రణచేయు
గడగట్టు. దే. స. క్రి. ప్రతిష్ఠించు, నిర్ధా
గడగడ. దే. వి. పడఁకుటయాదిగు నను కరణము
గడగడలాడు. దే.అ.క్రి. వడఁకు, భయపడు
గడచీల. దే. వి. ఏకపుబానయందు దం డెపుబీటలు తగుల్చుటకు గడతల నుండెడుచీల, కుండగట్టెడుచోట ఏకపు గడకొనకు అమర్చు చీల
గడన. త. వి. ఎన్నిక, స్తోత్రము, సంపాదనము, దొంగ మేపు

గండనక్తి. త. వి. బోగముది, వేశ్య
గండనము. త. వి. సమూహము
గడపు. దే వి. ద్వారము, దేహాది, ద్వారము యొక్క క్రిందికర్ర
గడబడ. దే. వి. అల్లరి, తొందర, బాధ. రూ. గడబిడ
గడమంచె. దే. వి. మూటలు మున్నగునవి పెట్టుకొనుటకై కొంచె పెత్తుగానుండు పట్టు కోళ్లతుర్చినబల్ల. రూ. గడపంచె
గడము. దే.వి. కుండ మొదలగువానిమూత
గడము. సం. వి. గండెచేపు, విఘ్నము, తెర, కంచె, అగడు, ఒకానొకదేశము
గడలపణము. సం. వి. గడదేశమందు పుట్టిన తాటి యుప్పు
గడసాదన. త. వి. సాము, వ్యాయామము
గడసిల్లు. దే. అ. క్రి. సమమగు
గడసె. దే. వి. అటుక, మిద్దె, మదురు. రూ. గడసియ
గడి. దే. వి. ఎల్ల, మేర, చదరంగపుబల్లపై గీచిన యిల్లు, సమూహము, కుపటి మున్నగువాని మూత, మర్యాద, బలము, పెద్దరెండుపళువుల కొక్కొక్క కాలుచేర్చి వేసెడు అంచము, కోట. సం. వి. గిత్త, కోడెదూడ
గడించు. త.స క్రి. సంపాదించు, కల్పించు, లభ్యమొనర్చు. రూ. గడియించు
గడికట్టు. దే. అ. క్రి. అతిశయించు
గడికాళ్లవేయం. దే. సం. క్రి. రెండురెండు పళువులను ఒక్కొక్క కాలుచేర్చి లంకెవేయం
గడితపడు. త.అ క్రి. గట్టివడు, చిక్కనగు
గడితము. త. వి. తఱుచు, ముదుగ. విణ. తఱుచైనది, ముదుగైనది, సాంద్రము, అధికము
గడిత్రాడు. దే. వి. రెండుపళువులను లంకెవేసెడి పలుపు
గడిదలు. దే. వి. అయంధవిశేషము
గడిదేఱు. దే.అ. క్రి. సమర్థుడగు, అరిలేఱు
గడిదొంగ. దే. వి. మర్మమెఱిగినదొంగ, కన్నగాడు
గడిపోతు. దే. వి. ఱంబోతు, చెడుగొడ్డు
గడియ. త. వి. ఇరువదినాలుగు నిమిషముల కాలము, అల్పకాలము, ముహూర్తము (పండ్రెండు క్షణముల కాలము) దే. వి. గడియారము
గడియారము. త. వి. కాలపరిమాణమును చెలుపునట్టి యొక యంత్రవిశేషము
గడిసిలఱబడు. దే. అ. క్రి. పాడగు
గడిసిలు. దే. అ. క్రి. చెడు, పాడగు
గడీ. దే. వి. కోట
గడు. దే.వి. చారువిశేషము, చెక్క, గడ్డు
గడుకమ. సం. వి. బంగారుగిండి
గడుగాయ. దే. వి. రాలుగాయ, తుంటరి
గడుమన్నెము. దే. విణ. గడ్డుమన్నెము
గడురుడు. సం. విణ. మఱుగుజ్జు [రుడు
గడులుడు. సం. విణ. కుబ్జుడు. రూ. గడు
గడువు. దే. వి. నిర్ణయకాలము
గడువు. సం. వి. కణిక, గిండి, బల్లెము, వానపాము, మెదమోదికంతి, నిరర్థకవస్తువు
గడుసరి. దే. విణ. అసాధ్యుడు, ధైర్యము గలవాడు, కఠినుడు, మాయలమారి, తెలివైనవాడు
గడుసు. దే. వి. కాఠిన్యము, మాటూదనము, ధైర్యము. విణ. కఠినము, అసాధ్యము, కుజనుడు, కుల్సిత స్త్రీ, అధికము
గడుసుఱుజ్జు. దే. వి. మంచిమేధ [యస
గడుసువడు. ద్వ.అ.క్రి. ధీరుడగు, మెండి

గడె. త. వి. గడియ, బల్లెము, గంట

గడెకారి. దే. వి. పోకిరి [మేషము

గడేరము. దే. వి. గడియారము. స. వి.

గడ్డ. త. వి. దుంప, వ్రణము, మట్టిపెల్ల, ద్వీపము, తీరము

గడ్డపలుగు. ద్వ. వి. నేల పెల్లగించెడు సాధనవిశేషము, గునపము

గడ్డతీరువ. ద్వ. వి. భూమిని కొలుచుట, కొలిచినభూమి

గడ్డపాయి = గడ్డపలుగు [పాయ్యి

గడ్డపాయ్యి. దే. వి. గడ్డలలో నిర్మితిచిన

గడ్డము. త. వి. చిబుకము, శ్మశ్రువు

గడ్డి. దే. వి. కసవు, తృణము [లంచమునిను

గడ్డిగఱచు. దే. ఆ. క్రి. చిక్కులుపడు,

గడ్డితిను. దే. ఆ. క్రి. చిక్కులుపడు

గడ్డిపరక. దే. వి. అల్పతృణము. విణ. గడ్డి పరకవంటివాడు

గడ్డిపాము. దే. వి. ఒకజాతిపాము

గడ్డిపిట్ట. దే. వి. పక్షివిశేషము [మోపు

గడ్డిబొద్దు. దే. వి. చేట్టుకుదురు, పెద్దగడ్డి

గడ్డు. దే. విణ. అసాధ్యము, మిక్కిలి, అధికుడు, కష్టమైనది. క్రి. విణ. అధికముగా. వి. అధిక్యము

గడ్డుకొను. దే. ఆ. క్రి. అతికయించు

గడ్డుజుకు. దే. ఆ. క్రి. మీదఁబడు, పాఱిపోవు

గడ్డెనబొడ్డి. దే. వి. బాలక్రీడావిశేషము

గడ్యారము = గడియారము (బ్రౌ.)

గణకుడు. స. వి. జ్యోస్యుడు, కరణము, గ్రామపులెక్కలు వ్రాయువాడు

గణగణ. దే. వి. ఘంటాధ్వనియందగు ననుకరణము [ళోజనము చేయు

గణచక్రకము. స. వి. ధార్తులు కలిసి

గణద్రవ్యము. స. వి. ప్రజల ఉమ్మడి సొత్తు

గణన. స. వి. ఎన్నిక, తలఁచుట

గణనము. స. వి. లెక్కపెట్టుట, తలఁచుట

గణనీయము. స. విణ. ఎంచఁదగినది

గణపతి. స. వి. విఘ్నేశ్వరుడు

గణపర్వతము. స. వి. కైలాసము

గణము. స. వి. సమూహము, ప్రమథుల సమూహము, సేనావిశేషము, సేవక జనము, జాతి, తరగతి, సమూహము, ఛందోనియమవిశేషము [వాము

గణరాత్రము. స. వి. పెక్కురాత్రులసమూ

గణరూపము. స. వి. బిల్లేడు†

గణవాసకము. స. వి. నల్లకచోరము†

గణాచారి. స. వి. ఒడలెఱుఁగక గంతులు వేయువాడు. (ఈ యర్థము తెనుఁగున మాత్రమే)

గణాధిపుడు. స. వి. విఘ్నేశ్వరుడు, శివుడు, ఒక గణమునకు నాయకుడు

గణి. స. విణ. సాంగముగా వేదాధ్యయనముచేసినవాడు. వి. లెక్కించుట

గణించు. స. స. క్రి. ఎంచు, లక్ష్యపెట్టు, ఆలోచించు, చూచు, తెప్పు, పొగడు

గణిక. స. వి. వేశ్య, ఆఁడేనుఁగు, అడవి మొల్ల†, నెల్లి†

గణికారిక. స. వి. నెల్లిపెట్టు†

గణికుడు. స. విణ. లెక్కపెట్టువాడు, కరణము, మహాగణితశాస్త్రజ్ఞుడు

గణితము. స. వి. గణితశాస్త్రము, అంక విద్య, గణించుట. విణ. ఎంచఁబడినది

గణితవ్యము. స. విణ. ఎంచఁదగినది

గణిని. స. వి. గణితశాస్త్రజ్ఞుడు, గణించినవాడు

గణిల్లు. దే. వి. ఎద్దులఁదొలఁచేయూట గంట మ్రోఁగుట మొదలగు వానిగుంపగు ధ్వన్యనుకరణము

గణంతి. త. వి. ఎన్నిక, స్తోత్రము, లక్ష్యము
గణంతించు. త. స. క్రి. ఎంచు, స్తోత్రము చేయు, లక్ష్యముచేయు [లక్క-సొమ్ము
గణెమం. దే. వి. వేషధారులు ధరించెడు
గణేయము. స. విణ. ఎంచఁదగినది
గణ్యము. స. విణ. లెక్కింపఁ దగినది, లక్ష్యము చేయఁదగినది, గణములో చేరినది [గౌరవనీయుఁడు
గణుఁడు. స. విణ. ఎంచఁదగినవాఁడు,
గతపము. మి. అ. క్రి. కదచు, చచ్చు
గతము. స. వి. పోక, చలనము, వడక, సంగతి, పద్ధతి. విణ. పోయినది, లెలియఁబడినది, చచ్చినది, పొందఁబడినది
గతాగతము. స. విణ. పోవుచేవచ్చుచేండు వది. వి. రాకపోకలు
గతానుగతికుఁడు. స. విణ. జరిగినవానిని అనుసరించి పోవువాఁడు
గతి. స. వి. పోక, స్థానము, ఉపాయము, శరణము, విధము, దశ, ఆధారము, చలనము, వడక, ప్రవేశము, స్వర్గ ప్రాప్తి, బ్రతుకుదెరువు, వ్యాకరణము, దిక్కు
గతించు. స. అ. క్రి. కదచు, చచ్చు
గతిగొను. మి. అ. క్రి. ఏకమగు
గతిపడు. మి. అ. క్రి. ప్రాప్తించు
గతిపేయం. మి. అ. క్రి. గతియగు, కాపాడు
గతుకుఁడు. స. విణ. గతిగలవాఁడు
గతుఁడు. స. విణ. పోయినవాఁడు, పొందినవాఁడు
గతుకు. దే. స. క్రి. ఎంగిలి చేను, కుక్క వలె కొంచెముకొంచెముగా నాకు. ని గొయ్యి, తినుట
గత్త. దే. వి. ఎరువు. రూ. గత్తము
గత్తర. దే. వి. ఉపద్రవము, క్రమముతప్పి కలిసిపోయి యుండుట
గత్తు. దే. వి. మూత్రగంధము
గత్యంతరము. స. వి. మఱియొకగతి
గత్వరము. స. విణ. పోవునది, నశించునది, కడచునది
గద. స. వి. గుఱి
గదమాయించు. దే. స. క్రి. గద్దించు
గదము. స. వి. లెవులు, పలుకుట, మాట, విషము, ఊఱుము [విష్ణువు
గదాగ్రజుఁడు. స. వి. గదునియన్న,
గదాధరుఁడు. స. వి. విష్ణువు, ఒకగ్రంథకర్త [భాగము
గది. దే. వి. ఇంటిలోపలియఱ, ఖాళీ
గది. స. వి. గదను ధరించినవాఁడు, విష్ణువు. విణ. లెవులు గలవాఁడు
గదితము. స. విణ. చెప్పఁబడినది
గదుకు. దే. స. క్రి. గతుకు - కతుకు. వి. ఎంగిలిచినుట
గదుము. దే. స. క్రి. గద్దించు, స్తోయము
గదుముకొను = కదుము
గదురు. దే. వి. చెదుకంపు. అ. క్రి. వ్యాపించు. విణ. పచ్చివాసనకలది, చెడ్డది
గద్గదము. స. వి. దగ్గుత్తికపడిన మాట, నత్తి, ఆస్ఫుటవాక్కు [ఎగుపోటు
గద్గదస్వరము. స. వి. దగ్గుత్తికపడిస్వరము,
గద్గదిక. స. వి. దగ్గుత్తిక
గద్ద. త. వి. పక్షివిశేషము, గృధ్రము
గద్దగోరు. త. వి. పొ. చోరసాధనవిశేషము, కిటికీ తలుపుకువేయం వి త్తడికొక్కెము ఒకానొకచెట్టుపే, ఒకవిధమైనగొండ్లెము, గద్దయొక్కగోరు, కాళ్ళము చెవులను గుత్తిగా చేర్చియుంచుట కుప్పయోగించు లోహవలయము
గద్దన. దే. వి. గద్దింపు

గద్దటి. దే. విణ. దిట్టతనముగలది, చొర్వరి, పొగరుగలది, దుష్టము, దట్టమైనది

గద్దటించు. దే. అ. క్రి. వణకు, గర్జించు, గట్టిగా నఱచు

గద్దటికాడు. దే. విణ. దిట్టతనము గల వాడు, గడుసువాడు

గద్దటితనము. దే. వి. ధైర్యము, పొగరు

గద్దించు. దే.అ. క్రి. కోపముచేత అదలించు

గద్దింపు. దే. వి. అదలింపు

గద్దిగ. దే. వి. గద్దియమీదఁబఱచుకంబళి

గద్దియ. త. వి. ఉన్నతపీఠము, సింహాసనము, పుష్పులలోనుండెడి దుద్దు. సం. వి. వరహా

గద్దువ. దే. వి. గడ్డము

గద్దె. త. వి. ఉన్నతపీఠము, సింహాసనము, వరహా, సోదె, గద్యము. రూ. గద్దియ

గద్దెపాంకము. ద్వ. వి. పరువునకుఁ దగిన మర్యాదమాట [దగినది

గద్యము. సం. వి. వచనము. విణ. చెప్పఁ

గద్యాణము. సం. వి. వరహా, నలువదిరొంని మిది గురిగింజలయెత్తు

గనగన. దే. వి. కాలుటయందు కోపముచే మండిపడుటయందు గలుగు ధ్వని కను కరణము. విణ. గనగనయనుకాంతిగలది

గనప. దే. విణ. పెద్దది (దీనికి సమాన ముండే ప్రయోగము)

గనపర. దే. వి. గన్నేరు†

గనపరాకులు. దే. వి. గన్నేరాకులవంటి యమ్ముల యలుగులు

గనము. త. విణ. అధికము

గనయము. దే. వి. పోకముడి. వింటికొప్ప

గని. త. వి. లోహములు పుట్టుచోటు; ఆకరము, బిలము, గర్త

గనికట్టు. ద్వ. అ. క్రి. గద్దకట్టు

గనికొకుండ. దే. వి. బాల్యక్రీడావిశేషము

గనిమ. దే. వి. కట్టు, గట్టు

గనిమెర. దే. వి. గన్నేఱు†

గనియ. త. వి. ఖండము, ముక్క

గనివాడు. దే. విణ. గనులుత్రవ్వువాడు

గనివోటు. ద్వ. వి. ఆనవాలుకై బాళ్ల మీఁదవేయు పోటు

గనీయు. దే. వి. ఒఱ

గనుపు. దే. వి. పర్వము, కనుపు

గన్ని. త. వి. గనియ, ముక్క

గన్నెర. దే. వి. కరవీరము†, గన్నేరు†

గన్నేరు. దే. వి. కరవీరపుష్పము. రూ. గన్నేరు. బ. ధాన్యవిశేషము

గన్నేరాకమ్ము. దే. వి. గన్నేరాకువంటి యలుగు గల బాణము

గపటిక. సం. వి. వగపైరు

గప్పించు. దే. స. క్రి. పీల్చు, గ్రహించు

గప్పాలు. దే. వి. అతిశయపుమాటలు

గప్పు. దే. వి. వాసనకొట్టుటయందలి యనుకరణము [ఆకస్మికముగా

గప్పన. దే. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా, గలగబ. దే. వి. పరుగెత్తుట మున్నగువాని యందగు ననుకరణము

గబిలు. దే. వి. మంటయందు ఊఁదుపట యందగు ననుకరణము [పరిశపించు

గబీలుమను. దే. అ. క్రి. మండినట్లగు, గబుక్కు. దే వి. ఊఁదుమంట మొ. వాని యందలి యనుకరణము

గబుసు. దే. వి. కపటము, వంచన

గబ్బించు. దే. అ. క్రి. గలగబధ్వని చేయు

గబ్బాటు. దే. విణ. వెలకక్కువైశది. వి. కలత

గబ్బి. త. సి. కపటము, తక్కువకీయబడిన పేరు. విణ. గర్వముకలవాడు, ధీరుడు, గొప్పని, ఓడ్కినది

గబ్బిడాయి. దే. వి. గబ్బిలము. రూ. గబ్బిడా, గబ్బిలాయి

గబ్బిలాయి. దే. వి. గబ్బిలము

గబ్బిలి. దే. వి. కొ. పిడికిలి

గబ్బిస. దే. వి. ఒకానొకమూలిక †

గబ్బు. దే. వి. దుర్గంధము, గంధము. త. వి. గర్వము, మదము. విణ. గాఢము, దట్టము [పరిమళించు

గబ్బుకొను. ద్వ. అ. క్రి. గబ్బుకలదగు,

గబ్బుచీకటి. దే. వి. గాఢాంధకారము

గబ్బుచెంకమెకము. దే. వి. వీనుగు, చెంపల యందు మదము గల జంతువు

గబ్బుదేఱు. ద్వ. అ. క్రి. అతిశయించు

గబ్బుమొఱు. ద్వ. అ. క్రి. గట్టిదగు

గబ్బెక్కు. ద్వ. అ. క్రి. దట్టమగు

గబ్బులుగు. దే. వి. ఒకానొక శకునపు పక్షి. భాసుతము [ణము, సూర్యుడు

గభస్తి. సం. వి. అగ్ని పెండ్లామ, సూర్యకిర

గభస్తిమంతుడు. సం. వి. సూర్యుడు

గభీరము. సం. విణ. గంభీరము, లోతు

గభీరిమ. సం. వి. గంభీరిమ, గాంభీర్యము

గభోళి. సం. వి. ఒకయుదిండు, తలగడ

గమకము. దే. వి. యత్నము, ఉత్సాహము, నైపుణ్యము, బలము. విణ. అధికము, మనోజ్ఞము, స్థూలము

గమకము. సం. వి. సంగీతశాస్త్రమునందు స్వరవిన్యాసభేదములలో నొకటి యేయున్నది, విరూపణ చేయుటది, కెల్లనది [తలచు

గమనించు. దే. అ. క్రి. యత్నించు, ఒప్పు,

గమనింపు. దే. వి. తెలపరించుట

గమగము. దే. వి. పరిమళించుటయందు కోపించుటయందు కమురుటయందునగు ననుకరణము, సువాసన [వాసనగొట్టు

గమగమించు. దే. అ. క్రి. గమగమ యని

గమఠము. సం. వి. తోవ, బాట

గమఠుడు. సం. విణ. పోవువాడు, బాట సారి, యాత్రికుడు

గమనము. సం. వి. పోక, ప్రయాణము, తలపు, పొందుట, రమించుట

గమనించు. సం. అ. క్రి. పోవు, తలచు, సంచరించు, వెలంవడు, వేడుకపడు. స. క్రి. గ్రహించు, పాటించు, నడపు

గమనిక. దే. వి. విధము, మార్గము, పద్ధతి

గమనిక. సం. వి. నడపు [గ్రహింపదగినది

గమనీయము. సం. విణ. పొందదగినది,

గమము. సం. వి. పోక, ప్రయాణము, తోవ, దండయాత్ర, ద్యూతభేదము, పొందుట, రతి [కొట్టు

గమయము. దే. అ. క్రి. ఘుమఘుమ వాసన

గమాయించు. దే. అ. క్రి. గమగమించు, పరిమళించు [పోవువాడు

గమి. దే. వి. సమూహము, తఱచు. విణ.

గమించు. సం. అ. క్రి. పోవు, ప్రయాణము చేయు. స. క్రి. చేరు, రమించు. రూ. గమియించు

గమికత్తె. దే. విణ. అంతఃపురమునందు కావలియుండెడు నాడుది

గమికాడు. దే. విణ. అధిపతి, సేనాధిపతి, ముఖ్యజనుడు

గమిగూడు. దే. అ. క్రి. గుంపుగూడు

గమిగొను. దే. ఆ. క్రి. భోగవతిను

గమియించు = గమించు

గమియుం దే. అ. క్రి. దగ్గఱచగ్గఱగాఁ బెరుఁగు. స. క్రి. అణఁచు, పోఁగొట్టు, అందిచ్చు

గములంగొను. దే. అ. క్రి. గుంపుగూడు

గమ్మత్తు దే. వి. చమత్కారము. వేడుక

గమ్మసు. దే. అ. క్రి. పరిమళించే

గమ్మము. త. వి. (స. ఘుర్మ) వెమట

గమ్ము. దే. వి. వాసనకొట్టుట మున్నగువాని యం దగుననుకరణము

గమ్యము. స. విణ. పొందఁదగినది, కోరఁదగినది, తలఁపఁదగినది

గమ్యుఁడు. స.విణ. స్త్రీపొందఁదగినవాఁడు

గయ. స. వి. పితృదేవతలఁగూర్చి శ్రాద్ధము పెట్టెడు క్షేత్రవిశేషము

గయము. స. వి. పశువు, గయ, భాగ్యము, ఇల్లు, కుటుంబము, సంతానము

గయాళమ్ము. దే. వి. ధిక్కారపుమాట

గయాళి. దే. విణ. ధిక్కరించి మాటాడు స్త్రీ. రూ. గయ్యాళి

గయాళించు. దే. అ. క్రి. ధిక్కరించి మాటాడు. రూ. గయ్యాళించు

గయాసు. దే. వి. నైవేద్యముచేయుటకుఁ దగనిపాలము

గయ్యాళము = గయాళము [గొండి

గయ్యాళి = గయాళి, ధూర్తురాలు, జగడ

గయ్యాళించు = గయాళించు

గర. దే. వి. గడ్డ, ముద్ద, రేఖావిశేషము

గరకట్టు. దే. అ. క్రి. గడ్డకట్టు

గరకొను. దే. అ. క్రి. గడ్డకట్టు

గరగ. త.వి. చిన్నకుండ, చిన్నపాత్రము, గ్రామదేవతాశకటము

గరగత. దే. వి. సీసాలో చేమురుపోయుట కుపయోగించే గరాటే

గరగర. దే. వి. నిర్దోషము, నిర్మలము, కాంతి. విణ. చక్కనై మనసైనది, పరిశుభ్రమైనది, రుచ్యమైనది. క్రి. విణ. చక్కఁగా, భూర్తిగా

గరగరిక. దే. విణ. సైర్మల్యము, ఆదము, శృంగారము, అలంకారము

గరసు. దే. వి. పృథవిశేషము

గరజి. స. వి. ఒకానొక కరణము

గరణము. స. వి. మ్రింగుట, విషము

గరదము. స. వి. విషము

గరదుఁడు. స. విణ. విషముపెట్టువాఁడు

గరపసేలు. దే. వి. మెరకసేలు, మెట్టసేలు. రూ. గరుపసేల

గరము. స. వి. ఒక కరణము, కృత్రిమ విషము, వ్యాధి, కడుపుట, మ్రింగుట, కంఠము, జలము

గరవడు. ద్వ. అ. క్రి. గడ్డకట్టు

గరవళము. దే. వి. ముల్లబంధవిశేషము

గరవ్రతము. స. వి. మయూరము, నెమలి

గరసించు. దే.స.క్రి. ఘర్షించు, మొట్టడించు

గరళము. స. వి. విషము, సర్పవిషము, గడ్డివోపు

గరళారి. స. వి. గరుడపచ్చ. రూ. గరళారి

గరాగరి. స. వి. డావరడంగిచెట్టు†, దేవతాళము†

గరాగరిక. దే. విణ. అందమయినది

గరాసు. త. విణ. దుష్టుడు, దుష్టరాలు

గరాసులు. దే. వి. బ. రాక్షసులు

గగి. దే. వి. ఆలింగనము

గఱిచె. దే. వి. లోహపుతెడ్డు, గంటె

గరికొను. దే. అ. క్రి. గట్టిపడు, అలిగయించే, ఉల్లుకొను

గరిగ. దే. వి. కుండ, పాత్రము

గరిగట్టు. దే.అ.క్రి.మూర్తీకరించే,కసఁబడు

గరిడి. త. వి. సామ, సామకూటమ, చోట్ట, సమీపమం. రూ. గరిడీ

గరిడిమచ్చే. ద్వ. విణ. మంచివానివలె దగ్గఱఁ జేరియుండి సమయముకనిపెట్టి దొంగిలించెడివాఁడు

గరిడియ. త. వి. బట్ట [స్త్రీ

గరిత. త. వి. ఇల్లాలు, భార్య, పతివ్రత,

గరితము. స. విణ. విమర్శకులుపఁబడినది

గరిపడు. ద్వ. అ. క్రి. కలియఁబడు

గరిమ. స. విణ. గొప్పతనమ, శ్రేష్ఠమం. వి. ఆధ్యైశ్వర్యములలో నొకటి, బరువు, గౌరవము, శ్రేష్ఠత్వము

గరిమము = గరిమ

గరిమిడి. దే. వి. గటిక, పందికొక్కు

గరిమిడికొక్కు. దే. వి. పందికొక్కు

గరివడియము. త. వి. ఒకవిధమయినవడియము. రూ. గరివడెము

గరివించు. త. అ. క్రి. గర్వపడు

గరిష్ఠము. స. విణ. మిక్కిలి గురువు, శ్రేష్ఠము

గరిసియ = గరిసె

గరిసె. త. వి. ధాన్యముంచెడు కొట్టు, గాదె, మానవిశేషము (అఱువందల తుంచేమల పరిమాణము)

గరిసెన. దే. వి. భక్ష్యవిశేషము

గరిసెబావి. త. వి. ఒఱలఁబున్నగు వానికి బదులుగా గరిసెవలె చువ్వలు మొదలగువానితో వల్లి భూమిలోపలికి దింపియేర్పఱచు నొక విధమయిన నూయి

గరీబు. దే. విణ. దీనవాఁడు, దీనుఁడు. వి. మహమ్మదీయులలో నొకతెగ

గరీయము. భ. విణ. గురుతరము, మతొక్కదానికంటె గురుతరమయి

గరు. దే. వి. రోమాంచము, గగురుపాటు

గగురు. దే. వి. ఒకానొకచెట్టు†

గరుటామంతుఁడు. త. వి. గరుత్మంతుఁడు

గరుటాలమంతుఁడు. త. వి. గరుత్మంతుఁడు

గరుడకంబము. త. వి. దేవళమందలిగరుడస్తంభము, వేరమొనర్చినవానిని బంధించుటకై కొఱ్ఱాలుచావడి యొదుటనుండు స్తంభము

గరుడధ్వజుఁడు. స. వి. విష్ణువు

గరుడపచ్చ. త. వి. మరకతము, గరుడపచ్చవన్నెగలప్రవిశేషము

గరుడము. స. వి. గరుడాకారముగాఁగట్టినయిల్లు, వ్యూహభేదము [మము

గరుడసరులు. త. వి. బ. కాలిధాన్యవిశే

గరుడస్తంభము. స. వి. దేవళము వాకిట చివరగంటలు గట్టి వాటఁబడియున్న ధ్వజస్తంభము [యన్న, ఆనాఁరుఁడు

గరుడాగ్రజుఁడు. స. వి. గరుత్మంతుని

గరుడాశ్మము. భ. వి. గరుడపచ్చ

గరుడి. స. వి. గరుత్మంతుఁడు [రాతు

గరుడిరవురు. త. వి. విష్ణువు. రూ. గరుడి

గరుడుఁడు. స. వి. గరుత్మంతుఁడు

గరుత్తు. స. వి. తెక్క, పక్షము

గరుత్మంతము. స. వి. పక్షి

గరుత్మంతుఁడు. స. వి. గరుడుఁడు

గరుపాటు. ద్వ. వి. గగురుపాటు, రోమాంచము [మట్టె

గరుపాటుమొన. దే. వి. పందికూఁతి

గరుపాఱు. దే. అ. క్రి. రోమాంచితమగు

గరువము. త. విణ. గులకరాళ్లచేత గట్టి యైనది, గరుపనేల

గరువతనము. దే. వి. మగఁటిమి

గరువపుదెండ. దే. వి. తీక్ష్ణమైన దెండ

గరువమూ. త. వి. గర్వము, గౌరవము, విరివి, గొప్పతనము. విణ. అధికమైనది, పెద్దది, విపరము

గరువు. దే. వి. పెంప, గరుపనేల, గట్టినేల

గరుసు. దే. వి. మర్యాద, మేర, తోలు. త. విణ. గులకరాయి, గట్టినేల. రూ. గర్సు

గర్గరమూ. స. వి. వృషభము, వానపాము

గర్గరము. స. వి. నుడిగుండము, కవ్వము

గర్గరి. స. వి. పెరుగుచిలికెడు కుండ, కుండ, పాలములోనిపాక

గర్జ. స. వి. మేఘము మొదలగువానిధ్వని, సింహనాదము. రూ. గర్జన

గర్జనము. స. వి. మేఘము మొదలగువాని ధ్వని, కోపము, యుద్ధము, చీవాట్లు

గర్జము. స. వి. మేఘధ్వని, ధ్వని, ఏనుగు

గర్జరము. స. వి. ముల్లంగి†

గర్జించు. స. అ. క్రి. గర్జనముచేయు కోపించు

గర్జితము. స. వి. మేఘము మొదలగువాని ధ్వని, మదపుటేనుగు

గర్జిల్లు. స. అ. క్రి. అణచు. (రూ. గర్జిలు) మ్రోగు, ఊదుము

గర్త = గరిత (=భార్య)

గర్తము. స. వి. పల్లము, శ్మశానము, పిఱుదులమీది గుంత, త్రిగర్తదేశము

గర్తాటము. స. వి. ఎలుక, పందికొక్కు

గర్తిక. స. వి. సాలెవాడు నేయుచోటు

గర్దభము. స. వి గాడిద, గంధద్రవ్యవిశేషము, తెల్లగలువ† [పిప్పలి

గర్దభాండము. స. వి. కలుజాపిచెట్టు†

గర్దభి. స. వి. ఆడుగాడిద, పేడపురుగు. తెల్లనాకుడుచెట్టు†

గర్ధన. స. వి. గర్ధనము [పేరాస

గర్ధనము. స. విణ. ఇచ్చగలది. వి. తృష్ణ,

గర్ధనుడు. స. వి. లోభి, పేరాసగలవాడు

గర్ధము. స. వి. కోరిక, తృష్ణ, యాచన, గర్దభాండము†

గర్ధి. స. విణ. పేరాసగలది

గర్ధించు. స. అ. క్రి. పేరాసపడు

గర్భకము. స. వి. వెండ్రుకలలోపల ముడుచుకొన్న పూలదండ, ఒకరాత్రి ముగియుంటకుఁ గలకాలము

గర్భచ్యుతి. స. వి. గర్భస్రావము

గర్భదరిద్రుడు. స. విణ. లేండికిలేని దిక్కుమాలినవాడు

గర్భదీక్ష. స. వి. భార్య గర్భిణిగా నున్నప్పుడు భర్త క్షౌరముచేయించుకొనక యుండుట [పండువరి†

గర్భపాకి. స. వి. అణువదిదినములలో

గర్భము. స. వి. కడుపు, కడుపులోని పిండము, బిడ్డ, ప్రసవకాలము, లోపలి భాగము, లోపలిగది, బిలము, నది యొక్కమధ్యభాగము

గర్భవతి. స. వి. గర్భిణిస్త్రీ, చూలాలు

గర్భశత్రువు. స. వి. వైకివిరోధముగా గనబడని గొప్పశత్రువు

గర్భాగారము. స.వి. లోపలిగది, పురుటిల్లు, గర్భాశయము, దేవాలయము నందేవతావిగ్రహము ముండుచోటు

గర్భాధానము. స. వి. నిషేకము, గర్భోత్పత్తికై చేయించు సంస్కారవిశేషము

గర్భాశయము. స. వి. గర్భమును చేట్టుకొనియుండెడు సంచి, మాచి, స్త్రీశరీరమున భూణ ముండుచోటు

గర్భిణి. స. వి. చూలాలు [నిండినది

గర్భితము. స. విణ. కడుపుతో నున్నది,

గర్భీకరించు. స. స. క్రి. కను, ఆదరించు

గర్హ్యత్వం. న. వి. తృణపస్యవిశేషము, గంజాయి, బంగారు, లీగ
గర్వభంగము. న. వి. అవమానము
గర్వము. న. వి. అహంకారము. మదము, ఒకానొక వ్యభిచారిభావము (అలం), గర్వపుమాట [మేయు
గర్వాడు. దే. న. క్రి. మేయు, మేపు
గర్వి. న. విణ. గర్వముకలవాడు
గర్వించు. న. అ. క్రి. గర్వపడు
గర్వితుడు. న. విణ. గర్వించినవాడు
గర్వు = గరువు
గర్హ. న. వి. నింద
గర్హణ. న. వి. నింద
గర్హణము. న. వి. నింద
గర్హించు. న. స. క్రి. నించించు
గర్హితము. న. విణ. నించింపబడినది
గర్హ్యము. న. విణ. నింద్యము
గర్హ్యవాది. న. విణ. కొఱమాలినమాట లాడువాడు
గర్హ్యుడు. న. విణ. అధముడు
గలగల. దే. వి. భక్ష్యములు నమలుట యందగు ధ్వన్యనుకరణము [మోగు
గలగలలాడు. దే. అ. క్రి. గలగలయని
గలగొల. దే. వి. తక్కువ. విణ. తక్కువ రైనవాడు [దే. వి. గలుకుదనము
గటి. క. వి. తొక్క, ఈక, బాణముతొక్క.
గటిక. దే. వి. ఒకదినుసుకసవు†, దూర్వ†
గటికతొక్క. దే. వి. పచ్చికతోడినట్టిపెల్ల
గటికమ్ము. దే. వి. గలుకుతోడికమ్ము
గటికసూదులు. దే. వి. బ. కాలిధాన్య విశేషము
గటిగమ్మ. దే. వి. అంబమువలె గలుకైప యంచులు గల కాటికమ్మ
గటిచిప్ప. దే. వి. ముక్యపుఁజిప్ప
గటిచిలుకు. దే. వి. తొక్కలుగట్టినబాణము
గటిలబ్ద. దే. వి. గలుకుతోడికాటాబద్ద
గటుకు. దే. వి. కొడవలి మొదలగువాని కక్కు. విణ. గటగటకలది, గటుక కాకితము
గటుగు. దే. వి. ఒకానొకచెట్టు†
గటువ. త. విణ. పెద్దగొప్పవాడు, గంభీరము, మర్యాదగలది, ప్రౌఢము
గటువతనము. ద్వ. వి. మర్యాద, గాంభీర్యము, కౌర్యము, ప్రౌఢతనము
గట్టు. దే. వి. శ్రేఁచుటయందగు ధ్వనికనుకరణము
గట్టె. దే. వి. చేఁబలను బట్టెడు సాధనము
గలఁటియ. త. వి. గిండిచెంబు, పాత్రము. రూ. గలఁటె
గలగల. దే. వి. భూషణములు మొదలగునవి కదలుటయందును పృథివాదులు కదలుటయందునగు ధ్వనికనుకరణము
గలతరించు. దే. అ. క్రి. ఒడలుజల్లుమను
గలబ. దే. వి. కలఁత, దుండగము, అల్లరి. రూ. గలబా [పుట్టు
గలబరించు. దే. అ. క్రి. కలఁగు, డోఁపు
గలబెల. దే. వి. రొదచేయుంటయందగు ధ్వనికనుకరణము [మోయనిరొద్దు
గలి. న. వి. లత, శక్తికలిగియు బరువు
గలిజెరు. దే. వి. ఒకవిధమగు మొక్క†, మూలికావిశేషము, పునర్నవ†
గలిజేరు = గలిజేరు. రూ. గల్జేరు
గలిబిలి. దే. వి. సందడి, కలఁత
గలిబిలిపేయు. దే అ. క్రి. కలఁచు
గలీబు. దే. వి. గవుసెన, ఒఱ, కత్తి యొఱతకుతొడుగు గవుసెన [గలది
గల్భము. న. విణ. దిట్టమైనది, గర్వము

గల్ల. దే. వి. తొల్ల, మూడిగవాడు తోలు సానవేసెడుచేట్టి

గల్లకము. సం. వి. సారాయిపోసికొను శాచ పాత్రము, ఇంద్రనీలమణి

గల్లము. స వి. చెక్కిలి, గండస్థలము

గల్లు. దే. వి. భూషణాదులు మ్రోగుట యందగు ధ్వని విశేషము. రూ. గల్లురు

గల్వర్కము. సం. వి. స్ఫటికము, ఇంద్రనీల మణి, మద్యపానపాత్రము, వైడూర్యము

గవఁకు = గవను

గవగవ = గబగబ. వి. శీఘ్రగతికి కవి యంట మున్నగువానియందగుధ్వనికను కరణము

గవకము. దే. వి. కసవు

గవను. దే. వి గోపురము, సింహద్వారము

గవను. దే. వి. బౌ. పురద్వారము, గోపురము

గవనికాచరి. దే. వి. పురద్వారపాలకుడు

గవయము. సం. వి. గురుపోతు, ఒకదినుసు ఎద్దు [నిది. రూ. గవర

గవరన. త. వి. కొలది ఎఱుపు, కొంచెమెఱ్ఱ

గవలము. స వి. ఎనుపొత్తము, దున్నపోతు

గవలి. సం. వి. గేదె

గవాంపతి. సం. వి. ఎద్దు, పసులకాపరి, సూర్యుడు, అగ్ని

గవాక్షము. సం. వి. కిటికీ [ఱుడవు†

గవాక్షీ. సం. వి. పిన్నపాఁపరవెట్టు†,

గవాగ్రము. సం. వి. గోవులసమూహము

గవాదని. దే. వి. పసులుమేయఁకంచె, గడ్డి లొట్టి, పెద్దపాఁపర†

గవి. దే. వి. గవ, బల్లము

గవి. సం. వి. అవు

గవిలెము. దే. వి. గందమూలో రాచి కలి పెడునిత్తు, సోపువంటిపరిమళపదార్థము

గవీనము. సం. వి. ఆవులు మేసినచోటు

గవుండ్లవాడు. త. వి. సారాయిసమ్ము వాడు, కల్లుదించేవాడు. రూ. గవుడు, గాండ్లవాడు

గవుఁడు = గౌఁడు

గవుకున. దే. అవ్య. ద్రు. తొందరతో

గవుడపేరు. దే. వి. కంఠభూషావిశేషము

గవుడసరము. దే. వి. చెంపసరము

గవుద = గౌద. దే. వి. చుబుకము, చెంప

గవుర = గౌర

గవురు = గౌరు

గవులు = గౌలం. దే. వి. వాసన, దుర్వాసన

గవుసెన = గౌసెన. త. వి. పీఁచె మొదలగు వానిమీఁది యొఱ

గవేధుక. సం. వి. అడవిగోధుమలు

గవేధువు = గవేధుక

గవేరుకము. సం. వి. ఎఱ్ఱనీమసున్నము

గవేషణ. సం. వి. వెదుకుట. రూ. గవేషణము

గవేషము = గవేషణ. విణ. వెదకునది

గవేషించు. సం. స. క్రి. వెదకు

గవేషితము. సం. విణ. వెదకఁబడినది

గవ్య. సం. వి. ఆవులమంద, గోరోజనము, రెండుక్రోసులదూరము

గవ్యము. సం. వి. ఆల్లెత్రాడు, ఆవుపాలు మొదలగునది, పశువులు, పశువుల మేఁత గలబీడు. విణ. ఆవునకు హిత మైనది, గోవుసంబంధమైనది (పంచ గవ్యములు - పాలు, పెరుగు, నేయి, పంచికము, పేఁడ) [దూరము

గవ్యూతి. సం. వి. రెండుక్రోసులదూరము

గవ్వ. దే. వి. శంఖముదినుసు - వక్కాటిక, ఒకానొకనాణెము

గవ్వచౌకము. దే. వి. వెలిగారము

గవ్వపరుఁడు. దే. వి. ధాన్యవిశేషము

గశికము. స. వి. గసి నూనె మొ. వాని మడ్డి, ఒకవిధమగు మేకు
గస. దే. వి. ఉల్బణము [ధత్యవిశేషము
గసగసలు. త. వి. ఒకదినుసువిత్తులు†,
గసగసాలు = గసగసలు [విశేషము
గసాలు. దే. వి. తుపాకివంటియుద్ధసాధన
గసి. త.మి. నేలిమడ్డి, మేకు, వేటసాధనము
గసిక. త.వి. కొనవెక్కినకొయ్య, బాణము, శూలము, మేకు
గసిబిసి. స. విణ. కలఁగినది, గజిబిజి, మిక్కిలి చెదరినది, వ్యత్యస్తము
గస్తాలు. దే. వి. మల్లవిద్యావిశేషము
గస్తీలు. దే. వి. కావలివారు
గస్తు. దే. వి. రాత్రిపూట ఊరుతిరిగికాచే కావలి, దుర్వాసన
గహనము. స. వి. అడవి, గుహ, దుఃఖము. విణ. చొరరానిది, ఎఱుఁగ శక్యము కానిది, దట్టమైనది
గహరము. స. వి. పొయికిఁ బెట్టెదుకట్టె
గహీయము. స. విణ. గుహసంబంధమైనది
గహ్యము. స. వి. గాంభీర్యము, పొవుటకు వీలుకానిచోటు
గహ్వరము. స. వి. అడవి, గుహ, పొదరిల్లు, కపటము, దాఁగునట్టిచోటు, వీడ్పు, జలము, గాంభీర్యము. విణ. లోఁతైనది, చొరశక్యము కానిది
గహ్వరితము. స. విణ. దాఁచఁబడినది
గళంతిక. స. వి. గిండిచెంబు, జారీ, ధారాపాత్రము. రూ. గళంతి
గళకంబళము. స. వి. గంగడోలు
గళగ్రైవేయ. మి. వి. మల్లబంధవిశేషము
గళకము. స. వి. కంఠము, మత్స్యవిశేషము
గళగ్రాహి. స. విణ. కంఠముచే సమస్తమును హరించువాఁడు
గళగండము. స. వి. గండమాల
గళగళ. దే. వి. గొలుసులధ్వని కనుగరణము, నీళ్లుపోయుంటయందు పుక్కిలించుటయందు అగుధ్వనికనుకరణము
గళనము. స. వి. జాఱుట, కాఱుట. విణ. జాఱునది, కాఱునది
గళము. స. వి. కుత్తుక, సర్జరసము, మత్స్యవిశేషము, జెల్లుగడ్డి†
గళశుండిక. స. వి. కొండనాలుక
గళస్తని. స. వి. ఆడుమేక
గళాయి. దే. వి. నూనె మొ. నీసాలాపోయుసాధనము (గళ్లాయి, గల్లా అని వా.) [మల్లు
గళాంకురము. స. వి. కొండనాలుక, అంగిటి
గళితము. స. విణ జోఁటినది, తినఁబడినది, కాఁటినది, తతిఃగినది
గళ్య. స. పి. కంఠములసమూహము
గళ్ల. దే. వి. కళ్ల, గట్టిపడినయమ్ము
గళ్లి. దే. వి. కళ్లి [ర్రొబ్బెర
గళ్లెము. దే. వి. పాలమీఁగడవంటి లేఁత

గా

గా. దే. మహాద్యాచకముల కనుప్రయుక్తమై నీచత్వమిత్రత్వములఁ దెలుపును
గాంగము. స. విణ. గంగకు సంబంధించినది
గాంగుఁడు. స. వి. భీష్ముఁడు, కుమారస్వామి
గాంగేయము. స వి. బంగారు, ఉత్తైత్త†, మత్స్యవిశేషము [స్వామి
గాంగేయుఁడు. స. వి. భీష్ముఁడు, కుమార
గాంగేరుకము. స. వి. బలుసుమొక్క†
గాంగేరుకి. స. వి. బీఱమొక్క†
గాండివము. స. వి. అర్జునునివిల్లు, విల్లు
గాండిరము. స. వి. ఒకదినుసుశాకము
గాండీవము = గాండివము

గాండీవి. సం. వి. అర్జునుఁడు

గాండ్రించు. దే. ఆ. క్రి. ముఖము తీఁబు

గాండ్రు. దే. వి. పులియఱచుటయందగు ధ్వనికనుకరణము [యఱచు

గాండ్రుపెట్టు. ద్వ. ఆ. క్రి. గాండ్రుమఁ

గాండ్ల. దే. వి. నూనె అమ్మి జీవించెడుజాతి

గాంత్రి. సం. వి. ఎడ్లబండి

గాంధర్వము. సం. వి. పాట, కన్యావరులు పరస్పరేచ్ఛచేఁ జేసికొనువివాహము, దినములలో పదునేనుభాగములలో నేడవది, గుఱ్ఱము

గాంధర్వి. సం. వి. భామ, వాక్కు, దుర్గ

గాంధర్వుఁడు. సం. వి. గంధర్వుఁడు

గాంధారము. సం. వి. ఒకస్వరము, ఒకానొకదేశము, దినసప్తమాంశము, సిందూరము [భార్య, శకుని, తీఁటకసింద†

గాంధారి. సం. వి. గంజాయి, ధృతరాష్ట్రుని

గాంధారేయుఁడు. సం. వి. దుర్యోధనుఁడు

గాంధికము. సం. వి. గంధద్రవ్యము

గాంధికుఁడు. సం. విణ. పరిమళద్రవ్యముల నమ్మువాఁడు

గాంభీర్యము. సం. వి. గంభీరభావము, లోఁతు, (క్రోధశోకాదులచే) వికారమునొందకుండుట

గాఁజేరు. దే. వి. ఒకానొకదుంప

గాఁడి. దే. వి. నిదుపుగా నేర్పఱిచిన పల్లము, ఇసుక నీరుత్రావుటకై కట్టిన నిమ్నపాటి లొట్టి, ఇసుకకసవులొట్టె

గాఁడిగడుగు దే. ఆ. క్రి. సంచయనము చేయు [చిన ప్రాయ్యి

గాడిపాయ్యి. దే. వి. గాఁడి త్రవ్వియేర్పఱి

గాఁడు. దే. వి. కామమదము, దురద

గాగర. దే. వి. స్త్రీలఁకట్టుకొనుపావడ

గాఁజరము. సం. వి. పచ్చముల్లంగి†

గాఁటియ. త. వి. గాఁటె

గాఁటె. త. వి. ధాన్యముపోయుంటకు ఒఱలచే నేర్పఱిచఁబడినతావు, గాదె. రూ. గాఁటియ

గాజు. త. వి. ఒకదినుసుమన్ను, గాజుపట్టితో చేసిన వలయము, చేలకడియము

గాజుకప్పెరలు. ద్వ. వి. ఒ. ధాన్యవిశేషము

గాజుకుప్పె. ద్వ. వి. కాచపాత్రవిశేషము, గాజుగిన్నె

గాజుకొప్పెర. ద్వ. వి. గాజుతోచేసిన యొకరకపు పాత్రము

గాజుపడు. ద్వ. ఆ. క్రి. గాజువాఱు, ఛిన్నాభిన్నమగు [లవణము

గాజుప్పు. దే. వి. ఒకానొకఉప్పు, కాచ

గాజులవాండ్రు. దే. వి. బ. గాజులమ్మెడివారు

గాజువాఱు. దే. ఆ. క్రి. కాంతిహీనమగు

గాటము. త. విణ. అధికము, దట్టము

గాటు. త. వి. కారము, తీవ్రమగువాగున. విణ. కారముగలది [గాఢము

గాడి. దే. వి. రథవిశేషము, బండి. త. విణ. గాడీ ∞ గాడి, మనుష్యులచే లాగఁబడు నొకరకపుబండి

గాడిద. త. వి గార్దభము. రూ. గాడ్ద

గాడిదకాళ్లవాఁడు. దే. విణ. మోఁకాళ్లు ఒకటినొకటి తగులువాఁడు, మఁడికాళ్లవాఁడు [పిండితకము†

గాడిదగడపు. ద్వ. వి. ఓషధీవిశేషము,

గాడిదపులి. ద్వ. వి. దుమ్ములొండి, కొర్నవ గండు [వి. గుదము, పిఱుదు

గాడు. దే. ఆ. క్రి. గ్రుచ్చుకొను, నాటు

గాడుపు. దే. వి. గాలి, వాయువు. రూ. గాడ్పు [మంత్రుఁడు

గాడుపుచూఁ. దే. వి. భీముఁడు, వాను

గాడుపుతండ్రి. దే. వి. ఆకాశము
గాడుపుపెల్లి. దే. వి. అగ్ని
గాడుపుపట్టి = గాడుపుచూలి
గాడుపుమేపరి. దే. వి. సర్పము
గాడుపుసంగడీఁడు. దే. వి. అగ్ని
గాఢము. స. విణ. అధికము, బిగువైనది, (ఆలింగనాది), దట్టమైనది, అవగాహనము చేయఁబడినది (సద్యాది), అవగాహనము చేసినది, లోఁతులేనిది. వి. లాఢమందలికోరిక, అడుగుభాగము
గాణ. త. విణ. పాటకాఁడు, పాటకత్తె
గాణకనము. ద్వ. వి. గాయకత్వము
గాణపత్యము. స. వి. గణేశునిపూజించేట
గాణాపత్యము. స. వి. ఒకమతము
గాణిక్యము. స. వి. గణికలసమూహము
గాణీ. త. వి. పాటకత్తె
గాణు. దే. వి. వాని
గాణుఁడు. త. విణ. పాటకాఁడు
గాణేయము. స. విణ. గణనీయము [వాఁడు
గాణేశుఁడు. స. వి. గణేశుని పూజించే
గాత. త. వి. దెబ్బ, ద్రోహము, కళ, గొడవ, సంగతి. స. విణ. పాటపాడువాఁడు
గాతము. త. వి. పల్లము, గోయి
గాతవ్యము. స. విణ. పాడఁదగినది
గాలి. దే. వి. తిండి, గ్రాసము. త. వి. దెబ్బ
గాలిగొను. ద్వ. స. క్రి. కొట్టు
గాతు. దే. వి. ధైర్యము, ప్రేల్చుట, అగాదు
గాతుకలఁగు. దే. అ. క్రి. భేల్లు, ప్రేలు, పగులు
గాతుగా. దే. అవ్య. ద్రు. తప్పక
గాతువు. స. వి గంధర్వుఁడు, అన్నమ, మగకోయిల, గండుతుమ్మెద, భూమి. విణ. కోపి, గాయకుఁడు
గాత్రము. దే. విణ. స్థూలము. వి. కంఠము
గాత్రము. స. వి. శరీరము, అవయవము, ఏనుఁగుశాలివిక్క
గాథ. స. వి. చరిత్రము, పద్యము, పాట, చక్కఁబఱుపఁబడనిభాష, ప్రాకృతభాష, వృత్తభేదము
గాథకుఁడు. స. వి. పాటకాఁడు
గాథము. స. వి. పాట
గాద. దే. వి. చెమటకాయలతఱిచే, నొప్పి, గడ్డి. త. వి. వృత్తాంతము, వార్త
గాదము. దే. వి. పైరుఁబోని కసవు. ఆకు, కదుము
గాదిలి. దే. విణ. ప్రేమము, చేట్టము, భర్త, భార్య. విణ. ప్రియమైనవాఁడు, ప్రియమైనది
గాదియ = గాఁటియ. రూ. గాఁడె
గాఁడె. త. వి. గాఁజె
గాధము. స. వి. మిట్ట, కోరిక, లాఢమందలి కోరిక, అడుగుభాగము. విణ. లోఁతులేనిది, మెరకగా నున్నది
గాధి. స. వి. విశ్వామిత్రునితండ్రి
గాధేయుఁడు. స. వి. విశ్వామిత్రుఁడు
గానము. స. వి. పాట, గీతము, పాడుట, ధ్వని, స్తోత్రము
గానుఁగ. దే. వి. నూనెఁదీసెడియంత్రము
గానుఁగపిండి. దే. వి. తెలికపిండి
గానుఁగపట్టె. దే. వి. గానుఁగాడువారు ఆడునపుడు కూర్చుండుపలక
గానుఁగరోఁకలి. దే. వి. బొ. గానుఁగాడుటకుపయోగించు రోఁకలి
గానుఁగతోలు. దే. వి. బొ. గానుఁగాడుటకుఁ గట్టితోఁ జేయఁబడిన తోటిపంటి పనిముట్టు
గానుఁగవాఁడు. దే. వి. తెలికవాఁడు

గానుఁగాడు = గానుఁగులాడు
గానుఁగుబిండి. ద్వ. వి. తెలికపిండి
గానుఁగులాడు. దే. స. క్రి. చెఱకులోనగు వానిని గానుఁగలోఁబెట్టి రసముతీయు
గానువు = గానుఁగు
గాబు. దే. వి. తృణవిశేషము. రూ. గాబము
గాబరా. దే. వి. భయము, కలవరము, తొందర [కంగారుపడు
గాబరాపడు. ద్వ. ఆ. క్రి. కలఁగు, చలించు,
గాబాగూబీ. దే. వి. గడబిడ
గాబు. దే. వి. కొప్పెర, పెద్దపాత్రము, కలుపుమొక్క, చెత్త
గాబుతొట్టె. దే. వి. నీటితొట్టె, నీటికాఁగు
గాబుదీయు. దే. ఆ. క్రి. కలుపుతీయు
గాభీర్యము = గాంభీర్యము, లోఁతు
గాము. దే. వి. పిపీలికావిశేషము
గామి. స. విణ. పోవునది, పొందునది
గామిడి. త. విణ. శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠము, గయ్యాళి, బలిష్ఠము, దుష్టము
గాము. త. వి. సూర్యాదిగ్రహము, పిశాచము, మదనతాపము, తాపము
గాముగొను. ద్వ. ఆ. క్రి. తాప మొందు
గాములజేడు. దే. వి. సూర్యుఁడు, ఇట్లే గాములమేటి
గాయకము. దే. వి. మర్మము, గూఢము. విణ. వంచకము, ఎక్కువవెల గలది
గాయకుఁడు. త. విణ. గ్రహణశక్తికలవాఁడు, చతురుఁడు [పర్తకుఁడు
గాయకుఁడు. స. వి. పాటపాడువాఁడు,
గాయత్రి. స. వి. మంత్రవిశేషము, సంధ్యోపాసన దేవత, ఒక ఛందస్సు, చంద్రచెట్టు†
గాయనము. స. వి. పాట
గాయని. స. వి. పాటపాడునది
గాయనుఁడు. స. వి. పాటపాడువాఁడు
గాయమానము. స. వి. శస్త్రవిద్యావిశేషము
గాయము. దే. వి. కత్తిదెబ్బ, పుండు
గాయము. స. వి. పాడుట, పాట
గార. త. వి. గచ్చు, రత్నదోషవిశేషము, ఁడాఁగు, పట్టు. దే. వి. వృక్షవిశేషము†, గారచెక్కతో తీసినగంధము, మత్స్యవిశేషము [లనిచేయువాఁడు
గారకాఁడు. ద్వ. వి. సూసరి, సున్నపు:
గారకాయ. ద్వ. వి. ఇంగుడీఫలము, ఒకరకము బాణసంచా
గారడము. త. వి. విషమంత్రము, మాయ, పరిహాసము, అసత్యము
గారడి. త. వి. పాములవాఁడు
గారడి. దే. వి. మాయ, ఐంద్రజాలము
గారడీఁడు = గారడి, ఇంద్రజాలికుఁడు
గారనూనె. ద్వ. వి. ఇంగుడీతైలము
గారము. త. వి. గొప్పతనము, ప్రేమము, ఆపేక్ష, స్నేహము, మమకారము. విణ. అధికము
గారవము. త. వి. గొప్పతనము ప్రేమ, వాత్సల్యము, ప్రీతి, గౌరవము, లాలనము విధము
గారవించు. త. స. క్రి. గౌరవపఱచు, ఆదరించు, అలంకరించు
గారవిలు. త. ఆ. క్రి. గౌరవపడు, లాలనమొందు, ప్రేమమొందు
గారవిల్లు = గారవిలు
గారాబము. త. వి. గొప్పతనము వాత్సల్యము, ప్రేమము. విణ. ప్రియము
గారాబు = గారాబము
గారాము = గారాబము. త. వి. గొప్పతనము, ఆదరము, గౌరవము, ప్రేమాతిశయము, అదృష్టము. విణ. ప్రియము, గౌరవాస్పదము

గారు. దే. విణ. పూజ్యత్వమును దెలుపునది
గారుడము. సం. వి. గరుడపక్షి, విషమం త్రము, అస్త్రవిశేషము, బంగారు. విణ. గరుడునిది (అస్త్రాది), గరుడా కారము గలది (వ్యూహాది)
గారుడికుడు. సం. వి. పాములవాడు
గారుత్మతము. సం. వి. పచ్చ, మరకతము. విణ. గరుడసంబంధమైనది, గరుడా కారము కలది [బడు నొకపిండివంట
గారె. త. వి. వడ, మినుములతో చేయఁ
గార్గభము. సం. వి. గాడిద
గార్భము. సం. విణ. గర్భసంబంధమగునది
గార్హిణము. సం. వి. చూలాండ్రసమూహము
గార్హపత్యము. సం. వి. ఒకక్రోశాగ్ని, (క్రోశాగ్నులు మూఁడు—గార్హప త్యము, ఆహవనీయము, దక్షిణాగ్ని అని) గార్హస్థ్యము
గార్హస్థ్యము. సం. వి. గృహస్థధర్మము, గృహస్థాశ్రమము
గార్హ్యము. సవిణ. గృహసంబంధమగునది
గాలగాడు. దే. వి. చేపలను బట్టువాడు
గాలనము. సం. వి. వడియఁగట్టుట, కలిగిం చుట, లెట్టు, పాపము
గాళము. దే. వి. చేపలను బట్టుటకైన ఉపక్రమసాధనము, నూలిలో చేద మొ. లేయఁట కుపయోగించు సాధన విశే షము. సం. వి. గళనము, ఉమ్మెత్త, బడిశము
గాలవము. సం.వి. లొద్దుగుమెట్టు†, లోధ్ర†
గాలాము = గాలము
గాలి. దే. వి. వాయువు, మృగముల దేహ శ్వాసన, విశ్వాచము. సం. వి. నింద, దుర్భాష
గాలించు. దే. సం. క్రి. శోధించు, వెదకు, విచ్యమములోనగు వానిని వీళ్ల లోఁబోసి కాళ్లు లేకుండఁగ శోధించు
గాలింపు. దే. వి. శోధనము, వడఁబోఁత
గాలిఁబుచ్చు. దే. సం. క్రి. వ్యర్థముచేయు
గాలిఁబోవు. దే. అ. క్రి. వ్యర్థమగు, నశించు, గాలి కెగిరిపోవు [మాట
గాలికబురు. దే. వి. నలుగురు చెప్పకొను
గాలికుంటు. దే. వి. పశువులకు గొరిజల యందు పుండుపడెడు వ్యాధి
గాలిపక్క. దే. వి. వేటకుక్క
గాలిపొమ్ము. దే. వి. వాద్యవిశేషము
గాలిగంగలు. మి. వి. బ. శూద్రస్త్రీదేవతలు
గాలిగాడు. దే. వి. గాడిద
గాలిగుడి. దే. వి. సూర్యచంద్రులకుఁ బోట్టునేర్పడెడు మండలము, పరివేషము
గాలిగొను. దే. అ. క్రి. గాలిపాఱు, తడి యాఱు, ఎండు
గాలిగోపురము. దే. వి. దేవళమునొక్క మిక్కిలి యెత్తైన గోపురము
గాలిగుడ్డు. దే. విణ. పేద, మూఢుఁడు
గాలిచీర. ద్వ. వి. తెరచాప, చోరసాధన విశేషము [మంత్రుఁడు
గాలిచూలి. దే. వి. అగ్ని, భీముఁడు, వాయు
గాలితము సం. విణ. వడపోయఁబడినది, కరగఁబడినది, వస్త్రాదులలో పోసి మెత్తనిది క్రిందికి దిగునట్లు చేయఁ బడినది
గాలిదిండి. దే. వి. సర్పము
గాలిద్రిమ్మరి. దే. వి. విశ్వాచము
గాలినెచ్చెలి. దే. వి. అగ్ని
గాలిపంట. దే. వి. నిర్ణయములేనిపంట
గాలిపటము. దే. వి. బాలక్రీడాసాధనవిశే షము, గాలిపటములో నాడుకొనునాట

గాలిపట్టి. ద్వ. వి. గాలిచూలు
గాలిపడగ. దే. వి. గాలిపటము [మము
గాలిబిళ్ల. దే. వి. గొదలంవాచురోగ విశే
గాలిమాటు. దే. వి. లోకప్రవాదము, ఆధా
రము లేనిమాట
గాలిమెకము. ద్వ. వి. లేడి
గాలిమేఁతరి. దే. వి. సర్పము
గాలిమేపరి. దే. వి. సర్పము
గాలివాన. దే. వి. గాలితోడివాన, ఝంఝు
గాలివేత. దే. వి. గాలిదొట్టుట, జ్వరభేదము
గావు. దే. వి. బలి [చేయుకేక, పెద్దకేక
గావుకేక. దే. వి. బలియిచ్చునపుడు
గావుదొను. దే. స. క్రి. బలిగొను
గావుదోడి. దే. వి. మూలికావిశేషము
గావుపట్టు. దే. స. క్రి. చేంపు, నాశము
చేయు. వి. గట్టిపట్టు, కార్యము పెఱ
వేఱువఱుపు విడువకుండ పట్టినపట్టు
గాపటబీసటు. దే. వి. పలహీణముగాని
చదువు, గందరగోళము, పనికిమాలిన
సంగతులు [బత్తెము
గాసము. త. వి. ఆహారము, గడ్డి, జీవనము,
గాసి. దే. వి. శ్రమము, వ్యధ. విణ. చెడిన
వాఁడు,నిష్ఫలము,నశించినది,నలఁగినది
గాసించు. దే. స. క్రి. బాధపెట్టు, శ్రమ
పఱచు, ధరించు
గాసిఁబడు. ద్వ. అ. క్రి. బాధపడు, చెడు
గాసిఁబఱచు. ద్వ. స. క్రి. బాధించు,
చెఱచు, పీడించు [చెడఁగొట్టు
గాసిఁబెట్టు. దే. స. క్రి. బాధించు,
గాసిచేయు. దే. స. క్రి. నాశముచేయు,
బాధపెట్టు. రూ. గాసిపేయు
గాసియగు. దే. అ. క్రి. నాశమగు
గాసిల్లు. దే. అ. క్రి. బాధపడు, శ్రమ
పడు, కోపపడు, చెడు. రూ. గాసిలు
గాహనము. స. వి. స్నానము, మునుక,
చొచ్చుట
గాహము. స. వి. మునుఁగుట, లోఁతు,
అంతర్భాగము, చొచ్చుట. విణ.
స్నానముచేయునది, చొచ్చునది
గాహితము. స. వి. మునిఁగినది, స్నానము
చేయఁబడినది, ప్రవేశించినది
గాళకుఁడు. దే. విణ. ధీరుఁడు, ప్రౌఢుఁడు
గాఁపు. దే. వి. నాశము, పాడు
గాఁపుచేయు. దే. స. క్రి. నాశమొనర్చు

గి

గి. దే. ఆప. నిందయందు స్వాస్థ్యాదియైన
ఆమ్రేడితశబ్దమయొక్క యాద్యక్షర
మునకు పచ్చెడియాదేశము. రూ. గీ
గింగురు. దే. వి. బాణము,వింటిసారినుండి
వెడలఁటయందు అగు ధ్వన్యనుకరణము
గింజ. దే. వి విత్తు, బీజము. బ. ధాన్యము
గింజు. దే. స. క్రి. చిమ్ము, విదలించు
గింజుకొను. దే. అ. క్రి. శ్రమపడు,
బాధింపఁబడఁదలఁచు. స. క్రి. చిమ్ము,
విదిలించు
గింజుకొను. దే. క్రి. విడ్డలంవెలికలఁ బండు
గొల్లు. దే. వి. మూప్పదిరెండు ముంటల కొలది, దున్నిన పొలమును సాగు చేయు సాధనము

గొల్లె. త. వి. మేషి [హము

గొల్లెచెదలు. దే. వి. బ. ఒకజాతికీటకవిశే

గొల. త. వి. గుల (పండ్లు), (పూల) గుత్తి

గొలక. త. వి. కలకలధ్వని, (పూల) గుత్తి

గొలకలు. దే. వి. కాటిచేన్నులు [ణము

గొలగొల. త. వి. కలకలధ్వని, ధ్వన్యనుకర

గొఱమిడి. దే. వి. పృథువిశేషము, తురుము† గొబ్బి†. రూ. గొల్మిడి

గొలికి. దే. వి. తృణవిశేషము. బ. కృణ ధాన్యవిశేషము

గొలుగు. ద్రే. వి. గొనుగు

గొలుసు. దే. వి. చేతిగాని మెడలోగాని ధరించెడి యొకసొమ్ము, సంకెల, ఏనుగు కాలికిగట్టెడుగొలుసు, భూమినికొలుచుగొలుసు, గడియారపుగొలుసు

గొలుసుమోడి. దే. వి. గొలుసుకట్టు అటిరములు, కలిసివ్రాత

గొల్ల. దే. వి. ద్వారపాలుడు, కోశపాలుడు, ధనరక్షకుడు

గొల్ల. త. వి. పశువులను మేపియు పాలు పెరుగు అమ్మియు జీవించెడుజాతి. విణ. గొల్లజాతివాడు, గొల్లజాతిది

గొల్లడు. త. వి. గోపాలకుడు, ఆలకాపరి. విణ. మూర్ఖుడు [నాగిని†

గొల్లభిడ్డు. ద్వ. వి. మత్స్యకన్య†, హరిణి†,

గొల్లక. త. వి. గోపిక, గొల్లది. రూ. గొల్లెక

గొల్లకనము. దే. వి. మోటుతనము, అసాగరికత

గొల్లదొండ. దే వి. వస్త్రవిశేషము

గొల్లఱెల్లె. త. వి. ప్రేఒల్లె, భూపము

గొల్లభామ. దే. వి. గొల్లది, పొడుగుకాళ్లు గల యొకవిధమగు పచ్చని ఆకుపురుగు

గొల్లము. త. వి. లోఁతుగలపల్లము, నీళ్లగుంట

గొల్లసివాలు. ద్వ. వి. బ. గొల్లవాడు సివమెత్తి చేయుసాకలు, పాడుపాటలు

గొల్లియన. దే. వి. ఒకదినుసు గుడారము. రూ. గొల్లెన

గొల్లు. త. వి. కలకలధ్వని, నవ్వుటయందగు ధ్వన్యనుకరణము, నక్కకూతయందగు ధ్వన్యనుకరణము

గొల్లుమను. ద్వ. అ. క్రి. మాఱుమ్రోగు, ఏడ్చు, గోలపెట్టుచునేడ్చు

గొల్లెన. దే. వి. గుడారము

గొల్లెనబండి. దే. వి. గాడీ, గూటిబండి

గొవరు. దే. వి. శాపము, ఉడుకు [పోవు

గొవరుపోవు. దే. అ. క్రి. తపించు, ఎండి

గొహారు. దే. వి. ఉపద్రవము, అంతు. విణ. తుమ్ముము [బంధనవిశేషము

గొళ్లెము. దే. వి గొండెము, ద్వారకవాట

గో

గో. దే. అవ్య. చూపుటయందు వచ్చును. ఉ. అదిగో, ఆహా, నెబాసు

గోంగూర. దే. వి. గోఁగాకు [బొడ్డు

గోండము. స. వి. తుందిలము. ఉబ్బు

గోఁడుడు. స. వి. పామఁరికొండజాతి వాడు. విణ. ఉబ్బుబొడ్డువాడు

గోండ్ర. దే. వి. గర్జనము, ఆఱుపు

గోండ్రించు. దే. అ. క్రి. పుఁకుచూయు, ఎలుఁగుచూయు

గోండ్రిలు = గోండ్రిల్లు [ఱుచు

గోండ్రిల్లు. దే. అ. క్రి. పులి కూయు,

గోండ్రు. దే. వి. ఆంగలాచ్ఛటయందగు ధ్వన్యనుకరణము, గర్జించుటయందగు ధ్వన్యనుకరణము

గోండ్రుచెట్టు. దే. అ. క్రి. పళ్ళాదులు తూయు, అంకెవేయు, ఊఱుము

గోఁకు. దే. స. క్రి. గీఁకు, గీఱు, బరుకు

గోఁకుడుపాఱ. దే. వి. దోఁకుడుపాఱ, తప్పుగోల

గోఁగు. దే. వి. గోనుగ†, తీక్ష్ణవృక్షము†

గోఁగుట. దే. వి. గొఱుగుట

గోఁగులమ్మ. ద్వ. వి. ఒకానొకగ్రామదేవత, దుర్గాభేదము

గోఁచి. దే. వి. కాపీనము, కచ్ఛదము

గోఁచికట్టు. దే. వి. బ్రహ్మచారి

గోఁచికాఁడు=గోఁచికట్టు. విణ. గోఁచియే మిగిలినవాఁడు - దరిద్రుఁడు

గోఁచిపాఁత. దే. వి. గోఁచి, గోఁచిగుడ్డ

గోఁచిపాఁతరాయఁడు. ద్వ. వి. దరిద్రుఁడు

గోఁచిబాఁపడు=గోఁచికాఁడు. గోఁచికట్టు

గోఁజోట. దే. వి. గోఁజోడుట

గోఁజోడు. దే. స. క్రి. పీడించియడుగు. రూ. గోఁజులాడు

గోఁజు. దే. స. క్రి. గోఁజోడు. వి. పీడించి యడుగుట, తాపము, బాధ

గోటు. దే. వి. కోకయంచునచేర్చికుట్టెడు సన్ననిసరిగపట్టె, ఒయ్యారము, రేఖ, వస్తుభూషావిశేషము [విలాసిని

గోటుకత్తె. ద్వ. విణ. ఒయ్యారముకలది,

గోటుకాఁడు. ద్వ. విణ. ఒయ్యారము కలవాఁడు, విలాసవంతుఁడు

గోటుపోక. దే. వి. గొంటుపోక

గోటులు. దే. వి. బ. చేతనుంచేగొనెడు స్వర్ణకటకవిశేషము

గోడ. దే వి. బంధన, బంక

గోడురు. దే. వి. పెద్దజాతికప్ప. విణ. పెద్ద

గోడురుకప్ప. దే. వి. ఒకపెద్దజాతికప్ప

గోడురుగవ్వ. దే. వి. ఒకపెద్దజాతిగవ్వ

గోకంటకము. స. వి. పల్లేరు†, గోవులగొరిగె

గోకర్ణము. స. వి. కడిలిమృగము, పాము, దక్షిణదేశమందలి శివక్షేత్రవిశేషము, ఒకానొకగణదేవత, జూక్త-చోపఁబడిన బొటనవ్రేలి ఉంగరపువ్రేలి నడిమి కొలఁత,కంచరగాడిద, ఆవుచెవి యాకారముగలపాత్ర

గోకర్ణి. స. వి. చోఁగచెట్టు†, మూర్వ†

గోకిలము. స. వి. రోకలి, కాఁగలి. రూ. గోకీలము [గొల్లకులము

గోకులము. స. వి. ఆవులమంద, గోష్ఠము,

గోకులికము. స. వి. అడుసునఁబడిన యెద్దు

గోకులికుఁడు. స. విణ. అడుసునఁబడిన యావు నుపేక్షించువాఁడు, పెల్లకంటి వాఁడు

గోకృతము. స. వి. ఆవుచేడ

గోక్షురకము. స. వి. పల్లేరు†, ఆవుగొరిజె. రూ. గోక్షురము

గోగంధనము. స. వి. ఎదురుగాలి

గోగృష్టి. స. వి. ఒకమాఱు ఈనినయావు

గోగ్రంథి. స. వి. పసులకొట్టము, ఏఱు పిడక, బెండ†

గోచందనము. స. వి. పచ్చచందనము

గోచరము. స. వి. ఇంద్రియార్థము,జ్ఞానాది విషయము

గోచరించు. స. అ. క్రి. ఆగపడు,తోఁచు

గోచారము. స. వి. సూర్యాది గ్రహముల యొక్క- మేషాదిరాసుల సంచారము

గోజీవ్య. స. వి. ఎద్దుసాలుకచెట్టు†, బెండ†

గోటాపన. త. వి. పక్షిశాక, విజృంభణము. భాష

గోటిచెనకు. దే. వి. నఖక్షతము

గోటినాటు = గోటిచెనకు

గోడ. క. వి. కుడ్యము, గుఱ్ఱము

గోడకాలు. దే. వి. కరగోడ, వెలుగుసాటు టక్కై పొడిమట్టితో నేర్పఱిచినగోడ

గోడగించు. దే. అ. క్రి. మాటాడు, శబ్దించు, తిరస్కరించు

గోడచేర్పు. దే. వి. జడుఁడు

గోడా. త. వి. గుఱ్ఱము. రూ. గోడ

గోడాడు. దే. అ. క్రి. దుఃఖించు

గోడి. దే. వి. అణఁగుడు, వంపు. విణ. వీటవాలైనది, వంపుగలది, లోపముండియుఁ లేనట్లు కనఁబడునది

గోడిగ. త. వి. ఱాడుగుఱ్ఱము

గోడిపట్టెలు. దే. వి బహు. బాలక్రీడావిశేషము

గోడివడు. ద్వ. అ. క్రి. అణఁగు, వంపగు, వీటవాలగు

గోడివెట్టు. దే. స. క్రి. వంచు, గోడిగావెట్టు

గోడు. దే. వి. దుఃఖము, రోదనము, వీడ్కుటయందగు ధ్వనికనుకరణము. (రూ. గోలు), నిందాసూచకము, లోపమున్నను లేనట్లు కనఁబఱచు సైపుణ్యము, ఓటమి, ఉసురు - బాధించిన పాపము

గోడుతుంబ. స. వి. పిన్నపాఁపర†, నక్కదోస†. రూ. గోడుంబ

గోడుపోసికొను. దే. అ. క్రి. తోఁపెట్టిన పాపము కట్టుకొను, ఉసురందు

గోడుపెట్టు. ద్వ. స. క్రి. బాధపెట్టు, ఓడించు, మించు

గోడుబిళ్ళలు. దే. వి. బహు. బాలక్రీడావిశేషము

గోడెము. దే. వి. కొండదొన శాశ్వయించి యుండెడు బోయపల్లె. రూ. గూడెము

గోణము. త. వి. కౌపీనము. రూ. గోణాము

గోణముధారి. త. వి. కౌపీనధారి-సన్న్యాసి

గోణి. దే. వి. ఎద్దు. స. వి. గోవు

గోతము. దే. వి. జీనుపనార సంచి. రూ. గోణాము, వల్లసాధనవిశేషము

గోతి. దే. వి. ఆఁడుది, భార్య

గోతుంబ. స. వి. బుడమచెట్టు†, పుచ్చెచెట్టు†, పిన్నపాఁపర

గోత్ర. స. వి. జేల, గోవులగుంపు

గోత్రకీల. స. వి. భూమి [వెలుపు కటము

గోత్రకటము. స. వి. వంశవృక్షమును

గోత్రప్రవరుఁడు. స. వి. మూలపురుషుఁడు, వంశమునకు కూటస్థుఁడు

గోత్రభిదుఁడు. స. వి. ఇంద్రుఁడు, కులత్రుఁడు. రూ. గోత్రభిత్తు

గోత్రము. స. వి. వంశము, పేరు, గొడుగు, వరిమడి, కొండ, మేఘము, అడవి, బలిమి, దారి, గుంపు

గోత్రుఁడు. బ. వి. గోవులనుగాచేవాఁడు, భూమిని రక్షించువాఁడు

గోద. దే.వి.ఎద్దు. స. వి. గోదావరి, గోదాదేవి, వైష్ణవుల కుపాస్యయగు దేవతాభేదము

గోదంతము. స. వి. అరిదళము, వారి శాళము, ఒకానొక ధాతువిశేషము

గోదము. త. వి. మెదడు. విణ. గోవుల విచ్చునది [కారుఁడు

గోదరి. దే. వి. ముచ్చెవాఁడు, చర్మ

గోదానము, స. వి. గోవును దానము చేయుట, ఒకానొక కేశసంస్కారము, (బ్రాహ్మణునకు పదునాఱవయేఁటను, క్షత్రియుఁడు కిరువది రెండవయేఁటను, వైశ్యునకు ఇరువదినాల్గవయేఁటను చేయఁదగిన కేశచ్ఛేదన సంస్కారము)

గోదారణము. స. వి. భూమినిఁజీల్చునది - నాఁగలి, గొడ్డలి

గోదారి. దే. వి. పెన్నకాఁచినమడ్డి

గోదావరి. స. వి. నదీవిశేషము
గోదు. హిం. వి. తుమ్మబిగురు [విశేషము
గోదుమ. త. వి. సస్యవిశేషము. ఖ. ధాన్య
గోడమపూసలు. దే. వి. స్త్రీకంఠభూషా
విశేషము [గొల్లవాడు
గోదుహుడు. స. వి. పాలు పితుకువాడు;
గోద్దాలము. స. వి. బాల్యము
గోద్రవము. స. వి. గోమూత్రము
గోధ. స. వి. ఉడుము, వింటిసారిదెబ్బ
తగులకుండ చేతికి గట్టినచర్మము
గోధనము. స. వి. గోపులము, గోరూపమైన
ధనము
గోధము. స. వి ఉడుపలోలుకవచము
గోధి. స. వి. నొసలు, ఫాలము, గోధ
గోధిక. స. వి. ఉడుము, నీరుడుము
గోధుక్కు. స. విణ. గోదుహుడు. విణ.
గోపాలుడు
గోధూమము. స. వి. గోదుమలు. రూ.
గోధుమము, సారింజ†
గోధూళి. స. వి. సాయంసంధ్యాకాలము
గోధేనువు. స. వి. క్రొత్తగా నీనినయావు
గోధేరుడు. స. వి. రక్షకుడు, పాలకుడు
గోనంది. స. వి. గోనర్దము, బెగ్గురుపక్షి
గోనర్దము. స. వి. బెగ్గురుపక్షి, గోనంది,
కైవడిమాస్తె† [మణి
గోనసము. స. వి. కొండచిలువ, వైక్రాంత
గోనాసము = గోనసము
గోనియ. త. వి. గోనె, ధాన్యాదికము
నించే జనపనారసంచి. రూ. గోని
గోను. దే. వి. గోగు, గోగుముక్క†
గోని. త. వి. జనుపనారపట్టలసంచి
గోనిసంచి. దే. వి. గోతము
గోపకుడు. స. వి. గొల్లవాడు. విణ.
రక్షకుడు, దాచువాడు, ఆవులను గాచువాడు
గోపతి. స. వి. ఆంబోతు, నంది, ఇంద్రుడు,
రాజు, శివుడు, సూర్యుడు, దిక్పాలకుడు, గోవుల కధిపతి
గోపదలము. స. వి. పోక
గోపనం. స. వి. కాచుట, దాచుట,
దూఱుట, కాంతి, ఈర్ష్య, కలకం. ఆకుపచ్చ
గోపనము. స. వి. దాచుట, కాపాడుట,
దూఱుట, కాంతి, ఈర్ష్య, కలకం, రూ. గోపన [ప్రోవదగినది
గోపనీయము. స. విణ. దాచదగినది,
గోపము. స. వి. బాలెత బోళము, గోపన
గోపయితవ్యము. స. విణ. దాచేదగినది
గోపానసి. స. వి. చూరుపట్టె, గొప్ప
గోపాయకుడు. స. విణ. కాచువాడు,
దాచువాడు
గోపాయనము. స. వి. కాచుట, దాచుట
గోపాయిక = గోపాయకుడు. రూ. గోపిక
గోపాయితము. స. విణ కాపాడబడినది,
దాచబడినది. వి. గోపనము
గోపాలము. స. వి. దాసరులు బిచ్చ
మెత్తుట కుపయుక్తమగు పదము
గోపాలమెత్తు. మి. అ. క్రి. బిచ్చమెత్తు
గోపాలుడు. స. వి. గొల్లవాడు, రాజు,
కృష్ణుడు, శివుడు. విణ. గోవులను గాచువాడు
గోపి. స. వి గొల్లది [నుండు
గోపించు. త. అ. క్రి. ప్రచ్ఛన్నముగా
గోపిక = గోపి
గోపీ. స. వి. కాపితాయి

గోపిచందనము. స. వి. ఒక దినుసు ముద్ద మన్ను. రూ. గోపీచందనము

గోపిత = గోపాయిత

గోపీతము. స. వి. ప్రభాతము, వేకువ

గోపీథము. స. వి. నీటిదొన

గోపు. త. వి. మూర్ఖుడు

గోపుడు. స. వి. గొల్లవాడు, రాజు, గోపులకధిపతి, అనేకగ్రామముల కధికారి. విణ. కాచువాడు, దాచువాడు, గోరక్షకుడు

గోపుచ్ఛము. స. వి. కోతి, కొండముచ్చు, వీరవిశేషము, ఆవులోక

గోపురము. స. వి. గవను, వాకిలి, దేవళము వాకిట మిసుల మెత్తగా కొన్ని అంత స్తులుగల పొడుగాటి కట్టడము,స్వర్గము

గోప్త. స. విణ. కాపాడువాడు, దాచేవాడు

గోప్యకుడు. స. వి. భృత్యుడు

గోప్యము. స. విణ. దాచదగినది, కాపాడదగినది

గోప్యుడు. స. విణ. డొడిగపువాడు, కావదగినవాడు, దాసీపుత్రుడు

గోప్రవేశము. స. వి. గోధూళి, సాయం సమయము [కలవాడు

గోమంతుడు. స. వి. గోవులకధిపతి,గోవులు

గోమతి. స. వి. నదీవిశేషము, కుందమాల

గోమయచ్ఛత్రము. స. వి. కుక్కగొడుగు

గోమయము. స. వి. ఆవుపేడ, ఆవుపేడ పిడుక

గోమాయువు. స. వి. నక్క [పిడుగు

గోమారి. దే. వి. పశువులకు. బట్టెడిచెక్క

గోమి. స. వి. గోవులకధిపతి, నక్క. విణ. గోవులుకలవాడు [బముచోపు

గోమించు. దే.స. క్రి. గోముచేయు, గారా

గోమిడి. దే. వి. ఒకానొకజాతిపూరేడుపిట్ట

గోము. దే. వి. శ్రమ మెఱుంగనితనము, సౌకుమార్యము, అందము, విశ్వాసము, గారాబము, పొగరు, విధము. విణ. సుందరము, సుకుమారము, బలిష్ఠము. విణ. మెత్తనిది

గోముఖము. స. వి. అలుకుట, వాద్యవిశేషము, సురంగవిశేషము, మొసలి, పంకరకొంకరయిల్లు

గోముఖవ్యాఘ్రము. స. వి. పైకి గోవు ముఖము కలిగి లోపల వ్యాఘ్రస్వభావము గలవాడు

గోమేదకము = గోమేధికము. రూ - లు

గోమేదము, గోమేదికము [యజ్ఞము

గోమేధము. స. వి. గోవులనుచంపిచేయు

గోమేధికము. స. వి. పసుపువన్నెగల రత్న విశేషము

గోయి. దే. వి. పల్లము, గొయ్యి

గోర. త. వి. గోరువంకపిట్ట

గోరంక. త. వి. గోరువంక

గోరంకువు. స. వి. గోరువంకపిట్ట. విణ. దిగమొలవాడు, బట్టువాడు

గోరంట. దే. వి. గుడము, చెల్లము

గోరంట. త. వి. కురంటకము, మైద† గోరంటాకు నూటి పెట్టుకొనఁగా గలిగిన యెఱుపు

గోరక్షము.స.వి. పసులఁగాచుట,సారింజ†

గోరగించు. త. అ. క్రి. భయంకరముగు

గోరగింక. త. వి. భయంకరత్వము, ఘోరత

గోరడి. త. వి. నఖక్షతము, గోటిగొక్కు

గోరణము. స. వి. ప్రయుక్తము, పట్టుదల

గోరతనము దే. వి దొప్పము. చెడునడత

గోరప. దే. వి. గట్టిమ్రోత, అంతు

గోరపడు. త. అ. క్రి. రోతపడు,బాధపడు

గోరము. దే. వి. ఆపద, రోఁత, దేహము యొక్క అస్వాస్థ్యము, దారుణ కృత్యము, పోరు. విణ. రోఁత గలది, భయంకరము

గోరవంక = గొరవంక

గోరసము. స. వి. పెరుగు, మజ్జిగ, పాలు

గోరాటి. స. వి గోరువంక, కారిక

గోరి. అవ్య. దే వి. మృతునిచిహ్నముగా కట్టిన సమాధి

గోరించు. దే. ఆ. క్రి. ఎగయు, ఎదురొత్తు

గోరింపు. దే. వి. ఎగపు, ఎగయుట

గోరింపుబంతులు. దే. వి. బ. బాలక్రీడా విశేషము [చంపు

గోరింపులాడు. దే. స. క్రి. ఎగురగొట్టు,

గోరీ. దే. వి. సమాధి, శవమును పూడ్చి పైనకట్టిన కట్టడము

గోరు. త. వి. ఔ. నఖము, అల్పము, కంటిమీటు ప్రతినఖము, అరటిపువ్వు లోని వృత్తాంశము, గడ్డగోరు, చోరుని సాధనములలో నొకటి. విణ. అల్పము, చిన్న, పరిపూర్ణముకానిది

గోరుగల్లు. ద్వ. వి. ఔ. మంగలి గోళ్లు తీసెడి యినుపపలాక, నఖోత్కాటిని

గోరుగాలము. ద్వ. వి. ఒకవిధమగు గాలము

గోరుగొండి. దే. వి. గోరుగల్లు. రూ. గోర్గొండి [చిక్కుడు

గోరుచిక్కుడు. ద్వ. వి. చిన్నదినుసు

గోరుచీకణము. ద్వ. వి. గోటిపరి కొన యందు వంపుగల యంత్రి [గోర్పు

గోరుచు దే. స. క్రి. బంతినిగొట్టు. రూ.

గోరుచుట్టు. ద్వ. వి. గోటిచుట్టులేచెడు పుండు, ఒకదినసుగడ్డ రూ. గోర్చుట్టు

గోర్కడము. త వి. వల్లక-బళి. రూ. గోర్వడము

గోరుపు. దే. వి. గోర్పుట

గోరుపులాడు. దే. స. క్రి. పుట్టచెండ్లాడు, ఎగురవేయు, ఎగురగొట్టు

గోరువంక. త. వి. కారికపక్షి

గోరువెచ్చ. ద్వ. వి. నులివెచ్చన

గోరొత్తు. ద్వ. వి. నఖఘాతము

గోరోచన. స. వి. గోరోజనము [దళము

గోరోచనము. స. వి. వారిణాశము, అరి

గోరోజనము. త. వి. ఆవులకడుపులో నుండి యెత్తెడి యొకవస్తువు

గోర్చు = గోరుచు, బంతియొగురగొట్టు

గోర్వము. స. వి. తలమెదడు

గోర్వడము. త. వి. కంబళి

గోర్విళ్లు. దే. వి. బ. గోరింపులు, బంతులాట

గోర్విళ్లాడు. దే. ఆ. క్రి. పుట్టచెండ్లాడు, ఎగురవేయు [నాగయఁజేయు

గోర్విళ్లార్చు. దే. స. క్రి. చెండువలె

గోర్వంక. త. వి. గోరువంక

గోవజేము. త. వి. గోరోజనము

గోల. దే. వి. ముగ్ధుఁడు, ముగ్ధ, గొప్పయైన యార్తధ్వని, స్త్రీ, అనుభవములేమి, కలకలము. విణ. ముగ్ధుఁడు, ముద్దరాలు

గోల. స. వి. కాఁగు, మణిసిల, గోదావరి, చెలికత్తె, చెండు, గోళీ

గోలకము. స. వి. కాఁగు, గోళీ

గోలత్తిక. స.వి. ఆఁడుమందపిచ్చిక, ఆఁడు కాటుకపిట్ట

గోలపెట్టు. దే. ఆ. క్రి. మొఱపెట్టు

గోలాంగూలము. స. వి. కొండముచ్చు. కోతి. రూ. గోలాంగులము

గోలాకు. దే. వి. ఆపద, కలవరము

గోలి. త. వి. కొండముచ్చు

గోలికాఁడు = గోలి

గోలించు. దే. స. క్రి. చేమురుపోనివేఁచు

గోలివాము. సం. వి. మొక్క-పుఁజెట్టు†
గోలీ. త. వి. బాలురాడుకొను చిన్న తాటియుండ
గోలీకాయ. ద్వ. వి. గోలీ
గోలీధము. సం. వి. మొక్క-పుఁజెట్టు†
గోలు. దే. వి. పేముబొద్దునకు ప్రక్క-నేర్పఁజెరు సన్నని పేముబొద్దు, వీడ్కుధ్వని [న్యనుకరణము
గోలుగోలు. దే. వి. వీడ్కుటయందగు ధ్వ
గోలుపించు. దే. అ. క్రి. పులికూయు
గోలెము. త. వి. కాఁగు, బాన
గోలోమి. సం. వి. తెల్లగతిక†, వస †, వేశ్య
గోల్గోలు. దే. వి. గోలుగోలు
గోవ. దే. వి. యూపనమా, గురుపోతు. విణ. మనోజ్ఞము, దుష్టము
గోవందని = గోవందిని
గోవందిని. సం. వి. స్రేంకణపుఁజెట్టు†
గోవణము. త. వి. కోటినము
గోవతనము. ద్వ. వి. చెడ్డకనము
గోవత్సము. సం. వి. అవుదూడ
గోవమొలకాడు. దే. వి. మగవాని మొల నూలు, శృంఖలము
గోవళ. సం. వి. గొడ్డావు [విటుఁడు
గోవాఁడు. దే. విణ. యూపనముగలవాఁడు,
గోవావు. దే. విణ. సాధువుకానియావు
గోవాళులు. దే. వి. బ. యూపనవంతుఁడు, యూపనవంతులు, విటుఁడు. రూ గోవార్లు
గోవిందుఁడు. సం. వి. కృష్ణుఁడు, గోవుల కధిపతి, బృహస్పతి
గోవిట్టు. సం. వి. గోమయము, అవుపే ద
గోవు. సం. వి. అవు, కన్ను, దిక్కు, బాణ ము, నారి, భూమి, వాక్కు, రోమము, ఎద్దు, ఉదకము, కిరణము, గట్టిము, స్వర్గము, చంద్రుఁడు, వజ్రాయుధము
గోవులు. సం. వి. బ. వీర్లు [గోవృషధము
గోవృషము. సం. వి. ఆఁబోతు. రూ.
గోశీర్షము. సం.వి. పసుపువన్నెగల చందనము
గోశ్రేణి. సం. వి. తంగేడు
గోషా. హిం. వి. ఘోషా, అంతఃపురము
గోష్ఠము. సం. వి. గోవులమందయుండు చోటు, పసులసాల
గోష్ఠశ్వుఁడు. సం. వి. తాముండెడుచోట నుండుకొని పరులను ద్వేషించువాఁడు
గోష్ఠి. సం. వి. సభ, వల్లాపము, సంఘము, ఒక్కయంకములో ముగియు రూపక విశేషము
గోష్పదము. సం. వి. గోవుయొక్క అడుగు కొలది, గోవుగొనెచే నేర్పడినగుంట, గోవులు తిరిగెడు చోటు
గోసంఖ్యుఁడు. సం. వి. గొల్లవాఁడు
గోసఁగి. త. వి. మాదిగవాఁడు, ఆతతాయి, గురుభార్య నపహరించినవాఁడు. రూ. గోసంగి
గోసడుచు. దే. స. క్రి. నిందించు, లిట్టు
గోసన. త. వి. చాటించుట, ప్రకటనము, గోల [మెచ్చు
గోసనపుచ్చు. ద్వ. స. క్రి. చాటించు,
గోసము. సం. వి. బోళము, వేకువ
గోసర్గము. సం. వి. ప్రభాతము. ఆవులను (మేకఁకు) విడుచువేళ, వేకువ
గోసు. త వి. ఆపదూఱు, దూఱు, దోషము, గర్వము [కీర్తించు
గోసెక్కించు. ద్వ. స. క్రి. మెచ్చు,
గోసెక్కు. ద్వ. అ క్రి. మెచ్చగను, గోరంతలు కొండంతలగను, దోషారోపణ మగు [అవుయొక్కచన్ను
గోస్తనము. సం. వి. నలువదిపూపలపరిమా,
గోస్తని. సం. వి. ద్రాక్షతెట్టు†. నదీవిశేషము

గోష్ఠానకము. స. వి. గోవులుండెడుచోటు
గోస్వామి. స. వి. గోవుల కొడయుడు, జితేంద్రియుడు,(నాట్యపరిభాషలో) రాజకుమారుడు
గోహత్య. స. వి. ఆవును చంపుట
గోహరి. దే. వి. పరాక్రమము
గోహరీతకి. స. వి. మారేడు†
గోళకుడు. స. వి. విధవకు అంతుమగని యందుఁ బుట్టినకొడుకు. రూ. గోళుడు
గోళము. స. వి. గుండ్రనిది, (భూమ్యాది) మండలము, గోళీ, బాలెంకదోళము
గోళి. త. వి. కూరాకుదినుసు†
గోళ్లకులికంటు. ద్వ. వి. స్త్రీకంఠభూషావిశేషము [మము
గోళ్లగొండ్లు. ద్వ. వి. బ. తృణధాన్యవిశే

గౌ

గౌంజికుడు. స. వి. కంసాలి, విశ్వకర్మ
గౌండ్లవాడు. త. వి. గవుండ్లవాడు
గౌడు. త. వి. సారాయమ్మువాడు, కాపువారిపట్టపుపేరు. రూ. గవుడు
గౌడ. స. వి. ఒకానొకస్త్రీరాగము
గౌడము. స. వి. ఒకానొకదేశము. రూ. గౌళము, మిఠాయి
గౌడసరము. ద్వ. వి. హస్తభూషావిశేషము, పెంపరము. రూ. గవుడసరము
గోడి. స. వి. పద్యములయొక్క యొకరీతి, ఒకానొకస్త్రీరాగము
గౌడికము. ప. వి. చెల్లపుసారాయి,చెలుకు†. విణ. చెల్లముతో చేయఁబడినది
గౌడిగేదె. దే. వి. జుట్టికొమ్ములబఱ్ఱె
గౌడు. దే. వి. వినుఁగు
గౌణము. స. విణ. అముఖ్యము, కొఱ కారికము, గుణసంబంధమైనది
గౌణికము. స. విణ. గుణములఁగలది, త్రిగుణములకు సంబంధించినది, అముఖ్యము
గౌణ్యము. స. వి. అప్రాధాన్యము
గౌతమి. స. వి. గోదావరీనది, గోమతీనది, గౌతమన్యాయశాస్త్రము, బుద్ధబోధ, పసుపు, గోరోజనము
గౌతముఁడు. స. వి. ఒకానొక మునిజనుఁడు, శతానందుఁడు, భరద్వాజమహర్షి, కృపాచార్యుఁడు
గౌద. దే. వి. చెంప, గవుద, చుబుకము
గౌదకట్టు. దే. వి. చెంపలనుమూసికట్టుట, అట్లుకట్టినకట్టు
గౌధారము. స. వి. ఉడుముయొక్కపిల్ల
గౌధూమీనము. స. వి. గోధుమలుపండుపాలము
గౌధేయము. స. వి. ఉడుముయొక్కపిల్ల
గౌధేరము = గౌధారము
గౌపికుడు. స. వి. గొల్లదానికొడుకు
గౌపుచ్ఛము. స. విణ. ఆవుతోకవంటిది
గౌర. దే. వి. చేవగరి, వర్తకుడు.రూ.గవుర
గౌరము. స.వి. తెల్లవాలం†, కింజల్కము, తెలుపు, పసుపు, ఎఱుపు, ఒకానొక జాతిమృగము, బంగారు, కుంకుమపువ్వు. విణ. ఎఱ్ఱనిది, తెల్లనిది, స్వచ్ఛమైనది, పసుపుపచ్చనిది
గౌరవము. స. వి. గొప్పతనము, భారము, మర్యాద, అర్థగాంభీర్యము, ముఖ్యత. విణ. గురుసంబంధమైనది
గౌరవించు. స. స. క్రి. గొప్పఁజేయు, మన్ననచేయు
గౌరవితము. స. విణ. గౌరవింపఁబడినది

గౌరి. స. వి. పార్వతి, హిమవర్తాడని కన్య, ఎనిమిదేండ్లపిల్ల, భూమి, పసుపు, గోరోజనము, తులసి†, వాక్కు, సువర్ణకదళి†, ఒకానొకరాగము

గౌరిజము. స. వి. అభ్రకము

గౌరు. దే. వి. పిసుగు, పెద్దబాతు, కపటము. రూ. గవురు

గౌరుడు. స. వి. చంద్రుడు, బ్రహ్మ

గౌరుకాకి. ద్వ. వి. బొంతకాకి

గౌరుతల్పికుడు. స. వి. గురుభార్యను పొందినవాడు

గౌలహరికుడు. స. వి. గోలహరణములను ఎత్తిగిసవాడు [గవ్వలు

గౌలం. దే. వి. దుర్గంధము, గంధము. రూ.

గౌలేయకము. స. వి. కారుపోక

గౌష్ఠీనము. స. వి. అంతఃపుమందు గోవుల మంద యుండ్నచోటు

గౌసెన. త. వి. పీడె మొదలగు వానిమోది యెుఱ, గలీబు. రూ. గవుసెన

గౌళ. దే. వి. ఒకానొకజాతి. విణ. కఠిన మైనది, బిగ్గఱయైనది [రూ. గవుళి

గౌళి. దే. వి. శకునములు చెప్పెడులల్లి.

గ్ర

గ్రంథకర్త. స. వి. గ్రంథమునుచేసినవాడు

గ్రంథకుటి. స. వి. గ్రంథములు వ్రాసెడి గది, గ్రంథాలయము

గ్రంథన. స. వి. తూర్పు, రచన, మాలిక లను గ్రుచ్చుట

గ్రంథనము. స. వి. రచన, తూర్పు

గ్రంథము. సువి. కావ్యము, ధనము, మూప్పదిరెండు తఱగరముల శ్లోకము-అనుష్టుప్పు, పుస్తకము, మాలికాదులు గ్రుచ్చుట

గ్రంథసాంగుడు. స. విణ. మేధావంతుడు, అధికప్రసంగి

గ్రంథి. స. వి. కంతి, గనుపు, ముడి, బట్ట కొంగునముడివేయఁబడిన ధనము, కీలు, గండివనము†, గ్రంథపాతకుడు

గ్రంథిక. స. వి. కట్లపీఁగ†, వెదురుమొలక

గ్రంథికము. స. వి. పిప్పలివేరు, గుగ్గిలపుఁ బెట్టు†, గండివనము†, కకేరము

గ్రంథికుడు. స. వి. జోస్యుడు, సవాదేవుడు [కాది)

గ్రంథితము. స. విణ. కూర్పఁబడినది (మాలి

గ్రంథిపర్ణము. స. వి. పచ్చేరు†, మాచిపత్రి†, గండివనము†

గ్రంథిలము. స. వి. ములువెలఁగచెట్టు†, వెఱంతరు†, పిప్పలివేరు, అల్లము†. విణ. గనుపులు గలది

గ్రంది. త. వి. ద్వారబంధములోనగువాని నిలువులయందు బిగఁగొట్టిన మొలలకు తగిలించెడు తలుపులయందలి యినుప పట్టె (గ్రంథి అనివాడుక) [పడు

గ్రక్కడలు. దే. అ. క్రి. మిక్కిలిభీతి

గ్రక్కతిల్లు. దే. అ. క్రి. బెదరు, వణఁకు. రూ. గ్రక్కటిలు

గ్రక్కదలు. దే. అ. క్రి. మిక్కిలి కదలు, తూలు, పాడగు

గ్రక్కన. దే. క్రి. విణ. ద్రుం. శీఘ్రముగ

గ్రక్కిలు = గ్రక్కతిలు

గ్రక్కున = గ్రక్కన, మిక్కిలిగా

గ్రగ్గులకాఁడు. దే. విణ. పళాయింతుఁడు

గ్రచ్చు. దే. వి. గచ్చుచెట్టు†

గ్రచ్చుకాయలు. దే. వి. బం. బాలక్రీడావిశేషము. రూ. గచ్చకాయలు

గ్రచ్చు. త. విణ. వర్ణలోపముగాని పద లోపముగాని కలిగినది

గ్రథనము. స. వి. తూర్పుట, గ్రుచ్చుట, గడ్డకట్టుట

గ్రథితము. స. విణ. (గ్రంథాది) తూర్పఁబడినది, (మాలికాది) గ్రుచ్చఁబడినది, (రక్తాదులు) గడ్డకట్టుట

గ్రద్ద. త. వి. గద్ద, గృధ్రము. దే. వి. విధము, రీతి

గ్రద్దగోరు. త. వి. చోరసాధనవిశేషము, చిన్న ఇత్తడి గొళ్ళెము, మల్లసాధన విశేషము

గ్రద్దన. దే. క్రి. విణ. ద్రు. తీసుమఁగ

గ్రద్దన = గ్రద్దన. రూ. గ్రద్దున

గ్రసనము. స. వి. మ్రింగుట, కబళము, తినుట, పట్టుకొనుట

గ్రసించు. స. స. క్రి. కవ్వు, తిను, మ్రింగు, అంతరము చేసికొను. రూ. గ్రసియించు

గ్రసిష్ణువు. స. విణ. తినువాఁడు, మ్రింగువాఁడు

గ్రస్తము. స. విణ. తినఁబడినది, మ్రింగఁబడినది, పట్టుకొనఁబడినది, లొంగఁదీయఁబడినది, రోగగ్రస్తదేహము, గ్రహణము కలిగినది, వర్ణలోపముగాని పదలోపముగాని కలిగినది (మాట)

గ్రస్తి = గ్రసనము

గ్రహకుఁడు. స. విణ. చెఱసాలలో నున్నవాఁడు

గ్రహగ్రస్తము. స. విణ. దయ్యముపట్టినది

గ్రహచారము. స. వి దురదృష్టము, గ్రహములసంచారము

గ్రహణము. స. వి. రాహువు సూర్యచంద్రులనుబట్టుట, గ్రహించుట, ఆదరించుట, చేయి, బుద్ధి, చెఱనిడినస్థానము, శబ్దము, ఇంద్రియము, బుద్ధి

గ్రహణి. స. వి. అతిసారరోగము, ఒకానొకజాడి

గ్రహణీయము. స. విణ. గ్రహింపఁదగినది

గ్రహణీహారము. స. వి. గ్రహణిని బోఁగొట్టునది, లవంగము

గ్రహనేమి. స. వి. చంద్రుఁడు

గ్రహపతి. స. వి. సూర్యుఁడు, జిల్లేడు† చంద్రుఁడు

గ్రహము. స. వి. సూర్యాదిగ్రహము, గ్రహించుట, అనుగ్రహము, ఆగ్రహము, చెఱ, గ్రహణము, యుద్ధప్రయత్నము, పట్టుకొనుట, అంగీకరించుట, దొంగిలించుట, చెప్పుట, ఒకపిశాచము, పట్టుదల, ఇల్లు, తెడ్డు, రాహువు, తొమ్మిదియనుసంఖ్య

గ్రహయాయువు. స. విణ. గ్రహించువాఁడు

గ్రహరాజు. స. వి. సూర్యుఁడు, చంద్రుఁడు

గ్రహించు. స. స. క్రి. కైకొను, తీసికొను

గ్రహియించు = గ్రహించు

గ్రహీతృఁడు. స. విణ. గ్రహించువాఁడు

గ్రహీత = గ్రహీతృఁడు

గ్రహీనుఁడు. స. విణ. గాలిసోఁకినవాఁడు

గ్రా

గ్రాంథికము. స. వి. గ్రంథమునందలిది

గ్రాంథికుఁడు. స. వి. జ్యోతిష్కుఁడు

గ్రాఁజు. దే. వి. ఒకానొకచెట్టు†

గ్రాదు. దే. వి. కదుము, బొప్పి, గాయము

గ్రామంగమి. స. విణ. మార్గస్థుఁడు

గ్రామకుఁడు. స. వి. పల్లెటూరివాఁడు

గ్రామటిక. స. వి. పల్లెటూరు, చిన్నగ్రామము

గ్రామణి. స. వి. మంగలి, వేశ్య, నీలి†

గ్రామాధిపతి. విణ. ముఖ్యుఁడు

గ్రామణ్యము. స. వి. గ్రామాధికారము, గర్వము

గ్రామత. సం. వి. గ్రామములసమూహము
గ్రామతక్షుడు. సం. వి. గ్రామమున కధీశుఁ డైన వడ్లంగి
గ్రామము. సం. వి. ఊరు, షడ్జాదిస్వరము, సమూహము, మైథునము
గ్రామముఖి. మి. వి. గ్రామాధికారిత్వము
గ్రామమృగము. సం. వి. కుక్క
గ్రామసింహము. సం. వి. కుక్క
గ్రామస్థుడు. సం. వి. గ్రామమందు కాఁపుర మున్నవాఁడు, పల్లెటూరివాఁడు [మేర
గ్రామాంతకము. సం. వి. మాలపల్లె, ఊరిబాలి
గ్రామాటిక. సం. వి. పనికిమాలినయూరు
గ్రామి. సం. విణ. గ్రామములకలవాఁడు, గ్రామాధిపతి, గ్రామవాసి, స్త్రీలంపటుఁడు
గ్రామికము. సం.విణ. పల్లెటూరిసంబంధమైనది
గ్రామికుడు. సం. వి. గ్రామాధికారి, పల్లె టూరివాఁడు [కూర†. విణ. ఊరిది
గ్రామిణ. సం.విణ.నీలిచెట్టు, వేశ్య, పాలంకి
గ్రామిణము. సం. వి. కుక్క, కాకి, ఊరఁ బంది. విణ. ఊరిలోనున్నది, నాగరికత లేనిది
గ్రామీయము.సం.విణ. గ్రామసంబంధమైనది
గ్రామీయుఁడు. సం. వి. పల్లెటూరివాఁడు
గ్రామేయి. సం. వి. లంజ, వేశ్య
గ్రామ్యధర్మము సం.వి.సురకము, సంభోగము
గ్రామ్యకరటి. సం. వి. బూడిదగుమ్మడి†
గ్రామ్యకర్మము. సం. వి. మైథునము, రతి
గ్రామ్యధర్మము = గ్రామ్యకర్మము
గ్రామ్యము. సం. వి. శబ్దదోషములలో నొకటి, అసభ్యమైనమాట, పామరము గ్రామమందలి పశువు, రతి. విణ. గ్రామమునందున్నది, మూర్ఖము, అపభ్రంశము
గ్రామ్యవల్లభ. సం. వి. వేశ్య
గ్రామ్యవాది. సం. విణ. అసభ్యశబ్దములు మాటలాడువాఁడు, అసభ్యభాషి
గ్రామ్యసుఖము. సం. వి. సంభోగము
గ్రామ్యాశ్వము. సం. వి. గాడిద
గ్రాపము. సం. వి. కొండ, తాఁబు. మేఘము
గ్రాసము. సం. వి. కబళము, గడ్డి, ఆహారము, సూర్యచంద్రులలోని గ్రహణము పట్టినభాగము, మ్రింగుట, గ్రహణము
గ్రాహకము సం.వి. డేగ. విణ. గ్రహించునది
గ్రాహకత్వము. సం. విణ. తెలిసికొనుశక్తి
గ్రాహకుడు. సం. వి. కొనువాఁడు, పాములవాఁడు
గ్రాహము. సం.వి. గ్రహించుట, చెఱ, ఒకానొకనీరుపాము, మొసలి, ఆగ్రహము
గ్రాహి. సం.వి. వెలఁగచెట్టు† విణ. గ్రహించువాఁడు
గ్రాహించు సం.స. క్రి. స్వీకరించు, ముట్టు

గ్రి

గ్రిక్కర. దే. వి. డోకు
గ్రిక్కొను. దే. స. క్రి. వేష్టించు

గ్రీ

గ్రీవ. సం. వి. మెడ, మెడవరము [వాఁడు
గ్రీవి. సం. వి. లొట్టిపిట్ట. విణ. గ్రీవముకల
గ్రీష్మము. సం. వి. లొద్దుగచెట్టు†, విరజాజి†
గ్రీష్మజ.సం.వి. రాచేయఁసిరిక, పుల్లయఁసిరిక
గ్రీష్మము. సం. వి. వేడిమి, వేసవికాలము. విణ. వేడిమికలది
గ్రీష్మి. సం. వి. నవమల్లిక

గ్రు

గ్రుంగుటగుట. దే. వి. (గుటగుట+గుటగుట) క్రాగుటయఁదగుధ్వనికుకరణము

గ్రుంక. త. వి. గుంట, పల్లము

గ్రుక్క. దే. వి. ఒకసారి మ్రింగుట, డోపిరి, ఒకసారి నోటఁబోసిొని మ్రింగఁదగి నంతజలము

గ్రుక్కగొను. దే. స. క్రి. మ్రింగు, త్రాగు

గ్రుక్కలుపెట్టు. దే. స. క్రి. త్రాగు

గ్రుక్కలుమ్రింగు. దే. స. క్రి. అపేక్ష పడు. అ. క్రి. సంకోచించు

గ్రుక్కిలి. దే. వి. గ్రుక్క

గ్రుక్కిళ్లుమ్రింగు. దే. స. క్రి. అ. క్రి. అపేక్ష పడు, సంకోచించు

గ్రుక్కు. దే. అ. క్రి. సంకోచించు, మాటలు మ్రింగు [నోకెత్తు

గ్రుక్కుమిక్కను. దే. అ. క్రి. మాటాడ

గ్రుక్కుమిక్కువను = గ్రుక్కుమిక్కను

గ్రుచ్చు. దే. అ. క్రి. నాటు. స. క్రి. నాటించు, తూర్చు, కాఁగిలించుకొను, చీల్చు, (మాలికాదులు) తూర్చు

గ్రుచ్చుకొను. దే. అ. క్రి. నాటు, లోనికిదిగు

గ్రుచ్చెత్తు. దే. స. క్రి. చేర్చు, కలుపు

గ్రుడ్డి. దే. విణ. అంధకుడు

గ్రుడ్డింగిలాయి. దే. వి. ఒకజాతిచేప

గ్రుడ్డికామంచి. దే. వి. గొడుగుగడ్డి, అతిచ్ఛత్రము

గ్రుడ్డికాను. దే. వి. చిల్లిగవ్వ

గ్రుడ్డికొక్కిరాయి. దే. వి. కోయష్టికము, చీకటికొక్కిర

గ్రుడ్డిగవ్వ = గ్రుడ్డికాను

గ్రుడ్డిదీపము. దే. వి. మినుకుమినుకుమను కాంతిహీనమగుదీపము

గ్రుడ్డివాటు. దే. వి. వైపరీత్యము

గ్రుడ్డిసేరము. ద్వం. వి. తెలివితక్కువసేరము

గ్రుడ్డివాటు. ద్వం. విణ. వైపరీత్యము, అప్రయత్నము

గ్రుడ్డివెన్నెల. దే. వి. కాంతిహీనమగు వెన్నెల

గ్రుడ్డు. దే. వి. కనుగ్రుడ్డు - తారక, పక్షి పాము మొ. వాని అండము, గ్రుడ్డితనము [జము

గ్రుడ్డుకానుపు. దే. వి. పాము, పక్షి, అండ

గ్రుడ్డెఱ్ఱ. దే. వి. కోపము [గలకూల

గ్రుడ్లగూబ. ద్వ. వి. ఘూకము, పెద్దగ్రుడ్లు

గ్రుద్దు. దే. స. క్రి. పిడికిటితో బలముగా గొట్టు, పొడుచు. వి. పిడికిటిపోటు

గ్రుద్దులాట. దే. వి. యుద్ధము, పోట్లాట, జగడము

గ్రుద్దులాడు. దే. అ. క్రి. ఒకరినొకరు గ్రుద్దుకొనుచు పోట్లాడు

గ్రుయ్యి. దే. స. గ్రుచ్చు, నాటు

గ్రువ్వ. దే. వి. గువ్వ, అడవిపావురము

గ్రె

గ్రెమ్ము. దే. స. క్రి. సాఁగఁజేయు

గ్రే

గ్రేటు. దే. వి. గద్దదకంఠసాధుకృతధ్వని

గ్రేణి. దే. వి. భువోవలయము

గ్రేణించు. దే. స. క్రి. భువోవలయంచేయు

గ్రై

గ్రైవము. స. వి. మెడనుగట్టెడు త్రాడు

గ్రైవేయకము. స. వి. కంఠభూషణము, మెడ్డనుబెట్టెడ్డుభగ

గ్రైవేయము. స. విణ. మెడయందున్నది (అలంకారాదికమైనది). వి. మెడను గట్టెడుత్రాడు

గ్రైష్మకము. వి. విణ. గ్రీష్మఋతువునందు పుట్టినది, గ్రీష్మఋతువునందు చల్లఁబడినది (విత్తు మొ.) గ్రీష్మమునందు చెల్లింపఁబడునది (ఋణము. మొ.) రూ. గ్రైష్మికము, గ్రీష్మకాలసంబంధమైనది (మైనది)

గ్రైష్మము. వి. విణ. గ్రీష్మకాలసంబంధ

గ్రైష్మి. వి. వి. విరజాజి†, నవమల్లిక†

గ్లౌ

గ్లౌచ్చు. దే. స. క్రి. గుడ్డలిలోనగువానితో పల్లముచేయు, త్రవ్వు, చీల్చు

గ్లౌప్పించు. దే. స. క్రి. త్రవ్వించు, గ్లౌచ్చు

గ్లౌప్పు. దే. అ. క్రి. పల్లమగు

గ్లౌయ్యు. దే. అ. క్రి. పల్లమగు

గ్ల

గ్లపనము. వి. వి. వాడిపోవుట, బడలిక, గ్లానికలిగించేట. విణ. గ్లానికలిగించునది

గ్లపితము. వి. విణ. గ్లానికలిగించునది

గ్లహము. వి. వి. ఆదమునందలి పందెము

గ్లా

గ్లానము. వి. వి. అలసట, రోగము, దైన్యము, వాడిపోవుట. విణ. రోగముచే దుర్బలమైనది, దీనతచెందినది, వాడిపోయినది

గ్లాని. వి. వి. శ్రమముచేతఁ గల్గిన దౌర్బల్యము, అసమర్థత, తెగులు, బడలిక, వోని, వాడుట

గ్లానుఁడు. వి. విణ. త్రెవులుగొంటు, చిక్కినవాఁడు, ఆలసినవాఁడు

గ్లాన్నువ = గ్లానుఁడు

గ్లో

గ్లో. వి. వి. కృష్ణపక్షమున తీఁగించువాఁడు, చంద్రుఁడు, కర్పూరము

గ్లౌ

గ్లౌ. వి. వి. చంద్రుఁడు, కర్పూరము

ఘు

ఘు. వి. ఒకయక్షరము, కంఠ్యములలో నొకటి. వి. గంట, ఘుర్ఘురధ్వని, మొలనూలు [కాలము, బీఱ

ఘుంట. వి. వి. గంట, రెండున్నఱ గడియల

ఘుంటాపథము. వి. వి. పదిబారల వెడల్పుగల రాజమార్గము, బాట, మల్లినాథవిరచితమైన కిరాతార్జునీయ కావ్యవ్యాఖ్య, నిస్సందేహమగు మార్గము

ఘుంటారవ. వి. వి. గిలగిచ్చిచెట్టు†

ఘుంటాలి. వి. వి. కోకిల†, బీఱ†

ఘుంటిక. వి. వి. చిన్నగంట, కొండనాలుక

ఘుంటువు. వి. వి. వీనుఁగునఁతుకట్టుగంట, ప్రకాపము

ఘుండము. వి. వి. తుమ్మెద

ఘుట. వి. వి. సమూహము, వీనుఁగులసమూహము, ఘుటనము, గోష్ఠి

ఘుటక్రియ. వి. వి. ఆంధ్రమున కొన్ని ధాతుజన్యరూపముల కనుప్రయుక్తమగు ధాతువు, అగు పోవు మొ. ఇది కొన్నియెడల నిరర్థకముగను కొన్నియెడల విశేషార్థకముగను నుండును. ఉదా. వెళ్లిపోయెను, రాకపోఁడు

ఘుటకము. వి. వి. ఘనస్థితి పూవులులేకయే కాయలుకాచు వృక్షాది

ఘుటకారుఁడు. వి. వి. ఘుమ్మరవాఁడు

ఘుటకుఁడు. స. విణ. ఘుటిల్లఁజేయువాఁడు
ఘుటచక్రము. స. వి. కుమ్మరవాని చక్రము
ఘుటదాసి. స. వి. విటీవిటులకు కార్చిడిస్త్రీ
ఘుటన. స. వి. కూర్పు, ప్రయత్నము, సాధించుట, కదలిక, విరోధము. రూ. ఘుటనము
ఘుటనము. స. వి. కూర్పు, ప్రయత్నము, సమాహారము, సంభారము
ఘుటము. స. వి. ఎళనీరుకాయ, కుండ, వికుఁగుపుంభస్థలము, పాడు నూయి, ఓపిరిలోనికిఁ దీసి నిలుపుట, దేహము, కుంభరాశి, పాడునూయి, గరగ, ఎసమతి డిగుమతులచోటు, శిఖరము
ఘుటయంత్రము. స. వి. నూలిగిరక, వితము
ఘుటాసి. స. వి. కార్కిటుఁడు
ఘుటస్ఫోటనము. స. వి. ఘుటశ్రాద్ధము
ఘుటాఘుటీలం. దే. విణ. బ. అధికులు, గొప్పవారు
ఘుటి. స. వి. చిన్నజోడి, గడియ, గడియలు లెలుపుట కుపయోగించు నీటి కుండ, కుంభరాశి
ఘుటించు. స. అ. క్రి. ఘుటిల్లు, కలుగు, బుచేయు, ఫలితముకలుగు. స. క్రి. కలిగించు, సంపాదించు
ఘుటిక. స. వి. ఇరువదిశాలంఘనిమిషముల కాలము, గడెమ్రాను, బలపము, కుండ
ఘుటికాసిద్ధి. ప వి. కళలఱువదిశాల్గింటిలో నొకటి
ఘుటికుఁడు. స. వి. నీట్లు లెచ్చేవాఁడు
ఘుటితము. స. వి. కూర్పఁబడినది, చేయఁబడినది, కటువైనది
ఘుటియించు = ఘుటించు
ఘుటిల్లు. స. అ. క్రి. కలుగు. రూ. ఘుటిల్లు
ఘుటీకారము. స. వి. గడియారము
ఘుటీకారుఁడు. స. వి. కుమ్మరవాఁడు
ఘుటీయంత్రము. స. వి. వితము, నీట్లచేఁ దెడు రాట్నము
ఘుట్టకుటి. స. వి. ఘాటీపాక, సుంకము వసూలుచేయుచోటు
ఘుట్టన. స. వి. గట్టించుట, కదుపుట, చలింపఁజేయుంట, ఒరయిక, ల్రదుపు దెరువు
ఘుట్టనము = ఘుట్టన
ఘుట్టము. ప వి. తీరము, సుంకము మొద లైనవి తీయుంచోటు, మెట్లుగలనీళ్ల రేవు, చిక్కుగలసంగతి, విషయము, చలింపఁజేయుట, రసవంతమగుపట్టు
ఘుట్టించు. స. స. క్రి. బొడుచు, ఉడుకు
ఘుట్టితము. స. విణ. గట్టింపఁబడినది, నిర్మింపఁబడినది, కదల్పఁబడినది
ఘుణంఘుణ = ఘుణఘుణ
ఘుణఘుణ. దే. వి. గంటమ్రోఁగుధ్వనికరణము. రూ. గణగణ
ఘుణిల్లు. దే. వి. ఘుణిల్లు, అంకెవేయుట, భూమ్యాదుల యెఱయిక మున్నగు వానియం దగు ధ్వని కనుకరణము
ఘనకాలము. స. వి. వర్షాకాలము
ఘనచ్ఛదము. స. వి. మేఘ†
ఘనపుష్పము. స. వి. ఉదకము
ఘనము. స. వి. తుంగము స్థై†, దిటపు, మబ్బు, కంచువాద్యము, విరివి, వినుగు పాదమునఁ బుట్టెడు మదము, శరీరము, కఫము, ఆర్ద్రకము, నృక్కాది మధ్య మూనము, కంచుతాళము మొదలైన వాద్యము, కరగరము, దెట్టుగట్టు, ఇనుపసుదియ, ఒక సంఖ్యను అసంఖ్యచేత గుణింపఁగా వచ్చులబ్ధమును మరల నామొదటి సంఖ్యచేత గుణింపఁగా వచ్చులబ్ధము,

వేఁపతనమం దొక నియమము, శాశ్వత్యము, సమూహమఁ. విణ. దట్టమైనది, గొప్పది, చొరశక్యముకానిది, గట్టిది, అధికమైనది

ఘనమూలమఁ. స. వి. సమానమైనమూఁడు సంఖ్యలు గుణింపఁగా వచ్చిన లబ్ధము నకు మూలము

ఘనరసము. స. వి. నీళ్లు, కర్పూరము, చెట్టు బంక, మజ్జిగ, కషాయము, చోఁగ†. విణ. చిక్కనిరసముగలది

ఘనవాతము. స. వి. నరకవిశేషము, మబ్బు మీఁదిగాలి

ఘనశ్రోణి. స. వి. భూమి

ఘనసారతరీవృ. స. వి. కర్పూరపరఁటి

ఘనసారము. స. వి. కర్పూరము, నీళ్లు

ఘనాగమము. స. వి. వర్షాకాలము

ఘనాఘనము. స. వి. కురియనట్టి మేఘము, హింసించునట్టి మదపుటేఁగు, తోలు మొగులు, పరస్పరఘర్షణము [శీలుఁడు

ఘనాఘనుఁడు. స. వి. ఇంద్రుఁడు, దాన

ఘనాత్యయము. స. వి. శరత్కాలము

ఘనాశ్రయము. స. వి. ఆకాశము

ఘనీభవించు. స. అ. క్రి. ముద్దకట్టు, కూడియుండు

ఘనీభూతము. స. విణ. గడ్డకట్టినది

ఘనుఁడు. స. విణ. గొప్పవాఁడు

ఘనోపలము. స. వి. వడగల్లు, కరక

ఘమ్మ = గమ్మ

ఘర్షట్టము. స. వి. తిరుగలి

ఘర్ఘర. స. వి. చిఱుగంట

ఘర్ఘరము. స. వి. గుడ్డగూబ, కొండదారి, వాకిలి, ఢోకనిప్ప, ధ్వని, తెఱ, నవ్వ, ఆనందము, ఒకానొకనదము

ఘర్ఘరి. స. వి. చిఱుగంట, వీణావిశేషము

ఘర్ఘరిక. స. వి. చిఱుగంట, ఒకానొకనది, పేలాలు, వాద్యవిశేషము. రూ. ఘర్ఘరి

ఘర్ఘరితము. స. వి. పండికూత

ఘర్మము. స. వి. ఎండ, వేడిమి, వేసంగికాలము, చెమట, ఊక్కు, వీనుగగండస్థలమందలిమదము

ఘర్షకము. స. విణ. ఒరయునది, తోమునది, మర్దించునది, స్పర్ధపడునది

ఘర్షకుఁడు. స. విణ. మెఱుఁగుపెట్టువాఁడు

ఘర్షణము. స. వి. ఒరయిక, రాయిడి, మర్దనము, తోముట, స్పర్ధ, వాగ్వివాదము. విణ. ఘర్షముచేయునది, ఘర్షణసాధనమైనది

ఘర్షము = ఘర్షణము, పౌత్రము

ఘర్షణాలము. న. వి. పౌత్రము, నూఁటెడిగుండు

ఘర్షించు. స. స క్రి. రాయిడిచేయు, ఒరపెట్టు, కసరు, చదునుచేయు

ఘర్షితము. స. విణ. ఘర్షణముకలది, ఘర్షించఁబడినది

ఘల్లు. దే. వి. మువ్వలు మొదలగువాని ధ్వనికనుకరణము, సింహము మొదలగువాని యఱుపున కనుకరణము

ఘస్మరుఁడు. స. వి. తిండిపోఁతు, నాశకుఁడు

ఘస్రము. స. వి. దినము. విణ. నొప్పించునది

ఘస్రుఁడు. స. విణ. హింసించువాఁడు

ఘళ. దే. వి. తరంగాది ధ్వని కనుకరణము

ఘట్టు. దే. వి. ఘళ్ ఘళ్ అనుధ్వని

ఘా

ఘంటికము. స. వి. ఉమ్మెత్త†

ఘంటికుఁడు. స. వి. వేకువను రాజులను నిద్రమేల్కొనిపెడువాఁడు, బోధకుఁడు, గంటవాయించువాఁడు

ఘూటు. స. వి. పెదతల (ముచ్చిలిగుంట అనియం) [మొ. తిరుగుప్రదేశము
ఘూటమం. స. వి. ఘూట, ఘుట్టము, గోవు
ఘూటించు. స. ఆ. క్రి. చెలరేగు
ఘూటీపాక. దే. వి. సుంకము వసూలు చేయఁచోటు [వాఁడు, చంపువాఁడు
ఘూతకుఁడు. స. విణ. నాశముచేయు
ఘూతనము. స వి. చేపుట, చంపించుట. విణ. చంపునది, చంపించునది
ఘూతము. స. వి. దెబ్బ, బాణము, హత్య, చంపుట, శక్తి, గుణించేట (గణిత), గుణింపఁగావచ్చు లబ్ధము, దోషిడి. విణ. అశుధ్ధమైనది
ఘూతి. స. వి. పక్షులనుపట్టు వల. విణ. చంపినవాఁడు
ఘూతించు. స, స. క్రి. చంపు
ఘూతిని. స. విణ. చంపునట్టిది
ఘూతుకము. స. విణ. హాని చేయఁనది, క్రూరమైనది [నొప్పించువాఁడు
ఘూతుకుఁడు. స. విణ. చంపువాఁడు,
ఘూఘ్యము. స విణ. చంపఁదగినది, గుణింపఁదగినది [ఘూరము
ఘూరం. స. వి. పేచనము, తడుపుము. రూ.
ఘూరిక. స. వి. గారె, భక్ష్యవిశేషము, ఘూసము
ఘూసకూటము. స. వి. గడ్డిమేటి
ఘూసము. స. వి. లేతపచ్చిక, కబళము
ఘూసి. స. వి. అగ్ని, ధూమకేతువు
ఘూసికుఁడు. స. వి. గుట్టమునకు గడ్డి తెచ్చువాఁడు

ఘృ

ఘీరాయించు. దే. స. క్రి. ముట్టడించు, దండెత్తు

ఘ్మీ

ఘ్మీంకరించు. స.ఆ. క్రి. ఘ్మీంకారముచేయు, విసుఁగుకూయు
ఘ్మీంకారము. స. వి. విసుఁగుగీఁక
ఘ్మీంకృతి = ఘ్మీంకారము

ఘ్ను

ఘ్నంటము. స. వి. చీలమండ. రూ. ఘుటము
ఘ్నటికము. స. వి. ఏఱుపిడక
ఘ్నండము. స. వి. తుమ్మెద [కరణము
ఘ్నక్క. దే. ని. ఘూకధ్వనియందగు నను
ఘ్నటఘ్నట. దే. వి. గ్రొచ్చుటయందగు ధ్వనికనుకరణము
ఘ్నటము. స.వి. ఘుటిక, చీలమండ [ఁడ
ఘ్నటిక. స. వి. చీలమండ, మాత్ర, చిన్న
ఘ్నణము. స. వి. మానుతోలుచు పురుగు, నుసిపురుగు
ఘ్నణాక్షరన్యాయము. స.వి. న్యాయమందుఁ బురుగుతొలవఁగా నేర్పడినయక్షరము యొక్క న్యాయము
ఘ్నమఘ్నమ. దే. వి. ఇువాసన వ్యాపించుట యందు, శంఖమూయఁటయం దగు ధ్వనికి ననుకరణము
ఘ్నమ్మ = గుమ్మ
ఘ్నర్ఘ్నర స. వి. పందియఱుపు. రూ. ఘుర్ఘురి
ఘ్నర్ఘ్నరము. స. వి పందికూత, నారికుఱుపు
ఘ్నర్ఘ్నరించు. స. ఆ. క్రి. పందికూయు
ఘ్నర్మ్మరము. స. వి. కుమ్మరపురుగు
ఘ్నషము. స. విణ. ఘోషించునది
ఘ్నషితము. స. విణ. ప్రకటింపఁబడినది, ఘోషింపఁబడినది [బడినది
ఘ్నస్మము. స. విణ. చోటింపఁబడినది, పేనఁ
ఘ్నస్మణము. స. వి. కుంకుమపువ్వు

ఘూ

ఘూకము. సం. వి. గుడ్లగూబ

ఘూకారి. సం. వి. కాకి [రాలిదేశము

ఘూర్జరము. సం. వి. ఒకానొకదేశము, గుజ

ఘూర్జరి. సం. వి. ఘూర్జరదేశస్త్రీ, ఒకా నొకరాగము [కదలుట, కుదికిపాటు

ఘూర్ణన. సం. వి. తిరుగుడు, భ్రమణము,

ఘూర్ణనము = ఘూర్ణన

ఘూర్ణము. సం. వి. తిరుగుట, కదలుట.విణ. భ్రమణముచేయునది, కునికిపడునది

ఘూర్ణితము. సం. విణ. తిరుగుపడినది, భ్రమణము చేసినది

ఘూర్ణిల్లు. సం. విణ. తిరుగుడు, మ్రోగు, కలగుడువడు

ఘృ

ఘృణ. సం. వి. కనికరము, రోత

ఘృణము. సం. వి. వేడి, ఎండ, పగలు

ఘృణాళుడు. సం. విణ. దయగలవాడు. రూ. ఘృణాళువు

ఘృణి. సం. వి. కిరణము, వెలుగు, జ్వాల, అల, గ్రీష్మము, పగలు

ఘృతకోశాకి. సం. వి. వెలిబీఱచెట్టు†

ఘృతము. సం. వి. నెయ్యి, నీరు. విణ. వెలిగినది, తడుపబడినది

ఘృతాంకము. సం. వి. పాలవడ్డి

ఘృతాచి. సం. విణ. చేమరుగలది, నీళ్లుగలది, ప్రకాశమైనది. వి. రాత్రి, ఒకానొక అప్సరస్త్రీ

ఘృతేళి. సం. వి. ఎఱ్ఱచీమ, గబ్బిలము

ఘృతోదము. సం. వి. పాలసముద్రము

ఘృష్టకము. సం. వి. కొగిలింత

ఘృష్టము. సం. విణ. రాయబడినది, మెఱుగు పెట్టబడినది

ఘృష్టి. సం. వి. బంది, కిరణము, రాయిడి, పోటీ, జ్ఞప్తి. ఉదాహరణము, పాచి తీగ†

ఘృష్టిల. సం. వి. కోలపాన్న†

ఘో

ఘోంటం. సం. వి. పోకచెట్టు

ఘోటకము. సం. వి. గుఱ్ఱము.రూ.ఘోటము

ఘోటకారి. సం. వి. గుఱ్ఱముల శత్రువు, మహిషము, గన్నేరు†

ఘోటజటి. సం. వి. గొట్టెవెట్టు

ఘోటిక. సం. వి. ఆడుగుఱ్ఱము, గోడిగ. రూ. ఘోటి

ఘోటించు. సం. అ. క్రి. యథేచ్ఛగా సంచరించు. సం. క్రి. ఊంచు, అటు నిటు కదల్చు

ఘోట్టాణము. సం. వి. ఒకానొకదేశము, ఆదేశమందలి గుఱ్ఱము

ఘోణ. సం. వి. ముక్కు, నాసిక

ఘోణి. సం. వి. పంది, వీనికదోమ

ఘోర. సం. వి. రాత్రి, డావరడంగి†

ఘోరదర్శనము. సం. వి. పులి, గుడ్లగూబ. విణ. చూచుటకు భయంకరమైనది

ఘోరము. సం. వి. నక్క, విషము, భయానకరసము. విణ. భయంకరము

ఘోరరాసనము. సం. వి. నక్క. విణ. ఘోరమగుధ్వనికలది [కరుడు

ఘోరుడు. సం. వి. శివుడు. విణ. భయం

ఘోలము. సం. వి. నీళ్లుకలియని మజ్జిగ

ఘోలి. సం. వి. ఒకదినుసుకూరాకు†, గోళి

ఘోష. సం. వి. పదాపమొక్క†, కర్కటశృంగి†, ధ్వని

ఘోషకము. సం. వి. చేదుబీఱ†

ఘోషకుడు. స. వి. గంటవాయించే వాడు, అణచేవాడు, చాటించే వాడు

ఘోషణ. స. వి. చాటించేట, ధ్వని

ఘోషణము. స. వి. ప్రకటనము, ధ్వని

ఘోషము. స. వి. గొల్లపల్లె, ఆవులమంద, ఊఱుము, చేదుబీఱ, ప్రకటనము, వదంతి, ధ్వని, డోమ, కంచు

ఘోషవతి. స. వి. పీఠి

ఘోషించే. స. అ. క్రి. మ్రోయు. స. క్రి. చాటించే, ప్రకటించు

ఘోషిల్లు. స. అ. క్రి. మ్రోయు

ఘోషుడు. స. వి. గొల్లవాడు

ఘ్రా

ఘ్రాణకర్షణము. స. విణ. మంచివాసన గలది. వి. మంచివాసన

ఘ్రాణము. స. వి. ముక్కు, వాసన చూచుట. విణ. మూర్కొనబడినది

ఘ్రాణించే. స. స. క్రి. ఆఘ్రాణించే, మూర్కొను

ఘ్రాత. స. వి. వాసనచూచువాడు

ఘ్రాతకము. స. విణ. మూర్కొనబడినది

ఘ్రాతి. స. వి. వాసన, ముక్కు, వాసన చూచుట

చ

చ. ఒకఅవ్యయము

చంకురము. స. వి. లేరు, చెట్టు

చంక్రమణము. స. వి. దాటుట, కదలుట, మెల్లగాపోవుట. విణ. మిక్కిలిలిరుగుడు

చంక్రమము. స. వి. మిక్కిలి లిరుగుట, మెల్లదిగా లిరుగుట

చంగము. స. వి. నేర్పరి. విణ. చక్కనిది

చంగుడు. స. విణ. నేర్పరి, సుందరుడు, ఆరోగ్యవంతుడు

చంచ. స. వి. చాప, కసవుతోఁజేసినబొమ్మ

చంచల్. స. అవ్య. కదలుచున్న

చంచరీకము. స. వి. తుమ్మెద

చంచల. స. వి. మెఱుపు, లక్ష్మి

చంచలము. స. వి. గాలి, మంజిష్ఠుక. విణ. చలించేనది, అస్థిరము [జంకు

చంచలించే. స. అ. క్రి. చలించే, కదలు,

చంచలుడు. స. విణ. కామకుడు, చపల చిత్తుడు

చంచుడు. స. వి. చెంచువాడు

చంచురము. స. విణ. నేర్పుగలది

చంచువు. స. వి. పక్షిముక్కు, ఆముదపు చెట్టు†, వేడి [గలది, కారండపక్షి

చంచుసూచి. స. వి. సూచివంటిముక్కు-

చంచూపుటము. స. వి. పక్షిముక్కు యొక్కకొన

చండ. స. వి. నల్లకలువ. బలురక్కసి†, పార్వతి, కోపశీలయగుస్త్రీ, దూల గొండి†, ఎలుకబేడి†, తెల్లదూర్వ†

చండకము. స. వి. పులి

చండకరుడు. స. వి. సూర్యుడు

చండము. స. వి. చింతచెట్టు, తీవ్రము, కోపము, తీక్ష్ణత. విణ. తీవ్రమైనది. మిక్కిలి కోపముగలది, మిక్కిలి చుఱు కైనది, దుష్టమైనది

చండశాసనుడు. స. విణ. కఠినముగ శాసించువాడు

చండాంశువు. స. వి. సూర్యుడు, ఱల్లేడు†

చండాతకము. స. వి. వేళ్ళలచెల్లడము, ఆరచట్టి

చండాతము. స. వి. గన్నేరు†

చండాలము. స. వి. ముంజకి

చండాలిక. స. వి. మాలలువాయించుపీణ, ఓషధి విశేషము, పార్వతి

చండాలుఁడు. స. వి. మాలవాఁడు. విణ. క్రూరకర్ముఁడు

చండి. స వి. పార్వతి. విణ. కోపముగల ఆఁడుది, మిక్కిలి ప్రేమగల ఆఁడుది, చంపునట్టి ఆఁడుది

చండించు. స. అ. క్రి. మిక్కిలి కోపించు, కలహించు, ప్రలిఖుటించు

చండిక. స. వి. పార్వతి, పీడే. ర్లకుమారి

చండిమ. స. వి. వాఁడిమి, వేఁడిమి

చండిలము. స. వి. చక్రవర్తిహారాళి†

చండిలుఁడు. స. వి. మంగలి, శివుఁడు

చండికుసుమము. స. వి. ఎఱ్ఱగన్నేరు†

చండుఁడు. స. వి. ఒకానొక రాక్షసుఁడు, యమకింకరుఁడు, శివుఁడు, కుమార స్వామి. విణ. మిక్కిలి కోపముకల వాఁడు, వాఁడిమికలవాఁడు

చందకుఁడు. స. వి. చంద్రుఁడు

చందనము. స. వి. కుంకుమపువ్వు, గంధము

చందవీయము. స. వి. గోరోజనము

చందిరము. స. వి. వెన్నుఁగు, జలము

చందిరుఁడు. స. వి. చంద్రుఁడు

చందుఁడు. స. వి. చంద్రుఁడు

చంద్ర. స. వి. ఏలకి, మేలంకట్టు

చంద్రకము. స. వి. కొమలిపురికన్ను, గోరు, నీటియందు చమురు మొదలగునవి పడుటవల్ల నేర్పడిన మండలము, ఒక జాతి చేప, తెల్లమిరియము

చంద్రకళ. స. వి. చంద్రునిలో పదునాఱవ భాగము, ద్రగడమను వాద్యవిశేషము, తిథులననుసరించి స్థానభేదముల నుండు స్త్రీల కళ [వృక్షము†

చంద్రకాండ. స. వి. రాత్రి, ఒకజాతి

చంద్రకాంతము. స. వి. కపటము, చేలువ తాయి, తెల్లగలువ, భక్ష్యవిశేషము

చంద్రకాంతి. స. వి. కొమలి, కొఱ్ఱో, పెద్దపులి [వంటిజాడకలది

చంద్రకేతము. స. విణ. కొమలిపురికన్నుల

చంద్రఖండము. స. వి. భక్ష్యవిశేషము

చంద్రచ్ఛండము. స. వి. చేయి చేటలు గల వారము

చంద్రజ్యోతి. స.వి. బగలువత్తి, మతాబు

చంద్రద్యుతి. స. వి. వెన్నెల, చందనము

చంద్రనామము. స. వి. కర్పూరము

చంద్రబాల. స. వి. పెద్దయేలకి†

చంద్రబీజము. స. వి. వెండి, రజతము

చంద్రభస్మము. స. వి. కర్పూరము

చంద్రభాగ. స. వి. ఒకానొకవీణ

చంద్రమసుఁడు. స. వి. చంద్రుఁడు

చంద్రము. స. వి. బంగారు, కర్పూరము, వీణ్లు, కొమలిపురికన్ను, కలువ, వెండి, బంగారము

చంద్రమఁడు. స. వి. చంద్రుఁడు

చంద్రశేఖ = చంద్రకళ

చంద్రవంక. మి. వి. అర్ధచంద్రుఁడు, స్త్రీలు తలయందు ధరించు ఒక నగ, నక్షత్రకము. ఒ. ధాన్యవిశేషము

చంద్రవల్లి. స. వి. బండిగురివెందలీగ†, సోమలత†

చంద్రవ్రతము. స. వి. చాంద్రాయణము

చంద్రశాల. స. వి. పైమేడ, మేడమీది యిల్లు, వెన్నెల

చంద్రశేఖరుఁడు. స. వి. శివుఁడు
చంద్రసంజ్ఞము. స. వి. కర్పూరము
చంద్రసంభవ. స. వి. చిట్టేలకి†
చంద్రహాసము. స. వి. కత్తి, రావణుని కత్తి, వెండి
చంద్రాతపము. స.వి. వెన్నెల, మేలుకట్టు
చంద్రాపీడుఁడు. స. వి. చంద్రశేఖరుఁడు
చంద్రాయుధము. స. వి. ఒకవిధమగు నాయుధము
చంద్రాలోకము. స. వి. వెన్నెల
చంద్రి. స. వి. కారుగచ్చ†
చంద్రిక. స. వి. వెన్నెల, పెద్దయేలకి†, మల్లెతీగ†, మత్స్యవిశేషము, మొలి†, చంద్రభాగానది
చంద్రిమ. స. వి. వెన్నెల
చంద్రుఁడు. స. వి. చేందమామ. విణ. సుందరుఁడు, శ్రేష్ఠుఁడు (ఈ యర్థమున నిది సామాన్యముగా సమాసాంతపద మగును.)
చంద్రోదయము. స. వి. నెలపొడుపు, ఉల్లెడ, ఓషధివిశేషము†
చంప. స. వి. కర్ణనిపట్టణము
చంపకమాల. స. వి. స్త్రీలకంఠాభరణవిశేషము, సంపెంగపూలదండ, వృత్తవిశేషము
చంపకము. స. వి. సంపెంగ†, సువర్ణకదళి†
చంపకాలువు. స. వి. కనక†
చంపాలువు. స వి. పనస
చంపువు. స. వి. గద్యపద్యమయకావ్యము
చకచక. స. వి. కాంతి. దే. వి. పరుపెత్తుట మొదలగువానియం దగు వనుకరణము
చకచకలాడు. దే.ఆ.క్రి. చురుకుగానుండు
చకాసితము. స. విణ. ప్రకాశమైనది
చకితము. స. విణ. భయపడినది. వి. భయము, నాయికకు ప్రియుఁడొయ్యనఁ గలిగెడు భయసంభ్రమము
చకితుఁడు. స. విణ. భయపడినవాఁడు
చకోరకము. స. వి. వెన్నెలపులుఁగు
చకోరము = చకోరకము
చక్ర. స.వి. సాగరము స్త†, కర్కటశృంగి†
చక్రకము. స. విణ. - గుండ్రనిది. వి. తర్కదోషవిశేషము, దద్రురోగము
చక్రకారకము. స.వి. పులిగోరుచెట్టు†, గోరు
చక్రకుల్య. స. వి. కోలపాన్న†
చక్రగజము. స. వి. తగిరిసచెట్టు†
చక్రగుచ్ఛము. స. వి. ఆకోకము†
చక్రచరము. స. విణ. గుమిగూడి తిరుగు నది (పశుపక్ష్యాది)
చక్రచరుఁడు. స. వి. గారడివాఁడు
చక్రచారి. స. వి. రథము
చక్రజీవకుఁడు. స. వి. కుమ్మరి
చక్రడోల. స. వి అంకులరాట్నము
చక్రతీర్థము. స. వి. ప్రభాసక్షేత్రమందలి యొక వైష్ణవతీర్థము
చక్రదంతి. స. వి. నేపాళము†
చక్రదంష్ట్రము. స. వి. పంది
చక్రధరము. స. వి. పాము [గారడివాఁడు
చక్రధరుఁడు. స. వి. విష్ణువు; చక్రవర్తి, చక్రధార. స. వి. చక్రముయొక్క చుట్టంచు, చక్రనేమి
చక్రధారణము. స. వి. బండికుంచము, బండికంటి నడిమితూము
చక్రనాభి = చక్రధారణము
చక్రనాయకము. స. వి. పులిగోరు†
చక్రపక్షము. స. వి. హంస
చక్రపర్ణి. స. వి. కోలపాన్న†

చక్రపాణి. స. వి. విష్ణువు
చక్రపాదము. స. వి. ఏనుఁగు, రక్షము
చక్రపాలుఁడు. స. వి. యుద్ధమున చక్ర ములను రక్షించుటకేర్పడినయొద్ధుఁడు సేనానాయకుఁడు, రా జ్ఞా ధి ప తి, విష్ణువు
చక్రపుష్కరిణి. స. వి. కాశీక్షేత్రమందలి మణికర్ణిక యనెడు పుష్కరిణి
చక్రఫలము. స. వి. అస్త్రవిశేషము
చక్రభేదివి. స. వి. రాత్రి
చక్రభ్రమము. స. వి. సానపట్టుకాయి, తిరిగెనదొడ్డి
చక్రమందలి. స. వి. కొండచిలువ
చక్రమర్దనము. స. వి. తగిరిసచెట్టు†. రూ. చక్రమర్దము
చక్రము. స. వి. ఆయుధశేషము, బండి కల్లు, సుంపు, దండు, రాష్ట్రము, పుష్పరిసారె, నీటిసుడి, జొక్కనపిట్ట, రాజ్యము, గానుఁగ, సుంద్రనిది, సాల గ్రామములోని చివ్వాము, విష్ణుదేవుని సుదర్శన మనుచక్రము, సేన, వ్యూహ విశేషము, గ్రామసమూహము, మూలా ధారము మున్నగు అఱు పద్మములు, కావ్యబంధవిశేషము, శ్రీ చక్రము మొదలగు దేవార్చన యం త్ర ము, దద్దురు
చక్రముఖము. స. వి. పంది
చక్రలం. స. వి. పట్టుపమున్తె†
చక్రలక్షణం. స. వి. గుడూచి, తిప్పతీఁగ†
చక్రవర్తి. స. వి. సార్వభౌముఁడు, రారాజు, శాకవిశేషము
చక్రవర్తిని. స. వి. సార్వభౌమురాలు, కొరిందచెట్టు†, లత్తుక, జటామాంసి†
చక్రవాకము. స. వి. జొక్కనపక్షి
చక్రవాటము. స.వి. వాద్దు, దీపస్తంభము, కార్యప్రారంభము
చక్రవాతము. స. వి. సుడిగాలి
చక్రవాళము. స. వి. గుంపు, మండలము, చుట్టుగొండ, లో కా లో క మ ను పర్వతము
చక్రవృద్ధి. స. వి. వడ్డికివడ్డి
చక్రశల్యం. తెల్లగుగవెంద†
చక్రశ్రేణి. స. వి. అజశృంగ, జుట్టుపు†
చక్రాంకితము. స. వి. వైష్ణవులదండచేతి మీఁద విష్ణువుయొక్క చక్రాకృతిగఁ గాఁగ్రబడినగుఱుతు. విణ. అట్టిగుఱు తిడఁబడినది
చక్రాంగ. స. వి. సుదర్శనలత†
చక్రాంగము. స. వి. జొక్కన, హంస
చక్రాంగి. స. వి. ఆడుహంస, ఆడు జక్కన, కటుకరోహిణి, కర్కట శృంగి†, మంజిటి [రము
చక్రాటము. స.వి. బంగారునాణెము, దీనా
చక్రాటుఁడు. స. వి. మోసగాఁడు, పాములవాఁడు
చక్రాధివాసి. స. వి. నారింజ†
చక్రి. స. వి. విష్ణువు, జొక్కన, పాము, రారాజు, కుమ్మరి, గారడివాఁడు, గాండ్ల వాఁడు, వైశ్యస్త్రీయందు శూద్ర నకుఁ బుట్టినవాఁడు, తినాసము†, పులి గోరు†. విణ. చక్రము కలవాఁడు, కొండెములు చెప్పువాఁడు
చక్రిక. స. వి. మో కాలు
చక్రీవంతము. స. వి. గాడిద
చక్షణము. స. వి. కక్షనము, చెప్పుట, నంజు కొను నొక ద్రవ్యము
చక్షువు. స.వి. నేత్రము. కన్ను. రూ. చక్షుస్సు
చక్షుశ్శ్రవము. స. వి. పాము, కనుపినికి

చక్షుష్యం. న. వి. అందకత్తెయగుసాఁడుది, అంజనవిశేషము

చక్షుష్యము. న. విణ. కంటికిహితమైనది, కంటినుండి పుట్టినది. వి. మొగలి†, ముసగ†, సోపీరాంజనము, పాల తుత్తము

చక్షూరాగము. న. వి. కంటియొఱుపు, సాయికాసాయకులకు పరస్పర దర్శన మాత్రమునసే కలుగుననురాగము

చటక. న. వి. ఆఁడుపిచ్చుక, పిప్పలివేరు, పిచ్చుకయొక్క ఆఁడుపిల్ల

చటకము. న. వి. పిచ్చుక

చటకారకము. న. వి. పిప్పలివేరు

చటకారి (కమిళ). వి. ఈదేశమునఁబుట్టిన ఆంగ్లేయసంకరవాఁడు, సంకరజాతి వాఁడు

చటనము. న. వి. పగులంట, పెట్టుట

చటాకు. దే. వి. నేరులోపదునాఱవపంతు

చటులం. న. వి. మెఱపు [అందమైనది

చటులము. న. విణ. చలించునది, గాఢము,

చటువు. న. వి. చాటువాక్యము, పటువుల కడుపు,లాఘవవిశేషము. విణ. చంచలము

చణకము. న. వి. సెనగలు

చణము. న. విణ. సమర్థమైనది, ప్రసిద్ధము, ధనికము. వి. సెనగ

చతుర. న. వి. పల్లని యాఁడులేడి

చతురంగము. న. వి. చేదరంగము, సేన. విణ. నాలు గంగములు కలది

చతుర:గుళము. న. వి. జేలచెట్టు†

చతురంతయానము. న. వి. పల్లకి

చతురత్వము. న. వి. నేర్పు, చతురత

చతురము. న. వి. గజశాల, నేర్పు విణ. నేర్పుగలది

చతురశ్రము. న. వి. చేదరము. విణ. అందమైనది, నాలుగుమూలలు గలది

చతురశ్రికము. న. వి. ములువెలఁగచెట్టు†

చతురాననుఁడు. న. వి. బ్రహ్మ [రిమము

చతురిమ. న. వి. నేర్పరితనము. రూ. చతు

చతురుఁడు. న. విణ. నేర్పరి, చుఱుకైన వాఁడు, బుద్ధిమంతుఁడు, అందమైన వాఁడు [పగాఁ గలది

చతురుత్తరము. న. విణ. నాలుగు ఎక్కు-

చతురోక్తి. న. వి. మనోహరమైనమాట

చతుర్గతి. న. వి. శాఁచేలు

చతుర్థము. న. విణ నాల్గవది

చతుర్థి. న. వి. చేవులి, ఒక విభక్తి. విణ. నాలుగవది [యొత్తు

చతుర్థిక. న. వి. పలము, నాలుగుకర్షముల

చతుర్దంతము. న. వి. ఇంద్రుని ఏనుఁగు, ఐరావతము

చతుర్దశి. న. వి. పక్షమునందుఁ బదునాలవ తిథి, పదునాల్గవది, పదునాల్గుతంతులు గలవీణ

చతుర్దోలము. న.వి. పలంగురు మోయుపల్లకి

చతుర్బాహువు. న. వి. విష్ణువు, చదరము. విణ. నాలుగుచేతులు గలది

చతుర్భద్రము. న. వి. బలయుక్తమైన ధర్మార్థకామమోక్షములు

చతుర్భుజుఁడు. న. వి. విష్ణువు

చతుర్ముఖుఁడు. న. వి. బ్రహ్మ

చతుర్వర్గము. న. వి. ధర్మార్థకామమోక్ష ముల సముదాయము

చతుర్వర్షిక. న. వి. నాలుగేండ్లవయసుగల ఆవు నాలుగేండ్ల ప్రాయముగల కన్య

చతుర్వ్యూహము. న. వి. విష్ణువు

చతుర్హాయనము. న. విణ నాలుగేండ్ల వయసుగలది

చామరాలు. సం. వి. బం. ధాన్యవిశేషము
చామరి. సం. వి. చామరము, గుఱ్ఱము
చామరికుడు. సం.వి. వింజామర వేయువాడు
చామీకరము. సం. వి. బంగారు
చాముండ. సం. వి. సప్తమాతృకలలో ఒక మాతృక [దగినది
చాయనీయము. సం. విణ. పూజింపఁబడఁ
చారకము. సం వి. కారాగృహము, మోరటి†
చారకుడు. సం. వి. చారుడు. విణ. పనుల కాపరి, సేనలుమున్నగువానిని నడపువాడు
చారచతువు. సం. వి. రాజు [రిక
చారటి. సం. వి. మెట్టదామర†, నేలయంటి
చారణుడు. సం. వి. ఒకజాతిఖేచరుడు, బట్టువాడు, చారుడు, నానాదేశసంచారియగునట్టివుడు
చారపథము. సం. వి. రాజమార్గము, రాజవీథి
చారమితుడు. సం. వి. గ్రంథాదులు చివరవఱకుఁ జదువువాడు
చారము. సం. వి. వెఱి, నడ, చేఱచెట్టు† ఆచరణము, సంకెల, కృత్రిమవిషము, తిరుగుట
చారవాయువు. సం. వి. పదమటిగాలి
చారి. సం. వి. నృత్యక్రీడావిశేషము
చారిక. సం. వి. సేవకురాలుగనుండుపడుచు
చారితము. సం. విణ. వెదలఁగొట్టఁబడినది, విసిరింపఁబడినది
చారిత్రార్థ్యము. సం. వి. అభీష్టవస్తుప్రాప్తి
చారిత్ర. సం. వి. చింతచెట్టు†
చారిత్రము. సం. వి. చరిత్రము, నడవడి, కీర్తి, యోగ్యత, పవిత్రజీవనము, గుణము
చారిషము. సం. విణ. ఒప్పిదము
చారుడు. సం. వి. వేగువాడు
చారుత్వము. సం. వి. ఒప్పిదము, విలాసము
చారుదర్శనము. సం. విణ. సుందరముగా నగపడునది [మైన కాళము
చారుపుటము. సం. వి. (సంగీత) ఒకవిధ
చారుఫల. సం. వి. ద్రాక్ష
చారువు. సం. వి. బృహస్పతి, కుంకుమపువ్వు. విణ. ఒప్పిదమైనది [ముండునట్టిస్త్రీ
చారువ్రత. సం. వి. ఒకనెల ఉపవాస
చార్చికుడు. సం. విణ. విమర్శవిషయక గ్రంథములను చదువువాడు
చార్చిక్యము. సం. వి. కుంకుమము లోనగువానిపూత
చార్మణము. సం. వి. చర్మములసమూహము విణ. చర్మముతో చేయఁబడినది
చార్మము. సం. విణ. చర్మసంబంధమగునది, తోలుతో గప్పఁబడినది [బడినది
చార్మికము. సం. విణ. తోలుతో చేయఁ
చార్వాకము. సం. వి. లోకాయత మను నాస్తికమతము, వాగ్వాదము
చార్వాకుడు. సం. వి. చార్వాకమతము వాడు, చార్వాకమతస్థాపకుడు, ఒకానొకరాక్షసుడు
చార్వి. సం. వి. ఊహాపోహశక్తిమైనబుద్ధి, అందగత్తె, వెన్నెల, కాంతి, పుచ్చెరుని భార్య
చాలకుడు. సం. విణ. మజ్జిగచోటికిఁ గొంపోవువాడు, చలింపఁ జేయువాడు
చాలనము. సం. వి. చలింపఁజేయుట, వ్రేలెత్త, వ్రేలించుట, కణఁకించుట
చాలని. సం. వి. వ్రేలెత్త [పూరికపన్ను
చాలము. సం. వి. కదలిక, కదల్చుట, ఇంటి
చామము. సం. వి. పూతపిట్ట.

చమువు. స. వి. సేన, 729 రథములు, 729 ఏనుగులు, 2187 గుఱ్ఱములు, 3645 పదాతులు కలసేన [బంటు
చమూచరుఁడు. స. వి. సైనికుఁడు, భటు
చమూపతి. స. వి. సేనాధిపతి, దళవాఁ
చమూరువు. స. వి. పొట్టితోఁకగల మృగ విశేషము
చయనము. స. వి. పుష్పాదులను పోగు చేయఁట, కుప్పగాఁ బెట్టుట, ఒక క్రతుఁవు చేసి నిరశాగ్ని నుంచుకొనుట, యజ్ఞ విశేషము
చయము. స. వి. సమూహము, కోట కొఱుదు, పీఠము, సంగ్రహము, చయ మను నొక యజ్ఞము
చరకము. స. వి. చరకమని రచితమైన వైద్యశాస్త్రము, కూర్చిన రెండు వస్త్ర ములు, పాఁట†
చరకుఁడు. స. వినా. తిరుగువాఁడు, వేగుల వాఁడు, వైద్యచరయిత, భిక్షువు
చరటము స. వి. కాటుకపిట్ట
చరణగ్రంథి. స. వి. చీలమండ
చరణపర్వము. స. వి. చీలమండ
చరణము. స. వి. నడుము, తిరుగుట, పడ పడిక, పాదము, చెట్టువేరు, కులము, ఆధారము, స్తంభము, పద్యపాదము, శాల్గపవంతు, ఆచరణము, వాడుక చేయుట, మార్గము, ఋగ్వేదాది, కిరణము. బు. గుర్వాదిశబ్దముల కను ప్రయుక్తమై పూజ్యతను దెలుపును
చరణాయుధము స. వి. కోడి, అబ్జివాలు
చరణీయము. స. వినా. భక్షింపఁదగినది, సంచరింపఁదగినది, అనుష్ఠింపఁదగినది
చరద్రవ్యము. స. వి. కదల్వఁదగినవస్తు సంపత్తి
చరమకాలము. స. వి. మరణసమయము, చివరకాలము
చరమక్రియ. స. వి. దహనాదికమైన అంత్యకర్మము
చరమదళ. స. వి. ముదిమి, మరణావస్థ
చరమము. స. వినా. కడపటిది, పడమటిది, అంత్యము
చరమాద్రి. స. వి. అస్తపర్వతము
చరము. స. వి. ఒకానొక జూదము, కాటుకపిట్ట, గవ్వ, మంగళవారము, కదల్వఁదగినవస్తుసంపత్తి. వినా. కదలు నది, తిరుగునది, నిలుకడలేనిది
చరాచరము. స. వి. జగత్తు, ఆకసము. వినా. తిరుగునది, తిరుగునదియు తిరుగనిదియు నైనది
చరి. స. వి. పశువు [స. క్రి. చేయు
చరించు. స. అ. క్రి. తిరుగు, వ్యభిచరించు
చరిత. స. వినా. సంచరించినది, పొందఁబడినది, భక్షింపఁబడినది, తెలియఁబడినది, కడచినది. వి. నడవడి, స్వభావము, తిరుగుట, జీవనము, జీవచరితము, చరిత్రము
చరితము = చరిత [సాగినవాఁడు
చరితవ్రతుఁడు. స. వినా. వ్రతము గొన
చరితార్థము. స. వినా. కృతార్థము, సార్థకము
చరిత్ర = చరిత్రము, చింతచెట్టు
చరిత్రము. స. వి. నడవడి, స్వభావము, పోవుట, జీవితగ్రంథము, ధర్మము
చరిష్ణువు. స వినా. తిరుగుస్వభావముగలది, జంగమము [కుఁడు
చరుఁడు. స. వి. వేగువాఁడు, అంగార
చరువు. స. వి. దేవతలకు హోమముచేయు నిమిత్తమైనండిన యన్నము, హవ్యము, హవ్యమునండెడు స్థాలి, మేఘము

చర్చ. స. వి. విచారము, చింత, కుంకుమము లోనగువాని భూత, అధ్యయనము చేయుట, పార్వతి, పుంశ్చలి

చర్చనము. స. వి. మరలమరల చదువుట, చేమురుపోయుట, విమర్శనము, చంద శాదులను భూయుట

చర్చము. స. వి. యోచించుట, కుచేరుని నవనిధులలో నొకటి

చర్చరి. స. వి. చెప్పుట అనఁగా చేఱుపు, గీతిభేదము, నృత్తగీతవాద్యములు, కర తాళము, ఇచ్ఛకము, దంధవాక్యము, వెఱపురులు. రూ. చర్చరిక [శాకము†

చర్చరీకము. స. వి. కలదువ్వుకొనుట, చర్చరీకుఁడు. స.వి. మహాకాలుఁడు,శివుఁడు

చర్చించు. స. స. క్రి. విచారించు, విమర్శించు, పన్ను, పరికించు [వానిభూత

చర్చిక్యము. స. వి. కుంకుమము లోనగు

చర్చితము. స. విణ. చర్చించఁబడినది, భూయఁబడినది. వి. విమర్శనము, చంద శాద్యనులేపనము

చర్పటము. స. వి. చోఁచినవ్రేళ్లుగల అఱి చేయి, చెంపకాయ, చెప్పుట, పాపట†

చర్పటి. స. వి. ఒబ్బట్టు

చర్మకము. స. వి.సంబరేనుచెట్టు†

చర్మకారి = చర్మకము, మాదిగజాతిస్త్రీ

చర్మకారుఁడు. స. వి. మాదిగవాఁడు. విణ. చెప్పులుకుట్టుట మున్నగు పనిచేయు వాఁడు

చర్మకీలము. స. వి. కంతి

చర్మచటక. స.వి. చీకురువాయి, గబ్బిలము

చర్మచిత్రకము. స. వి. బొల్లిరోగము

చర్మజము. స. వి. నెత్తురు, శరీరమందలి పెంకుక [బడినవస్తువు

చర్మణ్యము. స.వి. తోలుతోఁ జేయఁ

చర్మణ్వతి. స. వి. ఒకానొకనది, ఆరంటి చెట్టు†

చర్మదండము. స. వి. తోలుకఱ్ఱ, చబుకు

చర్మద్రుమము. స. వి. భూర్జవృక్షము†

చర్మనాళిక. స. వి. తోలుకఱ్ఱ

చర్మపత్ర. స. వి. గబ్బిలము

చర్మప్రసేవిక. స. వి. కొలిమిత్తి

చర్మభేదిక. స. వి. ఆరెసూది. రూ. చర్మప్రభేదిక

చర్మము. స. వి. తోలు, కేడెము

చర్మముండ. స. వి. పార్వతి

చర్మయష్టి = చర్మదండము

చర్మరి. స. వి. విషభేదము

చర్మరుఁడు. స. వి. ముచ్చెలుకుట్టువాఁడు, మాదిగవాఁడు. రూ. చర్మరువు

చర్మళము. దే. వి. చదర

చర్మసంభవ. స. వి. పెద్దయేలకి†

చర్మారుఁడు. స. వి. మాదిగవాఁడు, ఆసాది

చర్మి. స. విణ. కేడెముధరించినవాఁడు, చర్మముకలవాఁడు. వి. భుజపత్రము†, ఆరంటి†, నందికేశ్వరుఁడు

చర్య. స. వి. ఆచారప్రవర్తనము, పద్ధతి, నడవడి, చేయఁదగినపని, గమనము, తినుట

చర్వ. స. వి. నమలుట

చర్వణ. స. వి. ఈఁగ, నమలుట

చర్వణము. స. వి. నమలుట,అనుభవించుట

చర్వితచర్వణము. స. వి. నమలినదానిని తిరిగినమలుట, మేపురువేయుట, చెప్పిన దానిని మరల చెప్పుట, చేసినదానినే మరల చేయుట [ధవించఁబడినది

చర్వితము. స. విణ. నమలఁబడినది, అను

చర్షణి. స. వి. అంకుటాలు

చర్షాటమాడు. దే.ఆ.క్రి.విలాసముగాఁజూడు

చలం. సం. వి. లక్ష్మి, మెఱుపు, అంకుటాలు, సింహ్లకమను గంధద్రవ్యము

చలచిత్తుడు. సం. వి. చంచలమైనమనస్సు గలవాడు

చలడకము. సం. వి. రావిచెట్టు

చలనకము. సం. వి. నృత్యసమయపుస్త్రీ వేశ్యలు ధరించు చేల్లడము

చలనము. సం. వి. కదలుట, కదలిక, తిరుగుట

చలని. సం. వి. వీనుగును కట్టుగొలుసు, నృత్యసమయమున ధరించే చేల్లడము

చలమందము. సం. వి. తూగుమంచెము

చలము. సం. వి. వణుకు, వాయువు, పాచ రసము. విణ. వణుకుగలది

చలాకీ. హిం. విణ. చురుకైనది

చలాచలము. సం. విణ. కదలునది, చలించే దియు చలింపనిదియు. వి. శాకి

చలామణి. హిం. వి. చెల్లుబడి [పోవు

చలాయించు. హిం. స.క్రి. సాగించు, పాటి

చలించు. సం. అ. క్రి. కదలు. రూ. చలియించు

చలితము. సం. విణ. కదలింపబడినది, పోయినది, పొందబడినది, ఎఱుగబడినది. వి. కదలుట, వణుకుట, గమనము, నృత్యభేదము

చలుకము. సం. వి. పుడిసిలి

చలుపు. సం. వి. పుక్కిలింత

చవలము. సం. వి. బొబ్బరలు [రూ. చవి

చవిక. సం. వి. ఒకమందు దినుసు, చవ్యము.

చవ్య. సం. వి. వస†, ప్రత్తి†

చవ్యము. సం. వి. ఒకమందుదినుసు

చషకము. సం. వి. కల్లుశ్రాగెడుగిన్నె, గిన్నె, గిండి, ఒకవిధమగుకల్లు, లేసి

చషాలము. సం. వి. యూపస్తంభమండలి కొయ్యకడియము

చా

చాంగము. సం. వి. పులిచింత†, దంతపటుత్వము

చాంగేరి. సం. వి. పులిచింత†

చాంచల్యము. సం. వి. చపలత్వము

చాండము. సం. వి. తీక్ష్ణత్వము [పొట్ల†

చాండాలి. సం. వి. చండాలజాతిస్త్రీ, లింగ

చాండాలిక. సం. వి. మాలవీణ, కిన్నెర, పార్వతి

చాండాలుడు. సం. వి. మాలవాడు, కుల భ్రష్టుడు. రూ. చండాలుడు

చాందిని. హిం. వి. మేలుకట్టు

చాంద్రకము. సం. వి. సొంటి

చాంద్రమసము. సం. వి. మృగశిర్షనక్షత్రము. విణ. చంద్రునకుసంబంధించినది

చాంద్రమానము. సం. వి. చంద్రుని గతిని బట్టి వీర్పఱచెడు కాలపరిమాణము

చాంద్రము. సం. వి. శుక్లపక్షము, చంద్రకాంతమణి, చాంద్రమానము, మృగశిర్షనక్షత్రము, ఆల్లము†

చాంద్రాఖ్యము. సం. వి. ఆల్లము

చాంద్రాయణము. సం. వి. చంద్రకళలనుసరించి ప్రతిదినము భోజనములో హెచ్చుతక్కులుగా నాచరించు నొక వ్రతము

చాంద్రాయణికుడు. సం. విణ. చాంద్రాయణవ్రతము చేయువాడు

చాంద్రి. సం. వి. వెన్నెల, తెల్లవాకుడు†

చాంద్రికము = చాంద్రకము [రువు

చాంపేయకము. దే. వి. కింజల్కము, అ

చాంపేయము. సం. వి. బంగారు, సంపెగ† కింజల్కము, నాగకేసరము†

చాకచక్యము. స. వి. చకచకభావము, చుఱుకుదనము

చాకచిచ్చు. స. వి. చిఱుబొద్దిత

చాకిరి. హిం. వి. నీచపుపొలుపు

చాకోరము. స. చకోరపక్షులగుంపు. విణ. చకోరములకు సంబంధించినది. రూ చకోరకము [సంబంధమగునది

చాక్రము. స. విణ. గుండ్రనిది, చక్ర

చాక్రికుడు. స. వి. వేకువను రాజులను నిద్రమేల్కొలిపెడువాడు, తెలిక వాడు, కుమ్మరివాడు, బండిపోలు వాడు. విణ. చక్రముతోఁ బరిగువాడు

చాక్రేయము. స. విణ. చక్రసంబంధ మగునది

చాక్షుషము. స. విణ. నేత్రసంబంధమగ నది, నేత్రముచే గ్రహింపఁబడినది

చాటుకైరము. స. వి. పిచ్చుకమగపిల్ల

చాటుము. స. వి. ఒకానొక సంకీర్ణవర్ణము

చాటుఁడు. స. వి. మోసగాడు

చాటుకము. స. వి. ఇంపైనసంభాషణము

చాటుకారము. స. వి. బంగారుపూసలు గ్రుచ్చిన యొంటిపేటహారము

చాటుకారుఁడు. స. విణ. ప్రియవాక్య ములు పలుకువాడు

చాటుపటుఁడు. స. వి. ఆకతాయి, తుంటరి. విణ. ప్రియముగ పలుకుటయందు సమర్థుడు [పెలికాడు

చోపు. త. స. క్రి. చోపించు, ప్రకటించు, కలిగించు, త్రోక్కు, అవలంబించు, పెట్టు. అ. క్రి. పొడచూపు, కనఁబడు. వి. చోచుట, దృష్టి, కనఁబడుట కన్ను [గము కానివాఁడు
చోపుగుట్టము. త. విణ. పనికి ఉపయో
చోపుడు. ద్వ. విణ. చోపునది, మనోహరము
చోపుడుగుట్టము = చోపుగుట్టము
చోపుడుబూఁట. ద్వ. విణ. చోపనొప్పని పూఁటకాఁపు [తర్జని
చోపుడువ్రేలు. ద్వ. వి. బొ. జూట్టనవ్రేలు,
చోపెట్టు. దే. స. క్రి. కనుపెట్టు, ప్రతీక్షించు, ఈపేక్షతోచూచు, చూపించు
చోపోపమి. ద్వ. వి. చూడసహింపమి, అసూయ
చోపోపు. దే. స. క్రి. చూడసహించు
చోరకత్తి. త. వి. చేరకత్తి, చిన్నకత్తి
చోరి. త. వి. చురకత్తి, కత్తిమొన. రూ. చూరీ [గల యాపు
చోరియాపు. దే. వి. ఒకవిధమైన రంగు
చోరీ. త. వి. చేఁకత్తి
చోరు. దే. అ. క్రి. పొగతగులు. త. వి. బొ. ఇంటిమీఁది కప్పుచివర, చూర్ణము
చోరుకత్తి. త. వి. పెండ్లిలు జాతికాకుండుట, ముంకారుపండు ఎత్తుగా నమర్చిన పట్టె

చోరుకుట్టు. ద్వ. వి. ఇంటికప్పును గాలి కెగురకుండుటకై కుట్టెడు కుట్టు

చోరుకుట్టుదబ్బ. దే. వి. చూరుకుట్టుబద్ద, చోరుకుట్టుటకై నార్గుచ్చి దబ్బ నమువలె నుపయోగించు వెదురుబద్ద లోనగునది

చోరుపట్టె. త. వి. చోరుకమ్మి

చోరుమొగ్గ. త. వి. చోరుకమ్మియందు మొగ్గవలెనేర్పఱచినది, అలంకార విశేషము

చోరె. త. అవ్య. చోమ్ముడు, ప్రసిద్ధిని నిశ్చయమును సూచించును

చోరే = చోరె

చోలెలుక. దే. వి. చిన్నయెలుక

చోరువు. దే. వి. ఇంటికప్ప, క్రిందికప్ప

చోఱ. త. వి. కొల్ల, దోపిడి, కొల్లగొను వస్తువు [రూ. చూఱకాడు

చోఱకాడుడు. దే.విణ. కొల్లపెట్టినవాడు.

చోఱగొను. దే. స. క్రి. కొల్లగొట్టు, అపహరించు

చోఱగోలు. దే. వి. చోఱగొనుట

చోఱపుచ్చు. ద్వ. స. క్రి. కొల్లగొట్టు, ఆక్రమించు, అపహరించు, చెడఁగొట్టు

చోఱయిచ్చు. ద్వ. స. క్రి. యథేచ్ఛముగా ననుభవించుటకై యిచ్చు

చోఱలాడు = చోఱగొను

చోఱవిడుచు. ద్వ. స. క్రి. కొల్లపెట్టనిచ్చు

చోఱవోవు. ద్వ.అ.క్రి. కొల్లపోవు, నశించు

చోఱాడు. ద్వ. స. క్రి. కొల్లపెట్టు, అపహరించు

చోలాలు. దే. వి. గర్భిణీస్త్రీ

చోలి. దే. వి. బిడ్డ, సంకలి [పిండము

చోలు. దే. వి. కొ. గర్భము, బిడ్డ, గర్భస్థ

చోలుగొను. దే. అ. క్రి. చోలుగలదియను చోలువడు=చోలుగొను, కడుపుతోనుండు

చోవె. దే. అవ్య. చూడుము, నిశ్చయార్థకము, ప్రసిద్ధార్థకము, కావ్యాలంకారము

చోవే = చోవె

చ్రో

చ్రోంగ. దే. వి. బిడ్డలకును వృద్ధులకును నోటినుండి కాఱునీరు, జొల్లు, బొగ్గ త్రాగుగొట్టము

చ్రోక.త.విణ.ఓప్పిదమైనది.రూ.చొక్కము

చ్రోకా. దే. వి. చొక్కాయ. రూ. చొక్కా. విణ. స్వచ్ఛమైనది, మంజులము

చ్రోకాటము. త. విణ. మిక్కిలి స్వచ్ఛమైనది, నిర్దోషము. వి. అందము

చ్రోకాయ. త. వి. చ్రోక్కాయ

చ్రోకారము. త. వి. మిక్కిలి స్వచ్ఛత, శోభ, కాంతి. విణ. మిక్కిలి స్వచ్ఛమైనది, సుందరము

చ్రోక్క. త. వి. చక్కనిది

చ్రోక్కటము. త. విణ. స్వచ్ఛమైనది. విణ. చక్కనిది, మంజులము, నిర్విఘ్నము. వి. అందము [నిర్దోషము

చ్రోక్కతరము. త. విణ. మిక్కిలిస్వచ్ఛము,

చ్రోక్కము. త. వి. కాంతిగలకెంపు. విణ. స్వచ్ఛము, దోషములేనిది, హృద్యము, అందము, అనుకూలము

చ్రోక్కా. త. వి. చ్రోక్కాయ. రూ. చ్రోకా. విణ. మిక్కిలి స్వచ్ఛమైనది

చ్రోక్కాకు. దే. వి. జొన్నమన్నగువాని ఎండిన ఆకు రూ. చొక్కాటాకు

చ్రోక్కాటము. త. విణ. మిక్కిలిస్వచ్ఛమైనది, చొక్కటము

చొక్కాయ. త. వి. అంగరేకు, చొక్కా
చొక్కారము. త. వి. మిక్కిలి స్వచ్ఛత
చొక్కించు. దే స. క్రి. పారవశ్యము నొందించు, చొక్కఁజేయు
చొక్కిడు. దే. స. క్రి. మోసపుచ్చు
చొక్కిపడు. ద్వ. అ. క్రి. ఆశ్చర్యపడు, సోలిపడు
చొక్కిలి. దే. వి. చొట్టపడుట, రోగము చేత దేహమునఁ గలిగినవంకర. విణ. సొట్ట, వంకరైనది
చొక్కిలుఁ. దే. అ. క్రి. వ్యామోహపడు
చొక్కిష్టులోవు. దే. అ. క్రి. చొట్టలుపడు
చొక్కు. దే. అ. క్రి. పరవశమగు, వలపు గొను, లొంగు, మరణించు, ఇష్టమగు. వి. పారవశ్యము, చొక్కుపొడి, మూర్ఛ, మోహము, మద్యపానాదుల మత్తు. త. విణ. ఎండినది
చొక్కునీరు. దే. వి. కల్లు
చొక్కుపెట్టు. దే. స. క్రి. చొక్కించు
చొక్కుపొడి. దే. వి. మీఁదఁ జల్లినచోఁ బరవశముగఁజేయు నొకవిధముగుపొడి
చొక్కుమందు = చొక్కుపొడి
చొక్కుమడఁగు. దే. అ. క్రి. (నిద్రాదులచే) వివశమగు, పోవు
చొగా. త. వి. చొక్కాయ
చొచ్చిపిల్లు. దే. వి. శ్వశృగృహము, మామగారియిల్లు. ఆశ్రయస్థానము
చొచ్చిలు = చొచ్చిల్లు. దే. అ. క్రి. ప్రవేశించు
చొచ్చిల్లు. దే. అ. క్రి. చొచ్చు
చొచ్చివచ్చు. దే. అ. క్రి. మీఁదికి ప్రోసికొనివచ్చు
చొచ్చు. దే. అ. క్రి. చొరఁబడు, ప్రవేశించు, యత్నించు, మొదలుపెట్టు, సిద్ధపడు, అంగీకరించు, పుట్టు. స. క్రి. ప్రాపించు, ఆశ్రయించు. స. క్రి. అ. క్రి. ప్రవేశించు
చొచ్చొచ్చొ. దే. వి. పశువులు మున్నగువానిని తోలుటయందలి యనుకరణము
చొటపొట. దే. వి. చెమటమున్నగునవి కాఱుటయందగు ధ్వన్యనుకరణము. రూ. చొడచొడ
చొట్ట. దే. వి. చెంబుమొదలగునవి క్రిందఁబడుటచే కలుగునొక్కు, వ్యాధిచే దేహమందుఁగలుగు పల్లము లేక వంకర. విణ. వ్యాధిచే వంకరైనది
చొత్తించు. దే. అ. క్రి. ప్రవేశించు
చొదుగు. దే. వి. తడి, చెమ్మ
చొదుము. దే. వి. ఎండిన అరఁటిపట్ట
చొనుపు. దే. స. క్రి. చొప్పించు, గ్రుచ్చు, ధరించు, ప్రయోగించు, తూర్చు, కలిగించు, కల్పు, వ్యాపింపఁజేయు, ప్రేరేపించు. రూ. చొన్పు
చొప్ప. దే. వి. బొన్నలోనగువానిదంటు, తొసి యెండించినదంటు
చొప్పడు. ద్వ. అ. క్రి. సరిపడు, కలుగు, దొరకు, నిద్ర మొ. వచ్చు, లభించు, సాగు, అర్హమగు, శక్యమగు, తెన్నఁ లడు, సహాయపడు, వ్రాలు, ఒప్పు
చొప్పరి. దే. విణ. ప్రోవతెలిసినవాఁడు, గుర్తు తెలిసినవాఁడు
చొప్పరించు. దే. స. క్రి. చొప్పడఁజేయు
చొప్పరించు. దే. స. క్రి. చొప్పడఁజేయు
చొప్పఱుచు = చొప్పరించు [చీను
చొప్పించు. దే. స. క్రి. చొరఁజేయు, చొప్పిక. దే. వి. చొప్ప

చోప్పిల్లు. దే. అ. క్రి. చోప్పడు, తగు
చోప్ప. దే. వి. జోడ, మార్గము, విధము, పద్ధతి, పోలిక, హేతువు, కృత్యము, సత్యము, అవకాశము, వంతు, నేమము
చోబలము. దే. వి. గుట్టముయొక్క గర్భ మందుండు పిండము
చోరఁబడు. ద్వ. అ. క్రి. చోచ్చు
చోరఁబాఱు. దే అ. క్రి. స. క్రి. చోరఁబడు. అ. క్రి. కలహమునకు డీకొను
చోరఁజెట్టు. దే. స. క్రి. చొరఁజేయు, ప్రవేశపెట్టు [ఒకవరుసగా
చోరపోఁగ. దే. విణ. ఎడము లేనిది,
చోరవ. దే. వి. ప్రవేశము, బుద్ధికుశలత, అన్నమమీఁది యిచ్చ, సాహసము
చోరవకత్తియ. ద్వ. విణ. చోరవగలది
చోరవత్తె = చోరవకత్తియ
చోరవకాఁడు. దే విణ. చోరవకలవాఁడు
చోరవడి. దే. వి. చోరవ, సాహసము, ఒక విధమైన మోటుబండి
చోరియ. దే. వి. చరియ, ఏటవాలుగా నుండు కొండగట్టు
చోరుగు. దే. వి. ఎండినఆకు, బీరువా మున్నగువాని ఆర
చోరుదల. దే. వి. మొదలు
చోరువు = చోరుగు
చోఁ. దే. వి. మత్స్యవిశేషము, బాలుఁడు
చోఁచోఁ. దే వి. నెత్తురు కారుట నిప్పలు రాలుటయందను ననుకరణము
చోఁతిగాఁడు. దే. వి. బోయ, వ్యాధుఁడు
చోలచేయు. దే. స. క్రి. బాధించు
చోలయు. దే. అ. క్రి. మూర్ఛపోవు, వైముఖ్యమునొందు, వెనుదీయు, వైరస్యమునందు
చోలిమిడి. దే. వి. చిట్టిహారం
చోల్లు. దే. వి. బొల్లు, చొంగ
చోళ్ళియము. దే. వి. జేడతోచుట్టినచుట్ట, కొండె, సిగ
చోళ్ళెము = చోళ్ళియము

చో

చోళ. దే. వి. స్థలము, కాలము
చోళ్ళ. దే. వి. అప్పుడు, (సమాసము లందు ఉత్తరపదమైనచోటు శబ్దము యొక్క సప్తమీవిభక్తి రూపమున టవర్ణములోపింపఁగా మిగిలినరూపము) ప్రదేశమందు, నైపుణ, విషయమున, కాలమందు, పీనిక్, పక్షమున, అను నర్థములనిచ్చును, హేత్వర్థకము, చేదర్థకము
చోఁకు. దే. అ. క్రి. స. క్రి. తగులు. స క్రి. (గ్రహాదులు) ఆవేశించు. వి. దెబ్బ, స్పర్శము
చోటు. దే. వి. కొ. కావు, ప్రదేశము, సమయము, విషయము, నివాసస్థానము, అవకాశము
చోడి. దే. వి. సస్యవిశేషము
చోడు. దే. వి. సోడు, బ్రహ్మరంధ్రము
చోడుమ. దే. వి. కష్టము, చోద
చోద=చోడుమ, తప్పుపని [ఆశ్చర్యము
చోద్యము. దే. వి. వేడుక, వినోదము,
చోపా. దే. వి. కలవాకిటిప్రక్క నుండు గృహము, అలిందము
చోపిడు ద్వ.స.క్రి. పాఱద్రోలు, కలఁచు
చోపు. త. స. క్రి. ద్రోలు, తఱుము, పరుగెత్తింపఁజేయు, పంపించు, ప్రవేశపెట్టు, పికాచాదుల వెడలఁగొట్టు. వి. కలఁత
చోపుడు. తె. వి. కలఁత

చోపుడుగోలు. దే. వి. చోపుపెట్టుగోల
చోపుదారుడు. ద్వ. వి. పెండిపెత్తము పట్టుకొని రాజులముందు బరాబరి చేయుచు నడచు సేవకుడు
చోఁ. దే. వి. మత్స్యవిశేషము, బాలుడు
చోఁబుడుక. దే. వి. చోఁబుమీనుపిల్ల, చేపలవంటి కన్నులుగల యాఁడుది
చోఁవాడు. దే. వి. బాలుడు, మత్స్యవిశేషము
చోల. త. వి. చొక్కాయ
చోవి. దే. వి. బూరెలమాఁద మూఁగగా పెట్టెడుపిండి
చోళ్లు. దే. వి. బ. తవిడిదెలు, రాగులు

చౌ

చౌ. త. సర్వ. (పృత్తియందు 'చౌక'ము నకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము). విణ. చతురస్రము, నాలుగు
చౌక. దే. విణ. ఆగ్గువ, తక్కువ, స్వల్పము. వి. లాఘవము
చౌకటులు. ద్వ. వి. బ. నాలుగు ముత్యములుచేర్చి కట్టిన పోగులు
చౌకట్లులు. దే. వి. బ. నాలుగు ముత్యములుచేర్చి కట్టినపోగులు. రూ. చౌకటులు
చౌకట్లు. ద్వ. వి. బ. ముత్యములు మొదలగువి నాల్గు చేర్చికట్టినపోగులు, తోరణపుఁ బట్టెలమీఁద కపిలెదిల్లకు నాధారముగా ఒరుప్రక్కల నమర్చిన గుజ్జాలు, చట్టము
చౌకపడు. ద్వ. ఆ. క్రి. లేలికయగు
చౌకపఱుచు. ద్వ. స. క్రి. లేలికచేయు
చౌకము. త. వి. చెదరము, చెదరముగానుండు తుండుగుడ్డ, అశ్వగతివిశేషము, నాలుగు, నాల్గింటిసమూహము, పుంజీ, నలుచదరపుకడ్డి. విణ. నలుచదరమైనది
చౌకళి. దే. వి. వస్త్రముల నేతయందు నేర్పడిన చేచ్చొకపు గడి, చౌకట్లబేత
చౌకళించు. ద్వ. ఆ. క్రి. ఎగురు, నాలుగుకాళ్లు పైకెత్తిదాఁటు, ఠీఁగులాడు, ప్రకాశించు, వ్యాపించు. స. క్రి. లంఘించు
చౌకళింత. ద్వ. వి. చౌకళించుట, వర్గితము, అశ్వగతివిశేషము
చౌకళింపు. ద్వ. వి. వర్గితము
చౌకసేయు. దే. క్రి. తక్కువపఱచు
చౌకాఁడిగుడియ. ద్వ. వి. నాలుగుప్రక్కలుగ తీరిన ఇనుపదండము
చౌకారము. దే. వి. వస్త్రధావన సాధనము, చౌకలిసబ్బు, సబ్బు
చౌకాలిపీఁట. దే. వి. నాలుగు కాళ్లుగల యెత్తుపీఁట [డిన స్థలము
చౌకి. హిం. వి. కాపు, కాపుకై యేర్పఱ
చౌకీ. త. వి. బండ్లమీఁదపన్ను పసూలు చేసెడుచోటు, సుంకరిపెట్టు, భూలదండ [కొట్టెడు జాతి
చౌకు. దే. వి. బుడియొత్తు మొదలగువానిని
చౌకుచెట్టు. దే. వి. వృక్షవిశేషము†
చౌగఁటి. దే. వి. నాలుగు కన్నులుగల వాఁడు, అగ్నిదేవుఁడు, శరభమృగము
చౌగయ. దే. వి. హుక్కాగొట్టము
చౌట. దే. వి. పెంపుడుదిలుకలు లోనగునవి ఉండు పంజరము [ఒకజాతివడ్లు
చౌటవరి. దే. వి. ఒకజాతి వరిపైరు. ఉ.

చోటుప్పు. దే. వి. చోటినేలయందుఁ బుట్టినట్టి ఉప్పు

చోడు. దే. వి. చోటినేల, చోటిమన్ను

చోడోలు. దే. వి. ఏఁకు.గు వీఁపుమీఁద కూర్చుండుట కమర్చిన తొట్టి. రూ. చోడోలి, చోడోలీ

చోతా. త. వి. డోలి

చోతి. త. వి. ప్రతిపత్తిమంను నాలుగవ తిథి, చవుతి

చోదు. దే. వి. ఒకదినమునకుల్లాయి

చోదంతి. త. వి. ఇంద్రుని యేనుఁగు

చోదరి. దే. వి. పరగణాతుఁగాని గ్రామము నతుఁగాని పెత్తనకాఁడను శాఁపు

చోని. హిం. వి. దండువిడిసినచోటు

చోపటము. దే. వి. ఆవరణము, ప్రవారి

చోపద. త. వి. పద్యవిశేషము

చోపదము. త. వి. నాలఁగుమూలలు, గీతవిశేషము

చోపుటము. త. వి. నాలుగుకాళ్లు పైకెత్తి దాఁటెడు దాటు [ఉప్పు, లొట్ట

చోయు. దే. వి తీపుతో కలసిన ఇంచుక

చోరుగొట్టు. దే. అ. క్రి. లొట్టలువేయు. రూ. చోరుకొట్టు

చోరుకొను. దే. స. క్రి. తెగతిను

చోలము. దే. వి. ఆర్ధకూప్యము

చోలు. త. వి. బ. ముత్తెపుకాంతి, చెవులు

చోవంచ. దే. వి. చవ్వంచ. రూ. చోవంచి

చోషట్టి. త. సర్వ. ఆఱువదినాలుగు

చోసాలం. త. వి. నడుమ బయలుపు నాలఁగుప్రక్కలఁగట్టడముగలయిల్లు

చోసీతి. త. సర్వ. ఎనుబదినాలుగు

ఛ

ఛ. ఒక యక్షరము

ఛందనము. స. వి. మనోహరమగునది

ఛందము. స. వి. అభిప్రాయము, వశము, ఇచ్ఛ, విధము, పద్యలక్షణశాస్త్రము, గాయత్రి మున్నగు నిరువదియాఱిట నొకటి, వేదము, అభిలాషము, కపటము, పద్యము

ఛందస్సు. స. వి. పద్యలక్షణము చెప్పెడు శాస్త్రము, ఛందము

ఛగణము. స. వి. ఏఱుపిడుక

ఛగము. స. వి. మేకపోతు

ఛగల. స. వి. బొద్దికూర†

ఛగలము. స. వి. నీటికోక, మేఁకపోతు, పిడకనిప్ప, బొద్ది†, ఒకదేశము

ఛగలి. స. వి ఆఁడుమేఁక, బొద్ది†

ఛట. స. వి. గుంపు వరుస, కాంతి

ఛటచ్ఛట. స. వి. యుద్ధమునందగు ధ్వనికనుకరణము

ఛటాఫలము. స. వి. పోక† [గొడుగు

ఛత్ర. స. వి. కొత్తిమిరిమొక్క, పుట్ట

ఛత్రకము. స. వి. గుర్రడికామంచి†, పక్షివిశేషము, గొడుగు

ఛత్రగ్రాహి. స. వినా. గొడుగుపట్టువాఁడు. రూ. ఛత్రధరుఁడు

ఛత్రపతి. స. వి. చక్రవర్తి [పత్తిరి†

ఛత్రపత్రము. స. వి. మెట్టతామర†, బిజ

ఛత్రభంగము. స. వి. రాజ్యనాశము, ముండమోపితనము, స్వాతంత్ర్యము

ఛత్రము. స. వి. గొడుగు, అచ్ఛాదనము, చేనెపెట

ఛత్రాకము. స. వి. పుట్టగొడుగు [గొడుగు

ఛత్రాకి. స. వి. సర్పాక్షీపృక్షము†, పుట్ట

ఛత్రాతిఛత్రము. స. వి. గడ్డిదుబ్బు
ఛత్రి. స. వి. చిన్నగొడుగు, మంగలి
ఛత్రిక. స. వి. పుట్టగొడుగు [వాడు
ఛత్రికుడు. స. విణ. గొడుగుమోయు
ఛత్వరము. స. వి ఇల్లు, పూరిల్లు
ఛదనము. స. వి. ఆకు, ఈక, తొక్క, కప్ప, చీకటిమ్రాను
ఛదము. స. వి. ఆకు, తొక్క, తమాలము†
ఛది. స. వి. ఇంటికప్ప
ఛదిస్సు స. వి. పటలము, ఇంటికప్ప, ఇల్లు
ఛద్మము. స. వి నెపము, మోసము, ఇల్లు, మూర్ఖ. ఆకారగోపనము
ఛద్మి. స. విణ. మాయువేషమువేయువాడు
ఛనుండుడు. స. విణ. దిక్కులేనివాడు
ఛన్నము. స. విణ. కప్పబడినది, దాచబడినది, ఏకాంతము
ఛన్నవీరుడు. స. వి. శివుడు [ఉమ్మెత్త†
ఛర్దనము. స. వి. వమనము, వేపచెట్టు†
ఛర్దము. స. వి. వాంతి
ఛర్ది. స. వి. వమనము, వీర్యము
ఛర్దిక. స. వి. వమనము, విష్ణుక్రాంత†
ఛలకుడు. స. విణ. మోసపుచ్చువాడు
ఛలనము. స. వి. మోసముచేయుట. రూ. ఛలన
ఛలము. సం వి. నెపము, నెపుదీయుట, ఒక యభిప్రాయముతో చెప్పినమాటకు వేఱొక యర్థముచేసికొని వాదించుట, ఉన్నరూపమును కప్పుట. మిమ, అ న్యాయయుద్ధముచే యుద్ధమర్యాదలు కప్పుట, మూర్ఖపు పట్టుదల, తొట్రు పాటు, మోసము, జల్పదోషములలో నొకటి
ఛలి. స. విణ. మోసగాడు
ఛలితము. స. వి. మోసము, వంచించుట. విణ. మోసముచేయబడినది
ఛలోక్తి. స. వి. ఒకయభిప్రాయముతో చెప్పినపదమునకు వఱియొక యభిప్రాయముచేసికొని ఉత్తరము చెప్పుట
ఛల్లి. స. వి. చెట్టుపట్ట, తీగ, సంతానము
ఛవి. స. వి. కాంతి, కిరణము, చర్మము, రంగు

ఛా

ఛాందసము. స. వి. తెలివితక్కువ, అమాయకత్వము. విణ. చందస్సు సంబంధమైనది, వేదసంబంధమైనది
ఛాందసుడు. స. వి. వేదము చదివిన వాడు, శ్రోత్రియుడు, చదువుకొన్న మూఢుడు, లోకజ్ఞానము లేనివాడు. విణ. వేదస్తమగలవాడు, తెలివితక్కువవాడు
ఛాందోగ్యము. స. వి. ఒకానొకఉపనిషత్తు
ఛాగణము. స. వి. పిడకకిప్ప
ఛాగము. స. వి. మేకపోతు, మేకపాలు, పురోడాశము
ఛాగముఖుడు. స. వి. కుమారస్వామి
ఛాగరథము. స. వి. అగ్ని
ఛాగవాహనుడు. స. వి. అగ్ని
ఛాగి. స. వి. ఆడుమేక. రూ. ఛాగిక
ఛాతము. స. విణ. నలుకబడినది, చిన్నము, బలహీనము
ఛాత్రీదర్శనము. స. వి. తొలిసారిచూపు పాలనుండి మఱుసారు వెన్నతీసి వెంబడిసే కాచిననేయి, హేయంగవీనము
ఛాత్రధ్వంసకుడు. స. వి. కపటశిష్యుడు
ఛాత్రము. స. వి. పెద్దలేనిపెట్టె, ఒకరకము లేసి

ఛాత్రుఁడు. ప. వి. శిష్యుఁడు
ఛాదనము. స. వి. కప్పుట, మూఁత, ఆకు, పత్రము, పల్లగోరింట†. విణ. కప్పునది, కప్పుటకు సాధనమైనది
ఛాదము. స. వి. ఇంటికప్పు
ఛాదితము. స. విణ. కప్పఁబడినది,ఛన్నము
ఛాద్మికుఁడు. స. విణ. మోసకాఁడు
ఛాయ. స. వి. నీడ, కాంతి, రంగు, ప్రతిబింబము, సూర్యునిభార్య, లంచెము, పరుస, కొంచెము, చీఁకటి, గృహము, పోలిక
ఛాయాంకుఁడు. స. వి. చంద్రుఁడు
ఛాయాకరుఁడు. స. విణ. నీడనుగలుగఁజేయువాఁడు, గొడుగుపట్టువాఁడు
ఛాయాతరువు. స.వి. విశేషము నీడనిచ్చు పెద్దచెట్టు†, సురపొన్న †
ఛాయాషష్ఠము. స వి. నక్షత్రపీఠి
ఛాయాపురుషుఁడు. స. వి. తన నీడవలె పురుషాకారముగానుండి ఆకాశమునఁగనఁబడు నొకపదార్థము.
ఛాయాపుత్రుఁడు. స. వి. శని
ఛాయామయము. స. విణ. నీడగలది
ఛాలము. స. వి. బరడు
ఛాలిక్యము. స. వి. గానభేదము

ఛి

ఛి. స. వి. నిందార్థకము
ఛిక్కి. స. వి. తుమ్ము
ఛిక్కిని. స. వి. ముక్కుదగ్గఱ నుంచిన తుమ్ము పుట్టించు నోషధి †
ఛిక్కిక. స. వి. ఛిక్కిని
ఛిత్తి. స. వి. నఱుకుట, కాఁకుఁగు †
ఛిత్తు. స. విణ. ఛేదించునది [ఛాణము
ఛిత్వరము. స. విణ. కోయఁదగినది. వి. ఛిత్వరుఁడు. స. విణ. ఛేదించువాఁడు, ప్రతికూలుఁడు, ధూర్తుఁడు
ఛిద. స. వి. ఛేదము, నఱుకుఁడు
ఛిదకము. స. వి. వజ్రము, గండ్రగొడ్డలి
ఛిదిరము. స. వి. గొడ్డలి, అగ్ని, క్రౌదు, కత్తి, ఎలుక
ఛిదురము. స. విణ. ఛేదించునది, తెగునది, వ్యతిరేకమయినది, ధూర్తము
ఛిద్రము. స. వి. బెజ్జము, కప్ప, లోకము, నింద, తెఱపి, పల్లము, లొమ్మిది అను సంఖ్య
ఛిద్రితము. స. విణ. బెజ్జముపేయఁబడినది
ఛిన్న. స. వి. తిప్పలీఁగ†, పుంశ్చలి
ఛిన్నము. స. విణ ఛేదింపఁబడినది, చేఱు చేయఁబడినది. వి. ఒకానొకజాతిపురుగు
ఛిన్నరుహ. స. వి. తిప్పలీఁగ†, పచ్చ మొగలి† [తీతినవాఁడు
ఛిన్నసంశయుఁడు. స. విణ. సంశయము
ఛిన్నాభిన్నము. స విణ. ముక్కలుముక్కలైనది
ఛిల్ల. స. వి. చిట్టికూర†, చెరడు

ఛు

ఛుచ్ఛుందరము. స. వి. చుంచెలుక
ఛుచ్ఛుందరి. స వి. గంధమూషి, చుంచు
ఛుచ్ఛువు. స. వి. చుంచు
ఛుద్రము. స. వి. ప్రతిక్రియ, కిరణము
ఛుపము. స. వి. కాఁకు, చిన్నతుప్పు, యుద్ధము, గాలి
ఛుర. స. వి. సున్నము [చేయుట
ఛురణము. స. వి. పూయఁట, గచ్చు
ఛురి. స. వి. చేరకత్తి, శస్త్రి. రూ. ఛురిక

ఛురితము. స. విణ. కత్తఁబడినది, కలుపఁబడినది, ఛేదింపఁబడినది

ఛుల్లి. స. వి. చుల్లి, ప్రాయ్యి

ఛూ

ఛూరి. స. వి. చూరకత్తి

ఛూరిక. స. వి. చూరకత్తి, గొడ్డుటావు

ఛే

ఛేక. స. వి. పదవలి

ఛేకము. స. వి. పెంపుడుమృగము, నాగరికము, లేనిటీగ. వి. ప్రాసభేదము, రెండేసివాల్లులు జంటజంటగా ప్రయోగింపఁబడుట

ఛేకానుప్రాస. స. వి. అనుప్రాసాలంకారములలో నొకజాతి

ఛేకోక్తి. స. వి. అర్థాలంకారభేదము

ఛేత్త. స. విణ. ఛేదించువాఁడు

ఛేత్తవ్యము. స. విణ. ఛేదించునది, ఛేదింపఁదగినది. వి. భాజకము, హారము

ఛేదనము. స. వి. ఛేదించుట, భేదము, విభాగించుట, ముక్కలుచేయఁట, నరింపఁజేయుంట. విణ. ఖండించునది, విభాగించునది, పోగొట్టునది, ఛేదనసాధనమైనది

ఛేదము. స. వి. నఱుకుఁడు, తునుక, భిన్నాంకమునందు క్రిందిసంఖ్య, భాజకము, తెంపు, నాశనము

ఛేదించు. స. స. క్రి. నఱుకు, త్రుంచు

ఛేదితము. స. విణ. ఛేదింపఁబడినది

ఛేదితవ్యము. స. విణ. ఛేదింపఁదగినది

ఛేదిల్లు. స. అ. క్రి. తెగు

ఛేద్యము = ఛేదితవ్యము, ఛేత్తవ్యము

ఛేలకము. స. వి. మేఁకపోతు

జై

జైత్రికము. స. విణ. నిశ్చయముఛేదింపఁదగినది

జో

జోది. స. వి. జాలరి

జోకటి. స. వి. చిటిక [పెట్టుట

జోరణము. స. వి. పరిత్యాగము, విడిచి

జోలంగము. స వి. మాదీఫలము†

జు

జ. ఒకయక్షరము

జంగమము. స. వి. జంగమజాతివాఁడు. విణ. తిరుగునది, నడచునది

జంగముఁడు స. వి. జంగమువాఁడు

జంగలము. స. వి. మాంసము, నిర్జనప్రదేశము, అడవి. విణ. విజనము, నిర్జలము

జంగాలము. స. వి. పొలముగట్టు, గనిమ

జంగూలము. స. వి. కపిమరూ. జంగులము

జంఘ. స. వి. కాలిపిక్క

జంఘారికుఁడు. స. వి. దూరముగ ఉత్తరములుమొదలైనవి లేసికొనిపోయి యిచ్చుచు జీవించువాఁడు, పరుగెత్తువాఁడు

జంఘాలుఁడు. స. విణ. మిక్కిలి వడిగ నడచువాఁడు. రూ. జంఘీలుఁడు

జంజము. స. వి. యుద్ధముచేయుంట. విణ. యుద్ధముచేయునది [కోరిండ†

జంతుక స. వి. లక్క, ఒకవిధమగు ఇంగువ,

జంతుఘ్నము. స. వి. మాడిఫలము†, ఎయ్యి విడంగము†, ఇంగువ

జంతుఫలము స వి. మేడిచెట్టు†

జంతునుతి. స. వి. భూమి

జంతువు. స. వి. ప్రాణముకలది, ప్రాణి

జంత్రము. స. వి. యంత్రము
జంపతులు. స. వి. దంపతులు, ఆలుమగలు
జంబాలము. స. వి. ఆడుసు, పాచి, మొగలి†
జంబాలిని. స. వి. నది, ఆడుసుగలది
జంబీరము. స. వి. నిమ్మచెట్టు†, మరువము†, తెల్లగన్నేరు†. రూ. జంబిరము
జంబుకము. స. వి. నక్క. రూ. జేంబూకము
జంబుసుడు. స. వి. వరుణుడు. విణ. నీచుడు
జంబువు. స. వి. నేరేడుచెట్టు†, నేరేడుపండు, నేరేడుదీవి, నేరేడుచేఱు
జంబూద్వీపము. స. వి. భూమియందలి సప్తద్వీపములలో నొకటి
జంబూనది. స. వి. జాంబూనదము
జంబూలమాలిక. స. వి. పెండ్లి, పెండ్లివారొనర్చుకొను పరిహాసము
జంబూలము. స. వి. నేరేడు†, మొగలి† పెండ్లివారు చేసికొను పరిహాసము
జంబూవనము. స. వి. తెల్లదాసనము†
జంభ. స. వి. ఆవులింత [ఆవులించునది
జంభికము. స. వి. నిమ్మ†. విణ. భక్షకము,
జంభనము. స. వి. సంభోగము
జంభభేది. స. వి. ఇంద్రుడు
జంభము. స. వి. నిమ్మచెట్టు†, పల్లు, తిండి, దంతము, పాలు, ఆమ్లులపాచి, భక్ష్యము, దంభము [రము
జంభలము. స. వి. నిమ్మచెట్టు†. రూ. జంబ
జంభారి. స. వి. ఇంద్రుడు, పర్జాయధము, అగ్ని [వాడు
జంభి. స. వి. నిమ్మ†. విణ. ఆవులించు
జంభీరము. స. వి. నిమ్మ†, మరువము†
జంభుడు. స. వి. ఒకరాక్షసుడు
జకుటము. స. వి. మలయపర్వతము, పక్క, పంగపువ్వు, జత
జక్షించు. స. స. క్రి. భక్షించు [కన్న
జగచ్చక్షువు. స. వి. సూర్యుడు, జగము
జగతి. స. వి. లోకము, జనము, భూమి పుట్టుక
జగత్కర్త. స. వి. ఈశ్వరుడు, బ్రహ్మ
జగత్తు. స. వి. జగము, గాలి, భూమి, కామధేనువు. విణ. తిరుగునది
జగత్ప్రాణుడు. స. వి. వాయువు
జగత్ప్రభు. స. వి. పరమేశ్వరుడు, సూర్యుడు
జగత్ప్రేక్షువు. స. వి. పరమేశ్వరుడు
జగత్ప్రళయము. స. వి. బ్రహ్మదేవునిరాత్రి, ప్రళయము
జగదాధారము. స. వి. కాలి, కాలము, జగత్తున కాధారము
జగదుడు. స. విణ. సంరక్షకుడు
జగద్బలుడు. స. వి. గాలి [విష్ణుక్షేత్రము
జగన్నాథము. స. వి. ఒకానొక ప్రసిద్ధ
జగన్నాథుడు. స. వి. విష్ణువు, పరమేశ్వరుడు, దత్తాత్రేయుడు, జగన్నాథక్షేత్రమందున్న విష్ణువు, ఒకానొక కవి (పండితరాయలు)
జగన్నివు. స. వి. జగత్తుచే నమస్కరింపబడునది, అగ్ని, జంతువు
జగన్మోహిని. స. వి. మహామాయ, దుర్గ, విష్ణునియవతారములలో నొకటి
జగన్మాత. స. వి. పార్వతి
జగము. స. వి. జగత్తు
జగరము. స. వి. కవచము
జగలము. స. వి. మద్యపిష్టము, మోసకాడు, కవచము, మంగ†, గోమయము, పేడ

జగలుఁడు. స. విణ. మోసకాఁడు
జగ్ధము. స. విణ. తినఁబడినది. వి. భోజనము
జగ్ధి. స. వి. భోజనము
జగ్ని. స. వి. గాలి. విణ. పోవునది
జగ్మివాసుఁడు. స. విణ. వెళ్లినవాఁడు, పొందినవాఁడు
జఘనచపల. స. వి. ఱంకుటాలు, ఒకానొక మాత్రావృత్తము
జఘనము. స. వి. మొల్ల, పిఱుఁదు, స్త్రీ శ్రోణిపురోభాగము, శ్రోణిపశ్చాద్భాగము
జఘన్యజుఁడు. స. వి. తమ్ముఁడు, ఈఁద్రుఁడు
జఘన్యము. స. వి. మగసుటి, శ్రోణ, గొరిసె, రక్తచందనము. విణ. పెనుకటిది, తక్కువది, నీచము
జఘన్యుఁడు. స. వి. ఈఁద్రుఁడు
జఘ్ని. స. వి. చంపుటకు సాధనమైన ఱాయింధము
జఘ్నువు స. విణ. చంపువాఁడు
జట. స. వి. జేడ, ఊడ, శాఖ, రుద్రజడ†, దూలగొండి†, జటామాంసి†, పిల్లపీచర, ఒకవిధమగు వేదపఠన నియమము
జటాజాటము. స. వి. అల్లిముడివేయఁబడిన పెద్దుకలముడి, శివునిజడ
జటాధారి. స. వి. సన్యాసి, శివుఁడు
జటాయువు. స. వి. ఒకగృధ్రము, గుగ్గిలపుచెట్టు
జటాలము. స. విణ. జేడలుగలది
జటావల్లి. స. వి. రుద్రజేడమొక్క†
జటాసురుఁడు. స. వి. ఒకానొకరాక్షసుఁడు
జటి. స. వి. జేడలుగలసన్యాసి, జోవిసెట్టు†, మట్టి†, సమూహము, జటామాంసి, జట
జటిల. స. వి. పిప్పలిమొక్క
జటిలము. స. వి. సింహము, మచ్చలుగల మేకపోతు, బ్రహ్మచారి, మౌని, కురువేరు. విణ. జేడలుగలది, కలసినది, చిక్కైనది. దట్టమైనది
జటిలీభావము, స. వి. చిక్కు, కలవరము
జటిలుఁడు. స. వి. జడలుగలసన్యాసి
జటులము. స. వి. పుట్టుమచ్చ
జఠరము. స. వి. కడుపు. విణ. మందిసినది, కఠినమైనది, గట్టి. కట్టఁబడినది
జఠరాగ్ని. స. వి. కడుపులోని అన్నాది పదార్థములను జీర్ణముచేయు అగ్ని
జఠరీకృతము. స. విణ. కడుపులో దాఁచఁబడినది [యంసిరిక†
జడ. స. వి. దురదగొండిచెట్టు†, నేల
జడక. న. వి. మనస్సును అంగమును చేష్టలు ఉడిగియుండుట
జడధి. స. వి. సముద్రము. విణ. మందమతి
జడము. స. వి నీళ్లు, సీసము, చల్లదనము, తెలివిలేమి. విణ. చేల్లరిది, తెలివిలేనిది, మూఁగ, అచేతనము
జడాశయుఁడు. స. విణ. బుద్ధిలేనివాఁడు
జడిమ. స. వి. జడత్వము
జడిమము ∞ జడిమ
జడీభావము. స. వి. మాంద్యము
జతుఁడు. స. విణ. మందుఁడు
జతులము స. వి. పుట్టుమచ్చ [వాఁడు
జజ్జి. ఆం. వి. న్యాయాధిపతి, తీర్పుచెప్పు
జజ్జిమెంటు. ఆం. వి. తీర్పు
జతుక. స. వి. చివుకపిట్ట
జతుకృత్తు. స. వి. శోరిందమొక్క
జతుకము స. వి. లక్క, ఇగువ
జతురసము. స. వి. లత్తుక
జతువు. స. వి. లక్క, ఒకజాతిగబ్బిలము

జరూథి. స. వి. కొరిందచెట్టు†, చివుకపిట్ట
జత్రువు. స. వి. మూఁపులయొక్కసంధి యెముక, కొంతులు
జత్వళ్కమము. స. వి. సిలాజిత్తు [లండు
జనంగమఁడు. దే. వి. మాలవాఁడు, చండా
జనకము. స. విణ. పుట్టించునట్టిది
జనకుఁడు. స. వి. తండ్రి, విదేహదేశపు రాజు. విణ. పుట్టించువాఁడు
జనక. స. వి. జనసమూహము
జనత్ర. ప. వి. గొడుగు [పుట్టించునది
జనపము. స వి. పుట్టుక, వంశము. విణ.
జనని. స. వి. తల్లి, దయ, చిలకపిట్ట, ఆదవి మొల్ల†, లత్తుక, జటామాంసి†
జనపదము. స వి. దేశము, గ్రామము
జనపదుఁడు. స. వి. మనుష్యుఁడు
జనప్రవాదము. స. వి. లోకమువదంతి, కింవదంతి, నింద
జనప్రియము. స. వి. మునఁగ†, కొత్తిమిరి. విణ. జనుల కిష్టమైనది
జనము. స వి. ప్రజ, ఒకానొకలోకము, పామరుఁడు, జన్మము, దివసము†
జనయిత. స.వి. తండ్రి.విణ.పుట్టించువాఁడు
జనయిత్రి. స. వి. తల్లి [కంఠధ్వని
జనరవము. స. వి. నింద, కి వదంతి, జన
జనశ్రుతి. స. వి. జనులు చెప్పుకొనెడు వృత్తాంతము
జనస్థానము. స. వి. దండకారణ్యమున ఋషులుగల భాగము
జనాగము. స. వి. కుటుంబము
జనాంతము. స. వి. దేశము, నిర్జనప్రదేశము, జనసమూహము, జనసంఘము, జనపదము
జనాంతికము. స. వి. జనసమీపము, నాటకములందు ప్రక్కనున్నపాత్రధారికి వినఁబడకుండ చేసినడ్డుపెట్టుకొనిచేయు సంభాషణము. క్రి. విణ. అప్రకాశముగా
జనాతిగము. స. విణ. మనుష్యాతీతము
జనాభా. హిం. వి. జనసంఖ్య
జనార్దనుఁడు. స. వి. హరి, పురుషార్థవిషయమై జనులచే కోరఁబడువాఁడు, జన్మములేకుండ చేయువాఁడు - విష్ణువు
జనాశ్రయము. స. వి. మండపము, జనులు చేరియుండునట్టిచోటు
జని. స. వి. పుట్టుక, ఆఁడుది, పెండ్లామ, కోడలు, కొరిందచెట్టు†, జనని, జనువు
జనించు. స. అ. క్రి. పుట్టు. రూ. జనియించి
జనుఁడు. స. వి. మనుష్యుఁడు. విణ. పామరుఁడు
జనువు. స. వి. పుట్టుక, జనపము, జాతువు
జనుసాంధుఁడు. స. విణ. పుట్టుగ్రుడ్డి
జన్మకృతుఁడు. స. వి. తండ్రి
జన్మపత్రిక. స. వి. జాతకము
జన్మభూమి. స. వి. ఒకఁడు పుట్టినభూమి, ఆఁడుగుఁటి
జన్మము. స. వి. పుట్టుక, ఉద్భవము, నీరు
జన్మరాశి. స.వి. పుట్టినపుడు చంద్రుఁడున్న రాశి
జన్మర్క్షము. స. వి. జన్మనక్షత్రము
జన్మశోధనము. స. వి. జన్మమును శోధించుట, పుట్టుకతో కలిగిన దేవఋషిపితృఋణ విమోచనము
జన్మాంతరము. స. వి. మఱియొక జన్మము
జన్మి. స. వి. జాతువు, దేవాధారి
జన్మించు. స. అ. క్రి. పుట్టు
జన్య. స. వి. తల్లిచెలికత్తె, తోడిపెండ్లికూఁతురు, సుఖము

జన్యము. స. వి. పుట్టుట, యుద్ధము, అంగడి, నింద, కింపదంతి, అపవాదము. విణ. పుట్టుటకుఁ దగినది, పుట్టుచున్నది, పుట్టించునది, జనహితమైనది, నిందితము

జన్యుఁడు. స. వి. తండ్రి, తోడిపెండ్లికొడుకు. విణ. పుట్టఁదగినవాఁడు, పుట్టించువాఁడు

జన్యువు. స. వి. జంతువు, అగ్ని, ధాత, తండ్రి, అగ్ని, బ్రహ్మ, సంతతి

జప. స. వి. దాసనపృథుము †

జపమాల. స. వి. జపసాధనమయినతాపళము

జపనము. వి. జపముచేయుట

జపము. స. వి. మంత్రావృత్తి, వేదాధ్యయనము. విణ. జపించునది

జపాపుష్పి. స. వి. దాసనపృథుము †

జపించు. స. స. క్రి. జపముచేయు. రూ. జపియించు [జపింపఁదగినది

జప్యము. స. వి. మంత్రము, జపము. విణ.

జబరు. హిం. వి. బలాత్కారము

జబరుదస్తీ = జబరు [నుండు

జమాయించు. గ్రా. అ. క్రి. ఆడంబరముగా

జయ. స. వి. పార్వతి, పార్వతి చెలికత్తె, శుక్లకృష్ణపక్షములందు 3, ర, ఁ3, తిథివిశేషము, చెల్లిచెట్టు †, ఒక సంవత్సరము, ఒకవిధమగు పతాక

జయంతము. స. వి. ఒకజాతి తాళము, ఒకానొకగ్రామము

జయంతి. స. వి. ఇంద్రుని కూఁతురు, పార్వతి, దెక్కాము, శ్రీకృష్ణ జన్మదినము, అవతారపురుషుల జన్మదినము

జయంతుఁడు. స. వి. ఇంద్రునికొడుకు, భీముఁడు, రుద్రులలో నొకఁడు, చంద్రుఁడు

జయఘంటు. స. వి. కేగంట

జయచూళి. స. వి. వ్యూహభేదము

జయనము. స. వి. జయించుట, గుఱ్ఱము మొదలగువాని కవచము

జయపత్రము. స. వి. రాజు జయించినవానికిచ్చు పత్రము, భూమిని దిద్దగు సపుడు ఆశ్వమేధాశ్వము నుదుటఁ గట్టుపత్రము [దీవించు

జయపెట్టు. మి. అ. క్రి. జయజయ అని

జయమంగళము. స. వి. రాజులెక్కెడు ఏనుఁగు, జయపెట్టుట, తాళవిశేషము

జయము. స వి. యుద్ధాదులలో గెలుపు, లోఁబఱచుట, పరులకన్నఁగొప్పతనము, భారతాదిగ్రంథము

జయవారము. స. వి. మంగళవారము

జయవాహిని. స. వి. శచీదేవి, వావిలి †

జయస్తంభము. స వి. ధ్వజస్తంభము, జయసూచనగా నాటఁబడుస్తంభము

జయి. స. విణ. జయశీలుఁడు

జయించు. స. స. క్రి. గెలుచు, వశపఱచుకొను

జయుఁడు. స. వి. ఇంద్రునికొడుకు, భీమద్రుఁడు, యుధిష్ఠిరుఁడు, విష్ణువుద్వారపాలకుఁడు, అర్జునుఁడు

జయ్యము. స. విణ. గెలువశక్యమైనది

జర. స. వి. ముసలితనము, ఒకానొక రక్కసి, జీర్ణమగుట

జరఠము. స. విణ. ముదిసినది, గట్టియైనది, కఱకైనది, తెల్లనిది, పండినది. వి. ముదిమి

జరణము. స. వి. జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, లవణము, కసింద †, ఇంగువ, కొంగల్వకోస్టు, ముదిమి. విణ. జీర్ణముచేయునది, శిథిలముగా చేయునది

జరఠి. స. వి. వృద్ధురాలు. (రూ. జరఠిక) వృద్ధుడు
జరఠిక. స. వి. ముసలిది
జరత్కారుడు. స. వి. ఆస్తీకునితండ్రి
జరాత్కారువు. స. వి. వాసుకిసోదరుడు, మనసాదేవి
జరద్గవము. స. విణ. ముసలియెద్దు
జరము. స. విణ. ముదిసినది.వి.శిథిలమగుట
జరాధీరువు. స. వి. మన్మథుడు, జరవలన వ్రీడయువాడు
జరాయుజము. స. విణ. మావివలనఁబుట్టినది
జరాయువు. స. వి. మావి, గర్భాశయము
జరి. స. విణ. వృద్ధుడు
జరిత. స. విణ. జీర్ణించునది, ముదిసినది
జరుఁడు. స. వి. ముసలివాడు
జర్జరము. స. వి. పాఁచి, ఇంద్రధ్వజము, ఒకానొక రత్నదోషము. విణ. శిథిలమైనది, జీర్ణించినది, ముదిసినది
జర్జరితము. స. విణ. శిథిలమైనది, జీర్ణము చేయఁబడినది [శిథిలమైనది
జర్జరీకము. స. విణ. పెక్కుతూంట్లు గలది,
జర్ణము. స. వి. పెట్టు [వృద్ధుడు
జర్ణుఁడు. స. వి. చంద్రుఁడు. విణ.
జర్తిలము. స. వి. అడవిసువ్వలు
జర్తువు. స. వి. ఏనుఁగు, యోని
జలంగముఁడు. స. వి. మూలవాడు
జలకంటకము. స. వి. శృంగాటకము†, మొసలి
జలకము. స. వి. శంఖము
జలకరంకము. స. వి. నారికేళము, మేఘుము, తామర, శంఖము
జలకల్కము. స. వి. బురద
జలకాకము. స. వి. వీరుతాఁకి
జలకుక్కుధము. స. వి. కోయష్టికము, ముసలికొంగ
జలకూపి. స. వి. నీటిచెలమ, కోనేఱు
జలకేళి. స. వి. జలక్రీడ
జలక్రియ. స. వి. పితృతర్పణము
జలక్రీడ. స. వి. నీటిలో దిగి చల్లులాడుట
జలగుల్మము. స. వి. నీటినుడి, తాఁచేలు, నలుచేదరపు కొలను [చెడు జంతువు
జలచరము. స. వి. జలమునందు సంచరిం
జలజంతుక. స. వి. జీలగ
జలజము. స. వి. తామర, శంఖము, జల జంతువు, చేప, సముద్రపు టుప్పు, నాఁచు, ప్రల్ల†, ఎఱ్ఱగన్నేరు, సున్నపుగుల్ల
జలజాసనుఁడు. స. వి. బ్రహ్మ
జలజివ్యాము. స. వి. మొసలి
జలజీవి. స. వి. జాలరి. విణ. జలముచే జీవించునది, జలమందు జీవించునది
జలజూఁడు. స. వి. చంద్రుఁడు
జలతరంగము. స. వి. కరడు, అల, వరుసగా గిన్నె లుంచి షడ్జాదిస్వరముల కనుగుణముగా ధ్వనించునట్లు నీరుపోసి పుడుకలతో వాయించు వాద్యము
జలతస్కరుఁడు. స. వి. సూర్యుఁడు
జలతాడనము. స. వి. ఉపయోగములేని పని, నీళ్లమీఁదగొట్టుట
జలత్రము. స. వి. గొడుగు
జలదం. స. వి. విద్యుత్తు [శరత్కాలము
జలదక్షయము. స. వి. మేఘుక్షయము,
జలదము. స. వి. మేఘుము, కర్పూరము, ముస్తె†
జలదాగమము. స. వి. వర్షాకాలము

జలధరమాల. స. వి. పండ్రెండక్షరముల పాదము గల ఛందస్సు [ద్రము
జలధరము. స. వి. మేఘము, ముస్తె†, సము
జలధి. స. వి. సముద్రము, కోటికోట్లు
జలనిధి = జలధి, శాలుగు అను సంఖ్య
జలనిర్గమము. స. వి. నీళ్లు పెలికిఁబోవుట కేర్పఱిచిన తూము, నీటిమ్రుగ్గ, నీరు పైకుబుకుట
జలనీలి. స. వి. పాఁచి, నాచు
జలపంజరము. స. వి. వస్త్రవిశేషము
జలపతనము. స. వి. సముద్రప్రయాణము
జలపాయి. స. విణ. నీళ్లు త్రాగువాఁడు
జలప్రాయము. స. వి. అనూపము, జవుకు భూమి. విణ. జలాధిక్యము గలది
జలప్రియము. వానకోయిల, చేప
జలబంధువు. స. వి. చేప
జలబాలిక. స. వి. మెఱుపు
జలబిందుజ. స. వి. బొన్నచక్కెర
జలబింబము. స. వి. నీటిమ్రుగ్గ, నీటిలోని ప్రతిరూపము
జలబిల్వము. స. వి. ఎండ్రి, తాఁబేలు, జలముగల నలుచేదరపు కొలను
జలభృత్తు. స. వి. మేఘము, కర్పూరము. విణ. జలమును ధరించునది(కుండమొ.)
జలభూషణము. స. వి. గాలి
జలమాడు, మి. ఆ. క్రి. స్నానముచేయు
జలము. స. వి. నీళ్లు, తురువేరు, గోగర్భ పిండము, పూర్వాషాఢా నక్షత్రము. విణ. జడము
జలముచము. స. వి. మేఘము, కర్పూరము
జలయంత్రము. స. వి. ధారాయంత్రము, నూతిగిరక, నీటిగడియారము
ఒలరంబము. స. వి. జలావర్తము, నీటి బొట్టు, పాము
జలరసము. స. వి. సముద్రపు టుప్పు
జలరాక్షసి. స. వి. ఉప్పసముద్రములో నుండు ఛాయాగ్రహము, సింహిక
జలరాశి. స. వి. సముద్రము, కర్కాటాది
జలరుహము. స వి. కమలము [వాఁడు
జలవాహకుఁడు. స. విణ. నీళ్లు మోయు
జలవాహిని. స. వి. నీళ్లుపోయెడుగొప్పతూము
జలవికారము. స. విణ. జలమయము
జలవిషువము. స. వి. తులారాశి, తులా సంక్రమణము
జలవృశ్చికము. స. వి. నీటితేలు, రొయ్య
జలవేతసము. స. వి. నీరుప్రబ్బలి
జలవ్యాళము. స. వి. నీటిపాము
జలశాయి. స. వి. విష్ణువు
జలశుక్తి. స. వి. కప్పచిప్ప
జలసూత్రము. స. వి. ఎత్తుపాత్రలోనుండి దిగువపాత్రలోనికి నీరు పడుటకై రెండు కొనలను గొట్టములు కట్టి ఆ పాత్రములలో నుంచిన దారము. (సైఫ్. ఆంగ్ల.) పైకి చిమ్ముచుండెడి కృత్రిమమగు నీటియూట
జలస్తంభన. స. వి. అణువదినాల్గుకళలలో నొకటి, జలమును స్తభింపఁజేయు మంత్రాది, జలమును స్తంభింపఁజేయుంట
జలహాసము. స. వి. నురుఁగు [నట్టి దారి
జలాంచలము. స. వి. నాఁచు, నీరుపాఱు
జలాంజలి. స వి. నీటిదోయిలి, పితృదేవ తలకు తర్పణముగావిడుచుదోసెడునీరు
జలాకరము. స. వి. సప్తసముద్రములలో నొకటి (మంచినీళ్లసముద్రము)
జలాక. స. వి. జలగ [ఆకాశము
జలాక్షరము. స. వి. నీటిమీఁది వ్రాత, జలాగమము. స. వి. వర్షము, వర్షకాలము
జలాధారము. స. వి. కొనేరు, మడుగు

జలార్ణవము = జలాకరము
జలార్ద్రి. స. వి. నీటిచే తడిసిన విసనకఱ్ఱ
జలాలుకము. స. వి. తామరదుంప
జలాశయము. స. వి. నీటిదొంకి, నీటివట్టి వేరు, సముద్రము, పరికెగడ్డ. విణ. మందబుద్ధి
జలాక. స. వి. జేలగ, అంతరదామర
జలేంధనము. స. వి. జలములే కట్టెలుగాఁ గలది, బడబాగ్ని, మెఱుపు మున్నగువాని తేజస్సు
జలేశాహాఁడు. స. వి. నీటిలో మునిఁగిన వస్తువులను అందు మునిఁగి తీయువాఁడు
జ్యోచ్ఛ్వాసము. స వి. పరీవాహము, అలుఁగు, కలుఁజు
జలోదనము. స. వి. తూటినిళ్లయన్నము
జలోదరము. స. వి. కడుపులో నీరుచేరుట వలనఁ గలుగు ఒకానొకరోగము
జలౌకసము. స. వి జేలగ, జలజంతువు
జల్పకుఁడు. స. వి. వదరుపోతు, కథకాఁడు. రూ. జల్పాకుఁడు
జల్పనము స. వి. పనికిమాలిన మాటలాడుట, ప్రేలుట
జల్పము. స. వి. ఉభయంకృము కానిమాట, ప్రలాపము, పరమతమును ఖండించి స్వమతమును నిలుపుట
జల్పవాది. స. విణ. మాటకారి
జల్పాకుఁడు. స. విణ. ఉభయంకృముకాని పెక్కుమాటలాడువాఁడు, ప్రేలరి
జల్పితము. స. విణ. చెప్పఁబడినది. వి. చెప్పుట, వదరుట
జవ. స. వి. చాపసపృష్ఠము†
జవసము. స. విణ. వడిగలది. వి. వడి, వేగము, వడిగలసుఱ్ఱము, యవసదేశము
జవని. స. వి. తెర, ఓమధి విశేషము
జవనిక. స. వి. తెరచీర. రూ. యవనిక
జవనిమ. స. వి. వేగము
జవము. స. వి. వడి. విణ. వడిగలది
జవసము. స. విణ. పశువులమేఁతగడ్డి
జవాది. స. వి. సంకుమదము, జేవ్వాది
జవాను. దే. వి. బంట్రౌతు, పాడగరి. రూ. జమాను
జవాహిరి. దే. వి. రత్నములు పొదిగిన నగలు వస్త్రములు మొదలైనవి
జవి. స. వి. గుఱ్ఱము, లొట్టియ. విణ. వేగముగలది
జవిష్ఠము. స. విణ. అతివేగము గలది
జవీయము. స. విణ. మిక్కిలి జలముగలది
జస్రము. స. వి. అలసట
జహకము. స. వి. కాలము, విడ్డ
జహత్స్వార్థ. స. వి. పదము ప్రకరణమునను సరించి తనపున్న యర్థమును విడిచి యర్థాంతరము తెలుపుట
జహదజహల్లక్షణ. స. వి. పదము వాచ్యార్థమున కొంత భాగము విడిచి కొంత భాగము గ్రహించునట్టి లక్షణ
జహల్లక్షణ = జహత్స్వార్థ [ప్రకాశము
జహాకము. స. వి. ప్రపంచనాశము, జహితము. స. విణ. విడువఁబడినది
జహ్నువు. స. వి. పంకటి, విడ్డ
జహ్నుతనయ. స. వి. గంగ
జహ్నువు. స. వి. విష్ణువు, ఒకానొకరాజు

జా

జాంగలము. స. వి. ఒకానొకదేశము, అవదబీజకాయ, కపుఁజే, మెరక నేల, మాంసము. విణ. పశుప్రాయము
జాంగలి. స. వి. విషవైద్యుఁడు, విషమును బోఁగొట్టువిద్య, పాట్లకాయ. రూ. జాంగులి†

జాంగలికుఁడు. సం. వి. విషవైద్యుఁడు, గారడివాఁడు

జాంగులి. సం. వి. విషవైద్యుఁడు, పాములవాఁడు, విషమును హరించు నొకానొక విద్య [పాములవాఁడు

జాంగులికుఁడు. సం. వి. విషవైద్యుఁడు,

జాంఘికము. సం. వి. లొట్టియ

జాంఘికుఁడు. సం. వి. గ్రామాంతరములకు వర్తమానములను తీసికొనిపోయి వచ్చి చెప్పి జీవించేవాఁడు

జాంపత్యము. సం. వి. దాంపత్యము

జాంబవము. సం. వి. చేరేడుపండు, బంగారు

జాంబీరము. సం. వి. నిమ్మపండు

జాంబూనదము. సం. వి. బంగారు, ఉత్తమోత్త మెట్టు†

జాగరం. సం. వి. జోగారము, కవచము

జాగరణము. సం. వి. మేలుకోలు, నియమముతో రాత్రియంతయుం మేలుకొనియుండుట, ప్రమాదము లేకుండుట

జాగరము. సం. వి. మేలుకొనుట, కవచము, ప్రమాదములేకుండుట. విణ. మేలుకొనియుండునది, జాగ్రత్తగలది

జాగరి. సం. విణ. జాగరణశీలుఁడు, ప్రమాదము లేనివాఁడు. రూ. జాగరిత

జాగరించు. సం. ఆ. క్రి. మేలుకొను, రాత్రియంతయు నిద్రలేక మేలుకొనియుండు

జాగరిత. సం. విణ. మేలుకొనియుండువాఁడు, జాగ్రత్తగలవాఁడు. రూ. జాగరి

జాగరిల్లు = జాగరించు [జాగ్రత్త

జాగరూకత. సం. వి. మేలుకొనియుండుట,

జాగరూకుఁడు = జాగరిత

జాగర్తి. సం. వి. జాగారము

జాగార్యం. సం. వి. మేలుకొనియుండుట

జాగీరు. దే. వి. రాజుగారి బహుమానాదికము

జాగుడము. సం. వి. కుంకుమపువ్వునకు ప్రసిద్ధమైన యొకానొక దేశము, కుంకుమపువ్వు

జాగ్రత్. సం. వి. ఒకయవస్థ. విణ. మేలుకొనియుండువాఁడు (దీనికి తెనుఁగున వ్యస్తముగా ప్రయోగములేదు)

జాగ్రత = జాగర్త [భద్రముచేయు

జాగ్రత్తచేయు. దే. స. క్రి. సిద్ధముచేయు,

జాగ్రము. సం. వి. మేలుకొనియుండుట

జాఘని. సం. వి. తొడ, తొడ

జాఙి. సం. విణ. యుద్ధముచేయువాఁడు

జాజ్వల్యమానము. సం. విణ. మిసలప్రకాశించుచున్నది, మిక్కిలిమండుచున్నది

జాఠరము. సం. వి. జఠరాగ్ని, ఆఁకలి, ముత్తెములలో నొక దోషము. విణ. జఠరసంబంధమైనది, జఠరమందున్నది

జాఠరరసము. సం. వి. అన్నకోశములోని యాహారమును జీర్ణింపఁజేయురసము

జాఠరుఁడు. సం. వి. పుత్రుఁడు [త్వము

జాడ్యము. సం. వి. జడత, రోగము, మూర్ఖ

జాడ్యాగ్ని. సం. వి. నిమ్మ†

జాత. సం. వి. కూఁతురు, నాట్యపరిభాషలో ప్రేమసూచకముగ స్త్రీ బాలపాత్రలను పిలుచుమాట

జాతకము. సం. వి. జన్మపత్రిక, కోటి, సభాలీయ సమూహము. విణ. పుట్టినది

జాతకర్మము. సం. వి. పుట్టినవెంటనే బిడ్డలకు తండ్రిచేయు సంస్కారవిశేషము

జాతకుఁడు. సం. విణ. పుట్టినవాఁడు

జాతపత్య. సం. వి. బిడ్డలుగన్న స్త్రీ

జాతము. స. వి. సమూహము, పుట్టుక, పురుడు, కులము. విణ. పుట్టిన, స్పష్టము, సంభవించునది

జాతరూపము. స. వి. బంగారు, ఉమ్మెత్త చెట్టు†, పుట్టినరూపము. విణ. పుట్టిన రూపము కలది

జాతవేదుఁడు. స. వి. అగ్ని [జాతపత్య

జాతాపత్య. స. వి. బాలెంతరాలు. రూ.

జాతాశౌచము. స. వి. పురుడు

జాతి. స. వి. పుట్టుక, వర్ణము, కులము, సామాన్యము, జాజికాయ, దినుసు, ప్రాప్యి, అర్థాలంకారభేదము, షడ్జ స్వరములు, ఉసిరిక†, పథ్య భేదము, శాస్త్రప్రమాణములలో నొకటి (అనేక వ్యక్తులుగలది) విణ శ్రేష్ఠమైనది, సొగసైనది

జాతికోశము. స. వి. జాజికాయ

జాతిసాగు. మి. వి. ఒకానొకజాతిపాము

జాతిపత్రి. స. వి. జాపత్తిరి

జాతిఫలము. స. వి. జాజికాయ

జాతిభ్రష్టుఁడు. స. విణ. కులము పోఁగొట్టుకొన్నవాఁడు [దేశభ్రష్టుఁడు

జాతివాఁడు. దే. వి. (వా.) యూరోపు

జాతీఫలము. స వి. జాజికాయ

జాతీయము. స. విణ. ఒకజాతికి సంబంధమైనది, స్వాభావికమైనది, దేశీయము, ఒక తద్ధితప్రత్యయము

జాతుషము. స. విణ. లక్కవలనఁ గలిగినది

జాతోత్తము. స. వి. కాలంపట్టినయెద్దు

జాత్యంధుఁడు. స. విణ. పుట్టుగ్రుడ్డి

జాత్యము. స. విణ. మంచికులమందుఁ బుట్టినది, చక్కనిది

జాదఱి. స. వి. పీతాదేవి

జానపదము. స. వి. దేశము, గ్రామము, గ్రామములనుండి పొందు పన్ను మొ.

జానపదుఁడు. స. వి. మనుష్యుఁడు

జానపదులు. స. వి. పల్లెబూరివాండ్రు, మోటువాతు

జాని. స. వి. ముదిమి, వృత్తియందు జాయాశబ్దమున కాదేశముగా వచ్చు రూపము

జానుపఘ్నము. స. వి. మోఁకాటిలోఁతు

జానువు. స. వి. మోఁకాలు

జాపకము. స. వి. గంధకాష్ఠవిశేషము, మ్రానిపసువు [వ్రతి

జాపకుఁడు. స. విణ. జపముచేయువాఁడు,

జాపము. స. వి. జపము, వేదాధ్యయనము. విణ. జపసంబంధమైనది

జాప్యము. త. వి. జోగు

జాఫరా. హిం. వి. చాయతగ్గిన యెఱుపు రంగు. రూ. జాబరా

జాపాలుఁడు. స. వి. మేఁకలమేపువాఁడు, ఒకానొక ఋషి.

జామ. స. వి. కుమారై

జామదగ్న్యుఁ. స. వి. పరశురాముఁడు

జామాత. స. వి. అల్లుఁడు, పెనిమిటి, స్వామి, ప్రాద్దుతిరుగుడు

జామాతృకుఁడు. స. వి. అల్లుఁడు

జామి. స. వి. కులకాంత, తోడఁబుట్టినది, సోమి, జామచెట్టు, కోడలు, గడ్డి, జలము, ఒకానొక దేశము

జామిత్రము స. వి. జాతకములోనిసప్తమ స్థానము, కళత్రస్థానము [కొడుకు

జామేయుఁడు. స. వి. తోడఁబుట్టినదాని

జాయ. స. వి. అగ్నిసాక్ష్యముగ పెండ్లాడిన పెండ్లామ

జాయఫలము. ప విణ. కలుపుచున్నది

జాయా. హిం. వి. నష్టము, చెఱుపు
జాయాజీవుఁడు. స. వి. వేషగాఁడు, నాట్యముచేయువాఁడు, భార్యపలన జీవించువాఁడు. రూ. జాయానుజీవుఁడు
జాయువు. స. వి. మందు
జారత్వము. స. వి. వ్యభిచారము
జారధవుఁడు. స. వి. విటుఁడు
జారిణి. స. వి. అంకుటాలు
జారి. సం. వి. ఆజ్ఞాయగుట, నెఱవేర్పు
జారిణుఁడు. స. వి. వ్యభిచరించెడు పురుషుఁడు, అంకుమగఁడు [విశేషము
జాలఁపము. స. వి. ఒకదేశము, ఆసన
జాలకము. స. వి. లేతమొగ్గ, కసుగాయ, వల, పక్షిఘాతుఁడు, కపటము, అరటి చెట్టు†, మునగకాయ, కిటికీ, ఆభరణ విశేషము
జాలకుఁడు. స. విణ. వలపన్నువాఁడు
జాలగోణిక. స. వి. పెరుఁగుచిలుకకుండ
జాలపాదము. స. వి. బాతు, హంస†, రాజహంసము, కోడి, నీటికోడి. విణ. వలవంటిపాదముగలది
జాలము. స. వి. కిటికీ, వల, సమూహము, మొగ్గ, ఇనుపతీగలతో అల్లినికవచము, కపటము, మాయ, కడవచెట్టు
జాలి. స. వి. పాట్లచెట్టు†, జాలరి, మాయకాఁడు
జాలిక. స. వి. వలవంటి చేతగలవస్త్రము, ఏఫవ, మేలిముసుగు, జలగ, ఇనుము, సాలెపురుగు, కవచము, అరటి†
జాలికము. స. వి. సాలెపురుగు, ఊరివఱకు
జాలిపుఁడు. స. వి. బెస్తవాఁడు, బోయవాఁడు, మోసకాఁడు, పక్షులపట్టువాఁడు, ఇంద్రజాలికుఁడు, గ్రామాధిపతి
జాలు. ధా. వి. పేటిపాఱుదల
జాల్మఁడు. స. విణ. చక్కఁగా యోచించక పనిచేయువాఁడు, పామరుఁడు, క్రూరుఁడు
జావన్యము. స. వి. వేగము
జాషము. దే. వి. చోఁడు [నల్లనితొండ
జాహసికము. స. వి. పిల్లి, మంచము, జలగ,
జాహ్నవి. స. వి. గంగానది

జి

జి = జీ, పూజ్యులైనవారి నామములకుఁజేర్చు పదము
జింక. దే. వి. ఇట్టి, లేడి
జింకతలచుక్క. దే.వి మృగశీర్షనక్షత్రము
జింకతలచుక్కనెల. దే.వి.మార్గశీర్షమాసము
జింకతాలుపరి. దే. వి. చంద్రుఁడు, శివుఁడు
జింకతాలుపు = జింకతాలుపరి. రూ. జింకతాల్పు
జింకపొక్కిలి. దే. వి. కస్తూరి, మృగనాభి
జింకమావుదేవర. దే. వి. వాయువు, గాలి
జింకరవుతు. దే. వి. వాయువు
జింగి. స. వి. మంజిష్ఠవృక్షము†
జింగిణి. దే. విణ. పొట్టివాఁడు
జింజిరి. దే. వి. గొలుసు
జిక్కుతురక. దే. వి. పక్షివిశేషము
జిగటు. దే. వి. బంక, బందన
జిగమిష. సం. వి. పోవనిచ్ఛ
జిగమిషువు. స. వి. పోవనిచ్ఛగలవాఁడు
జిగి. దే. వి. కాంతి, రంగు, ప్రకాశము, కాంతి యను నొక కావ్యగుణము
జిగిదేఱు. దే. ఆ. క్రి. కాంతివంతమగు
జిగిని. దే. వి. స్త్రీకంఠాభరణవిశేషము
జిగిమానము. దే. వి. పిసినితనము
జిగిలి. దే. విణ. చిక్కనైనది
జిగిలికాఁడు. దే. వి. సౌందర్యవంతుఁడు

జీమ్. స. వి. గెలవనిచ్చు, ప్రయత్నము, ఆలోచయము

జీషువు. వ విణ. గెలువనిచ్చగలవాడు

జీసురు. దే. వి. అంటుకొనునది, బంక, పక్షులుపట్టుటకై జిగురు పూసిన చారము లేక పుల్లలు, బిగట, నునుపు

జీసురుకొను. దే. అ. క్రి. బ దనగొను

జీసురుగండె. దే. వి ఉచ్చ్వే, పక్షులను బట్టుసాధనము. రూ. జీసురుగండె

జీసురుటంబలి. దే వి. చింతగింజలు మొవలగు వానితో జిగురుగా చిక్కగా గాచిన యంబలి [రూ. జిగుర్తీట

జీసురుమాట. దే. వి. జిగురుకాచినమాట.

జీహ్వ. స. వి. ఆకలి, తినగోరిక

జీహ్వుడు. స. విణ. ఆకలిగొన్నవాడు

జీహ్వాంస. స. వి. చంపనిచ్చ

జీహ్వాంసువు. స. విణ. చంప నిచ్చగల వాడు. వి. కర్తృపు [నసుగోరిక

జీహ్వుష్. స. వి. గ్రహింపనిచ్చ, తెలియవలె

జీహ్వుషువు స విణ. గ్రహింపనిచ్చగలవాడు

జీహ్వుడు. స విణ. మూర్ఖుడువాడు, జాడకనిపెట్టువాడు

జీవిమ. స. వి. జీవింపవలె నను నిచ్చ

జీజ్ఞాస. స. వి. తెలియనిచ్చ, తెలియంటకు చేయువిచారణ [అడుగఁబడినది

జీజ్ఞాసితము. స. విణ. విచారింపఁబడినది,

జీజ్ఞాసువు. స. విణ. తెలియనిచ్చగలవాడు

జిట్ట. దే. వి. వెదురుయొక్క యెన్న, జేన, బాణము, ఒక దినుసుపక్షి, తుప్పు, చాఱ, నేతగాడు బట్టనేయు నపుడు గుఱుతునకై వేయు కంసు, ఆ నూలినేత

జిట్టంగి. దే. వి. కాటుకపిట్ట

జిట్టకములు. దే. వి. బ. కొడిగములు

జిట్టాడు. దే. క్రి. గంతులువేయు, కొట్టుకొను, డోలాయమానమగు

జిట్టువ. దే. వి. పక్షివిశేషము

జిట్టెడు. దే. వి. మూర, జేవెడు

జిడికిరింత. దే. వి. మోసపుమాట

జిడుగు. దే. వి. కామలేనిగొడుగు, గిడుగు

జిడ్డుకడలి. దే. వి. జిడ్డుకడలి

జిడ్డ. దే. వి. కలవరము, కలఁక

జిడ్డి. దే. వి. మోటుగుడ్డ. విణ. మోటైనది

జిడ్డిగిజ్జలి. దే. వి. కల్లుకాగతాటాపపాయ

జిడ్డు. దే. వి. చేమురు నేయి మొదలగు వానియందలి మెఱుగు, పృథివీ షము, జిగురు.విణ.జిడ్డుగలది, నున్నని

జిడ్డుకడలి. దే. వి. పాలసముద్రము

జిడ్డుకొను. దే. అ. క్రి. జిడ్డగు

జిడ్డుసీర్వామి. దే. వి. పాలసముద్రము

జిడ్డుపడు. ద్వ. అ. క్రి. వ్యర్థమగు

జిత. క. విణ. అనుకూలము [చినవాడు

జితకాశి. స. విణ. యుద్ధమునందు జయిం

జితసేమి. స. వి. రావిచెట్టి

జితపడు. త. అ. క్రి. స్థిరపడు, వాడుక పడు, అనుకూలపడు [నది. వి. గెలుపు

జితము. త. విణ. స్థిరము. స. జయింపఁబడి

జితాహరుడు. స. విణ. సులభముగ చిక్కఁగా వ్రాయంవాడు లేక చేదువు వాడు [జయించినవాడు

జితాత్ముడు. స. విణ. ఇంద్రియములను

జితి. స. వి. గెలుపు, జయము [పడు

జితించు. త. అ. క్రి. జితపడు, అనుకూల

జితేంద్రియుడు, స. విణ. ఇంద్రియనిగ్ర హముగలవాడు

జిత్తు. త. వి. మోసము, మాయ, యుక్తి. విణ. (సమాసాంతమున వచ్చుచో) జయించినవాడు

బిత్తులమారి. దే. విణ. బిత్తులు చేయువాఁడు
బిత్వరుఁడు. స. విణ. జయశీలుఁడు
బిత్వుఁడు. స. విణ. జయశీలుఁడు, యోధుఁడు, ఇంద్రుఁడు
బిద్ది. దే. వి. క్రోధము, కలహము
బినిసీ. అన్య. దే. వి. యుద్ధసాధన విశేషము, యుద్ధవ్యూహ విశేషము
బినుఁగు. దే. విణ. బిలుఁగు, మృదువైనది, సన్నిది
బిరుదుఁ. స. వి. బుద్ధదేవుఁడు, విష్ణువు. విణ. మంచలివాఁడు, అలివృద్ధుఁడు, జుఱ్ఱుచు స్వభావముగలవాఁడు
బిన్న. దే. వి. వృక్షవిశేషము†
బిబిలిక. దే. వి. ఒకదినుసు బీఱమొక్క†
బిబ్బటీ. దే. వి. గబ్బిలము
బిబ్బడాయి = బిబ్బటీ
బిబ్బి. దే. వి. అంటిపెట్టుకొనియుండుట
బిమిడీక. త.వి. చర్మవాద్యము.రూ.భేమిలిక
బిమ్మ. దే. విణ. మిక్కిలి, అధికము
బిమ్మ. దే. వి. ద్రవపదార్థము. అ. క్రి. బిట్టునపెలి కఱుకు
బియ్యా. దే. వి. దేవుఁడు, రాజు, వైష్ణవ దేవాలయాధికారి, జనకుఁడు, గౌరవ సూచకము
బియ్యరు. దే. వి. వైష్ణవసన్న్యాసి, వైష్ణ దేవాలయాధికారి
బిరా. దే. వి. కవచము, బాణము
బిరాగుట్టము. దే. వి బీనుకట్టినగుట్టము
బిరాయతి. దే. వి. దుక్కి, కృషి, అధీనపు భూమి [కరణము. రూ. బిట్లి
బిఱి. దే. వి. తిరుగుటయందగు ధ్వన్యను
బిఱికొట్టు. దే. అ. క్రి. బిట్టునఁదిరుగు
బిట్లి. దే. వి. బిఱి
బిట్లిశ్రాద్ధుఁ. దే. వి. పిరికొక్కించినశ్రాద్ధుఁడు
బిట్లివోవు. దే. అ. క్రి. బిట్టనుధ్వనితో చెవులు దిబ్బడవేయు, చీఁదుట, గోటితో పెల్లగించుట, మీఁదికిలేచుట మున్నగువానియందగుధ్వని కనుకరణము [దగు ధ్వన్యనుకరణము
బిట్లు. దే. వి. చిమ్మటకూత, చీదుటయం
బిట్లున. దే. క్రి. విణ. తటాలున
బిల. దే. వి. దురద, తీట
బిలకఱి. త. వి. బీలకఱి, బీరకము
బిలక్కట్ల = బిలకఱి
బిలబిల. దే. వి. చెమ్మగిలుట, వ్యాపించుట యందలి యనుకరణము
బిలము. దే. వి. ఒకదినుసు పప్పైరు
బిలమజూదులు. దే. వి. బ. ధాన్యవిశేషము
బిలములు. దే. వి. వడ్లలోభేదము
బిలి. దే. విణ. లియ్యని, (బిలిపాలు)
బిలిబి. దే. వి. కర్ణమలము, గులిమి
బిలిబిలి. దే. విణ. అల్పము, మనోహరము, మధురము, స్నిగ్ధమైనది. క్రి. విణ. మందము, మెల్లగా, చక్కఁగా. వి. కొప్పలోపెట్టుకొను అలంకారవిశేషము
బిలిబిలిక. దే. వి. బీఱ
బిలిబిలిచీర. దే. వి. చిన్నచిన్నమట్లుగల సన్నని పట్టుచీర
బిలిబిలిజెల్లి. దే. వి. పాపటబొట్టు
బిలిబిలివోవు. దే. అ.క్రి.ప్రకాశించు,ఒప్పు
బిలుఁగు. త. వి. సూక్ష్మవస్త్రము, ఇసుపు. విణ. అల్పము, మందము, మృదువైనది, పదనుగలది. రూ. బిల్లు
బిలుఁగు. దే. వి. స్వర్ణపుష్పివృక్షము
బిలుగు. దే. అ. క్రి. గొలుసుమోడిగా న్రాయు. వి. గొలుసున్రాత, చిక్కు
బిలుపు. త. వి. బిలుఁగు, అందము
బిలేది. హిం. వి. భవిష్యద్విశేషము

జిల్ల. దే. వి. విల్లగోడుఆటయందలివిల్ల
జిల్లజీర్కులం. దే.వి బ.చాలక్రీడావిశేషము
జిల్లా. హిం. వి. కలెక్టరు సధీనముననుండు ప్రదేశము [చిన్నపొర
జిల్లి. దే. వి. మాంసమువైనుండు చర్మము,
జిల్లు. దే. వి. శైత్యాధిక్యమును తెలుపుటయందు చల్లుటయందు మిక్కిలి చల్లదనము తెలుపుటయందగుననుకరణము, మందు మొదలగునవి త్రాగుటచే నాలుక లోనికి లాగుకొనుటియందగుననుకరణము
జిల్లెడు. దే. వి. అర్కవృక్షము
జిల్లేడు = జిల్లెడు [భక్ష్యవిశేషము
జిల్లేడుకాయ దే. వి.జిల్లేడుయొక్కకాయ,
జివురు. దే. వి. జిగురు
జివ్వి స. వి. ఝటి, కాలము
జివ్వాడు. దే. అ. క్రి. చలించు, కదలు
జివ్వు. దే. వి. ఎండుటలోనగు వానియందగు ననుకరణము
జివ్వున. దే. క్రి. విణ. శీఘ్రముగా
జిష్ణువు. స. వి. జయశీలుఁడు, ఇంద్రుఁడు, అర్జునుఁడు, సూర్యుఁడు, విష్ణువు, అగ్నిదేవుఁడు
జిహానకము. స. వి. ప్రపంచనాశము
జిహాస. స. వి. విడువనిచ్ఛ, పోవనిచ్ఛ
జిహాసువు. స. విణ. విడువనిచ్ఛగలవాఁడు
జిహీర్ష. స వి. వారింపనిచ్ఛ, దొంగిలనిచ్ఛ
జిహీర్షువు. స. విణ. వారింపనిచ్ఛగలవాఁడు
జిహ్మగము. స. వి. పాము. విణ. వంకరగాఁ బోవునది, మెల్లఁగాఁ బోవునది
జిహ్మము. స. విణ. వంకరైనది, సోమరియైనది, కపటము గలది. వి. కొటిల్యము, కపటము, పాపము
జిహ్వా. స. వి. నాలుక, జ్వాల, మాట
జిహ్వాచాపల్యము. స.వి. తినవలెనొనెడికోరిక
జిహ్వామూలీయము. స. వి. కకారమునకు ముందు ఊర్ధ్వానోముఖములుగా నుండెడు విసర్గము, జిహ్వాయొక్కమూలమునఁ బుట్టినది - కవర్గము
జిహ్విక = జిహ్వ

జీ

జీ = జి, పూజ్యులనామముల తుదినిజేర్చు పదము
జీంద్రము. దే. విణ దుర్దశ, తుచ్ఛమైనది
జీండ్రు. దే. వి. పురుగులు పశువులు మున్నగువాని ధ్వనికనుకరణము
జీండ్రుక. దే. వి. ఝిల్లిక, ఈలపురుగు
జీగురు. దే. వి. జిగురు
జీడి. దే. వి. భల్లాతకవృక్షము†, మంత్రమామిడి†, మామిడికాయల తొడిమలలో నుండెడిపాలు, మామిడిదెంకలో నుండుపలుకు
జీడిపాల. దే. వి. ఒకదినుసు చెట్టు†
జీడిమామిడి. దే. వి. మంత్రమామిడి (దీని కాయలయందలిదే చాఱపప్పు†)
జీడియ. దే. వి. భక్ష్యవిశేషము. రూ. జీడి
జీడెలు. దే. వి. బెల్లపుపాకములోఁ జేయఁబడిన భక్ష్యవిశేషము
జీతగాఁడు. దే. విణ. జీతములేసికొని పని చేయఁబూనినవాఁడు, సేవకుఁడు
జీతనాతము. దే. వి. జీతబత్తెములు
జీతము. త. వి. సేవకులకు నెలనెలకు ఇవ్వఁబడు వేతనము, సంబళము
జీతి. స. వి. జయము. రూ. జితి
జీనపటము. దే. వి. దట్టి, కాసె, నడికట్టు
జీనము. స విణ. ముదిలినది. వి. తోలుసంచి
జీనము. న. వి. గుఱ్ఱపుపల్లమునకు క్రింద వేసెడుమెత్త. స. వి. తోలుసంచి

జీని. దే. వి. సాగైమైనది, శిల్పము కలది
జీనిగిరివాఁడు. దే. వి. మంచ్చివాఁడు, శిల్పి, చర్మకారుఁడు
జీనిసరిపెణ. దే. వి. శిల్పముచెక్కినగొలుసు
జీను. దే. వి. లంగరు, గుఱ్ఱపుపల్లము
జీవుఁగోవి. దే. వి. పాములవాఁడు డోఁదెడు బుట్ట
జీవుఁడు. స. విణ. ముసలివాఁడు
జీవువ. దే. వి. పక్షివిశేషము
జీవువమొక్కలు. దే. వి. బంధాన్యవిశేషము
జీవువాయి = జీవువ [రూ. జీవిలిక
జీవిలిక. దే. వి. ఒకదినుసు బీఱమొక్క †.
జీఱు. దే. వి. వస్త్రవిశేషము, ఆఁడుదాని కట్టుఁగోక, దోవతి, ఆకులు మొదలగువాని తఱిచే, సమూహము, పీచే, దట్టము. విణ. చొరరానిది, దట్టమైనది
జీఱుకొను. దే. ఆ. క్రి. తఱుచగు, దట్టమగు
జీమూతకము. స. వి. దేవదారీలత, డావర దంగి †
జీమూతము. స. వి. మేఘము కొండ తుంగ ము స్తె †, డావరదంగి †, దండకము కో భేదము
జీమూతమూలము. స. వి. గఁట్లకచోరము
జీమూతవాహనుఁడు. స. వి. ఇంద్రుఁడు, ప్రసిద్ధవిద్యాధరుఁడు
జీమూతవాహి. స. వి. పొగ [ఱియ్యరు
జీయ. దే. వి. దేవుఁడు. రూ. జీయ్య, జీర. త. వి. గీఱి, రేఖ
జీరకము. స. వి. జీలకఱ్ఱ
జీరగుండు. దే. వి. బండిరికట్టుపాదరసపుబుడ్డి
జీరము. స. వి. కత్తి, జీలకఱ్ఱ, నలుసు
జీరా. దే. వి. కవచము, రత్నాదులయందలి చీరిక. రూ. జిరా.
జీరాడు. దే. ఆ. క్రి. వస్త్రము కొంగుమొద లగునవి నేలకుఁదగులు, వ్రేలాడు. రూ. జీరియాడు [గీఱు
జీరు. దే. ఆ. క్రి. నేలకురాయు. స. క్రి. జీరుకాఁడు. దే. ఆ. క్రి. జీరాడు, వ్రేలాడు
జీరుకు. దే. వి. జీరుగుడు, తొట్రుపాటు. విణ. జీరుగనది
జీరుకుబాఁడ. దే. వి. జీరుగుడాట ఆడెడు బండ, బాలక్రీడావిశేషము
జీరుకతాయి = జీరుకుబాఁడ
జీరుకులు. దే. వి. జరుగుడాట
జీరుకువాఁడు. దే. ఆ. క్రి. జాఱు
జీరులాడు. దే. ఆ. క్రి. చీరాడు
జీరువాఁడు. దే. ఆ. క్రి. జీరుగు, తొలగు, వ్యాపించు. రూ. జీరులువారు
జీర్కు = జీరుకు
జీర్కుబండ = జీరుకుబండ
జీర్కులు = జీరుకులు
జీర్ణ. స. వి. జీలకఱ్ఱ
జీర్ణకము. స. విణ. శిథిలమైనది, వదులైనది
జీర్ణదారువు. స. వి. బొద్దిచెట్టు [చెట్టు †
జీర్ణపర్ణము. స. వి. ఎండుటాకు, కడిమి
జీర్ణము. స. వి. జీలకఱ్ఱ, ఎండువాడిన యాకు, కడిమిచెట్టు †, రాలిపువ్వు, జీలకఱ్ఱ విణ. ప్రాచీనము, ముదిసినది, శిథిలమైనది, చినిగినది. విణ. ఆఱిగినది, ప్రాతది, చినిగినది
జీర్ణవృంతము. స. వి. కైల్లబొద్దుగుచెట్టు
జీర్ణి. స. వి. ఆఱుగుట, ముదిమి, శైథిల్యము
జీర్ణించు. స. అ. క్రి. ఆఱుగు, జీర్ణమగు, క్షీణించు, తెలుపగు, ముడియు. స. క్రి. ఆఱుగఁజేయు
జీర్ణోద్ధారము. స. వి. పాడుపడిన గుడి మొదలయినవాని మరమ్మతు

జీర్వాణు = జీరువాణు

జీర్వి. సం. వి. గంద్రగొడ్డలి, బండి, శరీరము, గుల్మము, నీరుకాకి, పిచ్చుక

జీలిక. దే. వి. జీలుగుచెట్టు†, కల్లుగీయం గొకానొక పృష్ఠము†

జీలకఱ. త. వి. జీలకర్ర

జీలకర్ర = జీలకఱ [షము. రూ. జీలువు

జీలుగు. దే. వి. బొందుచెండు, పక్షివిశే

జీవ. సం. వి. పాలకూర, పీకెతంత్రిందనుంచెడు కంబళిపీచు, భూమి, జీవంతిక, శింశిపము, వింటికారి, బ్రతుకుదెరువు, బ్రదుకు

జీవంజీవము. సం. వి. వెన్నెలపుఁగు, పృష్ఠవిశేషము. రూ. జీవజీవము

జీవంతము. సం. వి. ప్రాణము, తుండు

జీవంతి. సం. వి. తిప్పతీగ†, పాలకూర†, బదనిక

జీవంతుఁడు. సం. విణ. బ్రతికియున్నవాఁడు

జీవకము. సం. వి. వేఁగిసచెట్టు†

జీవకుఁడు. సం. వి. ప్రాణి. విణ. వడ్డిచేత బ్రతుకువాఁడు, పామువాఁడు. బౌద్ధసన్న్యాసి, లాభి, జీవించేవాఁడు, సేవకుఁడు

జీవగర్ష. మి. వి. జీవాధారము, జీవనౌషధము, బ్రతియందు హెచ్చుతగ్గులు చేయుంటకు పీకెతెల నుండు బిరడా

జీవచ్ఛవము. సం వి. బ్రతికియుండు శవము, మనుపీనుఁగు

జీవజీవము = జీవఁజీవము

జీవత్పతిక. సం. వి. మగఁడు బ్రతికియున్న స్త్రీ

జీవనము. సం. వి. జీవనము, నెమలి, తాఁబేలు, మబ్బు. విణ. ధార్మికమైనది, జీవనము కలది [యేనుఁగుదంతము

జీవనంతకము. సం.వి. బ్రతికియుండఁగాఁకోసిన

జీవనుఁడు. సం. విణ. జీవము విడ్చువాఁడు వి. వైద్యుఁడు

జీవధనము. సం. వి. గోవులు మొదలగునవి

జీవని. సం. వి. పాలకూర†, మేదయను నోషధి

జీవనకము. సం. వి. ఆహారము

జీవనము. సం. వి. బ్రతుకు, బ్రతుకుదెరువు, నీట్లు, గాలి, క్రొవ్వు, అప్పుడు పెన్న కాఁచిన నేయి, ప్రాణము

జీవనముచేయు. దే. సం. క్రి. జీవనాధారము చేసికొను, బ్రతుకు

జీవని. సం. వి. పాలకూర

జీవనీయ = జీవని [బ్రతుకఁదగినది

జీవనీయము. సం. వి. నీట్లు, పాలు. విణ.

జీవనుఁడు సం.వి.బొమ్మకు, గాలి, పరమేశుఁడు

జీవనోపాధి. సం. వి. జీవనాధారము

జీవనౌషధము. సం. వి. బ్రతుకఁజేసెడుమందు

జీవన్ముక్తుఁడు. సం. విణ. జీవించియుండియు జ్ఞానవంతుఁడై సంసారబంధములను అంటించుకొనక బ్రహ్మనిష్ఠుఁడై ముక్తిఁ బొందినవాఁడు

జీవన్మృతుఁడు. సం. విణ. జీవించియుండియు చచ్చినవానితో సమానుఁడు

జీవపతి = జీవత్పతిక

జీవపత్రి. సం. వి. మునుబాల†

జీవపత్రము. సం. వి. వాడిపోవనియాకు, పుత్రజీవిచెట్టులత† [వాఁడు

జీవపితృకుఁడు. సం. వి. తండ్రిబ్రతికియున్న

జీవప్రియ. సం. వి. కరక†

జీవభద్ర. సం. వి. వృద్ధియనునోషధి

జీవమాతృక. సం.వి సప్తమాతృకలలోనొకతె

జీవము. సం. వి. ప్రాణము, స్వరూపము, తత్త్వము, పరమాత్మ, బ్రతుకుదెరువు, జంతువు, వృత్తి, పాలకూర†

జీవరత్నము. స. వి. శ్రేష్ఠరత్నము, పచ్చ
కాయి, పుష్యరాగము
జీవలోకము. స. వి. భూలోకము, జీవ
సంఘము, సంసారము
జీవవృత్తి. స. వి. పశువులు మొదలగువానిని
కాచి బ్రతికెడిబ్రతుకు
జీవశాకము. స. వి. తోటకూర
జీవశోణితము. స. వి. ఆరోగ్యముగల రక్తము
జీవసువు. స. వి. బ్రతికియున్న చిడ్డలుగ
ఆఁడుది
జీవసాధనము. స. వి. ధాన్యము, పప్పు
జీవస్థానము. స. వి. హృదయము, మర్మ
స్థానము, ఆయుర్వుపట్టు
జీవాంతకము. స. వి. కొయ్యతోఁటకూఁ
అన్నము, జీవనౌషధము, బ్రతుకునీరు
జీవాంతకుఁడు. స. వి. పిట్టచేఁటకాఁడు.
కాకునికుఁడు. విణ. ప్రాణులనుజంపెడి
వాఁడు [కము
జీవాతువు. స. వి. జీవగట్టి, బ్రతుకు, పంట
జీవాత్మ. స. వి. దేహి, జీవుఁడు
జీవాధారము. స. వి. జీవనికాధారము
హృదయము, దేహము, జీవనోపాయము
జీవాళము. దే. వి. నిగ్గు, సారము
జీవాళి. స. వి. పీనెలంత్రిగ్గిందనుంచే
కాడు మిక్కిలి
జీవి. స. వి. ప్రాణి. విణ. జీవించేవాఁడు
జీవించు. స. అ. క్రి. బ్రతుకు
జీవిక. స. వి. బ్రతుకుతెరువు, వృత్తి,
జీవనోపాయము
జీవికాలము. స. వి. ఆయుర్వు
జీవితక్షయము. స. వి. మరణము
జీవిత్వ. స. వి. బ్రతికియున్నట్లు తెలుపు
నది, నాడి [కాలము, జీవనము
జీవితము. స. వి. ప్రాణము, జీతము, జీవిత
జీవితాశ. స. వి. బ్రతుకపైనసుంగోరిక
జీవితేశుఁడు. స. వి. ప్రాణనాయకుఁడు,
యముఁడు, సూర్యుఁడు, చంద్రుఁడు
జీవిలి. స. వి. గులిబి, కర్ణములము
జీవుఁడు. స. వి. ప్రాణి, బృహస్పతి,
జీవాత్మ, కర్ణుఁడు, విష్ణుమూర్తి
జీవ్రక. త. వి. చివుకపిట్ట
జీవేంధనము. స. వి. మండుచున్నకొయ్య
జీవోత్సర్గము. స. వి. ఆత్మహత్య
జీవోపాధి. స. వి. అవస్థాత్రయమం
దొకటి, మాయ
జీవ్యము. స. వి. జీవితము. విణ. బ్రతు
కుట కనుకూలమైనది

జు

జుంగము. స. వి. బొద్దికూర
జుంగితుఁడు. స. వి. చండాలుఁడు, మాల.
విణ. పరిత్యజింపఁబడినవాఁడు
జుగుప్స. స. వి. రోత, నింద, అవమానము
జుగుప్సావహము. స. వి. నిందించుట, అసహ్య
పడుట
జుగుప్సితము. స. వి. పెల్లుల్లి
జుటకము. స. వి. జడ
జుటికె. స. వి. జుట్టు. రూ. జుటిక [కట్టు
జుమ్మము. స. వి. పప్పులో కలిపికాఁచిన
జుష్టము. స. వి. ఎంగిలి. విణ. సేవింపఁబడి
నది, తృప్తినొందింపఁబడినది, వాడుక
చేయఁబడినది, అనుభవింపఁబడినది,
కూడియున్నది, ఇంపైనది [కొలఁపు
జుష్యము. స. విణ. సేవింపఁదగినది. వి.
జుహురాణము. స. వి. గట్టము, గాలి, ఎద్దు
జుహూరాణము = జుహురాణము
జుహురాణుఁడు. స. వి. చంద్రుఁడు,
అగ్ని, అధ్వర్యుఁడు. విణ. కటిలుఁడు

జుహువాసము. స. వి. అగ్ని, పృతము
జుహువు. స. వి. హోమముచేయు స్రుగ్భేదము

జూ

జూకము. స. వి. తులారాశి
జూటము. స. వి. శివునిజేడముడి, జేడము.
జూటా. హిం. విణ. అలద్ధమైనది
జూతి. స. వి. వేగము, త్వర
జూర్ణము. స. వి. తొన్నపైరు
జూర్తి. స. వి. జ్వరము, వేడి
జూషము. స. వి. పప్పుకట్టు

జృ

జృంభ. స. వి. జృంభము
జృంభకము. స. వి. ఒకానొకఅస్త్రము
జృంభకుడు. స. వి. రుద్రగణము, ఒక ముని. విణ. ఆవులించువాడు, బద్ధకముచే ఒడలు సాగదీయువాడు
జృంభణ. స వి. అతిశయము
జృంభణము. స. వి. ఆవులింత, ఒళ్లు విరుచుకొనుట, అతిశయము, వికాసము. విణ. ఆవులింపజేయునది
జృంభము. స. వి. ఆవులింత, ఒళ్లు విరుచుకొనుట, వికాసము, అతిశయము
జృంభించు. స. అ. క్రి. ఆవులించు, విజృంభించు, ఒడలు విరుచుకొను, వికసించు
జృంభితము. స. వి. ఆవలింత. విణ. వికసించినది, పెరిగినది

జె

జెండా. దే. వి. పైక్కెము
జెంత. త. వి. ధూర్తురాలు, దుష్టురాలు
జెట్టి. దే. వి. మల్లుడు, శూరుడు. విణ. శ్రేష్ఠుడు [శ్రేష్ఠుడు
జెట్టిగ. దే. వి. మల్లురలోభేదము. త. విణ.
జెట్టివాడు. దే. వి. మల్లుడు
జెట్లాసజెట్లు. దే. వి. బ. జగజెట్లు
జెన. దే. వి. గుడ్డులో నుండెడు పసుపు రంగుపీరు
జెముడు త.మి.ఒకానొకమొక్క, చెముడు
జెయిలు. ఆం. వి. కారాగారము, చెఱ
జెజీ. దే. వి. జెట్టి
జెటిపోతు. దే. వి. జెట్టిపోతు [పురుగు
జెట్టి. దే. వి. పెక్కుకాళ్లుగల ఒకానొక
జెట్టిపోతు. దే. వి. సర్వవిశేషము
జెలు. త. వి. భూమిలోపలనుండి పైకుటికి పడు సంతతజలధార, సెలయాట
జెలగ. దే. వి. పెత్తురు పీల్చెడు నొకానొక జలకీటకము
జెల్ల. దే. వి. మత్స్యవిశేషము, పిల్ల
జెల్లకాయ. దే. వి. లెంపకాయ, చపేటము
జెల్లెము. దే. వి. ఒకవిధమైన ఆట
జెసుకు దే. అ. క్రి. దొరలు
జెష్ట. త. వి. పెద్దమ్మ, దరిద్రదేవత

జే

జే. త. అవ్య. జయజయయనుదీవన, నమస్కారము [నొకజాతి
జేంద్ర. దే. వి. బట్టలునేసెడి యొకా
జేతాకము స వి. చెమటకట్టుటకై నిర్మించిన యష్టగృహము
జేగంట. త. వి. పెద్దఘంట, జయఘంట
జేగీయమానము. స. విణ. కొనియాడబడుచున్నది [జేగురించే
జేగురింపు. దే. అ. క్రి. ఎఱ్ఱనగు. రూ.
జేగురు. దే. వి. ఎఱుపు. విణ. ఎఱ్ఱనిది, ఎఱ్ఱనివన్నె. రూ. జేగురు

జేగుఱుఱురువు. దే. వి. ఇంద్రగోపము. రూ. జేగురుఱుఱురువు

జేగుఱుతాయి. దే. వి. కావితాయి

జేజె. త. వి. దేవుడు, నమస్కారము. రూ. జేజే

జేజే. త. అవ్య. జయజయయనుదీవ: నమస్కారము, దేవుడు, దేవత, జయ: జయధ్వని

జేజేగట్టు. త. వి. మేరుపర్వతము, దేవత: కొండ, బంగారుకొండ.రూ. జేజేలగట్టు

జేజేగిడ్డి. త. వి. కామధేనువు

జేజేగొంగ. ద్వ.వి. దేవవిరోధి, రాక్షసుడు

జేజేదొర. ద్వ. వి. దేవతలరాజు, ఇంద్రుడు

జేజేనగరి. ద్వ.వి.దేవతలపురము,అమరావతి

జేజేరికారి. ద్వ. వి. నారదుడు

జేజేవెలవు. త. వి. స్వర్గము

జేజేపట్టు. దే. వి. స్వర్గము [చంద్రుడు.

జేజేబువ్వ. త. వి. దేవతలభోజనము.

జేజేలమాసికము. త. వి. చింతామణి

జేజేరాయడు. త. వి. దేవేంద్రుడు

జేజేలవీడు. ద్వ. వి. స్వర్గము

జేజేపట్టు. ద్వ. అ. క్రి. జయజయధ్వని, ధ్వనిచేయు

జేడ. దే. వి. బోడి, పిల్లకాలువ

జేడియ. దే. వి. బురదనేల

జేడె = జేడియ

జేత. స. విణ. జయించువాడు

జేతరి. స. విణ. జేత

జేతవ్యుడు. స. విణ. జయింపదగినవాడు

జేత. దే. వి. రమారమిపండ్రెండంగుళముల కొలది

జేపెట్టు. ద్వ. స. క్రి. దీవించు, స్తుతించు

జేబు. దే. వి. మల్లబంధవిశేషము

జేము. దే. వి. కోక, ఆడుచానికట్టుగోక. రూ. జీము

జేము. హిం. వి. చొక్కాయిసంచి

జేమురుమాలు. హిం. వి. జేము నందుంచుకొనెడి చేలిగుడ్డ

జేమనము. స. వి. భోజనము

జేయుడు. స. విణ. జయించదగినవాడు

జేపుగట్లు. దే. వి. జేవుఱుగండ్లు

జేరుబాదు. దే. వి. చేబుకు

జేవుటించు. దే.అ.క్రి. జేగుటించు, ఎట్టనగు

జేవుఱు. దే. వి. జేగుఱు. రూ. జేగురు

జేవుఱుఱురువు = జేగుఱుఱురువు

జేవుఱుగండ్లు. దే. వి. కోటలోనుండి తుపాకులు కాల్చెడు కుడ్యరంధ్రములు

జై

జైత్రము. స. వి. పాదరసము, ఔషధము. విణ. జయించునది

జైమినీయము. స. వి. జైమినిమునిరచించిన పూర్వమీమాంసాశాస్త్రము

జైత్రుడు. స. విణ. జయించువాడు

జైనము. స. వి. ఒకానొకమతము

జైనుడు. స. వి. జైనశాస్త్రమును చదివినవాడు, జైనమతస్థుడు, అర్హతుడు

జైవము. స. వి. జీవసంబంధమగునది, బృహస్పతి సంబంధమైనది. వి. పుష్య నక్షత్రము, ధనూరాశి

జైవాతృకము. స. వి. కర్పూరము, కందకము, ఇనుపగడ, చిలుక, ధనము

డిట్టడు. వై. అ. క్రి. అలముకొను. స్థిర

డిట్టము. క. వి. నిర్ణయము, ధైర్యము. విణ. గట్టి, స్థిరము [చక్కదిద్దు

డిట్టముచేయు. దే. స. క్రి. ఏర్పాటుచేయు,

డిట్టాడు. దే. అ. క్రి. అతిశయించు, ఎక్కువగు

డిట్టి. క. వి. చూపు. రూ. దిష్టి

డిడ్డి. దే. వి. గవసి మొదలగువానిప్రక్కనుండు చిన్నవాకిలి, చిన్నవాకిలి

డితమం. స. విణ. నణకబడినది

డితి. స. వి. అసురులతల్లి, నణకుట

డితినుతుడు. సమి. డితికొడుకు, దైత్యుడు

డిత్స. స. వి. ఇయ్యవలెనను నిచ్చే

డిదృక్షు. స. వి. చూడనిచ్చ

డిదృక్షువు. స. విణ. చూడనిచ్చగలవాడు

డిత్సువు. స. విణ. ఈయఁగోరువాడు, దానశీలుడు

డిద్దు. దే. స. క్రి. శిక్షించు, నవరించు, సింగారించు, చక్కదిద్దు, నేర్పు, ఆలుకు, (అప్పు) తీర్చు, మార్చు. తప్పులులేకుండఁజేయు, అనతిచ్చు. క్రొత్తకొనిపెట్టు, కొలువేర్పు, (నేర్పు కొనుటకై) వ్రాసియిచ్చిన యక్షరము లపై వ్రాయు, విభూతి మున్నగునవి పెట్టుకొను

డిద్దుగడ. దే. వి. నవరించుట, శిక్షించుట

డిద్దుడు = డిద్దుగడ

డిద్దుపాటు = డిద్దుగడ

డిద్దులడి = డిద్దుపాటు [నేర్చుకొను

డిద్దువడు. ద్వ. అ. క్రి. శిక్షణమొందు,

డిధక్షు. స. వి. కాల్పనిచ్చే

డిధక్షువు. స. విణ. కాల్పనిచ్చగలవాడు

డిధిషువు. స. వి. మాఱుమనువ్రతి, మాఱు మనువ్రతానిమగడు

డిధీర్ష. స. వి. కాపాడవలెననునిచ్చ

దినకరుడు. స. వి సూర్యుడు

దినక్షయము. స. వి. తిథికర్గుట, సాయం కాలము

దినచర్య. స. వి. ప్రతిదినము జరుగు సంగతులను వ్రాసియుంచుకొనెడి పుస్తకము

దినపతి. స. వి. సూర్యుడు, వారాధిపతి, సూర్యచంద్రాంగారకబుధగురుశుక్రశనులలో నొకడు

దినలత్తెము. గ్రా. వి దినదినము నిచ్చెడు బత్తెము, రోజువారిహాలి

దినవణి. స వి. సూర్యుడు

దినము. స. వి. దివసము, పగలు, రోజు, తిథి ప్రతిదినము

దినవహి. మి. వి. జమాఖర్చు

దినవారము. దే. వి. ఉక్తరక్రియలు, శ్రాద్ధాదికర్మ [పెచ్చేము

దినవెచ్చేము. గ్రా. వి. దినదినము బరిగెడు

దినవరి. దే. వి. సస్యవిశేషము†

దినవరులు. దే. వి. ధాన్యవిశేషము; దిన చర్యవ్రాయు పుస్తకము

దినాంతము. స. వి. సాయంకాలము, మాపు

దిశారి. త. వి. పైఁడిటంకము, దీశారము
దినుసు. దే.వి. వస్తువు, ప్రకారము, మాదిరి రూ. దిన్సు, దినుస్సు
దిన్నె. దే. వి. పృథ్వివిశేషము†. రూ.దిన్న
దిప్పకాయ. దే. విణ. కొంచెవాఁడు
దిబ్బ. త. వి. ఉన్నతభూమి, కుప్ప. దుర్గద్వారమున వాటముగా నేర్పఱిచిన మట్టిదిబ్బ, కొండ, ద్వీపము
దిబ్బడ. దే. వి. శైత్యాదికముచేత ముక్కు చెవులలో కలుగుబాధ
దిబ్బడము. దే. వి. మూఁకుడు, డబ్బడము
దిబ్బడవేయు. దే. ఆ. క్రి. శైత్యాదికముచే ముక్కు చెవులలో నొకవిధముగు బాధపుట్టు
దిబ్బెడ. త. వి. కొంచెముచెవుడు
దిబ్బెము. త. వి. దీపము [ధైర్యము
దిమాకు. హిం. వి. గర్వము, అధికారము,
దిమికిట. దే. వి. తుడుము మున్నగు వాద్యముల ధ్వనికనుకరణము [నను కరణము
దిమిదిమి. దే. వి. మద్దెలమ్రోతయం దగు
దిమ్మ. త. వి. దిబ్బ, భ్రమము, లెక్కవి, స్తంభము మంచపుగోడు మున్నగువాని క్రిందనుంచుతొయి కట్టెమున్నగు వానిఖండము కంసాలిబంగారుమున్నగువానిని సాగఁగొట్టుట కుపయోగించు ఇనుపముక్క, ఇటుకమున్నగువానితో గట్టుస్తంభము
దిమ్మగొను. దే. ఆ. క్రి. బారఁబడు
దిమ్మదిరుగు. దే. ఆ. క్రి. స్వాధీనప్ర, వివశతనొందు
దిమ్మరి. త. విణ. భ్రమకలవాఁడు, భ్రమకలది, మత్తుకలవాఁడు, మత్తుకలది
దిమ్మరిచేయు. దే. స. క్రి. తిమ్మరించు
దిమ్మరీడు. త. విణ. మత్తుకలవాఁడు
దిమ్మిసము. దే. వి. నేలచేదును, నేలచేదును చేయు సాధనవిశేషము
దిమ్ము. దే. వి. సమూహము, వర్గము, మాంద్యము, గర్వము, కలమున్నగువాని యందలి బాధావిశేషము, గొప్పధ్వని, గొప్పధ్వని కనుకరణము [గొను
దిమ్ములపట్టు. దే. ఆ. క్రి. భ్రమగొను, మత్తు
దిమ్మెము. దే. వి. తామరపువ్వులోని దుద్దు, కొయ్యచిరడ, రాళ్లలోనగు వానితో నేర్పఱిచిన చిన్నమిట్ట, మద్దెలయంచు
దిమ్మెసము. దే. వి. తాపీపనివాని ఒకపనిముట్టు
దిరదిర. దే. వి. తెరుగుటయం దగు నను కరణము. రూ. దిర్దిర
దిరిసెనము. త. వి. శిరీషవృక్షము. రూ. దిరిసెన, దిరిసెము [బలహీనము
దిల్ల. దే. వి. పిటికిలితనము, అధైర్యము. విణ. దిల్లపడు, ద్వ. ఆ. క్రి. బలహీనమగు
దివటీ. త వి. ఇరుపకమ్మికి గుడ్డలచుట్టి మట్టించెడు దీపము
దివ్వటీ = దివటీ
దివము. సం వి. ఆకాశము, స్వర్గము, పగలు
దివసము. సం. వి. దినము, అహోరాత్ర కాలము, పగలు
దివసముఖము. సం. వి. వేకువ
దివస్పతి. సం. వి. ఇంద్రుఁడు
దివాంధము. సం. వి. గుడ్లగూబ. విణ. పగటి వేళ గ్రుడ్డియైనది
దివాకరము. సం. వి. కాకి, చిల్లేడు†, ప్రొద్దులిరుగుడు పువ్వు
దివాకరుఁడు. సం.వి సూర్యుఁడు, పగటివేలుపు
దివాకీర్తి. సం. వి. మంగలవాఁడు, మాలవాఁడు, గుడ్లగూబ [రాజభవనము
దివాణము. త. వి. రాజులొలువుకూటము,
దివాతనము. సం. విణ. దివసంబంధమైనది

దివానిశమం. స. వి. రేయింబవలు, ఆహోరాత్రము

దివాను. హిం. వి. మంత్రి

దివాభీతము. స. వి. గుడ్లగూబ, కలుపకోలను

దివాభీని. స. విణ. నిర్నిమిత్తముగా భయపడువాడు

దివాభీరుడు. స. వి. చోరుడు, దొంగ

దివారాత్రము. స. వి. రేయింబవలు

దివాలా. హిం. వి. వ్యవహారమాదలి నష్టముచే సర్వస్వుభవ పోగొట్ట, చేసిన యప్పులు చెల్లింపలేని స్థితి

దివి. స. వి. ఆకాశము, స్వర్గము, పాలపిట్ట, పగలు

దివిజాధిపుడు. స. వి. ఇంద్రుడు

దివిజుడు. స. వి. దేవత

దివిదారిపొమ్ము. ద్వ. వి. రెండు ఇట్టిపొమ్ములను ఇరుప్రక్క మొనలుగా జేకట్టించి యేర్పరిచిన మల్ల సాధనవిశేషము

దివియ. త. వి. దీపము, దివిటీ. రూ. దివె

దివియకంబము. త. వి. దీపస్తంభము

దివియకోల. దే. వి. దివిటీ

దివిరెలయాలు. మి. వి. దేవవేశ్య

దివిషదుడు. స. వి. దేవత, వేల్పు

దివు. దే. అ. క్రి. దిగు

దివె. త. వి. దీపము

దివెకంబము. త. వి. దీపస్తంభము

దివెదారిపొమ్ము. దే. వి. దాసరుల దీపస్తంభము, గరుడగంబము

దివెల. త. వి. దీపావళ్యమావస్య.

దివెలపండువ. ద్వ. వి. దీపావళిపండుగ

దివోకసము. స. వి. పక్షి

దివోకసుడు. స. వి. వేల్పు

దివోదాసుడు. స. వి. రిపుంజయుడను మనుభంశపురాజు

దివౌకసము. స. వి. పక్షి, చాతకపక్షి

దివౌకసుడు. స. వి. వేల్పు, దేవత

దివ్య. త. వి. దివియ. స. వి. ఉసిరిక చెట్టు†, పెద్దజీలకఱ్ఱ†, కరక†

దివ్యచక్షువు. స. వి. గోత్రి, సుగంధవిశేషము, జ్ఞానవిశేషము. విణ. జ్ఞానదృష్టికలవాడు, మంచి కన్నులగల వాడు, గ్రుడ్డివాడు

దివ్యజ్ఞానము. స వి. అతీంద్రియజ్ఞానము

దివ్యసరి. స. వి. ఆకాశగంగ

దివ్యప్రబంధము. స. వి. వైష్ణవప్రామాణిక మగు ద్రావిడ వేదగ్రంథము

దివ్యము. స. వి. మహావ్యవహారములయందు జయింపదగినవస్తువు, బాన, లవంగము, సాంబ్రాణి, ఆకాశము, చందనము, ఉత్పాకవిశేషము, గంగాజలము. విణ. దివియందుఁ బుట్టినది, ఒప్పునది, శ్రేష్ఠమైనది, ఆశ్చర్యకరమైనది

దివ్యవాణి. స. వి. ఆకాశవాణి

దివ్యాఙ్గపుబ్రువ్వ. దే. వి. దీపమునార్పు పట్టి యొకానొక పురుగు

దివ్యులు. స. వి. బ. దేవతలు, తత్త్వవేత్తలు

దివ్యోదకము. స. వి. వాననీళ్లు

దివ్యోపపాదుకుడు. స. విణ. అయోనిసంభవులగు దేవాదులు

దివ్వటీ. త. వి. కరదీపిక, దివటీ. రూ. దివ్వటి

దివ్వియ. త. వి. దీపము, దివటీ. రూ. దివ్వె

దివ్వియకంబము. త. వి. దీపస్తంభము. రూ. దివ్వెకంబము

దివ్వె. దే. స. క్రి. ఈడ్చు, లాగు, తీసి [వేయు

దివ్వెకోల. దే. వి. దివటీ. రూ. దివ్వెపకోల

దివ్వెచమురు. ద్వ. వి. ఆముదము

దివ్వెరూర్పు. దే. వి. కలభము

దివ్వెల = దివెల

దివ్వెలపండుగ = దివెలపండువ

దివ్వెనుడి. దే. వి. గోడయందు దీపము పెట్టు గూడు, దీపము పెట్టుకొను టకై కొయ్య మొదలగువానితో చేసిన సాధనవిశేషము, కొవ్వువత్తి

దిశ. సం. వి. దిక్కు, ఆశ, కడ

దిశల్. సం. శత్రం. ఇచ్చుచున్న, ఉపదేశించుచున్న, ఆజ్ఞాపించుచున్న. సిద్ధశించుచున్న

దిశాధిపుడు. సం. వి. దిక్పాలకుడు

దిశ్యము. సం. విణ. దిక్కునందుఁబుట్టినది

దిష్టము. సం. వి. భాగ్యము, ఆజ్ఞ, సమయము, మ్రొనిపడుపు. విణ. ఉపదేశింపఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది

దిష్టి. వా. వి. దృష్టి, కీసరు [నాశము

దృష్టాంతము. సం. వి. మరణము, భాగ్య

దిష్ణువు. సం. విణ. ఇచ్చువాఁడు, దాత

దిసు. త. వి. దిశ. విణ వస్త్రము లేనిది

దిసుతచే. దే. స. క్రి. దూఱు, నిందించే [వాడము

దిసుతు. దే. వి. దూఱు, నింద, అప

దిసుతుకొట్టు దే. స. క్రి. నిందించే. రూ. దిస తులుకొట్టు [రూ. దిస్సమొల

దిసమొల. దే. వి. వస్త్రహీనమైన మొల.

దిసమొలవాఁడు. దే. విణ. వస్త్రహీనమైన మొలగలవాఁడు, దిగంబరుఁడు. రూ. దిస్సమొలవాఁడు

దిసమొలవేల్పు. దే. వి. శివుఁడు, కాలభైరవుఁడు. రూ. దిస్సమొలవేల్పు

దిస్టి. త. వి. చూపు, దృష్టిదోషము. రూ. దిట్టి

దిస్సు. దే. వి. నవ్వటయంమను పాము ఐసకొట్టుటయందు వగు ధ్వన్యనుకరణము

దిహల్. సం. శత్రం. పూయఁచున్న

దీ

దీ. దే. వి. డీ, తలతో పొడుచుట. అవ్య. పొట్టేళ్లను పోట్లాటకై ప్రేరేచుమాట

దీకు. దే. వి. డీకు, ప్రేరేపణ, భాగము

దీకొను. దే. అ. క్రి. సిద్ధపడు. స. క్రి. అంగీకరించు. అ. క్రి. స. క్రి. (పొట్టేళ్లుపోరిలో నొండొంటిని) తాఁకు, మారొక్కాను

దీకోలుపు. దే. సం. క్రి. ప్రేరేచు, లేపు

దీకోలు. దే. వి. డీకోలు, దీకొనుట

దీక్ష. సం. వి. యజ్ఞాదిక్రియారంభమునందు అనుష్ఠింపఁ బూనుకొనెడు ఆచారనియమము, వ్రతాదులయందు నియమమును బూనుకొనుట, పట్టుదల, మంత్రోపదేశము, ఉపనయనసంస్కారము

దీక్షణము. సం. వి. దీక్ష, పూనుట

దీక్షాగురుడు. సం. వి. తత్త్వోపదేశము చేయువాఁడు

దీక్షించే. స. అ. క్రి. దీక్ష వహించే

దీక్షితుడు. సం. వి. సోమముగలయజ్ఞము నందు దీక్ష వహించినవాఁడు, కలఁచినకార్యము నిర్వహించుటకై పట్టుదలదాల్చినవాఁడు, పట్టాభిషిక్తుడు

దీటు. దే. స. క్రి. సరిచేయు, ఆకర్షించు, డాపు, ఎదిరించే. విణ. సమానము. క్రి. విణ. లెస్సగా, మూటిగా. వి. విధము

దీటుకట్టు. దే. అ. క్రి. నిందుకొను, పదరించే, సరిపోలు

దీటుకొను = దీటుకట్టు, వ్యాపించు, కలుసు, ఒప్పు. స. క్రి. సరిచేసికొను [మించు

దీటుపఱచు. ద్వ. స. క్రి. పోల్చు, ఉప

దీటువచ్చు. దే. అ. క్రి. సాటియగు. స. క్రి. పోలు

దీదివి. న. ఏ. అన్నము, బృహస్పతి, భవిష్యము, అగ్ని

దీధితి. న. వి. కిరణము, వెలుఁగు. రూ. దీధితి

దీన. న. వి. ఆఁడెలుక. విణ. దీనురాలు

దీనలోచనము న. వి. పిల్లి

దీనారము. న. వి పైఁడిటంకము, బంగారు మోహరీ, బంగారునగ

దీనుఁడు. న. విణ. దరిద్రుఁడు, దర్పమడిగినవాఁడు, భయపడినవాఁడు, దుఃఖితుఁడు, జాలిగొలుపువాఁడు

దీపకము. న. వి. ఒక అలంకారము, ఓమమ, దివము, దీపము, రాగభేదము. విణ. వెలిగించేనది, దీపకారి, రసులు గొలుపునది

దీపధ్వజము. న. వి. దీపస్తంభము

దీపకారి. న. విణ. జఠరాగ్నినివర్ధిల్లఁ జేయునది

దీపనము. న. వి. వెలిగించేట, ప్రకాశింపఁజేయఁట, దీపనమును పుట్టిని కలుగఁజేయు మందు, రసులుట, కుంకుమము, మొలికూర†, నీరుల్లి†, విణ. రసులు గొలుపునది, జఠరాగ్నిని వర్ధిల్లఁజేయునది, ప్రేరేచునది

దీపనీయము. న. విణ. వెలిగింపఁదగినది. వి. చేర్ణకారి యగు మందు

దీపము. న. వి. దీపిక, లీగ, దివ్వె, తుయ్యూరశిఖ†

దీపవల్లి. న. వి. దీపపుపత్తి

దీపవృక్షము. న. వి. దీపస్తంభము

దీపశత్రువు. న. వి. మిడుత, శలభము

దీపశిఖ. న వి. దీపపుగొన, కాటుక

దీపారాధనము. న. వి. దీపమును వెలిఁగించి భగవంతుని పూజించేట

దీపావళి. న. వి. ఆశ్వయుజమాసమున నరకచతుర్దశి మఱునాఁటి పండుగ, దీపములపంక్తి

దీపించు. స. అ. క్రి. ప్రకాశించు, అతిశయించు, ఒప్పు, (ప్రసిద్ధమై) ఉండు. స. క్రి. కలుగఁజేయు

దీపిక. న. వి. దీపము, చిన్నదీపము, దీపమువలె నీటి మన్నగువానిని విశదపఱచుగ్రంథము

దీపితము. న. విణ. ప్రకటింపఁబడినది, ప్రకాశింపఁజేయఁబడినది

దీపిలు. న. అ. క్రి. ప్రకాశించు

దీపురము. న. విణ. ప్రకాశించునది

దీప్తము. న. విణ. ప్రకాశమానమైనది, మండినది, వెలిగినది. వి. బంగారము, సింహము, ఇంగువ

దీప్తి. న వి. కాంతి, కంచు

దీప్యకము. న. వి. ఓమము, సెమఁజీట్టు

దీప్యము. న. వి. ఓమము. విణ. జఠరాగ్ని దీపనమున కుపయోగించునది

దీప్రము. న. వి. అగ్ని. విణ. ప్రకాశించునది, కుండునది

దీవుము. క. వి. పరుషపదులంబట్టుటకుఁ బెంచిన పరిభాషయపరుషపదులు, ఎర, ఎరయుంచినబోను, ఇల్లు

దీవసము. చే. వి. ధైర్యము, ఉపాయము, ప్రజ్ఞ, నైపుణ్యము

దీవు. క. వి. దీవుము

దీర్ఘకోశిక. న. వి. పిసుఁగుపక్షిలగ

దీర్ఘగతి. న. వి. ఒంటె, లొట్టియ

దీర్ఘగ్రీవము. న. వి. ఒంటె

దీర్ఘజంఘము. స. వి. లొట్టియ, పెద్దరు కఱీ. విణ. నిడుపాటి పిక్కలుగలది

దీర్ఘజిహ్వము. స. వి. పాము

దీర్ఘకరువు. స. వి. కాటిపెట్టు.

దీర్ఘదర్శి. స. వి. విద్వాంసుడు, గద్ద, ఎలుఁగుబంటి. విణ. దూరపుయోచన గలవాఁడు, రాఁగలకార్యముల నెఱఁగినవాఁడు

దీర్ఘదృష్టి. స. విణ. దూరాలోచనకల వాఁడు. వి. పండితుఁడు, దుర్భిణి యంత్రము

దీర్ఘదేహి. స. వి. పందికొక్కు

దీర్ఘనాదము. స. విణ. దూరముగావ్యా పించు ధ్వనికలది, చాలకాలముండు ధ్వనికలది. వి. కుక్క, కోడి, ఘంట, శంఖము

దీర్ఘనిద్ర. స. వి. చాలకాలముపోవు నిద్దుర, మరణము

దీర్ఘపత్రము. స. వి. తెల్లగలిజేరు †

దీర్ఘపాదము. స. వి. కొంగ

దీర్ఘపృష్ఠము. స. వి. పాము. విణ. నిడు పైన వీఁపుకలది

దీర్ఘము. స. విణ. నిడుద, ఆయతము. రెండుమాత్రలకాల ముచ్చరింపఁదగిన యచ్చు. (ఆ. ఈ. మొదలైనది) దూర మైనది. వి. ఆకారమొక్క గుఱుతు, సంజె [కణము †

దీర్ఘమూల. స. వి. లేఁటకసింద †, [స్రీం

దీర్ఘమూలము. స. వి. ఒకకాలిమాకేడు †, చాఁగ †, పట్టివేరు †

దీర్ఘరథము. స. వి. కుక్క

దీర్ఘరదము. స. వి. కుంది

దీర్ఘవృంతము. స. వి. దుండిగపుతెల్లు

దీర్ఘసూత్రుడు. స. విణ. చిరక్రియుఁడు, విచారించి మెల్లగా కార్యముచేయు వాఁడు

దీర్ఘాయువు. స. వి. కాకి, మార్కండే యుఁడు, బూరుగుచెట్టు, పెక్కేండ్లు బ్రతుకువాఁడు

దీర్ఘిక. స. వి. డిగ్గియ, నడబావి

దీర్ణము. స. విణ. చీల్చఁబడినది, భయపడి నది. వి. చీలిక, భయము

దీల. దే. వి. బలహీనమగుట, డిల్లపడుట

దీఁపోవు. దే. అ. క్రి. దీలు

దీలు. దే. అ. క్రి. డిల్లపడు, బలహీన మగు, ఊడిపడు, ఊడు. వి. డిల్లము, కృశించినది. రూ. డీలు [డిల్లు

దీలుపడు. ద్వ. అ. క్రి. డీలుపడు, సొమ్మ

దీవటి. దే వి. చేతిదీపము. రూ. దివటీ

దీవన. దే. వి. ఆశీర్వాదము [తకలు

దీవనఁబ్రాలు. దే. వి. శుభాహతలు, మంత్రా

దీవసము. దే వి. ఉద్దేశము, అభిప్రాయము, ఉపాయము

దీవి. త. వి. నీటినడిమిదిబ్బ, ద్వీపము, లంక, రావణునగరము [ఆశీర్వదించు

దీవించు. దే. అ. క్రి. కోరు. స. క్రి.

దీవిపుట్టువు. ద్వ. వి. ద్వైపాయనుఁడు, వ్యాసుఁడు

దీవియ. త. వి. దివ్వె, ద్వీపము

దీవియకంబము. దే. వి. దీపస్తంభము

దీవె. త. వి. దీవియ

దీవెన. దే. వి. దీవన

దీవెనకోలు. దే. వి. నమస్కారము [ము

దీవెనుడి. ద్వ. వి. దీపముచుసాధనవిశేష

దీవ్య్. స. శత్ర. ప్రకాశించుచుండు

దు

దు. యుష్మదస్మద్భ్యాత్థ్యములకు షష్ఠీబహు వచనము దుత్తరపదము పరమగునపుడు వికల్పముగానగు నాగమము;వ్యతిరేకార్థకమున ఆమహత్కృశములగు భూతులపరచ్చు ప్రత్యయపుదుపైకవచ, ప్రత్యయము, తద్ధర్మాద్యర్థకమునపరచ్చు ప్రత్యయము

దుంకము. దే. వి. రంధ్రము. రూ. దుంక

దుంగ. దే. వి. వ్రాని మొద్దు

దుండగము. త. వి. దౌష్ట్యము, కీడు, కొంటెతనము

దుండగాయ = దుండగీడు

దుండగించు. ద్వ. అ. క్రి. అల్లరిచేయు, దుండగముచేయు

దుండగీడు. త. విణ. దుష్టుడు

దుండటీకము. త. వి. దుండగము

దుండి. దే. వి. దొరసాని. విణ. బలిసినది, పెద్దపొట్టగలది

దుండికము. త. వి. పెరువ్రాను, మండూకపర్ణి యనుచెట్టు †. రూ. దుండిగము

దుండిలము. త. వి. దుండికము

దుండు = దుంగ [కము †

దుండుగ. దే. వి. పెరువ్రాను †, దుండు

దుండుబలి. దే. విణ. సోమరి

దుంక. దే. వి. దున్న, మహిషము

దుంతరవృక్షు. ద్వ. వి. యవుఁడు

దుండిలము. త. వి. దుండిగపుచెట్టు †

దుందుకము = దుండిలము

దుందుడుకు. దే. వి. గర్వము, మిక్కిలి లోదలి, మిక్కిలి తడఁబాటు, ఇక్కట్టు

దుందుభి. స. వి. పాచికయందలి యిత్తిగ, భేరి, పరుణాఁడు, ఒక సంవత్సరము, ఒకానొక రాక్షసుఁడు

దుందుమం. దే వి. చక్రాకారపు దిపటీ

దుందుఱు దే. విణ. బొంబోఁకు, చిందిపి. వి. జూదాలుకట్ట

దుంప. దే. వి. గడ్డ, వేరు, గెనుసుగడ్డ, నాఁగేటిగొడ్డగ [బనికివచ్చుదుంప

దుంపకూర. దే. వి. కూరపండుకొనుటకుఁ గుఱుపచ్చి దే.వి. ఉపోషక, మట్టలచ్చలి

దుంపరాగుఱు. ద్వ. వి. ల. సర్పవిశేషము

దుంపనాశనము. మి గ్రా. వి. మొదలంట నఱిచేట [ఒకానొక మందువినను

దుంపరాష్ట్రము. ద్వ. వి. రాష్ట్రవిశేషము,

దుంబోడి. దే. వి. మెంతి బిలకఱ చేర్చి చేసిన నున్నవికూరపిండి

దుఃఖపడు. మి. అ. క్రి. నొగలు [శేయం

దుఃఖపఱచు. మి స. క్రి. విచారముఁ గొందఁ

దుఃఖపాటు. మి. వి. దుఃఖపడుట

దుఃఖపెట్టు. మి. స. క్రి. దుఃఖపఱచు

దుఃఖము స. వి. బాధ, నొగలు,వ్యసనము

దుఃఖాంశము. స. వి. ముక్తి. విణ. దుఃఖముతో ముగియఁనది

దుఃఖాయమానము. సం విణ. దుఃఖము నొందుచున్నది

దుఃఖి. స. విణ. దుఃఖముకలవాఁడు

దుఃఖించు స. అ. క్రి. దుఃఖపడు

దుకాణము. దే. వి. అంగడి

దుకూలము. స. వి. తెల్లవస్త్రము, సన్న వస్త్రము

దుక్క = దుంగ

దుక్కి. దే. వి. దున్నుట, కృషి, నాఁగేటి చేలు, దుక్కి దున్నుగఁదగినంతవర్షము

దుక్కిక్రైదువు. దే. వి. నాఁగలి

దుక్కిచోలు. దే.వి. నాగటిచే దున్నఁగా నేర్పడిన రేఖ, నాగటిచోలు

దుక్కిటెద్దు. దే. వి. దున్నుట కుపయోగిం చెడి ఎద్దు. రూ. దుక్కెద్దు

దుక్కిముచ్చు. దే. వి. కమసగాఁడు

దుక్కివాలు. దే. వి. నాగలి

దుక్కివాలుదాలుపు. దే. వి. ఒలరాముఁడు

దుగ. త. సర్వ. రెండు, ద్వయము

దుగమొగములపులుఁగు. దే. వి. గండ భేరుండపక్షి

దుగమొగములవేల్పు. దే. వి. అగ్ని

దుగలము. దే. వి. రెండు వేడలు, పరహాలో పదుసాఱవ పాలు

దుగా. త. సర్వ. రెండు, ద్వయము [ములు

దుగానా. హిం. వి. రెండుదండప్రణామ

దుగినుఁడు. త. వి. బ్రహ్మ. రూ. దుగినఁడు

దుగుణము. త. సర్వ. దుగ, రెండింతలు, ద్విగుణము.

దుగులము. దే. వి. పదహాలో పదియాఱవ భాగము. రూ. దుగలము

దుగ్గ. త. వి. కాళి, పార్వతి

దుగ్గాని. త. వి. రెండుదమ్మిళ్లు

దుగ్గి = దుగ్గ

దుగ్గికన్నయ్య. త. వి. హిమవంశుఁడు

దుగ్గు. దే. విణ. చెడిపోయినగడ్డి

దుగ్ధ. దే. వి. ఆనూయ, కోపము, బాధ

దుగ్ధతుంబి. స. వి. పాలానుగు, సొఱ

దుగ్ధము. స. వి. పాలు, పాలుపిదుకుట. విణ. పిదుకఁబడినది

దుగ్గిక. స. వి. చిఱుపాలమొక్క †

దుట్టుపు. దే. వి. బొట్టుపుమొక్క, అజ శృంగి యను చెట్టు. రూ. దుట్టువు

దుడిదుడి. దే. వి. జంతువులు త్వరగాఁబోవు టలోనగు ధ్వన్యనుకరణము, గునగున

దుడుకఁడు. త. విణ. దుష్టుఁడు, చాలఁడు

దుడుకడుచు. దే. అ. క్రి. ముడుగు

దుడుపు. త. వి. దౌష్ట్యము, ఉద్ధతి, త్వర, చెడ్డపని. విణ. దుష్టము, ఉద్ధతము, ఉద్ధతుఁడు, ఉద్ధతురాలు [డబ్బు

దుడ్డు. దే. వి. ఒకరకము రాగినాణెము,

దుడ్డు. శ వి. లావుకఱ్ఱ, గద, దండము, గునుపము. విణ. మోటు శాఁడు, లావైనది

దుడ్డుఁగఱ్ఱ. దే. వి. లావుకఱ్ఱ

దుడ్డుఁగోల = దుడ్డుఁగఱ్ఱ

దుడ్డె. దే. విణ. చాలకుఁడు. త. వి. ధూర్తుఁడు, ధూర్తురాలు

దుత్త దే. వి. చిన్నమూతికుండ, చిన్న బుంగ, పాలకుండ, స్రాదేకము

దుత్తాయి. దే. వి. తుఱుచే అరచేట్ట, ఱవిక

దుత్తూరము. దే. వి. కపటము

దుత్తూరము. స. వి. ఉమ్మెత్తచెట్టు †

దుద్దు. దే. వి. తామరపువ్వులోనికర్ణిక, తాటాపఱబొమ్మాది చెంద్రిక, ఆస త్వము, అతిశయము, మూఁఠస్థానము, మోసము

దుద్దులు. దే వి. ఒకదినుసు చెవికమ్మలు

దుద్దుపెట్టు. దే. స. క్రి. వంచించు

దుద్దెప్పు దే అ. క్రి. అతిశయించు

దుద్రుమము. స వి. పచ్చేనీరుల్లి

దునీఁడు. దే. వి ఱేఁడు, ప్రభువు

దును. దే. స. క్రి. దున్ను

దునుకు. త. వి. బాధ, భయము

దునె. దే. వి. చిన్న సేన

దునెదారి. త. విణ. కత్తి చేత ధరించిన శూరుఁడు, శూరుఁడు, అల్ప సేనాపతి. రూ. దునీఁడు, దునీదారు

దునేదారి = దునెదారి

దున్న. దే. వి. మహిషము, పురుషపశువు
దున్నపోతు = దున్న
దున్ను. దే. స. క్రి. దుక్కి చేయు, కృషి చేయు
దుప్పటము. త. వి. పెద్దగలసన్న పాటి పెద్దల్పు వస్త్రము, దుప్పటి రూ. దుపటము
దుప్పటా = దుప్పటము, ఉత్తరీయము
దుప్పటి. త. వి. కప్పుకొనువస్త్రము. ఓచోళము, దుప్పటము. రూ. దుప్పటీ
దుప్పి. దే. వి. జింక, మృగము, చమూరువు
దుబారా. హిం. వి. పెట్టింపు విణ. వ్యర్థము
దుబాసి. హిం. వి. భాషాంతరము చేయువాడు, రెండుభాషలతో వ్యవహారము జరుపువాడు. రూ. దుబాసీ
దుల్భ. దే. వి. ఆడుగుటి, యోని, పాత్ర విశేషము [కృణస్తంబము
దుబ్బు. త. వి. గడ్డిపోనగువాని గంట,
దుమగలిచేరు. త. వి. అరిష్టసూచకమైన వహ్నిత్రవిశేషము, ధూమకేతువు
దుమదుమ. దే. విణ మిక్కిలికడిగలది. వి. మొగముచిట్లించుకొనుటయందగు నవకరణము, కోపము [నుండు
దుమదుమలాడు. దే. అ. క్రి. కోపముగా
దుమా. దే. వి. క్రాయంటయందగు ధ్వన్యనుకరణము
దుమారము. దే. వి. దుమ్ము
దుమాలు. దే. విణ సమూలము
దుమికించు. దే. స. క్రి. (గుఱ్ఱము మొదలైన వానిని) ఉఱికించుచు నడిపించు
దుమికియాడు. దే. అ. క్రి. (గుఱ్ఱము) వల్గితగతితో బోవు
దుము. దే. వి. దుమ్ము
దుమకు దే. అ. క్రి. ఉఱుకు, గంతులు వేయు, పడు, ఉట్టిపడు. వి. వల్ల విద్యావిశేషము. వి. గంతు
దుమకులాడు. దే. అ. క్రి. గంతులువేయు
దుముక్కు. దే. వి. ఉఱుకుట యందగు నవకరణధ్వని. గూ. దుబుక్కు
దుమ్మారు. దే. వి. దండు, ముందటిసైన్య ములకు రక్షకముగా వెళుకతుండు సేనానాయకుడు, (అశ్వాదుల) గతివిశేషము. విణ. సంభ్రమము, ఒక్కుమ్మడి
దుమ్మారుగ. దే. క్రి. విణ. గుంపుగ
దుమ్మదుమ్మలాడు. దే. అ క్రి. దుమ్ము రేగు, నిప్పులురేగు, దుమదుమలాడు
దుమ్మరము. దే. వి. దుమ్ము
దుమ్మాడు. దే అ. క్రి. దుమ్ములోనాడు, బుక్కా మొదలగుచూర్ణమును పై చెల్లుకొను
దమ్ము. దే. వి. ధూమారము, ధూళి, ఎముక
దుమ్ములూళి. ద్వ. విణ. ఛిన్నాభిన్నమైనది
దుమ్ములగొండి. దే. వి. మృగవిశేషము, కొర్నవగండు
దుయ్యమడి. దే. వి. దూమడి, బోడిముండి
దుయ్యం. దే. అ. క్రి. దూయు, పాఱు, బాణమునాటివెడలు. స. క్రి. తీయు, ఆకులనూడదీయు, త్రెంచు
దురంతము. స. విణ. అంతములేనిది
దురటిల్లు. దే. అ. క్రి. దురపిల్లు[గూడనిది
దురతిక్రమము. స. విణ. అతిక్రమింపరా
దురత్యయము. స. విణ. చేటులేనిది
దురద. దే. వి. జిల, కసరు
దురదకంద. దే. వి. కసరుగలకంద†
దురదగొండి. దే. వి. దూలగొండి†
దురదగోవెల = దురదగొండి†
దురదుర. త. క్రి. విణ. శీఘ్రముగా
దురదృష్టము. సం వి దౌర్భాగ్యము అదృష్టములేమి, ఆపద
దురదృష్టుడు. స. విణ. దౌర్భాగ్యుడు

దురధిగమము. న. విణ. కష్టముచేతపొందఁదగినది, కష్టముచేత చదువఁదగినది
దురధ్వము. స. వి. చెడ్డత్రోవ
దురన్వయము. స విణ. అన్వయించుటకు కష్టమైనది, గ్రహించుటకు కష్టమైనది. వి. చెడ్డపొత్తు
దురపిల్లు. దే. ఆ. క్రి. శోకించు, శపించు, కలఁగు. రూ. దురపిలు
దురభిగ్రహము. న. వి. ఉత్తరేనమొక్క†. విణ. గ్రహింపఁగూడనిది
దురభిభూనము. స వి. చెడుగర్వము
దురభిమాని స.విణ. దురభిభూనముకలవాఁడు
దురభ్యాసము. స. వి. చెడ్డవాడుక
దురము. త. వి యుద్ధము, వేగము
దురవస్థ. న. వి. బంకటస్థితి
దురవాపము. స. విణ పొందఁగూడనిది
దురస్తు. హిం. వి. భాగు, మరమ్మతు
దురస్తుచేయు. మి. స. క్రి. బాగుచేయు, మరమ్మతుచేయు
దురా. దే. వి. ఆజ్ఞ, ఉత్తరువు
దురాకృకము. స. విణ. అకృత్యము. క్రి. విణ. అకృత్యముగా
దురాగతము. న. విణ. అన్యాయము
దురాగ్రహము. న. వి. చలపాటితనము
దురాచారము. స. వి. చెడ్డనడవడి. విణ. చెడ్డనడవడిగలది [వాఁడు
దురాచారుఁడు. స. విణ. చెడ్డనడవడికల
దురాడము. దే. వి. ఓఱగుదిందు
దురాత్ముఁడు. స.విణ. చెడ్డమనస్సుగలవాఁడు
దురాధర్షము. స. విణ. తిరస్కరింపఁదగనిది. వి. తెల్లావలు [వాఁడు
దురాధర్షుఁడు. స విణ. తిరస్కరింపఁదగని
దురాపము. న. విణ. పొందఁగూడనిది, చేరరానిది
దురాయి. దే. వి. ఆజ్ఞ, ఉత్తరువు
దురారోహ. న.వి.ఱూరుగుచెట్టు†, క్రీవల్లి†
దురారోహము. స. వి. కష్టముతోనెక్కుట, కొబ్బెర†, తాడిచెట్టు†, తోఁడ. విణ. ఎక్కఁగూడనిది
దురాలధ. స. వి. లీటకసించచెట్టు†
దురాలధము. స. విణ. పొందరాని, లభింపనిది
దురాలాపము. స. వి. చెడుమాట, లిట్టు
దురాలోకము. స. విణ. అధికతేజముచే చూడఁగూడనిది
దురాశ. స వి. వ్యర్థమైనయాశ, పేరాస
దురాశయుఁడు. స విణ. చెడ్డకల్లంపులు గలవాఁడు
దురాసదము స విణ పొందఁగూడనిది, చొరరానిది, ఎదిరింపరానిది
దురితము. న. వి. పాపము, కష్టము, బాధ
దరీన. జే క్రి. విణ. క్రు. కటాలున, ఆకస్మికముగా
దురుక్తము. స వి. చెడ్డమాట. విణ. పరుషముగా పలుకఁబడినది
దరుక్తి. స. వి. చెడ్డమాట
దురుత్తరము. స వి. చెడ్డయంత్తరము, కష్టముతో దాటుట. విణ. బదులుచెప్పశక్యముకానిది
దురుసు. దే వి. వేగము, విధము, కాఠిన్యము. విణ. కఠినము, క్రూరము [కాఁది
దురూహ్యము. స. విణ. ఊహింపశక్యము
దురోదరము. న. వి. జూదము, పందెము
దురోదరుఁడు. స. వి. జూదరి
దుర్గ. స వి. పార్వతి, వల్లకిచ్చేక నీరిచెట్టు†
దుర్గంధము. స. వి. చెడువాసన. విణ. చెడువాసనగలది

దుర్గతి. స. వి. బీదతనము, నరకము, ఆపద
దుర్గతుడు. స.విణ దరిద్రుడు, బీదవాడు, ఆపదనొందినవాడు
దుర్గమము స.విణ. పోగూడనిది, పొందగూడనిది, బోధపడనిది
దుర్గము. స. వి. ఒడుదొడుకుభూమి, ఆపద. విణ. పోగూడనిది
దుర్గి. స. వి. దుర్గ, పార్వతి
దుర్గుణము. స. వి. చెడుబుద్ధి
దుర్ఘటము. స. విణ. ఘటింపరానిది
దుర్జనుడు. స. వి. దుష్టుడు
దుర్జయము. స. విణ. గెలువసాధ్యముకానిది
దుర్జయుడు. స.విణ. గెలవగూడనివాడు
దుర్జాలము. స. వి. దురదృష్టము, గండము
దుర్జాతి. స. వి. దుర్జనుడు, దురదృష్టము. విణ. నీచము, కులభ్రష్టము
దుర్జాతుడు. స. వి. దుర్జాతి
దుర్జేయము. స. విణ. ఎఱుగగూడనిది
దుర్జ్ఞయము.స వి.దుర్నీతి.విణ.దుర్నీతికలది
దుర్దమము స. విణ. అడఁపరానిది
దుర్దశ. స. వి. దురదృష్టము
దుర్దాంతము. స. విణ. ఆణఁపబడనిది, గర్వించినది వి. ఊడ, కలహము
దుర్దినము. స. వి. మబ్బుకమ్మినదినము, మునుపుప్రొద్దు, కటికచీకటి
దుర్దుకూటుడు. స. వి. నాస్తికుడు
దుర్దృష్టము. స విణ. పొరపాటుగాఁజూడఁబడినది, తప్పుగాఁ దీర్పుచెప్పఁబడినది
దుర్ధరము. స. విణ. ధరింపఁగూడనిది. వి. పొరపాటు, నరకవిశేషము
దుర్ధర్ష. స వి. నల్లయుప్పిచెట్టు†
దుర్ధర్షము స. విణ. తిరస్కరింపఁదగనిది, పొందశక్యముకానిది, భయంకరమగునది
దుర్ధర్షుడు. స. విణ. తిరస్కరింపఁదగనివాడు
దుర్నయము స. వి. అన్యాయము, దుర్నీతి
దుర్నామ. స. వి. వినుఁగుబేలగ
దుర్నామకము స. వి. మూలరోగము
దుర్నామము = దుర్నామకము
దుర్నిమిత్తము స. వి. అపశకునము, దుష్టహేతువు
దుర్నిరీక్ష్యము. స. విణ. చూడఁగూడనిది
దుర్నివారము స విణ. నివారింపఁగూడనిది
దుర్నీతి. స. వి. చెడ్డనడవడి, దుష్టపాలనము
దుర్నిరీక్ష్యుడు. స. విణ. చూడశక్యముగాని వాడు, తెలిసిగొనశక్యముగాని వాడు [మైకది, బిఱలేనిది
దుర్బలము స. విణ. బలములేనిది, నిస్సార
దుర్బలుడు. స. విణ. బక్కవాడు
దుర్బిణి. హిం. వి. దూరవస్తుదర్శనయంత్రము, ఓకు [గలవాడు
దుర్బుద్ధి. స వి చెడుబుద్ధి. విణ. చెడుబుద్ధి
దురోధన. స. వి. చెడ్డయోచన పుగొల్పుట, ఉసిగొల్పుట. రూ. దురోధన, దురోధనము
దుర్భగుడు. స. విణ. అప్రియుడు, ద్వేషింపఁదగినవాడు
దుర్భరము. స. విణ. భరింపఁగూడనిది
దుర్భాగ్యుడు స. విణ. దురదృష్టుడు
దుర్భాష. స. వి. ఱాయి, రిట్టు
దుర్భిక్షము. స. వి. క్షామము, కఱవు
దుర్మంత్రము స. వి. చెడ్డయాలోచన, చెడుసలహా [దురుద్ధికలవాడు
దుర్మతి. స వి. ఒకసుపక్షకరము. విణ
దుర్మదము. స వి. అధికగర్వము
దుర్మదుడు. స. విణ. గర్వరుడు

దుర్మనస్కుఁడు. స. విణ. దుఃఖాక్రాంత మానసుఁడు [కలిగెను చెడ్డచోపు
దుర్మరణము. స. వి. విషభక్షణాదులచేఁ
దుర్మాంసము. స. వి. పుఁడుమోఁదపెసఁ మాంసమును
దుర్మానము. స వి. గర్వము [స్యము
దుర్మార్గము. స. వి. చెడుప్రవర్తన, దౌర్జ
దుర్ముఖి. స. వి. ఒకసంవత్సరము
దుర్ముఖుఁడు. స. వి. ఒకరాక్షసుఁడు. విణ. అసంబద్ధవచనములాడువాఁడు [ర్తము
దుర్మహూర్తము. స. వి. చెడ్డముహూ
దుర్మశము. స వి. చెడ్డపేరు
దురోగము. స. వి. కష్టవ్యాధి
దుర్లభము. స విణ. పొందనశక్యమైనది
దుర్వచము. స. విణ. చెప్పశక్యముగానిది
దుర్వర్ణము. స వి. వెఁడి, నాఁసుదోసకి, చెడ్డరంగు, దుష్టమైన యక్షరము. విణ. చెడ్డవర్ణముగలది, చెడ్డయక్షరముగలది
దుర్వహము. స. విణ. వహింపఁజూడరిది
దుర్వాంఛ. స. వి. కోరఁగూడని కోరిక
దుర్వాదము. స. వి. అబద్ధోక్తి, నిందు, అశ్లీలమయిన వాదము [కానిది
దుర్వారము. స. విణ. నివారింపశక్యము
దుర్వార్త. స. వి. చెడ్డసమాచారము
దుర్వినుఁడు. స. విణ. పెద్దుర్యుడు, దుర్జనుఁడు [వాఁడు, అవినీతుఁడు
దుర్వినీతుఁడు. స. విణ. వినయములేని
దుర్విపాకము. స. వి. పాపకర్మములయొక్క చెడ్డఫలము. విణ. చెడ్డఫలము గలది
దుర్విభేదము స. విణ. భేదింపరానిది
దుర్వివేకము. స. వి. అజ్ఞానము, విచక్షణలేమి [భేదింపరానిది
దుర్వేధము. స. విణ. తెలిసికొనరానిది,

దుర్వ్యాహర్తుఁడు. స. విణ. దుర్వాక్కుఁడు దుష్పరిహర్తుఁడు
దుర్వ్యాపారము స. వి. చెడునడత
దుర్వ్యాహర్తుఁడు. స. వి. భగవాఁడు. విణ. చెడ్డమనసుకలవాఁడు
దులదుల. దే. వి. సంభ్రమము
దులాబి. హిం. వి. దూలగొండి [ధూలి
దులి. స. వి. ఆడుతొత్తుచేలు, మని. రూ.
దులుపు. దే. స. క్రి. రాల్చు, విదిలించు, తప్పతొలఁచు, తొడించు, మేలుకొనఁ జేయు
దువ. త. వి. దుగ
దువారము. త. వి. వాకిలి
దువాళము. దే. వి. అంతమేరగుఁ జేఁగ ముగ్గ సమముగా పాఁడియశ్వధార
దువాళి = దువాళము
దువాళించు. దే. అ. క్రి. దువాళము చేయు, ప్రసరించు. స. క్రి. పరుగెత్తించు, వ్యాపింపఁజేయు
దువ్వ. దే. వి. దుమ్ము, ధూళి
దువ్వగావించుబోణి. దే. వి. వాయుపు
దువ్వటము వ. వి. పప్పటము
దువ్వటిల్లు. దే. అ. క్రి. పూపటిల్లు
దువ్వలువ. దే వి పప్పటము, కిట్టుబోక
దువ్వాళి. దే. వి పయసు
దువ్వి. త. వి. పులి, చిఱుతపులి
దువ్వ. దే వి. దువ్వెనతో తలచిక్కదీయు, నిమురు, ముజ్జగించు
దువ్వి. త. వి. ఇవ్వకపుఁబంటు, పులి, చిఱుతపులి [సాధనము, కంకతిక
దువ్వెన. దే. వి. దువ్వుట కుపయుక్తమైన
దుశ్చేష్ట. స. వి. దుర్వ్యాపారము
దుశ్చ్యవనుఁడు. స. వి. ఇంద్రుఁడు

దుళ్ళకమ. సం. విణ. అశక్యము, సాధ్యము కానిది

దుళ్ళకుసుమం. సం. వి. అపరాజితపుష్పము

దుళ్ళిరమం. సం. వి. దూసుతీగ

దుళ్ళిలుఁడు. సం. విణ. ఒణఁటు

దుష్కరమం. సం. విణ. చేయఁగూడనిది, చేతికందనిది [మంగా చేయఁబడినది

దుష్కృతమం. సం. వి. పాపము. విణ. దుష్ట

దుష్టమం. సం. విణ. చెడ్డది, చెడిపోయినది, నాశమైనది, చేరమగలది, పాపము గలది, నీచమైనది, పనికిమాలినది. వి. పాపము, దోషము

దుష్టుఁడు. సం. విణ. చెడ్డవాఁడు

దుష్టృష్ణము. సం. వి. కృష్ణపక్షము

దుష్ప్రకృత్తము. సం. వి. పల్లకీచోరము, బలురక్కసి

దుష్ప్రకృష్టం. సం. వి. చెడ్డక్రోవ, అధర్మము

దుష్ప్రధృణి. సం. వి. ములకచెట్టు†

దుష్ప్రధ. సం. వి. మైలచేఁతలొంద

దుష్ప్రపము. సం. విణ. కొందఁగూడనిది

దుష్ప్రీతి. సం. వి. దుష్టసుస్త్రేమ, కూడనిప్రేమ, అసంతుష్టి [లసుచున్న

దుష్మల్. సం. శత్రు. చెడుచున్న, నీచు

దుసరులు. దే. వి. బ. అతిశయము

దుసికిలఁబడు. ద్వ. అ. క్రి. జాఱు

దుసికిలు = దుసికిల్లు

దుసికిల్లు. దే. అ. క్రి. జాఱు, తప్పించుకొను [త్యము

దుసుకు. దే అ. క్రి. జాఱు. వి. జాఱ్ఱ

దుస్తంత్రము. సం. వి. కపటోపాయము

దుస్తరము. సం. విణ. తరింపఁగూడనిది, కష్టము. వి. ఆపద [అధికము

దుస్తు. దే. వి. వస్త్రము, అందము. విణ.

దుస్త్యజము. సం. విణ. ఒడువఁగూడనిది

దుస్పర్శ. సం. వి. వాఁతదుఃఖెట్టు†

దుస్పర్శము. సం. వి. తీఁటకసిందఁచెట్టు†. విణ. తీక్ష్ణమైన స్పర్శముకలది

దుస్సంగము. సం. వి. కూడనికూడిక [సంధి

దుస్సంధి. సం. వి. వ్యాకరణములో కూడని

దుస్సహము. స విణ. సహింపఁగూడనిది

దుస్స్వప్నము. సం. వి. చెడ్డకల

దుస్స్నాధ. సం.విణ. స్నానింపశక్యముగానిది

దుస్థ్నము సం. వి. కోడి, పక్క. విణ. విలుకకలేని, ఆరోగ్యములేనిది

దుహిత. సం. వి. కూఁతురు

దుహిలీ. దే. వి. వస్త్రాభరణవిశేషము

దున్యము. సం. విణ పాపి పితుకఁదగినది

దూ

దూఁకని. క. వి. బాధ

దూఁకు. దే. అ. క్రి. దుమికు, గంతుపేయు

దూఁకుడు. దే. విణ. ఎగుదుదిగుడు, ఉద్ధతి. వి. అశ్వగతి విశేషము, త్వర

దూఁకొను. దే. స. క్రి. అస్వాదించు, పొందు, ఆవరించు, గ్రహించు. అ. క్రి. ప్రవేశించు, అతిశయించు, కలుగు, తలఁచు [దుమ్ము

దూఁగర. దే. వి. వస్తుమొదలైనవానిలోని

దూఁట. దే. వి. అరటియూచె, దవ్వ

దూటిపుచ్చు. దే స. క్రి. తిరస్కరించు

దూఁటిపోవు. దే. అ. క్రి. పరుగెత్తు

దూఁటు. ద్వ. స. క్రి. పొమచు, దాఁటు. అ. క్రి. పరుగెత్తు, చొచ్చు, తప్పించుకొను. వి. పొదుపు

దూఁటుగట్టు. దే. అ. క్రి. నిండు, అవ్యక్త మగు [ఎగురు
దూఁటుకొను. దే. అ. క్రి. పొదుచుకొను,
దూఁబణవిండి. దే. విణ. ఎంతయున్నను మిగులఁజెట్టక అంతయు వెచ్చించి తిరువాఁడు. వి. అనివ్యయము
దూఁబిడి. దే. వి. నూలు తోఁడనపుడు చీడుతగిలించుటకు నిలిపెడు పీఠ మను పిన్నకొయ్య [దులలోనుండు దుమ్ము
దూగఱు. దే. వి. కణదూపము, ధాన్యా
దూగిలాట. దే. వి. బాలక్రీడావిశేషము
దూచి. దే. వి. బాలక్రీడావిశేషము
దూడి. దే వి. పశుశిశువు. బ. పశువులు
దూడపాల. దే. వి. కాఁబపృష్ఠము†
దూతలపోలిగాఁడు. దే. వి పక్షివిశేషము
దూడుగ. దే. వి. పృష్ఠవిశేషము
దూత. స. వి. రాయబారి, కుంటెనకాఁడు
దూతము. స. వి బాధింపఁబడినది, కాల్పఁబడినది
దూతి. స. వి. కుంటెనకత్తె. రూ. దూతిక
దూతుఁడు. సు. వి. ఎడకాఁడు, కుంటెన కాఁడు
దూత్యము. స. వి. దూతభావము, దూత కర్మము, దూతస్వభావము
దూది. దే. వి. విత్తులేసినప్రత్తి, రూలము
దూదిచుట్ట. దే. వి. వీకు [వెడు దబ్బ
దూదిదబ్బ. దే. వి. లోలుదళముగా నుం
దూదినిమ్మ. దే. వి. మాతులుంగవృక్షము†
దూదేకు. దే. వి. తురకలలో నొకజాతి
దూదేకులవాఁడు. దే. వి. దూది శుభ్ర పఱుచువాఁడు, పెఁజ్ఞారి
దూనము. స. విణ. కపింపఁజేయఁబడినది, సంతాపితము, బడలినది
దూప. దే. వి. దప్పి, శ్రమము, పరితాపము
దూపటిలు = దూపటిల్లు
దూపటిల్లు. దే. అ. క్రి. దప్పిగొను, పరితపించు, బడలు
దూపట్టు. దే. అ. క్రి. ఆలయము
దూపము. త. వి. వాసనగలధూప
దూపాడు. దే. అ. క్రి. తాటించు
దూపార్తి. త. వి. దూపమువేసెడుపాత్ర
దూపించు. దే. అ. క్రి. దప్పిగొను, పరితపించు. త. అ. క్రి. దూపమువేయు
దూపిలు = దూపించు
దూపిల్లు = దూపిలు
దూబు. దే. విణ. అధముఁడు, షండుఁడు. వి. అవలక్షణము, అఁడుగుఱ్ఱి, డబ్బు
దూబఱ. దే. విణ. వ్యర్థము, అధికము
దూబఱతిండి. దే. వి. ఎక్కువగా వెచ్చించి తిరువాఁడు, లేరదిండికాఁడు
దూబూచి. దే. వి. బాలుర నాడించుటయందగు వనుకరణము, బాలక్రీడావిశేషము
దూబూచులు. దే. వి. బాలక్రీడావిశేషము
దూము. దే. వి. పొదుచేయుట, కొల్ల, దోఁపిడి, మారిలేపులు
దూముడి. దే. వి. దూయుముడి, జాతుముడి
దూయించు. దే. స. క్రి. దూయఁజేయు
దూయు. దే. అ. క్రి. పాఱు, ఆకులను పిడికిటితో నూడఁదీయు, రంధ్రము పడు, చొచ్చు. పెట్టు, రాచుకొనిపోవు
దూయుంటీగ. దే. వి. దూసరతీగ, సుదర్శన లక†
దూయుమడి. దే. వి. సులభముగా నూడఁదీయునట్లు మొనమడిచివేసిన మడి
దూరగఁడు. దే. విణ దూరమునగనున్నవాఁడు
దూరదర్శి. స వి. విద్వాంసుఁడు, గద్దర విణ. దూరపుయోచన కలవాఁడు

దూరదర్శిని. స. వి. దుర్బిణి
దూరదృక్కు. స.విణ. దూరదృష్టిగలవాడు
దూరభారము. స. వి. మిక్కిలి దూరము
దూరము. స. వి. దవ్వు
దూరించు. స. స. క్రి. దూరముగాఁజేయు
దూరీకృతము. స. విణ. దూరముగాఁజేయ బడినది [డూఱుచు
దూర్చు. దే. స. క్రి. చెక్కు. రూ. దూర్య. స. వి. గటిక
దూఱు. దే. స. క్రి. నిందించు
దూఱు. దే. స. క్రి. నిందించే. వి. నింద, తూఱు, తగవు. విణ. నింద్యము
దూఱుమాటలు. దే. వి బ. బాలక్రీడా విశేషము
దూఱువము. ద్వ. అ. క్రి. నిందింపఁబడు
దూఱెక్కు. దే. అ. క్రి. నిందకొందు
దూల. దే. వి. దురద, జిల
దూలగొండి. దే. వి. దురదగొండి†
దూలపోతు. దే. విణ. ఎప్పుడును దూలగల వాఁడు
దూలము. త. వి. గోడలపైఁగాని స్తంభ ములపైఁగాని గుజ్జులకు శాధారముగ వేయు పెద్దదారువు
దూషణము స. వి. నింద, తప్పు, దూషిం చేటు, నిందించేట. రూ. దూషణ
దూషణుఁడు. స. వి. ఒకానొకరక్కసుఁడు
దూషణీయము. స. విణ. దూషింపఁదగినది
దూషయత్. స. శత్రం. దూషించుచున్న, చెఱచుచున్న [త్యజించు
దూషించు. స. స. క్రి. నిందించే, చెట్టు,
దూషిక. స. వి. కంటిపుసి, సాలెపురుగు, ముంచె [లోలుమోకు
దూష్యం. స. వి విసుగుపడుమునఁ గట్టెడు
దూష్యము. స. వి. గుడారము, దీపము. విణ. దూషింపఁదగినది [రృనలక†
దూసర. దే. వి. వశ్వాదనీపృష్ఠము†, సుద
దూసరి. దే. వి. తృణవిశేషము, అపవాదము
దూసరులు. దే. వి. తృణధాన్యవిశేషము
దూసిపోవు. దే. అ. క్రి. దుస్సిపోవు, దుసికిలు

దృ

దృంభువు. స. వి. పాము [చూచేవాఁడు
దృక్కు. స వి. కన్ను. చూపు, బుద్ధి. విణ.
దృగాయుధుఁడు. స. వి. శివుఁడు
దృగ్ధము. స. వి. కూర్చఁబడినది
దృఢము. స. క్రి. విణ. అత్యంతము విణ. అధికము, గట్టిది, బలిసినది, స్థూలము. వి. ఇసుము
దృఢసంధి. స. వి. లెస్సగా నతికినకీలు
దృఢీకరణము. స. వి. స్థిరపఱచుట
దృఢీకరించు. స. స. క్రి. దృఢపఱచు, నిశ్చయించు
దృఢుఁడు. స విణ. బలిసినవాఁడు
దృతము. స. విణ. ఆవరింపఁబడినది
దృతి. స. వి. తిత్తి, కొలిమితిత్తి, మేఘము
దృతిహారుఁడు. స.విణ. వీర్లు మోయువాఁడు
దృశ్యము. స. వి మర్యాద
దృప్తుఁడు. స. విణ. దర్పించినవాఁడు, గర్వించినవాఁడు
దృబ్ధము. స. వి. కూర్చఁబడిన పుష్పమాలి కాదులు. విణ. భయపడినది
దృశ. స వి. దృక్కు, చూపు
దృశి. స. వి. కన్ను. శాస్త్రము
దృశించు. స. అ. క్రి. కనఁబడు
దృశ్యము. స. విణ. చూడఁదగినది, తెలిసి కొనఁదగినది. వి కనఁబడువస్తువు

దృశ్యుఁడు. సం. విణ. చూడఁదగినవాఁడు

దృషత్తు. సం. వి. రాయి, బండ్లకల్లు

దృషత్పుత్రి. సం.వి.కల్వపుగుండు,పౌత్తరము

దృషద్వతి. సం. వి. పార్వతి, ఒకానొకనది

దృష్టకష్టుఁడు. సం. వి. కష్టముల ననుభవించినవాఁడు

దృష్టము. సం. విణ. చూడఁబడినది, కనఁబడినది, తెలియఁబడినది, నిశ్చయింపఁబడినది, అనుభవింపఁబడినది. వి. రాజు సతు తనబలమువలనఁ జైసను శత్రుబలమువలనఁ జైసను పుట్టినభయము, చూపు, సాక్షాత్కారము, దృష్టాంతము

దృష్టరజ. సం. వి. సమర్థుడినపతుచే

దృష్టాంతము. సం. వి. ఉదాహరణము, ఒకయలంకారము, శాస్త్రము, చూపు

దృష్టాంతీకరించు. సం.క్రి. ఉదాహరించు

దృష్టి. సం. వి. చూపు, కన్ను, మెప్పు, బుద్ధి, అభిప్రాయము, దృష్టిదోషము

దృష్టించు. సం. క్రి. చూచు, పరిశీలించు

దృష్టిహగులు. దే. అ. క్రి. పెద్దకండ్లవారి దృష్టిచే దోషము సంభవించు

దృష్టిదండ. మి. వి. దృష్టిదోషముహగులకుండుటకై వేయుదండ

దృష్టిదీపము. మి. అ. క్రి. దృష్టిదోషము పోవుటకై దీపము మొ. చుట్టూ ద్రిప్పు

దృష్టిపిడుక. మి. వి. పస్యాదులకు దృష్టిదోషము హగులకుండుటకు నున్నము తోసు మసితోను బొట్లుపొడిచి తగిలించే పిడక

దృష్టిదోషము. సం. వి. దృష్టిహగులాట

దె

దెంగు. దే. సం.క్రి. సంభోగించు. వి. సంభోగము

దెంచేసము. దే. వి. పెద్దకిరంచి, దంచేసము

దెందము. దే. వి. మనస్సు, హృదయము. రూ. దెందము

దెత్తి. దే. వి. దయ్యము

దెప్పము. దే. వి. బాణాదుల కెదుట నిలిపిన కృత్రిమ లక్ష్యము, కూటలక్ష్యము

దెప్పరము. దే. వి. ఆపద, చెడుమాట, అతిశయము, విధము. విణ. అశక్యము, దుస్సహము, దుస్సహవచనము. రూ. దెప్పరము

దెప్పరిలు = దెప్పరిల్లు [కొందు

దెప్పరిల్లు. దే. క్రి. ఆపదనొందు, బాధ

దెప్పతికము. దే. వి. దుస్సహత్వము, బాధ

దెప్పిపొడుచు. దే. స క్రి. దెప్పు, ఎత్తిపొడుచు

దెప్పు. దే. సం. క్రి. ఒకఁడుచేసినకీడును మేలును ఎనుట దెప్పు. వి. కృతప్రశంసము

దెప్పుడు. దే. వి. దెప్పుట

దెబ్బ. దే. వి. కొట్టు, తాడనము

దెబ్బలాడు. దే. అ. క్రి. యుద్ధముచేయు, పోరు, తగవులాడు, కలహించు

దెబ్బాటు. దే.వి. బలిష్ఠమైనవాన

దెబ్బున. దే.క్రి. విణ. గొబ్బున,శీఘ్రముగా

దెస. త. వి. దిక్కు, ఆవస్థ, ప్రాపు, పార్శ్వము, తావు, శరణము, చోటు, తెగ, దుర్దశ, విధము [లేకుండు

దెసచెడు. ద్వ. అ. క్రి. దిక్కుమాలు, గతి

దే

దే. దే. వి. గణ్ణము మొదలగువానిని తోలుటయందగుననుకరణము [భేదము

దేంద్ర. దే.వి. దేంద్రకులము, తంతువాయ

దేఁకు. దే. అ. క్రి. కూర్చుండి మడ్డితో జరుగు [దేకిన, దేఁగిన
దేకిచా. హిం. వి. పెద్దపంటపాత్ర. రూ.
దేదీప్యమానము. స. విణ. మిగుల ప్రకాశించేవది
దేనము. త. వి. ధ్యానము [రూపుఁడు
దేబె. దే. విణ. దేవురుగొట్టు, దీనుఁడు,
దేయము. స. విణ. ఈయఁదగినది
దేరీజే. దే. వి. గుడారము. రూ. దేరిబేము, దేరీజు [రుఁడు, దేవరు డు
దేవ. స. వి. మెట్టతామర, మగని సోద
దేవకము. స. వి. పాచిక
దేవకాంచనము. స. వి. కోవిదారవృక్షము
దేవకీనందనుఁడు. స. వి. కృష్ణుఁడు
దేవకుసుమము. స. వి. లవంగము
దేవఖాతకము. స. వి. దేవతలు త్రవ్వినది, మనుష్యులచేఁ త్రవ్వఁబడని కోనేటి మొదలగునది, ఆఖాతము
దేవగంగ. స. వి. ఆకాశగంగ
దేవగంధ. స. వి. గొదసాల
దేవగృహము. స. వి. గుడి, రాచనగరు
దేవచ్ఛందము. స. వి. నూఱుపేటలవారము
దేవజగ్ధకము. స. వి. కామంచిగడ్డి†. రూ. దేవజగ్ధిక
దేవటుఁడు. స. వి. శిల్పి [ద్రియము
దేవత. స. వి. వేలుపు, దేవుఁడు, జ్ఞానేం
దేవతరువు. స. వి. కల్పవృక్షము, వేల్పుచెట్టు
దేవతాదేవము. స. విణ. దేవునివంటిది, దోషమెఱుఁగనిది
దేవతాడి. త. వి. దేవతాళవృక్షము
దేవతాళము. స. వి. ఉపరడంగిచెట్టు†
దేవదత్తము. స. వి. ఒకయుపవాయువు, అర్జునుని శంఖము. విణ. దేవతలచే నీయఁబడినది
దేవదారి. త. వి. దేవదారువృక్షము†
దేవదారువు. స. వి. ఒకానొకవృక్షము
దేవదాసి. స. వి. దేవళములో సేవచేయు బోగముది [పరమాత్మ
దేవదేవుఁడు. స. వి. బ్రహ్మ, విష్ణువు, శివుఁడు,
దేవద్రఙ్క. స. విణ. దేవతలఁగూర్చి పోవువాఁడు, దేవపూజకుఁడు
దేవనము. స. వి. క్రీడ, జూదము. గెలుపనిచ్ఛ, వ్యవహారము, పాచిక
దేవనాగరి. దేవభాషలిపి
దేవనాళము. స. వి. అడవికిక్కపసపు
దేవబ్రాహ్మణుఁడు. స. వి. పూజారి
దేవభూయము. స. వి. దేవత్వము
దేవమణి. స. వి. ఆస్తుధము, గుఱ్ఱముమెడ నుండి, శివుఁడు, చింతామణి, సూర్యుఁడు
దేవమాతృకము. స. వి. వాననీళ్లచేత పండెడు పైరుగలదేశము
దేవమానము. స. వి. గర్భాష్టమమాసము, దేవతామానము ననుసరించినమాసము
దేవయజ్ఞము. స. వి. హోమము, వేమిని, గృహస్థులు నిత్యముచేయఁదగిన పంచమహాయజ్ఞములలో నొకటి
దేవయానము. స. వి. విమానము
దేవరు. త. వి. దేవుఁడు, ప్రభువు, యజమాని దర్థకము. విణ. శ్రేష్ఠుఁడు
దేవరవాము. ద్వ. వి. దేవర, పాదస్థిగిమ్ము
దేవరింపు. దే. వి. బ్రతిమాలాట
దేవరుఁడు. స. వి. మగనితోఁబుట్టువు
దేవలుఁడు. స. వి. అర్చకుఁడు, భూభోక్త, ధార్మికుఁడు, మగనితోఁబుట్టువు
దేవళము. త. వి. దేవాలయము, గుడి
దేవర్లు. త. వి. దేవతలు, దేవాగ్రహములు
దేవవర్ధకి. స. గి. విశ్వకర్మ
దేవవల్లభము. స. వి. పొన్నచెట్టు

దేవవాణి. స. వి. ఆకాశవాణి, సంస్కృత భాష
దేవవాహనుఁడు. స. వి. అగ్ని
దేవశిల్పి స. వి. విశ్వకర్మ
దేవసభ. స. వి. దేవతలసభ, సుధర్మ, రాజసభ, జాదమాఁచోటు
దేవసాయుజ్యము. స. వి. దేవత్వము
దేవాంగులు. స. వి. శ్రీ మ్ద్రవారు, సాలెవాండ్రు
దేవాదేవి. స. వి. అర్చకుఁడు, పూజారి, ఎవ్వనికినివానిచేయుని దేవునివాటిజారుపు
దేవాదేవుఁడు = దేవాదేవి
దేవాదాయము. స. వి. గుడిమాన్యము
దేవానాంప్రియము. స. వి. మేక
దేవానాంప్రియుఁడు. స. విణ మూర్ఖుఁడు
దేవాయుధములు. స. వి. రాళ్లు, దుడ్డు కఱ్ఱలు ఆకస్మికముగఁగలిగిన యాపద్రవము శాపము
దేవాలయము. స. వి. దేవళము, గుడి
దేవి. స. వి. పార్వతి, సరస్వతి, రాణి, చోఁగచెట్టు
దేవిడీ. హిం. వి. కోటవాకిలి, రాచనగరు
దేవుఁ. దే.స.క్రి. నీటిలోఁబడవియెత్తు, వెదకు
దేవుఁడు. స. వి. దేవత, వేలుపు ప్రభువు, ఈశ్వరుఁడు
దేవుకొను. దే. స. క్రి. కష్టపడిపోగుచేసికొను, బలాత్కారముగా లాగికొను
దేవురించు. దే. అ. క్రి. దైన్యమునొందు, దైన్యముతో యాచించు
దేవురింపు. దే. వి. దేవురించుట
దేవురు. దే. వి. దైన్యము [యాచకుఁడు
దేవురుగొట్టు. దే. విణ. దీనుఁడు. నీచ
దేవుఁడు. దే. స. క్రి. వెదకలాడు, వెనఁగులాడు
దేవుళ్లాడు. దే. అ. క్రి. విచారించు, దుఃఖించు, కాలము గడపు
దేవెరి. త. వి దొరసాని, రాజపత్ని, భార్య
దేవేంద్రుఁడు. స. వి. ఇంద్రుఁడు
దేవేరి = దేవెరి
దేశకుఁడు. స. విణ. అజ్ఞాపించువాఁడు, ఉపదేశించువాఁడు
దేశకాకి. దే. విణ. ఇల్లులేక తిరుగువాఁడు
దేశపాండ్య. స. వి. గొప్పకవిగ్రాహి
దేశముఖి = దేశపాండ్య
దేశము స. వి. అనేకపట్టణములుగల గొప్ప భూభాగము, రాజ్యము, ప్రదేశము
దేశరూపము. స. వి. న్యాయము, పాడి, ప్రశస్తదేశము
దేశవాళి. దే. విణ. స్వదేశమునుండగలిగినది
దేశాంతరము. స వి. ఇతరదేశము
దేశాంతరి. స. విణ. ఇతరదేశీయుఁడు
దేశాచారము. స. వి. దేశమందలిమర్యాద
దేశాటనము. స. వి. దేశసంచారము
దేశాధిపతి. స. వి. రాజు
దేశికుఁడు. స. వి. గురువు, బాటసారి. విణ. దేశము తిరుగువాఁడు, పాలించేవాఁడు
దేశిని. స. వి. చోపుడువ్రేలు, తర్జని
దేశీయము. స. విణ. దేశమునకుఁదగినది, జాతీయము
దేశ్యము. స. విణ. దేశీయము, దేశమున వాడఁబడునది. వి (వాడమున) పూర్వపక్షము
దేసము. త. వి. విరోధము, పగ
దేసి. దే. విణ. అందమయినది
దేసిక. త. వి. సంగీతవిశేషము
దేహంధరుఁడు. స. విణ. తెండిపోతు
దేహకరుఁడు. స. వి. జనకుఁడు, తండ్రి
దేహకోశము. స. వి. తొక్కు, తోలు

దేహత్యాగము. స. వి. చావు, మరణము
దేహబాధ. స. వి. మలవిసర్జనమునకు వెడలుట, శరీరాయాసము
దేహము. స. వి. శరీరము, మేను
దేహయాత్ర. స. వి. తిండి, చావు, జీవనోపాయము
దేహళి. స. వి. గడప, కడప
దేహాంతము. స. వి. చావు
దేహి. స విణ. దేహముగలవాడు. వి ఆత్మ

దై

దైతేయుడు. స. వి. లొలువేల్పు, రాక్షసుడు.
దైత్య. సం వి కల్లు, సుర
దైత్యగురుడు. స. వి. శుక్రుడు
దైత్యారి. స. వి. విష్ణువు, వేలుపు
దైత్యుడు. స. వి. రాక్షసుడు
దైనందినము. స విణ. ప్రతిదినమునుండునది, ప్రతిదినము కలుగునది
దైనము. స. విణ. దినసంబంధమైనది
దైనిక. స. వి. రోజుకూలి, దినబత్తెము
దైన్యపడు. జే. అ. క్రి. దీనత్వమునొందు
దైన్యపాటు. జే. వి. దైన్యపడుట
దైన్యము. సం వి. దారిద్ర్యాదులచేత కలుగు దురవస్థ, దీశత్వము
దైర్ఘ్యము. స. వి. విడుపు
దైవకృతము. స. వి. భగవంతునియేర్పాటు, అగ్నిజలాదులవలన గలిగెడుకీడులలో నొకటి
దైవజ్ఞ. సం వి. సోదకత్తె, బల్లి
దైవజ్ఞుడు. స. వి. జ్యోస్యుడు, గణకుడు, త్రికాలవేది [వ్యము. విణ. దేవతది
దైవత్వము. సం. వి. వేలుపు, దేవతాస్వరూ
దైవత్వము. స. విణ. దేవతకుప్రియమైనది
దైవప్రశ్నము. సం వి. ఊహశక్తి, జ్యోస్యము, సోదె
దైవము. స. వి. అదృష్టము, దేవత
దైవయోగము. స. వి. అదృష్టము
దైవసాక్షి. స. క్రి. విణ. దైవముసాక్షియగునట్లుగా
దైవాకరి. స. వి. దివాకరపుత్రుడు-శని, యముడు, కర్ణుడు, సుగ్రీవుడు, యమునానది [జేయు
దైవాటించు. జే. స. క్రి. పొంగిపొరలఁ
దైవాఱు. జే. అ. క్రి. అతిశయించు, పొరలి పాఱు, ఒప్పు
దైవిక. స. విణ. దేవసంబంధమైనది. వి. జ్యోతిష్కుడు
దైవికము. స. విణ. దైవమువలనఁగలిగినది
దైవ్యము. సం విణ. దేవసంబంధమైనది
దైశికము. స. విణ. దేశసంబంధమైనది
దైశికుడు. స. వి. ఉపదేశించువాడు, దేశికుడు [నమ్మువాడు
దైష్టికుడు. స. విణ. ప్రతిదైవకృతమని
దైహికము. స. విణ. దేహసంబంధమైనది. వి. ప్రాణిద్యూతము, పాట్లేలు మున్నగువానితో నాడుజూదము [ఆత్మ
దైహ్యము. సం విణ. దేహసంబంధమగునది,

దొ

దొంకెన. జే. వి. వంకర అడుగుగల యీఁటె, డొంకెన
దొంగ. జే వి చోరుడు, అడటిపువ్వులోని వస్తువిశేషము. విణ. వంచకము
దొంగకూడు. జే వి. ఇతరులెఱుఁగకుండఁ దోయిలినుకూడు

దొంగగొడ్డు. దే. వి. దొంగమేత మేయు పసరము [రిచినచేల
దొంగచేల. దే. వి. మోసముచేసి యపహ
దొంగపని. దే. వి. దొంగతనము, సరిగా చేయకపని
దొంగబిగము. దే వి. మాఱుబిగము
దొంగమాట. దే. వి. అసత్యవాక్యము
దొంగమేత. దే. వి. పశువులుకప్పించుకొని పోయిపొలములందు మేసెడు మేత
దొంగయిసుక. దే. వి. క్రిందినీళ్లు తెలియకుండమో.దవ్వాపించియుండెడియిసుక
దొంగరేయి. దే. వి. దొంగలు దొంగలించుట కనుకూలమైన యర్ధరాత్రము
దొంగతిక్కము. దే. వి. దొంగతనము
దొంగసొమ్ము. దే. వి. దొంగలించినసొమ్ము
దొంగిలించు. దే. స. క్రి. ఒకరిసొమ్ము నపహరించు [వంచించు
దొంగిలు. దే. స. క్రి. దొంగలించు,
దొంగె. దే. ఆ. క్రి. డాగు, డొంగ, తిరోహిత్వమగ, అపహరించు
దొండ. న. వి. తుండికేరిసృష్టము †
దొండపండు. ద్వ. వి. బింబఫలము
దొండి. దే వి. తూటు, రంధ్రము
దొండిపోవు. దే. అ. క్రి. చిల్లిపడు
దొంతర. దే. వి. పరంపర, దొంతి, వరుస
దొంతి దే. వి. వరుస, ఒకటిమీఁదనొకటిగానుంచినకుండ్లలోనగువానివరుస, పుష్ప. విణ. అధికము [లఁడు
దొంద. న. వి. స్థూలకాయుఁడు, తుంది
దొండటి. దే. వి. పుడక, సమ్మర్దము
దొందడించు. దే. ఆ. క్రి. సందడించు, సమ్మర్దకుఁడు
దొందము. న. వి. ద్వంద్వరోగము
దొందు. న. వి. జీక. విణ. స్థూలము, స్థూలకాయుఁడు
దొంపు. దే. వి. మళ్లపరుస, తలనట్టు
దొంలరి. దే. వి. దొమ్మరవాఁడు
దొంబులిగొట్టు. దే. విణ. పిటికి [కూర†
దొగ్గలి. దే. వి. రక్తబాష్పశాకము, చిట్టి
దొగ్గడు. దే. వి. వ్యాపకము
దొగ్గడుకొను. దే. అ. క్రి. వ్యాపించు
దొటదొట. దే. వి.(నిష్పలు మొ.)రాఁట యందుగు ధ్వనికనుకరణము
దొడదొడ. దే. వి. కాఱుటలోనగువాని యందగుధ్వన్యనుకరణము. విణ. దొడదొడయనుధ్వనికలది
దొడవ. దే. విణ. కురూపి, నీచుఁడు
దొడ్డ. దే. విణ గొప్ప, మంచి, కష్టము, ప్రశస్తము [ప్రౌఢవయస్సు
దొడ్డవయసు. ద్వ. వి. పదుచుఁదనము,
దొడ్డి. న. వి పెరడు, పసులమేయు కంచె, కనులలొట్టము, బఁడి. విణ. వంకరయైనది. బ. వ. దొడ్లు
దొడ్డికట్టు. దే. వి. చేట్టుపొల్లాపు
దొడ్డికాళ్లవాఁడు. దే. విణ. పుంగటికాళ్లవాఁడు, ప్రజ్ఞుఁడు
దొడ్డికాళ్లు. దే. వి. పుంగటికాళ్లు [కొను
దొడ్డికొను. ద్వ. అ. క్రి. నిండు, పెలవు
దొడ్డిపట్టు. ద్వ. వి. గోమ్మస్థానము
దొడ్డివల దే. వి. ఒకచిక్కనివల
దొడ్డివేళ్ళు. ద్వ. వి. ఇలువేళ్ళు
దొడ్డు. దే. విణ. దొడ్డ. వి. మాల్న్యము
దొడ్డువాఱు. దే. అ. క్రి. అధికమగు
దొత్త. దే. విణ. వ్రేలాడునది
దొడ్డ. దే. వి. కొల్ల, దోఁపిడి
దొడ్డకత్తె. ద్వ. విణ. కొల్లపెట్టునది
దొడ్డకాఁడు. ద్వ. విణ. కొల్లపెట్టువాఁడు

దొద్దగొను. దే. స. క్రి. కొల్లగొను
దొద్దలాడు. దే. స. క్రి. కొల్లగొట్టు, దోచు
దొద్దపోవు. దే. అ. క్రి. కొల్లపోవు
దొద్దు. త. విణ. బొజ్జపెట్టినవాడు
దొన. త. వి. కొండమీది నీటిపల్లము, అమ్మలపాది, తూము. ఈ ద్రవానికత్తి పిడి, కొన
దొనకు. దే. వి. కీడు [యని తూయం
దొనదొనమను. దే. అ. క్రి. దొనదొన
దొనయంచ్ప. దే. వి. చేపట్టియుప్ప
దొనరు. దే. విణ. యోగ్యము
దొని. త. వి. ధ్వని
దొనుకు. దే. వి. విచారము, వ్యధ
దొన్నియ. త. వి. క్రొగసుట కుపయోగమైన ఆకుదొప్ప. రూ. దొన్నె
దొన్నె. త. వి. పత్రచమకము, దొన్నియ
దొపారము. దే. వి. డేరలమక్కలకు కన్ను లగడకుండ కట్టివేసినగంతలు
దొప్ప. దే. వి. దొన్నె [డియం
దొప్పదోగు. దే. అ. క్రి. విశేషముగా
దొప్పఁగట్టు. దే.అ. క్రి. మదుఁగులుగట్టు
దొప్ప. దే. వి పడుట మొదలగువానియం దగు ధ్వనికనుకరణము
దొప్పదొప్ప. దే. వి. నోరడిచిదొగటయం దగు ధ్వనికనుకరణము [పెత్తురుకుండ
దొబ్బ. దే. వి మాంసఖండము, ముద్ద.
దొబ్బు. దే. స. క్రి. త్రోయు, సంగ మముచేయు, స్త్రీనిపొందుచేయు, దొంగిలించు
దొబ్బుడాయి. దే. వి. రోగవిశేషము, మదము, గర్వము
దొబ్బులాట. దే. వి. గద్దలాట
దొబ్బులు. దే వి త్రోపులు, వీపాట్లు
దొబ్బులుపెట్టు. దే. స. క్రి. నిందించి బుద్ధిచెప్పు
దొమ్మ. దే. వి. పశువులకు కలిగెడివ్యాధి
దొమ్మడోలం. దే. వి. అశ్వగంధ, పెన్నేరు
దొమ్మర. దే. వి. గడకట్టిచూడి జీవనము చేయుజాతి
దొమ్మరి. దే. వి. దొమ్మరివాడు
దొమ్మి. త. వి. అందఱుకలియుఁబడి చేయు యుద్ధము, అందఱు కలియఁబడుట, సందడి, జగడము, రౌఁడి. విణ. దట్టము, సంకులము
దొమ్ములాడు. ద్వ. అ. క్రి. దొమ్మియుద్ధము చేయు, పెనఁగులాడు
దొయి. వై. వి. జంట
దొర. దే. వి. రాజు, సేనానాయకుఁడు, యోధవరుఁడు, ప్రభువు. గొప్పవాఁడు, సామ్యము, యజమానుఁడు. విణ. సమానుఁడు, శ్రేష్ఠుఁడు
దొరకుపఱ్ఱాపి. దే. వి. నమ్మించి మోస పుచ్చిదొంగిలించుకొనిపోయెడు దొంగ
దొరఁగొను. దే. అ. క్రి. యఱ్ఱించు. మొదలుకొను, సిద్ధపడు. స. క్రి. ప్రారంభించు, పొందు
దొరకడలు. దే. వి. గొప్పఅల
దొరకించు. దే స. క్రి. లభింపఁజేయు, కలుగఁజేయు [పంపాదించు
దొరకించుకొను. దే. స. క్రి. పట్టుకొను
దొరకు. దే అ. క్రి. చిక్కు, లభించు, కలుగు, వీలగు, పట్టువడు
దొరకువడు. ద్వ. అ. క్రి. చిక్కుకొను
దొరఁగొను. దే. అ. క్రి. లభించు, సంధ వించు, సిద్ధించు, సాధ్యమగు, తోచు
దొరఁగొల్పు. దే. స. క్రి. లభింపఁజేయు

దొరకోలు. దే. వి. యల్పించుట, లభిం చుట, ఆరంభించుట [పుచ్చు దొంగ
దొరకోలుసన్నాపి. దే. వి. నమ్మించి మోస
దొరగడలు. దే. వి. గొప్పఆల, కల్లోలము
దొరతనము. దే. వి. ప్రభుత్వము, పాలనము
దొరపు. దే. స. క్రి. కలుగఁజేయు, ఉంచు
దొరయు. దే. అ. క్రి. అంటు, సమాన మగు, కలుగు, జేరగు, పొందు, ప్రకా శించు, శోభిల్లు. స. క్రి. పోలు, తాఁకు, పొడుచు, చొచ్చు [జేయు
దొరలించు. దే. స. క్రి. కలుపు, దొరలఁ
దొరలు. దే.అ.క్రి. దొర్లు, పడు, కలయు, మూఁగొను, అనుభవించు
దొరవి. దే. వి. కొలుచు [రయజమానురాలు
దొరసాని. దే. వి. రాజుభార్య, రాణి,
దొరసెము. దే. వి. నిరుటికి వెనుకటి సంవ త్సరము
దొరాదొర. దే. వి. పెద్దదొర
దొరుగండి. దే. వి. పీఠ్ల వెలుఁబటికిఁబోవు టకై యేర్పఱిచిన దొరువుస్థానము
దొరువు. దే. వి. నడబావి, చెలమ, కొలను
దొరువుపట్టెడ. దే. వి. గంతలయొద్దులతోఁక క్రిందఁ దగిలించెడు పట్టెడ
దొర్లు. దే. అ. క్రి. పార్లు
దొఱికిపడు. దే అ. క్రి. ఊడిపడు, దిగు
దొఱయు. దే. స. క్రి. పొందు, ప్రాపించు, దమ్మిడు. అ. క్రి. కలియు
దొలుక. దే. వి. గుల్ల, లోపలసారములేని వస్తువు
దొలుచు. దే. స. క్రి. దొరలించు
దొలుపు. దే. స. క్రి. దొర్లఁజేయు
దొల్చు. దే. స. క్రి. పొడుచు, రంధ్రము చేయు
దొల్లు. దే. అ. క్రి. దొరలు
దొసఁగు. దే. వి. ఆపద, విఘ్నము, పాపము, బాధ, సంబంధము
దొసవు = దొసఁగు

దో

దో. ప. వి. బాహువు
దోఁకిస. దే. వి. దోఁకట
దోఁకు. దే స. క్రి. గడ్డి మొదలయిన వానిని చెక్కు. అ. క్రి. ఇంకు
దోఁకుడు. దే. వి. దోఁకుట, దోఁకిస
దోఁకుడుబాఱు. దే. వి. దోఁకుడుపట్టి పాఱు, శవుగోల
దోఁకుడుబార. దే. వి. బాలక్రీడావిశేషము
దోఁగాడు. దే. అ. క్రి. బిడ్డలం నేలఁ జేరు లాఁది మోకాళ్లతో నడచు, ప్రాకు. రూ. దోగిదూడు
దోఁగిపోవు. దే అ. క్రి. ఒరసికొనిపోవు
దోఁగు. దే. అ. క్రి. మేనితోలు ఒలియు, దోఁగాడు, ప్రాకు
దోఁగుడు. దే. వి. దొంగతనము
దోఁచు. దే. స. క్రి. దొంగిలించు, అప హరించు, కొల్లగొట్టు, లాగు
దోఁటమ్మ. దే. వి. దోఁటివలె వంపైన అలుఁగు గల బాణము
దోఁటి దే. వి. విడుపాడిచెట్ల ఫలములను కోయుట కుపయుక్తముగా వంకరచిల్ల దోఁపినకట్టె
దోఁటిమొక్కర. దే.వి. దోఁటివంటి మూగర
దోఁటు. దే స. క్రి. ఇచ్చు
దోఁపరి. దే. విణ. దొంగ, కొల్లకాఁడు
దోఁపిడి. దే. వి. దోచికొనుట, కొల్ల
దోఁపిడికాఁడు. దే. విణ. దొంగ, కొల్ల కాఁడు. రూ. దోపుడుకాఁడు
దోఁపిడియాటలు. దే. వి. బ. బాలక్రీడా విశేషము

దోఁపిస్లు. దే. వి. బ. చాలక్రీడావిశేషము

దోఁపు. దే. స. క్రి. చొప్పించు. వి. దోఁచుకొనుట, కొల్ల, అలకలదోఁపు, భూర్ణానకము [కాఁడు

దోఁపుకాఁడు. దే. వ్యణ. దొంగ, కొల్ల

దోఁపుచోరు. దే. వి. అరుఁగులు మున్నగు వానికి జల్లుకొట్టకుండఁటకై కాటి యాకులు మున్నగునవి దోఁకి యేర్పఱిచిన చూరు

దోఁపుడు. దే. వి. దోఁచుకొనుట, కొల్ల

దోఁపుకాఁడు. దే. వ్యణ. దొంగ, కొల్ల కాఁడు [బడు

దోఁపుపడు. ద్వ. అ. క్రి. కొల్లగొట్ట

దోఁపుపోవు. దే. అ. క్రి. నులివడు

దోగ్ధ. స. వి. గొల్లవాఁడు, దూడ, స్తన్యము చుచు కవిత్వముచెప్పి ధనము సంపాదించి జీవించుకవి, పనిపాటలుచేసి ధనము సంపాదించి బ్రతుకువాఁడు. వ్యణ. పాలు పితుకువాఁడు

దోగ్ధ్రి. స. వి. ఈనిన ఆవు, గొల్లది

దోణము. దే. వి. భుజబలమునకు బలమువచ్చేటకై త్రిప్పెడు కెట్టివానియుపకరణ విశేషము, కాటిమ్రానుకు బద్దలు చేయు నపుడు దర్పించిపట్టను దిగఁగొట్టెడి యుపకరణవిశేషము. రూ. ద్రోణము

దోత్రము. దే. వి. దోవతి

దోదశి. త. వి. పక్షమునందు పండ్రెండవ తిథి, ద్వాదశి

దోదుమి. దే. వి. అయుధవిశేషము, ఖర్గ విశేషము. రూ. దోదుమ్మి

దోదుముదారి. దే. వి. దోదుమి. రూ. దోదుమ్మిదారి [కపించుచున్నది

దోధూయమానము. స. విణ. మిక్కిలి కదలుచున్నది, మిక్కిలికదల్చుచున్నది

దోనము = దోణము

దోనమ్ము. దే. వి. అల్పశరము, చిన్న బాణము

దోని. త. వి. దొన, అరిణ, కాలువతూము

దోని. త. విణ. అల్పము, చిన్నది

దోనియ = దోని

దోని. త. వి. చిన్నయోడ, జేలగడుపువాని సాధనము, అరిణ, సారెవాఁడుచేపు చుట్టెడుప్రమాణము [రించుకొను

దోనెడొగ్గు. ద్వ. అ. క్రి. క్రిందికి మోక

దోమ. దే. వి. మశకము

దోమటి. దే. వి. అన్నము

దోమశెర. దే. వి. దోమలు చొరకుండ మఁచేమంచెట్టు వేయు సన్నపుశెర, చరుష్కి

దోము. దే. వి. ఆహారముదేహముపట్టక పాఱుకొనుట, అట్టుపాఱినట్టిమలము, కడుపువాపు

దోయము. దే. వి. బ. చాలక్రీడావిశేషము. రూ. దాయము

దోయి. త. వి. జేత, కలయిక, సామ్యము. విణ లోడు, సహాయము

దోయికట్టు. ద్వ. అ. క్రి. జేకకూడు, రెండుశాఖములగు

దోయిడి. దే. విణ. శూన్యము, రిక్త

దోయిలి. త. వి. ద్రా. అంజలి, దోసిలి, నమస్కారవిశేషము

దోయిలించు. త. స. క్రి. వంపఁబడిన రెండు చేరలుచేర్చు, దోసిలిపట్టుకొను

దోర. దే. వి. రాళి, దొంతర, పండఁ చాటినకాయ. విణ. ఎట్టపాటివది, ఒఱసివది

దోరగలు = దోరగల్లు

దోరగల్లు. దే వి. ఒకప్రక్క క్రిందికొంతభాగమి మిగియొకప్రక్క పైకిలేచుట. విణ. ఒడ్డగెశపైనది

దోరగలుపడు = దోరగల్లుపడు

దోరగల్లుపడు. దే అ.క్రి. దోరగల్లు, ఒఱగు

దోరగాయ. దే. వి. కొంచెముపండినకాయ

దోరగింపు. దే. స. క్రి. దోరగిల్లఁజేయుం

దోరగిలు = దోరగిల్లు

దోరగిల్లు. దే. అ. క్రి. ఎఱ్ఱపాఱు, వ్రాలు

దోరణ. త. వి. తోరణము, వాకిలి మొదలగు ప్రదేశములందు కట్టెడు మామిడాకులు మొదలగునవి గ్రుచ్చిన దండ. రూ. దోరణము

దోరణపుఁగమ్మి. త. వి. ద్వారముమీఁదియడ్డకమ్మి, లక్ష్మీకమ్మి [యడ్డపట్టె

దోరణపుఁబట్టె. త. వి. కపిలెబిల్లక్రింది

దోరణపుసాటిరిక్క. దే. వి. ఆనూరాధానక్షత్రము

దోరపండు. దే. వి. బండఁబాటినకాయ

దోరపాక. దే. వి. ఓరపాక

దోరము. స. వి. తోరము, వ్రతాదులలోఁ చేతికిఁగట్టుకొను సూత్రము

దోరము. త. వి. ద్వారము, దువారము

దోరవాఱు. దే. అ. క్రి. ఎఱ్ఱపడు, పరిపక్వమగు [తొలఁగిపోవు

దోరు. దే. అ. క్రి. చచ్చు, వ్రాలు,

దోరుచేయు. దే. స. క్రి. చంపు, వ్రాల్చు. రూ. దోర్చు

దోరువా. ద్వ. వి. పక్షివిశేషము

దోరెము. దే. వి. దేగలకు కట్టెడు త్రాడు

దోర్గ్రహము. స. వి. బాహుపులకు పట్టు రోగవిశేషము. విణ. బలిమికలది

దోర్చు. దే. స. క్రి. (తల) ఆటునిటు కదల్చు, వ్రాల్చు

దోర్బలుఁడు. స. విణ. భుజబలముగలవాఁడు

దోర్మధ్యము. స. వి. పిడికిటిపోటు, బాహువుల మధ్యభాగము, మోచేయి

దోర్మూలము. స. వి. చేంక, కక్షము

దోల. స. వి. ఱాదలము, డోఁగుట, దోలనయాత్రము, తొట్ల, డోలి, నీరిచెట్టు. రూ. డోల

దోలము. స. వి. డోఁగులాట, పల్లకి

దోలి. స. వి. డోలి, ఊయ్యాల

దోలిక. స. వి. డోలిక [ధానము

దోవది. దే. వి. మగవారికట్టుపస్త్రము, పరి

దోష. సం. వి. భుజము, రాత్రి

దోషకము. స వి. దోసె, అట్టు

దోషకారి. స. విణ దోషముచేయువాఁడు

దోషగుణము. స. వి. లోపాపాదములు, రోగమునందలి అపాయచిహ్నము

దోషగ్రాహము. స. వి. ఇనుపుఁజెట్టు

దోషగ్రాహి. స. విణ. దోషములఁజేగ్రహించువాఁడు, తప్పులెంచువాఁడు

దోషజ్ఞుఁడు స. వి. విద్వాంసుఁడు, వైద్యుఁడు. విణ దోషములెఱిఁగినవాఁడు

దోషము. స. వి. తప్పు, పాపము, దూషణము, రోగమునందలి అపాయచిహ్నము, కావ్యదోషము, నేరము, రోగమువాతపిత్తకఫములలో నొకటి, రాగద్వేషమోహాలొకము, అపుహాద, చేయి, భుజము

దోషాకరుఁడు. స. వి చంద్రుఁడు

దోషాహారము. స. వి కాపము, లెట్టు [డు

దోషాచరుఁడు స. వి. చంద్రుఁడు, రాక్షసుఁ

దోషి. స. విణ. దోషములుగలవాఁడు

దోషింపఁ. స. ఆ. క్రి. దోషముపుట్టు, దోషముకలిగించు

దోస. దే. వి. కర్కటి†

దోషకారి. త. విణ. దుష్టుఁడు, దుష్టురాలు, కొఱఁతకలవాఁడు, లోపముగలది

దోసము. త. వి. పాపము, తప్పు, పఱి, లోపము

దోసి. త.విణ తప్పుగలవాఁడు, తప్పుగలది, పాపిష్ఠుఁడు, పాపిష్ఠురాలు

దోసిలి. త. వి దోయిలి

దోసిలించు త. స క్రి. దోయిలించు

దోసె. త. వి. ఒకదినుసును పిండివఁటి, అట్టు

దోసియ = దోసె

దోస్తి. దే. వి. సఖ్యము, అధికపరిచయము

దోహదము. స. వి. పాలు. విణ. పిదుకుట వలనఁ బుట్టినది

దోహదము. స. వి ఇచ్ఛ, గర్భిణికిఁ గల వేఁడ్కలు, ఎరువు, తరుగుల్మలతాదులకు ఆకాశమునందు పుష్పాదులను బుట్టించెడు స్త్రీలపాదతాడనాదిక్రియ, పుష్టిమములను పెంచునట్టి క్రియలను తెలుపు శాస్త్రము

దోహదలక్షణము. స. వి. స్త్రీలవయస్సాధి. గర్భము, గర్భలక్షణము, ఎరువు, ఇచ్ఛ. తీవ్రవాంఛ

దోహదవతి. స విణ వేఁడ్కలుగల ఆఁడుది

దోహసము. స. వి. పాలుపిదుకుట, కోరికలఁజెల్లుట, పాలుపిదుకు పాత్రము

దోహలము. స. వి. ఉత్సాహము, ఇచ్ఛ, పాలుపిదుకుపాత్ర, ఆదరము, గౌరవము

దోహలి. స విణ. సమర్థుఁడు [వాఁడు

దోహలుఁడు. స. విణ. విశేషము కోరికగల

దా

దా. దే. వి. దూరము. క్రి. విణ. దూరముగా. రూ. దవు [రూ. దవుడ

దాఁడ. దే. వి. ముగ్గులోపలిభాగము, తాలూపు. రూ. డసరు, దుడయాత్ర, పరుగు

దాఁడు. శ. వి బోడన, ఆశ్వగతివిశేషము. రూ. డసరు, దుడయాత్ర, పరుగు

దాఁత్యము. స. వి. సాతభావము, దూత కర్మము, దూతిస్వభావము

దాఁదవ్వుల. దే. క్రి. విణ. పరాపరముగ

దాఁరాత్మ్యము. స. వి. దురాత్మభావము, చెడ్డతనము

దాఁరితము. స వి. వని [రూ. దవుడు

దాఁరు. దే వి కాంతి, కాంతిగలవారము. దాఁరుగోడ. దే వి. బాటచేట్టునకుందుగోడ

దాఁర్జన్యము. స వి. దుర్జనభావము, చెడ్డతనము

దాఁర్బల్యము. స. వి. బలహీనత

దాఁర్మనస్యము. స. వి. దుఃఖము

దాఁర్హాలుఁడు. స. వి. దొంగ, మోసగాఁడు

దాఁర్భాగ్యము. స. వి. దురదృష్టము, మగఁడొల్లనిదాని ధర్మము

దాఁవాపతిఁడు. స. వి. ద్వారపాలకుఁడు

దాఁవు. దే. వి. దవ్వు

దాశ్చర్మ్యము. స. వి. చర్మవ్యాధి

దాస్కిల్బ్యము. స. వి. చెడ్డస్వభావము, దుష్ప్రవర్తనము [తనము

దాష్ట్యము స. వి. దుష్టస్వభావము, చెడ్డ

దాహిత్రాయణుఁడు. స విణ. దౌహిత్రుని కొడుకు

దాహిత్రి. స వి. కూఁతురికూఁతురు

దాహిత్రుఁడు. స. ని. దుహితకొడుకు, మనుమడు

దాహ్యము. స. వి. దోహదము, వేఁడ్క

ద్యా

ద్యావాపృథివులు సం. వి. బ. మిన్ను మన్నులు

ద్యు

ద్యు. స. దివ్‌శబ్దము సమాసపూర్వపదమగు నపుడుపచ్చురూపము.(ద్యుమణి మొ.)

ద్యుగణము. సం. వి. దివిసముదాయము

ద్యుగము. స. వి. పక్షి

ద్యుచరము. సం. వి. గ్రహము, పక్షి

ద్యుతి. స వి. కాంతి, వెలుఁగు, కిరణము, రూపయావనాదిప్రయుక్తమైన దేహకాంతి, శోభ [కము

ద్యుమణి. స వి. సూర్యుఁడు, చేదలుమాని

ద్యుమ్నము. సం. వి. ధనము, బలము

ద్యులోకము. సం. వి. స్వర్గము

ద్యువు. స. వి. దినము, ఆకాశము, కాంతి, స్వర్గము, అగ్ని

ద్యూ

ద్యూతకరుఁడు సం. వి. జూదమాడువాఁడు

ద్యూతకారకుఁడు = ద్యూతకారుఁడు

ద్యూతకారుఁడు. స. వి. జూదమాడువాఁడు, జూదమునకై యొకయింటిని ఏర్పాటుచేసికొనియుండువాఁడు

ద్యూతకృత్తు = ద్యూతకరుఁడు

ద్యూతము. సం. వి. జూదము

ద్యూతి. స. వి. జూదము

ద్యో

ద్యోతకము సం. విణ. ప్రకాశింపఁజేయునది

ద్యోతటిని. సం. వి. ఆకాశగంగ

ద్యోతనము. సం. వి. ప్రకాశించుట, వెలుఁగు, దీపము, స్ఫురింపఁజేయుట

ద్యోతనిక. సం. వి. వేఁటపణిచుట

ద్యోతమానము. సం. విణ. ప్రకాశించుచున్నది, స్ఫురించుచున్నది

ద్యోతము. సం. వి. ప్రకాశము, ఎండ

ద్యోతించు. సం. అ. క్రి. ప్రకాశించు

ద్యోతితము. సం. వి. ప్రకాశితము, స్ఫురించినది

ద్యోవీథి. సం. వి. ఆకాశము

ద్ర

ద్రంక్షణము. సం. వి. తులము, పండ్రెండు మాషములయెత్తు

ద్రఢిమ. సం. వి. స్థిరత్వము, దిట్టతనము. రూ. ద్రఢిమము

ద్రఢిష్ఠము. సం. విణ. మిగుల దృఢమైనది

ద్రఢిష్ఠుఁడు. సం. విణ. మిగుల దృఢమైనవాఁడు

ద్రప్సము. సం. వి. జలబిందువు, తుంపురు, అడుగుపెరుఁగు, నీళ్లుకలసినపెరుఁగు

ద్రబ్బెడ. దే. వి. ధాన్యవిశేషము

ద్రమిళము. సం. వి. ఒకానొకదేశము

ద్రవంతి. స వి. ఎలుకజడిమొక్క†, నది

ద్రవత్. సం. శత్రం. కాఁగుచున్న, కరఁగుచున్న, పరుగెత్తుచున్న

ద్రవద్రవ్యము. సం. వి. జలరూపమైనది, ద్రవరూపవస్తువు

ద్రవణము. సం. వి. కరఁగుట

ద్రవము. సం. వి. రసము, తడి, పసరు, పరిహాసము, పరిహాసము, పోక, వేగము, కషాయము, తోడుపెట్టినకుండలోని అడుగుపెరుఁగు. విణ. కాఁగినది, కరఁగునది

ద్రవించు. స. అ. క్రి. కాఱు, నీఱుకాఱు, కరుగు, నీటివలె నగు [శము
ద్రవిడము. స. వి. దక్షిణదేశము, ద్రవి
ద్రవిణము. స. వి. ధనము, లంగారు, బలము, పరాక్రమము, కోరిక
నల్లతీగ. త. వి. కమ్మెరాపుతీగ
నల్లతుమికి. ద్వ. వి. కాకలిందుకము†
నల్లతెగడ. వై. వి. ఓషధివిశేషము
నల్లత్రాచు. దే. వి. కృష్ణసర్పము
నల్లత్రాసుడుం. దే. వి. పేలగ [కొకటి
నల్లదట్టిసవిల్ల. ద్వ. వి. చోరసాధనములలో

నల్లదాసరిగాఁడు. దే. వి. కాఁచేలు
నల్లదిరిసెనము. దే. వి. ఇరుగుడుచెట్టు
నల్లద్రావిడి. దే. వి. రాక్షసుఁడు
నల్లన. త. వి నలుపు, కృష్ణవర్ణము
నల్లనయ్య. త. వి. కృష్ణుఁడు, కతివేల్పు
నల్లనయ్యరవాలు. దే. వి. గరుత్మంతుఁడు
నల్లనాగు. ద్వ. వి. కృష్ణసర్పము
నల్లనేల. దే. వి. కృష్ణభూమి
నల్లనైదువ. ద్వ. వి. పార్వతి
నల్లఁబజే. ద్వ. వి. కిరాతకసంఘము, కోకిలల సమూహము
నల్లపెసలు. దే. వి. శింబికములు
నల్లపూస. దే. వి. చిన్ననల్లగాజుపూస
నల్లప్రజ. మి. వి. నల్లపిల్లి
నల్లమందు. దే. వి. ఆఫిని [మడుపు
నల్లమడుగు. దే. వి. మిక్కిలి లోఁతుగల
నల్లమునేరు. ద్వ. వి. మేఘమాలచే చీఁకటి కలుగుచాటి మునుపు
నల్లమేఁకతప్ప. దే. వి. జారగ్వము
నల్లయుమ్మెత్త. దే. వి. హేమికి†
నల్లలుదీయు. ద్వ. అ. క్రి. (బొగ్గులు మొ.) దిగఁదుడుచు
నల్లవడు. దే. అ. క్రి. వల్లవగు
నల్లవలువకాలుపు. దే. వి. బలరాముఁడు
నల్లవేల్పు. ద్వ. వి. కృష్ణుఁడు
నల్లవొ. దే. అవ్య. కొర. రూ. నల్లవో
నల్లి. దే. వి. చిఱుపులయందుండి నెత్తురు త్రాగెడు పురుగు, తుఱుకుణము
నల్లిండ్లు. దే. వి. ల. అగ్రవారము
నల్లిక. దే. వి. వలికంద్లపాము
నల్లి. దే. వి. కేవ, పాలుగంగళముల చిక్కణము [రూ. నల్లేరు
నల్లెతు. దే. వి. ఓకడివంకతీగ, బొజ్జతల్లి.
నల్వలెఱి. దే. వి. హంస

నల్వది. దే. సర్వ. నలువది
నల్వము. న. వి. నన్నూఱుమూరలచూరము
నల్వురు. దే. సర్వ. నలువురు
నవ. దే. వి. జిల, దురద
నవఁత. దే. వి. నవయంట, దుఃఖము, దీర్ఘ
దార్ఢ్యము, ఱేయరోగము
నవకము. దే. వి. మృదుత్వము, యౌవనము,
ఆందము. విణ కోమలము, సుందరము
నవకము. న. సర్వ. తొమ్మిది
నవకమెక్కు. దే. ఆ. క్రి. సుందరమగు
నవకారిక. సం. వి. క్రొత్తపెండ్లికూఁతురు,
క్రొత్తకారిక, క్రొత్తకార్యము
నవకారము. న. వి. నవాసారము
నవగోజీ. దే. వి. పెద్దగుడారము
నవగ్రహము. న. వి. సూర్య చంద్ర అంగా
రక బుధ గురు శుక్ర శనిరాహు కేతువు
లనెడి తొమ్మిది గ్రహములు [చున్న
నవల్. న. శక్ర. వికసించెడి, నూతనమగు
నవత. న. వి. నూతపర్వము
నవతము. న. వి. కంబళము, వీనుగుమోద
పఱచు కంబళి. విణ. తొంబదియవది
నవతి. న. సర్వ. తొంబది
నవద్వారము. న. వి. దేహము. విణ.
తొమ్మిదిద్వారములు కలది
నవధాతువులు. న. వి. బంగారు వెండి
ఇక్కడి సీసము రాగి తగరము ఇనుము
కంచు కాంతలోహము అనునవి
నవనము. న. వి. స్తోత్రము
నవనవలాడు. దే. ఆ. క్రి. చొక్కులు
మొదలైనవి చక్కఁగా వృద్ధిపొందు,
శోభిల్లుము
నవనీతము. న. వి. ఆవ్యుద్ధుచిక్కియెత్తిన
వెన్న. విణ. క్రొత్తగా తీయఁబడినది
నవపాతకుఁడు. న. వి. క్రొత్త యుంపా
ధ్యాయుఁడు [టాలు
నవప్రసూత. న. వి. చాలికరాలు, పురు
నవమము. న. విణ. తొమ్మిదవది
నవమల్లిక. న. వి. విరజాజి†
నవమాలిక. న. వి. విరజాజిచెట్టు†
నవమి. న. వి. పక్షమునందు తొమ్మిదవ
తిథి, తొమ్మిదవది [విణ. నూతనము
నవము. న. వి. స్తోత్రము, ఎట్లగలికేరు†.
నవయించు. దే. స. క్రి. బాధపెట్టు
నవయు. దే. ఆ. క్రి. రోగాదులచేఁ
గృశించు, శుష్కించు, కష్టపడు
నవరంగము. న. వి. గృహవిశేషము
నవరంధ్రనులు. న. వి. బ. దేహమందలి
తొమ్మిది రంధ్రములు
నవరత్నములు. న. వి. బ. వజ్రము వైడూ
ర్యము గోమేదకము పుష్యరాగము
ముక్తికము పగడము మరకతము
మాణిక్యము నీలము అను తొమ్మిది
రత్నములు, విక్రమాదిత్యుని యాస్థా
నమునందుండిన తొమ్మండుగురు కవి
శ్రేష్ఠులు
నవరసములు. న. వి. బ. శృంగార వీర
కరుణ అద్భుత హాస్యభయానక బీభత్స
రౌద్ర శాంతములు అను తొమ్మిది
నవరసు. దే. వి. ఒకవిధమగు లంగారు
సాలెము, కాము. విణ. శ్రేష్ఠము
నవరాత్రము. న. వి. తొమ్మిదిరాత్రులు -
(ఇవి మూఁడు విధములు - వసంత నవ
రాత్రము, గణపతినవరాత్రము, దేవీ
నవరాత్రము అని.) ఆశ్వయుజశుద్ధ
ముందు తొమ్మిది దినములుజరుగు
దుర్గాపూజ [సాగము. బహు నవర్ణ
నవరు. దే. వి. నగరు, రాజభవనము,

నవల. దే. వి. స్త్రీ, ఆడుది. ఆం వి. చిత్రకథ
నవలా = నవల (స్త్రీ)
నవశ్రాద్ధము. సం. వి. మరణదినము మొదలు కొని చేసిదినములలో చేయదగిన శ్రాద్ధ భేదము
నవాతు. దే. వి. మిక్కిలి తెల్లనిగడ్డచక్కెర
నవాబు = నబాబు
నవారు. దే. వి. మంచేమునకల్లునాడా
నవాసారము. త. వి. ఒకదినమును ఉప్పు
నవి. దే. వి. కరగోడపెట్టుటకై పట్టిత్రవ్వి యెత్తిన పల్లము
నవిత. సం. విణ. నుతించువాడు [తము
నవిష్ఠము. సం. విణ. మిక్కిలిక్రొత్తది, నవ
నవీకరణము. సం. వి. క్రొత్తదిగాచేయుట
నవీనము. సం. విణ. నూతనము, క్రొత్త, ఆధునికము [కరము
నవీయము. సం. విణ. రెంటిలోక్రొత్తది, నవ
నవ్వకిరి. హిం. ని. కొలువు, సేవ. రూ. నాకరి [కుడు
నవ్వకరు. హిం. వి. కొలువుకాడు, సేవ
నవ్వతు. దే. విణ. నిమ్నము, పల్లము
నవ్వుకొట్టు. దే. అ. క్రి. మిణకరించు
నవ్వులత్తు. దే. వి. చర్మవాచ్యవిశేషము. రూ. నాబత్తు
నవ్వురు. దే. విణ. మృదువు, మెత్తవిది
నవాకరము. సం. విణ. స్రోతది [బాలిక
నవోఢ. సం. వి. క్రొత్తగా పెండ్లియయిన నవ్యస్త్రీ = నవోఢ
నవ్యము. సం. విణ. క్రొత్తది, ఆధునికము, సుతింపదగినది. వి. స్తుతి
నవ్వు. దే. అ. క్రి. హసించు, అపహసించు, విశ్వసించు. సం. క్రి. భర్త్సించు. పోలు. వి. హాస్యము, విహాసము, పరిహాసము, అపహాసము; వింత
నవ్వ. దే. వి. బాలకుడు. రూ. నవ్వ
నవ్వారు. దే. అ. క్రి. నవ్వుతో నొప్పు
నవ్వించు. దే. స. క్రి. నవ్వునట్లుచేయు
నవ్వు = నవు [మేలము
నవ్వుఁబాటు. దే. వి. నగుఁబాటు, నింద,
నవ్వుటాలు. దే. వి. నవ్వులాట, లీల. రూ. నవ్వుటాలు [గలస్త్రీ
నవ్వులబండి. దే. విణ నవ్వెడుస్వభావము
నవ్వులాట. దే. వి. పరిహాసము, నగుట
నవ్వులఁబడు. ద్వ. అ. క్రి. నవ్వులపాలగు
నశించు. సం. అ. క్రి. నాశమగు
నశింపు. సం. వి. నాశము
నశియించు. సం. అ. క్రి. నశించు
నశ్యల్. సం. శత్ర. నశించుచున్న
నశ్వరము. సం. విణ. నశించుసది, నాశ్వ తము కానిది [మరలనేర్పఱుచుట
నష్టజ్ఞానము. సం. వి. పోయినజ్ఞానమును
నష్టము. సం. విణ. నాశమొందినది, మఱుఁగుపడినది, చెడినది. వి. మరణము, నాశము, మఱుఁగుపడుట, చెడుట
నష్టి. సం. వి. నాశము, ద్రవ్యనాశము, అదర్శనము, చెడుట, లోటు
నష్టేంద్రియుఁడు. సం. విణ. భ్రంశ్యము పోయినవాడు
నస. దే. వి. దురద, కాముము, ఉపద్రవము
నస. సం. వి. వాఙ్మిత, ముప్కూ [కారిణి
నసగూఁటి. దే. విణ. కామోద్రేకముఁగలది,
నసగూఁడు. దే. వి. పొ. కామోద్రేకము
నసగొంటు. దే. వి. కామోద్రిక్తుడు, విటుఁడు
నసగొట్టు = నసగొంటు
నశ్యము. దే. వి. తడిసినచర్మము మొ. వాని ధ్వని. కృష్ణీకరణము
నసలించు. దే. స. క్రి. విశలముచేయు

నసిమిరి. దే. వి. దురద, జంతువిశేషము
నసుకు. దే. వి. అసత్యము, అసభ్యపుమాట, సూచన
నసుగు. దే. అ. క్రి., స. క్రి. అస్పష్టముగాఁ జెప్పు. వి. అస్పష్టముగాఁ జెప్పుమాట, అస్పష్టముగఁ జెప్పుట
నసెము. వై. వి. నస్యము
నస్తికము. స.వి. ముక్కుద్రాడుకుట్టినరంధ్రము
నస్యోతము = నస్తికము. రూ. నస్తోతము
నస్యం. స. వి. ముక్కుద్రాడు, ముక్కు
నస్యము. స. వి. పొగాకుతోఁ జేయఁబడిన ముక్కుపొడి, ఆఘ్రాణౌషధము, ముక్కునందలి పెండ్రుక. ఏణ. నాసికయందుఁ బుట్టినది, నాసికయందున్నది
నళ. స. వి. ఒకసంవత్సరము
నహి. స. అవ్య. లేదు, కాదు
నహుషుఁడు. స. వి. మనుష్యుఁడు, చంద్రవంశపురాజులలో నొకఁడు-యయాతి తండ్రి

నా

నా. దే. సర్వ. నేను అనుదానికి ప్రాతిపదికము. అవ్య. ద్రు. అనుధాతువు యున్నర్థక రూపము
నాంచారు. అర. వి. ఒకానొక వైష్ణవ దేవత, అమ్మవారు, ఆడుది
నాంకము. స. విణ. అంకములేనిది
నాంకేరీయకము. స. విణ. వేటుచేయుఁ గూడనిది
నాంత్రము. స. వి. స్తోత్రము
నాంది. స. వి. బ్రాహ్మణులనేయంపట్టి ఆశీర్వాదము, కర్తారంభమునందు చేయుఁ దేవతాస్తోత్రము, నాట్యారంభమునందు జరిపెడు మంగళము, భరి
నాందీకము. స. వి. తోరణస్తంభము
నాందీకరుఁడు. స.విణ. ఆశీర్వాదముచేయువాఁడు, భేరివాయించువాఁడు, సూత్రధారుఁడు
నాందీముఖము. స. వి. వివాహాదులకు పూర్వము పితృదులనుగూర్చి చేయుఁ బడు వృద్ధిశ్రాద్ధము
నాందీవాది = నాందీకరుఁడు
నాఁగటిచాలు. దే. వి. సీత [శతటిగొల్లి†
నాఁగటిచాలుకూర. దే.వి. లాంగలీశాకము,
నాఁటిచాలుపేరియాకవి. దే. వి. సీత
నాఁగటిచిప్ప. దే.వి. నాఁగటిదుఁడ,కణక
నాఁగటిబోదు. త. వి. బలరాముఁడు
నాఁగటిసీల. దే. వి. పిడికోల జోఁకుండుటకై బిగించిన చీల
నాఁగలి. శ. వి. దున్నెడు సాధనము
నాఁగు. దే. వి. ధాన్యమునకు వడ్డిగానిచ్చు ధాన్యము
నాఁగురు. త. వి. నాఁగినిపెట్టు†
నాఁగెలు. శ. వి. పొ. నాఁగలి
నాఁగేరు = నాఁగెలు
నాచికొను. దే. స. క్రి. ఆచరించు, ఎత్తికొను, వశపఱచుకొను, అణఁచు
నాఁచికోలు. దే. వి. నాఁచికొనుట, ఆవరించుకొనుట [పాఁచి, దొంగ
నాఁచే. దే.వ.క్రి. ఆచరించు. వి. లేఁగ
నాఁటించు. దే.స.క్రి. స్రుచ్చు, పాఁతించు
నాటు. దే. అ. క్రి. స్రుచ్చుకొను, పాదుకొను, జమించు, అంటు. స. క్రి. స్రుచ్చు. (చేలలోఁ మొక్కలఁ) పాతు, లగ్నము చేయు, కలిగించు. ఏ. గండి, దెబ్బ. నాట్నము [స్థిరము, కలుగు
నాటుకొను. దే. అ. క్రి. పాదుకొను,

నాటుకొలుపు. దే. స. క్రి. అతుకుకొనఁ జేయు, పుట్టించు, పాదుకొనఁజేయుం

నాటుదేఱు. దే. అ. క్రి. జనించు, పుట్టు

నాటువడు. ద్వ. అ. క్రి. తెగు

నాడిక. దే. వి. దేశము. రూ. నాడు

నాడు. దే.వి. కా. ఆకాలము, ఆదినము, సమయము, కాలము, ఎడల, పక్షమున, దేశము, పల్లె. బ. వ. నాళ్లు

నాడునాడు. దే. వి. కా. ప్రతిదినము

నాడెఱ్ఱాడు. దే. వి. వైశ్యుడు. విణ. నాడెముఁకలవాడు

నాడెము. త. వి. నాడెము, మేలైనది

నాడెతాయి. దే. వి. విషశిల, నున్నని పెద్దతాయి

నాత. దే. స. క్రి. అనక - అనుధాతువు వ్యతిరేకక్త్వార్థకరూపము

నాతబలి. సం. వి. నాగవల్లి, వివాహాంగముగ విడపరోజున చేయు సంస్కార విశేషము

నాతము. సం. వి. స్వర్గము, ఆకాశము

నాకి. సం. వి. వేలుపు, దేవత

నాకిని. సం. వి. దేవకాస్త్రి [కాంతు

నాకు. దే. స. క్రి. లేవాసముచేయు,

నాకులి. సం. వి. సర్పాకీవృక్షము†

నాకులుం. స. వి. బ. దేవకలు

నాకువు. సం. వి. పుట్ట, కొండ, మని

నాకేశుఁడు. సం. వి. ఇంద్రుఁడు

నాక్రమ. సం. వి. వక్రముఖముగలనక్క. విణ. వక్రసంబంధమైనది

నాగ. త. విణ. పూజ్యము, పెద్ద

నాగఁడు. త. వి. శేషుఁడు

నాగకేసరము. సం. వి. ఒకానొకచెట్టు

నాగకేసరులు. దే. వి. బ. ధాన్యవిశేషము

నాగగన్నేరు. దే. వి. ఒకవిధమగు గన్నేరు

నాగచూడుఁడు. సం. వి. శివుఁడు

నాగజము. సం. వి. సిందూరము, తగరము

నాగజిహ్విక. సం. వి. మణిసిల

నాగదెముడు. దే. వి. ఒకరకము దెముడు

నాగదంతకము. సం. వి. గొండ్లెము తగిలించెడు నాగవాసము

నాగదాళి. దే. వి. ఒకవిధమగు మొండ్ల చెట్టు†. రూ. నాగతాళి [నేరేడు†

నాగనేరేడు. త. వి. నిగిడించు పెద్ద

నాగపం. నే. పి. నాగగన్నేరి

నాగపడగలవఁడ. దే. వి. స్త్రీకంఠభూషా విశేషము

నాగపడగలుం. దే. వి. బ. పాఁపపడగవలె నేర్పడియుండు కర్ణభూషావిశేషము

నాగపసాని. త. వి. నాగవల్లి నడపెడు ముత్తయిదువ. రూ. నాగప్పసాని, నాగమసాని

నాగపాశము. సం.వి. పరుణాస్త్రియాయుధము

నాగపుష్పము. సం.వి. పొన్న†, సంపెంగ†, నాగకేసరము†

నాగపెంజెర. దే. వి. ఒకదినుసుపెంజెర

నాగబంధము. త. వి. చిత్రకవితలో సర్పాకారరచన, అభినయహస్తవిశేషము, వస్త్రవిశేషము

నాగబలి. సం. వి. బీజంచెట్టు†

నాగబైత్రము త. వి. పాముపేసిన మంత్రభూతమైన చిన్న పేము

నాగభూషణుఁడు. సం. వి. శివుఁడు

నాగమల్లె. త. వి. ఒకదినుసుమల్లె†

నాగము. సం. వి. తగరము, సీసము, పాము, ఏఁటగు, కొండ, గ్రహము, మబ్బు, ఒకఉపవాహువు, గొండ్లెము. తగిలించెడు నాగవాసము, ముస్తె†, నాగకేసరము†, పొన్నచెట్టు†, శ్లేష్మము,

ఒకానొక కరణము, ఆశ్లేషానక్షత్రము. విణ. కొండలకు సంబంధించినది, క్రూరము, బహుసమూహము దుస్తరపదమైన శేష్టార్థక మగును

నాగముస్తె. న. వి. భద్రముస్తకము†

నాగరంగము. సం. వి. నారంగము, నారింజ చెట్టు†

నాగరకుడు. సం. విణ. నగరమున పుట్టిన వాడు, నేర్పరి, నగర దురభ్యాసములు అలవడినవాడు, దొంగ, శిల్పి

నాగరము. న. వి. సొంటి, ముస్తె†, నాగర దేశీయూషరము, గోరటమొక్క†, నారింజ†. విణ. నగరమునఁ బుట్టినది, నగరమున నున్నది, నగరమునకు సంబంధించినది

నాగరము. దే. వి. స్త్రీలు కలయుండ ధరించెడు సర్వాకృతియగు భూషణవిశేషము

నాగరి. న. వి. ఒకలిపి, పట్నవాసము, స్త్రీ

నాగరికత. న. వి. నాజూకు

నాగరికము. న. విణ. నాజూకైనది

నాగరుడు. న. వి. పట్టణమందు కాపుర ముండుమనుష్యుడు, తెలివిగలవాడు, మగని సోదరుడు. రూ. నాగరికుడు

నాగరుకము. న. వి. నారింజకాయ†

నాగరేయకము. వి విణ. నగరసంబంధమైనది

నాగర్యము. న. వి. తెలివి, నేర్పు

నాగలోకము. న. వి. పాతాళము [మము

నాగవడిగలు. క. వి. బ. కర్ణభూషా విశే

నాగవము. న. వి. ఒకకరణము

నాగవలి. త. వి. నాగవల్లి. రూ. నాకబలి

నాగవల్లి. త. వి. పెండ్లిలో నాలవనాడు గాని బిసవనాడుగాని జేయగు శుభ కార్యము. రూ. నాగవలి

నాగవల్లి. న. వి. తమలపాకులీఁగ†

నాగవల్లినిష్ఠురము. న. వి. బనిలైనపిదప పోరాటము

నాగవాసము. దే. వి. గొండ్లెము తగిలించెడు రెండుకొనలు వంచిన యినుప కమ్మి, గంటలోనిబీల, వేశ్యాసమూహము, ఆటమేళము

నాగవాసము. న. వి. నాగలోకము

నాగసంభవము. న. వి. సిందూరము

నాగసరము. త. వి. పాములవాడు డోలు వెడలు బుట్ట, బన్నాయి

నాగసుగంధ. న. వి. పర్వాటిమొక్క

నాగస్వరము న. వి. పాములవాడు డోలువెడలు బుట్ట, నాగముల కానందము గొల్పు గానవిశేషము [చేయనిరోజు

నాగా. హిం. వి. శూన్యము, సున్న, బని

నాగాంతకము. న. వి. నెమిలి, సింహము

నాగాంతకుడు. న. వి. గరుత్మంతుడు

నాగాశనము. న. వి. నెమిలి, గరుడపక్షి

నాగి. న. వి. ఆడేనుగు, పాతాళలోకము, నాగజాతిస్త్రీ

నాగిని. త. వి. లోకాంతరముపొంది దేవతాత్వము వహించిన ముత్తయిదువ

నాగిని. న. వి. గొల్లబిడ్డమొక్క†

నాగు. త. వి. పాము

నాగుబాము. దే. వి. నాగము, త్రాచు

నాగులు. త. వి. బ. నాగుబాము

నాగువు. త. వి. నాగుబాము [పతము

నాగేంద్రము. న. వి. పర్వతరాజము, బిరా

నాగోదము. న. వి. ఉదరత్రాణము

నాచి. దే. వి. స్త్రీ

నాచికేతుడు. న. వి. అగ్ని

నాజేరు. హిం. వి. న్యాయస్థానములలో నొకానొక యధికారి, మరీపు

నాజూకు. హిం. విణ. సున్నితమైనది, నాణ్యమైనది
నాట స. వి. రాగవిశేషము
నాటకము. స. వి. నర్తనము, ప్రవర్తనము, గ్రంథవిశేషము, పూర్వ చరిత్రములను వేషములలోఁ గనుపఱిచియాడుట, కపటోపాయము
నాటఁగాలు. క. వి. నాట్యశాల, ఆటపట్టు
నాటకీయము స. విణ. నాటకమునకు సంబంధించినది [మాడువాఁడు
నాటకుఁడు. స. వి. వేషగాఁడు, నాట్య
నాటనము. దే. వి. నాటులోనగువాని నాటుట. స. వి. నృత్యము, నటించుట
నాటయితవ్యము. సు. విణ. నాటకముగా నాడఁదగినది
నాటిక. స. వి. ఆట, ఒకనాటకము
నాటుపురము. దే. వి. (ఆర). పల్లెటూరు
నాట్నము = నాటనము
నాట్యప్రియుఁడు. స. వి. శివుఁడు
నాట్యము. స. వి. నృత్యము, నృత్తగీత వాద్యములకూడిన
నాట్యశాల. స. వి. నాటకశాల
నాదము స. వి. నాళము. దే. వి. లాడము
నాడా. హిం. వి. పన్నినినూలుపట్టె, గుఱ్ఱము ఎద్దులోనగువాని డెక్కలకు వేసెడు ఇనుపముక్క. రూ. నాదము
నాడి. స. వి. నరము, గడియకాలము, నారికుఱుపు, ఈఁక, కాఁడ, గొట్టము, మోపకాని నడక, ఒకజాతి గతికట్ట, వాతపిత్తశ్లేష్మనాడులలో నొకటి, ఇడపింగళ సుషుమ్న అను నాడులలో నొకటి
నాడింధమము. స. వి. కొలిమిత్తి
నాడింధముఁడు. స. వి. అగసాలెవాఁడు
నాడిక. దే. వి. దేశము
నాడిక. స. వి. గడియకాలము
నాడికేరము. స. వి. నారికేళము
నాడీవలయము. స. వి. గడియలను తెలుపు వలయాకార యంత్రము-గడియారము
నాడీవ్రణము. స. వి. నారికుఱుపు
నాడు. దే. అ. క్రి. నాఁటు, గ్రుచ్చుకొను, విఱుఁగు. స. క్రి. బొదించు. వి. దేశము, ఉపదము, స్థాపించు
నాడె. దే. వి. నడుముకుఱికండెకుంచి నేసెడు సాలెవాని సాధనవిశేషము, తురి [నాణెము
నాణకము. స. వి. రూపాయ మొదలగు
నాణము. దే. వి. మాపరసము
నాణియము. త. వి. నాణకము
నాణెకత్తె. త. విణ. నాణెముకలది
నాణెకాఁడు. త. విణ. నాణెముగలవాఁడు, నాణెమును కనిపెట్టఁగలిగినవాఁడు
నాణెము. త. వి. ముద్రింపఁబడిన రాగి వెండి బంగారములబిళ్ళ, ఇచ్చి పుచ్చుకొనుటయందలి యోగ్యత, ధనము, నాగరికత, విన్నన. విణ. మంచిలము, శ్రేష్ఠము. రూ. నాఁడెము, నాణ్యము
నాతము దే. వి. బత్తెము
నాతి. దే వి. స్త్రీ, భార్య, కన్య
నాతుక = నాతి
నాతోడు. దే. అవ్య. నాపైనొట్టు [ద్రాడు
నాళము. స వి. ఎద్దు మొ. వాని ముక్కు
నాళవంతుఁడు. స. వి. పరాధీనుఁడు
నాళవతి. స. విణ. వెలిమిటిగలది
నాథుఁడు. స. వి. వెలిమిటి, జేఁడు, ఇంద్రుఁడు [రాగము
నాదనామక్రియ. స. వి. ఒ క నొ క

నాదము. స. వి. ధ్వని, స్రోత
నాదారక. దే. అవ్య. ఎశలెగకుండ
నాదారు. దే. అ. క్రి. మాను, తగ్గు. విణ. తప్పకపవాడు
నాదారు. హిం. విణ. చిక్కినది, లేమిడి గలది. వి. శక్తిలేమి, నిష్ప్రచ్ఛేరము
నాదించు స.అ.క్రి.స్రోగు,నాదముచేయు
నాదు. త. వి. ధ్వని, చప్పుడు
నాదుకొను. ద్వ. అ. క్రి. ధ్వనిచేయు
నాదుకొల్పు. ద్వ. స. క్రి. ఘరంగులు మొదలగునవి స్రేల్చు
నాచేయము. స. వి. కైపడిముస్తె†, తెల్లు, ప్రల్ల†, సైంధవలవణము, సోపీరాంజనము. విణ. నదీ సంబంధమైనది
నాదేయి. స. వి. కిత్తలిచెట్టు†, తక్కిలిచెట్టు†, దాసవపుహము†, నేలవేరేడుచెట్టు† [నదిలోపుట్టినది
నాద్యము. స. విణ. నదీసంబంధమైనది,
నాధము. స. వి. ముతుక్రాడు. రూ. నాథము
నాధవంతుడు. స. విణ. పరాధీనుడు. రూ. నాథవంతుడు
నాధవతి. స. విణ. నాథుడుగలది, పెనిమిటిగలది. రూ. నాథవతి [మాతుడు
నాధుడు. స. వి. పెనిమిటి, జేడు, యజ
నాన. క. వి. సిగ్గు, సంకోచము, అవమానము [నానవేయు
నానఁబెట్టు. దే. స. క్రి. నానఁబోయు,
నానఁబ్రాలు. దే. వి. నానబియ్యము
నానగండ. త. విణ. సిగ్గుమాలినవాఁడు
నానబియ్యము. దే. వి.నానఁబెట్టిన క్రొత్త చేరుడు బియ్యము, లాజము
నానా. స. విణ. పలు, పెక్కు (వృత్తియంసు) [ప్రతిపినము
నానాఁడు. దే. అ. వ్య. అప్పుడప్పుడు,
నానాత్వము. స. వి. అనేకత్వము [గలది
నానారూపము. స. విణ. పలుపెఱఁగులు
నాను. దే. అ. క్రి. జలాదులలో బహుకాలముండు, ఇంకు, ఇంకురు. వి. నానుక్రోవి, స్త్రీకంఠాభరణము
నానుక్రోవి. దే. వి. కంఠాభరణవిశేషము
నానుచు. దే. స. క్రి. నానఁజేయు. రూ. నాన్పు [షము
నానుచెట్టు. దే. వి. స్త్రీ కంఠాభరణవి
నానుడి. దే. వి. కింవదంతి, సామెత
నానుదు. దే. విణ. కడిసినది
నానుదువాన. దే. వి. విడువక కురిసెడు పొడిపొడిచినుకుల వర్షము [నాన్పు
నానుపు. దే. స. క్రి. చేలువచేయు. రూ.
నానుపుగొండ. ద్వ. వి. హిమవత్పర్వతము
నానుబోర. దే. వి. మాంసముగలబొమ్మ
నానొడి. దే. వి. నానుడి
నాన్తెల. దే. వి. బొంతక యనుధవ్యవిశేషము
నాపకుడు. స. విణ. నాశకుడు
నాపచేసు. దే. వి. బొన్నచేసు
నాపసాని. త. వి. నాగపసాని
నాపితుడు. స. వి. మంగలవాడు
నాభి. స. వి. కస్తూరి, బొడ్డు, వసనాభి, బుడికంటి నడిమితూము, వృతవిశేషము, బొట్టు, నడిమిచోటు
నాభిక. స. వి. బొడ్డు, మాసేరు†
నాభిజన్ముడు. స. వి. బ్రహ్మ, పొక్కిలిచోలి. రూ. నాభిజుడు [గిలకము
నాభినామము. స. వి. కస్తూరిలోఁ బెట్టిన
నాభిమూలము. స. వి. పొక్కిలికడుపు
నాభీలుడు. స. విణ. పెద్దబొడ్డుకలవాడు
నాభీలము. స. వి. కష్టము, పెద్దబొడ్డు, కస్తూరిపరిమళము

నామకరణము. స. వి. బిడ్డలకు పేరు పెట్టుట

నామకా. వా. క్రి. విణ. పేరుగల మాత్రము రూ. నామకా

నామకార్థము. స. క్రి. విణ. పేరుగల మాత్రము

నామకుడు. స. విణ. పంగుతాడు, పంచు వాడు, నమస్కరించువాడు, ప్రసిద్ధుడు

నామగుంట. దే. వి. గళగర్తము

నామధారకుడు. స. విణ. గొప్పవాని పేరుమాత్రము పెట్టుకొన్న వాడు

నామధేయము. స. వి. పేరు

నామమడచు. మిం. స. క్రి. చంపు, నాశముచేయు [నిలువుబొట్టు

నామము. దే. వి. నొసట పెట్టుకొనెడు

నామము. స. వి. నామధేయము, ప్రాతిపదికము, వాచకము, ఒక వస్తువునకు జనులు వాడుకొనుపేరు

నామము పెట్టు. దే. స. క్రి. మోసము చేయు, నాశముచేయు

నామరులు. దే. వి. పాచికలు

నామర్దా. హిం. విణ. పిటికివాడు, పుంస్త్వములేనివాడు. వి. అగౌరవము

నామవర్జితుడు. స. విణ. పేరులేనివాడు, బుద్ధిహీనుడు

నామవాచకము. స. వి. సంజ్ఞావాచకము, ఒకదానిపేరు చెప్పు శబ్దము

నామశేషము. స. విణ. చచ్చినది

నామా. హిం. వి. వ్రాతపూర్వకమైనది

నామాలపిట్ట. దే. వి. ఒకానొకపక్షి

నామాలపిల్లి. దే. వి. ఒకానొక అడవిపిల్లి

నామికము. స. విణ. పేరుసంబంధమైనది

నామితము. స. విణ. వంచబడినది

నాము. దే. వి. కోసిన మొదలగువాని కొయ్యగాలున చిగిరించిన మొలక, చేలము, గింజలేని పరి మొ. వాని యెన్ను, వడ్రంగికత్తినానుతో కట్టుపై నూటిగాతీర్చు రేఖ

నాముపాసన. దే. వి. అసహ్యమగు వాసన

నామూషీ = నామూషీ

నామూషీ. హిం. వి. అవమానము

నాయంకరము. దే. వి. అధిపత్యము. రూ. నాయంకరము

నాయంకవాడి. ద్వ. వి. సేద్యపుపనులను పరామరికచేసెడు దివాణపుబంటు, ఓరిబంట్రాతు, సేనాధ్యక్షుడు

నాయంకవాళి = నాయంకవాడి

నాయకుడు. త. వి. అధిపతి, పన్నిద్దఱు భటులకధిపతి, ఉద్యోగి, మణియగాడు

నాయడు. త. వి. ప్రభువు, బలిజెలు మొదలగువారిపట్టపుదేవేరి, ప్రియుడు, భర్త. విణ. శ్రేష్ఠుడు

నాయకము. స. వి. పతకమునడిమిరత్నము

నాయకరత్నము = నాయకము

నాయకుడు. స. వి. అధిపతి, శృంగార రసాలంబనపురుషుడు, శ్రేష్ఠుడు, సేనాధిపతి

నాయనా. దే. వి. తండ్రి, ప్రీతితో పిలుచేటయం దుపయోగపడు పదము. రూ. నాన్న

నాయము. త. విణ. న్యాయయుక్తము

నాయము. స. వి. ప్రాపణము, నీతి, ఉపాయము. త. వి. పాడి, ధర్మము

నాయి. దే. వి. కుక్క

నాయిగ. స. వి. శృంగారరసాలంబన స్త్రీ, భార్య, రాణి

సార. దే. వి. చీల్చిన తాటిమట్ట మొదలగు నది, జనుము లోనగువానిఁ జేయు, కూర మొదలిఁ చేయు, తాడులోనగువానిఁ జేయు, సారబట్ట

సారంగము. స. వి. నారింజచెట్టు†, అడవి బిడ్డ, ముల్లంగి†, నారింజపండు.

సారకము. స. వి. నరకము. విణ. నరక సంబంధమగునది

సారచీర = సారమడి

సారట్టము. స. వి. చీటికసేల

సారణపక్కి. త. వి. నారాయణపక్షి

సారదంతకము. దే. వి. ద్వారపునిడుపుకమ్మి

సారదత్వము. స. వి. కలహకారితనము, కొండెగానితనము [సారంగము†

సారడబ్బ. దే. వి. ఒకవిధమగుడబ్బ†,

సారదము. స.వి. నారింజచెట్టు†, మేఘము, పర్వతవిశేషము

సారదుఁడు. స. వి. ఒకానొకదేవముని. విణ. జ్ఞానమునిచ్చువాఁడు, జలము నిచ్చువాఁడు [కట్టుబట్ట లొలఁగు

సారపాడు. దే. ఆ. క్రి. భయాధికముచే

సారమడి. దే. వి. ఒకవిధమగుసారతో నేసిన మడిపవ్వము, పొత్తిచీర

సారము. స. వి. నరులసమూహము, జ్ఞానము, అబ్బురు పుట్టినదూడ, ఉదకము, సొంటి. విణ. ఆత్మసంబంధమైనది, నరసంబంధమైనది

సారములు. స. వి. నీళ్లు

సారలు. దే.వి. చెట్టుమొదిపట్ట, వల్కలము

సారళ్లు. దే. వి. బ. ధాన్యవిశేషము

సారసము. త. వి. నారాచము, చోర సాధనవిశేషము

నారాచము. స. వి. ఆచ్చేము ఇనుప బాణము, గంటము, నీటియేనుఁగు, దుర్దినము [సాహసము

నారాచి. స.వి. బంగారుసజ్జకెడుపనిముట్టు,

నారాజి. దే. వి. కత్తి, ఖడ్గము. రూ. నరాజి

నారాయణపక్షి. స. వి. పక్షివిశేషము

నారాయణము. స. వి. తైత్తిరీయ మను వేదభాగమునం దొకపున్నము, రాని చెట్టు, ఒకానొకశైలము

నారాయణి. స. వి. పార్వతి, లక్ష్మి, శక్తి, పిల్లపీచరమొక్క.

నారాయణుఁడు. స.వి. విష్ణువు, సూర్యుఁడు, చంద్రుఁడు, బ్రహ్మ, శివుఁడు, అగ్ని, పరమాత్మ, ఒకఋషి

నారాశంసము. స. వి. మంత్రభేదము, యాగసంబంధమైన చమసపాత్రము, అగ్ని

నారాశంసులు. స. వి. బ. పితృదేవతలు

నారి. దే. వి. వరము, వింటియల్లెక్రాడు. త. వి. నారికుఱుపు. స. వి. ఆఁడుది, భార్య

నారిఁజే. త. వి. నారంగము†

నారికడము. త. వి. నారికేళవృక్షము, కొబ్బరిచెట్టు†, టెంకాయ. రూ. నారికేడము

నారికము. స. విణ. నీటిసంబంధమైనది

నారికాయ. దే. వి. అల్లెక్రాటితాఁకుడు వలన చేతియందుఁ గలినకణము

నారికుఱుపు. దే.వి. సెలపుండు, నాడీవ్రణము

నారికేళము. స. వి. టెంకాయచెట్టు. రూ. నారికేడము

నారికేడము. దే. వి. సముద్రపుకాకి, (దీని ప్రేవులనుండి అల్లెక్రాడుతయారింతురు)

నారీజీవుఁడు. స. వి. తనభార్యను ఇతరుల వద్దకుఁబంపి యందువలనజీవించువాఁడు
నారుచేఁ. దే. స. క్రి. నాటఁజేయు, నాడఁ జేయు
నాఱు. దే. వి. నాట్నమనకుఁగాను తఱి చేఁగా విత్తులుపోసి మొలపించిన మొలకలు
నాఱునాటు. దే. స. క్రి. మొలవేయు
నాఱుపాటు. దే. వి. ఒకానొకదేవతను గూర్చి పాడెడు పదములు
నాఱుపోయు. దే. అ. క్రి. ఆపుపోయు, నాఱుమొలపించు
నాలము. హిం. వి. లాడము. రూ. నాళము
నాలాయకు. హిం. విణ. తగనిని, లాయకు కానిది
నాలి. దే. వి. కుట్నికపుపని, కపటము, వేళాకోళము. విణ. కుట్నికము, మందము, వంచకము. క్రి. విణ. లేలికగా
నాలిక. దే. వి. నాలుక [వ్యాధివిశేషము
నాలికచేఱు. దే. వి. శ్వణివిశేషము, పశు
నాలికి. హి. వి. పల్లకి. రూ. నాలకి, నాల్కి
నాలిపఱుపు. దే. వి. నాలిపఱుపు
నాలిగాలి. దే. వి. మందమారుతము
నాలిబాతము. దే. విణ. కుట్నికుఁడు, కుట్నికురాలు
నాలిముచ్చు = నాలిబాతము
నాలియేడ్చు. దే. వి. వంచకపువీడ్కు
నాలుక. దే. వి. జిహ్వా, నిష్ప్రయంట. రూ. నాలిక. బు. సర్పజిహ్వికలు, జ్వాలలు
నాలుగు. దే. సర్వ. సం. మూఁడునొకటి. రూ. నాల్గు [విశేషము
నాలుగుమూలలాట. దే. వి. చాలికాక్రీడా
నాలువు = నాల్గు
నాల్కఁ. దే. వి. నాలుక
నాల్కఁడము=నాలికడము, కొచ్చెరకాయ
నాల్గుగన్నులవేల్పు. దే. వి. అగ్ని
నాల్గుకంబములయాట = నలుగంబాఁటము
నావ. స. వి. ఓడ, కలము
నావాశ్రయము. స. వి. ఓడరేవు
నావనీతము. స. విణ. మెత్తనిది, శాంకమైనది
నావమికము. స. విణ. తొమ్మిదవది
నావి. దే. వి. సస్యరోగము, చీడ
నావికుఁడు. స. వి. ఓడనడపువాఁడు, సరంగు, ఓడమీఁద ప్రయాణము చేయువాఁడు
నావురు = నాఁగురు, పృషదవిశేషము
నావ్యము. స. విణ. నావచేఁదాఁటఁదగినది, స్తోత్రార్హమైనది, క్రొత్తది. వి. నవ్యత
నాశనము. స. వి. నశింపఁజేయుఁట, కనఁబడకుండఁ జేయుఁట
నాశయిత. స. వి. నశింపఁజేయువాఁడు
నాశము. స. వి. చేటు, కనఁబడమి, అనుభవముఁలేమి, చూపు, పాఁడిపోవుట
నాశితము. స. విణ. నశింపఁజేయఁబడినది
నాశిలు = నాశిల్లు
నాశిల్లు. స. అ. క్రి. నవయు, కృశించు
నాష్టికుఁడు. స. విణ. నష్టమును పొందిన వాఁడు, పోయినవస్తువున కధికారి
నాస. స. వి. ముక్కు, తొండముఁబోన, ద్వారముమీఁది అడ్డకమ్మి, ధ్వని
నాసత్యులు. స. వి. అశ్వినీదేవతలు
నాసాపరిస్రావము. స. వి. ముక్కులోని చీమిడికాఱు [ముసుగ్గోల్లు
నాసాపుటము. స. వి. ముక్కు.రెఱ్ఱము,
నాసామణి. స. వి ముక్కుర
నాసి దే. వి. పిల్లి. విణ. నికృష్టము
నాసిక. స. వి. ముక్కు

నాసికామలము. న. వి. చీమిడి
నాసిక్యము. న. వి. అ ను నా సి క ధ్వ ని, ముక్కు. విణ. నాసికయందు పుట్టినది, నాసికయం దున్నది
నాసిల్లు. క. అ. క్రి. నశించు [నాసిల్లు
నాసిలు. క.అ.క్రి. నవయు, ఊనించుఱూ.
నాసీరము. న. వి. సేనాముఖము, దర్వము
నాసీరుడు. న. వి. సేనాధిపతి
నాస్త. హిం.వి. చల్దిభోజనము,ఫలాహారము
నాస్తి. న. అవ్య. లేదు
నాస్తికత. న. వి. పరలోకము లేదనెడుబుద్ధి
నాస్తికుడు. న. విణ. పరలోకము లేద నెడువాడు
నాస్తిక్యము. న. వి నాస్తికత
నాస్యము. న. వి. ఎద్దు (మున్నగువాని) మూతిద్రాడు
నాహారీగడలు. దే. వి. బ. వాద్యవిశేషము
నాళము. దే. వి. లాడము. ఱూ. నాడము
నాళము. న. వి. తామర మొదలగువాని కాడ, నరము, క్రోవి, చిమ్మసగ్రోవి, నాసి, కత్తిపిడి, అగసాలెవ ని ఉపకరణము. దే. వి. లాడము
నాళి. న. వి. కూరయొక్కనార, నరము, కాడ, క్రోవి, గొట్టము, పృథువిశేషము, గడియకాలము, రంధ్రము, ప్రాయ్యూసంచు. ఱూ. నాళిక
నాళిక = నాళి
నాళికము. న వి. తామర†, తామర తూవ్వ, దున్న, పిల్లనగ్రోవి
నాళికేళము. న. వి. నారికేళము
నాళీకము. న. వి. తామర, బాణము, బాణపుమొక్కి. కొబ్బెరచిప్పతోచేసిన ఇనుపనాళీకములు ఆయుధము - తుపాకి మొ.

నాళీకాసనుడు. న. వి. బ్రహ్మ [కొలను
నాళిని. న. వి. తామరకంపర, తామర
నాళీలం. దే. వి. బ. భక్ష్యవిశేషము

ని

ని. దే. అది. ద్వితీయైకవచనమున వచ్చెడు నొక ప్రత్యయము, భూతార్థప్రథమ పురుషైకవచన ప్రత్యయము (వచ్చి లిచి), వ్యతిరేక తృతీయార్థము న (చేయసి) వచ్చును, కొన్ని పదములకు ద్వితీయాద్యేకవచనముపరమగునపుడు వచ్చు నాగమము. (రామునిచేత), గుణవాచకము కర్మధారయందు వచ్చు నాగమము (తెల్లని) న. అవ్య. అధికము (నిపేతము) అభావము (నిధనుడు) మొదలగువానిని తెలుపును
నింగు. దే. అ. క్రి. నశించు. ఱూ. ఇంకు
నింకెఱు. దే. అవ్య. క్రి. విణ. శీఘ్రము, తక్షణము
నింగి. దే. వి. ఆకాశము, భూమినావరించి యుండు వాయుమండలము, స్వర్గము
నింగిచేలి. దే. వి. వాయువు
నింగిమిరి. దే. వి. సువర్ణలవృక్షము†
నింగిమిట్టు. దే. అ. క్రి. ఆకసమంటు, అత్యధికమగు
నింగిమ్రాను. దే. వి. కల్పవృక్షము
నింగివడు. దే. అ. క్రి. అస్తమించు, క్రుంకు. ఱూ. నింగిపడు
నింగిసిగ. దే. వి. శివుడు, వ్యోమకేశుడు
నించు. దే. స. క్రి. నిమురు, నిందఁజేయు, నిందించు, నెఱిపేర్చు, కలిగించు, పోయు, వీయు, చల్లు, చేర్చు, పొందు, కటాక్షించు, పూరించు, ఆవరించు
నించిలి. దే. వి. మనోవ్యథ, దుఃఖము

నీంటం. దే. వి. జలపూరము, పెల్లువ
నిండఁబడు. ద్వ. ఆ. క్రి. నిండు
నిండారు. దే. ఆ. క్రి. పూర్ణమగు, అతిశయించు, వ్యాపించు
నిండించు. దే. స. క్రి. నెఱవేర్చు, వ్యాపింపఁజేయు, నిండఁజేయు
నిండు. దే. ఆ. క్రి. పూర్ణమగు, నెఱవేఱు, అధికమగు, వ్యాపించు, కడచు, పూర్తియగు. వి. పూర్ణత. విణ. పూర్ణము
నిండుకొను. దే. ఆ. క్రి. నిండు, సంతోషించు, అయిపోవు, వ్యాపించు, అతిశయించు
నిండుకొలుపు. దే. స. క్రి. నిండఁజేయు
నిందం. స. వి. దూఱు, అపదూఱు
నిందకుఁడు. స. విణ. దూషించువాఁడు
నిందత్. స. శత్రం. నిందించుచున్న
నిందనము. ప్ర. వి. నిందించుట, దూఱుట
నిందనీయము. స. విణ. నిందింపఁదగినది, గర్హ్యము
నిందాస్తుతి. స. వి. పైకి నిందపలెఁ గనఁబడు స్తుతి, వ్యాజస్తుత్యలంకారము
నిందించు. స. స. క్రి, దూఱు, దూషించు
నిందిత. భ. విణ. నిందకుఁడు
నిందితుఁడు. స. విణ. దూఱుఁబడినవాఁడు
నింద్యము. స. విణ. దూఱుఁదగినది
నింద్యుఁడు. స. విణ. దూఱుఁదగినవాఁడు
నింపాది. దే. వి. సమృద్ధము, శక్తుఁడు
నింపారు. దే. ఆ. క్రి. నిండుపారు
నింపిరి. దే. వి. మూఁటకి, మలము. రూ. నింగిటి
నింపు. దే. స. క్రి. నించు. వ్యాపింపఁజేయు, కలిగించు. వి. సమృద్ధి. విణ. సమృద్ధము
నింబకరువు. సవి. చాఁబేరుచెట్టు†, వేప†
నింబము. స. వి. వేపచెట్టు†
నింబువు. స. వి. ఒకజాతినిమ్మ†
నికటము. దే. వి. నిగ్గంధము
నికటము. స. వి. సమీపము. విణ. సమీపమైనది, దేశకాలములచే ఆసన్నమైనది
నికము. దే. వి. నిక్కము. క్రి. విణ. యథార్థముగా [లినది
నికరము. దే. విణ. స్తోపముపోఁగా మిగి
నికరము. స. వి. సమూహము, నిధి, న్యాయముగా నిచ్చిన ధనము. విణ. శ్రేష్ఠము
నికర్తనము. స. వి. కోయుఁట
నికర్షణము. స. వి. ఇంటిచెనుకటిచెరడు, ఆటభూమి, గ్రామకంఠము, ఓరిబయటి భూమి
నికష. స. వి. రాపిసులకల్లి
నికషణము. స. వి. ఒరయుఁట
నికషము. స. వి. ఒరగల్లు, ఒరయిక, గీటురాతిపై రాచిన బంగారు మున్నగువానిగీత
నికషాత్మజుఁడు. స. వి. నిర్ఋతి
నికామనము. స. వి. కోరుట. విణ. అధికమైనది. క్రి. విణ. యథేచ్ఛము, చాలినంత
నికామము. స. క్రి. విణ. యథేచ్ఛము
నికాయము. స. పుం. ఇల్లు, చెఱ, స్తోమ, లక్ష్యము, పరమాత్మ [నికాయ్యము
నికాయ్యము. స. వి. గృహము. రూ.
నికారణము. స. వి. వధము, కొల
నికారము. స. వి. వంచన, ధాన్యము స్తోము చేయుఁట. దంతనిష్పీడనవశవలనఁగల్గిన ముఖవికారము లోనగునది, అవమానము, చంపుట, బెదరించుట, అపకారము. విణ. దుష్టము

నికాశము. స. వి. నిశ్చయము, ప్రకాశము. విణ. తుల్యము

నికుంచకము. స. వి. సోల, నీటిప్రబ్బ

నికుంజము. స. వి. పొదరిల్లు, గుహ

నికుంధము. స. వి. దంతిపెట్టు, సేపాలము†

నికుంభుడు. స. వి. కుంభకర్ణునికొడుకు, శివానుచరులలో నొకడు, సుందోప సుందులతండ్రి [నికురంబము

నికురుంబము. స. వి. సమూహము. రూ.

నికృంతనము. స. వి. ఖండనము

నికృతప్రజ్ఞుడు. స. విణ. దుష్టమనస్సు గలవాడు, వంచనయందు నేర్పుగల వాడు

నికృతము. స. విణ. దూఱఁబడినది, వంచింపఁబడినది, లోపుదు చేయఁబడినది, నీచము

నికృతి. స. వి. పెదరమాట, వంచన, లోపుదు, వైక్యము, నిందించుట, భూమి

నికృత్తము. స. విణ. నఱకఁబడినది

నికృష్టము. స. విణ. అధమము, నీచము

నికృష్టుడు. స. విణ. అధముఁడు

నికేతనము. స. వి. ఇల్లు. రూ. నీకేతనము

నికేతము. స. వి. ఇల్లు, గుఱుతు

నికోచకము. స. వి. ఓడుగుచెట్టు

నికోచనము. స. వి. ముకుళించుకొనుట, ముడుఁగుట [సారము

నిక్కచ్చి. దే. వి. నిర్బంధము, సంకటము, నిక్కనీలుగు దే. అ. క్రి. మిక్కిలిగర్వముతో నడచు, నిక్కుచు నడచు

నిక్కపెట్టు. దే. స. క్రి. నిక్కించు

నిక్కము. దే. వి. యథార్థము, సత్య వాక్యము, శాశ్వతత్వము. విణ. యథార్థము, సిద్ధము, సార్థకము

నిక్కలం. దే. వి. కన్నది యనుభవమునకు తెచ్చెడుకల

నిక్కవుడు. త. వి. నిష్కపట్యము

నిక్కవొడుచు. దే. అ. క్రి. నిక్కుచనిలుచు

నిక్కాఁక. దే. వి. మిక్కిలిశాఁక

నిక్కించు. దే. స. క్రి. నిక్కుచటులుచేయఁ

నిక్కిచూచు. దే. స. క్రి. చక్కఁగా చూచు, సోఁకు

నిక్కిడు. దే. అ. క్రి. నిక్కు, పైకిలేచు

నిక్కు. దే. అ. క్రి. నిగుడు, ఉబుకు, గర్వించు, సంతసించు, వ్యాపించు, అతిశయించు, వర్ధిల్లు. వి. గర్వము, ఉన్నతి, విలాసము, బింకము [గలవాఁడు

నిక్కుఁబోతు. దే. విణ. గర్వస్వభావము

నిక్కుడు. దే. వి. ఉన్నతి, గర్వము

నిక్కించు. దే. స. క్రి. నిగుడఁజేసికొను

నిక్కువము. దే. వి. నిక్కము

నిక్కువీనఁబెక్కి. దే. వి. ఉత్తైశ్వర్యము

నిక్వణము. స. వి. వీణమొదలగువానిమ్రోత

నిక్వాణము = నిక్వణము

నిక్షణము. స. వి. ముద్దిడుట, చుంబనము

నిక్షిప్తము. స. విణ. పంపఁబడినది, గరపఁజడినది, ఉంచఁబడినది, ఇల్లడపెట్టఁబడినది

నిక్షేపకుడు. స. విణ. నిక్షేపించువాఁడు

నిక్షేపణము. స. వి. అడుగులు మొదలగువానిని ఉంచుట

నిక్షేపణీయము. స. విణ. విడువఁదగినది, ఉంచఁదగినది, పాతఁదగినది

నిక్షేపము. స. వి. భూమిలో భద్రముగా పూడ్చిపెట్టిన ధనాదికము, నిధి, లోపి చేయుట, శాకట్టు, ఇల్లడ, త్యజించుట, ఉంచుట

నిక్షేపించు. స. స. క్రి. పాఁతు, పూడ్చు, దాఁచు, స్థాపించు, ఉంచు
నిఖననము. స. వి. త్రవ్వుట, పాఁతిపెట్టుట
నిఖర్వము. స. వి. పదివేలకోట్లు
నిఖర్వుఁడు. స. విణ. మిక్కిలిపొట్టివాఁడు
నిఖాతము. స. విణ. త్రవ్వఁబడినది, నాటఁబడినది
నిఖిలము. స. విణ. సర్వము, ఎల్ల, సమస్తము
నిగడము = నిగళము
నిగణము. స. వి. వోమధూమము
నిగదము. స. వి. స్పష్టముగా చెప్పుట, చెప్పుట, శబ్దము, అర్థము తెలియఁజేయు మంత్రాదులుచదువుట. రూ. నిగదనము
నిగదించు. స. స. క్రి. స్పష్టముగా చెప్పు
నిగనిగ. దే. వి. శాంతిసమృద్ధి, మెఱయుంటయం దగు ననుకరణము. విణ. నిగనిగయనుశాంతి కలది
నిగమగోచరుఁడు. స. వి. బ. వ్యస్తవిశేషములు
నిగమనము. స. వి. వేదమునుండి పదము నెత్తిచెప్పుట, అట్లు తెచ్చిన పదము, లోనికి చొచ్చుట
నిగమము. స. వి. వేదము, వేదమునుండి యుద్ధృతవాక్యము, అంగడివాడ, పట్టణము, మార్గము, వాణిజ్యము, వర్తకుల సంఘము, తర్కన్యాయశాస్త్రములు
నిగమించు. స. స. క్రి. తెలుపు, ఘోషించు
నిగముఁడు. స. వి. వణిజుఁడు, చేవారి
నిగరణము. స. వి. మ్రింగుట, కఁతము, తినుట, మఱుఁగుపఱుచుట
నిగరము. దే. విణ. శ్రేష్ఠము, పెద్దది, అల్పము. వి. శాంతివిశేషము, పెళ్లిక
నిగరము. స. వి. మ్రింగుట, తినుట
నిగర్వము. స. వి. గర్వములేమి
నిగర్వి. స. విణ. గర్వములేనివాఁడు
నిగళము. గం.వి. వీఁగుఁగాలిపంకెల, పంకెల
నిగా. హిం. వి. లక్ష్యము, విచారణ, దప్పి. రూ. నిఘా
నిగాదము. స. వి. నిగదము
నిగారము. దే. విణ. శ్రేష్ఠము. వి. శాంతివిశేషము, సొంపు
నిగారము. స. వి. మ్రింగుట, తినుట
నిగాళము. స. వి. గుఱ్ఱపుమెడసమీపపుచోటు
నిగిడారు. దే. అ. క్రి. వ్యాపించు
నిగీర్ణము. స. విణ. మ్రింగఁబడినది, తినఁబడినది, కప్పిపుచ్చఁబడినది
నిగుంధనం. స. వి. (మూటలయొక్క)కూర్పు
నిగడఁజేయు. దే. స. క్రి. వర్ధిలఁజేయు, ప్రయోగించు
నిగడము. దే. వి. అశ్వశిక్షాభేదము
నిగుడారు. దే. అ. క్రి. వ్యాపించు
నిగుడించు. దే. స. క్రి. దీర్ఘముగాఁజేయు, వ్యాపింపఁజేయు, బాణము వేయు, కల్గించు. రూ. నిగిడించు
నిగుడు. దే. అ. క్రి. వ్యాపించు, నిక్కు, చూఁగు, పఱఁగు, విజృంభించు, వేగిరపడు, కదియు, చక్కఁబడు, బయలుదేఱు, ఒప్పు, ప్రవహించు, పరుగెత్తు, మరణించు, అధికమగు, స్వాస్థ్యము నొందు
నిగుడుచు. దే. స. క్రి. నిగుడఁజేయు, ప్రసరింపఁజేయు, వెలువఱించు, ప్రయోగించు, కలిగించు, పెట్టు. రూ. నిగుడ్చు
నిగుడుదెంచు. దే. అ. క్రి. పాదము, కలుగు [నిలుఱు
నిగుఱు. దే. వి. నిష్ఫలమాది భస్మము. రూ.
నిగూఢము. స. విణ. మఱుఁగుపుచ్చినది, రహస్యమైనది.
నిగూహనము. స. వి. మఱుఁగుపుచ్చుట

నిగూహించు. స. సం. క్రి. దాచు [బడినది
నిగృహీతము. సం. విణ. లోబఱచుకొనఁ
నిగృహీతి. స. వి. విరోధము, అడ్డుచుట
నిగ్గడి. దే. విణ. కఠినము [ంచు
నిగ్గారు. దే. ఆ. క్రి. ఊర్ధ్వకృష్టమగు, పరిమ
నిగ్గించు. దే.స.క్రి. నెఱవేర్చు,నిర్వహించు
నిగ్గు. దే.స.క్రి. నిర్వహించు. వి. ఊర్ధ్వకృష్ట కాంతి, వర్ణలేపము, సారము, జిడ్డు, కిరణము, లోపుడుపోగా మిగిలినది
నిగ్రంథనము. సం. వి. చేంపుట
నిగ్రహణము. సం. వి. అడ్డగించుట, అడ్డుచుట, బంధించుట, ఓడించుట, దండించుట. విణ. అడ్డగించునది, అడ్డుచునది
నిగ్రహపడు. మి. అ. క్రి. చిక్కులుపడు
నిగ్రహము. సం. వి. పట్టుకొనుట, దండన, మేర, చికిత్స, లోపాట, చెదరు మాట, మేర, లోబఱచుకొనుట, నెఱ. అడ్డగించుట, అడ్డుచుట
నిగ్రహించు స. సం. క్రి. లోపాడు, నిర్ణత్యముచేయు, అడ్డుచు
నిగ్రాహము. సం. వి. శిక్ష, శాపము
నిఘంటువు. సం. వి. పదపదార్థములను తెలియఁజేసెడు గ్రంథము
నిఘము. సం. వి. చేదురపువస్తువు, పొడుగు పెరల్పు ఎత్తు సమానముగా నుండు వస్తువు
నిఘర్షము. సం. వి. రాపిడి, నూఱుట, పొడుట. రూ. నిఘర్షణము
నిఘసము. సం. వి. భోజనము
నిఘాతము. సం. వి. కొట్టుట, చెల్ల, అనుదాత్తస్వరము
నిఘాతి. సం. వి. ఇనుపముత్తె
నిఘాతిక. సం. వి. ఇనుమును పెట్టికొట్టెడి యినుపముద్ద, దాగలి
నిఘృష్టము. సం.విణ. రాయఁబడినది, నూఱఁబడినది, లోబఱచుకొనఁబడినది
నిఘోషణము. సం. వి. ధ్వని
నిఘ్నము. సం. విణ. అధీనమయినది, అదనమైనది, హెచ్చగుణింపఁబడినది (సంఖ్య) [వైనవాఁడు
నిఘ్నుఁడు. సం. విణ. ఆధీనుఁడు, లోఁకు
నిచయము. సం.వి. సమూహము, నిశ్చయము
నిచితము. సం. విణ. పఱపఁబడినది, కప్పఁబడినది, నిండింపఁబడినది, కుప్పవేయఁబడినది
నిచులము. సం. వి. ఎల్లగన్నేరు†, కప్పుదుప్పటి, తినఁబడినపట్టీ, గవుసెన
నిచోలిక. సం. వి. రవిక. రూ. నిచోలకము
నిచోళము. సం. వి. గవుసెన, కప్పుదుప్పటి, స్త్రీలమేలిముసుగు
నిచ్చెన. త. వి. పైకెక్కఁదగినసాధనము, కాపు, నిశ్రేణి
నిచ్చెనపంజు. దే. వి. కరదీపికాభేదము, నిచ్చెనవలె నుండు దీపములపంక్తి
నిచ్ఛేదము స. వి. కోసివేయుట
నిచ్చ. దే. అవ్య. సదా, ప్రత్యహము. రూ. నిచ్చలు
నిచ్చెచావు. ద్వ. వి. నిత్యమరణము
నిచ్చెనిచ్చెలు. త. అవ్య. ఎల్లపుడు, ప్రతిదినము
నిచ్చెయము. త. వి. నిశ్చయము
నిచ్చెలము. త. వి. నిశ్చయము. విణ. నిశ్చలము, నిర్దోషము, నిష్కపటము, నిరంతరము, యథార్థము
నిచ్చెలు. త. వి. నిశ్చయము. అవ్య. ఎల్లప్పుడు. రూ. నిచ్చె
నిజ. సం. వి. నెత్తెలి, మిత్రురాలు

నిజము. స. వి. స్వభావము విణ. తనది, శాశ్వతమైనది, సహజము [మైనది
నిజాయతీ. గ్రా. విణ. న్యాయమైనది, సత్య
నిజుఁడు. స. వి. సఖుఁడు, చెలికాఁడు
నిజేకురి. దే. విణ. సత్యశీలుఁడు
నిజేము. త. వి. సత్యవచనము, నిశ్చయము. విణ. సత్యము
నిజోము. దే. వి. ఒకానొకమహమ్మదీయ ప్రభువు (లోలుక సంజ్ఞావాచకమై క్రమముగా సామాన్యవాచకమయినది)
నిస్తోగి. త. వి. మంత్రి, నిదోగి
నిటనిటనగు దే. అ. క్రి. కన్నులు లేలగిలు
నిటలకటము. స. వి. నిటలము
నిటలము. స. వి నుదురు
నిటలాక్షుఁడు. స. వి. శివుఁడు
నిటాలము. స. వి. నిటలము
నిట్ట. దే. వి. స్థానము, ప్రవాహము, స్తంభము, ఎత్తు, పొంగు, నిక్కు. విణ. నిక్కినది, సటయైనది, పొడవైనది, స్థిరము [సరిగానిలుచే
నిట్టకనిలుచే. దే. అ. క్రి. నిట్టనిలుచే,
నిట్టకనిలువు. దే. వి. నిటనిలువు
నిట్టగ్రమ్మ. దే. అ. క్రి. నిట్టవొడుచే
నిట్టతొలఁకు. దే. అ. క్రి. పెల్లివిరియు
నిట్టదొట్టు. దే. అ. క్రి. పెల్లివిరియు
నిట్టద్రోచు. దే. అ. క్రి. ఉప్పొంగు. రూ. నిట్టలుద్రోచు
నిట్టనిలుచే. దే. అ. క్రి. సరిగానిలుచే
నిట్టనిలఁచేఁడు. దే. అ. క్రి. సరిగా నిలుచేఁడు
నిట్టపంట. దే. క్రి. విణ. నిష్కారణముగ
నిట్టరాడు. దే. వి. దూలములేని యింటి నడిమిపొడుపు కంబము, ఆలయాధార స్తంభము. రూ. నిట్రాడు
నిట్టలము. దే. విణ. ఆధిక్యము, నిశ్చయము. వి. నిలుకడ
నిట్టలుద్రోయు. దే. అ. క్రి. అతిశయించు
నిట్టలుపొడుచు. దే. అ క్రి. ఉప్పొంగు, పెల్లివిరియు
నిట్టవొమచే. దే. అ. క్రి. ఉప్పొంగు, రోమాంచితమగు. రూ. నిట్టపొడుచు
నిట్టు. దే. వి. ఉపవాసము, దప్పి, తొమము. విణ. శుష్కము
నిట్టుక్కి. దే. వి బాలక్రీడావిశేషము
నిట్టుపవాసము మి. వి. శుష్కోపవాసము
నిట్టుపాసము. మి. వి. శుష్కోపవాసము
నిట్టూరుచే. దే అ. క్రి. నిట్టూరుపువిడుచు
నిట్టూరుపు. దే. వి దీర్ఘనిశ్వాసము
నిట్టూర్చు = నిట్టూరుచే
నిట్టూర్పు = నిట్టూరుపు [దెముక
నిట్టెమ్ము. దే. వి. పెన్నెముక, పొడుగైన
నిట్ర. దే. వి. నిలువు. రూ. నిట్రము
నిట్రపడు ద్వ. అ. క్రి. నిలుచు, నిక్కు
నిట్రాయి దే. వి. కొ. నిట్టరాడు
నిట్రాడు. దే. వి. పొడువుకొయ్య
నిట్రించు. దే. స. క్రి. నిలువుగా నుంచు, నిక్కించు
నిట్రిల్లు. దే. అ. క్రి. ఉపవాసముండు
నిట్రు. దే. వి. ఉపవాసము. విణ. శుష్కము
నిట్రుపాసము. దే. వి. శుష్కోపవాసము
నిడి. దే. విణ. నిడివిశబ్దములో అంత్యవర్ణ ముతోపాపగా మిగిలిన రూపము
నిడివి. దే. విణ. దీర్ఘము. వి. దైర్ఘ్యము
నిడు. దే. విణ. నిడుపైన. రూ. నిడుద
నిడుచేను. దే. అ. క్రి. చేను, దీర్ఘముగు
నిడుప. దే. విణ. దీర్ఘము, ద్విమాత్రస్వర సంజ్ఞ
నిడుదలు. దే. వి. బ. దీర్ఘాచ్చులు

నిడుదవెన్న. దే.వి. సర్పము, దీర్ఘకృష్ణము
నిడుపడు. దే. వి. సర్పము
నిడుపఱమ్ములు. దే. వి. గడపపై నిడుప్రక్క-లనుండు నిలువులు [రైనది
నిడుపు. దే. వి. నిడివి, నిఱవు. విణ నిడి
నిడుబాట. ద్వ. వి. పెద్దత్రోవ
నిడుము స్తై. దే. వి. తుంగ †
నిడువాలు. దే. వి. నిడుపైనది
నిడువెండ్రుక. దే. వి. రోమాంచము
నిడువెండ్రుకవెట్టు. దే. అ. క్రి. నిక్క-బొడుచుకొను
నిడుసు. దే. వి. చదువులలో దీర్ఘములతో గూడిన పెద్దధ్వని
నిడూర్పు. దే. వి. = నిట్టూర్పు
నిడ్డ. దే. వి. దెబ్బ. ఆడుపు
నితంబము. స. వి. పిఱుఁదు, మొల, కొండ [డుది, స్త్రీ
నితంబవతి. స. విణ. గొప్పపిఱుఁదుగల ఆఁ
నితంబిని = నితంబవతి [డవది
నికలము. స. వి. ఆధోలోకములలోమూఁ
నికాంకము. స. క్రి. విణ. అధికము, గొ ప్పది, ఎడతెగనిది
నిత్తెమల్లె. క. వి. మల్లికావిశేషము. రూ. నిత్యమల్లి, నిత్యమల్లిక
నిత్తెము. క. ఇణ శాశ్వతము
నిత్యకర్మము. స. వి. చేయనియెడల ప్రత్య వాయము గలిగించు శాస్త్రవిహితమగు కర్మము (స్నానము సంధ్య మొ॥), ఎప్పుడును చేయఁదగుపని
నిత్యపడి. మి వి. నిత్యము నియమముగా నీయఁబడినది, దినపడి
నిత్యప్రలయము. స. వి. నిత్య
నిత్యము. స. క్రి. విణ. ఎల్లప్పుడు, ఎడ తెగనిది, ప్రతిదినము, శాశ్వతము. విణ. ఎడతెగనిది, చేయనియెడల ప్రత్య వాయముగలిగించుచు విధివాక్యముచే బోధింపఁబడునది, శాశ్వతము, అవశ్య కము. వి. సముద్రము
నిత్యసమాసము. స. వి. శాకపార్థివాదిసమా సములలో నిత్యసమాసమని చెప్పఁబడునది, అనిత్యసమాసము. ఉదా. కుంభకారుఁడు, వ్యాఘ్రుఁడు
నిత్యుఁడు. స. వి. దేవుఁడు
నిదర్శనము. స. వి. దృష్టాంతము, ఒకయర్థా లంకారము, రుజువు
నిదర్శించు. స. స. క్రి. నమ్ము, విశ్వసించు, నిశ్చయించు. రూ. నిదర్శన
నిదాఘము. స. వి. వేసఁగి, వేఁడిమి, వెచ్చట
నిదానము. శ. వి. ఆత్రపడకవిచారించుట, ఓపిక
నిదానము. స. వి. ఆదికారణము, పెయ్య పలుపు, రోగనిర్ణయము
నిదానించు. క. అ. క్రి. ఆత్రపడకవిచా రించు, నిశ్చయించు. స. అ. క్రి. పరి శీలించు [లఁడినది
నిదిగ్ధము. స. విణ. పెంపఁబడినది, పూయఁ
నిదిగ్ధిక. స. వి. వాతము వెట్టు †, జలగ
నిదిధ్యాసనము. స. వి. మఱిమఱితలఁచుట, నిరంతరధ్యాసము
నిదిధ్యాసము. స. వి. తదేకధ్యానము, మఱి మఱి తలఁచుట [పించుచున్న
నిద్రాళ్. స. శక్ర. చూపుచున్న, ఆక్షా
నిదిష్టము. స. విణ. చూపఁబడినది, ఆక్షా పింపఁబడినది
నిదురు. క. వి. నిద్ర
నిదురతెలియు. ద్వ. అ. క్రి. వేలుకాంచు

నిదురపుచ్చు. ద్వ. స. క్రి. నిద్రింపఁ జేయు

నిదురపోతు. ద్వ. విణ. నిదురపోవు స్వభావముకలవాఁడు, నిద్రాళువు. రూ. నిద్దురపోతు

నిదురవోవు. ద్వ. అ. క్రి. నిదురించు

నిదరించు. త. అ. క్రి. నిద్రించు

నిదేశము. న. వి. ఆజ్ఞ, పనుపు, చెప్పుట, కనఁబఱచుట, నిర్ధారణము, సమీపము

నిదేశి. స. విణ. చూపువాఁడు, ఆజ్ఞాపించువాఁడు

నిదేశించు. స. స. క్రి. ఆజ్ఞాపించు

నిదేశ్యము. స. విణ. ఆజ్ఞాపింపఁదగినది

నిదేష్ట. స. విణ. ఆజ్ఞాపించువాఁడు, చూపువాఁడు

నిద్దము. త. వి. నునుపుగలది, స్నేహముగలది, దట్టము, ప్రకాశముగలది

నిద్దా. త. విణ. నునుపుగలది, ప్రేమగలది, అధికము, శ్రేష్ఠము

నిద్దానంకి. దే. వి. చాటు

నిద్దుర. త. వి. నిద్ర. రూ. నిదుర

నిద్దురపుచ్చు = నిదురపుచ్చు

నిద్దురపోతు. ద్వ. విణ. నిదురపోతు

నిద్దురలేనట్టి పెద్దలు. దే. వి. బ. దేవతలు

నిద్దురవోవు. ద్వ. అ. క్రి. నిదురవోవు

నిద్ర. స. వి. నిదుర, నిద్రమత్తు, తూర్కా, కునికిపాటు [నట్టుచేయు

నిద్రపుచ్చు. మిం. స. క్రి. నిద్రపోవు

నిద్రపోవు. మిం. అ. క్రి. నిద్రచేయు

నిద్రముంత. మిం. వి. నిద్రమత్తు

నిద్రమత్తు. మిం. వి. కునికిపాటు

నిద్రలేపు. మిం. స. క్రి. మేలుకొలుపు

నిద్రాణము. న. విణ. నిదురించునది, మతు లించునది

నిద్రాణుఁడు. స. విణ. నిదురపోతు, సోమరి

నిద్రాళువు = నిద్రాణుఁడు

నిద్రించు. స. అ. క్రి. నిద్రపోవు

నిద్రితుఁడు. స. భణ. నిద్రపోయినవాఁడు

నిద్రిల్లు. స. అ. క్రి. నిద్రించు. రూ. నిద్రిలు

నిధనత. న. వి. దారిద్ర్యము [సమాప్తి

నిధనము. స. వి. కులము, చావు, చేటు, నిధుఁడు. స. విణ. బీద, నిర్ధనుఁడు

నిధానము. గ. వి. ఊఁచేట, పాఁతఱి, నిధి, పడిలపఱచుట, ఆధారము

నిధి. స. వి. పాఁతఱి, పూడ్చియుంచిన ధనము, నిక్షేపము, స్థానము, బొక్కసము, సముద్రము. రూ. నిధినిక్షేపము

నిధీశుఁడు. స. వి. కుబేరుఁడు

నిధువనము. స. విణ. కలయిక, పడఁకు, సంభోగము [కలఁపఁబడినది

నిధ్యాతము. స. విణ. ధ్యానింపఁబడినది, నిధ్యానము. స. వి. దర్శనము, చూపు

నిధ్యానించు. స. స. క్రి. చూచు

నిధ్వానము. స. వి. ధ్వనము, శబ్దము

నినదము. స. వి. ధ్వని, ప్రేరేత

నినదించు. స. అ. క్రి. ధ్వనిచేయు

నినయనము. స. వి. ఆచరణము, పోయుట, కడపుట, సిద్ధింపఁజేయుట

నినర్దిమ. న. వి. శాట్యముచేయవలెనను నిచ్ఛ

నినాదము = నినదము [వది

నినాది. స. భణ. ధ్వనించునది, వాయించు

నినీమ. న. వి. లేకొనిపోవలె ననునిచ్ఛ

నినుచు. దే. స. క్రి. నించు, నిండించుకొను, ఉంచు, వ్యాపింపఁజేయు, పాటు. అ. క్రి. అతిశయించు

నినుపారు. దే. అ. క్రి. పూర్ణముగు, అధికముగు, వ్యాపించు, చిప్పిలు

నిసుపు. దే. న. క్రి. నింపు, నిండించు. వి. వెల్లువ, జలపూరము. విణ. మనోజ్ఞము, సమృద్ధము [(పద్యము)

నిస్సృక్తము. సం. విణ. అప్పగింపఁబడినది

నిన్న. దే. వి. ౌ. కడఁచినదినము

నిపతమా. సం. వి. పాతముచేదువుట. రూ. నిపతనము.

నిపతనము. సం. వి. క్రిందఁబడుట, పతు పత్యాదులు క్రిందికి వచ్చుట

నిపతించే. సం. స. క్రి. నిపాతముచేయు, పడఁగొట్టు

నిఃత్యం. సం. వి. యుద్ధభూమి, జాఱునేల

నిపము. స వి. కుండ, కలశము, కడిమి†

నిపాతము సం. వి. నిపతము, పాతముచేదు వుట

నిపాతకము. సం. వి. పాపము. విణ. క్రిందికి త్రోయఁబడి

నిపాతనము. సం. వి. దిగద్రొబ్బుట, చంపుట, సూత్రమునకు వ్యతిరేకముగా శబ్దరూపమును విధించుట, పదములు మొదలగునవి క్రిందికివచ్చుట. విణ. పడఁద్రోయఁబడి, చంపుబడి

నిపాతము. సం. వి. పడుట, ఆవ్యయము, క్రిందికివచ్చుట, మీఁదికి దుముకుట, చావు, అప్రయత్నము, సూత్రములకు వ్యతిరేకముగా విధించినశబ్దము. విణ. పడఁగొట్టఁబడినది

నిపాతించే. సం. స. క్రి. పడఁద్రోయు

నిపాతితము. సం. వి. చాఁచఁబడినది, పడఁద్రోయఁబడినది, చంపఁబడినది

నిపానము సం. వి. పశువులు నీట్లు త్రాగుటకై విర్వఱచిన తొట్టి, జలాశయము, నిశ్శేషముగా త్రాగుట

నిపీడనము. సం. వి. గట్టిగాపిడుచుట, మిక్కిలి బాధించుట

నిపీడితము. సం. విణ. పిండఁబడినది, మిక్కిలి బాధింపఁబడినది, గట్టిగా అదుమఁబడినది

నిపీతము. సం. విణ. త్రాగఁబడినది

నిపుణము. స. విణ. నేర్పు, సమర్థము

నిపుణుఁడు. స. విణ. నేర్పరి, కుశలుఁడు

నిప్పచ్చే. దే. వి. నాశము

నిప్పట్టు = నిప్పటి

నిప్పస్తు. దే. వి. శుష్కోపవాసము

నిప్ప. దే. వి. అగ్ని, నిప్పకణము

నిప్పక = నిప్ప

నిప్పదిండి. దే. వి. ఉప్పుపటి, అగ్నిపటి

నిప్పపుల్ల. దే. వి. అగ్గిపుల్ల

నిప్పోటము. దే. వి. (చదువులలో) త్వర

నిబంధ. స. విణ. గ్రంథకర్త, బంధించువాఁడు

నిబంధకుఁడు = నిబంధ

నిబంధన. స వి. పేర్వాటు, బంధము, హేతువు, ఇండ్లబావులునిర్మించుట, అడ్డగించుట, సంకెల, ప్రేపు, స్థానము, గ్రంథము, రచన, సంబంధము, వ్యాఖ్యానము విణ. తూర్పఁబడ్డది. రూ. నిబంధనము

నిబంధము. సం. వి. మలమూత్రబంధము, వర్షాశనము మొదలైనది, గృహకూపాదులనిర్మించుట, రచించుట, గ్రంథము, అడ్డగించుట, సంకెల, పేర్వాటు, ఆధారము, హేతువు

నిబంధించే. సం. క్రి. బంధించే, అడ్డగించు, తూర్చు, రచించు .

నిబద్ది. త. వి. నిజము, సత్యము [చేయు

నిబద్దించే. త. స. క్రి. నిజపఱచు, రుజువు

నిబద్ధిలించే=నిబద్ధించు
నిబద్ధము. స. స. క్రి. సంధించు
నిబద్ధము. స. విణ. బంధింపఁబడినది, అడ్డ గింపఁబడినది, రచింపఁబడినది, ఖచితము
నిబర్హణము. స. వి. వధము, చేంపుట. విణ. చంపునది
నిబర్హితము. స. విణ. చేంపఁబడినది [గట్టిది
నిబిడము. గు. విణ. సాంద్రము, దట్టము,
నిబిడీకరించు. స. అ. క్రి. దట్టముచేయు
నిబిడీకృతము. స. విణ. దట్టముగా చేయఁ బడినది
నిబిరీసము. సు. విణ. నిబిడము
నిబోధనము. స. వి. చూపు, ఆలోకనము
నిబ్బద్ది. త. వి. నిబద్ది
నిబ్బరము. గ. వి. ఆశ్వగతివిశేషము, ఆధి క్యము, ఔన్నత్యము, సవారిమోయు వారు మిట్టపల్లములంగూర్చి చేయు హెచ్చరిక, ధైర్యము, పారవశ్యము, తదేకాగ్రత, సూటి. విణ. అధికము, స్థైర్యము, ఉన్నతము, లీష్టము, స్పష్టము, దిట్టరి
నిబ్బరించు. త. అ. క్రి. అతిశయించు నిదానించు
నిబ్బరికము. దే. వి. కరుణ, నిబ్బరము
నిబ్బరికించు. త. అ. క్రి. ఉబ్బాంగు, కరుణించు, ఆలోచించు
నిభము. సం. వి. సెపము, ప్రకాశము. విణ సమానము, మిక్కిలి ప్రకాశించునది
నిభాయించు. దే. అ. క్రి. కాపు
నిభృతము. స. విణ. తీర్చబడినది, తగ్గి నది, నిండినది, రహస్యమైనది, సెమ్మది, స్థిరము, వినయముకలది. వి. అడఁపు, వినయము
నిభృతుఁడు. సం.విణ. తీర్చఁబడినవాఁడు,నిట్ట
నిమంత్రణము. స. వి. శ్రాద్ధభోజనాదుల యందు తగినవారిని నియమించుట
నిమంత్రించు. స. స. క్రి. శ్రాద్ధభోజనా దులయందు తగినవారిని నియమించు, యజ్ఞాదులకు ఆహ్వానించు
నిమంత్రిత. స. విణ. నిమంత్రించువాఁడు
నిమంత్రితుఁడు. స. విణ. నిమంత్రించు బడినవాఁడు [అణఁగినవాఁడు
నిమగ్నుఁడు. స. విణ. మునిగినవాఁడు,
నిమజ్జనము. గ. వి. స్నానము
నిమటాయి. దే వి. ఒకవిధముగు తీఁగ
నిమయము. స. వి. వస్తువుల మాఱుపు, వినిమయము
నిమవఁడు. దే. వి ఆశ్వవిశేషము
నిమాజే. హిం. వి. ప్రార్థన, పూజ. రూ. సమాజే
నిమానము. స. వి. వెల
నిమితకాఁడు. దే. వి. బరువుమోసెడు పని వాఁడు,యుద్ధమునకు నియోగింపఁబడిన వాఁడు, బాణాశాలవలన జీవించువాఁడు
నిమిత్తము. క. వి. నియమించేట,ఏర్పాటు
నిమిత్తము. సు. వి. కారణము, శకునము, గుఱుతు, లక్ష్యము, ఉద్దేశము, చెప్పుల యందు చేయుం చు బలము
నిమిత్తవిదుఁడు. స. వి. జోస్యుఁడు
నిమిత్తి. సం. విణ. నిమిత్తము గలది
నిమీల. సు వి. కనుమూయుట, నిద్ర, వ్యాజము, తునికిపాటు
నిమీలనము. స. వి. తెప్పచేయుట, తెప్ప చేయునంతకాలము, మఁకుళించుట
నిమీలల్. స. శత్ర. మూయుచున్న, మఁకుళించుచున్న [పూర్ణగ్రహణము
నిమీలనము. సు వి కనుమూయుట,చొప్పు,

నిమీలిక. సం. వి. నిమీల

నిమ్మకళ్ళు. దే వి. క్రైలంచేసిన కళ్లమునం దలి యదుగుధాన్యము, కొఱంత

నిమ్ముకు. దే. స. క్రి. స్త్యస్యానమాచేయు, కుమచే, వెదకు

నిమురు. దే. స. క్రి. శరీరమును వాత్స ల్యముతో అల్లన తడవు, చేతితో శరీర మును దువ్వు, ఆవరించు

నిమురుకొను. దే. అ. క్రి. ఆవృతమగు. స. క్రి. తడవుకొను

నిమిషము. త వి. నిమిషము, తెప్పపాటు, తెప్పపాటుకాలము

నిమేయము. సం. వి. వినిమయము. విణ. వినిమయముచేయదగినది

నిమేషము. సం.వి. నిమిషము, కనుమూయంట

నిమ్న. సం. వి. కల్లమునకుపాఱునది - నది

నిమ్నజాతి. స. వి. దీనదశలోనుండుజాతి

నిమ్నము. స. విణ. లోతు, గభీరము, నీచము. వి. పల్లము

నిమ్నోన్నతము. సం. విణ. ఎత్తుపల్లములు

నిమ్మ. దే. వి. జంబీరవృక్షము†

నిమ్మళము. త. విణ. నిశ్చింతము, స్వస్థము, మందము. వి. నిమ్మళింకత, స్వాస్థ్యము

నిమ్మళించు త. అ. క్రి. నిశ్చింతమగు, స్వస్థ మగు, ఉపశమించు [విశేషణా.

నిమ్ము. దే. వి. కొమ్ము మున్నగువాని ధ్వని

నిమ్ముకి. సం. వి. క్రుంకుట, అస్తమయము

నిమ్లోచము = నిమ్ముకి

నియంత. సం. వి. లేనుదడపువాడు, భరమే శ్వరుడు. విణ. నడపువాడు, రక్ష కుడు, దండించువాడు, ఆజ్ఞాపించు వాడు

నియంతవ్యుడు. సం. విణ. ఆడ్డగింపదగిన వాడు, ఆజ్ఞాపింపదగినవాడు

నియంత్రణం. సం. వి. ఆడ్డగింత, ఆజ్ఞాపిం చుట, నిర్వహించుట

నియంత్రితము. సం. విణ. ఆడ్డగింపబడినది, ఆజ్ఞాపింపబడినది

నియతము. సం. విణ. నియమముగలది, నిత్య మైనది, కట్టుబడినది, నిగ్రహింపబడి నది, అనివార్యము

నియతి. సం. వి. నియమము, భాగ్యము, ఇంద్రియనిగ్రహము, దుర్గాదేవి

నియమనము. సం. వి. నియమించుట, వీర్పాటు, శిక్షించుట [ఒడంబడిక

నియమపత్రము. సం. వి. వ్రాతమూలకము

నియమము. సం. వి. వీర్పాటు, కట్టు, ప్రతిజ్ఞ, పనుపు, ఆడఁచేట, ఆజ్ఞ, నిశ్చయము, వ్రతనిష్ఠ [చున్నస్త్రీ

నియమవతి. సం. వి. ప్రతినెలపు మట్టుగ

నియమించుకొను. సం. స. క్రి. వీర్పాటు చేసికొను [పెట్టు, వీర్పఱుచు

నియమించు. స సం. క్రి. ఆజ్ఞాపించు, ఆడ్డ

నియమితము. సం. విణ. నియమింపబడినది, కట్టబడినది, శిక్షింపబడినది

నియమ్యము. సం. విణ. నియమింపదగినది

నియాతనము. సం. వి. దిగద్రొబ్బుట

నియామకము. సం. వి. నిశ్చయము,వీర్పాటు

నియామకుడు. సం. విణ. నియమించు వాడు, శిక్షించువాడు, నిగ్రహించు వాడు, నిర్దేశించువాడు. వి కీడ చేయ్కానం త్రిప్పెడివాడు, యజమా నుడు, సారథి

నియామము. సం. వి. నియమము, నిర్బంధము

నియుక్తి. సం. వి. ఆజ్ఞ, నియామకము

నియుక్తుడు. సం.విణ. ప్రేరింపబడినవాడు, నియోగింపబడినవాడు

నియుతము. సం. వి. లక్ష, దశలక్ష

నియుంద్ధము. స. వి. బాహుయుద్ధము
నియోక్త. స. విణ. నియోగించేవాడు
నియోక్తవ్యము. స.విణ. నియోగింపదగినది
నియోగజుడు. స. వి. భృత్యుడు
నియోగము. స. వి. ఆజ్ఞ, పనుపు, అధికారమందు నియమించుట, ప్రేరణ, నిశ్చయము, పుత్రులులేని విధవను దేవరుని వలననో సపిండునివలననో పుత్రుని పడయంటకైనియమించుట, పంజనము
నియోగి. స. విణ. నియోగముకలవాడు, నియోగ్యుడు, ఒకతెగ బ్రాహ్మణుడు, పురోహితుడు
నియోగించు. స. స. క్రి. ఆజ్ఞాపించు, ఒక పనిలోపెట్టు, కోరు [వాడు
నియోగ్యుడు. స. విణ. నియోగింపదగిన
నియోజకుడు. స. విణ. ఆజ్ఞాపించేవాడు
నియోజనము. స. వి. ఆజ్ఞాపనము, పనుపు, ప్రేరించుట
నియోజించు. స. స. క్రి. లగ్నముచేయు
నియోజితము. స. విణ. ఆజ్ఞాపింపబడినది
నియోజ్యుడు. స. వి. భృత్యుడు
నియోద్ధ. స. వి. బాహుయుద్ధముచేయువాడు. రూ. నియోధకుడు
నియోగి. త. వి. మంత్రి, ఒకతెగబ్రాహ్మణుడు, ఒకతెఱగు భృత్యుడు
నిరంకుశ. స. వి. జిలిబిలికపుష్పము†
నిరంకుశము. స. విణ. కాటుకలేనిది, దోషములేనిది. వి. యజ్ఞార్థపశుహింసాదోషము
నిరంజనుడు. స. వి. పరమాత్మ, శివుడు
నిరంతరము. స. విణ. దట్టము, ఎడతెరవిది, సాంద్రము, మఱుగులేనిది, అఖిన్నము
నిరంతరాయము. స. విణ. అడ్డులేనిది
నిరంశము. స. విణ. పూర్ణము, భాగములేనిది
నిరహంకారుడు. స. విణ. చేదువలేనివాడు
నిరహఃశేఖ. స. వి. భూమధ్యరేఖ
నిరతము. స. విణ. మిక్కిలి ఆసక్తికొన్నది, అవిచ్ఛిన్నము, స్థిరము. క్రి. విణ. ఎల్లపుడు
నిరతి. స. వి. మిక్కిలి ఆసక్తి
నిరతిశయము. స. విణ. సాటిలేనిది, నికుష్టమైనది [దోషములేనిది
నిరవద్యము. స. వి. నాశములేనిది,
నిరపరాధుడు. స. విణ. అపరాధములేనివాడు
నిరపాయము. స. విణ. అపాయములేనిది
నిరపేక్ష. స. వి. కోరికలేమి
నిరపేక్షము. స. విణ. ఆపేక్షలేనిది, ప్రయోజనములేనిది
నిరప్పణ. క. విణ. ఆటుకములేనిది
నిరయము. స. వి. దుర్గతి, నరకము
నిరర్గళము. స. విణ. అడ్డములేనిది, గడియలేనిది. క్రి. విణ. యథేచ్ఛగా
నిరర్థకము. స. విణ. ప్రయోజనములేనిది, అర్థములేనిది
నిరర్థము. స. విణ. ధనములేనిది, అర్థములేనిది, ప్రయోజనములేనిది
నిరవగ్రహుడు. స. విణ. అడ్డపాటులేనివాడు, స్వతంత్రుడు
నిరవద్యము. వి. స. వి. ఆక్షేపణలేనిది
నిరవద్యుడు. స. విణ. దోషములేనివాడు, నిందలేనివాడు
నిరవధి. స. విణ. హద్దులేనిది
నిరవము. స. విణ. ధ్వనిలేనిది
నిరవశేషిక. స. వి. మొత్తము, కంచె
నిరవధికము. స. వి. మేరలేనిది
నిరశనము. స. వి. ఆహారములేకయుండుట
నిరసనము. స. వి. తిరస్కారము, ఆక్షేపము, ఉమిసుట, వెడలగొట్టుట

నిరవధి. స. విణ. రహితము, చివ్వడి
నిరసించు. స. స. క్రి. తిరస్కరించు, విడుచు, పోగొట్టు, జయించు, చంపు
నిరస్తము. స. విణ. తిరస్కరింపబడినది, త్రోయబడినది, పోగొట్టబడినది. వి. త్రోసివేయుట, ఉమియుట, విసరుట
నిరహంకారము. స. వి. అహంకారములేమి
నిరాకరణము. స. వి. తిరస్కారము
నిరాకరించు. స. స. క్రి. తిరస్కరించు, అలక్ష్యముచేయు
నిరాకరిష్ణువు. స. విణ. తిరస్కరించువాడు
నిరాకారము. స. వి. తిరస్కారము, ఆకాశము, నింద. విణ. ఆకారములేని, పిలుపులేనిది, వికృతరూపము గలది
నిరాకారుడు. స. విణ. ఆకారములేనివాడు, పరమాత్ముడు, విష్ణువు, శివుడు
నిరాకులము. స. విణ. మిక్కిలి కలతనొందినది, మిక్కిలి వ్యాప్తమైనది, స్వస్థము
నిరాకృతము. స. వి. న్యాయము చేత త్రోయబడినది
నిరాకృతి. స. వి. తిరస్కారము. విణ. రూపములేనివాడు, వేదము చెడువనివాడు
నిరాక్రియ. స. వి. నిరాకరణము
నిరాక్షేపము స. విణ. ఆక్షేపములేనిది
నిరాఘాటము. స విణ. కొలదిలేని, మేరలేనిది, అడ్డులేనిది, చెడగనిది
నిరాతంకము. స. విణ. భయములేనిది, వ్యాధిలేనిది
నిరాతప స. వి. రాత్రి
నిరాదరణ. స. వి. నిర్లక్ష్యము
నిరాదేశము. స. వి. ఋణవిముక్తి
నిరాధారుడు. స. విణ. జీవనాధారములేనివాడు
నిరానందం. మి. గ్రా. వి. ఆనందము, లేపోని నిండం. రూ. నీరానంద
నిరాబాధము. స. విణ. బాధలేనిది, దుఃఖములేనిది, అడ్డులేనిది
నిరాబారి. త. వి. ముని
నిరామయము. స. వి. రోగములేమి, ఆరోగ్యము. అడవిమేఁక. విణ. రోగములేనిది, దోషములేనిది
నిరామిషము. స. విణ. మాంసరహితమైనది
నిరాయాసము. స. విణ. ఆయాసములేనిది
నిరాయుధము. స. విణ. ఆయుధములేనిది
నిరాలంబము. స. విణ. అవలంబములేనిది, స్వతంత్రము
నిరాశ. స. వి. నిస్పృహ
నిరాశము. స. విణ. ఆశలేనిది
నిరాశ్రయుడు. స. విణ. ఆశ్రయములేనివాడు
నిరాసకము. స. విణ. నిరసించునది
నిరాసనము స. వి. నిరసనము
నిరాసము. స. విణ. నశింపఁజేయునది
నిరాసీలు. దే. వి. బ. వస్త్రవిశేషము
నిరాస్పదము. స. వి. ఆధారములేనిది
నిరాస్వాదము. స. విణ. అనుభవములేనిది, రుచిలేనిది [వి ఉపవాసము
నిరాహారము. స. విణ. ఆహారములేనిది.
నిరాశుడు. స. విణ. ప్రతిబంధము లేనివాడు
నిరీక్షణము. స. వి. దర్శనము, చూపు, వెదకుట, తలచుట, మర్యాద, తోరికరూ. నిరీక్ష, నిరీక్షణ
నిరీక్షించు. స. స. క్రి. దర్శించు, వెదకు, ఎదురుచూచు, భావించు
నిరీక్షితము. స. విణ. చూడఁబడినది, ఎదురు చూడఁబడినది

నిరీక్షణము. స. వి. వీడిపోలేనిశ్రాగలి, గొడగ [చేష్టలేమి
నిరీహ. స. వి. కోరికలేమి, యత్నములేమి,
నిరు. క. అవ్య. గతార్థకము
నిరుంధత్. స. శత్ర. నిరోధించుచున్న
నిరుకడము. దే. వి. ఒకానొకచెట్టు
నిరుకళము. త. విణ. నిరర్థకము [పెల
నిరుకు. దే. వి. నిర్ణయము, నిర్ణయముచేసిన
నిరుక్తము. స. విణ. చెప్పబడినది. వి. ఒక వేదాంగము, పదముల అవయవార్థ వివరణము
నిరుక్తి. స. వి. అర్థనిర్వచనము, ఒక యలంకారము, వేదాంగములలో నొకటి
నిరుక్తికము. స. విణ. వాక్చాతుర్యమైనది
నిరుడిమావియావు. దే. వి. ఒకతూరి యీనివ అవు, గృష్టి
నిరుడు. దే. వి. చె. కడచినసంవత్సరము
నిరుతి. క. వి. నైరృతి [వాడు
నిరుత్తరుడు. స. విణ. ఉత్తరముచెప్పలేని
నిరుత్సాహము. స. విణ. నిర్వ్యాపారము, ఒళ్లువంగనిది, ఉత్సాహములేనిది
నిరుద్యోగము. స. వి. ఉద్యోగములేమి
నిరుద్ధము. స. విణ. నిరోధింపబడినది
నిరుపద్రవము. స. విణ. ఉపద్రవములేనిది, బాధలేనిది
నిరుపమము. స. విణ. ఉపమలేనిది
నిరుపమానము. స. విణ. పోల్చదగనిది, సాటిలేనిది [ఉపద్రవములేనిది
నిరుపహాసము. స. విణ. కొట్టబడనిది,
నిరుపహతి. స. విణ నిర్బాధకమైనది
నిరుపాధి. స. వి. బాధలేమి, వోయి
నిరుపాధికము. స. విణ. నిశ్చేష్టకము
నిరూఢము. స. విణ. ప్రసిద్ధికెక్కినది, సంకేతసిద్ధము, పెండ్లియాడబడనిది

నిరూఢి. స. వి. ప్రసిద్ధి, నేర్పు
నిరూపకుడు. స. విణ. నిరూపించువాడు
నిరూపణము. స. వి. ఆరయిక, చోద్యు, నిర్వచించుట, శాస్త్రాణ. రూ. నిరూపణ
నిరూపించు. స. స. క్రి. నిరూపణము చేయు, తెలిసికొను, చూచు, నిర్వచించు, అభినయించు
నిరూపితము. స. విణ. నిరూపింపబడినది
నిరూప్యము. స. విణ. నిరూపింపదగినది
నిరూహము. స. వి. ముగిసినవాక్యము. విణ. ఊహలేనిది, నిశ్చయింపబడినది
నిర్ఋతి. స. వి. పెద్దమ్మ, అభాగ్యము, దిక్పాలవిశేషము, మూలానక్షత్రము, మృత్యువుభార్య. విణ. ఉపద్రవములేనిది
నిర్కోధము. స. వి. అడ్డు, చేటు
నిర్కోధించు స. స. క్రి. అడ్డగించు
నిర్కోష్ఠ్యము. స. వి. ప, ఫ, బ, భ, మ అను నకారములలు లేనిపద్యము
నిర్గంధనము. స. వి. చేంపుట, మిగుల హింసించుట
నిర్గంధము. స. విణ. గంధములేనిది
నిర్గతము స. విణ. వెడలఁబడినది, బయలు దేఁటినది, వఱించినది
నిర్గతి. స. వి. వెడలఁబాటు, బయలుదేఁటి
నిర్గమనము. స. వి. నిర్గతి, ద్వారము
నిర్గమము = నిర్గమనము [బయలుదేఁటి
నిర్గమించు. స అ. క్రి. వెడలఁబడు,
నిర్గర్వము స. విణ. గర్వములేనిది
నిర్గళనము. స. వి. వెలికి జాఱుట
నిర్గళితము. స. విణ. వెలికి జాఱినది
నిర్గుండి. స. వి. వాలిచెట్టు†

నిర్గుణుఁడు. స. వి. భగవంతుఁడు. విణ. గుణరహితుఁడు

నిర్గ్రంథనమం. స. వి. చేంపుట

నిర్గ్రంథుఁడు. స. విణ. దిసమొలవాఁడు, బీదవాఁడు మూర్ఖుఁడు

నిర్గ్రాహ్యము. స. విణ. తప్పక గ్రహింపఁదగినది [విణ. ఘటములేనిది

నిర్ఘటము. స. వి. జనసమ్మర్దముగల అంగడి.

నిర్ఘర్షణము. స. వి. ఒరపిడి, రాయిడి

నిర్ఘర్షణము స. వి. తోముట, పండ్లు తోముకొనఁబొడి

నిర్ఘాతనము. స. వి. యంత్రాదులచే నదిమి పసి మున్నగువానిని వెలికితీయుట

నిర్ఘాతము. స. వి. పిడుగు, గాలి హానము, నాశము, వజ్రాయుధము [వాఁడు

నిర్ఘృణుఁడు. స. విణ. కనికరము లేని

నిర్ఘోషము. స. వి. ధ్వని, శ్రోత

నిర్ఘోషించు. స. అ. క్రి. ధ్వనిచేయు

నిర్ఘనము. స. విణ. జనము లేనిది

నిర్ఘయము. స. వి. పూర్ణవిజయము

నిర్ఘర స. వి. లిప్తలీఁగ, మురఅను గంధద్రవ్యము [లేనివాఁడు

నిర్ఘరుఁడు. స. వి. జీవక. విణ. ముదిమి

నిర్ఘలము. స. విణ బలములేనిది

నిర్ఘాతము. స. విణ కనఁబడుచున్నది

నిర్ఘించు. స. స. క్రి. జయించు, బాధించు, చంపు

నిర్ఘితి. స వి. పూర్ణవిజయము

నిర్ఘితుఁడు. స. విణ. గెలువఁబడినవాఁడు

నిర్ఘీవుఁడు. స విణ. జీవములేనివాఁడు

నిర్ఘృరము. స. వి. సెలసేఱు, వీనుఁగుటోఁగనిప్పు, సూర్యాశ్వము

నిర్ఘృణి. స. వి. నది [తీర్పు

నిర్ణయము. స. వి. పరిష్కారము, నిశ్చయము,

నిర్ణయించు. స. క్రి. పరిష్కారుచేయు, స్థిరపఱచు [వాఁడు

నిర్ణాయకుఁడు. స. విణ. నిర్ణయముచేయు

నిర్ణాయనము. స. వి. నిర్ణయముచేయుట, మరణము

నిర్ణిక్తము. స. విణ. కడుగుట మొదలగువానిచేత కల్మషరహితమైనది [కలది

నిర్ణిద్రము. స. విణ. నిద్రలేనిది, జాగ్రత్త

నిర్ణీతము స. విణ. నిర్ణయింపఁబడినది

నిర్ణీతి. స. వి. నిశ్చయము

నిర్ణేకము. స. వి. మిక్కిలి శుద్ధి, మాదప్రక్షాళనాదికము, పాపపరిహారము

నిర్ణేజకుఁడు. స. వి. చాకలవాఁడు

నిర్ణేజనము. స. వి. నీటితో కడుగుట, పాపము పోఁగొట్టుట, ప్రాయశ్చిత్తము

నిర్ణేత. స. విణ. నిర్ణయము చేయువాఁడు, నేత, న్యాయాధిపతి [వది

నిర్ణేయము. స. విణ. నిర్ణయముచేయఁదగి

నిర్దగ్ధము. స. విణ. చేక్కఁగా కాలినది

నిర్దయత. స. వి. దయలేమి

నిర్దయుఁడు. స. విణ. దయలేనివాఁడు, నిర్దయాత్ముఁడు

నిర్దళనము. స. వి. చేక్కఁగా భేదించుట

పాటకుఁడు. దే. వి. గాయకుఁడు

పాటచ్చరుఁడు. స. వి. దొంగ, తస్కరుఁడు

పాటఁడి. దే. వి. కూలిసాలి చేసికొనువాఁడు, పాటుపడిపనిచేయువాఁడు

పాటన. దే. వి. అలంకారము, సంస్కారము, ఆదరణము, సౌందర్యము

పాటనము. స. వి. వీల్పాట

పాటపాట్ల. దే. విణ. కొంచెము కొంచెము

పాటపాలము. దే. వి. చిలువేరుపైరయ్యెడు నేల

పాటబండి. దే. వి. గాడీ, కపపు మొదలగు పనిముట్లుబండి

పాటమం. త. వి. కొంపలుబాగానెయ్యు చోటు టుట తగినయెండ, కొంపలకాంతి

పాటరి. దే. వినా. కూలిపనిచేయువాడు, పాటుపడి జీవించువాడు, గాయకుడు

పాటల. సం. వి. కలిగొట్టుపెట్టు†, చాని భుమ్మము

పాటలము. సం. వి. కలిగొట్టుపుణ్యం, ఎఱ్ఱ వర్ణము, తెల్లదుమ్మిచిన యెఱుపు

పాటలి. సం. వి. కలిగొట్టుపెట్టు†, పాదిరి

పాటవము. సం. వి. ఆరోగ్యము. శక్తత, నైపుణ్యము, నైక్ష్ణ్యము

పాటి. దే. వి. వి. సామ్యము, న్యాయము ప్రమాణము. వినా. సమము, సామాన్యము, కొలదిది, న్యాయ్యము, స్థిర ప్రమాణస్థుగలది, అనుకూలము

పాటి. సం. వి. అంకగణితము, పనిపాటి

పాటించు. దే. సం. క్రి. ఆదరించు, విచారించు, పరీక్షించు, భరించు, పొందు, ప్రతీక్షించు, ఎంచు, ఉంచు, లక్ష్యపెట్టు

పాటింపు. దే. వి. పట్టు, లక్ష్యము

పాటికొలు. దే. వి. పరిపాటికొలత

పాటిగొను. దే. సం. క్రి. పనిచేయు

పాటితము. సం. వినా. చిల్చబడినది, పగులగొట్టబడినది

పాటిసేలు. దే. వి. తీరి చెక్కుచడిపోయి పాడుచడిన నేల, మెరకనేల

పాటిమన్ను. దే. వి. మెరకగలచోటిమన్ను నేరడిమన్ను

పాటిరేపు. దే. వి. చదవ లేక పదిలో దిగి పదచి చాటిపోవడగినరేపు

పాటిల్లు. త. అ. క్రి. కలుగు, ఒప్పు, సిద్ధించు, ప్రకాశించు, ఉండు. రూ. పాటిలు

పాటిసేయు. దే. సం. క్రి. లక్ష్యపెట్టు

పాటీ. సం. వి. అంకగణితము

పాటీపము. త. వి. వేయిగోలచేదు, కొట్ట

పాటీరము. సం. వి. చందనము, వరిపుడి, మున్ము. జర్లెత, తగరము [మము

పాటీలం. దే. వి. బ. స్త్రీహస్తభూషణవి శే

పాటు. త. వి. పనుట, కష్టము, శ్రమము, ఆపద, సముద్రజలోల్బణశబ్దము, విధము, మరణము. వినా. సమూహము, శక్యము

పాటుపడు. త. అ. క్రి. యథాస్థితిపడ్డు

పాటుపడు. త. అ. క్రి. శ్రమపడు, వేసరు

పాటుమానిసి. త.వి. పాటుపడుమనుష్యుడు

పాట్టని. దే. వినా. భలుడు, దుర్జనుడు

పాట్టమారి. దే. వినా. మిక్కిలి శ్రమపడు స్వభావముగలవాడు

పాఠ. సం. వి. చిలుకొద్ది†, విసకొద్ది†

పాఠకుడు. సం. వి. వేదపాఠముచేయువాడు, చేయువాడు, ఉపాధ్యాయుడు, ఉపన్యాసకుడు, పురాణములు చెప్పువాడు, ఆచార్యుడు

పాఠనము. సం. వి. బోధించుట

పాఠము. సం. వి. పఠనము, వేదపఠనము, బ్రహ్మయజ్ఞము, ఎఱ్ఱరిక [బడి

పాఠశాల. సం. వి. చాలురచేయుచోటు,

పాఠి. సం. వి. చిత్రకూటమా†, పాఠకుడు. వినా. తెలిసినవాడు, చదువువాడు

పాఠీనము సం. వి. వేయిగోలచేదు, కొట్ట

పాఠీనుడు. సం. వి వీథిలోపురాణములను చేయువాడు

పాఠ్యము. సం. వినా. పఠింపదగినది

పాడగము. త. వి. స్త్రీపాదభూషావిశే
షము, పెండియందె. రూ. పాగడము
పాడణి. దే. విణ. పాడుపడినది
పాడణు. దే. అ. క్రి. పాడుపడు, శూన్య
మగు, నశించు
పాడి. దే. వి. ధర్మము, న్యాయము, వ్యవ
హారము, స్వభావము, అభియోగము,
వివాదము, తీర్పు, ఆచారము, తగవు.
విణ. సాటి
పాడు. దే. అ. క్రి. పాటపాడు. స. క్రి.
గానముచేయు, స్తోత్రముచేయు, లిం
గ్యగా సంఖ్యసుచెప్పు. వి. బొ. పాటి
నేల, పల్లె, గ్రామము నశించిన ప్రదే
శము. విణ. శూన్యము ప్రయోజనము
లేనిది, దుష్టమైనది
పాడుకుయ్యి. దే. వి. శవపుల్లోనగువానిచే
గప్పబడిన ముఖభాగముగల కూపము
పాడువడు. ద్వ. అ. క్రి. శూన్యమగు,
పాడణు
పాడువాణు. ద్వ. అ. క్రి. పాడువడు
పాడె. దే. వి. శవవాహనము, ఖట్టిక
పాడెగట్టు. దే. వి. పాడె, ఒకటిట్టు. విణ.
మూర్ఖుడు
పాడ్యమి. త. వి. పక్షకుందు మొదటితిథి
పాణసి. దే. వి. మాలజాతి
పాణి. త. వి. ముత్తెపుచిప్ప
పాణి. స. వి. మణికట్టుమొదలుకొనిచాఁ
చిన వ్రేళ్ళతోఁ గూడినచేయి, బాహు
ప్రాణంధమము. స. వి. కొలిమితిత్తి, చర్మ
వాద్య విశేషము, చీఁకటి. విణ. చేతు
లతో శాశమువేయునది, చీఁకటిగలది
పాణిక. స వి. సంగడికాఁడు, గరిటె
పాణిగృహీతి. సవి. అగ్నిసాక్షిగా పెండ్లా
డిన పెండ్లామ
పాణిగ్రహణము. స. వి. వివాహము, పెండ్లి
పాణిగ్రహీత. స. వి. పెండ్లికొడుకు
పాణిఘుడు. స. వి. చేతులతో శాశము
వేయువాఁడు, మద్దెల మొ. వాయించు
వాఁడు, చేతిబంటివాఁడు
పాణిజము. స. వి. గోరు
పాణితలము. స. వి. అఱచేయి, పుడిసిలి
పాణిపీడనము. స. వి. వివాహము
పాణిఫుక్కు. స. వి. మేడిపెట్టు†. విణ.
చేతులతో భుజించువాఁడు
పాణిమూలము. స. వి. మణికట్టు
పాణివడము. దే. వి. అమ్ములపొది
పాణివాదుఁడు. స. వి. చేతులతో శాశము
వేయువాఁడు
పాణిశ్రుతి. స. వి. పాణిగ్రహణము, పెండ్లి
పాణ్యము. స. విణ కొనియాడఁదగినది
పాత. స. వి. కాచువాఁడు, క్షాసువాఁడు,
ఒకానొకదిక్కుసుగడ్డి
పాతకము. స. వి. మహాపాపము
పాతకుఁడు. స. విణ. పాపముచేసినవాఁడు
పాతము. సవి. పతనము, పాటు, రాహువు,
అగ్నిభేదము, గ్రహగతి విశేషము,
ప్రసాదము, తప్పు, గ్రహమార్గము
నందలి మేళనము, గంతులువేయు
పాతరలాడు. త. అ. క్రి. నర్తించు
పాతరలాడించు. త. స. క్రి. సంతోష
ముతో గంతులు వేయించు
పాతరి. దే. వి. నర్తకి
పాతలు. దే. వి. అనుభవశాలంరు
పాతాశము. స. వి. క్రింది లోకము, భూమి
క్రిందిభాగము, పల్లము, బడబాగ్ని,
360 దినముల పరిమితిగలసంవత్సరము
పాతి. దే. వి. పాదు

పాతిక. త.వి. ఒకటిలో నాలుగవభాగము, పణములో నాల్గవవంతు
పాతికుడు. స. వి. కాలిబంటు
పాతివ్రత్యము. స. వి. పతివ్రతాత్వము
పాతుకుడు. స. విణ. పడుసట్టి స్వభావము గలవాడు, జాత్యాచారాదులు పీడిన వాడు. వి. కొండచటియ, నీటియేనుగ
పాత్ర. స. వి. కంచెము, పాత్రసామాన్యము, నాట్యమాడెడు స్త్రీ
పాత్రత. స. వి. యోగ్యత, అర్హత
పాత్రము. స. వి. పాత్ర, మంత్రి, యోగ్యత, భాజనము, నదియొక్క రెండుదరులనడిమి జలాధారస్థానము, ఆజ్ఞ, ప్రధానాంగము, సుగుణము, నాటకమం దభినయింపఁ దగిన నాయకాది నాట్యనియుక్త పురుషాదికము. విణ. యోగ్యము, ఎందునది. రక్షించునది
పాత్రలాడు. దే. ఆ. క్రి. పాకరలాడు
పాత్రసామాను. త. వి. ఇక్కడి రాని పాత్రలు బంగారు వెండి పళ్ళెములు మొదలగు గృహపరికరములు
పాత్రుడు. స.విణ. అర్హుడు, యోగ్యుడు. వి. రాజమంత్రి, పండితుడు
పాత్రోపమిత్రుడు. స. వి. కార్యకాలమందు ఓపికలేనివాడై భోజనకాలమందే వచ్చికూర్చుండువాడు - తిండిపోతు, పంచకుడు
పాథస్సు. స. వి. జలము, అన్నము, ఆకాశము, స్థానము
పాథేయము. స. వి. అన్నము బియ్యము లోనగు దారిబత్తెము, చలిదియన్నము, కన్యారాశి, దేశభేదము
పాథోధి. స. వి. సముద్రము
పాథోనిధి = పాథోధి

పాదకటకము. స. వి. అందె, నూపురము
పాదగ్రహణము. స. వి. అభివాదనము
పాదచర్యరము. స. వి. మేఁక, సైకతము, రావిచెట్టు, పడగల్లు
పాదచర్యరుడు. స విణ. పరులదోషములనే యెన్నువాడు, కొండెకాడు
పాదచారము. స. వి. గ్రహాముల దైనిక స్థితి, పాదములచే నడచుట [బంటు
పాదచారి. స. వి. నడచిపోవువాడు, కాలి
పాదజుడు. స. వి. శూద్రుడు
పాదట్టు దే. వి. ఇండ్లలోపలి వాసములకుఁ బట్టెడిబూసి. రూ. పాదొట్టు
పాదతలము. స. వి. అఱికాలు
పాదపం. స. వి. పావలోట్లు [యంచె
పాదపట్టము. స. వి. పాయపట్టము, కాలి
పాదపము. స. వి. చెట్టు, కాళ్లుంచుకొనెడి పీఁట
పాదపరువా. స. వి. బదనిక
పాదపీఠము. స. వి. కాళ్లుంచుకొనెడిపీఁట
పాదపుటి. స. వి. అంకపన్నియ, రికాబు
పాదపూరణము. స. వి. పద్యపాదమును పూరించుట, పాదమును పూరించుటకైన నిరర్థకపదము [లోనగునది
పాదబంధనము. స. వి. పతువు, ఆవు గేదె
పాదము. స. వి. అడుగు. పేరు, పద్యము సందలియొకచరణము, పాపిక, కాళ్లవంపు, కాలు, కిరణము, కోడు, పర్వతముయొక్క అడుగుభాగము, కొండకఱిచిప్ప, స్తంభము, భాగము, అంశము
పాదరక్షము స. వి. చెప్పు, పాదుక
పాదరసము. త. వి. రసము, పారదము
పాదలి. త. వి. ఓరపాక, వసారా. విణ. అశ్వము

పాదలేపనము. స. వి. ఆకాశగమనము చేయుం శక్తినిచ్చు కాళ్లకుఁ బూసి కొనుమందు

పాదవరము. స. వి. గజ్జెగొలుసు

పాదస్ఫోటము. స.వి. కాళ్లుపగుర్లపాదెడు తువ్వనివ్యాధి

పాదాంగదము. స. వి. అందె

పాదాగ్రము. స. వి. మీఁగాలి

పాదాతము. స. వి. పదాతులసమూహము, కాల్బలము

పాదాతికుఁడు. స. వి. కాలిబంటు, పదాతి

పాది. దే. వి. పిఱుదాఁటెడి యొకకాలిగొక సాధనము, పాదివేఁట, వృత్తివిశేషము

పాది. త. వి. పాదు [వది

పాదిక. స. వి. చిన్నకంబము. వీణ. కాలుగ

పాదిగవ్వ. దే. వి. పాదివేట కుపయుక్త మైన పెంపుదుపిట్ట [వృత్తమున†

పాదిరి. త. వి. కలిగొట్టుపెట్టు†, పాటలీ

పాదిలి = పాదిరి

పాదివేఁట. దే. వి. పెంపుదుపిట్టలను వైకి విడిచి పిట్టలుపట్టెడు ఒకకాలిగొకవేట. రూ. పారువేట

పాదు. త. వి. మొక్కలకు నీర్లుపోయుం టకై క్రింద తుమురుగాఁ జేసినపల్లము, క్రిందు, నిఁకడ

పాదుక. స. వి. పావుఁగోళ్లు

పాదుకము. స. వి. ముచ్చె

పాదుకృత్తు. స. వి. మాదిగవాఁడు

పాదుకొను. ద్వ. అ క్రి. కెలకొను, నిలుచు, స్థిరపడు, అంకురించు, మేళవించు

పాదుకొల్పు. ద్వ. స. క్రి. కెలకొనఁజేయు

పాదునిలుచు. ద్వ. అ. క్రి. పాదుకొను, నిఁకడయగు

పాదువు. స. వి. పావుఁగోళ్లు, చెప్పులు

పాదుమము. హిం. వి. రాజు, ప్రభుఁడు

పాదుసా. త. వి. ప్రభువు, రాజు. రూ. పాదుపా

పాదుసాహి = పాదుసా

పాదూకృత్తు. స. వి. మాదిగవాఁడు

పాదూవాహకుఁడు. స.వి. పావుఁగోళ్లుచెప్పు లతుఁదెచ్చువాఁడు

పాదొట్టు. దే. వి. ఇండ్లలోపలివాసములకు పట్టెడిబూసి, పాదట్టు

పాదొట్టుపురుగు. దే.వి. సాలెపురుగు, ఇండ్ల లోపలి వాసములకు పట్టెలకుఁ బట్టెడు బూసిని గలిగించుపురుగు [లోనగునవి

పాద్యము. స. వి. పాదముఁగొఱకైన జలము

పానకము. దే. వి. ఫలరసము

పానకము. స. వి. బెల్లము లోనగువానిఁ గలిపిచేసెడు పానీయము

పానగిల్లు. దే. స. క్రి. నండేహించు

పానగోష్ఠిక. స. వి. ఆసేకులు చేరి మద్య పానము చేసెడుచోటు, కల్లంగడి

పానము. స. వి. త్రాగుడు, పానపాత్రము, రక్షణము, పదునుపెట్టుట, కాలువ

పానము. త. వి. ప్రాణము, లింగపీఠము

పానలం. దే. వి. బ. సంజేహము, మాటలు

పానవట్టము. దే. వి. లింగపీఠము, కేలరి

పానవణిజుఁడు. స వి. సారాయిఅమ్మువాఁడు

పానవిభ్రమము. స. వి. మత్తు [వాఁడు

పానశౌండుఁడు. స.వీణ విశేషముఁగాత్రాగు

పానసము. దే. వి. వంటయిల్లు, వంటి. స. వి. పనసపంటితోఁచేయుమద్యవిశేషము

పానసీఁడు. దే. వి. వంటలవాఁడు

పానాశము. దే. వి. పండుపాకశ్రేష్ఠ మైన వక్కలు

పానీయము. స. వి. జలము. వీణ. త్రాగఁ దగినది, రక్షింపఁదగినది

పానీయశాలిక. స. వి. చేలిపందిలి, ప్రప
పానుపు. దే. వి. మంచేము, పఱుపు. రూ. పాన్పు
పానుబాగు. దే. వి. తమలపాకులతోట
పాప. దే. వి. శిశువు, ఆడుపిల్ల, కంటి వల్ల గుడ్డులోని ప్రతిఫలనము
పాపడు. దే. వి. బాలుడు, పురుషశిశువు
పాపగ్రహము. స. వి. ఆశుభగ్రహము, (శని, అంగారకుడు, రాహువు మొ.)
పాపఘ్నము. స. విణ. పాపమును పోగొట్టునది. వి. నువ్వులు
పాపచేలి. స. వి. అగలుసొంటి
పాపజందెములమేటి. దే. వి. వినాయకుడు
పాపట. దే. వి. కేశవీథి, సీమంతము
పాపట. త. వి. పృశ్నిపూమకపృశ్నిపర్ణి†
పాపటచేఱు. ద్వ. వి. పాపటబొట్టు
పాపటబొట్టు. ద్వ. వి. పాపటపరిగానుపట్ల ప్రేలెడుచేఱుచుక్క, లాలాటిక
పాపటము. దే. వి. గొర్రిపైరుమీఁద గాదమోపవడునొడుసాధనము [గించే
పాపటపుచ్చు. దే. స. క్రి. దారివిడిచిపోలఁ
పాపటపోవు. దే. అ. క్రి. దారివిడిచిపోలఁగు [చేన్నది
పాపత్యమానము. స. విణ. పశ్చాపబడు
పాపనము = పాపటము
పాపము. స. వి. దుష్కృతము, దురదృష్టము. అవ్య, జాలిని పరితాపమును తెఱపును, అయ్యో!
పాపరోగము. స. వి. పాపవిశేషమున చేఁగలిగిన రోగము, స్ఫోటకము, మసూరిక
పాపశమని. స. వి. జమ్మిచెట్టు†, శమి
పాపఘాతుడు. దే. వి. శేషుడు
పాపాత్ముడు. స.విణ. పాపచిత్తుడు, పాపి
పాపాలమద్ద. దే. విణ. దుష్టుడు
పాపాను. సై. వి. మంచె
పాపి. స. విణ. పాపముగలవాఁడు
పాపిష్ఠుడు. స. విణ. మిక్కిలి పాపి
పాపు. దే. స. క్రి. పాయఁజేయు, దున్ను, ఆకర్షించు, విడఁదీయు, ఎడఁబాపు, పో.గొట్టు [అధమాడు
పాపుడు. స. విణ. పాపి, హింసకుడు,
పాపోను. క. వి. మంచె
పాప్మము. స. వి. పాపము [ప్రణామము
పామ. స. వి. గజ్జి, ఫణికు, గాయము,
పామము = పామ
పామంచేము దే. వి. దాని మెట్లు, రేవు
పామన్నము. స. వి. గంధకము
పామరుడు. స. విణ. గట్టికలవాఁడు
పామరము. స. వి. నీచము, బుద్ధిహీనత
పామరుఁడు. స. విణ. ఆజ్ఞుఁడు, నీచుడు, దుష్టుఁడు
పాము. దే. స. క్రి. రుద్దు, రాచే. వి. కా. సర్పము, రాహుగ్రహము
పాముదొండ. దే. వి. ఒకదినుసుదొండ
పాములవారిగాఁడు. దే. వి. పక్షివిశేషము
పాములబిడారు. దే. వి. పుట్ట
పాములమేఁత. దే. వి. వాయువు
పాములమేఁతకి. దే. వి. గరుడుఁడు
పాములవాఁడు దే విణ. పాములనుపట్టి ఆడించి జీవించేవాఁడు
పాముపేలు. దే. వి. చేలినడిమిపేలు
పాయ దే. వి. చీలిక, ఖండము, ఒక నదిలోపుఁడి చీని పాయినది, చర్మము లోనగువాని ఖండము, ముసుము, భాగము, వరుస, విధము, చోటు
పాయఁబట్టు. దే. అ. క్రి. దాఁటిపోవు

పాయఁబాఱు. దే. అ. క్రి. అన్నము మొదలైనది మెత్తపడి చెడు, పాయు

పాయకట్టు. దే. వి. ఒకమఱి ఖ్యగ్రామములోఁ జేరిన యంప్రగ్రామముల సహవాసము, జనపథము, ఫిర్కా

పాయకారి. దే. వి. భాగప్రకారము భూస్వాతంత్ర్యములేనిరుబ్బు, సుఖవాసి

పాయకుఁడు. స. విణ. క్రాగువాఁడు. వి. కాల్బంటు

పాయఖానా. హిం. వి. మఱుఁగుచెరడు. రూ. పాయిఖానా

పాయగిలు = పాయగిల్లు

పాయగిల్లు. దే. అ. క్రి. లొఁగు, అపసరిల్లు

పాయగొత్త. దే. వి. పుంగలొత్త

పాయన. స. వి. తడుపుట, శస్త్రములకు పదునుపెట్టుట

పాయపోసు. త. వి. పాపోసు

పాయము. స వి. పీట్ల. రూ. పాయ్యము

పాయము. త. వి. వయసు, యావనము, జీవితకాలము

పాయమొగము. ద్వ. వి. పెడమొగము

పాయవట్టము. త. వి. కాలియంద

పాయవడు. ద్వ. అ క్రి. చీలు, లొఁగు, దారివిడిచిలొఁగు, వెలివడు [కేయు

పాయవఱుచు. ద్వ. స. క్రి. పాఱువడఁ

పాయవాఱు. దే. అ. క్రి. లొఁగు

పాయసము. స. వి. పరమాన్నము, దేవదారుబంకతోఁ జేసినధూపము. విణ. జలవికారమైనది, పాలతోఁ సంబంధించినది

పాయి. త. వి. పాలు, స్తన్యము

పాఁయు. స. వి. క్రాగుఁబోఁతు

పాయికుఁడు. స. వి. పదాతి, పాయకుఁడు

పాయు. దే. అ. క్రి. పూరకుఁగు, చెడు, నశించు, వేఱుపడు, (అప్పు ఆళ మొదలైనవి) తీఱు, తెగు, లొఁగు, చిక్కిడలు, పక్వపడార్థము కాలాతిక్రమణముచే మెత్తఁబడి చెడు. స. క్రి. విడుచు, వదలఁజొను [మగువది

పాయుఁబీయము. స. విణ. ముడ్డిసంబంధ

పాయువు. స. వి. గుదము, తూఁడి, ముడ్డి, ఱఁదుగుటి

పాయ్యము. స. వి. మూర, తూమ మొదలగుమానము, జలము. విణ. నిండిపఁదగినది, క్రాగఁదగినది

పారంగతుఁడు. స. విణ. దరిఁజేరినవాఁడు

పారంపరి. స. వి. కులక్రమము, పరంపరాభావము [ముగా వచ్చినది

పారంపరీణము. స. విణ. వంశపారంపర్య

పారంపర్యము. స. వి. కులక్రమము, పరంపరాభావము. రూ. పారంపరి

పారఁకి. దే. వి. దొంగఁడు

పారగుఁడు. స. విణ. పారంగతుఁడు, మిక్కిలి సమర్థుఁడు, కార్యము సమాప్తి చేయువాఁడు

పారఘాయికుఁడు. స. వి. వ్యభిచారి

పారడ. దే. వి. పాలడ, బిడ్డలకుపాలు పోసెడి చిన్నశంఖము

పారణ. స.వి. ఉపవాస మండిమఱునాఁడు చేయుభోజనము, భోజనము, విణ. ఆపదనుండి కాపాడినది, దాఁటించునది

పారణము. స. వి. మేఘము, తృప్తి, పూర్తిచేయుట, చేదుపుట, ఉపవాసము మఱునాఁటిభోజనము

పారతంత్ర్యము. స. వి. పరాధీనత

పారతము. స. వి. పారదము

పారత్రికము. న. విణ. పరలోకసంబుంధమైనది

పారదము. న.వి. పాదరసము. రూ. పారకము

పారదర్శకము. న. విణ. అద్దము మొదలగువానివలె నావలివైపునుగూడ జూపునంత లేటుదనము కలిపి, ఆవలివంకను జూపునది [వ్యభిచారి

పారదారికుడు. న. విణ. పరదారరతుడు,

పారదార్యము. న. వి. వ్యభిచారము

పారదేశికుడు. న. విణ. అన్యదేశస్థుడు, దారినడచువాడు [మగునది

పారదేశ్యము. న. విణ. పరదేశసంబుంధ

పారమార్థికము. న. వి. ధర, చింత, స్వార్థా దికమైనది, శ్రేష్ఠమయినది

పారమార్థికుడు. న. విణ. పరమార్థబుద్ధి కలవాడు, ముఖ్యుడు

పారమిత్యుడు. న. విణ. పారగుడు

పారము. న. వి. ఆవలిదరి, సమీపము, కడపటిమేర

పారమేదించు. ద్వ. స. క్రి. రుచమొట్టించు

పారమ్యము. న. వి. శ్రేష్ఠత

పారలౌకికము. న. వి. పరమాన్నము, ప్రేతక్రియ. విణ. పరలోక సంబంధమైనది

పారవశము. న. వి. పాశురము

పారవశ్యము. న. వి. పరవశత్వము

పారశీకము. న. వి. ఒకానొకదేశము, ఋష్యదేశము, ఆదేశమందుబుట్టిన గుఱ్ఱము

పారసీకము = పారశీకము

పారశ్వధికుడు. న. విణ. గండగొడ్డలి యాయుధముగా గలవాడు

పారశ్వధుడు = పారశ్వధికుడు

పారసి. క. వి. పారశీకదేశప్రభాష, పారసీకదేశమునందు గలిగినది

పారస్కారము. న. వి. ఒకానొకదేశము

పారస్త్రైణేయుడు. న. వి. పరస్త్రీవలన బుట్టినకొడుకు

పారా. హిం. వి. కావలి. రూ. పహారా

పారాణి. దే. వి. పసుపు సున్నము కలిపి పాదములకుచేయునలంకారము, పసుపు సున్నముకలిపిన ఎఱ్ఱముద్ద

పారాణింపు. దే. స. క్రి. పారాణితో పాదముల నలంకరించు

పారాయణము. న. వి. అంతయు, వేదాదులను అంతయు చదువుట, పారమును బొందుట [లను చదువువాడు

పారాయణికుడు. న. విణ. పురాణము

పారాయణుడు. న. విణ. శ్రద్ధకలవాడు

పారావతము. న. వి. పావురము

పారావతాంఘ్రి. న. వి. మూలియుతీగ†, జ్యోతిష్మతి [లావలి దరులు

పారావారము. న. వి. సముద్రము, తీర

పారాశరి. న. వి. వ్యాసమని, శుకుడు, సన్యాసి

పారి. దే. వి. కడవ, మున్ను, ప్రహరి

పారి. న. వి. గిండి, ఏనుగుకాలిగొలుసు, మల్లచిప్ప, పాలమంత, అంకశరజ్జువు, నీరుప్రబ్బ†, చిత్రమూలము, వీటివిల్లి

పారిక. దే. వి. దాసురాలు, బానిస

పారికాంక్షి. న. వి. మని ప్రతిశిష్యుడు

పారికాపు. దే. వి. పనిచేయుడు, ప్రహరి కాచువాడు. రూ. పాలివాడు

పారిజాతము. న. వి. కల్పవృక్షము†. ల. ధాన్యవిశేషము

పారిణేయము. వై. వి. పారిజాతము

పారిణి. న. వి. పచ్చేయిరుగుడుచెట్టు†

పారిశర్య్యం. న.వి. జడబిళ్ళ, సిగపువ్వ, రాగిడి
పారితిరుగు. ద్వ. అ. క్రి. కోటచుట్టును గస్తుతిరుగు [మానము
పారితోషికము. న. వి. పసదనము, బహు
పారిపంథికుడు. న. వి. దారిదోచువాడు
పారిపార్శ్వికుడు. న. వి. (నాట్య) సూత్రధారునకు అనుచరుడగు నటుడు, సేవకుడు
పారిప్లవము. న.విణ. చలించేనది, లేలునది. వి. చాంచల్యము, పడవ
పారిభద్రము. న. వి. దేవదారువృక్షము, † పారిజాతము †, వేము †, బాడిదవెట్టు †
పారిభాషికము. న. వి. పరిభాషలోఁ గూడిన శబ్దము, పరిభాష
పారిభాష్యము. న. వి. చెంగల్వకోష్ఠ †
పారిమాండల్యము. న. వి. అణువు, నలుసు
పారిముఖ్యము. న. విణ. ఎదుటనున్నది
పారియాత్రకము. న. వి. ఒకానొక కుల పర్వతము
పారియాత్రము = పారియాత్రకము
పారివర్షము. న. వి. పెండ్లిలోనిచ్చు బహుమానము
పారివాడు. దే. వి. పరిచరుడు
పారివెలుగు. దే. వి. కంచె [పట్టెడువేట
పారివేట. దే. వి. పారివేట, పిట్టలు
పారిషదుడు. న. వి. ప్రమథుడు, రాజసభలోఁ దగవరి, పరిషత్తునందలి సభ్యుడు, రాజానుచరుడు
పారిషద్యుడు = పారిషదుడు
పారిహాకుడు. న. విణ. పరిహారముచేయు వాడు, పుష్పలావికుడు
పారిహార్యము. న. వి. కంకణములవంటి భూషణము, సూడిగము. విణ. పరిహారము చేయదగినది
పారీంద్రము. న.వి. సింహము, కొండచీప
పారీభద్రము. హిం. వి. విభాగపత్రము, పనుప్రమైన తగాదాలు తీర్చుకొని వ్రాసికొన్న చీటి, విధిజనము. రూ. పారీకర్తు
పారీణత. న. వి. సంపూర్ణజ్ఞానము
పారీణుడు. న. విణ. పారమముట్టిన వాడు, పూర్ణప్రజ్ఞకలవాడు
పారు. దే. అ. క్రి. పరుగెత్తు, పాపనము సేయు, ఎగురు
పారుకాడు. దే. అ. క్రి. పరుగెత్తు
పారుకొను. దే, అ. క్రి. పాపనముచేసికొను
పారుడు. దే.వి. పాపనము, గ్రహణిరోగము
పారుకము. త. వి. పావురము
పారుపట్టు. దే వి.బ. బాలక్రీడావిశేషము
పారుపత్తెకాడు. దే. వి. దొరతనమువారి కీయవలసినధనమును జనులవలన రాబట్టెడి అధికారి, అధికారి, అముల్దారుడు. రూ. పార్పత్తెకాడు, పారుపత్తి
పారుపత్తెము. దే. వి. దొరతనమువారి కీయవలసిధనమును ప్రజలవలన రాబట్టెడి యధికారము, అధికారము, యోగక్షేమము
పారువ. దే. వి. జోడ, చూపు, పావురము
పారువము. త. వి. పారావతము
పారువేట. దే. వి. (వాం) ఉత్సవవిగ్రహాదులకు వేటకు తీసికొనిపోవుట, వేటాడు జంతువు. రూ. పార్వేట
పారుష్యము. న. వి. పరుషవదనము, పరుషపుమాట, క్రౌర్యము, నిష్ఠురత
పారేవతము. న. వి. ఒకానొకయెల్లికిత్తలి †, ఈడ †
పార్జన్యము. న. విణ. వర్షసంబంధమైనది

పాత్రంచు. దే. అ. క్రి. పరుగెత్తివచ్చు, ప్రవహించు

పార్థక్యము. స. వి. వృద్ధాప్యము, వేర్పాటు

పార్థము. స. వి. తెల్లవుద్ది

పార్థసారథి. స. వి. కృష్ణుడు

పార్థివ. స. వి. ఒకసంవత్సరము

పార్థివము. స. వి. గుణ్ణము, మట్టిపాత్ర. విణ. పృథివీ సంబంధమైనది

పార్థివుడు. స. వి. రాజు [వుడు, రాజు

పార్థుడు. స. వి. అర్జునుడు, పాండ

పార్వతెత్తము. దే. వి. పాపరతెత్తు

పార్వణము. స. వి. పిండప్రదానము, పిండము, ఒకదినము జింక. విణ. పర్వ సంబంధమైనది, పర్వమందు హితమైనది

పార్వతి. స. వి. గౌరి, ద్రౌపది, అందుగు చెట్టు†, ఒకగోపిక, సెలయేఱు, పాల కూర, క్షుద్రపాషాణము

పార్వతికము. స. వి. పర్వతములగుంపు. విణ. పర్వతములుగలది

పార్వతీనందనుడు. స. వి. గణేశుడు, కుమారస్వామి [వాడు

పార్వతీయుడు. స. విణ. పర్వతమందుండు

పార్వతేయము. స. వి. ప్రాద్దులిరుగుడు చెట్టు†, సోపిరాంజనము. విణ. పర్వ తమునందుఁ బుట్టినది

పార్వము. త. వి. పారువము

పార్శ్వనాథుడు. స. వి. జైనతీర్థంకరు లలో నొకడు

పార్శ్వము. స. వి. ప్రక్క, సమీపము, పర్యుపుల సమూహము, మోసము, ఇరునుచివర, శరీరమున చంకలక్రింది భాగము

పార్షతి. స. వి. దుర్గ, ద్రౌపది

పార్షతుడు, స. వి. ద్రుపదుడు

పార్షదుడు. స. విణ. కూడనుండువాడు, సభ్యుడు [రూ. పారసీ

పార్శ్వి. త. వి. పాపసీకదేశము, ఆదేశభాష.

పార్ష్ణి. స. వి. శాలిమడమ, వెనుక, వేదు

పార్ష్ణిగ్రాహుడు. స. వి. తండ్రెత్తిపోవు రాజునకు వెనుకదిక్కుననుండు శత్రువు

పార్ష్ణిత్ర. స. వి. మడమలవఱకు శాలిని మూసికొనియుండు ముచ్చె

పార్ష్ణిత్రము. స. వి. ముందటనుండి రక్షిం చెడుసేన [నము

పాఱ. దే. వి. త్రవ్వనట్టియొకానొకసాధ

పాఱఁజూచు. దే. స. క్రి. నిదానించి చూచు, దృష్టించిచూచు, అంకటను చూచు

పాఱదోలు. దే. స. క్రి. తఱుమము

పాఱఁబట్టు. దే. స. క్రి. బిగియఁబట్టు, అడ్డగించు

పాఱఁబోత. దే. వి. పాఱఁబోయఁట

పాఱఁబోయు. దే. స. క్రి. తప్పరించు

పాఱనొత్తు. దే. స. క్రి. పాఱదోలు

పాఱవ్మ. ద్వ. వి. పాఱవాలియమ్మ, ముప్పదిరెండు విద్యాస్థానములలో నొకటి

పాఱవాలియమ్మ. దే. వి. పాపమొక్క వాదరవంటి వాదరగలచెట్టు [చేయు

పాఱవిడుచు. దే. స. క్రి. వ్యాపింపఁ

పాఱవేయు. దే. స. క్రి. విసరివేయు, పదలవిడుచు, పోఁగొట్టు [విసర్జించు

పాఱవైచు. దే. స. క్రి. విసరివేయు,

పాఱాడు. దే. అ. క్రి. పాఱు, పరుగెత్తు

పాఱించు. దే. స. క్రి. ప్రవహింపఁజేయు

పాటిగంతులు. దే. వి. బ. చాలక్రీడావిశేషము

పాఱు. దే. క్రి. పరుగెత్తు, ప్రవహించు, ప్రసరించు, పెట్లు, ఎగయు, సంచరించు, మనసునకువచ్చు, పడు, తోలగు, చలించు, పూను, రాలు. స క్రి. ప్రసరింపఁజేయు. వ్యు. జీర్ణమైనది. వి. పరుగెత్తుట, ప్రవహించుట

పాఱుఁడు. దే. వి. బ్రాహ్మణుఁడు, నీటి ప్రవాహము

పాఱుఁబోతు. దే. విణ. పిఱికి

పాఱుటక్క. దే. వి. బ్రాహ్మణస్త్రీ

పాఱుటసురఁ. గ్రా. వి. బ్రహ్మరాక్షసుఁడు

పాఱుటూకులు. దే వి. మనులు లోనగువారు వస్త్రమునకు మాఱుగా కట్టుకొనెడి యొకదినుసు ఆకులు, పఱుటాకులు

పాఱుము. దే. వి. పాఱుట, ప్రవాహము

పాఱుక. దే. వి. బ్రాహ్మణభార్య, బ్రాహ్మణి

పాఱుతెంచు. దే. ఆ. క్రి. పరుగెత్తివచ్చు, ప్రవహించు, వ్యాపించు, పరుగెత్తు

పాఱుపోగు. దే. వి. దూరదూరముగా పోయ నూలిపోగు

పాఱుపోగుపోయు. దే. స. క్రి. దూర దూరముగా నూఁపోగుపోయు

పాలవాఁడు. దే. వి. బ్రాహ్మణుఁడు

పాఱువేటు. దే. వి. దేవోత్సవవిశేషము

పాలు. దే వి. ఒకానొకపిట్ట ఫలసారాయణపిట్ట. క్షేత్రరోగవిశేషము, పీరిక పృథువు. విణ. శ్వేతము

పాలు. క. వి. పాటలము

పాలకడలి. ద్వ వి. క్షీరాబ్ధి

పాలకడలిపెన్న. ద్వ. వి. చంద్రుఁడు

పాలకన్ను. దే. వి. ధాన్యవిశేషము

పాలకాకి. దే వి. పక్షివిశేషము, తెల్లకాకి

పాలకాయ. దే. వి. భక్ష్యవిశేషము

పాలకి. త. వి. పల్లకి. రూ. పాల్కి

పాలకీ = పాలకి [క్రము

పాఁకిబొంగుచేక్క. దే. వి. మహానఢ

పాఁకుఁడు. స. వి. రక్షకుఁడు, రాపు, గట్టములు రక్షించువాఁడు, పెంపుడు తండ్రి

పాలకుప్ప. దే. వి. పయోరాశి, పాలసముద్రము [విందు

పాలకూడు. ద్వ. వి. బొ. పరమాన్నము,

పాలకూర. క. వి. మధుస్రవపృక్షము†

పాలకొడిసె. దే. వి. శ్వేతకుటజవృక్షము†

పాఁకొయ్య. దే. వి. యూపము

పాలగచ్చు. దే. వి. సన్నసున్నపుపూఁత

పాలగరువు. ద్వ. వి. మాఁద ఇసుకగల జాతి పాఱునేల

పాలగారఁ. దే వి. పాలగచ్చు

పాలగారె. దే. వి. భక్ష్యవిశేషము

పాలగంజి. ద్వ. వి. యూపము

పాలగమ్ము. దే. వి. పాలపిట్ట

పాలగమ్ముఁడు. త. వి. నల్లనేలగమ్ముడు

పాలగొట్టు. దే. వి. వ్యవసాయము దుప యోగించెడి గొట్టు భేదము

పాఁగోఁడు. దే. వి. గోడియొత్తిన పాలకుండలోని యడుగంటు

పాలఘ్నము. స. వి. గుడ్డికాఁతుంచి మొక్క†, కుక్కగొడుగు†

పాలచేపు. దే. వి. ఒకదినుసు తెల్లచేప

పాలచేరులం. దే. ని. గజ్జరము

పాలచేర్లు = పాలచేరులు

పాలచోఁకు. దే. వి. సమాత్రమునసుండి మనుష్యులను భక్షించెడు తెల్లనిచోఁకి మాను

పాలటేఁకు. దే. వి. తెల్లటేఁకు

పాలడ. దే. వి. బిడ్డలకుపాలుపోయు శంఖము, ఆట్టి చిన్నగిన్నె [ఖర్వి

పాలతుత్తం. దే. వి. ఒకమానుదినుసు,

పాలతేఁకు. దే. వి. తేఁకుదినుసు

పాలన. స. వి రక్షణము, ప్రభుత్వము, ఒకజాతిచేఁప, ఱప్పడీసిన యీవుపాలు

పాలనము = పాలన

పాలపండ్లు. దే. వి. మొట్టమొదట పుట్టు దంతములు, ఒక దినుసుపండ్లు

పాలపాపఁడు. దే వి. పాలుత్రాగెడుబిడ్డడు

పాలపూస. దే. వి. తెల్లనిగాజుపూస

పాలబిళ్లలు. ద్వ. వి. బ. భక్ష్యవిశేషము

పాలబుగ్గలు. ద్వ. వి. బ. పాలంటినబుగ్గలు, లేఁతబుగ్గలు

పాలవడ్డి. ద్వ. వి. సాంబ్రాణివంటి యొకానొక ధూప ద్రవ్యము

పాలమన్ను. దే. వి. ధవళమృత్తిక, సుద్ద

పాలమఁ. స. వి. కొయ్యపడిగము, రక్షణము, ఇనుపగుండు, దోనె

పాలమన్నీటికూఁతురు. ద్వ. వి. లక్ష్మీదేవి

పాలమన్నీటియల్లుఁడు. ద్వ. వి. విష్ణువు

పాలమన్నీరు. దే. వి. క్షీరసాగరము

పాలవాఁగు. త. వి. క్షీరాబ్ధి, పాలవెల్లువ

పాలవిఱుగు. ద్వ. వి. కాఁగినపాలు విఱిగిపోయినయేర్పడినచిన్నచిన్న తెల్లముద్దలు

పాలవెల్లి. ద్వ. వి. క్షీరాబ్ధి, సముద్రము, దేవుని పీఠముపై వ్రేలఁగట్టు నొకవిధమైన పందిరి

పాలవెల్లలు. ద్వ. వి. బ. ధాన్యవిశేషము

పాలసముద్రము. మి. వి. క్షీరాబ్ధి. రూ. పాలసంద్రము

పాలసుఁడు. త. విణ. మూర్ఖుఁడు, దుర్జనుఁడు, అవివేకి, పాపాత్ముఁడు

పాలసున్నము. ద్వ. వి. పాలగచ్చు

పాలసులు. త. వి. బ. రాక్షసులు, అసురులు, పలాశులు

పాలాడు దే స క్రి. ఖండించు

పాలాడుఁ. ద్వ. వి. దుగ్ధతుంబిలశ

పాలాపచే దే స. క్రి. ఉపేక్షించు

పాలార్చు. దే. స. క్రి. పాలాపచే, ఉద్దీపింపఁజేయు, తీవ్రముగా విమర్శించు, ఆడించు చంపు

పాలావు. దే. వి. మిసులపాలిచ్చెడి యావు

పాలాశఖండము. స. వి. మగధదేశము

పాలాశము. స. వి. ఆకుపచ్చన, తమాల పత్రము. విణ. ఆకుపచ్చనిది, మోదుగ చెట్టు సంబంధమైనది [క్షార్థ

పాలాసక్షార్థ. దే. వి. గుఱ్ఱపుకాఫ్లుగట్టు

పాలించు స. స క్రి. రక్షించు, ప్రభుత్వముచేయు వీలు [పాలిడులు

పాలిండ్లు దే వి. స్త్రీస్తనములు. రూ.

పాలిక. స. వి వివాహకాలమందు నవధాన్యములు మొలిపించెడు శరావము, పాలించుస్త్రీ, పెరుగు వెన్న లోనగువానిని గోయు కత్తి, కత్తివాదర, చెవితమ్మె

పాలికాపు. దే. విణ. భాగస్థుఁడు. వి. రైతుయొక్కపొలములో చాకిచేయుఁబంటు, పాలేరువాఁడు

పాలిచేట్టము. దే. వి. పాలివాఁడు

పాలితము. స. విణ రక్షింపఁబడినది, పెంచఁబడినది. వి. ఒకానొకదేశము, పెద్దటేఁకు†

పాలిత్యము. స. వి. పలితభావము

పాలిని. సం. నల్లతెగడ. విణ. పాలించేనది

పాలిపోవు. ద్వ. అ. క్రి. రోగము మొదలయినవానిచేత శరీరము తెల్లపాఁ

పాలియగాఁడు. త. వి. అల్పసైన్యమునకు నాయకుఁడు

పాలియము. త. వి. దండువిడియుంచోటు

పాలివాఁడు. దే. వి. భాగి, పాలేరువాఁడు విణ. భాగస్థుఁడు

పాలు. దే. అ. క్రి. తెల్లనగు వి. క్రి. భాగము, వంతు, వశము, సమీపము, పక్షము, బలము, చిన్నదేరా, పాలు. విణ. ఆధీనము, ఆవశ్యకము, తగినది. ల. స్త్రీయొక్క రూపాంతరము

పాలు. త. వి. క్షీరము, చెట్లయందు కలి గెడు తెల్లనిరసము

పాలుగొను. దే. స. క్రి. పంచుకొను

పాలుచేయు. దే. స. క్రి. స్వాధీనముచేయు

పాలుడు. దే. వి. పాండురోగము

పాలుపడు. ద్వ. అ. క్రి. పూనుకొను, స్వాధీనపఱచు, సంభవించు, తగు, సమర్థుడగు, అనుకూలుఁడగు [యించు

పాలుపుచ్చు. దే. స. క్రి. విభాగించు, నిర్ణ

పాలుపోవు. దే. అ. క్రి. విధక్తమగు, నిర్ణీతమగు, తోఁచు

పాలుబావ. దే. వి. ఉభయరాశియైన అంబారమలో కాపువానికి చేరవలసిన వర్తనధాన్యము

పాలుమాలిక. దే. వి. ప్రాలుమాలిక, లబ్ధకము

పాలుమాలు. దే. అ. క్రి. ప్రాలుమాలు, లబ్ధ కించు, లొంగు

పాలువాసి. దే. వి. బహుమూల్యము, లోనసు

పాలుపెట్టు. దే. స. క్రి. భాగించు, నిర్ణయించు

పాలెము. త. వి. గ్రామసమీపమందలిచిన్న పల్లె, దండువిడియుంచోటు, సేన

పాలెముండు. ద్వ. అ. క్రి. శాపలియుండు. రూ. పాలెంబులుతు

పాలెరు. దే. వి. బ. విడ్డ మొలక్రాటి యంచలి వెండిబంగారములు విక్షలు

పాలేరు. దే. వి. మేఁడిపాలికి దున్నెడు మడకవాఁడు, పాయకారి, మేఁడి పాలికి దున్నెడుమడక

పాలేరువాఁడు = పాలేరు

పాలేఱు. చ్వ. వి. క్షీరనది, కాంచీపుర సమీపమందలిది

పాల్కడలి. దే. వి. పాలకడలి

పాల్గొను = పాలుగొను

పాల్పడు = పాలుపడు

పాల్పాలిక. దే. వి. పాలుమాలిక

పాల్పాలు. దే. అ. క్రి. పాలుమాలు

పాల్వెట్టు = పాలుపెట్టు, స్థిరపఱుచు

పావ. దే. వి. పావలోడు

పావఁచే. దే వి. పెట్టు, సోపానము

పావకము. స. వి. చిత్రమూలమున, బీడి పెట్టున, నిప్ప, మూఁడుఅసురసంఖ్య. విణ. పరిశుద్ధముచేయునది, పవిత్రము చేయునది

పావకుఁడు. స. వి. అగ్ని, సూర్యుఁడు, మంచిసడవడికలవాఁడు

పావకోళ్లు. ద్వ. వి. బ. కొయ్యతోచేసిన పాదరక్షలు, పాదుకలు. రూ. పావుకోళ్లు

పావటీలు. దే. వి. బ. పెట్టు, సోపానములు

పావడ. దే. వి. స్త్రీలుమొలకుఁగట్టుకొనెడు వస్త్రవిశేషము, ధౌతవస్త్రము, వస్త్రము, ఒకతరహాసురటి, పాదధూపవిశేషము

పావడము. దే. వి. కానుక, వస్త్రము

పావనము. స. విణ. పవిత్రమైనది, పవిత్రముచేయునది, స్వచ్ఛమైనది. వి. ఒకవ్రతము, చిల్లవడ్డి, పచ్చగుంటగలిచేరు, జలము, గోమయము, రుద్రాక్షము

పావని. స. వి. ఆవు, గంగ, తులసి†, కరక†, భీముఁడు, హనుమంతుఁడు, కబళము. విణ. పవిత్రురాలు

పావకుఁడు. స. వి. అగ్ని, సిద్ధుఁడు, వేద వ్యాసుఁడు, విష్ణువు. విణ. పవిత్రము చేయువాఁడు

పావర. దే. వి. అమృత, పాదము

పావలి. దే. వి. చిన్నజాతి గోళికురాయి

పావలు త. వి. పావుశేర్లు, పాగలు

పావాడము. దే. వి. పవాడము. రూ. పావడము

పావాలం. త. వి. పాగలం, పావుశేర్లు

పావి. త. వి. పాపాత్ముడు

పావిలి = పావలి

పావు. హిం. వి. వరహాలో నాలుగవ భాగము, గొండుచవలములు, నాల్గవ భాగము

పావురపుఁబలుకు. దే. వి. మణిశము

పావురము. త. వి. పారావతము

పావురాయి=పావురము. బ. వ. పావురాలు

పావ్రలా. త. వి. రూపాయలో నాల్గవ భాగము

పాశకము. స. వి. పాచిక, ఉరి

పాశనములుపాయుట. దే. వి. దున్నిన నేలను సమముచేయుట [ణుఁడు

పాశపాణి. స. వి. బ్రహ్మదేవుఁడు, వరు

పాశము. స. వి. క్రాడు, క్షేమసమాహారము, హేతవస్తువులొక్క అంచు, వరుణుని అస్త్రము, బ్రహ్మదేవునస్త్రము, పాచిక

పాశరము. ఆఱ. వి. ఆఱవభాషలో స్తుతి పర్యము. రూ. పాశురము

పాశి. స. వి. వరుణుఁడు, యముఁడు, బ్రహ్మదేవుఁడు, వ్యాధుఁడు. విణ. పాశము ధరించినవాఁడు

పాశుపతము స.వి.పశుపతి యధిదైవతము గాఁగలయొకఅస్త్రము, పశుపతియస్త్రము

పాశుపతుఁడు. స. విణ. శివభక్తుఁడు

పాశుపాల్యము. స. వి. గోమహిష్యాది పోషణవృత్తి, వైశ్యవృత్తి

పాశ్చాత్యుఁడు. స వి. వరుణుఁడు. విణ. పడమటివాఁడు, పెనుకటివాఁడు

పాశ్య. స. వి. పాశముల సమూహము, వల

పాషండము. స. వి. ఒకమతము

పాషండి = పాషండుఁడు

పాషండుఁడు. స వి. వేదబాహ్యుఁడు

పాషాణదారకము. స. వి. కాసెయుంలి, టంకము

పాషాణదారకుఁడు. స. వి. రాయిలోలుచు పనివాఁడు, కాసేఁడు

పాషాణదారణము. స. వి. కాసెయుంలి, టంకము [విషము

పాషాణము. స. వి. రాయి, ఒకవిధమగు

పాసంగు. దే. వి. కాలిధాన్యవిశేషము

పాసనము. త. వి. కడుపుపెట్టుటవిరేచనము

పాసిక. త. వి. పాచిక, పీరాన్నము

పాసు. దే. వి. పాఁచి

పాసెము. త. వి. పాయసము

పాళ. దే. వి. పోఁకలోనగువాని కప్పుదు తోడిపూగుత్తి

పాళము దే. వి. విధము, సమయము. త. వి. బంగారులోనగు వానికడ్డి, కొలఁది

పాళా. త. వి. బంగారులోనగువానికడ్డి, పాళము [పోఁక

పాళి. త. వి. హోచమాడెడుపలక, సారెల

పాళి. స. వి. అంచు, గుణము, చోటు, వరుస, వెలితమ్మై, పేను, మాపములు గల ఆడుది, పేను

పాళియం. త. వి. పాళె, జోడుమాడెడు పటక, పళ్లెము

పాళియము. త. వి. పాళెము, దండు విడియుచోటు

పాళీ. దే. వి కలము కొసకు తగిలించి వ్రాయుట కుపయోగించు లోహపు ముక్క

పాళీ. త. వి. జోడమాడెడుపటక

పాళీలు త. వి. బ. జోడము

పాళె. త. వి. జోడమాడెడుపలక [యు

పాళెఁబుదిగు. ద్వ. ఆ. క్రి. దండువిడి

పాళెగాఁడు. దే. వి. పాళెముపట్టదొర, సేనానాయకుఁడు

పాళెము. త. వి. కావలి, పాళెగానిపట్టణము, చిన్నపట్టణము, దండు, దండు విడియుచోటు, దేశము, చోటు, రాచనగరు [రూ. పాళెపట్టు

పాళెముపట్టు. దే. వి. పాళెగానిరాజ్యము.

పి

పింగ. సం. వి. గోరోజేనము, పార్వతి, ఇంగువ, కాఁడ [కొట్టు

పింగటించు. దే. స. క్రి. వదరు, బడాయి

పింగటిమొరకట్టు. దే. స. క్రి. పెద తెక్కలు విరిచికట్టు

పింగడించు. దే. ఆ. క్రి. శోభకలిగియుండు

పింగము. సం. వి. కురువేరు, గోరోజేనపు వర్ణము

పింగలి. దే. విణ. పెనుకటిది, పెనుకటివాఁడు. వి. పెనుకటిభోగము, పెనుకటిప్రదేశము

పింగళ. సం. వి. దక్షిణపుదిక్కునందలి ఆఁడేనుగు, ఒకకొండి, అజుఁడవది సంవత్సరములలో నొకటి

పింగళము. సం. వి. గోరోజేనము వంటి వర్ణము, కోతి, ఒకపాము, మంగిస, నిధివిశేషము, ఇత్తడి, హరిదళము. విణ. గోరోజేనమువంటి వర్ణము కలది

పింగళిక. సం. వి. ఒకజాతిపొంగ, ఒకజాతి గూబ

పింగళుఁడు. సం. వి. సూర్యునిప్రక్కనుండువారిలో నొకఁడు, అగ్ని, శివుఁడు, సర్పవిశేషము

పింగాణి. దే. వి. ఒకదినుసు తెల్లపుట్టి పాత్రము, గాజుపాత్ర

పింగు. దే. వి మగగుఱి, ధనము

పించియము. త. వి. నెమిలిపురి

పించెము = పించియము

పించేము. త. వి. మదము, గర్వము. విణ. మదించినది, కలఁతనొందినది [చేయం

పించేసేయం. దే. స. క్రి. ఛిన్నాభిన్నము

పించ్ఛము. అం. వి. చిరకాలము పనిచేసి నందులకై సర్కారువారిచ్చు మనోవృత్తి. రూ. పెన్షను [భూషణము

పించ్ఛము. స వి. నెమిలిపురి, కృష్ణుని శిరో

పింజ సం. వి. దూది, పసుపుపచ్చ, సమూహము

పింజనము. సం. వి. దూదేకువిల్లు, దూదియేకుట

పింజము. సం. వి. బలము, హింస, తొమ్ము గూడు, పంజరము, శరీరమండలి యెముకలగూడు. విణ. కలఁకపాటినది

పింజరము. సం. వి. బంగారు, హరిదళము, పసుపు గలసినయెఱుపు. విణ. కలఁకపాటినది

పింజలము. సం. వి. మిక్కిలికలఁకపాటినది

పించించు. దే. స. క్రి. పించెపోయు, వీర్లు చిఱుకరిలఁ తిమ్ము. ఆ. క్రి. చిమ్ముకొను

పించిక. సం. వి. నూలిచుట్ట, వీడు

పింజాసము. స. వి. కర్ణమలము, గులిమి
పింజె. దే. వి. ముందు వెక్కు కొనెడి వస్త్రపు తుకు చెప్పె, వెలుకదెప్పకొనుదోవలికొంగు, వెలుకదోపుకొనెడుపంచె చెరగు
పింజీ. త. వి. దూదేకుమిల్లు, బాణముక్రిందిచివర, పుంఖము [పింజెనగ్రోలు
పింజెనగ్రోవి. దే. వి. చిమ్మనగ్రోవి. రూ.
పింజోరి. దే. వి. దూదేకువాడు. రూ. పింజీరి. విణ. దిక్కుమాలినవాడు
పింత. స. వి. పిటజనసమూహ్యయమనిటులు వాడ
పిండగోసము. స. వి. గంధరసము
పిండితైలము. స. వి. తురుష్కమను గంధద్రవ్యము
పిండదానము. స. వి. గృహస్థులు అమావాస్యాదులు పితరుల నుద్దేశించి చేయు శ్రాద్ధము [ములుపెట్టువాడు
పిండదుడు. స. వి. పితృదేవతలకు పిండ
పిండనము. స. వి. మద్దసేయుట, పిండములుసేయుట, దిబ్బ, కట్ట
పిండపాకము. స. వి. బిచ్చమువెట్టుట
పిండపాకుడు. స. వి. బిచ్చమెత్తువాడు
పిండపాపము స. వి. పితుగు
పిండపితృయజ్ఞము. స. వి. పిండదానము
పిండపుష్పము. స. వి. మెట్లనూయి, ఆకోకపుబువ్వ, దాసవపుబువ్వ, తామరపువ్వ, దాగిమ్మ
పిండము. స. వి. బ్రదుకుదెరువు, ఇసుమ, అన్నపుముద్ద, గోళము, శరీరమున కొకభాగము, గర్భమునకొకభాగము, గర్భము శరీరము, దెందము, గజపుంధిము బలము, పిక్క, పదుమాహము, దట్టము, గట్టిని, ముద్ద, ఉండ, ఆహారము, బిచ్చెము, మాంసము, గుండ్రనిది, వస్తువు, మొత్తము. విణ. ఘనము, దట్టము
పిండలి. త వి. ముద్ద
పిండలివంటి. ద్వ. వి. ముద్దగట్టినబురద
పిండార్థము. స వి వాసగూర
పిండాయసము. స. వి. ఉక్కు
పిండారి. పిం. వి బాదిపోటుపై నిసరించుకొకజాతి, అజాతివాడు [దము
పిండాలువ. స. వి. చేఅకంద, చిరుగ
పిండాశి దు = పిండపాతికుడు.
పిండి. త. వి. బియ్యముమొ॥సగుచు విపాడి,
పిండి. స. వి. ఒండి, బుడికంటిగుము, కాలిపిక్క, కీడము. ప్రనిను బుంచు పీరవిశేషము, చూర్ణము, గానుగపిండి. పదుమాహము, సార
పిండిక. స.వి బండికంటినడిమితూము,పిక్క యంటిమాంసము, నివేశస్థలము
పిండికూము. త వి. సంకటి
పిండికూర. దే. వి. ఒకదినుసుకూరాకు
పిండికొండ త.వి.కొండపిండి,వృక్షవిశేషము
పిండితము స విణ. దట్టము, ఎంచేబడినది, గుణిపబడినది,చేర్చబడినది,ముద్దగాచేయబడినది [భక్ష్యవిశేషము
పిండిపోకలు. త. వి. బ గుడపిండములు,
పిండిమియము. త. వి. పురుసు లేక పలుచేగా పండినవ్యంజనవిశేషము
పిండిలము. దే వి. వంకెన, మబ్బు. వంచే
పిండివంటలు. దే. వి. భక్ష్యములు [యము
పిండివడియము. త. వి. పిండితోచేసిన వడి
పిండీకృతము. స.విణ.ముద్దగాచేయబడినది
పిండీతకము. గు. వి. మొగచెట్టు†, మత్తవము†, తగరము

పిండు. దే. స. క్రి. పాలుపితుకు, రసము పిడుచు, పాలిచ్చు

పిండు. త. వి. సమూహము, గుంపు

పిండు. దే. స. క్రి. చెండు

పిండుగట్టు. ద్వ. అ. క్రి. గుంపుగూడు

పిండియ. దే. వి. కాయయగుటకు ముందటిది, లేలకాయ, అంటుజోళ్లయందు జేవచుట్టు చేర్పుటకెదు త ద వ య వ విశేషము

పిండె = పిండియ

పింపిణీ. దే. వి. స్త్రీవేణీవిశేషము, నాలుగు పాయలుచేసి వేసిన జడ

పింపిసలాడు. దే. అ. క్రి. నర్తించు

పింపిసలు. దే. వి. గంతులు, వెదవిమీఁదుగా నొకవిధమైనధ్వని గలిగించుచు బాలికలాడు ఒకయాట

పింపిసులు = పింపిసలు. రూ. పింపిళ్లు

పింపిళ్లాడు = పింపిసలాడు

పింపిళ్లు. దే. వి. బ. తూతూ అనే బాలక్రీడావిశేషము

పింపిళ్లుగూయు. దే. అ. క్రి. నర్తించు, బాలకులును బాలికలును వెదవిమీదుగా నొకవిధమైన ధ్వని కలిగించుచు నర్తించు [పికలు

పికపికలు. దే. విణ. చెల్లాచెదరు. రూ. పికా

పికబాంధవుఁ. స. వి. మామిడిచెట్టు†

పికము. స. వి. కోకిలము

పికవర్ధనము. స. వి. కాకి, కాకము

పికిలి. దే. వి. పక్షివిశేషము, పికిలిపిట్ట

పికిలిపిట్ట తూలికలతో చెండువలెచేసినకుంచె

పికిలిచెండు. ద్వ. వి పికిలిపిట్ట తూలికలతో చెండువలెచేసిన కుచ్చు

పికిలిపువ్వు. దే. వి. పికిలిపిట్ట తోకవలెనుండి యెఱ్ఱని మృదువైనయీక

పికులు. దే. అ. క్రి. పిగులు, చిచుఁగు, పగులు

పిక్క. త. వి. జంఘ, ఒకానొక చెట్టు, చిన్ననాఁకెము [భయము

పిక్కచెదరు. ద్వ. అ. క్రి. భయపడు. వి.

పిక్కటిల్లు. దే. అ. క్రి. నిండు, అతిశయించు, వ్యాపించు, వర్ధిల్లు. పిగులు, ప్రకటితమగు, బ్రద్దలగు. రూ. పిక్కటిల్లు

పిక్కరి. దే. వి. పిక్కబలముగలవాఁడు

పిక్కారుపంట. దే. వి. చాపువాపంట, రెండవపంట

పిక్కిలి. దే. వి. పికిలి

పిక్కు. దే. అ. క్రి. వెనుదీయు. స. క్రి. వంచించు, అపకారించు. వి. మర్మము, వంచన, కపటము, క్రొత్తబట్టమడతలలోనున్న తక్కువచెంగు, అతిశయము

పిక్కుచేయు. దే. స. క్రి. వంచించు

పిక్కుమెకము. దే. వి. నక్క

పిగులు. దే. అ. క్రి. వస్త్రములోనగునది చిసువుచే చిచుఁగు [ములపీచు

పిచండము. స. వి. కడుపు, పఱపు, మృగ

పిచండికుడు. స. విణ. లావుపోతు

పిచండిలుఁడు. స. విణ. పెద్దకడుపువాఁడు

పిచిండము. స. వి. కడుపు, పఱపు, మృగ ములపీచు [ఱేము†

పిచుమందము. స. వి. వేము†, నింబవృ

పిచుమర్దము = పిచుమందము

పిచులము. స. వి. నీరుకాకి, గన్నేరుచెట్టు, దూది, పక్కి

పిచ్చటము. స. వి. దూది, కుష్ఠభేదము, మూడ

పిచ్చటము. స. వి. తగరము, వస్తు, కంటి తెవులు

పిచ్చి. త. వి. పిత్తవ్యాధి, ఉన్మాదము. విణ. అతివిసంఖ్యాతమైనది, హీనము, ప్రయోజనములేనిది

పిచ్చిక. దే. వి. ఊరఁబిచ్చుక, చటకము
పిచ్చికకుంటు. దే. విణ. కాళ్లులేనివాఁడు. వి. ఆనూరుఁడు. రూ. పిచ్చేకకుంటు
పిచ్చికుంటు = పిచ్చికకుంటు
పిచ్చిగట్టు. దే. అ. క్రి. పెట్టిదెత్తు
పిచ్చిల్లు. దే. ఆ. క్రి. చిప్పిల్లురూ. పిచ్చిలు
పిచ్చివాఁడు. ద్వే. వి. పిచ్చిగట్టినవాఁడు, ఉన్మత్తుఁడు
పిచ్చె. దే. వి. చింతగింజ
పిచ్చేచే. దే. వి. పిచ్చేకలధ్వనికినుకరణము
పిచ్చే. దే. విణ. హీనము, కపర్దపటి
పిచ్చే. త. వి. పిచ్చి, పిట్టి వృషణము
పిచ్చెట్లు. దే. అ. క్రి. చలించు, తల్లడపడు
పిచ్చెపట్టు. దే. వి. లుబ్ధస్వము, మూర్ఖపుపట్టు
పిచ్చెవెగలు. దే. వి. ఒకదినుసు పెసలు
పిచ్చెలబాకి. హిం వి. పాఁకతప్ప
పిచ్చెలించు. దే. అ. క్రి. ఆతిశయించు, ఆఁపరించు, కంపించు, ఆసందించు, భయపడు. స. క్రి. ప్రకటించు
పిచ్చె. దే. వి. చింతవిత్తు
పిచ్చె. త. వి. జాతువృషభదుష్టుఁడని పిత్తకోశము, వైశ్యుఁడు
పిచ్చేక. దే. వి. పిచ్చిక [పర్యాటకము†
పిచ్చేకకాలు. దే. వి. కృత్రిమకోడము,
పిచ్చేకకుంటు. దే. విణ. కాళ్లులేనివాఁడు. వి. ఆనూరుఁడు
పిచ్చేకుంటు = పిచ్చేకకుంటు
పిచ్చేగుంటివాండ్రు. దే. ని. బ. కమ్మవారిని అడిగినని చివుకుపడు, చివచెప్తుతారు
పిచ్చ. స. వి అరటిచెట్టు†, ఛణ, పోఁక†, ఇపసపడు†. సమాహారము, పాము యొక్క పొల్లు, బూరుగుబుంక, పరుస, గంజిమోది మోఁగడ, పిక్క, గుబ్బపు కాలిపుండు [గృహవిశేషము
పిచ్చగదకము. స. వి. రాజగృహరచన,
పిచ్చము. స. వి. పెనుబిలపురి, సిగ, తోక
పిచ్చిల. స వి. బూరుగుచెట్టు
పిచ్చిలము. స. విణ. చేముర్రుగలది, పేరి గది, మోఁగడకట్టినది వి. ఎత్తినుంపలు, నక్కెరచెట్టు
పిటక. స. వి. బొబ్బ రూ. పిటిక
పిటకము. స. వి. పుడు, బొబ్బ. చిన్న పెట్టె, చిన్నగంప. గ్రంథసముదాయము
పిటపిట. దే వి. ఎండ లోనగువాని లీక్ష్ణతకుతెఱపు అనుకరణశబ్దము
పిటము. స వి. గంప, గుడిసె, ఇటిపైకప్పు
పిట్ట. త. వి. పక్షి
పిట్టకము. స. వి. పండ్లపాఁచి
పిట్టపిడుగు. దే. విణ. అనివార్యము, అధికారము. వి. పెద్దపిడుగు. క్రి. విణ. కపట [పిడి, పిండి
పిట్టు. త. వి. చాసెనమోద భక్ష్యముచేసిన
పిఠరము. స. వి. కవ్వపుగోల, వంటసుడ, తుంగము స్తై†, గృహభేదము
పిడక = పిడుక
పిడకము. స. వి. పొగ్గు, బొబ్బ
పిడి. దే. వి. కత్తిపిడుగు, పిడికి, ఆడు మృగము, విటినడుము, ఆడేతుగు, వాద్యవిశేషము
పిడికట్టు. దే వి. విటిడుము
పిడికిలి. దే. వి. బొ. మడువఁబడిన వ్రేళ్లుగల ఆఱచేయి, ముష్టి
పిడికిలించు. దే. స. క్రి. పిడికిట బట్టు. అ. క్రి. పిడికిలియేర్పడునట్లు చేయు ముడుచు
పిడికిలింతలు. దే. వి. నమస్కారములు

పిడిబోలు. దే. వి. వాఁడిగలు లోనగువాని మేఁడి

పిడిగంటు. ద్వ. వి. నిడుపుపిడిగలగంట

పిడిగుద్దు. దే. వి. పిడికిటిపోటు. ల. బాల. క్రీడావిశేషము [పిచ్చులుగొట్టు,

పిడిగొట్టు. దే. న. క్రి. ఎద్దువట్టలుగొట్టు,

పిడిమూర. దే. వి. మూడుపఁబడిన వ్రేళ్లగల మూర

పిడియము. దే. వి. బాకు, కటారి

పిడెము = పిడియము

పిడివాటు. దే. వి. రవకట్టలను చేతిలోఁది నెత్తి గిడిబిబురాలఁగొట్టుట, ఒడంబడిక

పిడివాదము. దే. వి. చండికనము. మూర్ఖ వాదము [చేయిడి క్రిప్ప

పిడివేయు. దే. అ. క్రి. పశువులకతీలో

పిడిసాన. దే. వి. వర్ణవాడుకు రాళ్ళపని వాడును కొయ్యలకును రత్నములకును వెట్టెడము వేసెడు సాధనము

పిడిసె. దే. వి. ఒకదినుసు పావురము

పిడుఁజు. దే. వి. పశువులదేహమందు చేరి రక్తముఁబీల్చెడు జంతువిశేషము, గోమారి. రూ. పిణఁజు

పిడుఁదు = పిడుఁజు

పిడుక. దే. వి. పిసికి పిడుచేగాఁజేసి గోడకు తట్టి యెండఁబెట్టిన పేడ, బూడిద. రూ. పిడక

పిడుకమొదలి. దే. వి. పింతుమూలభేదము

పిడుగు. దే. వి ఆకసపు నిర్ఘాతము. విణ. మిక్కిలి బాధకరమైనది

పిడుగుకైదవ్వు. దే. వి. వజ్రాయుధము

పిడుగుతునుక. దే. విణ. అతిసమర్థుడు

పిడుచే. దే. వి. అన్నము లోనగువానిమీద పిడుచేగట్టు. దే. అ. క్రి. ముద్దగట్టు, దప్పిచే కడిలేక ముద్దవలె నగు, పిసుచే గొను. దే. స. క్రి. క్రింగు

పిడుచేపాఁత. దే. వి. అలుకుమేట్ట

పిడుచే. దే. సు. క్రి. రసము మొకలగు వానినిపిండు, ముద్దవలెనదిమిదిగదుదుచు

పిడుత. దే. వి. మిక్కిలి చిన్నకుండ. రూ. పిడక [మోపు, బాఁకు

పిడెము. దే. వి. తెనుఁగుపోద, పెదుళ్ల

పిద్దు. దే. వి. పిడుగు

పిణఁజు = పిడుఁజు. రూ. పిణఁదు

పిణ్యాకము. సం. వి. తెలికపిండి, ఇంగువ, చిల్లమడ్డి, తుంతుమపుప్పు, సారాయి కుపయోగించు బెల్లము

పిత. సం. వి. తండ్రి (తండ్రు లైదుగురు - కన్నవాఁడు, పసుగు చేసినవాఁడు, చదువుచెప్పినవాఁడు, అన్నము పెట్టినవాఁడు, భయముఁదీర్చినవాఁడు)

పితర. త. వి. తండ్రి

పితరదొర. దే. వి. యముఁడు

పితరుఁడు. త. వి. తండ్రి

పితరులచెక్క. త. వి. మృగశీర్షనక్షత్రము

పితరులు. త. వి. మృతిఁజెందిన పితృవర్గము వారు. పితృదేవతలు [లాటిము

పితలాటకము. దే. వి. మోసము. రూ. పిత్త

పితామహి. సం. వి. తండ్రితల్లి

పితామహుఁడు. సం. వి. తండ్రితండ్రి, తండ్రి, బ్రహ్మ [రులు

పితార్జు. త. వి. బ. మృతపితృాదులు, పిత

పితుకు. దే. స. క్రి. పాలుపిండు, (ఆవులా) పాలిచ్చు. ప్రపంచజేయు

పితూరి. దే. వి. కుట్ర, కృత్రిమము

పితృతర్పణము. సం. వి. పితరుల నుద్దేశించి చేయు జలతర్పణము, నువ్వులు, పితృతీర్థము, శ్రాద్ధకాలమునఁజేయు దానము

పితృతిథి. సం. వి. అమావాస్య

పితృతీర్థము. సం. వి. ఉప్పలవాయి, బొట్టన బొట్టనవ్రేళ్లనడుము, గయ మొదలైన తీర్థము

పితృదాయము. సం. వి. తండ్రిసొత్తు

పితృపక్షము. సం. వి. భాద్రపదమాస కృష్ణపక్షము, మహాలయపక్షము

పితృపతి. సం. వి. యముఁడు

పితృప్రసువు. సం. వి. స్రాద్ధముపొడుచుటకుముం దు అయిదుగడియలవఱకును స్రాద్ధ గ్రుంకినవెనుక మూఁడుగడియలవఱకును గల కాలము, సంధ్యాకాలము, తండ్రితల్లి

పితృయజ్ఞము. సం. వి. పితృతర్పణము

పితృవనము. సం. వి. శ్మశానము, ఒలికిమిట్ట

పితృవ్యుడు. సం. వి. తండ్రితోడఁబుట్టినవాఁడు [మేనత్త

పితృవ్వసు. సం. వి. తండ్రితోఁబుట్టినది,

పిత్తకోశము. సం. వి. దేహమందు పిత్తధాతువుపుట్టు కాలేయము, యకృత్తు

పిత్తడి. తం. వి. ఇత్తడి

పిత్తము. సం. వి. ధాతువికారము, పైత్యము

పిత్తలు. సం. వి. నీరుపిప్పిలి†

పిత్తలము. సం. వి. ఇత్తడి, భూర్జపత్రము. విణ. పిచ్చిగలది

పిత్తళి. తం. వి. ఇత్తడి [పర్యాటకము

పిత్తారి. సం. వి. లక్క, పీతచందనము†,

పిత్తు. దే. అ. క్రి, అపానవాయువునిడుచు. వి. అపానవాయువు [అమావాస్య

పిత్ర్యం. సం. వి. మఘానక్షత్రము, పున్నమ,

పిత్ర్యము. సం. విణ. తండ్రిది, పితరులది. వి. మఘానక్షత్రము, ఉప్పలవాయి, లేసె

పిత్సంతము. సం. వి. పక్షి. విణ. పడనిచ్చగలది

పిదపు. దే. వి. వెనుక. విణ. వెనుకటిది, తక్కువ, నీచము. అవ్య. ద్రు. తరువాత

పిదపిద. దే. విణ. అసుకు, మృదువు

పిదపిదస. దే. వి. అసుకుఁదనము, మృదుత్వము. విణ. అసుకు, మృదువు

పిదుకు. దే. స. క్రి. పిసుకు, (పాఁపు) పిండు, (పశువులు) పాలిచ్చు

పిధానము సం. వి. మఱుఁగు, తిరోధానము, ఆచ్ఛాదనము, మూఁకుడు

పిన. దే. విణ. పిన్న, చిన్న

పినగుమ్మఁడు. దే వి. టేకుచెట్టు†

పినతండ్రి. దే. వి. తండ్రితమ్ముఁడు, తల్లి చెల్లెలిభర్త

పినతల్లి. దే. వి. తల్లిచెల్లెలు, పినతండ్రిభార్య

పినద్ధము. సం. విణ. కట్టఁబడినది, తొడుగఁబడినది

పినపిన. దే. విణ. మిక్కిలి చిన్న

పినాకము. సం. వి. శివునివిల్లు, త్రిశూలము, మట్టివాన

పినాకి. సం. వి. శివుఁడు

పినాకిని సం. వి. పెన్నానది, పీనాసి రోగము, మట్టివాన

పినుఁగు. దే. వి. లుబ్ధుఁడు, లోభి. విణ. లుబ్ధుఁడు, అవివేకి, అల్పుఁడు, దుర్మార్గుఁడు. రూ. పిలుఁగు

పిన్న. దే. విణ. చిన్న, (విద్యాదులచే) తక్కువవాఁడు

పిన్నకక్కెర. దే. వి. పక్షివిరోచనముకక్కెర

పిన్నగోరంట. దే. వి. సహపృక్షము†

పిన్నగద్ద. దే. వి. పక్షివిశేషము, చింద
పిన్నజేమ్మి. దే. వి. నేలజేమ్మి, శమీరము†
పిన్నటనాడు. దే. వి. పిన్ననాడు
పిన్నతనము. దే. వి. బాల్యము, కొంతఱత, తప్పుపని
పిన్నతుమికి. దే. వి. కాకితుమికిచెట్టు†
పిన్నస. దే. వి. సొలగు [నాడు
పిన్ననాడు. దే. వి. బాల్యదశ, చిన్న
పిన్ననుదురు. దే. వి. ఏనుగునొసటి బుడిపి, వాతకుంభము
పిన్ననేరేడు. దే. వి. కాకినేరేడు†
పిన్నపని. దే. వి. లేలికపని, గౌరవము కానిపని
పిన్నపాఁపర. దే. వి. గోతులవృక్షము†, ఒకడినుసు గటిక, వారుణి
పిన్నపాపు. దే. వి. కన్యక, బాలుఁడు
పిన్నపాల. దే. వి. చిఱుపాల, జీవంతి†
పిన్నములక. దే. వి. నేలములకచెట్టు†
పిన్నమూల్లంగి. దే. వి. క్షుద్రమూలక వృక్షము,†
పిన్నయిరువు. దే. వి. మక్షూశికవృక్షము†
పిన్నటికము. దే. వి. పిన్నతనము, బాల్యము
పిన్నలి. దే. వి. ఆభరణవిశేషము, పిరి, మెలి
పిన్నవరగోఁగు దే. వి. కమలపల్లభవృక్షము†
పిపాస. న. వి. నీరుత్రావనిచ్చ, నీరువట్టు
పిపాసితుఁడు. సం. విణ. నీరుత్రావ నిచ్చ కొన్నవాఁడు. రూ. పిపాసి [పిపాసి
పిపానువు. సం. విణ. దప్పిగొన్నవాఁడు,
పిపీలి = పిపీలిక
పిపీలిక. న. వి. ఆఁడుచీమ
పిపీలికము. సం. వి. చీమ, చీమలు కూర్చి పెట్టిన యొకవిసును బంగారము
పిప్పల. సం. వి. పిప్పలిచెట్టు†
పిప్పలకము. సం. వి. కుట్టుసూలు, చుమొన, బండి, గుండుసూది
పిప్పలము. సం. వి. జలము, రావిచెట్టు† పండు, వస్త్రభాండము, బాతు
పిప్పలాదుఁడు. సం. వి. ఒకబుషి
పిప్పలాశనము. సం. వి. ఏనుఁగు [చెట్టు
పిప్పలి. సం. వి. ఔషధవృక్షము†, రావి
పిప్పి. దే. వి. రసముపిండఁగా మిగిలినవస్తువు
పిప్పిక. సం. వి. పండ్లపాచి, దంతమలము, ఆఁడుకాటుకపిట్ట
పిప్పిరి. దే. వి. పిప్పి
పిప్పువు. సం. వి. పుట్టుమచ్చ, తిలకాలకము
పిమ్మట. దే. వి. బొ. వి. మనోవ్యథ, వెనుక, మునుపు, భయము. అవ్య. ద్రు. అనంతరము, పరోక్షముందు
పియ్యి. దే. వి. పీయి
పిర. దే. వి. కానీఁగో నాల్గవభాగము
పిరంగి. దే. వి. సిపాయులు యుద్ధమప్పుడు మందుగుండువేసి గట్టించి కాల్చేడి యినుపబల్ల, శతఘ్ని, ఖడ్గము. రూ. పిరుఁగీ [క్రియము
పిరము. త. విణ. వెల యెక్కువైనది,
పిరి. దే. వి మెలి, వెంటి, గోవెలు తోనగు నవి పుట్టెడుత్రాడు
పిరిగొను. దే. అ. క్రి. వెనఁగొను, మెలి పెట్టు, చట్టమగు, గుంపుకూడు
పిరిపీడను. దే. వి. పీకులాట, బాధ. రూ. పిర్వీకు [లాడు
పిరుపీఁకులాఁడు. దే. అ. క్రి. వెనఁగు
పిరుపీఁకుపేయం. ద్వ. స. క్రి. పీకులాడు, బాధించు
పిర్యాది. దే. విణ. పిర్యాదుచేసినవాఁడు
పిర్యాదు. దే. వి. మొఱ
పిర్వీకు. దే. వి. పిరుపీఁకు

పిటికి. త. విణ. భయశీలుఁడు, భీరువు
పిటికికంద. త. వి. ఆధైర్యము
పిటికిపంద. దే. విణ. భయశీలుఁడు
పిటికిమెకము. త. వి. జింక
పిఱు. దే. వి. వృత్తియందు పిఱుఁదుశబ్ద మునకు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలిన రూపము
పిఱుదిచ్చు. దే. స. క్రి. (వెనుకకు)మరలు
పిఱుఁదు. దే. వి. పొ. మొలకు వెనుకటి భాగము, నితంబము, వెనుక
పిఱుఁదుకొను. దే. స. క్రి. వెంబడించు
పిఱుఁదివియము. దే. అ. క్రి. వెనుకదీయు, పరాఙ్ముఖమగు
పిఱుఁదివుచు = పిఱుఁదివియు, జంకు
పిఱుఁదీయు = పిఱుఁదివియు, జంకు
పిఱుము. దే. వి. పరుషభావము, పరుష భాషణము. విణ. పరుషము, కఠినమైనది
పిఱువడు. ద్వ. అ. క్రి. వెనుదీయు, భయపడు
పిఱుపెట్టు. ద్వ. స. క్రి. అనాదరించు
పిఱుపోవు. ద్వ. అ. క్రి. వెనుదీయు
పిఱుపను = పిఱుపోవు, వెనుకకుఁబోవు
పిఱ్ఱ. దే. వి. పిఱుఁదు, గుదము
పిలక. త. వి. కందగడ్డయందుండు మొలక, తలవెనుక కొద్దిగానుంచుకొన్న జుట్టు. రూ. పిలుక
పిలకము. సం. వి. చర్మరోగవిశేషము
పిలిపించు. దే. స. క్రి. ప్రే. రప్పించు, పిలువఁజేయు. రూ. పిల్పించు.
పిలపిల. దే. వి. మూఁగసుట వచ్చుట పోవుట మున్నగువానియం దగు ననుకరణము
పిలిపిలి. దే. విణ. ముద్దుముద్దు, చిన్నచిన్న
పిఱుఁగు. దే. వి. పీనుఁగు, లుబ్ధుఁడు, పిసినిగొట్టు
పిలుం. దే. వి. కృణము, గడ్డి. రూ. పిల్లు
పిలుక. త. వి. పతీ లోనగువానిపిల్ల. విణ. చిన్నది [పరుషవచనములు
పిలుకు. దే. వి. గర్వము, మదము. బ.
పిలుకుమారు. దే. అ. క్రి. చచ్చు, నాశమొందు. రూ. పిల్కుమాఱు, పిలుకుమాలు
పిల్కుమారు = పిలుకుమారు
పిలుకుమార్చు. దే. స. క్రి. చంపు, నాశము చేయు. రూ. పిలుకుమాల్చు
పిలుకుమాఱు. దే. అ. క్రి. పిలుకుమాలు యొక్క రూపాంతరము [రొక్కును
పిలుచుం. దే. స. క్రి. ఆహ్వానించు, పే
పిల్చు = పిలుచు
పిలుపు. దే. విణ. పిలుక, చిన్నది
పిలుపు. దే. వి. పిలుచుట, ఆహ్వానము
పిలుపుదు = పిలుపు
పిల్క. త. వి. పిలుక
పిల్ల. త. వి. పతీ లోనగువానిసంతతి,ఆఁడుపడుచు. విణ. చిన్న, మొలక
పిల్లఁగ్రోలు = పిల్లఁగ్రోవి
పిల్లఁగ్రోవి. ద్వ. వి. పిల్లనగ్రోవి, మురళి
పిల్లఁడు. దే. వి. మగబిడ్డ
పిల్లకాయ. ద్వ. వి. బాలుఁడు
పిల్లగడ్డము. దే. వి. నదుమమాత్రము కొంచెము వెండ్రుకలుగల గడ్డము
పిల్లగాఁడు. ద్వ. వి. బాలుఁడు [మము
పిల్లగిఱులు. ద్వ. వి. బ. బాలక్రీడావిశే
పిల్లగోరు. ద్వ. వి. బాలక్రీడావిశేషము
పిల్లగోలు. ద్వ. వి. చిన్నకఱ్ఱ
పిల్లజోట్టు. ద్వ. వి. బాలురముండలితీగ
పిల్లది. దే. వి. ఆఁడుపడుచు
పిల్లదీపు. ద్వ. వి. బాలక్రీడావిశేషము
పిల్లదీవి. ద్వ. వి. బాలక్రీడావిశేషము

పిల్లనగ్రోలు = పిల్లనగ్రోవి
పిల్లనగ్రోవి. దే. వి. ఓఁదుటకనువుగా బెజ్జములుచేసిన వెదురుగొట్టము
పిల్లనూఁఁ. దే. వి. నూలిలోపలి చిన్న నూఁఁ, కూఁఁకము
పిల్లపీచర. దే. వి. శతావరి, కాకముద్గము
పిల్లపెసర. దే. వి. కాకిపెసర
పిల్లప్రేగులు. ద్వ. వి. బ. చిన్నప్రేగులు
పిల్లముఁ. స. వి తడికక్కు. విణ. తడికక్కు గలది [చెప్పలు
పిల్లమెట్టుఁఁ. ద్వ. వి. బ. ఒంటియట్ట
పిల్లమెఱుఁఁ దే. వి. తలక్రిందుగావేసెడు లాఁగు, పల్లటిలాఁగు
పిల్లరీ. దే. వి. ఒకవిధమగుపాట
పిల్లలుఁ దే వి. బిడ్డలు
పిల్లవ్రేలు. దే. వి. చిటికెఁనవ్రేలు
పిల్లసన్నాయి. ద్వ వి. చిన్నసన్నాయి
పిల్లాఁడి. దే. వి. పిల్లాణి
పిల్లాకముఁ. స. వి. పక్షిపిల్ల
పిల్లాణి. దే. వి. ఆఁడుదానికాలి నాలుగవ వ్రేలియందలి ఆభరణముఁ. రూ. పిల్లాఁడి
పిల్లి. త. వి. మార్జాలము, దుమ్మున పల్లము చేసికొని యం దణఁగియుండు నల్లి పంటిపురుగు
పిల్లికన్నతనముఁ. దే. వి. వైడూర్యము
పిల్లిగడ్డ. త. వి. పుఁఁగుచేట్టము
పిల్లిపెసర. ద్వ. వి. కాకముద్గ
పిల్లిశీలముఁ. ద్వ. వి. కపటవర్తనము
పిల్లిశూన్యముఁ. ద్వ. వి ఒకవిధమైన చేతబడి
పిల్లుఁ దే. వి. పుల్లు, గడ్డి. రూ. పిలు
పిల్లేయగంతుఁ. దే. వి. తలక్రిందుగావేసెడు లాఁగు, పల్లటి
పిళంగముఁ. స. వి. కపిలవర్ణము, గోరోజన వర్ణము
పిళంగివఁ. స. వి. పనుపువన్నె
పిళంగిలఁ. స. వి. ఇత్తడి [పట్టినవాఁడు
పిశాచకుఁ. స. వి. కుచేరుఁడు, పిశాచము
పిశాచభాషఁ. స. వి. ప్రాకృతభాషావిశేషము
పిశాచముఁ. స. వి. దేవయోనివిశేషము, పిల్లి, ప్రేతము
పిశాచిఁ. స. వి. స్త్రీపిశాచము
పిశిత. స. వి. జటామాంసిమొక్క†
పిశితముఁ. స. వి. మాంసము
పిశునఁ. స.వి. కొండబెండచెట్టు†, స్వల్పక్కయనెడి గంధద్రవ్యము†
పిశునముఁ. స. విణ. సూచించేనది, కొండెములు చెప్పునది, నీచము, దుష్టము, ద్రోహముగలది. వి. కుంకుమపువ్వు, కాకి, దూది, మోసముచే పట్టియిర్చుట
పిశునుఁడుఁ. స. వి. నారదుఁడు, గర్భిణీ స్త్రీల కుపద్రవముచేయు నొక పిశాచముపేరు. విణ. కొండెకాఁడు, దుష్టుఁడు
పిసాణముఁ. దే. వి. ఒకతరహామంచిధాన్యము
పిష్టకముఁ. స. వి. పిండివంట, నూఁబొడి, నేత్రము
పిష్టచక్రముఁ. స. వి. గారె, ఆతిరసము
పిష్టపచనముఁ. స. వి. పిండివంటచేసెడి పాత్రము: ఖూరెలమూఁకుడు
పిష్టపశువు. స. వి. యజ్ఞార్థము పిండితో జేయఁబడినపశువు
పిష్టపూరముఁ. స. వి. నేతియందు పక్వముచేయఁబడిన గోధుమపిండి మొదలగువానితో చేసిన భక్ష్యవిశేషము, పడియము
పిష్టమఁ. స. వి. పిండి, నూఁబిండి, సీసము. విణ. పొడిచేయఁబడినది, పిసుకఁబడినది

పిష్టాతకము. న. వి. వస్త్రములకు వాడున కట్టెదు బుక్కాము, సువాసనగలపొడి. రూ. పిష్టాతము

పిష్టకము. న. వి. అప్పము [ము

పిసు. దే. వి. ఆవివేకము, కార్యము, కామ

పిసక. దే. వి. చెమటచేత కలపెండ్రుకలు జడగట్టిన మంటికి

పిసరు. దే. వి. తునక, లేశము, కడిగిన ధాన్యములో స్రోపుడుపడినది, విష్ఠ

పిసవెట్టి. ద్వ. వి. కామోద్రేకము. విణ. మిక్కిలి పిచ్చివాడు, మూఢుడు

పిసాడి. దే. విణ. ధూర్తుడు

పిసాసి. త. వి. పిశాచి, దుష్టుడు

పిసాళము. దే. వి. వికాసము, పరివాసము, వ్యాపనము, దొంగయెత్తు. ప్రకాశము

పిసాళి. దే. విణ. ప్రకాశముకలది, వ్యాపనముకలది, పరివాసముతోఁగూడినది, కుల్సితస్త్రీ, కుల్సితపురుషుడు, మూఢుడు

పిసాళించు. దే.అ.క్రి. ప్రకాశించు, పరిమళించు, వ్యాపించు, పరివాసముఁజాడు, దొంగయెత్తువేయు, ప్రకటితమగు, చలించు. స. క్రి. పరివాసించు

పిసి. దే. వి. తొలియందుబిగఁగొట్టుటకైన స్తంధముపట్టె మొదలగువాని చివర, తుసి, వేటయందుపయోగించు సాధన విశేషము

పిసిక్లు. దే. వి. బొన్నలు మొదలగువాని యూఁచేబియ్యము, పిసుకుటలు

పిసిడి. దే. వి. లోభి, పిసినిగొట్టు. రూ. పిసిని

పిసినారి. దే. విణ. పిసినిగొట్టు, లోభి

పిసిని. దే. విణ. పిసినివాడు. రూ. పిసిడి

పిసినికాయ. దే. వి. పట్టుపురుగుకాయ

పిసినిగొట్టు. దే. విణ. పిసినారి

పిసినిపురుగు. దే. వి. పట్టుపురుగు, పొత్తినూలి గూటిలోని పురుగు, లోభి

పిసుకు. దే. స. క్రి. పిండిమొదలగువానిని చేతితో మర్దించు, పాచములులోనగువానినొత్తు, గట్టిగా కలుపు, చేతులతో అదుముఁ, ధరూదులచే చేతులు నలుపు

పిహితము. న. వి. కనుఁగప్పఁబడిన. విణ. కప్పఁబడినది

పిళ్లారి. దే. వి. విఘ్నేశ్వరుడు

పిళ్లు. దే. వి. బు దూదలను తీయువీని యాపులను దూదలు చేర్చిన రూపులను మరులుగొలుపుటకైకట్యోనిద్వారమునఁ జొప్పించి లాగెడు తోరపు తాయుచక్కపువెంటి

పీ

పీ. దే. వి. పురీషము, మలము. రూ. పీయి; పియ్యి

పీంగాడి. దే. వి. గోవాపాత్రవిశేషము. రూ. పీంగాణి, పింగాణి

పీఁక. దే. వి. ఆటవికులు ధరించు శిరోభూషణవిశేషము, పక్షియొక్కతోఁకలతోఁ జేసిన యొకవిధమైన తురాయి

పీఁకు. దే. స. క్రి. పెఱుకు, వీసిపెయ్యు, పీడించు. వి. పెనఁగుట [బాధ

పీఁకులాట. దే. వి. పీఁకులాడుట, చిక్కు,

పీఁకులాడు. దే. అ. క్రి. పెనఁగులాడు

పీఁకుపీఁకాడు. దే. స. క్రి. మిక్కిలి పెఱుకులాడు, చెఱుచు

పీఁకె. దే. వి. నాగసరము మొదలగువాద్యముఖమునఁ జొప్పించెడు స్రోనిపుల్ల, బాఁతాపలేఁజుట్టిన చిన్న ఆకుచుట్ట, బూర, తాగఁగా మిగిలిన పొగచుట్ట, గొట్టము, గొంతుక

పీఁకెవాఱు. దే. అ. క్రి. చేప్పటయగు, కృశించు

పీచెమడఁగు. దే.అ.క్రి. ఉక్కడగు,నశించు

పీఁచమడఁచు. దే స.క్రి. ఉక్కడచు,చంపు

పీఁచెము. త. వి. మదము, గర్వము, శక్తి

పీఁచేర. దే. వి. శతావరి, పిల్లపీఁచేర†

పీఁచే. దే. వి. నార, పైపార

పీఁట. త. వి. కూర్చుండెడుపలక, ఆసనము

పీఁటము. దే. వి. దట్టముగఁజేయఁబడినమఁడి

పీఁటవెట్టు. దే.అ.క్రి. లేవక యొకచోటనే పాదుకొనియుండు. స. క్రి. నిలువరించు, ఆఁపు

పీగ్రద్ద. ద్వ. వి. పీలికగద్ద

పీఠమర్దుఁడు. స. వి. శృంగారనాయకసచివులలో నొకఁడు, నట్టువుఁడు, భృంగము వారికి నాట్యముఁజేయు గురువు. విణ. ధృష్టుఁడు

పీఠము. స. వి. పీఁట, మఱాధికారియొక్కస్థానము, గొప్పసింహాసనము

పీఠి = పీఠము

పీఠిక. స. వి. గ్రంథముమొదట వ్రాసెడు జానిపుట్టుపూర్వోత్తరములు

పీడ. స. వి. బాధ, సెబ్బర, కరుణ, సిగదండ, నాశము, గంపం. విణ. బాధాకరమైనది

పీడకుఁడు. స. విణ. బాధకుఁడు

పీడనము. స. వి. పరులచేఁ గలుగురాయిడి, ఆదుముఁడు, గ్రహణము, ధాన్యాదులు దంచుట

పీడించు. స. స. క్రి. బాధించు

పీడితము. స. విణ. పీడింపఁబడినఁడు, పిసుకఁబడినది, గ్రహింపఁబడినది. వి. పీడ, ఆలింగనవిశేషము, చుంబనభేదము, మంత్రభేదము

పీడ్యమానము. స.విణ. పీడింపఁబడుచున్నది

పీత. త. వి. ఎండ్రకాయ

పీత. స. వి. పసుపు

పీతకము. స. విణ. పీతవర్ణముకలది, హరిద్రవృక్షము†, ఆశోకవృక్షము†. హరిదళము, కుంకుమము, పచ్చచందనము, ఇత్తడి, లేనె, కుసుమ†, అగురు†

పీతదారువు. స. వి. దేవదారువృక్షము†

పీతద్రువు. స. వి. మ్రానిపసుపుచెట్టు†

పీతనము. స. వి. కుంకుమపువ్వు, హరిదళము, దేవదారువృక్షము†, జాజి†

పీతపాద. స. వి. గోరువంక, మైనా

పీతబీజ. స. వి. మెంతిచెట్టు†

పీతమణి. స.వి.పుష్యరాగము,పుష్పరాగము

పీతముండము. స. వి. పచ్చేతలపిచ్చోళ

పీతము. స. వి. ఎండ్రకాయ, పసుపవర్ణము, కుసుమపూవు, గంధకము, పుష్పరాగమణి, ఊడుగు, హరిదళము, బంగారు, పానము. విణ. త్రాగఁబడినది, పసుపువర్ణముకలది

పీతసాలకము. స. వి. వేఁగిసచెట్టు†

పీతాంబరుఁడు. స. వి. విష్ణువు, నటుఁడు. విణ. పీత పస్త్రముఁగలవాఁడు

పీతి. స. వి. పానము, గుఱ్ఱము, గతి, ఏనుఁగులొండము, కల్లుదుకాణము

పీలిక. స. వి. ఒకజాతి పచ్చ ఆడవిమొల్ల, మ్రానిపసుపు

పీలిగోరువంక. దే. వి. పక్షివిశేషము

పీలిగద్ద. దే. వి. పీగ్రద్ద, పిఱపరిట్ట

పీలిగుంటు. దే. వి. ముటికికుంట

పీతపు. స. వి. సూర్యుఁడు, అగ్ని, పక్షి, ఏనుఁగలగమికాఁడు, ఉగ్గుగిన్నె,కన్ను

పీతోలు. గ్రా. వి. పైనుండి సన్నచర్మము

పీనము. స. వి. బలుపు, సంతోషము, చెమట. విణ. బలిసినది, పెరిగినది, ఆధికమైనది, సంపన్నము

పీనసము. స. వి. రోగవిశేషము, పడిసెము

పీనస్కంధము. స. వి. ఆడవిపరిది

పీనాహము. స. వి. ఇటిక మొదలగువాని చేతకట్టఁబడినవరివాతికట్టు, తాగాఁడి

పీనుఁగు. దే. వి. శవము, మృతకళేబరము

పీనుఁగుదిండి. దే. వి. పీఠాచము

పీనోధ్ని. స. వి. పెద్దపొదుఁగు గలయావు

పీర్గు దే. వి. పీనుఁగు

పీలు. దే. వి. మలము, విష్ఠ

పీయూషము. ర.వి. అమృతము, పేర్ను పాలు

పీరంగి. దే. వి. ఫిరంగి, యంద్ధసాధనవిశేషము

పీరి. దే. వి. ఒకజాతిగడ్డి

పీరు. దే. వి. పీలు, పిగులు, జీరధార. హిం. వి. మహమ్మదీయులు మొహరము పండుగలో భుజించు చేలిరూపు విగ్రహము. దే. ఆ. క్రి. పీఁటయొక్క రూపాంతరము, పిగులు

పీరుచీ. దే. స. క్రి. పీల్చు. రూ. పీర్చు

పీర్లు. హిం. వి. బ. మహమ్మదీయులు భక్తుల జ్ఞాపకార్థ ముపయోగించు చిహ్నము

పీలి. దే. వి. పక్షివిశేషము, ఓడకు దారి చూపెడుచుక్కాను, పెమిలి, పెమిలిపురి

పీలిక. దే. వి. వస్త్రముయొగవానిఖండము

పీలికాడు. దే. వి. ఓడచుక్కాను త్రిప్పెడువాఁడు, మాలిమికాఁడు

పీలు. దే. ఆ. క్రి. పిగులు [విశేషము

పీలుకము. స. వి. పక్షిపిల్ల, చీమ, క్రిమి

పీలుచు. దే. స. క్రి. జుట్టు, ఉపిరిపట్టి పాడి ముక్కులోపలి కీడ్చుకొను, మ్రింగు, ఇంకఁజేయు. రూ. పీల్చు

పీలుపర్ణి. స. వి. దొండచెట్టు†, చేఁగ †

పీలువాఁది. స. వి. ఒకమతమువాఁడు, వైశేషికుఁడు

పీలువు. స. వి. గొలుసుచెట్టు†, పరమాణువు, బాణము, పుష్పము, వీరుఁగు, క్రిమి, ఎముకతునుక, చేయినడిమిభాగము

పీవ. స. వి. జలము

పీవము. స. విణ. బలిసినది

పీవరము. స. వి. తాఁచేలు, బలిసినది. విణ. క్రొవ్వినది

పీవరి. స. వి. పెద్దపీచేర

పీవరుఁడు. స. వి. లావువాఁడు

పు

పు. ఆప. కర్మధారయమందును కొన్ని చోట్ల తత్పురుషమందును 'మ' వర్ణమున కాదేశముగ, బిందుపూర్వకముగఁ గాని లేకగాని, యాదేశముగా వచ్చు ప్రత్యయము; కొన్ని ధాతువులకు ప్రేరణార్థమున అగమముగా వచ్చు వర్ణము; కొన్ని ధాతువులపై భావాద్యర్థములయందువచ్చు కృత్ప్రత్యయము. [పింజే, డేగ

పుంఖము. స. వి. బాణము క్రిందిచివర,

పుంఖితము. స. విణ. పుంఖానుపుంఖముగాఁ జేయఁబడినది, పెంబడిగాఁ దోఁచునది

పుంగము. స. వి. సమూహము

పుంగర్భము. స. వి. మహోదరము

పుంగవము. స. వి ఎద్దు, ఓషధివిశేషము. విణ. శ్రేష్ఠము

పుంగవుఁడు. స. వి. శ్రేష్ఠుఁడు

పుంగుడు. ద్వి. వి. బొప్పి, తెల్లకుడల కుష్ఠము, పులిపిరి

పుంజము. స. వి. రాశి, స్తోమ

పుంజి. త. వి. సమృద్ధి. విణ. సమృద్ధము. స. వి. రాశి, స్తోగు

పుంజీకొను. దే. అ. క్రి. గుబురుగాను [స్తోగగు

పుంజీ. దే. వి. కాలుగు

పుంజీభవించు. స. అ. క్రి. రాశివడు,

పుంజె. దే. వి. చేను, మెట్టభూమి

పుంజే. దే. వి. మెట్టపొలము, పల్లాధార మును పండెడు నేల

పుంజేయు. త. వి. ముప్పదియొనికలనూలు, ఆఱువదిపోగులనూలు

పుంజొలదండ. త. వి. స్త్రీకంఠాభరణ విశేషము [పురుషజాతి

పుంజు. దే. వి. మగకోడి, పక్షులలో

పుంజుదారి. దే. వి. కుమారస్వామి

పుంజువాలుపు. దే. వి. కుమారస్వామి

పుంట. దే. వి. భూమి, సంజ్ఞ. రూ. పుంటె

ప్రత్యయితుఁడు. స. విణ. నమ్మఁబడిన వాఁడు, ఆప్తుఁడు

ప్రత్యర్థి. స. వి. శత్రువు, ప్రతివాది

ప్రత్యవసానము. స. వి. భోజనము

ప్రత్యవసితము. స. విణ. భుజింపఁబడినది

ప్రత్యవాయము. స. వి. పాపము, దోషము, దురదృష్టము, తగ్గుదల, అడ్డంకి, విరుద్ధ మార్గము, అదృశ్యము

ప్రత్యహము. స. అవ్య. ప్రతిదినము

ప్రత్యాకారము. స. వి. ఖడ్గాదులయొఱ

ప్రత్యాఖ్యాతము. స. విణ. కూడదని నిరాకరింపఁబడినది, నిషేధింపఁబడినది

ప్రత్యాఖ్యానము. స. వి. కూడదని నిరాకరించుట, నిషేధించుట

ప్రత్యాదిష్టము. స. విణ. కూడ దని నిరాకరింపఁబడినది

ప్రత్యాదేశము. స. వి. ప్రత్యాఖ్యానము, ఆదేశము, నిరాకరణము, తెలుపుట

ప్రత్యాబ్దికము. స. వి. ప్రతిసంవత్సరము చేసెడు శ్రాద్ధము

ప్రత్యామ్నాయము. స. వి. బదులు, వైదికములందు ప్రతినిధిగా విధింపఁబడినది

ప్రత్యాలీఢము. స. వి. విలుకాఁడు ఎడమకాలు ముందటికి చోఁచి నిలుచుట

ప్రత్యాశ. స. వి. కలుగునపెడియాశ, ఆడియాస

ప్రత్యాసత్తి. స. వి. సంగతి, చేరిక

ప్రత్యాసన్నము. స. విణ సంగతము, చేరికయైనది

ప్రత్యాసన్నుఁడు. స. విణ. సంబంధము గలవాఁడు, కలిసినవాఁడు

ప్రత్యాసారము. స. వి. వ్యూహము మెనక నుండు మఱియొకవ్యూహము

ప్రత్యాహారము. స. వి. విషయములనుండి నింద్రియములు మరలించుట

ప్రత్యుత్క్రమము. స. వి. ప్రయోగము, యుద్ధప్రయత్నము

ప్రత్యుత్తరము. స. వి. మాఱుత్తరము

ప్రత్యుత్థానము. స. వి. అభ్యుత్థానము, పెద్దలువచ్చినలేచుట, ఉద్యమము

ప్రత్యుత్పన్నమతి. స. విణ. సమయోచితబుద్ధిగలవాఁడు, ప్రతిభావంతుఁడు

ప్రత్యుత్పన్నము. స. విణ. సమయమునకు స్ఫురించునది, కాలోచితమైనది

ప్రత్యుద్గతుఁడు. స. విణ. ఎదురుగొనిపోయిన వాఁడు

ప్రత్యుద్గమము. స. వి. ప్రత్యుత్థానము

ప్రత్యుద్గమించు. స. అ. క్రి. ఎదుర్కొని పోవు

ప్రత్యుద్యాతము. స. విణ. మరలవచ్చిన [చేసినది

ప్రత్యుపకారము. స. వి. మేలుపకు బదులు మేలు

ప్రత్యూషము. స. వి. ప్రభాతము, ప్రాతఃకాలము. రూ. ప్రత్యూషము.

ప్రత్యూషము. స. వి. వేగుజాము

ప్రత్యూహము. స. వి. విఘ్నము, చెలుపు

ప్రత్యేకము. స. విణ. వేఱువేఱు

ప్రత్యేకించు. స. అ, క్రి. ప్రత్యేకముగు, వేఱువేఱగు

ప్రథ. స.వి. ప్రఖ్యాతి, పేరు, కులశీలముల వలనఁ గలుగుప్రసిద్ధి

ప్రథమము. స. విణ. మొదటిది, ముఖ్యము, పూర్వము, (వ్యాక) ప్రథమపురుషము

ప్రభవం. సం. వి. ప్రభావవిభక్తి, పాద్యమి
ప్రభవపురుషము సం. వి. (వ్యా.) ఒక పురుషము, (ఆ, ఈ, వి శబ్దములు), ప్రత్యయవిశేషము
ప్రభితము. సం. విణ. ప్రఖ్యాతినొందినది
ప్రభితి. సం. వి. ప్రఖ్యాతి, ప్రభ
ప్రభితుఁడు. సం. విణ. ప్రఖ్యాతినొందిన వాఁడు [ధిమము
ప్రభిమ. సం. వి. విరివి, గొప్పది. రూ. ప్ర
ప్రదక్షిణము. సం. వి. ప్రదక్షిణించుట, వలగొనుట. విణ. కుడిప్రక్క్రి, కుడికి తిరిగివచ్చునది
ప్రదక్షిణించు. సం. అ. క్రి. దేవతాదుల నుద్దేశించి కుడివైపునకును తిరిగివచ్చు. సం. క్రి. వలగొను [చేయు
ప్రదక్షిణీకరించు. సం. స. క్రి. ప్రదక్షిణము
ప్రదరము. సం. వి. చాణము, చీలుట, విఱుచుట, ఆఁడుదానికి కలుగు రక్తస్రావ రోగము [వాఁడు
ప్రదర్శకుఁడు. సం. విణ. విశదపఱిచి చూపు
ప్రదర్శనము. సం. వి. విశదపఱిచిచూపుట, మాదిరి, బోధనము
ప్రదర్శితము. సం. విణ. విశదపఱిచిచూపఁబడినది, బోధింపఁబడినది
ప్రదాత. సం. విణ. గొప్పదాత [యాచి
ప్రదానము సం.వి. ప్రకృష్టదానము, గొప్ప
ప్రదీపనము. సం. వి. విషభేదము
ప్రదీపము. సం. వి. దీపము, దివ్వె
ప్రదీపించు. సం. అ. క్రి. ప్రకాశించు
ప్రదేశనము. సం. వి. జ్ఞానము, ఉపాయనము, ఉపదేశము [బెత్తిలి
ప్రదేశము. సం. వి. స్థలము, దేశము, జాట్టిలి,
ప్రదేశిని. సం. వి. కొట్టపవ్రేలు. రూ. ప్రదేశని

ప్రదోషము. సం. వి. మునిమాపు, మిక్కిలి దోషము, వేదపాఠము కూడనిదినము
ప్రద్యుమ్నుఁడు. సం. వి. మన్మథుఁడు
ప్రద్యోతము. సం. వి. కిరణము, కాంతి
ప్రద్రావము. సం. వి. యుద్ధములో నుండి పాఱుట, ఓడుట, పలాయనము. రూ. ప్రద్రవము [శాశనము
ప్రధనము. సం. వి. యుద్ధము, చీల్చుట,
ప్రధానము. సం. వి. పరమాత్మ, ప్రకృతి, బుద్ధి, ముఖ్యము, నిశ్చితార్థము. విణ. ప్రశస్తము
ప్రధాని = ప్రధానుఁడు
ప్రధానుఁడు. సం. వి. కార్యనిర్వాహకుఁడు, మధ్యమాధికారి, మంత్రి. వి. వ. ముఖ్యుఁడు [యించుట
ప్రధాలనము. సం. వి. ఫల మపేక్షించి
ప్రధానించు. సం. అ. క్రి. పరుగెత్తు, పాఱు
ప్రధి. సం. వి. బండికంటికడకమ్మి, చేమి
ప్రధ్వంసము. సం. వి. నాశము, చేటు
ప్రస్న. దే. విణ. మనోజ్ఞము, కోమలము, సాంద్రము
ప్రస్నాదనము. దే. వి. అందము, కోమలత
ప్రస్నానం. దే. వి. ఒప్పు,మనోజ్ఞత,అందము
ప్రప. సం. వి. చేలిపందిరి
ప్రపంచనము. సం. వి. విస్తారము, ఆధిక్యము
ప్రపంచబుద్ధి. సం. వి. మోసము
ప్రపంచము. సం. వి. భూలోకము, పంసారము, విరివి, శబ్దవిస్తరము, సమూహము, మోసముచేయుట, మాయ, దృశ్యము, వికాసము, విశేషము [టించు
ప్రపంచించు. సం. స. క్రి. విస్తరించు, ప్రక
ప్రపంచితము. సం. విణ. విస్తరింపఁబడినది, మోసపుచ్చఁబడినది
ప్రపత్తి. సం. వి. భక్తిపరులుచేయుశరణాగతి

ప్రపదనము = ప్రపత్తి
ప్రపదము. సం. వి. దుంగాలు, మోఁగాలు
ప్రపన్నుఁడు.సం.విణ.ప్రపత్తిచేసినవాఁడు, శరణాగతుఁడు
ప్రపర్ణము. సం. విణ. ఆకులులేనిది
ప్రపాఠకము. సం. వి. వేదాధ్యయనములో నొక భాగము
ప్రపాతము. సం. వి. కొండచఱియ, కునికిపాటు, సెలయేఱు, గట్టు, తటాలున నెమర్పుట [ముత్తవ్వ
ప్రపితామహి.సం.వి.ప్రపితామహునిభార్య,
ప్రపితామహుఁడు. సం. వి.ముత్తాత, బ్రహ్మ
ప్రపున్నటము. సం. వి. తగిరిసచెట్టు†
ప్రపుష్ణాటము = ప్రపున్నటము
ప్రపౌండరీకము. సం. వి. పుండరీక మను గంధద్రవ్యము, కుఱుచకొమ్ములు డొడలలగలచెట్టు
ప్రపౌత్రి. సం. వి. పౌత్రునికూఁతురు, మున్మనుమరాలు [మున్మనుమఁడు
ప్రపౌత్రుఁడు. సం. వి. పౌత్రునికొడుకు,
ప్రప్వ. దే. వి. లద్దలు, శకలము
ప్రప్రపితామహుఁడు. సం. వి. ప్రపితామహుని తండ్రి
ప్రఫుల్లము. సం. విణ. వికసించినది, నవ్వునది, ప్రకాశించునది
ప్రబంధము. సం.వి. కావ్యము, కల్పనాకథ
ప్రబర్హము. సం.విణ. ముఖ్యము, మొదటిది
ప్రబలము. సం. విణ. మిక్కిలిబలముగలది. వి. చిఱుత [వర్తిల్లు
ప్రబలు. త. ఆ. క్రి. అతిశయిల్లు, వర్ధిల్లు,
ప్రబలుఁడు. సం. విణ. ప్రసిద్ధుఁడు
ప్రబుద్ధము. సం. విణ. వికసించినది, మేలుకొన్నది [తెలిసినవాఁడు
ప్రబుద్ధుఁడు. సం. విణ. మేలుకొన్నవాఁడు,
ప్రబోధకుఁడు. సం. వి. వైఖానికుఁడు
ప్రబోధనము. సం. వి. అత్తరు, అనుబోధము
ప్రబోధము. సం. వి. మిక్కిలిలేఁచి, మేలుకోలు, జాగారము, మెలఁకువ
ప్రబోధించు. సం. స. క్రి. చక్కఁగా తెలుపు, మేలుకొలుపు, పురికొలుపు, జ్ఞానోపదేశముచేయు
ప్రబోధిక. సం. విణ. లేపునది, జ్ఞానమును కలుగఁజేయునది
ప్రబ్బు. దే. వి. ప్రబ్బలి [మొక్క
ప్రబ్బలి. దే. వి. వెదసవృక్షము, వెత్తపు
ప్రబ్బొను. దే. ఆ. క్రి. వ్యాపించు,నిస్తరించు, కదియు, అతిశయించు. స.క్రి. నిందించు
ప్రబ్బోలు. దే. వి. ప్రబ్బొనుట
ప్రబ్బు. దే. ఆ. క్రి. వ్యాపించు, అతిశయించు, వర్తిల్లు, వర్ధిల్లు, నిందించు, కలయు. వి. నింద
ప్రభ.సం.వి. కిరణము, ప్రభావము,వెలఁగు, కుబేరునిపట్టణము,సూర్యునిభార్య,దుర్గ
ప్రభంజనుఁడు.సం. వి. వాయువు, చక్కఁగా విఱుచువాఁడు
ప్రభవ. సం. వి. ఒకసంవత్సరము
ప్రభవము. సం. వి. పుట్టుక, పరాక్రమము, పుట్టుటకు కారణము, తెలివికి మొదటి చోటు, నధీమూలము
ప్రభవించు. సం. అ. క్రి. పుట్టు, కలుగు
ప్రభవుఁడు. సం. విణ. పుట్టినవాఁడు
ప్రభాకరుఁడు. సం. వి. సూర్యుఁడు, అగ్ని, చంద్రుఁడు, శివుఁడు
ప్రభాగము. సం. వి. భాగము, భిన్నాంకములోని భిన్నాంశము
ప్రభాతము. సం. వి. వేకువ, తెల్లవాఱుటకు ముందు నాల్గుగడియలుగల కాలము

ప్రభావము. స. వి. శక్తి, మాహాత్మ్యము, తేజస్సు, కాంతి, ప్రకాశము
ప్రభావితము. స. విణ. వెలుఁగుచున్నది
ప్రభిన్నము. స. వి. మదముపట్టినయేనుఁగు. విణ. మిక్కిలి భేదింపఁబడినది, పగిలినది [కారము
ప్రభుత్వము. స. వి. రాచతీకము, అధి
ప్రభువు. స. వి. విష్ణువు. విణ. అధిపుఁడు, సమర్థుఁడు [నొకటి
ప్రభుశక్తి. స. వి. శక్తిత్రయములలో
ప్రభూతము. స. విణ. అధికము, సంభూతము, దీర్ఘము, ఎత్తైనది, దశావతారుఁడు చచ్చినవాని నుద్దేశించిచేయు అన్నరాశి
ప్రభృతి. స. వి. మొదలు [భూలదండ
ప్రభ్రష్టము. స. వి. కొప్పునవ్రేలెడు
ప్రమ. స. వి. యథార్థజ్ఞానము, ప్రమితి
ప్రమత్తత. స. వి. నిర్లజ్జత్వము, మిగుల మదించియుండుట
ప్రమత్తుఁడు. స. విణ. ప్రమాదపడినవాఁడు, మిక్కిలి మత్తుగొన్నవాఁడు
ప్రమథనము. స. వి. చేంపుట, చిలుకుట
ప్రమథాధిపతి. స. వి. శివుఁడు
ప్రమథితము. స. వి. నీళ్లుపోయక చిలికిన మజ్జిగ, క్షోభపెట్టఁబడినది
ప్రమథ్యుఁడు. స. వి. శివభటుఁడు
ప్రమద. స. వి. యౌవనాదిమదముగలస్త్రీ, ఆఁడుది [మిక్కిలి మదముగలది
ప్రమదము. స. వి. సంతోషము. విణ.
ప్రమదవనము. స. వి. ఉద్యానవనము
ప్రమదావనము = ప్రమదవనము
ప్రమనుఁడు. స. విణ. సంతోషముగొందిన యౌవన్యగలవాఁడు
ప్రమాణపురుషుఁడు. స. వి. న్యాయము తీర్చువాఁడు
ప్రమాణము. స. వి. ప్రత్యక్షాదిజ్ఞానకారణము, సత్యము, మేర, శాస్త్రము, కొలతూనిక మొదలయినమానము, సత్యత్వాదిత్వము, దృష్టాంతము, త్రైరాశిక గణితమున మొదటిరాశి, హేతువు, ఒట్టు. ఏ. ఎఱుఁగునది
ప్రమాణీకము. స. వి. సత్తుకము [నించే
ప్రమాణీకరించే. స. అ. క్రి. సత్యముగా
ప్రమాత. స. విణ. ఎఱిఁగెడువాఁడు
ప్రమాతామహి. స. వి. మాతామహుని తండ్రిభార్య [మహునితండ్రి
ప్రమాదామహుఁడు. స. వి. మాతా
ప్రమాదము. స. వి. ఏమఱుపాటు, అసావధానచిత్తవిపత్తు
ప్రమాది. స. వి. ఒకసంవత్సరము. రూ. ప్రమాధి. విణ. ప్రమాదముగలవాఁడు
ప్రమాదిక. స. వి. అజాగ్రత్తగలస్త్రీ
ప్రమాదీచ స. వి. ఒకసంవత్సరము
ప్రమాపణము స వి. చేంపుట
ప్రమితము. స. విణ. కొలఁతచేయఁబడినది, రుజువుచేయఁబడినది
ప్రమితి. స. వి. యథార్థజ్ఞానము, ప్రమ
ప్రమిద. దే వి. దీపము వెలిఁగించెడు పాత్రము, మల్లకము
ప్రమీతము. స. విణ. యజ్ఞమునందు చేంపఁబడినది, చేఁచినది
ప్రమీల. స. వి. తనికిపాటు, తండ్రి, ఆఁడుములరూపాదేవకపురాణి
ప్రముఖము. స. వి జరుగుచున్నకాలము, పుచ్ఛాగ్రపృష్ఠము. విణ. ముఖ్యము, మొదలైనది

ప్రముఖుఁడు. స. విణ. ముఖ్యుఁడు
ప్రముదితుఁడు.స.విణ.సంతోషించినవాఁడు
ప్రమేయము. స. విణ. యథార్థముగా ఎఱుఁగఁదగినది. వి. సంగతి, సమయము
ప్రమేహము. స. వి. మూత్రకాద్యము
ప్రమోదము. స. వి. సంతోషము
ప్రమోదించు. స. అ. క్రి. సంతోషించు
ప్రమోదూత. స. వి. ఒకసంవత్సరము. రూ. ప్రమోదము
ప్రమ్లిద. దే. వి. ప్రమిద
ప్రమ్ల. దే. స. క్రి. పరిపేష్టించు
ప్రయతుఁడు. స. విణ. పరిశుద్ధుఁడు, పట్టుగలవాఁడు
ప్రయత్నము. స. వి. మిక్కిలి యత్నము, పూనిక, ఉచ్చారణ యత్నవిశేషము, గుణవిశేషము [చు, సమకట్టు
ప్రయత్నించు.స.అ.క్రి. మిక్కిలియత్నించు
ప్రయస్తము. స. విణ. సాకాంక్షింపఁబడిన పదార్థము
ప్రయాగ. స. వి. తీర్థవిశేషము
ప్రయాగము. స. వి. తీర్థవిశేషము,ధాన్యవిశేషము, యజ్ఞము, సృష్టము
ప్రయాణము. స. వి. బయలుదేఱుట,పరయనము, దండెత్తిపచ్చుట, మరణము
ప్రయాణించు. స. అ. క్రి. ప్రయాణమగు, ప్రయాణముచేయు
ప్రయాతము. స. విణ. ప్రయాణమైపోయినది, ప్రస్థితము, మట్టడి
ప్రయాయము. స. వి. ధాన్యాదులపెలను చోటించుట, నిడివి [పాటుపడు
ప్రయాసపడు. మి. అ. క్రి. శ్రమపడు, ప్రయాసపెట్టు. మి. స. క్రి. బాధించు
ప్రయాసము. స. వి. శ్రమము, పాటు, పూనిక
ప్రయి. దే. వి. నింద. సడి రూ. ప్రై,
ప్రయుక్తము. స. విణ. ప్రయోగింపఁబడినది, మిక్కిలి కూడుకొన్నది, పడ్డికియఁబడినది, కాడికిఁ గట్టఁబడినది
ప్రయుతము. స. వి. పడిలక్షలు. విణ. పదిలక్షలుగలది, చక్కఁగా కూడినది
ప్రయోక్త. స. విణ. ప్రయోగించేవాఁడు, కర్త, అప్పిచ్చువాఁడు
ప్రయోగము. స. వి. నడపుట, మంత్రతంత్రాదులను నడపుట, చేఁతబడి, కర్తృకర్మక్రియలకూడిక, యత్నము, తంత్రము, ఔషధము నుపయోగించుట, ఉపయోగము, ప్రోయఁబడుట,కసఁబఱచుట, వాడుక, చేయఁబడ్డది, కార్యము, ఆరంభము, ఆధారము, ఫలితము, ఆసలు, వడ్డికిచ్చుట,దృష్టాంతము
ప్రయోగించు. స. స. క్రి. నడపు,మంత్రతంత్రాదులను నడపు, గ్రంథమునందు వాక్యము నుపయోగించు, మందు నుపయోగించు, చేఁతబడిపెట్టు
ప్రయోజకుఁడు. స. విణ. ప్రయోగించువాఁడు, కార్యము నెఱవేర్చువాఁడు, శేర్వరి
ప్రయోజనము. స. ధి. కార్యము, హేతువు, ఉపయోగము, లాభము [ప్రై యిడు
ప్రయ్యిడు. దే. స. క్రి. నిందమోపు. రూ.
ప్రరోహము. స. వి. మొలక, అంకురము
ప్రలంబఘ్నుఁడు. స. వి. బలరాముఁడు
ప్రలంబము. స. వి. ముక్యాలహారము, స్తనము,మొమ్ము,మెడకుఁజుట్టినపూదండ. విణ. మిక్కిలి వ్రేలాడునది
ప్రలంబాండుఁడు. స. వి. వ్రేలాడుచున్న వృషణములు గలవాఁడు
ప్రలంబితము. స. విణ. వ్రేలాడుచున్నది

ప్రలంభము. సం. వి. వంచనము
ప్రలపనము. సం. వి. సంభాషణము, వదరుట, వినవిపరవియేడ్చుట, అర్థశూన్యమైనమాట [పలవరము
ప్రలాపము. సం. వి. అర్థశూన్యమైనమాట,
ప్రలాపించు. స. అ. క్రి. అర్థశూన్యము లైనమాటలు ఆడు, పలవరించు
ప్రలేపము. సం. వి. పూతపూసెడువందు
ప్రలోభనము. సం. వి. మృగములను పట్టుటకు పెట్టుకుచ్చు, వలపించుట
ప్రలోభము. సం. వి. మిక్కిలిలోభము
ప్రలోభించు. స. స. క్రి. ఆసగొనఁజేయు, మోసగించు
ప్రల్ల. దే. వి. అర్థములేనిమాట, వెడమాట
ప్రల్లఁడనము. దే. వి. ప్రల్లదము, రోషము
ప్రల్లదకాఁడు. దే. విణ. ప్రల్లదుఁడు
ప్రల్లదము. దే. వి. పారుష్యము, దుర్భాషణము, దుష్కృత్యము, వదరుఁబోఁతుతనము, గర్వము. విణ. గర్వముతోఁగూడినది, పనికిమాలినది [మారి
ప్రల్లదీఁడు. దే. విణ. దుష్టుఁడు, తలకొల్లప్రల్లదుఁడు = ప్రల్లదీఁడు [లాడునది
ప్రల్లదురాలు. దే. విణ. దుర్భాషణము
ప్రవక్త. సం. విణ. చక్కఁగా మాటలాడువాఁడు, వాగ్మి, వేదాదులయర్థము బోధించువాఁడు, భగవల్ప్రేరితుఁడై పలుకువాఁడు, దైవాదేశముగలవాఁడు
ప్రవచనము. సం. వి. వేదము, గొప్పమాట, చాటుట, అర్థము వివరించుట, వాగ్గాటి
ప్రవచనీయము. సం. విణ. చేక్కఁగా మాటలాడఁదగినది
ప్రవణము. సం. వి. చతుష్పథము. విణ. వాటపుపల్లము, ఒఱగినది, ఆసక్తిగలది, సిద్ధముగ నున్నది. వి. కడుపు, శాల్గిదారులు కలియుంచోటు
ప్రవణుఁడు. సం. విణ. ఆసక్తుఁడు, సమ్మతుఁడు, సమర్థుఁడు
ప్రవయుఁడు. సం. విణ. వృద్ధుఁడు, మనలి
ప్రవరము. సం. వి. పేరు, కులము, గోత్రము. విణ. శ్రేష్ఠము. రూ. ప్రవరుఁ.
ప్రవరుఁడు. సం. విణ. శ్రేష్ఠుఁడు
ప్రవర్గ్యము. సం. వి. యాగవిశేషము
ప్రవర్గ్యుఁడు. సం. వి. పురోహితుఁడు
ప్రవర్తకుఁడు. సం. వి. నడపువాఁడు, కారకుఁడు
ప్రవర్తనము. సం. వి. ప్రవర్తిల్లుట, నడపుట, ఆచారము. రూ. ప్రవర్తన
ప్రవర్తమానము. సం. విణ. నడచేచేయుఁడు వది, జేరుచుండునది
ప్రవర్తించు. స. అ. క్రి. నడచు
ప్రవర్తిల్లు. స. అ. క్రి. నడచు, కడఁగు, ఉండు, పుట్టు. రూ. ప్రవర్తిలు
ప్రవర్తులు. సం. వి. బ. భేదులు
ప్రవర్ధిల్లు. స. అ. క్రి. మిక్కిలివృద్ధిఁబొందు
ప్రవల్హిక. సం. వి. గూఢముగా నుంచేఁబడిన యర్థము గలకావ్యవిశేషము
ప్రవహణము. సం. వి. అందలము మొదలయినవాహనము, బాలకాదుల క్రీడాశకటము, పుట్టిలుండి, ఒకవిధవసు పడవ
ప్రవహము. సం. వి. బహిర్గమనము, మహావాయువు [పాఱు
ప్రవహించు. స. అ. క్రి. ప్రవాహము
ప్రవాణము. సం. వి. నేతవస్త్రముల కంచు గట్టుట
ప్రవాణి. సం. వి. సాలెవానిసాధనవిశేషము
ప్రవాదము. సం. వి. కారణములేకయే కలిగి దేశమంతట వ్యాపించినమాట, వదంతి

ప్రవారణము. సం. వి. ఫలమునుగోరి చేయుం దానము, నిషేధము

ప్రవాసనము. సం. వి. చేంపుట, పరస్థలనివా సము, పరదేశమునకు పెడలఁగొట్టుట

ప్రవాసము. సం. వి. పరదేశవాసము, పర దేశగమనము [యాత్ర చేయువాఁడు

ప్రవాసి. సం. విణ. యాత్రికుఁడు, పరదేశ

ప్రవాహము. సం. వి. పెల్లువ, పరంపర, ప్రవృత్తి [శాలు

ప్రవాహిక. సం. వి. అతిసారరోగము, పాచి

ప్రవాళము. సం. వి. పగడము, చిగురు, వీణాదండము.

ప్రవితతి. సం. వి. సమూహము

ప్రవిదారణము. సం. వి. యుద్ధము, పోరు, మిక్కిలిచీల్చుట, అల్లరి [సము

ప్రవిశ్లేషము. సం. వి. ఎడఁబాయుట, ప్రవా

ప్రవిష. సం. వి. అతివిష†

ప్రవిష్టుఁడు. సం. విణ. ప్రవేశించినవాఁడు

ప్రవీణత. సం. వి. నేర్పు, నిపుణత

ప్రవీణుఁడు. సం. విణ. నిపుణుఁడు, తీర్పరి

ప్రవృత్తుఁడు. సం. విణ. ప్రవర్తించినవాఁడు

ప్రవృత్తి. సం. వి. ప్రవేశము, నడత, వృత్తాంతము, బ్రతుకుతెరువు, వృద్ధి, కనఁబడుట, ఆరంభము, గుణము, ఉప యోగము, కట్టుదల, ఆర్థము, చొక చక్యము, సదాచారము, అదృష్టము. చికీర్ష [పొందినది

ప్రవృద్ధము. సం. విణ. పెరిగినది, వృద్ధి

ప్రవేకము. సం. విణ ముఖ్యము, ప్రధాన వస్తువు

ప్రవేణి. సం. వి. వీనుఁగుమీఁదఁ బఱచెడి యొత్తుకంబళి, సర్వాకారముగా అల్లిన జేడ, (నదీ) ప్రవాహము

ప్రవేదనము. సం. వి. చాటించి చెప్పుట, ప్రకటనముచేయుట

ప్రవేపము. సం. వి. వణకుట, కంపము

ప్రవేశనము. సం. వి. ప్రవేశపెట్టుట, చొప్పించుట, సింహద్వారము, తల వాకిలి

ప్రవేశించు. సం. ఆ. క్రి., స. క్రి. చొచ్చు

ప్రవేష్టము. సం. వి. బాహువు, చేయి, వీనుఁగుపై నారోహకుఁడు కూర్చుండు పట్టు

ప్రవ్యక్తము. సం. వి. స్పష్టము, పెల్లడి

ప్రవ్రజితుఁడు. సం. విణ. సన్యాసి

ప్రవ్రజ్య. సం. వి. సన్యాసాశ్రమము, పర్య టనము, త్రిప్పట

ప్రవ్వ. దే. వి. కుండ, పరఁటి

ప్రశంస. సం. వి. స్తోత్రము, ప్రస్తావము

ప్రశంసనము. సం. వి. పొగడిక

ప్రశంసించు. సం. స. క్రి. స్తోత్రముచేయు, ప్రస్తావముచేయు

ప్రశమనము. సం. వి. మిక్కిలిశాంతి, వధ, అస్త్రవిశేషము

ప్రశస్తకుఁడు. సం. విణ. ప్రసిద్ధుఁడు

ప్రశస్తము. సం. విణ. ప్రసిద్ధికెక్కినది, చేయి నూనె మొదలగువానిచే పొగరఁ బడినది, శ్రేష్ఠమైనది

ప్రశస్తి. సం. వి. ప్రసిద్ధి

ప్రశస్యము. సం. విణ. ప్రసిద్ధికెక్కఁదగినది

ప్రశాంతి. సం. వి మిక్కిలిశాంతి

ప్రశాంతుఁడు. సం. విణ. మిక్కిలి శాంతి నొందినవాఁడు

ప్రశాఖక. సం. వి. చిన్నకొమ్మ

ప్రశిష్యుఁడు. సం. వి. శిష్యునిశిష్యుఁడు

ప్రశ్నదూతి. సం. వి. పొడుపుకథ

ప్రశ్నము. సం. వి. అడుగుట

ప్రశ్నించు. స. స. క్రి. ప్రశ్న వేయు
ప్రశ్రయము. స. వి. అనువయము, అడుగ కొనుట
ప్రశ్రితుఁడు. స. విణ. వినీతుఁడు
ప్రష్ట. స. విణ. అడుగువాఁడు
ప్రష్టవాహము. స. వి. ధనుపణిడుటకు శాఁడిమోనెడియెద్దులదాఁపువఁ గట్టెడి కోడె
ప్రష్టుఁడు. స. విణ. అగ్రేసరుఁడు
ప్రష్ఠాహి. స. వి. తొలిచూలిపడ్డ. రూ. పష్ఠాహి
ప్రసంగము. స. వి. విషయవిస్తరము, ప్రస్తావము, వాదము, సంభాషణ, చేరిక, భక్తి, సంబంధము, కలయిక, తరుణము, సంగతి, లాభము, అంశము
ప్రసంగించు. స. ప. క్రి. ఏదేని యొకవిషయమును విస్తరించిచెప్పు, ప్రస్తావించు, పాదించు, సంభాషించు
ప్రసక్తి. స. వి. ప్రస్తావము, ప్రసంగము, అంశము. సంబంధము, అంటియుండుట, చేరిక, శక్తి, లాభము
ప్రసక్తించు. స. అ. క్రి. ప్రస్తావమునకు వచ్చు, సంధించు
ప్రసన్న. స. వి. తెల్లు, నిర్మలము, సంతుష్టము
ప్రసన్నత. స. వి. సుముఖత్వము, నిర్మలత్వము [ష్టము, దయగలది
ప్రసన్నము. స. విణ. నిర్మలము, సంతు
ప్రసన్నుఁడు. స. వి. దయదలవాఁడు, సంతోషించినవాఁడు
ప్రసభము. స. వి. బలాత్కారము, వేగము
ప్రసరణము. స. వి. అంతట సేనవ్యాపించుట. పలాయనము
ప్రసరణి = ప్రసరణము
ప్రసరము. స. వి. వ్యాపనము, వేగము, ఇనుపదొణము, వినయము, ప్రణవము, యుద్ధము [ర్తించు
ప్రసరించు. స. ఆ. క్రి. వ్యాపించు, ప్రవ
ప్రసరిల్లు = ప్రసరించు
ప్రసర్పణము. స. వి. వ్యాపనము, చాఁగుట
ప్రసవంతి. స. వి. పొవ్వులుపడుచున్న స్త్రీ
ప్రసవనము. స. వి. విడ్డను కనుట
ప్రసవబంధనము. స. వి. తొడిమ, వృంతము
ప్రసవము స. వి. కానుపు, పుట్టుక, విడ్డ, పువ్వు, పండు, ప్రసవాయాసము
ప్రసవించు. స. స. క్రి. విడ్డనుగను
ప్రసవిత్రి. స. వి. తల్లి, జనని
ప్రసవ్యము. స. విణ. తుడి, ఎడము, అనుకూలము, ప్రతికూలము
ప్రసాదనము. స. వి. లేర్పుట, బహుమానము, అన్నము
ప్రసాదని. స. వి. మూలుగుచెట్టు†
ప్రసాదము. క. వి. ప్రసన్నత, అనుగ్రహము, నైవేద్యము పెట్టినఅన్నము మొదలగునది, శాంతి, మంచి స్వభావము, నిర్మలత్వము, స్వచ్ఛత, దానము, క్షేమము. రూ. ప్రసత్తి [యించు
ప్రసాదించు. స. స. క్రి. అనుగ్రహించి
ప్రసాదితము. స. విణ. శాంతిపఱుపఁబడినది, పూజింపఁబడినది, నిర్మలముగఁ జేయఁబడినది, అడుగఁబడినది. వి. విచారణ, వివాదాంశము, ప్రత్యుత్తరమును కోరునంశము, ఒకదానిలోనిభాగము, వేదములోనిభాగము
ప్రసాధనము. స. వి. వస్త్రాద్యలంకరణము, కార్యమును సాధించుట
ప్రసాధని. స. వి దువ్వెన

ప్రసాధితుఁడు. స. విణ. వస్త్రాదులచేత అలంకరింపఁబడినవాఁడు

ప్రసారణము. స. వి. చాఁచుట, తెరుచుట

ప్రసారణి. స. వి. గొంతెమగోరుచెట్టు

ప్రసారము. స. వి. వ్యాపనము

ప్రసారి. స. విణ. ప్రసరించినది

ప్రసారితము. స. విణ. చాపఁబడినది

ప్రసితి. స. వి. నిర్బంధము

ప్రసితుఁడు. స. విణ. ఆసక్తిగలవాఁడు

ప్రసిద్ధము. స. విణ. ప్రసిద్ధికెక్కినది, అలంకరింపఁబడినది

ప్రసిద్ధి. స. వి. ఖ్యాతి, అలంకారము

ప్రసుప్తి. స. వి. గాఢనిద్ర, బహిర్వాయువు

ప్రసువు. స. వి. తల్లి, ఆడుగుఱ్ఱము

ప్రసూత. స. వి. బాలెంతరాలు

ప్రసూతము. స. వి. పువ్వు. విణ. పుట్టినది

ప్రసూతి. స. వి. కానుపు, పుట్టుక, బిడ్డ

ప్రసూతిక. స. వి. బాలెంతరాలు

ప్రసూతిజము. స. వి. బాధ, దుఃఖము

ప్రసూనకము. స. వి. మొగ్గ, పుష్పము

ప్రసూనము. స. వి. పుష్పము, ఫలము, మొగ్గ. విణ. పుట్టినది

ప్రసృత. స. వి. కాలిపిక్క

ప్రసృతము. స. వి. చేర. విణ. పెరిగినది, తీర్చఁబడినది, వ్యాపింపఁజేయఁబడినది

ప్రసృతి. స. వి. చేర, పుడిసిలి, రెండుపలములకొలఁది [కాఱుట

ప్రసేకము. స. వి. చిల్లుట, జోఁ ఱు ట,

ప్రసేకి. స. వి. చిన్నతోఁట

ప్రసేవకము. స వి వీణకరివె

ప్రసేవము. స. వి. గ్రహణిరోగము

ప్రస్తరము. స. వి. డాయి, రత్నము, పల్లవశయ్య

ప్రస్తరించు. స. స. క్రి. విస్తరించు, ఛందఃప్రస్తారముచేయు

ప్రస్తవము. స. వి. విషయము

ప్రస్తారము. స. వి. ఛందశ్శాస్త్రమునందలి ప్రత్యయవిశేషము

ప్రస్తావన. స. వి. స్తోత్రము, ఆరంభము, నాటకములో మొదటిసంభాషణ

ప్రస్తావము. స. వి. అవసరము, చెప్పుట, సమయోచితము, కాలము, వీథిక, ఆరంభము, అంశము, ప్రస్తావన

ప్రస్తావించు. స. స. క్రి. ప్రస్తావనఁజేసి తెచ్చు, ముచ్చటించు

ప్రస్తుత. స. వి. పొగడఁగుచేసినయాపు

ప్రస్తుతము. స. విణ. మిక్కిలి స్తుతింపఁబడినది, ప్రయత్నముచేయఁబడినది, చెప్పఁబడినది, సిద్ధముచేయఁబడినది, చేతనున్నది, యోచింపఁబడుచున్న యంశము

ప్రస్తుతి. స. వి. మిక్కిలిస్తోత్రము

ప్రస్తుతించు. స. స. క్రి. మిక్కిలిస్తుతించు

ప్రస్థపుష్పము. స. వి. మరువము

ప్రస్థమానము. స. వి. ఱూము లోనగువాని కొలత [శస్త్రము

ప్రస్థవము. స. వి. ప్రస్థమానము, కొండ

ప్రస్థానము. స. వి. ప్రయాణము, పద్ధతి, మరణము. [నముచేయు

ప్రస్థాపించు. స. స. క్రి. చేక్కఁగాస్థాపనము

ప్రస్థాపితము. స. విణ. చక్కఁగాస్థాపింపఁబడినది [నది

ప్రస్థితము. స. విణ. ప్రయాణమైపోయి

ప్రస్ఫుటము. స.విణ. వికసించునది,స్ఫోటక

ప్రస్ఫుమ. స. వి. మనుమనిభార్య

ప్రస్ఫోటనము. స. వి చేఁత, చెల్ల, ప్రకాశనము

ప్రస్యందమం. సం. వి. అతిసేచనముగలది
ప్రస్రవణమం. సం. వి. సెలయూట, చెమట
ప్రస్రావమం. సం. వి. మూత్రము, ఉచ్చి
ప్రహతమం. సం. వి. కొట్టఁబడినది, పొడిచేయఁబడినది [కొట్టుట
ప్రహరణమం. సం. వి. ఆయుధము, దెబ్బ
ప్రహారమం. సం. వి. కోమ, దెబ్బ
ప్రహారి. త. వి. ప్రాకారము
ప్రహారించు. సం. సు. క్రి. దెబ్బతీయు, కొట్టు
ప్రహారిచరించు. దే. అ. క్రి. ప్రదక్షిణించు, చుట్టివచ్చు
ప్రహారిచుట్టు. దే. అ. క్రి. ప్రదక్షిణించు
ప్రహారిదిరుగు = ప్రదక్షిణించు
ప్రహాసనమం. సం. వి. నాటకభేదము, పెద్దనవ్వు, పరిహాసము
ప్రహసించు. సం. అ. క్రి. పెద్దనవ్వునవ్వు
ప్రహసితమం. సం. వి. శిరఃకంపముతోఁగూడిన నవ్వు
ప్రహస్తమం. సం. విం. చేపేటము, చేప్పుట
ప్రహారకుఁడు. సం. విణ. ప్రహారించేనాఁడు
ప్రహారమం. సం. వి. ప్రహారము, దెబ్బ, చంపుట
ప్రహారి. సం. విణ. ప్రహారకుఁడు
ప్రహాసకుఁడు. సం. వి. హాస్యగాఁడు
ప్రహాసమం. సం. వి. అట్టహాసము, పరిహాసము
ప్రహి. సం. వి. నూయి, వండినపప్పు
ప్రహితమం. సం. వి. వింటనుండి విడువఁబడిన బాణము. విణ. పంపఁబడినది
ప్రహితుఁడు. సం. విణ. వ్యుత్పన్నుఁడు
ప్రహృష్టమం. సం. విణ. సంతోషింపఁజేయఁబడినది [వంట, పొడుపుకథ
ప్రహేళకమం. సం. వి. ఒకతరహా పిండి
ప్రహేళిక. సం. వి. గూఢముగా నుంచఁబడిన యర్థముగల కావ్యవిశేషము
ప్రహ్లత్తి = ప్రహ్లాదము [వాఁడు
ప్రహ్లాన్నుఁడు. సం. విణ. సంతోషించిన
ప్రహ్లాదమం. సం. వి. సంతోషము, శబ్దము
ప్రహ్వమం. సం. విణ. నమ్రము, ఆసక్తము, వాటమైనది, వంగినది
ప్రళయమం. సం. వి. కల్పాంతము, అపాయము, మృత్యువు, మూర్ఛ

ప్రా

ప్రా. త. విణ. వృత్తియందు ప్రాతశబ్దము నకు లుప్తాదేశము, (దీనికి వృత్తియందు అచ్చు పరమగునపుడు యడాగమమును, పరమమలు పరమగుపుడు నుగాగమమం పగు.) పురాతనమైనది, శ్రేష్ఠమైనది
ప్రాంగణమం. సం. వి. ముంగిలి, ప్రదేశము
ప్రాంచల్. సం. శత్ర. ప్రకాశించెడు
ప్రాంజలి. సం. వి. చేమోడ్పు [మూల
ప్రాంతమం. సం. వి. తిరము, సమీపము, ఎల్ల,
ప్రాంతరమం. సం. వి. అడవి, దూరమైన యెడారిస్థలము, పాలిమేర, తొట్టి
ప్రాంశువు. సం. విణ. పొడుగైనది, ఉన్నతము
ప్రాఁకు. దే. అ. క్రి. ఎక్కు, తొమ్మలతో వేరుగు, ఉన్నతస్థానమునొందు, వ్యాపించు. వి. తీఁగె లల్లుకొనుటకు సమీపమున నుంచుకొయ్య మొదలగునవి, మాలిన్యము, పాఁచి, మోఁకాళ్లచేతులు క్రిందసానుకొని జరగుట [ణము
ప్రాఁకుడు. దే. వి. ప్రాఁకుట, పాఁచి, పోవ
ప్రాఁకుదెంచు. దే. అ. క్రి. ప్రాఁకు

ప్రాఁపులాఁడు. దే. అ. క్రి. ప్రాఁకియెక్కు. స. క్రి. ఆశ్రయించు, బలిమాలు

ప్రాఁపొను. దే. అ. క్రి. పాఁచిపట్టు

ప్రాఁగల్బము. త. వి. వేదము

ప్రాఁచి. త. విణ. పాఁచి

ప్రాఁజేసువులు. దే. వి. బ. వేదములు

ప్రాఁత. త. వి. భృత్యుఁడు, వస్త్రము, జీర్ణ వస్త్రము, పరిచితుఁడు. విణ. పురాతనము, పూర్వము, జీర్ణము

ప్రాఁతగిల్లు. త. అ. క్రి. ప్రాఁతవడు. రూ. ప్రాఁతగిలు

ప్రాఁతవడు. త. అ. క్రి. ప్రాఁతవియగు

ప్రాఁబడు. త. అ. క్రి. ప్రాఁతగిల్లు, అలవడు

ప్రాఁబలుతులదనీ. త. వి. బ్రహ్మ

ప్రాఁబలుతులు త. వి. వేదము. రూ. ప్రాఁత పలుతులు. రూ. ప్రాఁబల్కులు

ప్రాక. దే. వి. పాక [ప్రకటము

ప్రాకటము. దే. విణ. ప్రసిద్ధము. రూ. ప్రాకర్షకుఁడు. స. విణ. ఇతరునిభార్యవలనఁ బోషింపఁబడువాఁడు

ప్రాకృషుఁడు. స. విణ. ఇతరుని భార్య చే పోషింపఁబడువాఁడు

ప్రాకామ్యము. త. వి. ఒక యైశ్వర్యము, మనస్సాక్షి

ప్రాకారము. స. వి. గుడి మొదలగువాని చుట్టుగోడ, ప్రహరి

ప్రాకాశ్యము. స. వి. ప్రసిద్ధి. కీర్తి

ప్రాకృతము. స. వి. ఒకానొకభాష. విణ. నీచమైనది

ప్రాకృతుఁడు. స విణ. పామరుఁడు, నీచుఁడు

ప్రాకెన. త. వి. పాకెన, పెండ్లి మూఁడవ నాఁడు

ప్రాకెన్న. త. వి. పాకెన్న

ప్రాక్తనము. స. విణ. పురాతనము

ప్రాఖర్యము. స. వి. చేఱుకుఁదనము, ఉద్రేకము, పట్టుదల, దుర్హార్ఢము

ప్రాగల్భ్యము. స. వి. ప్రగల్భము, ప్రౌఢిమ, పెంకెతనము, అంకస్తు

ప్రాగారము. స. వి. ఇల్లు, భవనము

ప్రాగుత్తరము. స.విణ. పూర్వోత్తరదిక్కుది

ప్రాగ్భారము. స. వి. అతిశయము, పర్వతము లోనగువాని శిఖరము

ప్రాగ్రము. స. వి. చిట్టచివర, ఎట్టయెదుట

ప్రాగ్రసరుఁడు. స. విణ. ముందునడుచువాఁడు, మొదటివాఁడు

ప్రాగ్రహారము. స. విణ. ముందు వడచేనది, మొదటిది. రూ. ప్రాగ్ర్యము

ప్రాగ్రియము = ప్రాగ్రహారము [గృహము

ప్రాగ్వంశము. స. వి. యజ్ఞశాలాప్రాంత

ప్రాఘూరము. స. వి. జలాదిధార

ప్రాచి. వి. వి. తూర్పు, పచ్చాకుచెట్టు

ప్రాచితము. త. వి. ప్రాయశ్చిత్తము

ప్రాచీన. స. వి. చిఱుబొద్దిచెట్టు

ప్రాచీనబర్హి. స. వి. ఇంద్రుఁడు, ఒకానొకరాజు, ఈశ్వరుఁడు

ప్రాచీనము. స వి. కంపకోట. విణ. పూర్వదిశయందుఁ గలిగినది, పూర్వకాలమునందుఁ గలిగినది

ప్రాచీనావీతము. స. వి. అపసవ్యముగా వేసికొన్న జందెము

ప్రాచీరము = ప్రాచీనము, కంపకోట

ప్రాచుర్యము. స. వి. ప్రచురత్వము, బాహుళ్యము [వరుణుఁడు

ప్రాచేతసుఁడు. స. వి. వాల్మీకిమహాముని, ప్రాచ్యము. స. వి. శాలావలియనుదియెల్లగాఁగల ప్రాగ్దక్షిణముల మధ్యదేశము. విణ. తూర్పుదిక్కునందలిది

ప్రాజకుడు. సం. వి. రథముసడపువాడు, బండితోలువాడు

ప్రాజనము. సం. వి. మునికోల, తోత్రము

ప్రాజాపత్యము. సం. వి. అధికారము, ఇష్టి విశేషము, ఒకవిధమగు వివాహము. విణ. బ్రహ్మసంబంధమగునది, రోహిణీ సహిత్రము

ప్రాజిత. సం. వి. సారథి, లేదుర్వున్నవి

ప్రాణాతు. దే. వి. పాడకపక్షాయి

ప్రాజ్ఞ. సం.వి. బుద్ధి,మంచిబుద్ధిగలవాడుది

ప్రాజ్ఞి. సం. వి. శాస్త్రవ్యవహారమునందు మిక్కిలి తెలివిగల యాడుది, పండితునిభార్య

ప్రాజ్ఞుడు. సం. వి. పండితుడు, సమర్థుడు

ప్రాజ్యము. వి. వి. అధికము [ధికారి

ప్రాడ్వివాకుడు. సం. వి. తగవరి, న్యాయా

ప్రాణగొడ్డము .త. వి.ప్రాణహింసము,చిక్కు

ప్రాణనాథుడు. త. వి. ప్రియుడు, యముడు

ప్రాణము. సం. వి. గాలి, హృదయమందలి గాలి,బలిమి, ఆయువు, ఆయుస్సు, ఊపిరి, జీవము, ఆత్మ, ప్రాణసమానవస్తువు

ప్రాణములు. సం. వి. ఊసులు

ప్రాణవాయువు. సం. వి. వాసువులలోని ప్రాణరక్షక మగుభాగము

ప్రాణాంతము. సం. వి. చావు

ప్రాణాచారము. సం. వి. ప్రాయోపవేశము

ప్రాణాచారముపడు. దే. అ. క్రి.ప్రాయోపవేశముచేయు

ప్రాణాయామము. సం. వి. ముక్కుపుటములయందు సంచరించెడివాయువును నిరోధించుట [గలది

ప్రాణి. సం. వి. మనుష్యాదిజంతువు, ప్రాణము

ప్రాణిద్యూతము. సం. వి. కోడిపందెము మొదలగునది

ప్రాణేశుడు. సం. వి. భర్త

ప్రాతికూలికము. సం. విణ. ప్రతికూలమైనది

ప్రాతికూల్యము. సం. వి. ప్రతికూలత్వము, విరుద్ధము

ప్రాతిపదికము. సం. వి. ధాతుభిన్నమును ప్రత్యయభిన్నమును ప్రత్యయాంతభిన్నమును అగు అర్థవచ్ఛబ్దరూపము

ప్రాతిభావ్యము. సం. వి. ప్రతిభూత్వము, ఉత్తరవాదిత్వము, ధనము

ప్రాతిభాసికము. సం. వి. విజ్ఞము గాకే ఉన్నట్లు కనబడునది

ప్రాతిహారిని. సం. వి. దూతికావిశేషము

ప్రాతిశాఖ్యము. సం. వి. వైదికవ్యాకరణము

ప్రాతిహారికుడు. సం. వి. గారడివిద్యయందు మేర్పరియైనవాడు

ప్రాథమకల్పికుడు. సం. వి. క్రొత్తగా చేదువ సారంభించిన శిష్యుడు [టిది

ప్రాథమికము. సం. విణ మొదటిది, మనుప

ప్రాథమికుడు. సం. విణ. ప్రథముడు,

ప్రాథమ్యము. సం. వి. ప్రథమత్వము

ప్రాదుర్భవించు. సం. అ. క్రి. ఆవిర్భవించు, పుట్టు, అగుపడు [రము, ప్రత్యక్షము

ప్రాదుర్భావము. సం. వి. పుట్టుక, ఆవిర్భా

ప్రాదుష్కృతము. సం. విణ. పుట్టినది

ప్రాదేశము. సం. వి. త్యాగము, దానము

ప్రాదేశము. సం. వి. చూపుడువ్రేలిని బొటన వ్రేలిని చాచిపట్టిన కొలత, బొత్తిలి

ప్రాదేశిని. సం. వి. చూపుడువ్రేలు

ప్రాధాన్యము. సం. వి. ప్రధానత్వము, ముఖ్యత

ప్రాధేయపడు. మి. సం. క్రి. వేడుకొను

ప్రాపకము. సం. వి. ఆధారము, సంపాదకము

ప్రాపకుఁడు. స. విణ. ప్రాపించేవాఁడు, ఘటకుఁడు

ప్రాపణము. స. వి. ప్రాపించేట

ప్రాపణికుఁడు. స. వి. వర్తకుఁడు

ప్రాపణీయము. స. విణ. ప్రాపింపఁ దగినది, పొందఁదగినది [కలుగు

ప్రాపించే. స. స. క్రి. పొందు. అ. క్రి.

ప్రాపు. త. వి. ఆశ్రయము, రక్షణము

ప్రాప్తము. స. విణ. పొందఁబడినది, కూడు కొన్నది [తెలిసినవాఁడు,

ప్రాప్తరూపుఁడు. స. విణ. చేక్కినివాఁడు,

ప్రాప్తవ్యవహారుఁడు. స. విణ. తనవ్యవహార కార్యములను తాను చేక్కఁజెట్టుకొనఁ దగిన వయస్సు గలవాఁడు

ప్రాప్తి. స. వి. లాభము, పొందు, శుభోదయత్వము, ఒకయైశ్వర్యము, శక్తి

ప్రాప్తించే. స. స. క్రి. లభించే. అ. క్రి. కలుగు

ప్రాప్యము. స. విణ. పొందఁదగినది

ప్రాబల్యము. స.వి. ప్రబలత్వము, ఆధిక్యము

ప్రాభవము. స. వి. ప్రభుత్వము, ప్రాధాన్యము

ప్రాభృతకము. స. వి. కానుక

ప్రామాణికుఁడు. స విణ. సత్యము తప్పని వాఁడు, శాస్త్రము నెఱిఁగినవాఁడు

ప్రామాణ్యము. స. వి. దృష్టాంతము, సాక్ష్యము

ప్రామాద్యము. స. వి. పొరపాటు, మత్తు

ప్రామిడి. దే. వి. క్రౌర్యము, ఆజ్ఞాసము, మోసము. విణ. క్రూరుఁడు, క్రూరురాలు, క్రూరము, పరుషము

ప్రామినుకులు. దే. వి. బ. వేదిము. రూ. ప్రామిన్కులు

ప్రాము. దే. స. క్రి. తాచే, పూయు, మూయు, తుడుచు, పులుము, పీడించే, ఖండించే

ప్రామిడు. దే. వి. పులుముడు, మార్జనము

ప్రాయము. స. వి. వయస్సు,చేవ, పొలుకు,మరణార్థము,సర్వకర్మపరిత్యాగపూర్వకమైన ఉపవాసము, పృథ్వియందుత్తరపథమై తుల్యార్థమిచ్చును

ప్రాయశ్చిత్తము. స. వి. పాపపరిహారార్థము చేసెడు కర్మము

ప్రాయి. దే. వి. పౌరుషము, భాగ్యము, సౌమంగల్యము

ప్రాయిడి. దే. విణ. పౌరుషహీనుఁడు, దీనుఁడు, భాగ్యహీనము, దీనము

ప్రాయికము. స. విణ. సామాన్యము, తఱుచైనది

ప్రాయేఱు. దే. వి. సముద్రము

ప్రాయోపవేశము. స. వి. ఆహారాదులను వర్జించి మరణమునకై కూర్చుండి యుండుట [త్నము, కడఁక

ప్రారంభము. స. వి. ఆరంభము, ప్రయ

ప్రారంభించే. స. అ. క్రి., స. క్రి. ప్రయత్నించు, కడఁగు

ప్రారబ్ధము. స. విణ. శరీరమునెత్తించెడు కర్మవిశేషము, ప్రారంభింపఁబడినది

ప్రారూఢి. స. వి. నిశ్చయము, ప్రసిద్ధి

ప్రార్ణము. స. వి. ముఖ్యమగుఋణము

ప్రార్థకుఁడు. స. విణ. అడుగువాఁడు, వేఁడువాఁడు

ప్రార్థన. స. వి. అడుగుట, వేఁడుట. రూ. ప్రార్థనము [వేఁడఁబడినది

ప్రార్థనీయము. స. విణ. అడుగఁదగినది,

ప్రార్థించే. స. స. క్రి. అడుగు, వేఁడు

ప్రార్థితము. స. విణ. అడుగఁబడినది, వేఁడఁబడినది

ప్రార్దితము. స. విణ. చంపఁబడినది, యూచింపఁబడినది, పగ కెదిరించినది

ప్రాలంబము. స. వి. మెడనుండి మొమ్మునకుఁ జేరుగా వేసికొన్న పూలదండ

ప్రాలంబిక. స. వి. మెడనుండి మొమ్మునకుఁ జేరుగా వేసికొన్న బంగారుచండలో నగునది

ప్రాలు. దే. వి. బం. బియ్యము, అటుకులు, అఱకలు, తలఁబ్రాలు. ఏ. వ. ప్రాయి

ప్రాలుమాలిక. దే. వి. సోమరికనము

ప్రాలుమాలు. దే. అ. క్రి. సోమరికనము పొందు

ప్రాలేయము. స. వి. మంచు

ప్రాల్మాలిక. దే. వి. ప్రాలుమాలిక

ప్రాల్మాలు. దే. అ. క్రి. ప్రాలుమాలు

ప్రావ. త. వి. దోషము, అనుకూలము, యుక్తము, పద్ధతి

ప్రావరణము. స. వి. ఉత్తరీయము, ముసుఁగు

ప్రావారము. స. వి. ఉత్తరీయము, కంబళి

ప్రావాళికుఁడు. స. వి. పగడమునమ్మువాఁడు

ప్రావీణ్యము. స. వి. నేర్పు, గట్టికనము

ప్రావు. త. అ. క్రి. పరవు, వ్యాపించు

ప్రావృట్టు. స. వి. వర్షర్తువు

ప్రావృతము. స. వి. కప్పుకొనఁబడినదుప్పటి

ప్రావృతి. స. వి. కెలుఁగు, ఆవరణము

ప్రావృత్తికుఁడు. స. విణ. వర్తమానము చెప్పువాఁడు

ప్రావృష. స. వి. వర్షర్తువు. రూ. ప్రావృట్టు

ప్రావృషాయణి. స. వి. దూలగొండిచెట్టు†

ప్రావృషిజము. స. వి. కప్పు, తుపాకు

ప్రావృషేణ్యము. స. విణ. కొడిసెచెట్టు. విణ. ప్రావృట్కాలమునఁ బుట్టినది

ప్రావేలుపు. దే. వి. ఆసురుఁడు. రూ. ప్రావేల్పు

ప్రాశకుఁడు. స. విణ. తినువాఁడు

ప్రాశనము. స. వి. భోజనము, తినిపించుట

ప్రాశనీయము. స. విణ. తినఁదగినది. వి. ఆహారము

ప్రాశస్త్యము. స. వి. ప్రశస్తత్వము

ప్రాశించు. స. స. క్రి. భుజించు, పానము చేయు

ప్రాశితము. స. విణ. భుజింపఁబడినది, పానముచేయఁబడినది

ప్రాశ్నికుఁడు. స. విణ. సభ్యుఁడు. విణ. ప్రశ్న చేయువాఁడు

ప్రాసంగము. స. వి. కాఁడికి ముందటికాఁడి

ప్రాసంగ్యము. స. వి. కాఁడిమోసెడు ఎద్దు

ప్రాసఁగు. దే. వి. సస్యవిశేషము. రూ. ప్రాసంగు

ప్రాసము. స. వి. పద్యపాదమున రెండవ అక్షరము, ఈఁదె

ప్రాసవము. స. విణ. ప్రసవ అనగా పుష్ప సంబంధమైనది

ప్రాసాదము. స. వి. దేవళము, నగరు

ప్రాసించు. త. స. క్రి. భక్షించు

ప్రాసికుఁడు. స. విణ. ఈఁదెకాఁడు

ప్రాస్తావికము. స. విణ. కాలమునకుఁ దగినది, ప్రస్తావనకుఁ దగినది

ప్రాహూణకుఁడు. స. వి. అతిథి

ప్రాహ్ణము. స. వి. ఉదయముమొదలు పది గడియలవఱకుఁగల కాలము, లేఁబగటి

ప్రి

ప్రిదులు. త. అ. క్రి. విరియు, పడలు, వదలు, తగ్గు, ఊడు, జోఱు, తొలఁగు

ప్రియం. దే. వి. పిర, కానిలో వాల్లవ భాగము

ప్రియ. స. వి. ప్రియురాలు, భార్య

ప్రియంగువు. స. వి. కొల్లిబు, ప్రేంకణపు చెట్టు†

ప్రియంపడు. ద్వ. స. క్రి. ఇష్టపడు, కోరు

ప్రియంవదుఁడు. స. విణ. ఇచ్చేకమాడు వాఁడు

ప్రియకము. స. వి. తుంతుమము, చిత్ర వర్ణముగల జింక, తుమ్మెద, ప్రేంకణపు చెట్టు†, కదపచెట్టు†

ప్రియత. స. వి. స్నేహము, చెలిమి

ప్రియదర్శి. స. విణ. ప్రీతితోచూచు వాఁడు. వి. ఆశోకచక్రవర్తి

ప్రియదర్శిని. స. వి. జీమ్తిచెట్టు†

ప్రియపడు. ద్వ. ఆ. క్రి. ఇష్టపడు

ప్రియము. స. వి. స్నేహము, ఇష్టము హెచ్చేచెల గలది, ప్రేమించువది

ప్రియవాది. స. విణ. ఇచ్చేకమాడువాఁడు

ప్రియవాదిక. స. వి. మంగళవాద్యము

ప్రియాల. స. వి. ద్రాక్షచెట్టు†

ప్రియాలము. స. వి. మోరటిచెట్టు†

ప్రియాళువ్రు. స. వి. మోఁటిచెట్టు†

ప్రియుఁడు. స. వి. ప్రాణనాథుఁడు, మగఁడు, ఇష్టుఁడు

ప్రియురాలు. స. వి. ఇష్టమైనస్త్రీ, భార్య

ప్రీ

ప్రీణనము. స. వి. సంతోషచెట్టుట, తృప్తిఁ బొందించుట, రక్షణము

ప్రీతి. స. వి. సంతోషము, స్నేహము, ఒక గ్రహయోగము, పున్నధనిభార్య, సుఖము, ప్రేమ, దయ

ప్రీతిదత్తము. స. విణ. ఆత్తగారిచేఁ గాని మామగారిచేఁగాని ప్రేమచే నీయఁబడినస్త్రీ ధనము [ప్రియుఁడు

ప్రీతుఁడు. స. విణ. ప్రీతిఁబొందినవాఁడు,

ప్ర

ప్రుంఖము. దే. వి. తెల్లతుమ్మము

ప్రుంచు. దే. అ. క్రి. పుప్పిపట్టు, పుచ్చు

ప్రుంపి. దే. వి. ప్రుంచుట, మణిదోమని† షము. రూ. పృప్పి

ప్రుంవ్వు. త. వి. పురుపు

ప్రుంష్టము. స. విణ. శాల్పఁబడినది

ప్రె

ప్రెక్కణము. త. వి. అభినయములోఁడి నృత్యము, మల్లరంగము. రూ. పెక్కణము.

ప్రెగడ. దే. వి. మంత్రి, ప్రధానపురుషుఁడు, యువరాజు. రూ. ప్రెగ్గడ

ప్రెబ్బొత్తి. క్రి. విణ. నిశ్చయముగా

ప్రెవడ. దే. వి. ప్రెగడ

ప్రే

ప్రేంకడము. త. వి. ప్రియంగుపుష్పము†

ప్రేంకణము. త. వి. ప్రియంగుపుష్పము†. రూ ప్రేంకనము, ప్రేంకడము

ప్రేంఖ. స. వి. డోల, పర్యటనము, నృత్యము, ఆశ్వగతి, గృహభేదము

ప్రేంఖనము. స. వి. నృత్యవిశేషము, పర్యటనము, ప్రవేశము, నాటకము, డోల

ప్రేంఖితము. స. విణ. డోఁచేయఁబడినది, కదలింపఁబడినది

ప్రేఁపుడు. దే. విణ. అధికుఁడు

ప్రేఁబాలు. దే. వి. ప్రేలగింజేలు

ప్రేక్ష. స. వి. బుద్ధి, ఈక్షణము

ప్రేక్షకుఁడు. స. వి. చూచువాఁడు

ప్రేక్షణము. స. వి. నేత్రము, ఈక్షణము

ప్రేక్షణికుఁడు. స. విణ. చూచేవాఁడు, ఒళ్ళకుఁడు

ప్రేక్షణీయము. స. విణ. చూడఁదగినది, దర్శనీయము [తము

ప్రేక్షితము. స. విణ. చూడఁబడినది, దర్శి

ప్రేగు. దే. వి. కడుపులోనిపేగు, ఆంత్రము

ప్రేఁచు. త. స. క్రి. ప్రేరేచు

ప్రేతకర్మము. స. వి. దినవారములు

ప్రేతపతి. స. వి. యముఁడు

ప్రేతపట్టము. స. వి. మహాశయపట్టము

ప్రేతపురము. స. వి. యమపట్టణము

ప్రేతము. స. వి నరకమందుండు జంతువు, భూతవిశేషము, పీనుఁగు

ప్రేతవనము. స. వి. ఒలికిమిట్ట, శ్మశానము

ప్రేపు. త. వి. ఉష్ణకాలము, వేపుడ

ప్రేప్సు. స. వి. కోరిక

ప్రేమ. స. వి. స్నేహము, హర్షము, దయ

ప్రేమము=ప్రేమ [పేమ

ప్రేమ. దే. వి. పెత్తము, వేత్రము. రూ. ప్రేమఁడి. స. వి. పెద్దలయెడ పిన్న లకుండెడి అనురాగము, స్నేహము

ప్రేమఁడించు. త. అ. క్రి. ప్రియపడు, శోకించు, బాధపడు

ప్రేయసి. స. వి. ప్రియురాలు

ప్రేయసుఁడు. స. వి. ప్రియుఁడు

ప్రేరకుఁడు. స.విణ. ప్రేరేపణచేయువాఁడు

ప్రేరణ. స. వి. ప్రేరేపణ

ప్రేరణము=ప్రేరణ

ప్రేరణి. స. వి. నృత్యవిశేషము, పేరణి

ప్రేరణీయము. స. విణ. ప్రేరేపణ చేయఁదగినది [ప్రేరేచు

ప్రేరించు. స. స. క్రి. ప్రేరేపణచేయు,

ప్రేరితము. స. విణ. ప్రేరేపఁబడినది

ప్రేరేచు. త. స. క్రి. ప్రేరించు, కలిగించు, ప్రయోగించు

ప్రేరేపణ త. వి. ప్రేరణము

ప్రేరేపించు. త. స. క్రి. ప్రేరేపణచేయు, ప్రోత్సాహముచేయు

ప్రేరేపు=ప్రేరేపించు

ప్రేరడము. దే. వి. ప్రేలుట, పదరుట

ప్రేలరి. దే. వి. పదరుఁబోతు, బల్వాటుఁడు

ప్రేలలు. దే. వి. ప్రేలగింజేలు, పేలలు. రూ. ప్రేలాలు

ప్రేలిక. దే. వి. పేలిక, చింపిగుడ్డ

ప్రేలు. దే. అ. క్రి. పదరు, వేగియుబుకు

ప్రేలుచు. దే. స. క్రి. పేచు, తాపము నొందించు. రూ. ప్రేల్చు

ప్రేలుడు. దే. వి. ప్రేలుట, వ్యర్థవాక్య పదూహాడు

ప్రేవు. దే. వి. ప్రేగు [పించేవాఁడు

ప్రేషకుఁడు. స. వి. పంపువాఁడు, ఆజ్ఞా

ప్రేషణము. స. వి. పంపుట. రూ. ప్రేషణ

ప్రేషణీయుఁడు. స. విణ. పంపఁదగినవాఁడు

ప్రేషితము. స. విణ. పంపఁబడినది

ప్రేషితుఁడు. స. విణ. పంపఁబడినవాఁడు

ప్రేష్మము. స. విణ. మిక్కిలి ప్రియమైనది

ప్రేష్ముఁడు. స. విణ. మిక్కిలి ప్రియమైన వాఁడు

ప్రేష్యము. స. వి. సేవ [వి. భృత్యుఁడు
ప్రేష్యుఁడు. స. విణ. పంపఁదగినవాఁడు.

ప్రై

ప్రై. దే. వి. నింద. రూ. ప్రయి
ప్రైయిడు. దే. అ. క్రి. నిందమోపు
ప్రైషణికుఁడు. స. విణ. ఉత్తరువులను నెఱవేర్చుచుండువాఁడు
ప్రైషము. స. వి. ప్రేషణము, మర్దనము, క్లేశము, ఉత్తరువు, పిచ్చి
ప్రైష్యుఁడు. స. వి. సేవకుఁడు, బానిస

ప్రొ

ప్రొద్దు. త. వి. సూర్యుఁడు, కాలము, దినము, పూట, ఉదయకాలము
ప్రొద్దుగల్లు. త. వి. సూర్యకాంతశిల
ప్రొద్దుగొడుకు. త. వి. యముఁడు, శనైశ్చరుఁడు, కర్ణుఁడు, సుగ్రీవుఁడు
ప్రొద్దుకూసం ప్రొద్దుగొడుకు
ప్రొద్దుజంట. త. వి. చంద్రుఁడు. రూ. ప్రొద్దుబోడుతోడె [పృష్ఠము†
ప్రొద్దుదిరుగుడు. దే. వి. సూర్యానువర్తివి
ప్రొద్దుపట్టు. దే. అ. క్రి. గ్రహణముపట్టు
ప్రొద్దుపాటు. ద్వ. వి. అపరాహ్ణము
ప్రొద్దుపుచ్చు. ద్వ. అ. క్రి. కాలముగడపు
ప్రొద్దురిక్క. త. వి. ఉత్తరఫల్గునీనక్షత్రము
ప్రొద్దురిక్కనెల. త. వి. ఫాల్గుణమాసము
ప్రొద్దుతాయి. త. వి. సూర్యకాంతశిల
ప్రొద్దులనెల. దే. వి. ప్రసూతిమాసము, పైజనసము
ప్రొద్దులు. దే. వి. ప్రసవదినములు
ప్రొయి. దే. వి. వంటకు అగ్నిని ప్రజ్వలింపఁజేసెడు యంత్రవిశేషము, అధిశ్రయణి. రూ. ప్రొయ్యి
ప్రొయ్యి. దే. వి. ప్రొయి
ప్రొల్లు. దే. వి. తృణవిశేషము†

ప్రో

ప్రోగు. దే. వి. పోగు, దారము, ఆకు
ప్రోజు. దే. వి. పోజు
ప్రోక. త. వి. ప్రోగు, రాశి, స్థానము
ప్రోక్తము. స. విణ. చెప్పఁబడినది
ప్రోక్షణము. స. వి. నీట్లు చిలుకరించుట, యజ్ఞమునందు పశువధ
ప్రోక్షించు. స. స. క్రి. నీట్లు చిలుకరించు, యజ్ఞమునందు పశువును వధించు
ప్రోక్షితము. స. విణ. చిలుకరింపఁబడినది, యజ్ఞమునందు విధింపఁబడినది, మంత్రాదులచే సంస్కరింపఁబడినది
ప్రోగు. త. వి. రాశి
ప్రోచిబోలు. దే. వి. బలహీనత్వమును బొందిన అవు లోనగువానిని కాపాడి యనుభవించుకొనుట. విణ. వ్యర్థము. రూ. పోచిబోలు
ప్రోచిబ్లు. త. వి. పోచిబ్లు
పోచ్చు. త. స. క్రి. అన్నపానాదులిడి పోషించు, రక్షించు
పోక్షితము. స. విణ. త్యజింపఁబడినది
పోడ. త. విణ. నిపుణుఁడు, నివేకి, ప్రౌఢస్త్రీ
పోడఁడు. త. విణ. పోడ
పోతము. స. వి. వస్త్రము, కుట్టుట. విణ. కుట్టఁబడినది
పోత్రితము. స. విణ. బయలుఁవెడలినది

ప్రోత్సారికము. స. విణ. నివృత్తిచేయఁబడినది

ప్రోత్సాహకుఁడు. స. విణ. ప్రేరేపకుఁడు

ప్రోత్సాహము. స. వి. ఉద్రేకము

ప్రోథము. స. వి. గుఱ్ఱపుముక్కు, గర్భశిఁడము, జీర్ణవస్త్రము, తెఱువరి. విణ. ప్రసిద్ధికెక్కినది, ప్రియము

ప్రోది. త. వి. పోషణము, వైభవము, ఉత్సాహము

ప్రోదిగొను. త. స. క్రి. పోషించు

ప్రోదిసేయు. త. స. క్రి. పోషించు

ప్రోద్దామము. స. విణ. నిరంకుశమైనది

ప్రోద్ధతము. స. విణ. రేఁగినది, అగ్రహామగలది

ప్రోద్ధృతము. స. విణ. కదలింపఁబడినది

ప్రోద్ఫలము. స. వి. పురికొల్పుట

ప్రోద్భిన్నము. స. విణ. వికసించినది, కలిగినది

ప్రోపడు. త. అ. క్రి. పోషింపఁబడు, రాశియగు

ప్రోపరి. ద్వ. వి. పోషకుఁడు, రక్షకుఁడు

ప్రోపు. త. వి. పోషణము, సంరక్షణము, విబృంధణము

ప్రోయాలు. దే. వి. ఇల్లాలు, స్త్రీ, భార్య

ప్రోలు. త. వి. కొ. పట్టణము, స్థానము, లోకము, పెండ్లిలోఁబెట్టు పిండిపట్టు

ప్రోలుగుడుపు. దే. స. క్రి. పేరేఁచు, పుల్లలుపెట్టు. రూ. ప్రోల్గుడుపు

ప్రోలుండిరుగు. దే. వి. ఓరేఁగు

ప్రోవ. దే. వి. మాయ

ప్రోవడి. దే. వి. ప్రతిష్ఠ [కరము

ప్రోవు. త. వి. ప్రోఁగుయొక్క రూపాం

ప్రోవుకొను. ద్వ. అ. క్రి. రాశిపడు

ప్రోషము. స. వి. శాల్యాటు, శాలంటు

ప్రోషితభర్తృక. స. వి. ప్రియుఁడుదేశాంతరగతుఁడై యుండ భేదము నొందియుండు నాయిక

ప్రోషితుఁడు. స. విణ. దేశాంతరగతుఁడు

ప్రోష్ఠపద. స. వి. భాద్రపదమాసము

ప్రోష్ఠపదము = ప్రోష్ఠపద

ప్రోష్ఠి. స. వి. ఎగిరి ఎగిరి పడెడు మత్స్యవిశేషము

ప్రోహము. స. వి. ఏనుఁగుశాలు, తర్కము, తూర్పు, చేర్పు, నేర్పరి

ప్రోహుఁడు. స. వి. కార్కొనుఁడు, నేర్పరి,

ప్ర్రా

ప్రాఢ. స. వి. నాయికావిశేషము, పదునెనిమిదియేండ్లపై బడిన వయస్సుగలిగి సంపూర్ణయౌవనముగలస్త్రీ, గడిదేఱిన స్త్రీ. విణ. గంభీరమైనది

ప్రాఢి. స. వి. చేర్పు

ప్రాఢిమ. స. వి. నేర్పు. రూ. ప్రాఢిమము

ప్రాఢుఁడు. స. విణ. ప్రగల్భుఁడు, నిపుణుఁడు

ప్రాష్ఠపద. స. వి. పూర్వాభాద్రపక్షత్రము

ప్రాష్ఠపదము. స. వి. భాద్రపదమాసము

ప్ల

ప్లక్షము. స. వి. బొబ్బిచెట్టు†, రావిచెట్టు†, ఒకద్వీపము, దిడ్డికలంపు

ప్లవ. స. వి. ఒకసంవత్సరము

ప్లవంగ. స. వి. ఒకసంవత్సరము

ప్లవంగము. స. వి. కోతి, కప్ప. రూ. ప్లవంగమము, ఱంక, జాబ్వి† [గము

ప్లవగము. స. వి. కప్ప, కోతి. రూ. ప్లవం

ప్లవగుఁడుం. స. విణ. దుముకువాఁడు. వి. దొంగరవాఁడు, మూలవాఁడు

ప్లవనమం. స. వి. ఈఁదుట, స్నానము చేయుట, ఎగురుట, లేలుట, దుముకుట, వరద, వంగినది

ప్లవము. స. వి. ఈఁదుట, లేలుట, ప్రవాహము, తెప్ప, కప్ప, కోతి, నీరు కాకి, వాటపుఁబల్లునేల. దాఁటు, పోవి చెట్టు†

ప్లవాక. స. వి. తెప్ప

ప్లవుఁడు. స. వి. మూలవాఁడు

ప్లస్సు. ఆం. వి. సంకలనపుగుర్తు

ప్లా

ప్లాక్షము. స. వి. ప్లక్షఫలము, పేర్విపండు

ప్లాను. ఆం. వి. కొలఁతపటము

ప్లావనము. స. వి. ప్రవహప్రవృ నలుగడలఁ బర్వుట, ముంచుట, ప్రవాహము

ప్లావితము. స. విణ. లేల్పఁబడినది, జలాదులచే వ్యాప్తమైనది, తడుపఁబడినది

ప్లాషెలు. ఆం. వి. ఒకరకము మెత్తని ఉన్నిబట్ట. రూ. ప్లాషెలు

ప్లీ

ప్లీడరు. ఆం. వి. న్యాయవాది

ప్లీహము. స. వి. హృదయమున ఎడమ ప్రక్కనుండెడు మాంసగోళము, రోగభేదము

ప్లీహశత్రువు. స.వి మూలఁమోదుగుచెట్టు†

ప్లు

ప్లుతము. స. వి. వేగమున ఆంతమేరయు సమముగాఁ బోయెడు అశ్వగతివిశేషము, నిబ్బరము, మూఁడుమాత్రల కాలముగల స్వరము, దాఁటు. విణ. కడిపినది

ప్లుతి. స. వి. ప్రవాహము, గంతు, మూఁడు మాత్రలకాలమున స్వరము నుచ్చరించుట

ప్లుష్టము. స. విణ. కాల్పఁబడినది, కాలినది

ప్లో

ప్లోకము. స. వి. శస్త్రసాధనము, గాయము మొదలైనవి కట్టుటకుపయోగించుగుడ్డ

ప్లోషము. స. వి. కాల్పుట, కాలుట

ఫ

ఫ వి. ఒక యక్షరము

ఫకీరు. హిం. వి. భిక్షకుఁడు, మహమ్మదీయులలో వైరాగి

ఫక్కి. స. వి. రీతి, ప్రకారము

ఫక్కిక. స. వి. వీకగ్రంథము, కపటోపాయము, అవిచారపూర్వకముగఁగల్పిన యభిప్రాయము

ఫటాటోపము. స. వి. పాముపడగనువిప్పుట

ఫణ. స. వి. పాము యొక్క పడగ

ఫణాధరము. స. వి. పడగలపాము

ఫణి. స. వి. పాము

ఫణిబ్జకము. స.వి. పురుషము. రూ. ఫణిర్బకము

ఫణితము. స. వి. వాక్కు. విణ. చెప్పఁబడినది

ఫణితల్పగుఁడు స. వి. విష్ణువు

ఫణిహారి. స. వి. ఆశ్లేషానక్షత్రము

ఫణితి. స. వి వాక్కు, వాక్కుయొక్క రీతి, సరణి [రూ. ఫర్త్సా

ఫర్త్సా. హిం వి. రాజాజ్ఞ, శాసనము.

ఫర్త్సాయించు. హిం. స. క్రి. ఆజ్ఞాపించు

ఫర్వా. హిం. వి. అవ్యము

ఫర్మాయిషి. హిం. వి. ఏదయిన నొకపని చేయ నాజ్ఞాపించుట
ఫలకము. స. వి. పలక, కేడెము, అణిచేయి. తామరదద్దు, పిఱుఁదు
ఫలపడు. ద్వ. ఆ. క్రి. ఫలికపడ్డ
ఫలపూరము. స. వి. మాదిఫలము
ఫలము. స. వి. పండు, పంట, ప్రయోజనము, లాభము, జాజికాయ, బాణాగ్రము, డాలు, ఫలికము, బహుమానము, ఉపయోగము, సంతానము
ఫలముపాటు. గ్రా. వి. లాభము, ప్రయోజనము
ఫలరాజము. స. వి. దొండపండు
ఫలవంతము. స. వి. ఫలముగలది.పండ్లుగలది
ఫలసాధనము. స. వి. యజ్ఞకార్యానుకూలము
ఫలసాయము. గ్రా. వి. పంట
ఫలాధ్యక్షము. స. వి. పాలచెట్టు
ఫలానా. హిం. విణ. ఆట్టి, ఒకానొక. రూ. ఫలాని
ఫలాహారము. స. వి. ఫలహారము [చెట్టు
ఫలి. స. వి. పండ్లుగలవృక్షము, స్త్రీకణపు
ఫలించు. స. అ. క్రి. పండు, కాఁతవేఁత
ఫలిత. స. వి. మొట్టమొదటియైనస్త్రీ
ఫలితము. స. వి. వృక్షము విణ. ఫలించినది
ఫలితార్థము. స. వి. తాత్పర్యము
ఫలిసము. స. విణ. పండ్లుగలచి. వి. చెట్టు
ఫలిని. స. కిణ. పండుగలచెట్టు. వి. స్త్రీకణపుచెట్టు †
ఫలేగ్రహి. స. వి. ఫలించేనట్టివృక్షము †
ఫలేరువా. వ. వి. కలిగొట్టుచెట్టు†
ఫలోన్ముఖము. స. విణ. ఫలము గలఁగఁజేయుచున్నది, ఫలింపఁబోవునది
ఫల్గుణుఁడు. స. వి. అర్జునుఁడు
ఫల్లువు. స. వి. తుక్కుమేడిచెట్టు†. విణ. సారములేనిది, కల్ల, పత్తువలేనిది
ఫల్యము. స. వి. పుణ్య
ఫసలీ. హిం. వి. పంట, సంవత్సరము
ఫళీ. దే. క్రి. విణ ద్రు. గట్టిగా

ఫా

ఫాంటము. స. వి. ప్రయోగశాలిక చేసిన కషాయము మొదలైన యౌషధము
ఫాంటకము = ఫాంటము
ఫాణితము. స. వి. కండచక్కెర
ఫాయిదా. హిం. వి. లాభము, పడ్డి
ఫారము. ఆం. వి. కాళ్ళకలచిట్టెము, ఒకతరగతి, ఒకభాగము, పెద్దకాగితపుతాళ్ళు
ఫారసి. హిం. వి. పార్సీభాష
ఫాలచేక్షుడు. స. వి. శివుడు
ఫాలము. స. వి. నుదురు, కొత్తి, నాఁగటికర్ణము, నూలిచే చేయఁబడినవస్త్రము
ఫాలాక్షుడు. స. వి. శివుడు [చెట్టు†
ఫాల్గవము. స. వి. ఒకమాసము, ఏఱువుద్ది
ఫాల్గునికము. స. వి. ఫాల్గుణమాసము
ఫాల్గునుఁడు. స. వి. అర్జునుఁడు

ఫి

ఫిరంగము. స. వి. ఒకానొకదేశము, రోగవిశేషము
ఫిరంగి. స. పు. ఫిరంగివాడు
ఫిరాయించు. హిం. స. క్రి. మార్చు. రూ. పిరాయించు
ఫిర్కా. హిం. వి. ఒకభాగము
ఫిర్యాది. హిం. వి. వాది
ఫిర్యాదు. హిం. వి. విన్నపము, మొఱ

ఫీ

ఫీజు. అం. వి. జీతము, ఒడంబడికచేసి కొన్న ద్రవ్యము

ఫు

ఫుఱ్ఱాఁరము. స. వి. పాము బుసకొట్టుట, ఎగరోఁజాట. రూ. ఫూత్కారము

ఫురసత్తు. హిం. వి. అవకాశము. రూ. పురవత్తు

ఫుల్లము. స. విణ. వికసించినది, పూచినది

ఫుల్లరీకము. స. వి. పాము

ఫె

ఫెళఫెళ. దే. వి. చలువమడతలచప్పుడు

ఫే

ఫేనము. స. వి. సముద్రపునురుఁగు, చొంగ, మంచే

ఫేనిక. స. వి. భక్ష్యవిశేషము, పేణీ

ఫేలిలము. స. వి. రేగుఁబండు, పుంకుడు చెట్టు†. విణ. నురుఁగుగలది

ఫేరవము. స. వి. నక్క

ఫేరువు = ఫేరవము

ఫేరవుఁడు. స. విణ. హింసకుఁడు, ధూర్తుఁడు. వి. రాక్షసుఁడు

ఫేలు. స. వి. ఎంగిలి, ఉచ్ఛిష్టము

ఫేషువా. దే. వి. కోశాధ్యక్షుఁడు. రూ. పేష్వా

ఫొ

ఫొనెలు. అం. వి. ఉన్నివస్త్రవిశేషము

ఫ్లా

ఫ్లాకము. స. విణ. భక్షింపఁదగినది

ఫ్లాసము. స. వి. తినుట, ఆహారము

బ

బ. ఒకయక్షరము

బంక. దే. వి. చెట్లయందుఁగలిగెడు బిగటగలపదార్థ, నిర్యాసము, వ్యాధివిశేషము, లుబ్ధత్వము [మట్టి, రేగటిమన్ను

బంకమన్ను. దే. వి. బిగటగల ఒళదినేను

బంకముచ్చు. దే. వి. పిసినారి, లోభి

బంకు. దే. వి. సందువీధి, కక్ష్య - ఇంటిలోపలిభాగము. విణ. తూరునివాడు, నటించేవాఁడు, కావలివాఁడు

బంకెత. దే. వి. లుబ్ధురాలు

బంగనబయలు. త. వి. బట్టబయలు

బంగరము. త. వి. బంగారము

బంగరు. త. వి. బంగారు [వాఁడు

బంగరుకొండ. త. వి. హేమాద్రి, మంచి

బంగరుపిచ్చిక. దే. వి. పక్షివిశేషము

బంగరువు. త. వి. బంగరు

బంగల. దే. వి. కుంపటి, బండికుంపటి

బంగారము. త. వి. స్వర్ణము, బంగారముతో చేసిన వగ. విణ. దుర్లభము, మిక్కిలి ప్రేమకు పాత్రము

బంగారు. త. వి. బంగారము

బంగారుకుండ. త. వి. స్వర్ణఘటము. విణ. మనోజ్ఞము

బంగారుకొండ. త. వి. హేమాద్రి. విణ. మంచివాఁడు, ప్రేమపాత్రము

బంగారుతీగలు. ష. వి. బ. కాలిధాన్యవిశేషము

బంగారునీరు. దే. వి. బంగారుములామాడు పనికివచ్చు కరిగినబంగారు

బంగారుపూత. దే. వి. బంగారుములామా

బంగాళము. త. వి. వంగదేశము [పిట్ట

బంగాళము. స. వి. ఇక్షుశేషము†, ఒక

బంగాళా. హిం. వి. పెద్దయిల్లు

బంగాళీ. స. వి. కొమ్మరటిచెట్టు†, వంగదేశస్థుడు, వంగదేశపుభాష

బంగి. త. వి. గంభోయి, మదమత్తము

బంగిముచ్చు. దే. వి. బంగికాగువాడు

బంగీ. త. వి. తపాలులోపంపెడు మూట. రూ. బంగి, పార్సెలు

బంజరు. హిం. వి. చీడునేల

బంజారి. హిం. వి. లంబాడీలలో నొకజాతి

బంటరి. త. విణ. శూరుడు

బంటి. దే. ఆప. నీళ్లకొలదిని చెలిపెడు ప్రత్యయము

బంటు. త. వి. సేవకుడు, భర్తడు, శిష్యుడు, శూరుడు, భటుడు

బంటుమెకము. త. వి. ఆదవిపంది

బంట్రౌతు. దే. వి. గుఱ్ఱపురౌతు, బంటు

బండ. దే. వి. పెదల్పుతాయి, పొట్టి రోగలి, మూర్ఖుడు. విణ. ఆటిగినది, మందుడు

బండ. త. వి. ఘోరకృత్యములచే బిచ్చె మెత్తుడు ఒకనీచజాతి, ఆకతాయి

బండడు. త. వి. ఆకతాయి, కనికరములేని మోటువాడు, బండ

బండగు. త. వి. బోను

బండగుడు = బండడు

బండము. త. వి. వస్తువు

బండరి. త. వి. కోశాధికారి

బండరు. త. వి. కోశగృహాధ్యక్షుడు, కోశాగారము

బండరుడు = బండరు

బండరువు. త. వి. బండారము

బండవలము. త. వి. సంచిమొదలు, సామర్థ్యము, లోగుట్టు, ఆధారము, ధనము

బండాటము. ద్వ. వి. ఆకతాయికనము. రూ. బండాట

బండారము. త. వి. బొక్కసము, ధనము

బండారి. ద్వ. వి. తాతిమోదతాచి పూసి కొనెడుపసుపు, పృథ్వివిశేషము

బండారు. త. వి. బండారము [వాడు

బండారుడు. స. వి. బట్టెలను కాచే

బండారువిచ్చిక. దే. వి. పీకముండము

బండాలము. త. వి. బండవలము

బండి. దే. వి. శకటము, రథము

బండికల్లు. దే. వి. రథచక్రము. రూ. బండికన్ను

బండికుంకటి. దే. వి. ఒకచోటినుండి యింకొకచోటికి తీసికొనిపోదగిన కుంపటి

బండిగిల్లు. దే. ఆ. క్రి. కడగండ్లుపడు

బండిగురిగింబే. దే. వి. బండిగురివెందగింబే

బండిగురివింద. దే. వి. కాంభోజీలత†

బండిబాట. ద్వ. వి. ఘంటాపథము, రాజమార్గము

బండిమొగ్గరము. దే. వి. శకటవ్యూహము

బండిరిక్క. దే. వి. రోహిణీనక్షత్రము

బండిరేఫ. దే. వి. శకటరేఫము

బండిరేవు. దే. వి. పెద్దరేవు [మాట

బండు. త. వి. ఆకతాయికనము, ఆకతాయి

బంతి. దే. వి. చెండు, బాలక్రీడావిశేషము, ఒకవిధమగు పువ్వు

బంతి. త. వి. పత్తేక్రి, పది

బంతికట్టు. ద్వ. వి. కుప్పనఱుచేనప్పుడు ఎడ్లపరుపకుఁ గట్టెడు పలుపు

బంతికుదుళ్ళు. దే. వి. అశోకపుచేట భుజిం చుట

బంతిచెట్టు. దే. వి. ఒకదినుసు పూలచెట్టు†

బంతులుగట్టు. క.అ. క్రి. వరుసగాజేర్చడు, పంక్తిగాకూడు [బద్ధుడు

బందం. దే. వి. ఒకచిన్నచెఱువు. త. విణ.

బందడము. దే. వి. దొంతికుండ

బందన. త. వి. బిగట, బంక

బందనగొను. ద్వ. అ.క్రి. బిగటగలదియగు

బండము. త. వి. దూలమువైనుజ్జులపు బిగువు నిమిత్తము లంకెగా సమర్పిన పట్టె,చెట్టెక్కువాడు కాలికి తగిలించు కొనెదుత్రాడు, పశువులకు రెండుకాళ్లు చేర్చికట్టెడు త్రాడు

బందరు. దే. వి. ఓడరేవు, ఒకపట్టణము

బందలము. దే. వి. బందడము, నీరు పెడల్పుకుండ

బందా. త. విణ. చెఱబడ్డవాడు

బందాలోడు. త. విణ. పశువర్తి

బందాటము. త. వి. పట్టుదల

బందాము. త. వి. బందము

బందారు. దే. వి. ఒకానొకచెట్టు

బందిం. త. వి. నిర్బంధము, బందిపోటు

బందిం. స. వి. చెఱ. విణ. చెఱబడ్డది

బందికాడు. దే. వి. బందిపోటుదొంగ

బందిఖాన. హిం. వి. చెఱసాల. రూ. బందీఖానా, బంద్‌ఖానా

బందిగము. త. వి. చెఱసాల, కారాగృహము [దోచేకొనుట

బందిపోటు. ద్వ. వి. విర్బంధపఱిచి కొట్టి

బందీకృతము. స. విణ. చెఱపెట్టఁబడినది

బందు. దే. వి బోరువపుఱి, రాబందుపుఱి

బందు. త. వి. ఆవరణము, గోపనము, నిరోధము, పెట్టె మొదలగువానిపూతల విగించెడి యాయుము మొదలగువాని తగడు, కవచము

బందుకట్టు. ద్వ. వి. కాలికట్టుబాటు, పన్నాహము. అ. క్రి. సిద్ధముచేయు

బందుగు. త. వి. చుట్టము. రూ. బందువు

బందుగుడు. త. వి. చుట్టము. రూ. బందువుడు

బందుబత్తు. హిం. వి. కట్టుదిట్టము. రూ. బందోబస్తు (వా.) బందెగోడి పశువు

బందె. త. వి. పశువులచెఱ, పశువుల దండుగ, నిర్బంధము

బందెకత్తె. త. విణ. చెఱలో వేయునది

బందెకాడు. త.విణ. చెఱలోవేయువాడు

బందెగొను. ద్వ. స. క్రి. చెఱదెట్టు

బందెడ. దే. వి. తెల్లవావిలిచెట్టు†

బందెలదొడ్డి. ద్వ. వి. బందె

బందెలపోరు. ద్వ. విణ. చెఱవేయఁబడ్డపశువులగలవాడు

బందెలమారి. త. విణ. తంటాలుతెచ్చి కొనువాడు [బందెలదొడ్డిలోనుంచే

బందెవేయు. దే. స. క్రి. పశువులను

బందోబస్తు. హిం. వి. విర్బాటు, భద్రము

బంధకము. స. వి. చెఱసాల, మాఱుపు, పదువ [గొడ్డురాలు

బంధకి. స. వి. ఆకుపాటాలు, ఆటకత్తె,

బంధనము. ప. వి. కట్టు, కట్టుటకుఁ దగిన సాధనము, పదువ, చెఱ, చెఱసాల, తొడిమ, గాయములకు కట్టెడికట్టు, పట్టుకొనుట

బంధనాలయము. స. వి. చెఱసాల

బంధనికుడు. స. వి. కారాగృహాధికారి

బంధము. స. వి. కట్టు, చెఱ, కుదువ, కావ్యరచనావిశేషము, ముడి, చెఱసాలలోనుంచుట, పట్టుకొనుట, వీర్యాటు చేయుట, చెరిక, సంబంధము, ఒడంబడిక, కనబఱచుట, ఫలితము, సంభోగమునందలి వైఖరి, ఆనకే, కరము, శరీరము, తాకట్టు, పీటియడ్డగట్టు, నేత్రరోగవిశేషము

బంధస్తంభము. స. వి. కట్టుగంబము

బంధించు. స. స. క్రి. బాధకముచేయు, కట్టు

బంధుజీవకము. స. వి. మంకెనచెట్టు†

బంధుజీవము=బంధుజీవకము [త్వము

బంధుత. స. వి. బంధుసమూహము, బంధు

బంధుర. స. వి. వేశ్య

బంధురము. స. వి. మకుటము, పక్షి, నూనె మడ్డి, అడుగుటి, మంకెనచెట్టు, వ్యాస. విణ. ఒప్పిదమైనది, వంగినది. రూ. బంధూరము

బంధులుడు. స. వి. అంకుటాలికొమకు, వేశ్యలయింట్ల ననుసరించువాడు

బంధువు. స. వి. చేట్టము, జ్ఞాతి, మిత్రుడు, మంకెనచెట్టు, సహచరుడు

బంధూకము. స. వి. మంకెనచెట్టు†

బాధ్యము. స. విణ. బంధింపదగినది, రచింపదగినది, చెఱబడ్డది

బాపు. దే. వి. పుండ్లపాచి, పాకుడు

బాబ. దే. వి. స్థూలము

బాబోతు. దే. విణ. మిక్కిలిబలసినవాడు

బంభరము. స. వి. తుమ్మెద [లిరుగు

బాభ్రవించు. స. అ. క్రి. మిలమిలా

బంహిష్ఠము. స. విణ. మిక్కిలితఱచైనది

బకచరుడు. స. వి. మేషచారి, పంచకుడు

బకదారి. దే. వి. పాదావతవిశేషము

బకము. స. వి. కొంగ

బకవైరి. స. వి. కృష్ణుడు, భీమసేనుడు

బకాను. దే. వి. చిఱుపేరుమొక్క

బకాయ. హిం. వి. మెనుకటిబాకి, నిలువ సొమ్ము. రూ. బకాయి

బకుడు. స వి ఒకరాక్షసుడు, కుబేరుడు

బకోటము. స. వి. కొంగ [టిల్లినది

బక్క. దే. విణ. బక్కచిక్కిల్లినవాడు, బక్కబక్కటిల్లు. దే. అ. క్రి. కుమ్మించు

బక్కసీర్లు. దే. వి. సీర్లు అధికముగా జేర్చిన మజ్జిగ

బక్కమజ్జిగ=బక్కసీర్లు

బక్కలు. దే. వి. గనిత్రవ్వువారు

బక్కవారలపెనుబాద. దే. వి. గాలి

బగడము త. కణ. భగ్నము, పాడైనది

బగబగ. దే. వి ముందుటయందగుధ్వన్యను కరణము

బగళము దే. వి. తొలగుడు, అపసరణము

బగళముపేయు. దే. స. క్రి. తొలగించు

బగి. త. వి. పార్శ్వము

బగిలి. త. వి. భక్తి

బగిస. దే. వి. పృథువిశేషము

బగిసి. త. వి. బడసి [కరణము

బగిలు. దే వి మంకాపముసందగు ధ్వన్యను

బగ్గుమపాడు. దే. విణ. మిక్కిలిపాడు

బగ్గరి. దే. విణ. బగ్గని మండిపడువాడు

బగ్గి. దే. వి. బూడిద

బగ్గిసవాయి. దే వి. సెగరోగవిశేషము

బగ్గు. దే. వి. మందుటయందగు ధ్వన్యను కరణము [ఱుక్క

బగ్గుండి. దే. వి. రక్తవర్ణచూర్ణము, ఎఱ్ఱ

బగ్గుమను దే. అ. క్రి. బగ్గునమండు

బగ్గె. దే. వి. పాడ [చిన్నము

బచ్చెన. త. వి. భూత, పర్ణము, పంచన,

బచ్చేసి. దే. వి. కలంబీలక†

బచ్చెం. త. వి. వైశ్యుఁడు, కొక్కసమున కధికారి, వెండి బంగారములనాణెము చూచేవాఁడు

బజంత్రి. హిం. వి. మేళము, మేళగాఁడు

బజాయించు. దే. స. క్రి. బాజావాయించు, తన్ను

బజీతు. త. విణ. భంగమునొందినది

బజ్జి. దే. వి. ఎనిచి పలుచేనగాఁ జేసెడు వ్యంజనవిశేషము, బచ్చేడి [గడుసు

బజేగడుగు. దే. విణ. నిలుకడలేని. రూ. జజే

బజోసా. దే. వి. సంచేకరువు. రూ. బయూసా

బజోఅము. త. వి. వ్యభిచారము

బజోతి. త. వి. వ్యభిచారిణి

బజోతీంచు. త. అ. క్రి. వ్యభిచరించు

బజోఱు. త. వి. అంగడివీధి

బజోఱుమాటు. త. వి. వీధులయందుఁజెప్పు కొనుమాటు, కోహళము

బజ్జడి. దే. వి. పాదవిన్యాసవిశేషము

బటమరులు. దే. వి. ముక్కుచర్మము

బటాకబయలు. త. వి. బటాబయలు

బటాబయలు. త. వి. బట్టబయలు

బటాబారము. త. వి. పెద్దతీకము

బటారము. త. విణ. గొప్ప. వి. ఆడంబరము

బటుది. దే. వి. త్రాగుగిన్నె, గిండి

బటువు. దే. వి. గుండ్రన, గుండ్రనియుంగరము, బటువుబిళ్ల, దిట్టతనము. విణ. గుండ్రనిది

బటువు. త. విణ. దృఢము, అధికము

బటువుఁగైదువు. దే. వి. చక్రాయుధము. రూ. బటువువాలు

బటువుగువ్వ. త వి. జక్కిన

బటువుబిల్ల. దే. వి. బిల్లతలగడ

బటువులు. త. వి. చక్రవాళపర్వతము

బట్ట. దే. వి. పశువుల దేహముమీఁది తెలుపు లోమగువాని చిహ్నం. విణ. పెండ్రుకలూడినది

బట్ట. త. వి. వస్త్రము, వస్త్రఖండము

బట్టకడిమి. దే. వి. ధూళికదంబవృక్షము†. రూ. బట్టకడప

బట్టగుత్తు. త. విణ. సిగ్గుమాలినవాఁడు, నిర్లజ్జుఁడు, ఇంద్రలుప్తకుఁడు

బట్టకల. దే. వి. పెండ్రుకలూడినకల

బట్టకలవాఁడు. దే. వి. బట్టకలగలవాఁడు

బట్టబయలు. త. వి. క్రి. మిక్కిలి బయలు

బట్టమేఁక. ద్వ. వి. పశువిశేషము

బట్టి. దే. వి. వాగ్ధోరణి, మందులుపండు టాకు ద్రవాదులు తీయుంటకు ఉపయోగించు ఆవము

బట్టికాఁడు. దే. వి. చిలుక, గోరువంక

బట్టినగోల. దే. వి. ఎడ్లమీఁద గోధుమెత్తి వేసెడుకట్ట, ఎత్తనగోల

బట్టు. త. వి. బట్టువాఁడు, వంది

బట్టువాఁడు. త. వి. స్తోత్రముజేయు నొకజాతివాఁడు

బట్టె. దే. వి. శాలువ, సున్నము తరూరు చేయుటకు కట్టిన కట్టడము.

బట్టె. దే. వి. ఒకదిసను మూఁకుడు

బట్వాడా. హిం. వి. కూలి పంచియిచ్చుట

బడ. హిం. విణ. పెద్ద, మిక్కిలి

బడగ. దే. విణ. ఆవిధేయుఁడు, అడఁపువేనివాఁడు

బడగులు. దే. వి. బ. ఒకజాతిజనులు

బడగొండ. దే. వి. కొండవలె పెద్ద ఆకారము గలిగి నీళ్లుగలిగిన మేఘము

బడపు. దే. వి. ఆషధ

బడబు. సం. వి. ఆడుగుజ్జుము, బ్రాహ్మణస్త్రీ, కార్పుపట్టియూడుచి [సుకరణము
బడబడ. దే. వి. పాఱుటయందగు ధ్వన్య
బడబానలము. సం. వి. బడబాగ్ని, సముద్ర ముల కడుగున ఆశ్వాకారముగనుండు అగ్ని [శ్రమపెట్టు
బడలించు. దే. సం. క్రి. బడలుపట్టుచేయు,
బడలిక. దే. వి. అలయిక, శ్రమము
బడలు. దే. అ. క్రి. శ్రమపడు, నొచ్చు. వి. శ్రమము
బడలుపడు. ద్వ. అ. క్రి. బడలు, శ్రమపడు. రూ. బడల్పడు [దుర్మార్గుడు
బడవా. త. వి. కార్పునది, కార్పువాడు,
బడాయి. హిం. వి. గర్వము, అతిశయము
బడాయించు. హిం. అ. క్రి. అభివృద్ధియగు, అభివృద్ధిచేయు
బడాయిఖోరు. హిం. వి అతిశయముగ మాటలాడువాడు
బడి. దే. అవ్య. భావార్థమున వచ్చు ఒకానొక ప్రత్యయము. వి. పాఠశాల, దిట్టము, క్రమము, వెంబడి. విణ. స్వల్పము [ధర్మము
బడికోడి. దే. వి. కోడిబడి, ఒకవిధమగు
బడికోలు. దే. వి. పోలిక
బడిచేయు. దే. స. క్రి. దిట్టముచేయు
బడిత. దే. వి. ఇనుపపట్టగుదియ,దుడ్డుకట్ట, గోడవదురునపుడు పెట్టుకట్ట
బడితపాఠము. గ్రా. వి. చేదివిపాఠము
బడితి. దే. వి. బడిత. రూ. బడితె
బడిద్రవ్య. దే. సం. క్రి. బడియు, దృష్టిదీయు
బడిపనులు. దే. వి. కొలువుడుపనులు
బడిపెద్ద. దే. వి. ఉపాధ్యాయులకు సహాయముచేయుగల ముఖ్యవిద్యార్థి
బడిమి. దే. వి. బడియంటు, చక్రాకారధ్రువ ణము, భూగోళి
బడియు. దే. వి. చిన్నదుడ్డుకట్ట
బడియు. దే. స. క్రి. దృష్టిదోషపరిహారార్థము దిగదీయు
బడిలి. దే. వి. రంధ్రము, తూటు
బడివారడి. దే. వి. ప్రతిమనుష్యపశువేనెదు పన్ను
బడిశము. సం. వి. చేపలనుబట్టెడు గాలము
బడిసి. దే. వి. రక్ష
బడిసివాటు. దే. వి. దిగదీసిచేయుంటు
బడుగు. దే. వి. శవము, కృశము, అశక్తుడు, అల్పుడు. రూ. బడువు
బడువ. దే. వి. బాడువ, పల్లపునేల
బడె. దే. వి. బడియ, చిన్నదుడ్డుకట్ట
బడ్డు. దే. వి. మగగుఱి [సదూహము
బణ్ణము. త. వి. క్రొత్త యిత్తడిపాత్రములు
బతము. త. వి. వ్రతము
బతిసి. దే. వి. ఒకదినమునుపట్టువస్త్రము
బతిమాలిక. దే. వి. బతిమాలుట [కొనుట
బతిమాలు. దే. స. క్రి. దైన్యముతోవేడు
బతిమాలుచు. దే. స. క్రి. బతిమాలఁజేయు
బత్తడిక. దే. వి. అమ్ములపొది. రూ. బత్తరి, బత్తరిక
బత్తరి. దే. వి. అమ్ములపొది
బత్తరిక = బత్తడిక
బత్తాయి. అన్య. వి. బత్తావియద్వీపమునుండివచ్చిన యొకదినుసు సారించబడు
బత్తి. త. వి. భక్తి
బత్తియము. త. వి. బత్తెము
బత్తుడు. దే. వి. కమసాలెవారిపట్టపుదేరు
బత్తుడు. త. వి. భక్తుడు [ద్రవ్యము
బత్తెము. త. వి. భోజనమునకై యిచ్చెడు

బదనామి. హిం. వి. అవమానము, చెడుపేరు
బదనిక. క. వి. చెట్టుమొదమొలచునట్టి ఓషధి విశేషము, పృథ్వీరువా
బదర. దే. వి. పనులు
బదర. స. వి. ప్రత్తిచెట్టు†, పాఁచితీఁగ
బదరము. స. వి. రేఁగుపండు, ప్రత్తికాయ, ప్రత్తిచెట్టు, ప్రత్తిజడ
బదరి. స. వి. రేఁగుచెట్టు†, గంగరేఁగు చెట్టు†, ప్రత్తిచెట్టు
బదరికము. దే. వి. పెట్టె
బదలాయించే. హిం స. క్రి. ఉద్యోగుల నొకచోటినుండి యింకొక చోటికి మార్చు
బదలాయింపు. హిం. వి. మార్పు
బదులు. దే. వి. మాఱు, అబ్బ, ప్రతి
బద్ద. త వి. కాయయొక్క ఖండము, వెదురు లోనగువాని ఖండము, చీలిక, కాయధాన్యములపప్పు, బ్రద్ద. విణ. పలుచనిది
